గౌతమి.

మాసపత్రిక.

సంపుటము ౧ } రాజమహేంద్రి. ఏప్రిల్ 1935. { సంచిక ౧

విషయములు

రా జ పో ష కు లు:

శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాసిరెడ్డి విశ్వసుందరరావు బహద్దర్ జమీందారువారు.

భాషాపోషిణి

మాసపత్రిక

సంపుటము ౧ రాజమహేంద్రవరము ఏప్రిలు ౧౯౩౫ సంచిక ౧.

స్వవిషయము

నాకు బాల్యమునుండియు నాంధ్రభాషయం దభిరుచి మెండు. అందుల కనుకూలముగ బహుపండితకవులకు నిలయమగు నీపట్టణవాసము గూడ దైవికముగఁ జిన్ననాఁటనే నాకు సంఘటిల్లినందునఁ గాలక్రమమున నయ్యభిరుచికి దోడు స్వప్రవేశముఁగూడ నభివృద్ధి గాంచుట ప్రతిష్ఠించినది. అందుమూలమున నేవిధముననైన భాషాసేవ చేసి తత్ఫలితముఁ గాంచవలెనని యీపత్రికాప్రకటనమున కుద్యమించితిని.

ఈ కాలమున నాంధ్రమునఁ బెక్కుపత్రికలు ప్రకటింపఁబడుచున్నవి. కాని యందుఁ గేవలము నుబుసుపోకకు మాత్రమే యుపకరించువిషయములు హెచ్చుగాఁ గానఁబడుచున్నవి భాషాభివృద్ధిమూలకములు, నుత్తమాదర్శకములుఁ, బారమార్థికములు వాని యందంతగా గోచరించుట లేదు. తత్కారణమున నీపత్రికయందుఁ బూర్వకవులయు నాధునికకవులయుఁ బురాణములుఁ గావ్యములు నాటకములు నవలలు శాస్త్రములుఁ (Science) మొదలగునవి ప్రకటింప యోజించితి.

కాఁబట్టి భాషాభిమానులును దేశాభిమానులు నేత దుద్యమమునకుఁ దోడుపడి నా పూనికను సఫలపఱుతు రని విశ్వసించుచున్నాను.

సంపాదకుఁడు.

శ్రీపరమాత్మనేనమః

[illegible] స్తుతి [illegible] (ముద్రితములు)

మ. క[illegible]! [illegible]! జగ[illegible]ధాత! దు
స్తరసంసార[illegible]తారక! విపద్గాఢాంధ[illegible]ప్రభా
కర! స[illegible] శ్రీ[illegible] శకర! [illegible] గ ద్వేష [illegible]!
స్మరణక్షాళితపాపసంఘ! ప[illegible]త్మా! భక్తచింతా[illegible]ణీ.

*మ. కొలువై [illegible] బృ[illegible]త[illegible]యుష్మ[illegible] యా
దల [illegible] ప్రభావుం
గొ[illegible]! [illegible] సు మ్మొంతలం
త బటన్ [illegible] గాని; పరమాత్మా! భక్తచింతామణీ.

మ. నముసంతైనను, జిమ్మచీకటిని గెంటజాలుఁ దీపంబు; పె
న్వాలుఁ గీ వుంజని కోటు లేదు గద! తండ్రీ! పాయ దేమిరా యిరుల్?
తలఁపం జోద్యము మాయ నీది; వెలుఁగుం దాఁచుం దమోరాశిలో;
వెలికన్ గానఁగ లేదు నీను వృథుదీప్తిన్: భక్తచింతామణీ.

మ. రవిరశ్మిగా బుర దెండ దేని, పవిధారం గొండ ఛేదిల్ల దేన్,
దవకీలిన్ వని గాల దేని, జడివానన్ జిచ్చు జల్లారదేన్,
దివియం జీఁకటి మాయ దేని లత హేతిం ద్రెవ్వ దే, నీశ! పా
యు వధుంబుల్ నినుఁ దల్పఁ నా జను; మునీడ్యా భక్తచింతామణీ.

మ. నలుపై తెల్పయి యొవ్వనిర్పెడలగంటల్ మ్రోఁగు సన్నంపుటా
కు లసంఖ్యాంబులు గల్గుచక్రము నిటుల్ గట్టిండవా త్రిప్పికొం
చలవున్ వేసట లేక యాడుకొనె; డారా! భూరు తేండ్లన, నీ
తలఁ గానన్ నర; విశ్వరూపుఁడ! యనంతా: భక్తచింతామణీ.

---

* ఈపద్యము ౨౦ వ కూర్పునుండి జారిపోయినది.

జ్యోతిష శాస్త్రము

జాతక భాగము

లగ్నము : లగ్న జాతకము.

జ్యోతిషశాస్త్రము; సిద్ధాంతభాగము, ముహూర్తభాగము, జాతకభాగము, అని మూడు భాగములుగ నున్నది. ఈ జాతకభాగమును గురించిన వ్యాసములను పత్రికల కెవ్వరును వ్రాయకుండుట చూచి నాకు వ్రాయవలయునను బుద్ధి వొడమినది. పురాతనము నిప్పటిదినములలో నాగరికులగువారలు నీ శాస్త్రమం దభిలాషయు మెండగుట చూచుచుంటిని. కాని కొందరు నిర్లక్ష్యముగనున్న కొందరకు బోధనార్థకముగను ఉత్సాహింపదలచు శాస్త్రాభివృద్ధికరముగను నుండగలదని, కొన్ని వ్యాసము లిందు ప్రకటింప బూనుకొంటిని.

తొలుతనే గణితభాగము మొదలిడిన సర్వసామాన్యముగ నారంభముననే పాఠకులకు విసుగు జనించు ననెడు కారణమున, శాస్త్ర పరిచయ మింతకుమున్నే కలవారికిని, లేనివారికిని, శాస్త్రాభ్యసనాభిలాషులకును, నందరకు, నుపకరించువిధంబున నుండునట్టి విషయమే ప్రస్తుతము ప్రారంభించుచుంటిని. స్వదేశ, విదేశ, శాస్త్రగ్రంథముల ననుసరించి, స్వల్పమైన స్వానుభవ స్వబుద్ధుల సమ్మేళనముతో నియ్యది వ్రాయుచుంటిని. సాధ్యమైనంతవరకు శాస్త్రసాంప్రదాయమగు పరిభాషను ప్రయోగింపకుండుటకు ప్రయత్నము చేసెదను.

నక్షత్రపథమును (Zodaic) పండ్రెండు భాగములుగ నూహించి యా భాగములను మేషాదిగ పండ్రెండునామములచే వ్యవహరించు

చుంటిమి. ఈ విషయ మెల్లగసం దెలిసిన దే. తెలియుకున్నను ప్రస్తు తము మన కనవసరమగు నంశము గుటచేసను, ముందు గణితభాగములో నవసరమగునంత వరకు చెప్పవలసియుండుటచేతను, నీ విషయము తేల్చి వ్రాసితిని. ఈ పండ్రెండు రాసులలో, నేదియో యొకటి ప్రతిమానవుని యొక్క జాతకచక్రములోను లగ్నమై యుండునన్న విషయముకూడ నందఱు నెఱిఁగినదే. జాతకుఁడు జన్మించినకాలమందు తూర్పున నే రాశి యుదయించునో యారాశియే యాజాతకుని రాశిచక్రమందు లగ్నముగా నేర్పడును. ఈ విషయము సయుక్తము పూర్ణముగ గణిత భాగములోనే వివరింపఁబడును.

జాతకకుండలికి లగ్నము ప్రాణము. సర్వవిషయములు దాని పైనే ఆధారపడియున్నవి. సంగీతమునకు సప్తస్వరములు, గృహము నకు పునాది వంటిది. నవగ్రహములు వారివారి శక్తులచే విపరీతభేద ములు కలుగఁజేయును. అయినను లగ్నము నాధారము చేసికొనియే, సకలము నుండును. అదియునుగాక, మానవునికి ముఖ్యమైన శరీరస్థితి, బలము, ఆరోగ్యము, ఆయుర్దాయము, స్వభావము, ఆత్మ, జన్మభూమి, మొదలైనవి; ప్రత్యేకముగా లగ్నమునుబట్టియేకూడ చెప్పవలసి యున్నది. అందుచేతనే లగ్నము; ఆలగ్నజాతకులు; అన్నవిషయ ముతో నా వ్యాసము ప్రారంభింపఁ దలఁచితిని. మున్ముందు పండ్రెండు రాసులయొక్కయు నైసర్గికలక్షణములను సంజ్ఞలచేఁ దెల్పి తదనంత రము ఆయాజాతకుల జీవితచరిత్రలు, స్వభావచేష్టలు, స్థూలభావమునఁ దెల్పెదను. గమనింపుఁడు.

లగ్నస్వభావములు :—మేషము, కర్కటకము, తుల, మక రము,—చరరాసులు. వృషభము, సింహము, వృశ్చికము, కుంభ

ము,—స్థిరరాసులు. మిథునము, కన్య, ధనస్సు, మీనము,—ద్విస్వభావరాసులు.

లగ్నజాతులు :—కర్కాటకము, వృశ్చికము, మీనము,—బ్రాహ్మణజాతి. సింహము, ధనుస్సు, మేషము,—క్షత్రియజాతి. మిథునము, తుల, కుంభము,—వైశ్యజాతి. కన్య, వృషభము, మకరము,—శూద్రజాతి.

లగ్నలింగములు :—మేషము, మిథునము, సింహము, తుల, ధనుస్సు, కుంభము, (పురుషరాసులు). వృషభము, కర్కాటకము, కన్య, వృశ్చికము, మకరము, మీనము, (స్త్రీరాసులు).

లగ్నములవర్ణములు :—మేషము, ధనుస్సు, సింహము,—ఎఱుపు.
మకరము, కన్య, మిథునము,—నలుపు.
వృశ్చికము, కుంభము, మీనము—పసుపు.
వృషభము, కర్కాటకము, తుల—తెలుపు.

లగ్నముల జలభేదములు:—కర్కాటకము, మకరము, మీనము, (పూర్ణజలరాసులు)
ధనుస్సు, కుంభము, వృషభము,—(అర్ధజలరాసులు.)
వృశ్చికము, తుల, మేషము—(పాదజలరాసులు).
కన్య, మిథునము, సింహము, (నిర్జలరాసులు)

లగ్నతత్వములు :— మేషము, సింహము, ధనుస్సు,(అగ్నితత్వము)
వృషభము, కన్య, మకరము, (భూతత్వము)
మిథునము, తుల, కుంభము, (వాయుతత్వం)

కర్కాటకము, వృశ్చికము, మీనము, (జల తత్త్వము)

లగ్నముల సూచించు శరీర భాగములు :—మేషము, శిరస్సు. వృషభము, కంఠము. మిథునము, ఊపిరితిత్తులు. కర్కాటకము, పడుపు. సింహము, గుండె. కన్య, పేగులు. తుల, మూత్రపుసంచులు. వృశ్చికము, మర్మస్థానములు. ధనస్సు, తొడలు. మకరము, మోకాళ్లు. కుంభము, పిక్కమండలు. మీనము, పాదములు.

లగ్న బలాబలములు :—సింహము, కన్య, తుల, వృశ్చికము, కుంభము, మీనము, పగలు బలముకలవి. మిగిలిన అన్నియు రాత్రి బలముకలవి.

లగ్నరూపములెల్లరు నెఱిగినవే. మేషము మేక ఇత్యాదులు.

ఈ సంజ్ఞలెట్లు, జాతకుని భూతభవిష్యద్వర్తమానములను స్వభావములను గుర్తెఱుంగుట కుపకరించునో ముందు దృష్టాంతీకరింతును. ఇఁకను ఆయాలగ్నజాతకుల స్వభావములను స్థూలదృష్టిని జీవితచరిత్రను వర్ణింతును. దానింబట్టి యేమానవుఁడు ఏ లగ్నమునకు సంబంధించునో సుమారుగా తెలిసికొనవచ్చును.

మేష లగ్న జాతకులు

వీరు ధైర్యసాహసములు కలవారు. లోపలనొకటి పైనొకటియుఁ గాక ముఖముమీఁదనే అనఁగలవారు. తమకుకలిగినదానికి మించినదానము చేయుటయు నదియు పాత్రాపాత్రత నాలోచింపకయే

చేయుటయందు వీరి కలవాటు. తఱచు పోట్లాటకు దిగుదురు. మతసంబంధమైన కార్యాగమములలో ప్రవేశింతురు. కొంచెము పై వారికి గాఢస్నేహముగా నుండునట్లు ప్రవర్తింతురు. ఏ యంశమైనను బాగుగా నెఱుంగఁ గోరుదురు. ఎప్పుడును తీరుబడిగా నుండరు. ఏదియో యొక పని వారిదో యితరులదో పైఁ బెట్టుకొందురు. మానవస్వభావమును బాగుగా గ్రహింపలేరు. అనఁగా నెదుటివారు తమకు ఇష్టులో, కారో, మంచివారో, చెడ్డవారో, యిట్టివి తెలిసికొనలేరు.

తమయభిప్రాయముల నితరుల కెఱింగించుట మిక్కిలి యిష్టము. ఆ కాలమునందు మతసంఘము లన్నను, సమాజములన్నను, భిన్నాభిప్రాయులై యుందురు. రాజకీయ సంఘము లన్న నభిరుచి యెందు తఱచు వీరు తమయుద్దేశముల మార్చుకొనుచుందురు. కాని యవి మారువఱకు, నప్పటివానిపై నమ్మక మధికము. అట్లు మార్చుకొందు మన్నసంగతి అప్పటిలో వారికిఁ దెలియదు. పైగా నితరు లేమైన ననుకొందు రనుసంగతి గ్రహించలేరు. అహంకారము హెచ్చు. ఆగ్రహము హెచ్చు. కాని వెంటనే మఱచిపోవుదురు. పేరు ప్రతిష్ఠలు సంపాదింపవలెనను నాసక్తి యధికము. కాని జీవితకాలములో లెక్కలేని ప్రతిబంధకములు సంభవించును. స్థితిగతులును జీవితకాలములో మధ్యమధ్య మార్పులు చెందుచుండును. కొన్నితగాదాలవలనను, దావాలవలనను, ధననష్టము వచ్చును. ఈ సందర్భమున స్త్రీజనము జోక్య ముండును. వ్యవసాయము వీరికి లాభకారి. భార్యద్వారా కొంతధనప్రాప్తి కలుగును.

సామాన్యముగా నీజాతకుఁడు తల్లిదండ్రుల కొక్కఁడే కొమరుఁడై యుండును. పెక్కురు గల్గి చనిపోవుటయుఁ దటస్థింపవచ్చును.

లేనివత్సమున నీజాతకుఁడే మఱొకకుటుంబములోనికి దత్తత పోవుట గాని, ఇల్లఱికము ముండుటగాని జరుగును. తండ్రివలనఁ గల్గెడు వ్యవహారపుచిక్కులు, ఈ జాతకులకుఁ జిన్నతనమందు కలిగి వీరియభివృద్ధికి భంగము చేయును. సాధారణముగా ఈ జాతకులతండ్రి చిన్నతనమందే చనిపోవుటయు వీరి కా స్తియేమియు నీయకపోవుటయుఁ జరుగుచుండును.

స్వకార్యములకొఱకో, యితరకారణములచేతనో తఱచు వీరికి ప్రయాణములు కల్గుచుండును. కాక వీరు నివాసము నొకగృహము నుండి మఱియొకగృహమునకు, నొకగ్రామమునుండి మఱియొకగ్రామమునకు మార్చుచుందురు. దూరదేశములకును పోవుచుందురు. దూరదేశములందే వీ రెక్కువగౌరవము పలుకుబడి సంపాదింపఁగల్గుదురు. పోలీసు, ప్లీడరుశాఖలు ధనసంపాదనకు వీరికనుకూలము లైనవి. స్నేహితులు వీరికు మిక్కిలిసహకారులుగను, వీరియభివృద్ధికి కారకులుగ నుందురు. స్నేహితులు చాలమంది యుందురు. వారును మిక్కిలివిశ్వాసముతో నుందురు. వీరు చిన్నతనమందే వివాహము చేసికొనుట సంభవించును. అందులకై పెద్దవా రైనపిదప పరితపించుచుందురు. వీరికి సంతానముండదు. ఉన్నను నిలువదు. నిల్చినను, ఒకరిద్దఱకు మించరు. వీరికి నేత్రములకు తఱచు వ్యాధిజనించును.

వ. గా :—ప్రతిమేషలగ్నజాతకునికిని భావము లన్నియు పట్టునని కాదు. కొందఱకు, కొన్నియు, మఱికొందఱకు మఱికొన్నియు కల్గుట చూడవచ్చును. కాక ఇవన్నియు ఒక్కరికే పట్టినను పట్టవచ్చును. ఇ దంతయు స్థూలభావమున నక్కఱకువచ్చునది.

శ్రీ [illegible]

మొదటి ప్రకరణము.

"ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నా పేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ! కస్తూరికా
ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా."

అనుపద్యము నొక చిన్న తాటియాకుమీఁద వ్రాసి యాకమ్మ చేతం బట్టుకొని ప్రియశిష్యుఁ డొకఁడు వెంట రా నొక బ్రాహ్మణుఁడు సజ్జనగరంబున రాజద్వారమున [illegible] డెను. అతఁడు దీర్ఘకాయుఁడు. ఆజానుబాహుఁడు. [illegible]. మెడలోని రుద్రాక్షమాల నెమ్మొగమునం దీర్చిన విభూతిరేఖలును నతఁడు పరమశైవుఁ డని చూపఱకు వెల్లడించుచుండెను. జరీపనిచేసిన యెఱ్ఱశాలువ మీఁదఁ గప్పుకొని బొమ్మంచుపంచ గట్టుకొని తల కొక ప్రాఁతశాలువ చుట్టుకొనియుండెను. కర్మిష్ఠి యగుటచేతఁ గాఁబోలు మీసములు లేవు. కన్నులు పెద్దవి. [illegible] దెబ్బజీగలు గలవు. ఆయనకు రమారమి యేఁబదియేండ్లవయస్సుండును. ఆయనవెంట నొకశిష్యుఁడు నిలువఁబడి యుండెను. ఆతఁ డిరువదియేండ్లవాఁడు. మోఁకాళ్లు కొంచెము దిగునట్లుగాఁ గట్టినయంగవస్త్రము, మీఁద నుత్తరీయముగా ధరించిన మఱియొకయంగవస్త్రము, మెడలోని యొంటిపోఁగుజందెము, తలకు వెనుకప్రక్క వ్రేలుచున్న పిల్లసిగ, చంకక్రిందఁ బెట్టుకొన్న తాటియాకులపుస్తకము, నతఁడు విద్యార్థి యనియు బ్రహ్మచారి యనియుఁ దెలుపుచుండెను.

అయినవ్వుడిలో శ్రేష్ఠుఁడు చిన్నవానిం జూచి, "ఓరీ, సోమనాథా! రాజద్వారముకడ బంటు లెవ్వరుఁ గానరాకున్నారు. ఈ కమ్మ లోపలికిఁ బంపు టెట్లు? మనము వచ్చి నాలుగుగడియ లాయెను. సాయంకాల మగుచున్నది. జేవురుకొండలలో సంచరించుచుండెను. మేనెల్లఁ గమ్ముకొన్న నెత్తురుతో కరకుకొనుచున్నవాఁడో యనునట్లు దిగఁబోవు బాలుసారివలె భానుఁడు మహాసముద్రములో నుప్పైన జలరాశిం గ్రుంకుచున్నాఁడు. ఏమిచేయుదము?" అని యడిగెను. ప్రియశిష్యుఁడైన సోమనాథుఁడు "స్వామీ! అదిగో, కఱ్ఱచేతఁ బట్టుకొని ముసలిబంటొకఁడు వచ్చుచున్నాఁడు. అతఁడు రాజసేవకుఁడై యుండవచ్చును. వానిచేతి కిచ్చి యీకమ్మ లోపలి కంపుద" మని యుత్తర మిచ్చెను. అంతలో నావృద్ధసేవకుఁడు వారిని సమీపించి "మీ రెవ్వరు? ఏల వచ్చిరి." అని యడిగెను. సోమనాథుఁడు వాని కిట్లు బదులు చెప్పెను. "ఓయీ! ఈయన వేములవాడభీమకవి; నే నాయనశిష్యుఁడను. నాపేరు సోమనాథుఁడు. కళింగదేశప్రభువులైన గంగమహారాజుగారిదర్శనము చేయుటకై యీ మహాకవిగారు దయచేసియున్నారు. నీవు మిక్కిలి మంచివానివలెఁ గనఁబడుచున్నావు. దయచేసి యీకమ్మ మహారాజుగారి కందఁజేసి పుణ్యము గట్టుకొమ్ము." అనవుడు వృద్ధకింకరుఁడు "నాబహుమానమునమాట చెప్పితివా" రని హెచ్చరించెను. అప్పుడు వారికిఁ గ్రిందివిధముగా మాటలు జరిగెను.

సోమ—ఏమోయి! ఈచిన్నిచీటి దీసికొనిపోవుటకే బహుమానము గావలెనా?

బంటు—దేనికైన బహుమానము గావలసియున్నది. దేవునకుఁ గూడ బహుమానము కావలెను. మావంటిపేదమనుష్యులమాట కేమి!

భీమ—ఓయియ్యా, ప్రతిప[illegible] సహాయమును పుచ్చుకొన్న పక్షమున నీ [illegible] బం[illegible]కోకలు పెట్టవలసినదే. ఏమాత్రము సొ[illegible]

బంటు—అ[illegible] బిడ్డలకు సరిగా నా[illegible] కొరవడు[illegible] అదికూడ నెలనెలకు [illegible] నాలుగునెలలకో యారునెలలకో మంత్రిగారి చిత్త[illegible] [illegible] కాబట్టి మే మూరు గొట్టకొను తినవలసినవాళ్లమే.

భీమ:—క్రొత్తవాళ్లము. మే [illegible]

బంటు:—క్రొత్తప్రాంతలతో మాకుఁ బనిలేదు. ఈ రాజుగా రనెడుచెట్టు నాశ్ర[illegible]

భీమ:—ఆ చెట్టునీడ నాశ్రయింప వచ్చినబాటసారులమీఁదఁ బత్తులు రెట్టలువేసి పీడించునట్లు [illegible] చేయవచ్చిన కవులను విద్వాంసులను రెట్టలుపట్టుకొని లాగివేయుదురు గాఁబోలు!

బంటు—అంతమాట నకండి! ఈ రాజుగా రనెడుచెఱువులో నున్న చేఁపలము మేము. వారియనుగ్రహము లేనియెడల నెండ కెండిన చెఱువులోని చేఁపలవలె మేము బయటఁబడి నశింతుము.

భీమ:—మీరు చేఁపలు కారు. జలగలు. సరస్సులో దిగినవారిని జలగలు పట్టి నెత్తురు పీల్చినట్లు ప్రభుదర్శనార్థము వచ్చినవారిని మీరు పీక్కొనితిందురు. ఇంతకు నీవు చీటి తీసికొనిపోవుదువా లేదా?

బంటు—మీరు నాబహుమాన మిచ్చెదరా, లేదా?

సోమ—మహాత్మా! యితనిచేతిలో నొకటంకము బెట్టెదను. లేనిచో మనపని జరుగదు. (అని రొక్కటంక మతని కిచ్చుచు న్నాఁడు.)

భీమ:—— [illegible] వేళ [illegible]. కాంపునకు లంచము. [illegible] లంచము. దేవునకు లంచము దక్షిణ [illegible] బ్రాహ్మణునకు [illegible]. ప్రభువునకు లంచము. [illegible] లంచములు స్వీకరింతురు. కా [illegible]. ఉభయులకు సిగ్గులేదు.

అని కవి తనలో ననుకొనుచుండును. అంతలో బంటు లోపలికిఁ బోయితిరిగివచ్చి "అయ్యగారూ! ఇది సమయము గాదు. మహా రాజుగారు పూవులతోఁటలోఁ దిరుగుచున్నారు. చల్లగాలి సేవించుచున్నారు. రేపుదయమున స్నానముచేసి [illegible] దయచేయుఁడు. అప్పుడు మీరాకను ప్రభువులకు [illegible] దను." అని మనవిచేసెను. ఆమాటలు విని భీముఁడు [illegible] ద"నని చెప్పి సోమనాథుని [illegible] పిలిచి [illegible] నిట్లనియె:——"ఓరీ! చూచితివా, యీనాఁటి దినమంత వ్యర్థముగాఁ గడపితిమో. ఉదయమున సాయంకాలమున రాజదర్శనార్థమై మనము ప్రయత్నముచేసినను మనోరథము సిద్ధించినది కాదు. అందుచేత నే నొకకవి లక్ష్మినుద్దేశించి యీతెఱఁగున మొఱపెట్టుకొనెను. "తల్లీ, లక్ష్మీదేవి! రాజుగారు నిద్రపోవుచున్నారు. స్నానము చేయుచున్నారు. భోజనముచేయుచున్నారు. అంతఃపురాంగనలతో ముచ్చటలాడుచున్నారు. ఉద్యానవనములో విహరించుచున్నారు మంత్రులతో మంతనమాడుచున్నారు. కుమారుని ముద్దుపెట్టుకొనుచున్నారు. రాయబారులతో రహస్యమాడుచున్నారు. కోడిపందెములు చిత్తగించుచున్నారు. అని ద్వారపాలకులు పలుకుసిరుత్సాహవచనములు విని యాశాభంగము నొందునట్టి యాచకునిగా నన్ను జేయక నీ క్రీగంటి

చూపులు నాలుగుదెస నించుక ప్రసరింపఁజేయుచుండెను." అనునొక సిద్ధి మాట యిటు ఉండగా ని రాజదర్శన మగుచుండు వర్షము. మహాకవి స్నానము చేసి పరమేశ్వరుని పాదారవిందములకు నమస్కరించుకొనుచు సముఖమున గాని నిరంతరాంతఃస్ఫురణమున్నట్టి నానా ప్రభు దేవతలకును ఎప్పుడును దుర్లభము ఇదియే కొనబడనగ్గరకుఁ వచ్చినారము. రాజ పాదప్రక్షాళనము జేసి సంధ్యవార్చుకొందము. మన సందృష్టమువలె సూర్యబింబము మన స్తమించి నది.

అప్పుడు వారు బసలోఁ బ్రవేశించి యథాయథముగ సంధ్యాకాలానుష్ఠానములఁ దీర్చికొనిరి. గృహయజమానుఁడు భీమకవిని శిష్యుని మిక్కిలి గౌరవించి, యన్నపానాదులిడి యాదరించెను. మహాకవికి మంచము పఱుపు వైచి పండుకొనఁబెట్టి గృహస్థుఁడు వినయభక్తితోఁ గొంతవినరి సపర్యలు గావించెను. విద్యార్థికిఁ దాటియాకులతలగడయుఁ జాపయు నిచ్చెను. ఇరువురు సుఖముగా నిద్రించిరి. గృహపతి తెల్లవాఱకమున్న లేచి కవికాలకృత్యములకుఁ దగిన యేర్పాట్లు జేసెను. భీమకవియు మేలుకాంచి కన్నులు తెఱచుచుకొని మహిమ్న స్తుతిలోని కొన్ని శ్లోకములు చదివి యీశ్వరప్రార్థనము జేసికొని సముచితకాలకృత్యములం దీర్చి శిష్యుఁడును గేస్తు ననుసరింప సత్పురుషుని హృదయమువలె నిర్మలమై దయారసమువలె మధురమైనజలములు గలచెఱువునకుఁ బోయి స్నానముచేసి సూర్యభగవానున కర్ఘ్యప్రదాన మిచ్చి మరల బసజేరి తడిబట్టలు విడిచి కడచినదినమున ధరించినయుడుపులనే మరల దాల్చి మహారాజదర్శనలాలసుఁడై సోమనాథునితోఁ గూడి పోయెను.

రెండవ ప్రకరణము

భీమకవిగారు, శిష్యుడును రాజప్రాసాదముకడకుఁ బోవునప్పటికి నచ్చట బూర్వదినమందున్న వృద్ధసేవకుఁడే యుండె వారికి దణ్ణము బెట్టి,

"బాబులు దయచేసినారా? ఏమిసెల"వని యడిగెను. "సెలవున కేమున్నది. నేను వ్రాసినకమ్మ కళింగగంగుమహారాజుగారి కందఁజేయవలెను. ఇదియే నాకోరిక. నీబహుమానము ముట్టినదిగదా! మహాకార్యమే తరువాయి" యని కవి ప్రత్యుత్తరమిచ్చెను.

"ఇప్పుడే మహారాజు గారు నిద్రమేలుకొని కాల్యకృత్యములు దీర్చుకొనినారు."

"అట్లయిన వెంటనే నాకమ్మ వారి కందఁజేయుము"

"చిత్తము స్వామీ! కమ్మ దయచేయుఁడు."

"ఇదుగో! తీసికో. సమయముజూచి ప్రభువులు సుముఖులై ప్రసన్నులై యున్నప్పుడే యందిమ్ము"

అని కవి తాటియాకు వానిచేతఁ బెట్టెను. సేవకుఁడాకమ్మ దీసికొని "రాజదర్శనమై మీకు బహుమాన మేదైన వచ్చినపక్షమున మరల నాకు బహుమానమిచ్చి సంతోషపెట్టవలయును" అనిచెప్పి లోపలికిఁ జనెను.

భీమకవి సోమనాథుని దగ్గఱకుఁ బిలిచి "ఓరీ! ప్రభు వేమనునో యిప్పుడు దర్శనమిచ్చునో వీలులేదనునో మనము బైలుదేఱునప్పుడు తారాబలము చంద్రబలము జూచుకొని, తిథివారనక్షత్రములు చూచుకొని త్యాజ్యఘడియలు రాకుండ మంచిఘడియలలో బైలుదేఱి వచ్చి

తిరుగదా. కార్యసాఫల్యము ప్రభుచిత్తములో నున్నది" యని పలుక "ప్రభుచిత్తము మనయదృష్టముమీఁద నున్న" దని సోమనాథుఁడు బదులుపలికెను.

"దర్శనమిచ్చి యనుగ్రహించిన పక్షమున నీరాజు పండితులకు మహోపకారులకుఁ దగినపారితోషిక మిత్తురని లోకులు చెప్పుదురు. నీవు చెప్పినట్లు కార్యసిద్ధి మనయదృష్టముమీఁదనే యున్నది. నాత్రారా మాలో మనకొంప కాలిపోయినదిగదా! ఇల్లు మరల కట్టుకొనుటకుగాదా యీరాజుగారి సాయము వేఁడవచ్చినది. దర్శనమిచ్చినా గృహదానముసేయుమని యడిగెదను. అంతమాత్రము చేయఁడా. ఏమో యెవఁడెఱుఁగును. ప్రభువులచిత్తము లొక్కవిధముగా నుండవు. ఒకని ముఖారవిందము చూచినపుడు కారణము లేకయే యింతింత యనరాని యనుగ్రహము గలుగును. వేఱొకనిముఖము చూచినపుడు నిష్కారణముగాఁ గోపము గలుగును. ప్రభునిచిత్తము సరిగానున్నను మంత్రులు చెవులుగొఱికి మనస్సు మరల్పవచ్చును. అంతఃపురసేవకు లంతరాయము గల్పింపవచ్చును. కొండెగాండ్రు కుతంత్రములు పన్న వచ్చును. కలుపుకొన్నయన్నకబళము నోటఁబడునప్పటికి నూఱంతరాయములుండవచ్చును కాని, నాజనకుఁడైన భీమేశ్వరస్వామి రాజుచిత్తమును కృపాయత్తము చేయఁడా." అని తనమనస్సులో నున్న దంతయుఁ గవి సోమనాథునియొద్ద వెళ్లఁబుచ్చెను.

అంతలో ముసలిబంటు కమ్మ దీసికొని కవిసమ్ముఖమునకు వచ్చి నిలిచెను.

"ఏమోయి! కాయా, పండా!" యని సోమనాథుఁ డతని నడిగెను.

"అయ్యగారూ! మీరు వచ్చినవేళ మంచిదిగాదండీ"

అని యారంభించి సేవకుఁ డిట్లు విన్నవించెను— "మహారాజు గారు మిక్కిలి పని తొందరలో నున్నట్లు గనఁబడు చున్నది. నా రాక చూచి మీర లెక్కడ నుండియో యేదో యాలోచించుకొను చున్నారు. అది మంచిసమయము కాదా యని నే నీకవిగారి కమ్మ దీసికొని వెళ్లి పరిచారకులచే బోధింపఁబడి దణ్ణముపెట్టి తీసి కమ్మ చేతికిచ్చితిని. వారు కమ్మ చూచి యేమో యెవరిచ్చినారుగా యని యడిగిరి. "దేవరా! భీమకవియంట. చాల గొప్పవాఁడట. యేలిన వారి దేశము వచ్చినారంట" యని విన్నవించితిని "ఇప్పుడు దర్శన మిచ్చుటకు వీలులేదు. నాకు మనస్స్థిమితములేదు. వ్యవహారపు సందడి యెక్కువగా నున్నది. మఱొకప్పుడు రమ్మనిచెప్పు" మని కమ్మ క్రిందఁ బాఱవైచి నన్ను తక్షణమె పొమ్మనిరి. ఏమిచేయుదును మహాప్రభూ! మీరు బైలుదేరిన వేళ మంచిదిగాదు. మఱొకప్పుడు మంచికాలమున రండి. నాకుఁ సెలవియ్యండి" యని వెడలిపోయెను.

భీమకవియుత్సాహము డిందుపడెను. కొంతసేపు తనయదృష్ట మును, కొంతసేపు దైవమును నిందించుచు "సోమనాథా! జ్యేష్ఠా దేవికి నేను దత్తపుత్త్రుఁడను. లక్ష్మీపుత్త్రుఁడైన మహారాజు సవతి పెద్దమ్మకొడుకు నాదరించునా! నా పెంపుడుతల్లికి నామీఁద నను గ్రహ మింతింతగాదు. నన్నామె విడిచిపెట్టదు. చెడ్డదినములలో నష్టమేగాని లాభముండునా? కానిచో నిక్షేపమువంటికొంప కాలి పోనేల? ఏదో తృణమో పణమో చేతఁబెట్టక దానశీలుఁడైన యీ రాజు నామీఁద నింతదయావిహీనుఁడు గానేల. దానధర్మముల కేమి! దర్శనమైన నొసఁగలేదే? సాటిపండితులలోఁ గవులలో నిది తలవం పులుపనిగాదా? ఎందఱో మహారాజులు కొలువుకూటములలోనికి నే బోయినప్పుడు నన్నుఁ జూచి బంగారుగద్దియలనుండి దిగి పాదము

ఓం.

చెఱకుతునకలు

౧. గుహుఁడు

ఉ. లావు విశాలమున్ గడుబలమ్మును నైనవటమ్ముమీఁద నే
పోవడి లేకయుండెడు విహంగకులాయముఁబోలె వింధ్యమున్
గ్రావముకూటమందు శశికాంతశిలాచయనిర్మితంబు చం
ద్రావతినాఁగ రాచనగ రొక్కట యుండె సురక్షితంబుగాన్. ౧

ఉ. దాని కధీశుఁడైన నృపతల్లజుఁ డాత్మతనూజ నిందుబిం
బానన హంసయాన నసితాలక నుత్పలపత్రలోచనం
బీనపయోధరన్ సుగుణపేటిక పున్నవఁ జేసి కన్యకా
దానము వల్లభాఖ్యపురధారణినేత కొసంగె వేడుకన్. ౨

గీ. తనకుఁ బుష్పవతీరాజ్ఞి దండగాఁగ
నెల్లసుఖములఁ దేలుచు వల్లభపుర
వల్లభుఁడు శిలాదిత్యభూపాలవరుఁడు
మించువేడుకఁ బుడమిఁ బాలించుచుండె. ౩

ఉ. ప్రాణవిభుండు కొల్వు డిగి యంతిపురంబును జేరువెంట వి
న్నాణ మెలర్పఁగాఁ గరమునం గలకంఠసమానకంఠి తా
వీణియఁ బూని వీనులకు విందుగ సన్ననిగాత్ర మొత్తుచున్
ప్రాణము పోయియన్ పగిది పాడుచు నాథుని సేద దేర్చెడున్. ౪

చ. కరము కరంబునం గలిపి కాంతయుఁ గాంతుఁడు సంజవేళలన్
బరిసరసుందరోపవనభవ్యమహీతలదీర్ఘసారసా
కరతటసీమలందు కడఁకన్ విహరింతురు చల్లనీటితుం
పరల వహించుచున్ మలయమారుతముల్ మెయి సోఁకుచుండగన్

చ. సుమముల నిండి సౌరభము చుట్టున చారగ నిందుకొట్టు కుం
దము నిరజాజి మాలతియు దట్టముగాఁ బెనవేసికొన్న కుం
జములఁ బరాగవేదికల సొగసలోచనతోడ ధారణీ
రమణుఁడు కాలమూఁగ గడుపు రాత్రులు వెన్నెలలోన నామనిన్.

సీ. సంపూర్ణపూర్ణిమా చంద్రాతపంబునఁ
గొమరారు శశికాంతకుట్టిమముల
వివిధపుష్పికల తావిసర వేష్టితములై
యింపారు పూపొదరిండ్లలోన
కుసుమితవకుళాదికుజసౌరభంబుల
నలరారు సుందరోద్యానములను
స్ఫటికశిలామయ సౌధాగ్రములయందు
దనరారు కేళికాధామములను

గీ. పతియు సతియును నొండొరుఁ బాయకుండఁ
దుంటవిలుకాని చెయ్వులఁ దొప్పదోఁగి
వత్సరంబులు విఘటికాప్రాయముగను
గడుపుచుండిరి సౌఖ్యసంగతిని దవిలి. ౭

ఉ. దేవియుఁ దాను సౌఖ్యములఁ దేలుచుఁ గాలము పుచ్చుచుండి యా
భూవిభుఁ డొక్కనాఁడు రణభూమిని వైరిమదం బణంప సే
నావృతుఁడై ప్రయాణ మగు చత్తయు బంధులు నున్నవీడు చం
ద్రావతికిన్ సతీమణిని రాణిని బంపెను గర్భధారిణిన్. ౮

గీ. కొడుకు యువరాజు జనియించుఁ గొలదినాళ్ల
కనెడునంతన నిరువురయాత్మలందుఁ
బుట్టి యభివృద్ధియయి పొంగి పొరలుచుండెఁ
బతియు సతియును నొండొరు బాయునపుడు. ౯

చ. కలన జయంబుగాంచి వెనుకన్ జని సేత్వకు నాలుఁబట్టసం
దలఘుతరప్రమోద మెసలారఁగఁ గొన్నిదినాలు ప్రత్తు నన్
తలఁపు జనించి యామనుజనాథుఁడు ధైర్యము సాహసంబునుం
బలము కుతూహలంబు నతిమాత్రముగా నరిగెన్ రణోర్వికన్. ౧౦

చ. సమరజయంబుగాంచి తనచక్కటికిన్ జనుదెంచు భర్తకున్
మమత నొసంగుదాన బహుమానముగా సని స్వర్ణమాచితోఁ
దమక ముమీఱ పైఁడిజలతారునఁ జెలను బూల నల్లెడుం
గమలదళాయతాక్షి శశికాంతశిలామయకుట్టిమంబునన్. ౧౧

ఉ. ఆవనజాక్షి గర్భవతియయ్యును నిత్యము చంద్రశాలకున్
బోవుచు మెట్లమీఁద పదముల్ మెలమెల్లన బెట్టికొంచు యు
ద్ధావనినుండి రాతు లెవరైనను వార్తల దెచ్చుచుందు రన్
భావన కోటమార్గములవైపు కనుంగొనుచుండు నాశతోన్. ౧౨

శా. నీరెండన్ గడసంజ నప్పుడపు డానీరేజపత్రాక్షి య
శ్వారోహాంసతలస్థితోన్నమిత ప్రాసాగ్రప్రభల్ గాంచు ప్రా
కారాధ్వావనిజాతిపంక్తినడుమన్ గాదంబినిన్ బ్రోదినీ
వారంబుంబలె నేత్రనీరజదళద్వంద్వంబు మిన్మిట్లు గాన్. ౧౩

మ. అసితోత్తుంగహయాధిరూఢులయి యోధాగ్రేసరుల్ వచ్చి సం
తసమాచారన్ విభుఁ డంపు నుత్తరము లందంజేయఁగా వారికిం
బసమీఱన్ బహుమానసంగతముగాఁ బ్రత్యుత్తరం బిచ్చి యా
బినజాక్షీమణి పంపుచుండెడును సంప్రీతాంతరంగంబునన్. ౧౪

మ. నినదంబుల్ విని ఘంటమ్రోయఁగ భవానీదేవి దేవాలయం
బునకుం బోవుచు భక్తిఁ బూజనము సల్పున్ రాణి పుష్పావతీ
వనజాతాయత నేత్రి కాంచనసుమవ్రాతంబులన్ సంజలన్
మనుజాధీశు సురక్షితాగమనముం భావించుచున్ నిత్యమున్. ౧౫

సీ. ఆహావమ్మున గెల్చినంది యుత్సాహియై
యెన్నఁడు నావిభుం డిటకు వచ్చి
వచ్చి నేనిచ్చునీబంగారుఁ బువ్వుల
తిలపాఁగ నెప్పుడు తాను దాల్చుఁ
దాల్చి నాచెంత సందముగాఁగ వసియించు
యెంతయుఁ గనుఁబండు వెపుడు నేయు
జేసి సంప్రీతి నాచెవుల కింపుగ యుద్ధ
సంబంధకథ లెప్డు సరవిఁ దెల్పు
గీ. ననుచు మదిలోనఁ దలపోయు చనవరతము
జిలుఁగుచేలంబుపై బుటా చిత్రచిత్ర
గతులఁ గుట్టుచు నొంటరిగా వసించు
నెలఁత చలువరామేడ పై నిలువునందు. ౧౬
చ. నిరతము కుట్టుచుండ నిటు నేర్పున నొక్కదినాన సూచికాం
కురము హఠాత్తుగాఁ గుసుమకోమలగాత్ర కరాంబుజంబునన్
చురుకని నాట నంతటనె చూచెను గెంపటు లొక్కబొట్టునె
త్తురు తనయుత్తరీయమునఁ దోయజనేత్ర సబాష్పనేత్రయై. ౧౭
గీ. నెత్తుమరక పోవంగఁ దా నీటఁ గడుగ
వసన మాద్యంతములకును బ్రాఁకె రంగు
కరముఁ బరిఫుల్లసుమరాజపరిమళంబు
గాలిసోఁకున నల్దెసఁ గ్రమ్ము నట్లు ౧౮
గీ. రక్తమలినంబు ధవళవస్త్రంబు గాంచి
సంతనె మదిని వింతభయమ్ము దోఁచి
కీడు శంకించి ప్రియునకుఁ దోడుతోన
జననిఁ గనుఁగొన నేగి ససంభ్రమముగ. ౧౯

క. హృదయము తల్లడపడు నా
హృదయేశున కెగ్గు దలఁతు నిప్పుడె నే నే
గెద వల్లభపురమున కని
సుదతీమణి యామెతోడ సుడివడిపల్కెన్. ౨౦

చ. కొడుకు జనించునంతవఱకున్ తగునా తనయా ప్రయాణ మీ
వుడుగుము గర్భభార వెటు లోపెద విష్ఠు శ్రమం బలంచుఁ బ
ల్కెడుజనయిత్రిమాట లోకలెక్క యొనర్పక కాంత తా బయల్
వెడలెను రాజపుత్రకులవీరులు కొందఱు వెంటనంటిరాన్. ౨౧

క. కుచభరమున్ గటిభరము
న్కచభరమును గర్భభరము నాల్గిటిమీఁదన్
వచియింప నశక్యంబగు
విచారభరమును ఘటించె విధి నేమందున్. ౨౨

గీ. విభునివిషయంబు దెలిసికో వీరపత్ని
తమకపడుచును వేఱొండుతలఁపు మాని
కుడువు కూరుకు నెఱుఁగక కొండలమునఁ
బోవుచుండెను వల్లభపురమునకును. ౨౩

గీ. రెండువీళ్ల నడుమ నుండె నొక్క యెడారి
కడువిశాల మందుఁ గలదు చిన్న
నగరమొకటి వీరనగరంబనంగను
మలయనామశైలములను జేరి. ౨౪

గీ. వీరనగరంబు చేరువఁ జేరుసరికి
పిడుగు మొత్తిన విధమున వినగనయ్యె
ప్రాణకాంతుఁడు ప్రాణముల్ బవరమునను
గోలుపోయె నటంచును గుండె పగుల. ౨౫

గీ. కాంత కరమునఁగట్టుబంగారుసూది
కాంతునురమున దుర్విపత్ప్రయుక్త
గాఢవిమలిప్తసూచీముఖంబు నాటి
యలఁచు లేకనిమేషంబుసందె సుమ్మ. ౨౬

గీ. స్వప్నశకునములను సర్వమానవ్రులకు
ముందు గలుగఁజేసి పూర్ణముగను
భావికాలగతులు పరమాత్మ సూచించుఁ
దెలియలేముగాని తెలివి లేక. ౨౭

సీ. హృదయభేదకము సంహృతసర్వసౌభాగ్య
మావార్త వినుల సట్టి సోఁకఁ
గన్నుల బాష్పముల్ గ్రమ్మంగ నీయక
నోట నేమాటయు నుడువఁ బోక
మైదువతనపుచిహ్నము ఫాలతిలకమ్ము
కుడిచేతఁ గడుజాలిఁ దుడిచివైచి
మంజులనవరత్నమయజాతిరూపువి
భూషణావళి యూడ్చి ప్రోవు వెట్టి

గీ. యతివ వల్లభనామమాత్రావశిష్ట
నగరవిముఖయై ప్రసవదినములు వేచి
వీరనగరసమీపపృథ్వీధరమున
మలయమున నుండె నొకగుహ మనికి గాఁగ. ౨౮

గీ. అవనినాథునికొకనికి ననుఁగుదుహిత
వసుమతీశునకొకనికిఁ బట్టమహిషి
కొండగుహలోనఁ గాఁపుర ముండవలసె
దైవసంకల్పమున కసాధ్యంబు గలదె? ౨౯

సీ. మకరందమాధుర్య మొకసక్కె మాడెడు
పాయసంబులఁ ద్రావు పల్లవోష్ఠి
మినమినలాడు రాజనపుటన్నమెగాని
భుజియించియెఱుఁగని పూవుఁబోఁణి
యమృతోపమానంబులౌ నపూపంబుల
నారగించెడు సుకుమారగాత్రి
కమ్మనియానేయి గడ్డపెరుంగులు
చవిచూచు కుసుమపేశలశరీర
గీ. బహువిధవ్యంజనమ్ముల భక్షణమ్ము
సేయుచుండెడు పద్మదళాయతాక్షి
చుట్టముల వీడి యొంటిమై నట్టడవిని
యేమి తినుచున్నదో దైవమే యెఱుంగు. ౩౦
క. తనగర్భంబునయందలి
తనయుని బ్రదికించుకొనెడుతత్పరతను నో
టను వేసికొనెడు నెదియేన్
దినఁదలఁచునె యామెకుత్తు దీర్చుకొనంగన్. ౩౧
క. చెలువుఁడు ధారణిఁ బాసిన
వలవంతను సౌఖ్యదముల వదలెను గాకా
లలితాంగి కేమి తక్కువ
వల దన్నను తెచ్చియిచ్చువారలు లేరే. ౩౨
సీ. ప్రమదావనములోని పాదపంబుల మించు
కుజములు లేవె యాకుధరమందు
నిష్కుటంబులలోని పుష్కరిణుల మించు
బావులు లేవె యాపర్వతమున

నుద్యానములలోని యులపంబులను మించు
తీవెలు లేవె యాగ్రామవనములఁ
నారామపద్మాకరానీకముల మించు
సరసులు లేవె యాశైలమునను
గీ. పట్టణోపవనమ్ములఁ బలుకరించు
కీరశారికాపికము లగ్గిరిని లేవె
చింతచేతను గనుల వీక్షింపనైన
మదిని తలఁపదు గాని యమ్మందయాన. 33
సీ. విరిదోఁటలం దల్ల విహరించు మృదులాంఘ్రి
గిరికూటములయందుఁ దిరుగు నేఁడు
శుద్ధాంతమున వసించున దసూర్యంపశ్య
నగతటంబులయందు నడచు నేఁడు
వెన్నెల వడదాఁకు వికచరాజీవాస్య
కొండబండలదండ నుండు నేఁడు
కేళికాసరసులఁ దేలు భృంగాలక
యద్రియూటలఁ దానమాడు నేఁడు
గీ. పట్టిమంచమునను బన్నుండు సుకుమారి
గుట్ట మంచెమీఁదఁ గునుకు నేఁడు
చెలులు పాటఁ బాడఁ గులికెడుకలకంఠి
పులులగర్జితముల నులుకు నేఁడు. 3౪
గీ. అచట నొకశుభదివసోదయమున శుభము
హూర్తమున నశ్రమంబుగ నుత్పలాక్షి
సర్వలక్షణలక్షితు స్మరసమాను
బుండరీకాభనేత్రు సుపుత్రుఁ గాంచె. 3౫

పీఠిక

ఈనాటకము 'సంశయకల్లోల' మనుమహారాష్ట్రనాటకమునకు తెలుఁగు. అనువదించినది కీ॥ శే॥ మాచిరాజు దుర్గాశంకరామాత్యులు రేపల్లెతాలూకా చందవోలు కాపురస్థుఁడు. ఆరువేలనియోగి. తండ్రి భవానీశంకరరావుగారు, తల్లి విజయలక్ష్మమ్మ. రాయపురములో నవంబరు 1870 సం॥లో జన్మించెను. జమీందారులయొద్ద నాస్థానోద్యోగిగాఁ జాలకాలము పనిజేసి నాగపురమున 1930 సంవత్సరము మార్చి 30 తేదీని స్వర్గస్థుఁడయ్యెను.

ఈకవి మహారాష్ట్రభాషనుండి పెక్కు నాటకములాంధ్రములోని కనువదించెను. అందు 'అభినవాంధ్రగ్రంథమాలలోఁ గొన్ని మేము ప్రకటించితిమి. అవి ప్రజామోదము బాగుగా పొందినట్లు వినియుండుటచే మఱికొన్నింటి నీపత్రికయందు ముద్రింపనెంచితిని.

ప్రకాశకుఁడు,

చెలికువాడ వేంకటరామయ్య



పాత్రములు

పురుషులు

1. వాసుదేవరావు	ఒక గృహస్థు
2. శంకరరావు	ఒక ధనికుడు
3. సీతాపతి	శంకరుని మిత్త్రుడు
4. గంగయ్య	వాసుదేవరావు నౌకరు
5. హనుమయ్య	శంకరుని నౌకరు

స్త్రీలు

1. లక్ష్మీదేవి	వాసుదేవరావు భార్య
2. నీలాసుందరి	వేశ్య
3. గౌరి	లక్ష్మీదేవి దాసి
4. వెంకు	నీలాసుందరి చేటి

అపోహా వేశము

మొదటి అంకము

మొదటి రంగము

[ఒక బిచ్చగాడు పాడుతూ వాసుదేవరావు ఇంటిఎదుట నిలుచుండును.]

(పాట)

దొరకదు మానవులకు । ధరణిలోన సుఖము
చరచర జరుగ సం । సరణశకటము

1. బండిచక్రంబులు 5 పడఁతియు పురుషుఁడు
నిండువిశ్వాసం బం 5 దుండు తైలమ్ము.
2. ఆఱిపోయిన యప్పు 5 డాతైల మింత
తేరు కిరకిర మను 5 తెగు తనుయాత్ర.
3. అనుమాన మనునెండ 5 కది యింకిపోవు
ఘనమగు సంశయ 5 మున నద్ది యాఱు.

వాసు—(చికాకుతో) పో! పో! ముష్టి దొరకదుపో! అంతాటక్కరి తనమే. ఇదో సాకు పెట్టి ఆడవాళ్లతో మాటలాడడానికి వచ్చావా? నాకు తెలును పో.

బిచ్చ—ధర్మంచెయ్యడం ఇష్టం లేకపోతే పోనీండి. వ్యర్థముగా నాపైని అపోహపడుతున్నా రేమండి? సంసారములో నిత్యానైమిత్తికాలు

కూడా అపోహముచేత ఒకానొకప్పుడు విమర్శిస్తవి, అందువల్ల సుఖమునకు అంతరాయము కల్గుతుంది ఇది వినండి (పాడుతూ పోవును)

వాసు—వట్టిదొంగవేషం. ఎందుకు వీడికీ కంఠశోష? వీడి ఉపదేశ మెవరికి కావలెను?...నాభార్యతో ఏదోమాట చెప్పమనో లేదా దానికి చీటినివ్వమనో ఎవడో వీడిని పంపియుంటాడు. లేకుంటే అదే వీడినెక్కడికైనా పంపదలచిందో?...అబ్బో! అదెంత జిత్తులమారి! పినతల్లిని చూడబోతాననో, అక్క కబురంపిందనో, మేనత్తకు జబ్బుగానుందనో ఏదో ఒకనెపముకల్పించి ఇల్లు దాటుతుంది... నే నింక దానాటలు సాగనిస్తానా? ఇందుకే ఊరివెలుపల తోటలో బంగాళాకట్టించి అందులో ప్రవేశించాను. దానిపరువది నిలబెట్టుకోవాలి కాని ఆడదాన్ని కాచుకో తిరగడము అనంతునికైనా తరమా?...ఇటీవల రకరకాలయాచకులు బయలుదేరారు. పౌరాణికులమనీ, భక్తులమనీ, సన్యాసులమనీ, వేదాంతులమనీ, బ్రహ్మచారులము బైరాగులమనీ, పెళ్లిచేసుకుంటామనీ, ఒకటేమిటి సర్వాబద్ధములను సృజించి తన్మూలమున గృహస్థులను వంచించి ధనమార్జిస్తున్నారు. వీళ్ల మోసములో పడకుండా కాలక్షేపం చెయ్యడానికే కదా ఊరుబైట నున్నాను. నాభార్యకు ఇల్లు విడువ వలసినపనిలేదు, దాన్ని చూడ్డానికెవరూ ఇక్కడికి రారు. ఐనా దానినొకకంట కనిపెట్టుతూండవలెను. ఒంటిగానుంటే ఊసుపోదు, దానిచేత ఏదైనా చదివించి వింటాను...ఏమే? ఏంచేస్తున్నావు? ఇలా ఓసారి రా!...పలుకదేమి?...(లోపలచూసి) ఎక్కడా కనబడదే. గడపదాటింది...ఔరా! ఇలాగు రాలేదు, ఎక్కడికి పోయింది! నాకంట దుమ్ము చల్లింది; సందేహం లేదు....

గంగులూ! గంగులూ!...ఈదొంగముండకొడుకు దానిలో చేరిన ట్లున్నాడు. రావేమిరా?

[గంగయ్య వచ్చును]

గంగులూ! ఏదిరా అది? ఎటు పోయింది?

గంగ—దేముడుగుడి కెళ్లారు కామోసు.

వాసు—ఇలా రాలేదే!

గంగ—దొడ్డిగుమ్మా న్నెళ్లా రేమో!

వాసు—అలాగా! నీ విప్పుడే వెళ్లి అప్పలస్వామిమేస్త్రీతో చెప్పు దొడ్డిగుమ్మం మూసివేయ మని

గంగ—ఆ ళ్లిప్పుడు పనిలోకి బోతారు.

వాసు—సరే, రాత్రి చెప్పు, రేపుదయము మూసీ మని. ఇన్ని గుమ్మాలూ, ఇన్నికిటికీ లుండడం ముప్పే...గుడికి వెళ్లిందా! బాగా ముస్తాబైందా?

గంగ—అలా గడుగుతా రేటి బాబూ! రోజూలాగే వెళ్లారు.

వాసు—నగలు పెట్టుకుందా? జలతారుపూలచీర కట్టుకుందా! రవలదుద్దులూ, బేసరి, ముక్కుపుడకా, పెట్టుకుందా? అబ్బో! సింగారించుకోకుండా వెళ్లుతుందా గుడికి.

గంగ—అదే టలా గంటారు? పొగరుబోతునని నన్ను నాలుగుతిట్టినా కొట్టినా పడతాను, కాని అమ్మగారి విషయంలో మీరింత వివరంగా అడగడం తగదు బాబూ! ఎందుకాతనో గాని రోజు రోజుకీ అమ్మగారిపట్ల అనుమానం హెచ్చుతూంది.

వాసు—నోరుమూయి—నాకే అపోహ ముంటే అదిమూరుగడప తొక్క గలదా? నే నాడంగినై తుమ్మెదలాగు దానిచుట్టూ కని పెట్టుకొని ఉండడం చూసి మర్యాద నతిక్రమించి స్వేచ్ఛగా ఆట

లాడుతూన్నది. ఆదినుండి నేను కఠినంగా చూస్తూ చీటికీ మాటికీ తన్నుతూంటే చచ్చినకుక్కలా గింట పడిఉండును. చదువుకొన్నదీ సంప్రదాయకుటుంబంలోనిదీ గనుక వెర్రివేషా లుండవని ఉపేక్షించాను. చదువుకొన్నందుకు దానికి దుస్సర్వజ్ఞత్వము బాగా నెత్తి కెక్కింది. ఎంతైనా ఆడది, అవినయానికీ అవివేకానికీ పుట్టిల్లు !

గంగ—అలాగు అమ్మగారిని దూషించడానికి ఆవగింజంత అవకాశ మేనా లేదండి బాబుగారూ! వారియందు దోషం లేదని భగవంతు డెరుగును.

వాసు—ఆవగింజంత అవకాశం లేదని నీ వన్నావు కాని గుమ్మడి పండంత వీలు నాకు కనబడుతూన్నది. గృహచ్ఛిద్రము పైవాళ్లతో చెప్పరాదు; నీవు విశ్వాసపాత్రుడవైన నౌకరువు కనుక నీతో చెప్పుతాను. అది నాపరువు తీసేసింది, నలుగురిలో తలెత్తుకొని తిరగడానికి వీలు లేకుండా చేసింది.

గంగ—అమ్మగారిదినాలు బాగాలేవు గనక మీకిలాంటి అనుమానం కలిగింది. దాని కాధారమే లేదు, అందుచేత చాలాఅనర్థం గలిగింది. ఇందు సిజ మేమీ లేదు.

వాసు—నేను వ్యర్థంగా అపోహపడుతున్నా నన్నావు. మొన్న పెళ్లి ఊరేగింపులో దానిచేష్టలు నాకళ్లతో నేను చూశాను. ఏదో వంక పెట్టి వాళ్లనీ వీళ్లనీ చూసి నవ్వడం, నన్ను చూసినప్పుడెల్ల మొగము చిట్లించుకొని రుసరుసలాడడం, తక్కుతూ తారుతూ ఇటూ అటూ తిరగడం, మగాళ్లతో కులుకుతూ మాట్లాడి వాళ్లని రాసుకొని పోవడం,—ఇంకా ఎన్నని చెప్పను?...పెళ్లైనకొత్తరికం ఇంతపెడసరం లేదు, కన్నెత్తి ఒకరివంక చూడడ మెరుగదు. ఇటీవలఅదేమో కాని అమర్యాద, అలజ్జ, అవినయమూ అన్నీ

వదలిపెట్టి అచ్చువేసి విడిచిన ఆబోతులాగు అల్లాడుతూన్నది. అదుపు ఆజ్ఞమీరి సంచరిస్తూన్నది...ఇప్పటిసంగతి చూడు నన్నడగకుండా నాతో చెప్పకుండా గుడి కెందుకు పోయిందో చెప్పుమరి.

గంగ—రోజూ వెళ్లా లనుకొంటున్నారు, వీలు లేక పోతూంది. నే డెళ్లారు. అదీతప్పే ?

వాసు—తప్పు కా దంటావు, నీ కేమి తెలుసును! దేవుడిదర్శనానికది వెళ్లిం దనుకొంటున్నావు పాపము. ఏమీ ఇంట్లో దేవుడు లేడూ? అక్కడ పూజించరాదూ?...అదో సాకు. చక్కగా అలంకరించుకొని గుడిచుట్టు తిరుగుతూ వీళ్లని చూతామని అక్కడికివచ్చే పోకిరీలకు తమదర్శన మివ్వడానికి—భగవంతుణ్ని చూడాలంటే గుడికి వెళ్లనక్కరలేదు...వీళ్లలాంటివాళ్లు వస్తారని ఎరిగి రౌడీలు మిండగాళ్లు, తరుచుగా అక్కడ చేరుకొని, దేవుడు మాట కేమిగాని, వీ ళ్లొకరినొకరు చూసుకొని పెడతోవలలో పడుతారు.

గంగ—బాబూ! మీ రన్నమాట కేవల మన్యాయం. ఈమాట ఇంకో రంటే ఊరికే పోనిస్తానా ?..

వాసు—దాని ముఖ్యోద్దేశము తెలియకపోవడంచేత నీవు దానిపక్షాన మాట్లాడుతున్నావు. నీవు తినేజీతం నాది చేసేచాకిరీ దానిది—నీకు విశ్వాస ముందా ?

గంగ—అయ్యా! మీకొలువు కొకదండం, నాకు సెలవు దయచేయండి. ఇం కెక్కడైనా కష్టపడి కడుపు నింపుకొంటాను. అమ్మగారివంటిసాధ్విని దూషించేమీబోటివారిఅన్నము నాకు వద్దు. నాజీతము నా కిచ్చివేస్తే నేను పోతాను. (గుడ్డాగుడును మూట కట్టును)

వాసు——(స్వ) ఈముండకొడుకు నిక బెదరించకూడదు. నిజ మెరుగ కుంటే నౌకరీ వదలుకొంటాడా! వీడు నాలాగు ప్రత్యక్షముగా చూడలేదు. (ప్ర) గంగులూ, నేను మాత్ర మది నిజముగా చెడ్డ దనినిశ్చయించినానా? దానిచేష్టలు చూసి అపోహ పడ్డాను—చూశావా, ఆడవాళ్ల విషయములో కళ్లెం బిగించి యుండవలెను గాని సడలించరాదు. ఇదే నాఅభిప్రాయము, నీవు పోయి పని చూసుకో—దా న్నొకకంట కని పెట్టుతూండు.

గంగ——ఆమాట బాగుంది. కళ్లారా చూడకుండా ఆడవాళ్ల విషయమై అపోహపడరాదు బాబూ! గొప్పింటిపడుచును చులకనచేయ రాదు.

వాసు——నే నన్న దంతానిజ మనుకోకు——నీమనసులోతు కనుక్కోవా లని అలా గన్నాను. ఇప్పుడు పోయి కొంతసేపు పోయినాకరా, నీకో ముఖ్యమైనపని చెప్పవలసిఉన్నది.

గంగ——అలాగే——సెలవు (పోవును)

వాసు——వీడిచేతులు తడిచేసి లోంగదీసుకొన్నది. సందేహం లేదు. పశుపతీశ్వరునిగుడికి పోయిం దన్నాడు. అక్కడికి వెళ్లి పట్టి తెచ్చి కట్టిపెడుతాను. దీన్ని పెళ్లాడడ మే గొప్పపొరపాటు.

రెండవ రంగము

(రమాకాంతాలయము ముందర రోడ్డుపై శంకరుడు.)

శంక——నేడు నేను చేయదలచినపని నాప్రాణసఖుడైనసీతాపతి కెంత మాత్రము నచ్చలేదు. వాడిమాటా కొంతవరకు నిజము. నేను చక్కనిరాజమార్గము విడిచి సందులలో దూర నెంచినానని వాడికి కష్టముగానుంది...సరేకాని నే నేమిచేయగలను. చేసికొన్న

— సాహిత్యదీపిక —



మొదటి అధ్యాయము—కళానిర్వచనము.

సృష్టియొక్క ఉపయోగము, సౌందర్యము—భగవత్సృష్టి లోని ప్రతివస్తువు ఏదో విధముగా ఉపచరించును. బొత్తిగా నిరర్థకమైన వస్తువుఉండదు. కొన్నివస్తువులగుణములు మన కిప్పుడు తెలియక పోవచ్చును, కాని మనజ్ఞానము హెచ్చినకొలది నానాటికి వస్తుగుణ వివేచన మనకు అధికముగా సమకూరును. ఉపయోగము కాక ప్రతివస్తువునందు సౌందర్య మనే మఱియొకగుణము కనబడును; ఫల పుష్పాదులు, పశుపక్షులు, కీటపతంగములు, నదీకాసారములు, గ్రహ నక్షత్రములు—మొదలైనవానియందు సౌందర్య మగపడును; అట్లని అనుపయోగములును, కురూపములైనట్టి వస్తువులు లేవని మనము తలంపఁగూడదు. ఉపయోగము, నిరుపయోగము, సురూపము, కురూపములనేలక్షణములు సాపేక్షికగుణములు. ఒకపని కుపచరించిన వస్తువు మఱియొకపనికి ఉపచరించదు; కనుకనే ఉపయోగాహితత సాపేక్షికగుణము, ఇటులనే సురూపము కురూపము అన్యోన్యాశ్రయములు; ఒకదానివలన రెండవది నిరూపింపఁబడును. మంచి తెలిసిన గాని చెడ్డ తెలియదు. పైని వివరించినఉపయోగము సౌందర్యము అనేరెండుగుణములు సాధారణముగా సృష్టియందలి ప్రతిపదార్థమందు అందఱకుఁ గనఁబడును.

భగవత్సృష్టి ననుసరించి మానవులు కొంతసృష్టి చేసిరి. దీనియందును పైని వివరించిన రెండుగుణములును అనగా ఉపయోగము సౌందర్యము స్ఫురించును. ఒకయిల్లుఉన్న దనుకొందము, అది మానవ

సృష్టియని అందఱకు తెలియును. శీతవాతాతపములనుండి అది మన లను రక్షించును. ఇదే దానిఉపయోగము—అది నిర్మించునప్పుడు మనము బుద్ధిబలము, హస్తకౌశలము, ఉపయోగించినచో దానికి సౌందర్య మలవడును, చూచినవారందరు అది యింపుగా నున్నదని అందురు, అదే దానిసౌందర్యగుణము. ఈగుణము లేకదానివిడిచి రెండవది ఉండదు.

కళలు, రసములు—ఏవస్తువైనను మన కుపచరించవలెనని న దాని నిర్మాణమందు కొలదిగానో గొప్పగానో కౌశలము కన్పర్చ వలెను. ఆనేర్పు దాని ఉపయోగమునకును సౌందర్యమునకును ముఖ్య కారణము. దానికే "కళ" అని పేరు. ఇట్టికళలు ఉపయోగకళలు, (Machanical Arts) లలితకళలు (Fine Arts) అని రెండువిధ ములు. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, మొదలైనవారి వృత్తులయందు ఉపయోగకళలున్నవి; వాస్తు, (Architecture) విగ్రహరచన, (Sculpture) చిత్రలేఖనము, గానము, కవిత్వము, లలితకళ లనబ డును. మానవుల కావశ్యకములైన వస్తువులను (చేతిపనులు) నిర్మిం చుటలో ఉపయోగకళలును, వారి కసాధారణానందము కలుగచేయు టలో లలితకళలును ముఖ్యముగా ఉపయోగించబడును. ఈ రెండు రకముల కళలనుబట్టి మానవుల శారీరిక, ఆర్థికోన్నతులు, మానసిక వికాసములు తెలుసుకోవచ్చును.

ఉపచరించిన వస్తువులు సుందరములై యుండవలెనను నియ మము లేదు. మానవులు సౌందర్యోపాసకులు కాబట్టి వారి కుపచ రించువస్తువులకు సౌందర్య మలవడచేయవలె నని సంతతము యత్నము చేయుచుందురు. కడుపున కింపుగానున్న వాటిని కంటి కింపుగాచేసి కొందురు, కాబట్టి చాలవస్తువులు ఉపయోగపడుటయేగాక సుంద

రముగా నుండును. ఈరీతిని రెండువిధములకళలు సమ్మేళనము చెందు చుండును.

తినుట, త్రాగుట, కూర్చుండుట, ఇంకను మరికొన్నిపనులు సులభముగా నెరవేర్చుకొనుటకు ఆవశ్యకమగు వస్తువులను అమర్చుకొనుటలో ఉపయోగకళ లుపచరించును. ఇట్టివస్తువులు మానవుని సభ్యత ననుసరించి హెచ్చుచుండును; అట్లే క్రమేణ సౌందర్యజ్ఞాన మతిశయించి నూతనానంద మావిర్భవించుచుండును. ఇట్టియానందము లేకున్న మనస్సునకు తృప్తి ఉండదు. వస్తువును చూడగానే మనస్సు ప్రసన్నము కాకున్న నది సుందరము కాదన్నమాట—అందువల్లనే వివిధదేశస్థులు వారిసభ్యత (Culture; Civilization) ననుసరించి సౌందర్యాదర్శములు కల్పించుకొందురు. "లోకోభిన్నరుచిః" అను వాక్యమే ఇందుకు తార్కాణము. ఒకదేశమందలి ప్రజలసభ్యతలోనే హెచ్చుతగ్గు లున్నప్పుడు వివిధదేశస్థులమాట వేరే చెప్పవలెనా? అందఱిరుచులు సమానముగా సంస్కరణము చెందియుండవు.

లలితకళలకాధారము :—లలితకళలు రెండువిధములు—కొన్ని నేత్రేంద్రియముద్వారా మానసికతృప్తిని కలుగజేయును. మఱికొన్ని శ్రవణేంద్రియముద్వారా మనస్సును తృప్తిపఱచును. వాస్తు (గృహనిర్మాణము) కళ, మూర్తికళ, (విగ్రహవస్తునిర్మాణము) చిత్రకళ, ఈ మూడును కంటిద్వారా తృప్తి కలుగజేయును, గానము * శ్రవ్య

* కావ్యములు రెండువిధములు:—శ్రవ్యములు, దృశ్యములు; దృశ్యకావ్యము అభినయముతో కూడియుండును, కావునకండ్లతో చూడదగినది. కండ్లవలెనే చెవులు కూడా ఇందుపయోగింపబడును, కానిఅందు ప్రధానమైనవి కండ్లు, శకుంతలా పాత్రమును కన్నులతో చూచి, ఆమాటలు విని పొందు ఆనందము ఆపాత్రము చెప్పుమాటలను మాత్రమే పుస్తకమందు చదివినవారి కుండదు.

కావ్యమును చెవిద్వారా తృప్తిపఱుచును. మొదటిమూడుకళలయందు ఏదోఒకమూర్తియొక్క ఆధార (Meterial medium) ముండకతీరదు, తక్కిన రెంటికి నట్టిఆవశ్యకత అంతగా నుండదు. ఈ మూర్త్యాధారమునుబట్టి లలితకళలు ఉత్తమములు, మధ్యమములు అని విభజింపవచ్చును. మూర్త్యాధార మెంతతక్కువైన కళ అంతఉత్తమ మనిపించుకొనును. ఈ కారణముచేతనే కావ్యకళ అత్యుత్తమ మగును, అందు మూర్త్యాధారము ప్రాయికముగా లేదనియే చెప్పవచ్చును. వాస్తుకళ అన్నిటికంటె ఎక్కువగా మూర్త్యాధారము నపేక్షించును. అట్టియాధారము లేకున్న ఆకళ నిలవనేలేదు. అట్టిమూర్తికి సుందరమైనరూపమును కూర్చుటవల్లనే దానికి లలిత కళలలో తావు దొరకినది. మూర్తికళ ఇంతకన్న కొంచెము తక్కువగా మూర్త్యాధారము నపేక్షించును. మూర్తికారుడు ఏఱాతిముక్కనో లోహశకలమునో తీసుకొని చెక్కి దానికి జీవకళ సమకూర్చును. ఈ జీవకళకును ఱాతిముక్కకును సంబంధము వేరుగా నుండును. మూర్తికళకన్న చిత్రకళకు మూర్త్యాధారము తక్కువ. ఆకృతి కలిగిన ప్రతిపదార్థమునకు పొడవు, వెడల్పు, మందము, అను మూడు పరిమాణములుండును—వాస్తుకారుడు మూర్తికారుడును ఈమూడుగుణములను ఆధారము చేసుకొని తమనేర్పు చూపుదురు; చిత్రకారుడు వీటిలో రెండింటినే ఉపయోగపర్చుకొని మూడవది (మందము) పేరునకు మాత్రమే కన్పఱుచును—తక్కిన రెండుకళలకు మూర్త్యాధారము చాల తక్కువ. చిత్రకారుడు పటముపై ఏదోపదార్థముయొక్క బింబమునే చిత్రించును. బింబప్రతిబింబములకు రూపము, రంగు, పరిమాణము, వీనియందు సామ్యమే ఉండును.

ఇక సంగీతవిషయము. దీనియందు నాదపరిమాణము అనగా స్వరముల ఆరోహణావరోహణములు మూర్త్యాధారములు—వాటిని యింపుగా అమర్చడమువల్ల పలువిధముల భావములు రసములును ఆవిర్భవించును. లలితకళలలో అగ్రస్థానమును కావ్యకళ పొందినది, దీనిలో మూర్తియొక్క ఆవశ్యకత లేనేలేదు. మానవుల మానసిక భావములు తెలియజేయు శబ్దజాలము అనగా వాక్యములు దాని కావశ్యకము—కావ్యమందు అర్థరమణీయత మాత్రమే ఉన్నప్పుడు మూర్త్యాధారమే ఉండదు; శబ్దరమణీయత కల్పించేటప్పుడు గానకళయందువలె నాదరూపమైనమూర్తి ఆధార మగును. పాశ్చాత్యకావ్యకళకన్న భారతీయకావ్యకళయందు నాదరూప మూర్త్యాధార మెక్కువగా ఉండును; కాని అర్థరమణీయతవలె శబ్దరమణీయత కావ్యకళకు అనివార్యమైనఅంగము కాదు. మొదటిది ప్రధానగుణము, రెండవది గౌణము.

లలితకళల ఆధారతత్వము.

పైని వివరింపబడినవిషయములలో సారాంశము లేవనగా

1. కళలకన్నిటికి ఏదోఒకవిధమైన ఆధార మావశ్యకము. అర్థరమణీయత గలకావ్యకళయందుమాత్ర మిది ఉండదు.

2. లలితకళలు చక్షురింద్రియ కర్ణేంద్రియములద్వారా మనస్సుతో సన్నికర్ష (Contact) చెందును. కన్ను, చెవి, ఉపకరణములు.

3. ఈయాధారములు ఉపకరణములును మధ్యస్థములై కళోత్పాదకుని మానసమునకు అతనిరచన చూచినట్టి, లేదా విన్నట్టివారి మానసములకును సంబంధ మేర్పరచి, మొదటివానిభావములు తక్కిన వారియందు పుట్టించి, సాదృశ్యము ఘటించి, ఆనందము కలుగ చేయును. లలితకళ అనేది నిర్మాణచాతురి. దీనిని ఇంద్రియముల

ద్వారా మానస మనుభవించును. ఈయనుభవము బాహ్యవస్తువుల కంటె భిన్నము; ఇట్టివస్తువులు ప్రత్యక్షజ్ఞాన మింద్రియములకు ప్రాప్తించి మనస్సును చేరునుగావున మానవులమనస్సులందు సౌందర్యప్రత్యక్షము కలుగచేయునది లలితకళలని నిర్వచనము చేయవచ్చును.

ఈనిర్వచనము సువ్యక్తమయ్యేటట్లు చేయవలె నంటే ప్రతికళ నెత్తుకొని మూడువిషయములు చర్చించవలెను:—

1. వాటి మూర్త్యాధారము. 2. ఈయాధారమును తెలియ జేసేసాధనము 3. మానసమందు పదార్థము లెట్లు ఎంతవరకూ ప్రత్యక్షమగుచున్న విధము.

వాస్తుకళ—దీని కాధారము ఇటికలు, రాళ్లు, కర్ర, సున్నము మొదలైన పదార్థములు. వీటికి కంటితో సన్నికర్ష మవుతుంది. కాంతి, ఛాయ, రంగు, పరిమాణము, మొదలైనసాధనములు సేకరించి కళానిర్మాత తనరచన చూచువారిమనస్సులయందు అచ్చువేయును. ఇందుకు కారణములు రెండు—అతనికి సజీవపదార్థములగతి మొదలైనవాటిని చూపించు ఆవశ్యకత లేదు; రెండవది అతనిరచనయందు నిర్జీవపదార్థములగుణములే కనబడుచుండును. వీటివలన స్వాభావాను రూపము, మానసికభావములు, కొంతవరకు తెలుసుకోవచ్చును. ఒక కట్టడమును చూసినవెంటనే సర్వసాధారణముగా అందఱూ అది కాపురముండుయిల్లో, దేవాలయమో, ప్రదర్శనశాలయో చెప్ప గలరు, మరికొందఱు దానియందలి శిల్పము హిందువులదో, తురకలదో, లేక క్రైస్తవులదో, చెప్పగలరు. దేవాలయములయందు ప్రార్థనామందిరములయందు ఆయామతములననుసరించి కొన్నిగుర్తు లుండును—హిందూదేవాలయములయందు కలశము, త్రిశూలము, చక్రము, మొదలైనవిఉండును, మహమ్మదీయుల ఆలయములపై

చంద్రరేఖ ఉండును; క్రైస్తవులగుళ్లపైని శిలువ ఉంటుంది; ఇంతేకాక తలుపులు, కిటికీలు, శిఖరము మొదలైనవి వేరై తత్తద్భావములు ద్యోతకము చేయును. ఇదే భావప్రత్యక్షీకరణము. వాస్తుకళయందలి మూర్తి అతిబహుళమై చూచువారిమానసములందు భావోదయమై ఆనందము చేకూర్చును. ఈరెండున్నూ కళానిర్మాతచాతురి దర్శకుల బుద్ధి ననుసరించి అప్రాజ్ఞులకన్న ప్రాజ్ఞులయందు అతిశయించును.

మూర్తికళ—దీని కాధారములైనట్టి, ఖనిజము, ఱాయి, కఱ్ఱ మొదలైనవాటిని చక్కజేసి మూర్తికారుఁడు ఉద్దిష్టాకారము అమర్చి మూలవస్తువుయొక్క రూపము, ఆకారము, మొదలైనగుణములను యథాశక్తి కన్పఱచును. గతి (Movement) మాత్రము కల్పించ లేము; యంత్రసహాయమున్న నిదికూడ శక్యము కాగలదు, కాని ఇట్టిపని మూర్తికళలో చేరదు. వాస్తుకారునికన్న మూర్తికారుని నేర్పు ఉత్తమము. ఱాతిముక్క, లోహఖండము, మట్టి మొదలైన వాటితో సులభముగా జీవము ఉట్టిపడేలాగు చాతురి చూపగలఁడు కావున వాస్తుకారునికన్న భావప్రదర్శనము హెచ్చుగా నుండును. శరీరసౌందర్యము సృష్టిసౌందర్యము, ప్రదర్శించడమే మూర్తికళ యొక్క ముఖ్యోద్దేశము.

చిత్రకళ—చిత్రకళ కాధారములు గుడ్డ, కాగితము, కఱ్ఱ మొదలైనవి. వాటిపై కలము, కుంచె, సుద్ద మొదలైనవాటితో చిత్రకారుడు జీవపదార్థముల సహజరూపము, రంగు, ఆకృతి మొదలైనవి రచించును; మూర్తికారునికన్న ఇతని కాధారాపేక్ష తక్కువ. ఇందుచేతనే తనచాతురి చక్కగా చూపవలెనంటే నేర్పెక్కువగా నుండవలె. ఆతనిరచనయందు ఎత్తుపల్లములు, సమతలము, చేరువ, దూరము, పొడవు, మొదలైన విషయములన్నీ ప్రదర్శించవలెను. మూల

వస్తువు పరిస్థితులన్నియు సూచించేటప్పుడు బింబప్రతిబింబములకు అన్నివిషయములలోను ఐక్యము స్ఫురించుచుండవలెను ఎందుకనిన చిత్రరువునందు మూర్తత్వము తక్కువ, భావోధయ మెక్కువ గా నుంటుంది. వాస్తుమూర్తికారులకంటె చిత్రకారునికి భావప్రదర్శన మెక్కువఅవసర ముంటుంది. ఇతిహాసములోని ఘటనకాని సృష్టిలోని దృశ్యముకాని చిత్రించవలసినప్పుడు వాటికి జీవము పోసి చిత్రకారుడు తనభావభంగియొక్క ప్రతిబింబము చూచువారికనులకు కట్టినట్లు అనగా ప్రత్యక్షములైన విషయములను వదలి పరోక్షములగు మానసికభావములయొక్క సజీవప్రతిమను చిత్రించవలెను. అందుచేతనే చిత్రకళయందు మూర్తిత్వము తక్కువగాను మానసికత (Mentel medium) హెచ్చుగాను ఉండును.

ఇంతవరకును కనులద్వారా మనస్సును తృప్తిపఱచేకళలవిషయము చర్చించినాము. ఇకను చెవిద్వారా మనస్సును తృప్తిపర్చే సంగీతకావ్యకళలగూర్చి చర్చించుదము. ఈరెండింటియందు చిత్రకళయందువలెనే మూర్త్యాధారము తక్కువగాను మానసికభావన హెచ్చుగాను ఉండుననిలోగడ చెప్పియున్నాము.

గానకళ :—గానకళ యంత్రగాత్రములనుండి వెలువడిననాదముపై ఆధారపడును. కొన్ని సిద్ధాంతములప్రకారము నాదనియమము స్థిరపడింది ; ఈ సిద్ధాంతముల నేర్పరుచుటకు చాలాకాలము పట్టెను, సంగీతము సప్తస్వరములపై నాధారపడినది. ఈ స్వరములే అనగా నాదమే గానకళకు మూలకారణము, అవే ఆధారము. ఈ నాదమువల్లనే మనోభావములు ప్రకటితము లగును. సంగీతప్రభావ మతివిస్తృతము, అనాదినుండి మానవులమానసములు సంగీతసుఖ మనుభవించుచున్నవి. సంగీతవశముకాని మానవసంఘములే లేవు. అసభ్యజాతుల

Regd. No. M. సంవత్సరచందా రు. ౨-౦-౦

అభినవాంధ్రగ్రంథమాల

ఆంధ్రనాటకములందు ఆర్యసనాతన ధర్మాదర్శములుకాని, నాటకకళా ప్రౌఢికాని, అధునికాంధ్రసంఘసమస్యాచర్చకాని, నాగరకరుచిసంప్రతీకరణము కాని తరచుగా కానఁబడవు. కనబడినను, ఇంపుగా ఉండవు.

సాహిత్యవిమర్శనియమములు తెల్పే గ్రంథములు లేనేలేవు. కావుననే ఉత్తమ గ్రంథములు ఇప్పుడు వెలువడలేదు.

పాశ్చాత్యులు తొక్కిన క్రొత్తదారులు నిరూపించే రచన మనలో లేదు.

ఈమూడులోటులూ కొంతవరకు పూటుచేయవలెనని ఈగ్రంథమాల స్థాపించినాము. మొదట మనదేశభాషలలో పైని వివరించిన లక్షణములుగల గ్రంథములను తెనిగించి తద్ద్వారా స్వతంత్రరచనకు దారి చూపవలెనని మా ఊహ. భాషాభిమానులు మాకు తగిన ప్రోత్సాహ మిత్తురుగాక అని వేడుచున్నాము.

ఇప్పటికి ప్రచురించిన గ్రంథములు

నాటకములు.

1. చంద్రగుప్త 1-4-0
2. భారతరమణి 1-0-0
3. రాణాప్రతాపసింహ 1-4-0
4. శివాజీశీలము 1-0-0
5. లీలావతీసులోచనలు 1-0-0
6. బిల్వమంగళ 1-0-0
7. శ్రీమాధవాచార్యవిద్యారణ్య 1-0-0
8. చిత్తవృత్తి 1-0-0
9. ఒక పెగ్ 1-0-0
10. పునర్వివాహము 1-0-0
11. తగినశాస్తి 1-0-0
12. సంభాజి నిర్యాణము 1-0-0
13. కళాపాహాడ్ 1-0-0

విమర్శ.

1. సాహిత్యమీమాంస 1-8-0
2. నాటకవిమర్శ 2-0-0

ప్రహసనములు.

1. కొత్తల్లుడు 0-4-0
2. పిసినిగొట్టు 0-4-0

ప్రబంధము.

శ్రీజగన్నాథమాహాత్మ్యము 0-12-0

చెఱకువాడ వేంకటరామయ్య,
భాషామణీ కార్యస్థానము,
రాజమండ్రి.

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయఁడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రింపఁబడి, చెఱకువాడ వేంకటరామయ్యగారిచే ప్రకటింపఁబడియె. 9280-35.

భాషావాణి

సంపాదకులు :—చెఱుకువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧. } రాజమండ్రి. సెప్టెంబరు 1935 { సంచిక ౬.

విషయములు

రాజపోషకులు :

(1) శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ జమీందారువారు.

2) మ॥ రా॥ శ్రీ॥ మంత్రిప్రెగడ నరసింహంపంతులుగారు, మదరాసు.

భగవత్పరాకస్తుతి.

మ. అదియెల్ల గ్రంథముఁ జెప్పనేల, పరమాత్మా ! నామనం బీ వెలుం
గుచు ; నీమేలులు నే నెఱుంగ నెపుడున్ ; నీకన్న నాకెం దెల్లంబగా ;
త్వదుపాసోపకృతుల్, కృతజ్ఞతఁ గరద్వంద్వంబు ఫాలంబునన్
గదియం జేర్చి సదా స్మరింతుఁ ; గరుణాఘనా ! భక్తచింతామణీ.

మ. వలుమారు తారసిల్లు చాటి నిజమున్ ; భక్తాళి నేడ్పించి య
వ్వల నవ్వించుట నీస్వభావము ; సుఖస్వాంతస్య పుష్టైననే
తెలియన్వచ్చు ; గభీరభావుఁడ ! భవద్దివ్యన్ని గూఢార్థ చ
ర్యలజాడల్ గన మూఢు లోపడరు ; దేవా ! భక్తచింతామణీ.

మ. మొలబంటేదవులోన సంభవము గాఁగన్ మోఁకాలుబంటంచు లో
కులు వాకొందురు, చిక్క ; మంచుల కిదే గు ; ర్తిభవాభీలదు
గ్జలధిన్ లోఁతెఱఁగ మున్గియుండఁ, బయికిచ్చార్థసార్థ మీవింత సన్
దలయెత్తించుట కల్లసింతుఁ ; బరమాత్మా ! భక్తచింతామణీ.

శా. ఆకాశంబున సూర్యచంద్రులను, దేవా ! నాసికన్ నాడులన్,
మాకన్ద్రోయిని తెప్పలన్, దినములున్ గంటల్ నిమేషంబులున్,
మాకుం దెల్ప సమర్చి ; తి వ్వెతిఁగి, క్షీణం బాయు వౌచుండఁగా,
లోకుల్ దల్పరు, నిత్యజీవకథ నేలో ? భక్తచింతామణీ.

శా. శ్రేయోదాయక ! గంటి మజ్జనితిథిం జిత్రోడుయుక్తంబు, దీ
ర్ఘాయుస్సీ పిడ, భావ శ్రావణపుశుద్ధార్థంబునం బంచమిం ;
బ్రాయం బెంచఁగ నేఁటి కెన్నదివముల్ నాకయ్యె లోకేశ ! నీ
చేయూఁతక్క ఱ మొక్క డిప్పుడెనుమీ ; శ్రీ భక్తచింతామణీ.

(మహిమ)

మ. ననులోకంబుఁ దరింపఁజేయుటకునై నాపైకృపం జేసి మ
న్మనమం దుండి భవన్మహత్త్వము జగద్వ్యాప్తంబు గావింతు, లో
జనియింపంగ ద్వదంఘ్రియుగ్మమున నిశ్చాంచల్యసద్భక్తి ప్రా
గ్జనిపుణ్యంబునఁ బుట్టువారికి ; మహేశా ! భక్తచింతామణీ.

మ. తెలియం ద్వన్మహిమాను భావమున సంధిల్లున్ భవద్భక్తి, భ
క్తి లభింపన్ నశియించు దుష్క్రియలు, దుష్కృత్యప్రణాశంబునన్
గలుగుం బావకభూర్యనుగ్రహ; మనుగ్రాహ్యుండుగా నీకు, ని
శ్చలతత్త్వజ్ఞత ముక్తి గాంచు నరుఁ; డీశా! భక్తచింతామణీ

మ. మనుమున్ గన్గొన విచ్చి కాంచక జగమ్మున్, నిన్ను ధ్యానింతు, మ
న్మనమందున్; మునిముఖ్యవంద్య! తొలుదొల్తం బల్కకే పల్కునో
ర, నుతింతున్ నతి సల్పి త్వన్మహిమమున్, బ్రహ్మాండనిర్మాణ! వే
గనె; లగ్గుల్ లభియింప, నెగ్గు లెడలంగా; భక్తచింతామణీ.

శా. ఆనందింత్రు మహాత్త్వపుంబరిమళం బాఘ్రాణముం జేయుచున్,
ధ్యానస్వాదుమరందపాన మొద నాప్యాయంబుగా సల్పుచున్,
మేనుల్ విశ్వము సర్వమున్ మఱచి, స్వామీ! మీలితాక్షుల్ మహా
మానుల్ త్వత్పదపద్మసన్నిధి; మహాత్మా! భక్తచింతామణీ.


మ. అరరే నిద్రను రా మెలంకువ యెటో యాకస్మికం బీశ! నా,
కరరే! విశ్వము సర్వ మయ్యో జడమం చాశ్చర్యమై, తోఁచె న
త్తఱి, నేకార్ణవమైననాఁ డుదధిమధ్యాంతం, బండి మఱ్ఱాకునం
దరవిందానను నాభిఁ గాంచు శిశుచర్యల్; భక్తచింతామణీ.

—* భగవత్సేవ *—

శా. శ్రీవిశ్వోద్గతికారణుండ వగుటన్, శ్రేయోభిలాషుల్ జనుల్
గావింపన్వలె నీదు సేవ, సకలంకం బైన భక్తిన్ సదా;
దేవా! సాధులబాధ మాన్పి మనుపం దిక్కెవరా వా! దెసల్
ప్రోవం బూనితి వార్తరక్షబిరుదంబున్; భక్తచింతామణీ.

మ. పువులం బుణ్కి భవత్పదాంబుజయుగంబుం బూజ గావించినన్,
నవయుం దీపలు వాడుఁ బూవులని, నే నాథా! రసస్యందివా
జ్ఞవపద్యంబుల నర్చనల్ సలుపుదుం, దద్దివ్యనిర్మాల్యమున్,
భవహం బంచును భక్తులెల్ల హృదిఁ దాల్పన్; భక్తచింతామణీ.

కుంభలగ్న జాతకము




కుంభలగ్నమున జననమొందిన స్త్రీపురుషులలోను, తులాలగ్నంబున బుట్టిన స్త్రీలలోను నధికసౌందర్యవంతు లుందు రని చెప్పవచ్చును. కుంభలగ్న జాతకులు మధ్యస్థమైనపొడవు సరిసమానమైనలావును గల శరీరసౌష్ఠవము గలవారు. అందమైన అవయవములు. దేహకాంతి ఎఱుపు, పసుపు, వర్ణములమిశ్రమమై మనోజ్ఞమై యుండును. ఒక వేళ మిక్కిలి నల్లగానున్నను నిగనిగలాడు చొకవిశేషముగ బసందుగనే యుండును. నేత్రములు విశాలములై సుందరములయి యొకింతరక్తకాంతి గలవై యుండును. శిరోజములు మిక్కిలి నీలకాంతిగలవి కావు. వెడదనుదురు ఎత్తుగానుండును. ఈ లగ్నజాతకులు దయాంతఃకరణులు విశాలహృదయులు. సత్యప్రీతిగలవారు. కోపస్వభావులు గారు. ఉడికినను పైకి గానరానీయరు. మిక్కిలి శాంతమైనవారు. ఓర్పు గలవారు. ఎప్పుడును తొందరపడరు. నిష్కపటులు. స్వగౌరవమును కాపాడుకొనుటకు ప్రయత్నించుచుందురు. సమయము స్థానము నెఱింగి సంచరించుచుందురు. స్థిరమైన బుద్ధిగలవారు. చపలత్వము లేదు. ఏ పనినైనను బట్టుదలతో నిర్వర్తింతురు. తలంచినకార్య మగు పఱతురు, మధ్య నెన్నియభ్యంతరములు గల్గినను బట్టినపట్టు విడువరు. ఈ జాతకులు స్నేహపాత్రులు వీరి మైత్రియందును స్థిరత గలదు. కావున మంచిస్నేహబృందము వీరికిగలదు. వీరు తఱచు సభలయందు, సంఘములయందు, సమాజములయందు, క్లబ్బులయందు పదిమంది కలియుచోట్ల నుండెడిస్వభావము గలవారు. చర్చలలో, వాదప్రతివాదములలో, తర్కములలో, ఉపన్యాసముల బాల్గొనుచుందురు. కాని

యొక్క ఆ యుండిన గాని సులభముగ ... అనవసర
మైనవానిని గల్పించుకొనుటకు ... శ్రేయస్కర మగునుపా
యముల నాలోచించుచుందురు. ... "స్వోదర్యాయము" నుపదేశిం
చుచుందురు. బోధించుచుందురు ... స్త్రములకు ... నగ
వర్ప్రసురు. అన్ని ... ము విశాలమర్యాద
లను సంపాదించుకొందురు

కుంభలగ్నజాతకులకు సాధారణముగ గ్రంథపఠనయందు నుప
న్యాసము లిచ్చుటయందు, కుటుంబ సంగీతము, నాట్యము, మొద
లగు సత్కృత్యకళలయందు, ప్రవేశము గలదు. బుద్ధి నుపయోగింప
శక్తిగలవారు. వ్యర్థముగా కాలము గడుప నేరరు. ధనసంపాదనకొ
ఱకు నైతము నెక్కుడు పాటుబడుదురు. అపేక్ష యధికమైనను దగి
నంతఫలము జేకూరదు. వీరు కాలమున రెండువిధములుగ ధన మార్జిం
తురు. అందు నొకటి బైకి వెల్లడిజేయుటకు దగనిదై రహస్యమైనదిగా
నుండును. రసాయనసంబంధమైన పరిశోధనయందు, పరిపాలకులవైపున
నపరాధపరిశోధకోద్యోగమునైను యుండవచ్చును. ఈ జాతకులకు
దోడబుట్టినవారు కొలదిగ మాత్రముందురు. వారితో నైకమత్య
మంతగా నుండదు. తండ్రి వీరిచిన్నతనమందే చనిపోవును. ఈ లగ్న
జాతకులకు సంతాన మధికముగానే యుండును. జ్యేష్ఠపుత్రునివలన
నీజాతకులకు గొన్ని చిక్కులు సంభవించును. ఈ జాతకులకు వివాహ
మున్ను చిన్నతనమందే జరుగును. భార్యతో నన్యోన్యముగ నుందురు.
వీరిప్రేమ గాఢమైనది. మొదటినుండి చివరవఱకు భార్య నాకేతీరున
ప్రేమింతురు. వీరికి జీర్ణకోశసంబంధమైన, రక్తసంబంధమైన, వ్యాధులు
సంభవమగును. లగ్నముయొక్క మూడుభాగములలోను మూడవ
భాగము శుభమైనది.

మీనలగ్న జాతకము



మీనలగ్నమున బుట్టినవారు, కొంచెము కుఱుచగ నుందురు. గుండ్రనైన యవయవములు. కండగలిగిన శరీరము. తాకిన మెత్తగ నుండును. సుకుమారులవలె కాన్పింతురు. చేతులు, కాళ్లు, కుఱుచగ నుండును. పాదములు చిన్నవి. మృదువుగ నుండును. ముఖము కోలగ నుండును. విశాలమగు నేత్రములు, సగము తెఱచుకొని యిప్పుడే నిద్రనుండి లేచిన ట్లుండును. కణతలసమీపమున వెంట్రుకలు త్వరలో నెఱయును. ఈ జాతకులు మొత్తముమీద మిక్కిలి దారుఢ్యవంతులు, నారోగ్యవంతులు కారు, ఒకింత మద్యపానాసక్తులు. కుంభలగ్నజాతకు లెంతస్థిరమనస్కులో మీనలగ్నజాతకులంత చపలస్వభావులు. అతిమెత్తని మనస్సు గలవారు. తమయెడల నెట్టియపరాధ మొనర్చినట్టివారినైనను క్షమింతురు. లోకములో గాన్పించు కొఱతలనుగూర్చి విచారించుచుందురు. దురదృష్టవంతులను జూచి విసుగుకొనరు. సహింపగలరు. వీరికి దాతృత్వము హెచ్చు. తమకున్నదా లేదా యనువిచారణ లేదు. తమయొద్ద నున్న యాఖరు డబ్బునుసైతము కష్టములోనున్న యితరునికిచ్చివేయుదురు. అధికమైన యభేదప్రతిపత్తి గలవారు. మానవకోటికి జీవయాత్రయందుగల కష్టములను గ్రహింపగలరు. కాని యీజాతకు లసమర్థులు. దురదృష్టవంతులు. ఘనమైన యాశలతో కాలక్షేపము జేయుచుందురు. భ్రాంత్యాత్మకులు. భావప్రపంచమందే యహరహము సంచరించుచుందురు అది యద్భుతమైన కల్పనలతో రసములతో నిండియుండును. స్వప్నములన్న వీరికి నమ్మకము. దారిద్ర్యస్థితిలో నున్నను సంతుష్టిని

యానందమును గల్పించుకొని విలాసముగ జీవనము జేయుచుందురు. ధైర్యసామర్థ్యములు రెంటును యీజాతకులకు తక్కువ. పైన, యుపేక్ష యశ్రద్ధ, నిర్లక్ష్యము, బద్ధకము, మోహము. ఈవేళవని రేపు, రేపటి దెల్లుండి యనవస్థలిచ్చుకు. అధికమైన తెలివి సమయస్ఫూర్తి గలవారు. పరిహాసముగ, వినోదముగ మాట్లాడుచుందురు. విమర్శనాశక్తి వీరికి విశదరీకము.

మీనలగ్నజాతకులు కవితాచాతుర్యము గలవారు. దేశములో ప్రసిద్ధికెక్కెడు గ్రంథకర్తలలోను, కవులలోను, పెక్కు లీలగ్నమున జన్మించిన వారిలో నుండురు. వీరియొక్క స్మృతిచంచలమైన దగుటవలన సర్వదా నూతనభావములను స్ఫురింపజేయుచుండును. ఈ జాతకుల స్వభావము గుర్తెరుంగుట కష్టము. క్షణక్షణము మారుచుండును. సమయానుకూలముగ నుద్దేశ్యములను మార్చుకొందురు. అదియును గాక వీరి కత్యంతమిత్రులగువారు చెప్పినట్లు, చేయునట్లు తమ యభ్యాసములను నియమములను మార్చుకొందురు. ప్రపంచమున లభ్యమగు మంచిపదార్థము లనుభవింపవలె నని భోగముతో గూడిన జీవనము జేయవలె నని యెల్లప్పుడు వీరికి గోరిక. అందులకై వ్యర్థమైన వ్యయముల నొనర్చుదురు. బడాయికొఱకు గొన్నిటిని జేయుచుందురు. వీరు నిలుకడ లేనివారగుటచే వీరిస్నేహితులు విరోధు లగుదురు. విరోధులు మిత్రు లగుదురు. ఇతరులతో నచిరకాలములో నపరిమిత మైత్రి గల్గును. నివాసగృహములు, గ్రామములు వీ రిట్టె మార్చుచుందురు. మిక్కిలి దూరదేశములకు నొక్కొక్కప్పు డితరదేశములకు పోవుటయు సంభవించును. అటులనె ధన మార్జించుమార్గములును భేదించుచుండును. అత్యధికమైన మేధాశక్తి గలవారు. బుద్ధిసూక్ష్మత తీక్ష్ణత యధికము. మిక్కిలిచక్కగ సంభాషింప గల్గుదురు. పరభాష

లును త్వరలో వీరి కబ్బగలవు. ధనము సులువుగ కష్టపడకయే సంపాదింతురు. అట్టివృత్తులనే యెన్నుకొందురు. సర్వసామాన్యముగ గ్రంథరచనయే యనుకూలించును. తల్లిదండ్రులు చిన్నతనమునుండియు వీరి క్షేమము గనుగొనరు. వీరికి సోదరులసంఖ్య హెచ్చు. అందుచే పిత్రార్జితమున్నను విభాగములగుటచే జీవనోపాధికి చాలియుండదు. ఈజాతకులకు తమకంటె ముందే భార్య చనిపోవును. కావున నొక్కొక్కతరి వీరికి ద్వితీయవివాహ మగుటయు సంభవింపవచ్చును. వీరికి సంతానము హీనము. ఈజాతకులకు చీలమండలకు, పాదములకు నేత్రములకు, గుండెకు, మూత్రపిండములకు సంబంధించిన వ్యాధులు గల్గును. లగ్నముయొక్క మూడుభాగములలోను మొదటిభాగము శుభమైనది.—


* మేషలగ్నజాతకుల స్వరూపము

పొడవైనమెడ, పలుచనై కోలగానుండు ముఖము సన్ననిగడ్డమును ఈజాతకులు గల్గియుందురు. వెడల్పైన కణతలు, సన్నని శిరోజములు ఏదో యొకవిధమైన మచ్చ ముఖముయొక్క పైభాగమున నుండును. సన్నముగా కొంచెము పొడవుగా నుందురు గాని, దేహము కండరములుగల్గి యందమైన యాకారముగలదిగా నుండును. ఎఱుపు వర్ణముగల శరీరము, నేత్రములయందు రక్తజీర లుండును. తీక్ష్ణమైన దృక్కులు. కంఠధ్వనియు బాగుగ తెలియుచుండును. మీసములు శిరోజములంత నలుపుగా నుండవు. ఒకొక్కప్పుడు తామ్రవర్ణముగా గూడ నుండవచ్చును. కనుబొమల చివరభాగములు పైకి వంగియుం

* మొదటిమూడు లగ్నముల జాతకుల రూపములను వెనుక వ్రాయనందున నిపుడు పూర్తి చేయడమయినది.

డును. లగ్నముయొక్క మూడుభాగములలో మొదటిరెండును శుభ మైనవి.

వృషభలగ్న జాతకుల స్వరూపము



ఈజాతకులకు కఱుచయై దృఢమైన మెడ. లావుగ నుండును. భుజములును బలిష్ఠములై యుండును. పెద్దపెద్ద పెదవులును, విశాల మైన నోరును, గల్గియుందురు. నాసికారంధ్రములు పెద్దవిగా నుండును. శిరోజములు ఉంగరములు జుట్టుకొనును. కంటిపాప లతి నీలవర్ణముగా నుండును వీరికి విశాలమైన చూపులు—వీరు కొంచము కుఱుచగనే యుందు రని చెప్పవచ్చును. రక్తమాంసములు గల్గినదేహము, దళమై బలముగ నుండును. ఈజాతకుల కంఠధ్వని మధురముగాను సన్నము గను నుండును. ఈలగ్నమున జన్మించినవారిలో నెక్కువమంది శ్యామ లవర్ణముగ నుందురు. స్త్రీలైనయెడల మిక్కిలి యందమైనచాయ గల్గియుందురు— లగ్నముయొక్క మూడుభాగములలో రెండవ భాగము మిక్కిలి శుభమైనది.

మిధునలగ్న జాతకుల స్వరూపము

ఈలగ్నమున జన్మించినవారిది తిన్ననైన పొడవైన దేహము. చేతులవ్రేళ్లు, పాదములు మిక్కిలిపొడవుగా నుండును. దీర్ఘమైన నాసిక. విశాలమైన నుదుటిభాగము, వెడల్పుపొడవులు సమమై గుండ్ర ముగ నుండును. నేత్రములు విశాలములు కాకపోయినను సుందరములై లోని తెలివి నగపర్చుచుండును. ముఖవర్చస్సును నట్టిదే. కణతలయొద్ద పచ్చనరములు పైకి కనపించును. లగ్నముయొక్క మూడుభాగముల లోను మూడవభాగము మిక్కిలిశుభమైనది.

శంక—సీతాపతీ, మానవస్వభావ [illegible] [illegible] స్వరూపా ట్యాభినయాల్లో నిపుణ స్త్రీలు [illegible] [illegible] ఇక కళావంతులమాట చెప్పనా [illegible] [illegible] మరుగుపరచి, పైకి ఇంకో భావం వెల్లడి [illegible] [illegible] శైశవం నుండి అభ్యసించినవిద్య భావ్యాంతర [illegible] ప్రత్యు [illegible] కీర్తా [illegible] వాళ్లు నేర్చుకొనే అభినయమే [illegible] [illegible] మోసపోకూడదు. "స్త్రీణాం చ [illegible] [illegible] [illegible] జానాతి, కుతో మనుష్యః"

[illegible]



శ్రీ [illegible]

మూడవ అంకము

మొదటి రంగము—వాసుదేవరావిల్లు

(లక్ష్మీదేవి ప్రవేశించును.)

లక్ష్మి—నిన్న వైద్యనాథమూర్తిగారి భార్య పంపిన చీటీకి నేడైనా జవాబు రావలెను. ఎంచేత రాలేదో? మధ్య ఎవరేనా పుచ్చుకొన్నారా? గంగులూ! ఏమిచేస్తున్నావిలాగా! (వాడువచ్చును)

గంగ—కచేరిసావిడిలో జంబుకానా పరవబోతున్నానమ్మా.

లక్ష్మి—(స్వ) వీడు గడుసువాడు—తెలిసినా చెప్పడు. (పైకి) చూడు, నిన్నగాని నేడుగాని నాకొరకెవరైనా చీటితీసికొని వచ్చారా? ప్రమాణపూర్తిగా నిజంచెప్పు.

గంగ—నిజంగా నే నెరుగనమ్మా. ఎవరైనా రావలసివుండాలా?

లక్ష్మి—నీ కెందుకా గోల? అడిగిందానికి జవాబు చెప్పు.

గంగ—ఎవరూ రానేదండి.

లక్ష్మి—నిన్న పొద్దుట అయ్యగారు నిన్నెక్కడికి పంపారు? నిజంచెప్పు.

గంగ—(స్వ) శెప్పొద్దని వారంటారు, సెప్పమని వీరంటారు. అడకత్తెర్లో పోకనాగుంది నా బతుకు. కిక్కురుమనకుండా ఊరకుంటాను.

లక్ష్మి—మాటపెగలదేం? ఎక్కడికివెళ్లావు?

గంగ—ఎక్కడికీ నేదండి; కుక్కని తిప్పుకొచ్చాను, గుర్రానికి దాణా పెట్టాను; నే నెటో వెళ్లానని మీ కెవరు చెప్పారు?

లక్ష్మి—కరపిశాచి పట్టింది. నీ కేం పట్టె వెళ్లావ్ర! నిజంగా చెప్పు.

గంగ—ఎక్కడికీ నేనండి...

లక్ష్మి—నీవు మునిపిడవంటు నంటి వ సోద్యం. సంబరకింప్రాణా ఈ బావుకాని కడుపులింకా చివమేు...చూడు ఎవరో వచ్చినట్లుంది—అయ్యగారి రహస్యాన్నే హితులు కాజోలు. ఇలుసంటి పట్టుసులు సానానము వారిని చూసిచింపి ఏదో మాటలనుదపిలాగుంది. విను.

గంగ—అమ్మగారూ, నా మీద మీాకు నమ్మకం...

లక్ష్మి—ఊరుకో. మాట నాకు వినబడుతుందని గోలచేస్తున్నావా? పాజీ!

గంగ—నరేనండి—కోప్పడకండి—ఊరుకుంటాను.

లక్ష్మి—వటవట నాగక ఇక్కడినుంచిపో...(గాడు వెళ్లగా గౌరి వచ్చును) ఓహో! దయచేశారా! ఇంత సేపూ ఎక్కడున్నారు? నన్నడక్కుండా ఎక్కడికి పోయావు, ముందదిచెప్పు, వంగనాచీ!

గౌరి—కోప్పడకండమ్మా. పాపం కృష్ణవేణిని మీారు నానామాట లన్నారు. నన్నన్నన్నా పర్వాలేదు కాని పైమనిషి నలాగనడం మంచిదా? దాన్ని ఓదార్చుదామని వెళ్లాను.

లక్ష్మి—ఓహో! నిజంగా జరిగింది మభ్యపెట్టుమని దానికి సలహా యివ్వడానికి వెళ్లావు కాబోలు? నీ వా ముండనోరు కట్టగలవు కాని భద్రమ్మనడిగి నేను నిజం కనుక్కోలేనను కొన్నావా? మీా అందరి రోగం కుదురుస్తానుండు. నా పనికడ్డు తగుల్తావా? ఉండుండు, నీకుతగిన శిక్షచేస్తాను.

గౌరి—నా మాట వినిపించుకోరేం? మీా పనిమీాదనే వెళ్లానండి.

లక్ష్మి—నా పనిమీాదనా? ఎంతటక్కరివే, నీ మాట నమ్ముతానా?

గౌరి—అక్కడో చిత్రం జరిగింది. అయ్యగారిమీాద మీా కనుమానం కలగడానికి కొన్నినిదర్శనా లక్కడ కనబడ్డాయి.

లక్ష్మి—అవును. ఏమిటట? నీకేం చెప్పాం చెప్పు.
గౌరి—కృష్ణవేణి ఏం అంత మాట చెప్పలేదండి.
లక్ష్మి—ఎలాగా? సర్గరక్షణ ఆ మహాకొండో చెప్పు.
గౌరి—అయ్యగారు రోజు చెప్పారంటే మనగంగయ్య ఆ వాళ పొద్దున్న కృష్ణవేణి దగ్గరకు పోయాడట
లక్ష్మి—ఎక్కడికో వెళ్ళాడు? ఏమిటట్రా? అన్నా గంగయ్యా! ఎంత గడుసువురా నీవు!...ఆ కబురేమిటే!
గౌరి—నటే. రాత్రి చీకటికమ్మినాక కృష్ణవేణి మనమామిడితోపులో అయ్యగారితో ఒంటిగా ఏదో మాట్లాడాలట!
లక్ష్మి—చీకట్లో మాటలా? అనాడు నేసిదే అంటే నీవు నమ్మలేదు, తెలివి తేటలు ఎన్నో కల్లాయి.
గౌరి—ఇంకా వినండి. దాన్ని ఎట్లా రమ్మన్నారో విన్నారా?
లక్ష్మి—ఎలాగు రమ్మంటాడు? శృంగారించుకొని...
గౌరి—వినండి చీకటిపడ్డ తర్వాత ఎవరికంటా పడకుండా (సేవకుడు వచ్చును.)
లక్ష్మి—ఏమిరా? అడక్కుండా పోల్పకుండా లోపలికి దూసుకో వచ్చావు! వెళ్లు పైకి.
సేవ—ఎవరో పెద్దమనిషి. ఏదోపనిమీద అయ్యగారితో మాట్లాడా లని వచ్చారండి.
లక్ష్మి—(స్వ) వటంగురించి కాబోలు! సరిసరి—నేననుకొన్నదే! ఇతనివల్లకొంత భోగట్టా తెలుస్తుంది (సేవకునితో) ఒరే, వార్ని లోనికిరమ్మను, నీవు పో! (గౌరితో) గంగయ్య దానింటికా వెళ్లాడూ! మా వారు కృష్ణవేణిని సాయంత్రం తమ దర్శనానికి రమ్మన్నారూ! ఇంకా ఏం చెప్పారన్నావు?

గౌరి——ఇంక కృష్ణవేణి ఉడికిపోతుంది——మగవాళ్ళ నమ్మకమున్నదా?
అయితే చీకట్లో——ఒంటరిగా—— మామిడితోటలో——ముసుగు వేసుకొని కూర్చున్నారు.

లక్ష్మి——ముసుగు వేసుకోడం ఎవరికీ కనబడకుండా ఉండేటందుకు——ఎందుకు పిలిచారో అందరికీ విశదమే. ఎవడో కాని అతడువచ్చాడు. మాటాడుదామా వద్దా అనిపిస్తూంది కాని మాటాడక వీలులేదు. గౌరీ! నీవాగదిలో ఉండు——ఇతడు వెళ్ళినతర్వాత మాట్లాడుదాం, (అదిపోవును) చీకట్లో ముసుగట! పిల్లి కళ్ళుమూసుకొని పాలు తాగుతూ జగమంతా చీకటనుకొంటుంది!

(శంకరరావు వచ్చును)

కంఠ్యం కూర్చోండు.

శం——నాను దేవరావుగారితో కొంత ప్రసంగించాలి——వారిదర్శనం ఎప్పుడవుతుంది?

లక్ష్మి——పటం గురించేనా?

శంక——మీరు సరిగా ఊహించారు. నేను నాపటం ఒక వేశ్యకిచ్చాను. అందేదీ వింతలేదు. కాని ప్రస్తుతం ఒక సున్నితమైన అంశం తేల్చుకోడానికి అది ఆవశ్యకం. నాసుఖదుఃఖములు దాన్నాశ్రయించి ఉన్నవి——అదే వాటికాధారం.

లక్ష్మి——ఆమాట చెప్పనక్కరలేదు. ఆమె ప్రాయమెంత? చక్కందా?

శంక——అద్వితీయసుందరి——పదిహేను పదహారేళ్ళుంటాయి——ఆపటం అదెవరికో యిచ్చిందని నాకు సందేహం.

లక్ష్మి——మీసందేహం నిజం——నాకూ అదే సందేహం కలిగింది. మనస్సులోనే ఉంచుకొన్నాను.

శంక——నాను దేవరావు కిచ్చిందనేనా?

లక్ష్మి— ఔను నా సందేహాలు.

శంక—నా సంశయం తీరిపోయింది— వాసుదేవరావుగారా ఇచ్చింది? వాటికి కావలసిన విషయమూ అదే.

లక్ష్మి—నా మనవి మాత్రం వింటగలిపించండి—నేను బెంగపడుతునే ఉన్నాను.

శంక—మీకిది విచారహేతువే, కంట తడిపెట్టకండి—పాపం!

లక్ష్మి—దాని పేరేమండి?

శంక—లీలాసుందరి.

లక్ష్మి—(స్వ) కానీ, పాడుముండ పేరు తెలిసింది కదా.

శంక—మీరు దాన్ని చూశారా?

లక్ష్మి—చూశావా అని అడుగుతున్నారా? చూడ్డమే కాదు, మాన మర్యాదలుగల స్త్రీలు చెప్పవలసింది కాదీవిషయం; నాసోదరుని వంటివారు గనుక ఈమాత్రమేనా చెప్పసాహసించాను.

శం—అవకతవక చేష్టలేవైనా కంటపడ్డవా?

లక్ష్మి—అయ్యా, నవయౌవనమందున్న పడుచు, అందకత్తె, పరపురుషునితో—పెనవడి, పరిరంభణ (నోరునొక్కుకొనును) మొదలైన వికారచేష్టల నేమంటారు?

శంక—వాసుదేవరావుతో నేనా ఇవన్నీ ?

లక్ష్మి—ఆహా—వారితోనే—ఇంతేనా, చెప్పడానికి సిగ్గౌతూంది. ఎక్కడనుకొన్నారు ?

శంక—అదే అడుగుదామనుకొంటున్నాను—మీకంట పడ్డారు, మేలయింది.

లక్ష్మి—పట్టపగలు—నట్టనడివీధి—హైరోడ్డుమీద—మాయింటి ఎదుట ఆచెట్టుకింద! అబ్బ! ఎంతసిగ్గులేదు!

శంక—అలాగని నేను, [illegible] సిగ్గు విడిచి [illegible] పొప్పురు షునిప

లక్ష్మి—ఇద్దరూ మైమరచినారు! అది వేశ్య, [illegible] నగరం!

శంక—ఏమా! నీవింత ద్రోహివని నేను కలలోనైనా తలచలేను... నీ నైజం బైటపడ్డది. నమ్మినందుకు నాకీ కష్టం! చిన్నవయసు మొండుకు! అమ్మగారూ! మీవల్ల ఈసంగతంతా విశదమైనాయి నాకు మహోపకారం చేశారు. మీకు వందనాలు. మీరు కళ్లారా చూశారుగనుక ఇక సంశయ మక్కర్లేదు.

లక్ష్మి—ఇం దసత్యంలేదు, మా యజమాని సంగతి నాకు పూర్తిగా తెలుసును. తరుణం దొరికితే తప్పుకొనేవారు కారు. ఈవిషయాల్లో బొంకడానికి ఏమాత్రం జంకరు: మీరు వార్నడిగితే లాజు లేదు శుద్ధాబద్ధాలాడేస్తారు. ఇక నీలాసుందరి గురించి మీకెట్టి అభిప్రాయముందో నాకు తెలియదు. ఇటుపైని దాని యెడ మీరెలాగు వర్తిస్తారో మీయిష్టం, నేను చూచింది చెప్పాను.

శంక—నే నదాలోచించుకొంటాను. కాని ఒకమాట చెప్పండి, వాసు దేవరావు గారివద్ద ఫోటో ఉందా?

లక్ష్మి—ఆ వారివద్దనే ఉంది. నేను చూద్దామని ఒక్కమాటు తీస్తే నామీదపడి కొట్టినంతపనిచేసి బలవంతంగా లాక్కున్నారు. నాకు కోపంవచ్చి నే నేవో రెండుమాట లన్నానుగాని, వారూ నోటి బలం కొంతచూపి, చేతిబలం ఉపయోగించబోయారు, నేను సాగ్లేక వెనక్కి తగ్గేసరికి నాకెదురు తిరిగి నాసరసుడెవడో తన ఫోటో నాకిచ్చాడని నన్ను దూషించడం మొదలు పెట్టారు. మగవాళ్లేమన్నా చెల్లుతుంది. నాగతి ఎంతకితెచ్చారో చూశారా?

శంక—మీరు చింతించకండి, నేను మీకు సాక్షిని. భయంలేదు.

లక్ష్మి — ఈ సందర్భంలో మీ కేమైనా కంటపడితే నాతో చెప్పండి.
శంక — తప్పకుండా అలాగే చేస్తాను — ఇక నాకు సెలవు — (పోవును)
లక్ష్మి — ఇతడు మంచివాడు, నిష్కపటి — ఇతనికీ మావారికీ ఎంతో తేడా ఉంది — ఆయన నన్నిలాగు బాధపెట్టక పోతే ఏమి. ఇప్పుడైనా చంపేస్తేమేలు, కాని కష్టంవచ్చినన్నాళ్లు తప్పుదార్లు తొక్కనివ్వను.
(తెర వాలును)

రెండో రంగము

(వాసుదేవరావుగారి బంగాళావద్ద)

వాసు — అతడు తన పేరు శంకరరావు అని చెప్పాడు, అది నిజమే. అతన్ని చూశాను, బనకనుక్కొన్నాను... ఇక నింటికిపోయి మా ఆవిణ్ణి ఊరేగించాలి. అర్ధచంద్రప్రయోగ మత్యావశ్యకం...... ఇదిగో ఎవరో

(శంకరరావు గంగయ్య వస్తారు.)

వస్తున్నారు. ఓహో శంకరరావుగారు గంగయ్యాను అదిగో గంగయ్య లంచం మేస్తున్నాడు. ఏమిరా గంగులూ! ఏమిటిపుచ్చు కుంటున్నావు?
గంగ — ఏమీలేదండి — పుచ్చుకోమని రూపాయి చేతిలో పెట్టున్నా రండీ, నేను పుచ్చుకోనంటే ఒప్పుకోకున్నారు — ఎవరికి కావా లయ్యా రూపాయి?
(పారవేసి పోవును)
వాసు — అమ్మా! ఎంతటక్కరివిరా! (శంకరునితో) ఏమయ్యా! మాయింటివద్ద నీకేంపని? నౌకరుని వశపర్చుకొంటున్నావా?

ఓం

శ్రీ ఆ[illegible]

3 వ [illegible]

నాఁడు ఫాల్గుణపూర్ణిమ [illegible]
నిండుఁజంద్రుఁడు [illegible]
నవని యొండాఁకఁ గన్పట్టి [illegible]
గరము తెల్లని వెన్నెల [illegible]
చక్కఁగాఁ బూచియున్న రసాలశాల
కుసుమగంధంబు [illegible]
కమ్మవాసన లీనుచు [illegible]
మందగతి నెల్లదిక్కుల [illegible]
చేరువనుగల కాసారతీరమందు
కన్నవండువు నేయు వృత్తములనుండి ౧౦
విధివిరామము లేక కోవెలరుతమ్ము
వినఁబడుచునుండె వీనుల విందుగాఁగ.
వినదు కోకిలస్వనములు కనదు జ్యోత్స్న
మలయపవనునిస్పర్శము దలఁప దింత
దీర్ఘచింతానిమగ్నయై దిగులు పడుచు
కుసుమ పడకింటఁ బాన్పుపైఁ గూరుచుండె.
అపుడు హేమంతుఁ డల్లన నామెఁ జేరి
హృదయమై ఖరి మరలించి యెట్టు లేని
ప్రేయసిని బ్రసన్నవదనఁ జేయఁ గోరి,
సంజవేళల సరవిరిజాజిపొదల ౨౦

మెల్లమెల్లన కనుఘా తమిగాసిన
ప్రొద్దు గ్రుంకెడుతఱి మరగొ న్నపన్ను
నల్లనల్లన కనకించు నవిలు ధూలి
కోరకితవాలతీలతా ణారణములను
జరమసంధ్యల నాడించు క్ష్వనకారీతి
గుల్మలంబులనిండెకు కుందములకు
నవిత్సుఁ డస్త్రాద్రిఁ జేరెడుసమయములను
మాటిమాటికి దరిఁజేరి కుందమంద
గతుల నిటునటు తాఁకెడు గంధవహాని
పోల్కి నస్మిగవదనఁడై పొలతిమిన్న
కుంతలమ్ములు నవరించి కొంతతడవు
సిగనుదుటిమినవ్పూదండఁ జేతఁ దీసి
వదనపద్మమునను దాని వదలివైచి
యొక్కసారి ముద్దిడి మఱియొక్కసారి
చేతిగాజులు చప్పుడు చేసి యొకట
గిలిగిలింతలు బెట్టియుఁ గ్రేడి సేసి
చెక్కిళుల్ బుణ్కి చేకను జేయి వైచి
గట్టిగాఁ బట్టుకొనియు మొగంబుమీఁద
ను ష్హానుచు మెల్లగా నూఁది యూఁది యిటులు
పలువిధమ్ముల యత్నముల్ సలిపెఁ గాని
మచ్చిచేసిన బొమ్మనుబోలి యామె
కదలకుండఁగ గదిగవాతుమ్మునుండి
వుచ్చవువ్వునుబోలుచుఁ బొలుపు మీఱి
పిండి యారంగఁబోసిన విధము దోఁప

కాయుచుండిన చంద్రుని గాంచి కన్ను
రెప్పవేయక చూడ్కి సారించుచుండె.
అంత నేమియుఁ దోఁపక యాతనిహస్త
కమలములు రెండు నాత్మకుఁ గలియఁబట్టి
నేఁ డిదేల నాతోడ మాటాడకుంటి
వెచటి కేగితి వీవు నేఁ డిందువదన!
దుర్భిణికిఁ గూడ నందనిదూరమునకుఁ
బోయి నిలచితి వేల? యోపూవుఁబోఁడి!
రమ్ము చెంతకు నాముద్దుగుమ్మ! రమ్ము
కంటి వే సఖి! కోనేటికట్టమీఁది
గున్నసంపంగిగుబురులఁ గొల్ల లాడి
పుష్పగంధంబు వట్టించి పొట్టనిండ
మెల్ల మెల్లగ వచ్చు సమీరు నీవు.
వినుము శుకవాణి! నీ వింకఁ దనకు మాఱు
పల్కితివి గా వటంచును బరభృతమ్ము
మాన కే కూయుచున్నది వీనులలర.
బాల! రాజీవపత్రవిశాలనయన!
వెండి కరగించిపోసినవిధము తోఁప
జగమునందన్నివస్తుల స్వచ్ఛముగను
మార్చివేసిన యీచందమామఁ జూడు!
మనుచు పల్కిన యంతఁ బద్మాయతాక్షి
వదనకమలంబు నాథునివంకఁ ద్రిప్పి
యర్ధమీలితనయనాల ననియె నిట్లు.
నాకు వచ్చును జుమ్ము మత్రం బొకండు

దాని నొకసారి పఠియింతు నేను చూడు
చిటికెలోపల నివియెల్లఁ జెదరిపోవు;
మందమలయానిలుఁడు మెలుసూయ మగుసు;
మబ్బు పాటుసు నీచందమామ యెడఁగుఁ
బరభృతము నోరు మూయును ప్రాణకాంత!
యనుచుఁ బలికిన హేమంతుఁ డాతురమున
వలదు వల దల్లమంత్రంబు వదలఁబోకు
వారములు నేడు నాటత్త్వ వారములుగ
దినములును గూడ నిశలుగాఁ దివిరి చేయుఁ
గలుగు మంత్రంబు నీయొద్దఁ గలుగు నేని
తత్క్షణం బీవు పఠియింపు దాని ననుచుఁ
గాంతకంఠంబు కాంతుండు కౌఁగిలింప;
జాగరూకతఁ గుసుమపేశలశరీర
ప్రియుని కౌఁగిటినుండి తప్పించుకొనుచు
మిగులఁ గంపితగాత్రయై మేననెల్ల
ఘర్మబిందులు గ్రమ్మంగఁ గన్నులట్టె
ప్రాణకాంతుని యాననపద్మమునను
నిలిపి గద్గదస్వరమునఁ బలికెనిట్లు;
"తనువు చాలించి పరలోకమునకు నేను
జనెడు వేళను నీరహస్యంబు నీకుఁ
జెప్ప నెంచితి నో దానిఁ దప్పకిపుడు
బయలు పెట్టక తీఱనిబాధ వచ్చె;
చెప్పబోయెడి విపరీతచిత్రకథను
సంభ్రమింపక మిక్కిలి శ్రద్ధతోడ

నాదరముతోఁ [illegible] జివరంబు పాలకించి
తగినయట్టులు [illegible] పాలించుచు.
నతివ కథను సంపూర్తి సేయకయే యున్న
యాగ్రహమ్మున గదిచెంత కతెంచె యమున
వచ్చుచున్నట్టియని జాపివా పుక్కోళ్ల
సద్దు వినవచ్చె హేమంతుఁ [illegible] చెలకు
అతఁడు హేమంతుజనకుం [illegible] హరినారుండు;
వానిరాక మనమ్మున భయము గొలుపఁ
దాల్మి దూలఁగఁ జేష్టలు దక్కి యచట
బ్రమానుషాటుగ నిలిచెఁ గుమారుఁ డపుడు,
ఓరి! హేమంత! గృహమున నుండనీక
తెఱచి వేయుము నను [illegible] త్రాణం బె
యనెడు దారుణంబగు నొకయదలు పతని
చెవికి వినవచ్చె ద్వారంబు చెంతనుండి.
కోకిలం బొక్కసరున నె కో యటంచుఁ
గూయుచునెయున్న దింకను గొంతుక మొదవఁ
దక్షిణపుగాలి యింకను తగులుచుండెఁ
బావ మాజోలి యిప్పు డెవ్వనికి వలయు.
ఇంతి తనతండ్రికిని గోపహేతు వైన
సంగతిని దెల్పు మని పతి చాననడుగఁ
బూసగ్రుచ్చినయట్టు లావూవుఁబోణి
వినిచెఁ దనయుదంతింబు నవిస్తరముగ.
అంత హేమంతుఁ డట నిమిషార్ధమేని
నిలువ నొల్లక యెద్దియో తలఁచుకొనుచు

మగువతోడ వచింపక మాఱుమాటు
నట్టనడిరేయి యెచటికో నడచిపోయె.
"రాఁడు రాఁడిఁక నిచటికిఁ బ్రాణవిభుఁడు
నన్ను విడనాడి తొందేసి చన్నవాఁడు
చూడఁ డిఁక నన్నుఁ జూడడు సుందరుండు"
అనుచుఁ జింతించుచుండె నయ్యబల మిగులఁ;
గాని యిది యొకక్రొత్తసంగతియుఁబోలె
వింతగొలుపదు కాంత కొక్కింత యేని
యిటుల జరిగెడుననుచు ము న్నెఱిఁగినదియు
బోలెఁ బైకి గన్పట్టు నవ్వాలతి యపుడు.
ఈప్రపంచంబుఁ బ్రేమయు నింతి కంత
మాయ యంచును భ్రమ యంచు మదిని దోఁచె;
నిండుప్రేముడి కాంతుండు నిన్న మొన్న
పలుకుచుండిన యనురాగభాషణములు
చేయుచుండిన బాసలు స్మృతికి వచ్చి
రసవిహీనంపుఁజిఱునవ్వు రాల్చి గాని
తుష్టి బొందినకై వడిఁ దోఁప దామె.
"ఎట్టి యనురాగలతికచే నెనసి యుంటఁ
జిటికనే పైన నెవని విశ్లేషణమ్ము
క్షణిక మయ్యును నెవనిసాంగత్యకలన
నరకమును స్వర్గమును బోలె నరయుచుంటి
నట్టియనురాగలతకు నీ రేఁడుజగము
లల్లుకొనుటకు చాలనివగుచు నుండె;
నట్టిప్రేమానుబంధ మేమెగ్గు లేక

జన్మజన్మంబులం బెల్లి సాఁగఁ జనుచు
బ్రహ్మకల్పాంతమహావారిఁ గ్రాలు ననుచు
హృదయకోశంబునందు నే నెంచుచుంటి
నట్టియనురాగవల్లిక యక్కటకట!
స్వమతధర్మంబు పేరిటి శస్త్రిచేత
ఛిన్నభిన్నములయ్యెఁగాఁ జిటికలోన;
నలసనాతనధర్మమహాగ్నిలోనఁ
గాలి బూడిద యయ్యెనే గడియలోనఁ;
గులముకట్టడ పేరిటి జలధిలోన
మునిఁగిపోయెనె నేఁడు సమూలముగను;
వీనువిందైననిన్నటి పికరుతమ్ము,
కన్నువిందైననిన్నటి వెన్నెలయును,
మేని విందైన నిన్నటి మింటిచూలి,
పోటుఁ గలకయు మంటయై పొలిచె నేఁడు.
కాలగతి నిట్టిమార్పులు కలుగుచుండు
నెవరి నే మందు నాపురాకృతముఁ గాక"
యనుచుఁ దలపోసికొనుచుండె నతివ యొంట.
ఇల్లు వీడినహేమంతుఁ డిచ్చలోన
జనకుఁ డాడినమాటలసరణిఁ దలఁచి
వంశమర్యాద దలపోసి, పడతిఁ గరుణ
మాలి వదలివేయుట ధర్మమా? త్రికరణ
శుద్ధిగఁ దనను నమ్మినసుందరాంగి
నమలచరితనుఁ గడుఁగరుణార్ద్రబుద్ధి
నేలుకొనుటయె ధర్మమా? యో మొనర్తుఁ

దం(డ్రియానతి దాఁటినతప్పిదంబొ !
దైవనిర్ణీత(ప్రేమబంధంబు (ద్రెంచి
నట్టిదోషంబొ ! నం జుట్టియుండ్లు నే న
టంచుఁ దలపోయుచును బాప మచటు నె వ
రేయియెల్లను (దిమ్మరి శంకరు
ఈజనించిసకలలో హేతు వై
శంకరస్వామి గాంచి (ప్రచండ గ తుడు
నా(గహమ్మున నోష్ఠ పల్లవ మదర
మండిపడుచును సిద్ధ సా మంతు జెలు
(భష్టులను జేసితివి మాను దుష్టబుద్ధి !
చూడు ని న్నే మొనర్తునో ! శంఠ ! యాను న
(బాహ్మణుఁడుగానఁ దపతపోబలముచేత
శంకరుని శపియించి భస్మమ్ము చేయఁ
దలఁచె నే గాని తనకోపదావశిఖిని
దానె బూడిద యగుచుండు ధరణి నరుఁడు.
కోపి హేమంతుఁ డాడినకుటిలవాక్య
సరణి కావంతె బెదరక శంకరుండు
మీరు నా కొనర్చినయపకారమునకుఁ
జేసినాఁడను దగినశాస్తి యనిపల్కె.
అంత హేమంతుఁ డొకకొంత శాంతిఁజెంది
శంకరస్వామి! నేను నాజన్మయందు
నెన్నఁ డేనియు నపకార మేదియేని
జేసినాఁడ నె నీకు వచింపు మనియె.
వినుము హేమంత ! చిరకాలమునకు మాకుఁ

పుత్రికారత్న మొక్కటే కల్గె నాకు
పాప మేకీడు చేసె నీబాలికకును
గుజ్జుతన మాట నీ కెఱుంగుదువొ లేదొ
చెప్పెదో మొదుగాథ విచిత్ర మగుటఁ
దిన్నగా విను నమ్ము నిద్రేకవడక
నాకొమారితనగ బాలకాంటకిరాత్రి
యెత్తికొనిపోయి మాయిల్లుఁ జింగారించు
పాతిపోవుట నాల్గుసంవత్సరముల
కతఁడు బారిస్టరై యుండియాను తిరిగి
వచ్చుటయు వచ్చి నవ్వీడివల్లెటూర
నుద్భవించిన క్షోభమ్మునొకర కంఠ
లీలగా జ్ఞప్తియుంచుకొండఁ బోలి నీకుఁ
గాక మఱచితివో బాల్యకాలమున
నవుడు మీతండ్రి సంఘమునకు నెల్ల
దగ్ధ మగుచుండ మానము తెగడటంచు
మొక్కలించుచుఁ దనసొమ్ము పోయినట్లు
లేనిపోని పెత్తనము తాఁబైసిడికొని
పూతుఁ జేయుడు నాడు జామాత శాస్త్ర
విహిత భంగిఁ బ్రాయశ్చిత్త విధిని జరిపి
కులములో మరలఁ గలుపు కొనుమటంచుఁ
బాదముల వ్రాలి ప్రార్థియ పడినవినక
చరణముల వ్రాలి యేడ్చినఁ జాలిగొనక
కాళ్లపైఁ బడివేఁడినఁ గరుణగనక
కన్నపుత్రిక నల్లుని కడకు నేను

వంపఁదలంచిన నామొగు పనుపునోఁగి
వలయునే కాని మరల నావంచకొవుడు
తీసికొని వచ్చుటకు సమ్మతింపనియె
అపుడు హేమంత! యేమి చేయంగలాఁడఁ
ప్రభవ మొందిన దొకతె యాశ్రయంబు విడిచి
యెట్లు జీవింతునాయని యెంచి తుదకు
నిల్లువాకిలి వీడి గ్రామపల్లె వీడి
కాఁపురంబుంటి కాళి క్షేత్రమున నను.
గాని నాచిక్కులంతటఁ గడవలేదు
భాగినేయుని కొమరు వివాహమునకు
సర్వ సన్నాహముల మేము సంతసమునఁ
దరలి వెడలఁగ నాయూరు తానువచ్చి
పెండ్లికూతురు వారి కీవెలితి దెల్పి
నీదు తండ్రియె పీఁటల మీఁది పెండ్లి
కీడు దలఁపక చెడగొట్టినాఁడు; కాఁడె
బ్రహ్మ రక్తంబు బిందు మాత్రంబయేని
నాదునాడుల నుండిన నను వ్మీఁదఁ
బంతమునఁగసి. సాధించువాఁడ ననుచు
గట్టిగా నేను శపథంబు పట్టినాఁడ.
ముందు కథకొంత తెలియక పోదునీకు
కాని బహుచిత్రముగ నుండుఁగాన వినుము
ముందటనె యున్నదిందలి యందమెల్ల.
అంతఁ గొంత కాలమ్మున కచటి కీవు
చదువుకొనవచ్చి యొక కళాశాలలోనఁ

జేరి యొక మేడలో బసచేసినవు;
నీని పానమున కెఱుగు నిలయమునను
విప్రదానను బ్రాహ్మణ వృద్ధు: కాఁపు
రమ్ము సేయుచుండె నతని రక్షణమున
శూద్ర బాలవితంతువు సుందరాంగి
యొకతె దానమ్ము జేయుచునుండె; నెపుడొ
యమ్మ వారిజాడ్యంబులయందు కన్న
తల్లిదండ్రులు, సోదరుల్ ధరణిఁ బాయఁ
దనపురాకృతపాపకృత్యముల కతనఁ
దాను మాత్రము మిగిలిన దఁడ్రియొక్క
హీతుఁడు యజమానుఁడు నగుచు హీనుగుండు
దిక్కు వాసినయాబాల నెక్కుడుదయఁ
బెంచుచుండఁగ నక్కటా! విధికృతమున
పాప మాబిడ్డ పతియును బాసె ధరణి.
కాంత, యంతట జాగరూకత వహించి
యుడుగు దాఁటక విప్రునియాజ్ఞలకును
దొరలివచ్చిన దారుణదుఃఖభరము
మ్రింగుకొనుచును నోరిమి మించుమంచి
కట్టుబాటునదినములు గడుపుచుండె;
ఆమెఁ జూచితి వీవు నిన్నామె చూచె
కుసుమతుండంబు గాంచినఁ గోమలులకె
మనసు పుట్టును కౌఁగిలింపంగ ననిసఁ
బలుకవలయునె నీబోటివారిమాట
నీవు మేడపై కేగిన నిమిషమునను

తేప కార్యంబు లె నుం ప్పించుకొనుచు
నాకు తపమొయుంచు నద్రిపై దయుంచుచుంటు
వనులయం దాకు తమోగుణంబు లటు గనుట
మొదలుగాఁగల కష్టలు మునవినాఁడు
న్యాయముగాఁ జూచి నడతల సంశయించి
వచ్చి నాతోడ నతఁడు రాఁ గ్రుచ్చి రాఁడు
మంచిసమయము దొఱకెనటంచు నేను;
ఆ యనాథుని నొకడ నవ్వఁ జెప్పి
"నీకుఁ జిరకాలము నుండి నెగడియున్న
పుణ్యతీర్థసేవానక్తి పూర్ణముగను
దీర్చుకొని వెండి రమ్మని తెలియఁజెప్పి
విప్రుఁ గాశికిఁ బంపించి వేఁడిఁ దెచ్చి
నీకు మామగా రనుచును నీవు దలఁచు
చున్న శ్రీపతి యింటిలో నుంచినాఁడ
వాని దప్పుడు మాయింటి ప్రక్కయిల్లె
దీని తరువాయి బాగుగాఁ దెలియు నీకె
మూలకారణములతోడఁ జాలవఱకుఁ
గథ మెఱింగించి నామదిఁగల భరమ్ముఁ
బాపుకొంటిని హేమంత బహువిచిత్ర
మైన చరితముగా నిది గానుపించి
వ్రాయనెంచితి నొక్క ప్రబంధముగను.
సరియె పోనిమ్ము గ్రంథప్రసక్తి కేమి
క్రొత్తయింటికి వచ్చిన క్రొత్తలోన
తిండి తిన్నగఁ దినక యేదిగులో పడుచు

నిద్రయును నడ యెఱుఁగక నిశలఁ గుసుమ
యేధియో బాధపడుచుంట యెఱిఁగినాఁడ
నీవు కనఁగొని యాక్రొత్త నిలయమెట్లొ
పాఠశాలకు మామూలు బాటఁ జనక
తఱచు మావీథివెంబడి నరుగుచుండి
కొంచె మాయింటి చెంగటఁ గుసుమకొఱకు
వలపుచే లజ్జయు భయము వదలివేసి
వేచుచుంటయు నేను గన్పెట్టినాఁడ.
మిమ్ము నిద్దఱ గుఱియించి మిక్కుటముగఁ
జేసినాఁడను జర్చనా చిత్తమునను;
జదువు విస్మారణమ్ముగఁ జాలవఱకు
నీకుఁ జెడుచుండె నామెయు నిర్భరముగఁ
గడుపుచున్నది రోజు లక్కారణమున
నొక్కనాఁడేను మెల్ల నయ్యువిద చెంత
కరిగి "తనయరో! నీహృదయంబు నాకు
కొంత యెఱుకయె యైన సంకోచపడకు,
పెద్దవాఁడను నాచెంత బిడియమేల
నీమనోనాథు నెఱుఁగుదు నిక్కువముగ
వానిఁగూర్చెద నీవొప్పుదేని యబల!
యెంచ నాతని స్థితియు నిన్నెంచియుండె"
నంటి; నంత నామెయుఁ దన కంట నీరు
పెట్టుకొనుచును లోనికి వెడలిపోయె;
నిట్లు పలుమాఱు యత్నించి యెట్టకేల
కామె నొప్పించి శ్రీపతి నప్పు డంపి

నాఁడు నీతోడ మాఁటాడిఁ దోడు తోఁడ
సమ్మతించి వివాహ జరిగెఁ బెండ్లి
కాని యిందు విశేషమ్ము కలదొకండు
తనదు వైధవ్య విషయంబు తథ్యముగను
బయట రానీక కాపాడు వాఁడననుచు
గట్టిగామాట యిచ్చితిఁ గాకయున్న
కుసుమ పెండ్లికి సమ్మతి గొనదు నిజము
మధ్య మఱియొక చిత్రము మఱచి నాఁడ
తేవు సుమహార్థమనగ నీ రేఁయిచ్చి
పెండ్లియెట్లని యామె తప్పింపుమనియె!
యింతవఱకును వచ్చిన దెట్లు తప్పు
నంటిని, కుసుమ మరణించెనని వచించి
తన్నుచట నేని పొరుగూర దాఁచు మనియె;
“నీవు చచ్చిన వార్తకు నీల్గునాతఁ
డతని చావున నీవును నంతమగుద
వేల దారుణ హత్యలు బాల! రెండు
మెడకుఁ జుట్టెదవని చెప్పి మెలఁత నపుడు
తిరుగఁ బెండ్లికి సమ్మతి వఱచి నాఁడ
మాట యిచ్చితి నంటి వామాట దాఁట
న్యాయమా యని నీవు నన్నడిగె దేమొ!
కక్ష సాధింప నెంచి నిష్కారణముగ
గంగలో నొక్క వంశంబు కలిపి నాఁడ
కలియు మఱియొక్క వంశంబు జలధి నేఁడు
నీసహోదరి పెండ్లిచే నిశ్చయముగ

నగుచు నాలుకఁ దాను పెద్ద భయమున్న వోఁచి
జారవిడచితి నీరహాస్యం బటంచు;
పరగ ముగించెఁ దనకథ శంకరుండు.
కోపవేగము శ్రమమున నాఁపి కొనుచు
“నేను ద్యజియింతు నేని యీ చాన బ్రతుకు
కలియఁ గుంటును చెప్పుమా! గంగలోనఁ
గూడు గుడ్డయు నిచ్చి నీ కొంప లోనఁ
బెట్టుకొనెదవు కాఁబోలుఁ బ్రేమతోడ
మరణ పర్యంత”మనియె హేమంతు డంత
“పతులు విడిచిన భార్యల బ్రతుకుఁ దెలవు
చింత నా కేమి కావలె నెంత వఱకుఁ
గలదొ నావని యడిగెనె నేవలిసి నాఁడు”
ననిపలికి శంకరుఁడు సేవకునకుఁ జెప్పి
పండ్లు పానీయములను దేవలము ననుచుఁ
గాని హేమంతుఁ డాతని సత్కారములను
బడయ నొల్లక యచ్చోటు విడిచి చనియె.
బహుళ పంచమి చీఁకటి పడియె దిశలు
ప్రొద్దు పోలేదు చంద్రుఁడు పొడువ లేదు
మంద పవనుఁడు మిక్కిలి మందుఁ డయ్యెఁ
బఱచె నచ్చటి కోగాని పరభృతమ్ము
పడక గదిలోన లేదు దీపంబు నాఁడు
పాన్పుపైఁ గూరుచుండిన ప్రాణవిభుని
పాదనీరేజముల చెంత వట్టినేల
కూరుచున్నదికుసుమ విచారపడుచు ;

ఈ యుగమందు తక్కిన యుగము లందలి అనువాదాలు, ప్రబంధాలు కొద్దిగా వెలువడినా పూర్వం లేని కొత్తరకం కృతులు వేల కొద్ది ప్రకటించబడ్డవి, ముద్రణ యంత్రాలు ప్రబలడం, ఇందుకు ముఖ్య కారణం, రెండో కారణం గ్రంథకర్తల సంఖ్య హెచ్చు కావడం; అన్య సాహిత్యసంసర్గ మన్నిటికన్న ప్రబల కారణము.

ఏ కాలమం దేవిశిష్టగుణం ప్రబలుతుందో దాన్ని ఆ కాలపు ప్రకృతి అనవచ్చును. అప్పటి కవీశ్వరుల కృతులు పరిశోధించి ఆప్రకృతి నిర్ధారణ చేయవచ్చును. కవి ఎంత గొప్పవాడైనా సరే, ఎంత ప్రతిభాశాలి, కావ్యకళాపరిజ్ఞాత ఐనా సరే, సమకాలిక సంఘపరిస్థితులకు వెలికాజాలడు ; కేవల స్వతంత్రోపజ్ఞులయిన కవుల సంఖ్య చాలా తక్కువ. ఒకయుగమందలి పెక్కుకవుల కృతులు పరిశోధనచేయడం వల్ల ఆ కాలమందలి జాతీయవికాసం కూడా తెలుసుకోవచ్చునని ఇది వరకే చెప్పినాము. కవి వ్యక్తిత్వనిరూపణకూ సాహిత్యమే మూలాధారము.

ఇంతేకాదు—ప్రతిభావంతుడైన కవి తనజాతీయవికాసమును గొలుసులో ఒక కొక్కెముగా నుండును. అతని కృతుల సీదృష్టితో అధ్యయనం చేస్తే జాతీయవికాసజ్ఞానము కూడా కల్గును. వేర్వేరుకాలములందు వెలసిన కవులగ్రంథాలు పరిశీలనచేస్తే ఆయాకాలములందలి జాతీయనత్తలో ఎంత సమతాభేదములున్నవో గ్రహించవచ్చును. ఇందుచేతనే కవి తన సమయస్థితి సూచకు డంటారు. ఆతని పరిస్థితులు అతని కావ్యములందు అద్దమునందువలె ప్రతిబింబితములగును. సుప్రసిద్ధులైన కవుల సద్గ్రంథములను అనుసరించి వాటి విశిష్టగుణములవల్ల సాహిత్యంయొక్క జాతీయత, కవియొక్క వ్యక్తిత్వం, సాహిత్యవికాసమున యుగవిభజన, కాలప్రకృతిన్నీ నిర్ధారణచేయవచ్చును. కవితా

వస్తువు, విషయప్రతిపాదన ప్రణాళి, భావవ్యంజనరీతి మొదలైన వాటిలో విశిష్టగుణములు కనబడతాయి. ఇవే కవులయందున్న తేడాచూపి వాళ్లను వేరుపరుచును. ప్రతికవియొక్క కావ్యాలలో అతని వ్యక్తిత్వ మంతర్వర్తి ఐనట్లు, జాతీయసాహిత్యమందు జాతివిశిష్టలక్షణం లీనమైనట్లుకూడా, ఒక నిర్దిష్టకాలమందలి సాహిత్యమందు ఆ కాలం యొక్క విశిష్టగుణం (పరోక్షముగా) అంతర్హితమై ఉంటుంది. అనగా—ఆకాలమందలి సంఘపరిస్థితు లనేకవిధముల వ్యక్తములగును— అప్పటి రాజనీతిసంఘటన, ధార్మికవిచారములు, ఆధ్యాత్మికకల్పనలూ గోచరించును, ఆ సాహిత్యమందు అవి తప్పక ప్రతిఫలించి సూక్ష్మదృష్టితో పరిశీలించినవారికి ప్రత్యక్షములగును.

సాహిత్యవికాసము—కవులకూ ఇతరగ్రంథకర్తలకున్నూ మూడు విధముల అవచ్ఛిన్నములు (determining Conditions) ఉండును. ఇవి వారికృతి నిర్మాణమందు సహాయకారులవును. అందొకటి—జాతి, అనగా జనసముదాయస్వభావం; రెండోది—స్థితి, అనగా ఆ జాతియొక్క సామాజిక, ధార్మిక రాజనీతిక ప్రాకృతికవ్యవస్థలు— సామాజికవ్యవస్థలనగా ఆజాతి ఏయే సంఘాలుగా విభజింపబడ్డదో, ఆయాసంఘాలయొక్క యోగక్షేమాల నిమిత్త మెట్టిఏర్పాటులు కావింపబడ్డవో, వాటి అన్యోన్యసంబంధ మెట్టిదో మొదలైనవిషయాలు; ధార్మికవ్యవస్థలనగా ఆ జాతి వారు ఏయే మతాలు స్వీకరించారో, వాటి కట్టుబాట్లెట్టివో, మతచాలన మెట్లుండో మొదలైన అంశాలు; రాజనీతిక వ్యవస్థలనగా ఆ జాతి పరిపాలనా విధానం, అందురచింపబడిన సంస్థలు; ప్రాకృతికావస్థ అనగా ఆ జాతి వసించే ప్రదేశంస్వభావ మెట్టిది, ఆర్థికస్థితి ఎట్టిది, ఆజాతి శారీరికమానసిక వృత్తులెట్టివి, అవి ఏయే విషయములకు అనుకూలములు, వేటికి ప్రతికూలములు—ఈ మొదలైన సంగతులు.

మూడోది—కాలము, అనగా ఆనమయమందలి జాతీయవికాసము. ఈ మూడువిధముల పరిస్థితులప్రభావమూ గ్రంథకర్తలపై బడును. దీనివల్ల వారి విశిష్టత్వమేర్పడును, కాని అందరూ వాటికి దాసులై పరిష్కారను కోరాదు. అలాగైతే గ్రంథకర్తల వ్యక్తిత్వానికీ ప్రతిభకూ స్వేచ్ఛకూ విఘ్నము సనుకూరి వారిస త్తలోపిస్తుంది, ఉద్గ్రంథము లుత్పన్నములు కావు. అందరూ గతానుగతికులు కావలసి ఉంటుంది. వ్యక్తులకూ వాళ్ళ పరిస్థితులకూ గల సంబంధం విచిత్రమైనది. సాధారణులందరూ పరిస్థితులకు లొంగిఉంటారు కాని ప్రతిభావంతులు పరిస్థితులకు వెరవరు ; కొంతవరకూ వాటి ననుగమించినా, పనివచ్చినప్పుడు వాటినుల్లంఘించి కొత్తదారులు తీస్తారు. ప్రజ్ఞావంతుల విశిష్టలక్షణమిదే. వారు తమ అలౌకికమానసిక శక్తివల్ల అభినవ ప్రకృతులు, స్థితులు, భావాలునూ నిర్మించి, తమప్రభావంచేత వాటికి ప్రాణప్రతిష్ఠచేసి, కొత్తరూపాలు నమకూరుస్తారు దీనివల్లనే వారికి వ్యక్తిత్వము సిద్ధించి గౌరవం ప్రాప్తిస్తుంది, సాహిత్యానికి నూతనరీతులు అలవడుతవి. పరాధీనజీవనం వలె పరాధీనగ్రంథరచన కూడా నింద్యమే. ప్రజ్ఞావంతులు స్వైరవిహారధీరులు, వీరివల్లనే సాహిత్యం వికసిస్తుంది. ఇట్టివాళ్లు పరిస్థితులను పూర్తిగా పరిహరించరు. వీలున్నంతవరకూ వాటికిలొంగి, తమచిత్తం వచ్చినప్పుడు వాటిని లొంగదీసుకొంటారు వీరిరచనయందు కొన్నిచోట్ల నమసామయిక రీతులు స్ఫురిస్తూండి కొన్నిచోట్ల నూతనరీతులు ద్యోతకము లవును.

జాతీయసాహిత్యపఠనం :—ఒక కవియొక్క గ్రంథముల ధ్యయనం చేసినప్పుడు తులనాత్మక, కాలానుక్రమప్రణాళులు (Comparative and chronological methods) అనుసరించడం ఎంత ఆవశ్యకమో అలాగే ఒక జాతియొక్క సాహిత్యాన్ని పఠించేటప్పుడూ రెండు ప్రణా

ఖులనే అవలంబించడ మవసరము. లేకుంటే దానితత్త్వం బోధపడదు. ఒక కాలమందలి సాహిత్యంతో ఇంకో కాలమందలి సాహిత్యం తులతూచే టప్పుడు వాటిలో ఉన్న సామ్యాలు, వైషమ్యాలూ గుర్తించవలెను. కాలంబట్టి విచారములు, భావాలు, ఆదర్శాలున్నూ మారుతుంటాయి; వాటిని సూచించే పద్ధతులుకూడా మారుతాయి. ఒక్కొకప్పుడు మన పూర్వికులకీ మనకీ చాలా తేడా కనబడుతుంది. ఈ తేడాలూ వాటికి హేతువులూ సాహిత్యాధ్యయనం వల్లనే తెలుస్తాయి. ఈ తేడాలున్నా అన్ని విచారములూ భావాలూ, ఆదర్శాలున్నూ హారంలోని ముత్యాలవలె ఒక తంతువుచేతనే గుచ్చబడి ఉంటాయి. ఇందులో కొన్ని వాడుకలో లేకపోవడంచేత తుప్పుపట్టి మాలిన్యమంటి రూపు మారి ఉంటాయి, తక్కినవి కమనీయాలై అందరిచేత మెప్పు పొందుతాయి. ఈ పరివర్తనాలకి ముఖ్య కారణం గురించి ముచ్చటింతాము.

సాహిత్యంపైని విదేశప్రభావం:—రెండు జాతులవారికి పరస్పర సంబంధం కలిగినప్పుడు వారి మానసికవృత్తులలో పరస్పరవినిమియం (mutual exchange) తటస్థించక తప్పదు. ఆసంబంధం మైత్రి కావచ్చును, లేదా ఒకరు పాలకులు రెండోవారు పాలితులు కావచ్చును, లేక కృషివాణిజ్యసంబంధం కావచ్చును; ఇట్టి సందర్భాల్లో భావాలు, ఆదర్శాలు, కల్పాలు పరస్పర సంఘట్టనచెంది పరివర్తన మొందుతాయి. ఇట్టి వేళలందు ఘాతప్రతిఘాతలు అవశ్యం సంభవించడం స్వాభావికం. బలిష్ఠులకు బలహీనులు లొంగడం సహజం; స్వాధీనజాతికి పరాధీనజాతి, సభ్యజాతి కసభ్యజాతిన్నీ, త్వరలో లోబడుతవి. పరాధీనజాతులకు మానసిక దాసత్వం (Slavish mentality) అలవడి వాళ్లు తమశాసకులను అనుకరించడమే పరమపురు

పార్థం, ఉత్తమాదర్శంగా భావిస్తూందురు. మానసికవికాసం ఉత్తమం కాకుంటే సభ్యతామర్మం తెలియదు, పై మెరుగులే ప్రబలంగా ఆకర్షిస్తాయి, వేషభాషలే సులభంగా అబ్బుతాయి, కాని అత్యావశ్యకములైన ఆంతరంగిక గుణాలు అలవడవు. రెండు సమసభ్యజాతులకు సంనికర్ష ప్రాప్తించినప్పుడు స్పృహణీయాలూ ఉత్కృష్టాలూ అయిన విషయాలే అన్యోన్యముగా గ్రహించబడి నిరుపయోగాలైనవి విడిచి పెట్టబడును. ఈమాట జ్ఞప్తియందుంచుకొని సాహిత్యాధ్యయనంచేస్తే విదేశీయ సాహిత్యప్రభావమెంతవరకు విస్తరించిందో ఎరుగవచ్చును. భారతవర్షముపై విదేశప్రభావమెట్టిదో పరిశీలింతాం. ఈ దేశానికి వాయవ్యమూలలనుండి మొట్టమొదట ప్రవేశించిన వాళ్లు యవనులు, (Greeks) వీరు క్రీస్తుశకానికి పూర్వం నాలుగో శతాబ్దారంభమున వచ్చిరి. రాకపోకలు క్రమంగా హెచ్చి పంజాబుదేశమునందలి సాహిత్యం, లలితకళలపైనీ వారి ప్రభావం ప్రసరించింది. మొదటిదానిపైకన్న రెండవవాటియందు అధికంగా గోచరించి పరివర్తనమధికమయ్యెనని ఇప్పుడు లభించిన శిలావిగ్రహాలు, పాతుపడిన నగరాలు, ఇండ్లు మొదలైన వాటివల్ల స్పష్టమౌతూంది. అచ్చటి మూర్తులకూ మధ్య దక్షిణ భారతవర్షమందు లభించినవాటికిన్నీ తేడా విశేషంగా ఉంది. తురకల పరిపాలనకాలమందు భారతవాసీయులు వాళ్ల ప్రభావానికి లోనయినారు. ఇది కొన్ని శతాబ్దాలవరకూ సంభవించి యవనప్రభావంకన్న ఎక్కువకాలము నిలిచి ఎక్కువ ప్రదేశమందు వ్యాపించెను. ఉత్తరహిందూస్థాన సాహిత్యమందు శృంగార రసాధిక్యతకీ తురుష్కప్రభావమే కారణం. ఆంగ్లేయులీదేశానికి వచ్చిన తర్వాత వాళ్లతోడి సంసర్గంవల్ల తత్ప్రభావ మత్యధికమైంది. గద్యసాహిత్య వికాసమే ఇందుకు ప్రత్యక్ష ప్రమాణం. మన విచారములు, మనోభావాలు,

ఆదర్శాలు, సంస్థలూ, ఆచారవ్యవహారాలున్నూ ఆంగ్లప్రభావ చిహ్నితములు కావడంచేత మనకి భావదాస్యం ప్రబలింది—భారత సభ్యత అంతటా ఆంగ్లప్రభావం కనబడుతూంది. మన జాతికి కొంత కాలంకిందటి కే సుషుప్త్యవస్థచేకూరడంచేత విదేశప్రభావం అతివేగం ప్రసరించి, ప్రబోధావస్థరాగానే దాని కవరోధం ప్రాప్తించింది. ఈ సమయమందు సాహిత్యవికాసమున గద్య పద్య రచనలకు ఘాత ప్రతిఘాతలు (action and reaction) కలిగి రెంటింటియందూ పరివర్తనం, ఘటిల్లి భారతవాఙ్మయమందు నూతన గ్రంథరచన తల ఎత్తింది, తత్పూర్వ రచనాప్రణాళిమాత్రం తగ్గలేదు.

సాహిత్యం, శైలి:—మానసిక విచారములను ప్రకటనచేసే బాహ్యరూపము శైలి అని ఇదివరకే నిర్ణయించాం కదా. దాని యందు వ్యక్తిగత విశిష్టలక్షణాలు వివరించబడును. విచారములు భావాలూ పరివర్తన చెందే టప్పుడు వాటిని ప్రకటించే శైలియందు పరివర్తనాలు రాకతీరవు. కాలప్రకృతిని శైలి అనుసరించి ఉంటుంది పరిస్థితులప్రభావం కవులపై మాత్రం పడకుండునా ? తదనుసారంగా శైలిమారదా ? సమసామయిక అవస్థలు కవుల సత్తకు కారణాలని లోగడచెప్పినాము. ఆంధ్రసాహిత్యమందు మూడుయుగాలనాటి శైలీ ఒక్కతీరున ఉండక భేదించిందని ప్రతివారికీ తెలుసును. శైలి పరివర్తనం కూడా శ్రద్ధతో పరిశీలిస్తేనే కాని వాఙ్మయాధ్యయనం సంపూర్ణం కాదు. ఇందుకూడా తులనాత్మక, కాలక్రమాను గత ప్రణాళులనే అనుసరించవలసుంటుంది. భావప్రకర్ష కావలసినప్పుడుశైలి సరళముగా ఉండి, పాండిత్యప్రకర్ష చూపించవలసి వచ్చినప్పుడు జటిలమౌతుంది.

సాహిత్యానికి సంబంధించిన శాస్త్రం.

ఒకజాతికి సంబంధించిన సాహిత్యమందు ఎటువంటి భావాలు, విచారములు, ఆదర్శాలు, కల్పనలూ ఉంటాయో, వాటిని వ్యక్తీకరించినరీతి కవిహృదాయాన్ని ఏవిధంగా ప్రతిఫలింప జేస్తుందో వివరించాము. సాహిత్యరచనకు కారణభూతాలైన అవస్థలేవో వాటినెట్లు పరిశీలించి విమర్శించవలెనో తెల్పినాము. కవియొప్పుడూ తన రచనవల్ల మానవస్వభావజ్ఞానం చదువరులకు కల్గజేసి లోకోత్తరానందమందు వాళ్ల నోలలాడించడానికి యత్నించవలెను—ఇట్టి గ్రంథాలే సాహిత్యమందుండతగినవి. గ్రంథం మనోరంజకం కావాలంటే ఎట్టి మూలతత్వ సామగ్రి ఉండవలెనో తెల్పినాము. మానవజీవిత నిరీక్షణవల్ల సేకరించిన సామగ్రి ప్రకటించేటప్పుడు కవిచూపే కౌశలం ఏయే తత్వములపై ఆధారపడి ఉంటుందో చూపినాము. కావ్యరూప సౌందర్య మెలాగు సిద్ధిస్తుందో తెల్పినాము. రచనా చమత్కార విమర్శగురించి కొన్ని విషయములు చెప్పబోతాము. తక్కిన నాలుగు లలితకళలకి మల్లే కవితకికూడా కొన్ని సిద్ధాంతాలు, నియమాలూ ఉన్నవి, వాటి కనుకూలమైన రచనచేస్తేనే కావ్యం సుందరమై ఆనందము కలిగిస్తుంది— ఈసిద్ధాంతాలు నియమాలనుగూర్చి చర్చించేది సాహిత్యశాస్త్రమని అలంకార శాస్త్రమని పిలువబడును. అందు అభిధ, లక్షణ, వ్యంజనాది వృత్తులు, అలంకారాలు, రసాలూ, రీతులూ, శయ్యా, పాకములు, గుణదోషాలూ వర్ణించబడి యుండును.

సాహిత్యశాస్త్రమును కవి అవశ్యం చదువవలసిందనిన్నీ అజ్ఞానమువదొగించి రచించిన కావ్యాలే మనోరంజకాలౌనని న్నీ కొందరి అభిప్రాయం. అట్టి కావ్యాలనే పరిశీలించి విమర్శించడమే లాభదా

యకమైన పని. అలంకార శాస్త్రనియమాలు కావ్యరచనకి సహాయ భూతములు కాని ఆధారములుకావు కావ్యనియమాలరూపనస్తే వేరు విషయం. ఇదిమరచి అలంకారశాస్త్రనియమాలను వివరించడమే మనకు ముఖ్యకర్తవ్యంగా భావించరాదు. ఒక ఉద్యానవనం చూసి నప్పుడు దాని సౌందర్యమును భవించవలెనా, లేక తోటమాలి ఏయే నియమాల ననుసరించి ఉద్యానమునకు సౌందర్యం చేకూర్చాడో తెలుసుకో యత్నించవలెనా? జనసామాన్యానికి సౌందర్యానుభవమే ముఖ్యవిషయం; తోటమాలి రచనాకౌశలం గౌణం—లలితకళలు మానవహృదయముపై ప్రసరించి కలిగించే ఆనందానుభవమే ముఖ్య విషయం; ఏనియమానుసరణంవల్ల కళాకౌశలం సఫలమయిందో తెలుసుకోవడం గౌణం. కళాపరిజ్ఞానం కోరేవాళ్లూ; సహజ ప్రతిభా వంతులై కళానియమాలు, సిద్ధాంతాలు అభ్యసించి పూర్ణజ్ఞానం సంపాదించదలచినవాళ్లూ మాత్రమే కళానియమాలు, ముఖ్యంగా గణిస్తారు. బాగా తయారుచేసిన వస్తువుకీ దాన్ని తయారుచేసే విధా నానికీ ఎంత తేడాఉందో, కావ్యానికీ సాహిత్య శాస్త్రానికీ అంత తేడా ఉంది. తయారుచేసేరీతిని తెలుసుకొందామనే ఔత్సుక్యం కలిగినవాళ్లు ఆయాచోట్లుకుపోయి ఆప్రక్రియను వివరంగా తెలుసుకోవాలి. కావ్య రచనా విధానం తెలుసుకొనగోరువాళ్లు అనిర్మాణ పద్ధతులను పరికిం చడ మావశ్యకమని ఎంచవచ్చును, కాని ఇట్టి పరీక్ష కావ్యరస గ్రహ ణాభిలాషులకు మనోరంజకం కావడం సంశయాస్పదమే. రీతులయందు గాని, అలంకారములందు కాని కావ్యకళాన్వేషణం కాకదంతపరీక్ష వలె నిష్ఫలము.

శా. ఆయాసప్రపంచసంగయాన మీగా స్త్రీయానందముం జెక్కి, దే
వా! యుష్మత్పరమాంగనా కడపటి బహ్వాబ్ధాధ్వఘట్టాలు, తం
డ్రీ! యాత్రీమహా కొలఁది వ్యజ్ఞబినం చీకఁించితిం ద్వేత్వప్రగన్;
నాయాస్యామృ నకలం బాసప్రసము ముకుందా భక్తచింతామణీ.

శా. అక్కట్రల్ ప్రహసం పోలఁ నూస్త్రపాయుంబుల్ మహాచిత్రోజ్జ్వల్;
మా పిల్లన్ నిజరించి భక్తకముగ, మేల్కంచి చేఁ దెలం ద్యాగమా
శా! పాదాబ్జ, ఉర్వి తల్పానందీ జల నుగ్గై యుండె; నీ వీక్షిం
గాపాడంగన, ఆపద ల్ గను సురతున్; భక్తచింతామణీ

మ॥ కడబల్ గట్టులు కాన లాదిగ మహాఘట్టాలు దాఁటుంగ ను
గ్నవయాత్రం బిసఁగొట్టుచుండెయు జగన్నాథా! సదా నీవు దో
డ్పడి నన్ రెండ్ధపచాల్యమున్నదిమి వీశం బ్బాడియా? యిప్డై డె
క్కుడుగా స్త్రీదగుసాయ మక్కు అగు నాకున్; భక్తచింతామణీ.

మ॥ నిదురన్ విశ్వము విస్మరించుకతనం దేవా! నినున్ నేను నా
హృదయంబందుఁ దలంపఁజాల నవు; డీ వేవేళ నన్ గాచుచుం
డెద వస్వప్నున్; నేల యీశ్రమము నీ; కేకంబునన్ జేసియుఁ
గదె నీలో నను ముక్తినాయకుఁడ! యుంచన్ భక్తచింతామణీ.

మ॥ ఇది మేల్ కీ డిది యంచు నీఘటన లూహింపంగ రా; దీశ! నీ
వొదవంజేయునదెల్ల మంచి యనియే యొక్కప్డు తోఁచుం; బ్రభూ!
పదిమాసంబులు మోసి కన్న నినుఁగుం బాలుగ్గు ద్రాగించునన్
జిదుముం బుగ్గలు దల్లి; యొగ్గ యది? తండ్రీ! భక్తచింతామణీ.

మ॥ అనుకూలత్వము సంఘటిల్లెడును, దేవా! దేనికై నిన్నుఁ బ్రా
ర్థనముం జేయుదు నేఁ, దదాప్తికి; భవత్సత్యంబునం దేమి పా
లనముం దే, మురుశక్తి నేమి, జగమెల్లన్ నీవె యుం చంట నే
మనుమానం బెటు గల్గు నాకుఁ; బరమాత్మా! భక్తచింతామణీ.

ధనుర్లగ్న జాతకము

ధనుర్లగ్న జాతకులు పొడవైన దృఢమైన దేహము గలవారై ధైర్యము శక్తియు గలవారు గలవారు. విశాలమైన ముఖము, నోరును, నెత్తివకపాలమును, పొడలగు నాసికారంధ్రములును గలిగియుందురు. కణతల సమీపమందున రోమములు తెలగవు వృద్ధాప్యము రాకముందే బట్టతలయగుట సంభవించును. వీరి శరీరపుఛాయ మంచిది. దూరదూరముగ అడుగులు వైచి నడతురు. ధనుర్లగ్న జాతకులను బాగుగ బోల్చిన గను. వీరు బాగా బోళాబోళిగ మాట్లాడుదురు. వీరి మాటలు నెల్ల నమ్మిన నిజ మని నమ్మించరాదు. ఏది తోచినది చెప్పుచుందురు. అగపడినవా రందరితోడను గలిసిమెలిసి యుండువారుగను, నిస్సంకోచముగను, సంభాషించుచుందురు. వీరు అడుగు బయళ్లయందు, పొలములలోను, వనములందు, గాలము బుచ్చుట; దేహపరిశ్రమనిచ్చునాటల నాడుట, నడచుట సైకిల్సుత్రొక్కుట మున్నగువాని నభిలషించెదరు. ఈజాతకుల కుద్యోగములైన నిట్టివాని కనుగుణ్యముగనే లేటస్థపము దుండును. వదులుగనుండునట్టి, మోకలులేని, చేతులుగుఱుచగానుండు, బిగువుగాని, దుస్తులను ధరింతురు. శిరస్సుపై నేదియు ధరింపకుండుటయే వీరి కిష్టము.

ఈలగ్న జాతకులు సామాన్యజీవనోపాధులకే సంతుష్టి బడుచుందురు. పెద్దయాశయమును బెట్టుకొనరు స్వాతంత్ర్యజీవనమునకే ప్రయత్నించుచుందురు. అందులకై యెట్టికష్టములనైన నానందముతో సహించెదరు. మరియు, జీవితమంతయు సౌఖ్యదాయకమైనదనియు, బ్రతుకుట సుఖపడుటకేయనియు, “బ్రతికియుండిన బలుసాకు దినవ


చ్చునని యు వీరి విశ్వాసము. వీరు కార్యమొనర్చుటయే ముఖ్య మని తలంచెదరు గాని పర్యవసానముల సంగతి గణింపరు. వీరు సంభా షణప్రియులును, సందు సేర్పరులును; తమయభిప్రాయములను త్వరలో మార్చుకొనుచుందురు. ఇతరులపై కఠినత్వము జూపరు, నొప్పిగల్గు నట్లు ప్రవర్తింపరు. మిక్కిలి పెద్దమనుజుని తరహాగ నడచుకొందురు. తగినంతకారణ ముండినదక్క దగవులకు సిద్ధపడరు. ఈజాతకులలో గొందఱు బాహ్యమున నొకస్వభావము, నాంతర్యమున మరియొకస్వ భావమును గొన్నిపట్ల గల్గి నటింతురు. పైకి మిగులధైర్యస్థైర్యములు గలవారివలెను, దేనికిని లక్ష్యముజేయనట్టి వారివలెను, గన్పట్టియు, లోన, భయసంకోచాస్పదులై సున్నితమైన మనస్సుగలవారై యుం దురు. వీరికి మత, వేదాంత, మంత్ర, తంత్ర, శాస్త్రగ్రంథపఠన, పరి శోధనలం దభిరుచి యధికము. మరియును వివిధవిద్యల నెఱుంగు వారు, నెఱుంగగోరువారును.

ఈధనుర్లగ్నజాతకులచిన్నతన మంతసౌఖ్యకరమైనది కాదు. తల్లి దండ్రులలో నొకరు చనిపోవుటయో, ఆస్తిపాడగుటయో సంభవిం చును. తమంతదామే ధనమార్జించి స్వకుటుంబపోషణ గావించుకొం దురు. గృహభూవసతులు పిత్రార్జితములు వీరికి గల్గినను, వానిపై నాదాయము కొలదిమాత్రమే. తోడబుట్టినవారు ఈజాతకులకు స్వల్ప ము. ఉన్నవారితోనైన బొత్తు గుదురదు. తండ్రిమూమలతోనైన నాం తర్యమున విరోధమేగాని నిజమైన నైకమత్య ముండదు. ఈవైరుధ్య ములన్నియు నొక్కొక్కప్పుడు వీరి జీవనాదికమునకు గొంత అపాయ మును దెచ్చునవియై యుండును. ఈజాతకులకు సంతానముండును గాని యధికము గాదు. పుత్రులలో నొకనికిని వీరికిని దీర్ఘకాల మెడబాటు సంభవించును.

సుమారీజాతకుల ముప్పదవయేట నొకసారియు, నలుబదిరెండవయేట నొకసారియు ప్రమాదకరమైన శరీరరుగ్మతయో యున్నతస్థలమునుండి పడుటయో జరుగును. భార్యవైపు బంధువర్గము వారికిని వీరికిని బడదు. వీరి కనేకమిత్రు లన్నితరగతులలోను నుందురు. సహాయకారుల కడ్డుదగిలి నష్టములం దెచ్చువిరోధులు నామిత్రకోటియందే యుందురు. వీరు సహజముగా మంచియారోగ్యము గలవారు. చిరకాలము జీవింపగలవారు. మేహవాతము, కాళ్లు చేతులునొప్పులు, కర్ణ నేత్రవ్యాధులు, వీరికి సామాన్యముగా సంభవించు వ్యాధులు (లగ్నము మూడుభాగములలోను ద్వితీయభాగము శుభమైనది. తృతీయభాగము వేదాంతవిద్య నొసంగును.)



మకరలగ్నజాతకులు



మకరలగ్నజాతకులు మిక్కిలి పొడవైనవారు. ఈ జాతకులలో సన్నముగ నుండువారు, నలుపు, చామనచాయల దేహవర్ణము గలవారు, నధికముగ గలరు. దీర్ఘమైన నాసిక అగ్రభాగము వంగియుండును. పెదవులు రెండును దగ్గఱగా గలిసియుండును. సన్నమై, నిడుపైన మెడయు; గడ్డమును, గలిగియుందురు. గడ్డముమీఁద రోమములు ఒత్తుగ నుండవు. శిరోజములు నలుపుగ, గరుసుగ, సాపుగనుండును. వీరికి మోకాళ్ళసమీపమున నేదియో లోపముండును. అట్టిది నడకలో గాన్పింపవచ్చును. ఒకవేళ బుట్టువులో లేనిదైనను బసిదనమందు సంభవించిన ప్రమాదముచే నైనను రావచ్చును. వీరికి శిరస్సు వంచుకొని (ఆలోచనచే) నడచునలవాటుండును. వాక్చాతుర్యముగలవారేగాని యప్పటప్పట కొంచెము వట్టుగా మాట్లాడుదురు. వీరు మిగులనోరిమి గలవారు. కష్టపడి పని జేయువారు. (స్త్రీలైనయెడల సర్వదా గృహకృత్యముల నిమగ్నులై యుందురు) వీరు తమ బాధ్యతల బూర్ణముగా నెఱుంగగలరు. స్వకార్యనిర్వహణముపట్ల కపటము జమత్కృతి లౌక్యము నూతగా గొందురు. అతిమెలకువతో బ్రవర్తింపుచుందురు.

పూర్వసాంప్రదాయము లన్నను, స్వమతాచారము లన్నను నభిమాన మధికము. ప్రపంచధోరణు లన్నియు నింతకు మున్నే పరిపూర్ణావస్థ నొందినవని వీరివిశ్వాసము. ఈ జాతకులకు ప్రత్యేకవ్యక్తులపై కంటె, సంఘములపై గౌరవము హెచ్చు. మఱియును, "కొద్దివారు, గొప్పవారు" అనుభేదముల దీయుచుందురు. పరిపాలనాచట్టములన్నను, న్యాయ, ధర్మ, నీతిశాస్త్రములన్నను విశ్వాస మతిగా

ధము. అట్టివానియొక్క శబ్దార్థములను పాటింతురు కాని నిజమైన భావ
మును గ్రహింపరు. ఏలన, మనుష్యులకైన నేరవిధాతృ, హద్దువిధాతి సం
చరింపరు. కాలము నతిక్రమించని నియమము శాస్త్రోక్తముగ నడచుకొం
దురు. నిజభావమును గుర్తింపక సూత్రములను మాత్రము సరించి వ్య
వహరింతురు. "ఇతరులు నీ వలకు రాకూడదు," "హద్దుమీరాతి నడచు
వారు దండింపబడుదురు" ఇట్టి ప్రకటనలను వ్రాయుట వీరి కిష్టము.

ఈజాతకులు నిశ్చలమైన, నిరుత్సాహమైన, యుదాసీనమైన, పెడసరమైన మనస్సు గలవారు. కఠినులు. ఒక్కొక్కసమయమున మిక్కిలి విచారగ్రస్తులుగను, దీర్ఘాలోచనపరులుగను నుందురు. మంచిస్నేహితులు కాగలరుగాని క్రూరమైన విరోధులును కాగలరు. తమ కపకారమొనర్చినవారి నెవిడిచిపెట్టిక్షమింప జాలుదురుగాని మఱువ జాలరు. ఈజాతకులు తమజీవితమును కష్టదాయకముగను భారముగను జేసికొందురు. కాని ముందు తమబాగు, తమలాభమునే జూచుకొందురు. మిక్కిలి జాగరూకతతోడను, లోభత్వముతోడను కాలక్షేపము చేయుదురు. ఎల్ల వేళల, లెక్కల బెట్టుకొనుచుందురు. పైనను ఖర్చుసేయరు. వెనిసునగర వర్తకునిరీతి "పౌనుమాంసఖండమును" బుచ్చుకొని ప్రయత్నింతురు. క్రూరత్వము, నిర్దాక్షిణ్యత, అన్యాయము, అల్పత్వము వీరిలో గాన్పించును. కాని వీరికి, తగుధైర్యస్థైర్యములు, నభివృద్ధినొందగు నవకాశములు గల్గియున్నను, నసౌఖ్యకాలమే వీరిజీవితములో నధికముగ నుండును.

మకరలగ్నజాతకులకు సుమారు పదునైదు సంవత్సరముల వయస్సుమొదలు ఇరువదియైదు వత్సరములవఱకే కష్టకాలము. వీరు ధనసంపాదన మార్గములను బాగుగ నెఱుంగుదురు. వాని నాచరణలో బెట్టగలరు. సాహసవ్యాపారములయందు, కంట్రాక్టు పనులందు వీరికి

లబ్ధి చేకూరును. వీరికి సోదరసోదరీ లధికముగ నుందురు. వారివలన వీరికి జీవితకాలములో నిబ్బందులేగాని యుపకార ముండదు. వీరికి సంతాన మధికముగాదు. జ్యేష్ఠపుత్రునిపై పెద్దయాశయము పెట్టుకొందురు. ఈజాతకులలో వివాహము గావించుకొను నుద్దేశ్యము లేనివారు గొందఱుందురు. మఱికొందఱకు జిన్నతనమందే పెండ్లి యగును. అట్టియెడ ద్వివివాహము గూడ గావచ్చును. రెండవభార్య వలన ధనము వచ్చును. వివాహవిషయములో తండ్రితోడను కుటుంబమువారితోడను యభిప్రాయభేదములు గల్గును. ఈజాతకులు తమ భార్యలకు స్వాధీనులై యుందురు. వారి ప్రాబల్యత హెచ్చగుటచే. ఈజాతకులకు తఱచు ప్రయాణములు, దగ్గరస్థలములకే తగులుచుండును. వీరికి మిత్రులు పోలీసు, వైద్యము, ఇంజనీరింగు శాఖలలోని యుద్యోగు లుందురు. చిన్ననాట, పడుటచేతను, అగ్ని, ఆయుధముల చేతను కొన్ని ప్రమాదములు వీరికి గల్గును. పడిశభారము, నరముల నీరసము, ఒళ్ళొక్కవ్వుడు, పక్షవాతము, అపస్మారము, మఱియు సదా రోగభీతితో గూడినమనోవ్యాధి వీరికి సంభవించువ్యాధులు. (లగ్నముయొక్క మూడుభాగములలోను ద్వితీయభాగముశుభమైనది.)

షరా! నాయనుభవమున లగ్నము "మకరమా? కుంభమా?" యని సందేహముగల్గిన జాతకము లధికముగా జూచుట సంభవించినది. దానికి దగినకారణము లేకపోలేదు. ఈ రెండురాసులును వరుసగానుండి యేకగ్రహాధిపత్యమే కల్గియుంటచే నైయుండవచ్చు. (గ్రహాధిపత్యముల ముందు తెల్పెదను.) కావున నీలగ్న జాతకులనుగుఱించిన యంశములను పాఠకులు జాగరూకతతో పరిశీలింపవలయును.

[illegible] మహారాజా ! [illegible] ఋష్యశృంగస్వామి సర్వమంగళయై తన్ను
వలచి వలపించిన పార్వతి [illegible] పొత్తు రోసి యీజోడి విడిపోఁడిని కా
మించెను గాఁబోలు ! వినాయకకుమారస్వాములు చాలక సంతానము
కొఱకు [illegible] యీ వితంతువ్రుఁ [illegible] దీకొమారుని బడసి మంచి
కొడుకులేని వెలితీర్చికొనెను గాఁబోలు ! వితంతువునకు సంతానము
ప్రసాదించుటకు దేవుఁడే కావలెనా ! అదియటుండఁగా నీతనికి మహి
మలు చేకూరెనా ! అన్నము సున్నమయ్యెనా! పప్పులు కప్పలయ్యెనా!
ఆహాహా ! ఏమివింతలండీ ! ఇవన్నియు మనము నమ్మవలసినదా ?
లోకము మూర్ఖబహుళము. ఎటువంటి యసాధ్యకార్యమైన నమ్మును.
ఇదిగో పులి యన్న నదిగో తోఁక యందురు. దున్నపోతీనినదన్న
దూడను కట్టివేయుమనువారుగాని యిది సాధ్యమా యసాధ్యమా
యని వితర్కించువారే లేరు. 'గతానుగతికో లోకః న లోకః పార
మార్థికః' అనుమాట లెవఁడు చెప్పెనో గాని మిక్కిలి యనుభవము
తోఁ జెప్పెను. నన్నుమీరు బౌద్ధుఁడన్నను నాస్తికుఁడన్నను సరే నే
నిట్టిమాటలు నమ్మఁజాలను. ఇవి యభూతకల్పనలు ; పుక్కిటిపురాణ
ములు."

"మహారాజా ! మీకు నమ్మికయున్నను లేకపోయినను దగిన
జాగ్రత్తమీఁద నుండుట మంచిది. 'నిరంకుశాః కవయః' యనులోకో
క్తి విని యుందురు. కవులు నిరంకుశులు, వారివాక్కు లమోఘములు.
వారిశాపములు సిద్ధములు. క్షత్రియులకుఁ బలము బాహువులయం
దుండును. కవులకు వాక్కులయం దుండును. ఖడ్గాదిశస్త్రముల దెబ్బ
లకుఁ జికిత్సలున్నవిగాని యక్షరరూపమైన శాపశస్త్రములకుఁ జికిత్సలు
లేవు. మంత్రప్రయోగము జేసినయాతఁడు తానే మంత్రశక్తిని మర
లింపఁగలిగినట్లు కవి తనశాపమును తానే మరలింపఁగలఁడు. అట్టిశక్తి

బ్రాహ్మణునకు విశేషముగాఁ గలదు. ఈ విషయమున నన్నయభట్టారకుఁడు మహాభారతమున నిట్లు జెప్పెను—

"నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కు దారుణా
ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్క మీ
రెండును రాజులందు విపరీతము గావున విప్రుఁ డోపు నో
పం డతిశాంతుఁ డయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మరింపఁగన్."

అని మఱియు శాస్త్రి యేదో పలుకఁబోవుచుండ రాజు కఠిన స్వరముతో "శాస్త్రిగారు! ఆ కవి నిగ్రహానుగ్రహసమర్థుఁడా? నిరంకుశుఁడా? ఇచ్చినశాపము గ్రమ్మరింపఁగలఁడా? క్రమ్మరించిననుసరే మానిననుసరే నే నాతని పాదములపైఁ బడఁజాలను. వేఁడుకొనఁ జాల. ఆయనమహిమలయందు నీకు నమ్మిక గలదు గాని నాకు లేదు." అని నొక్కి చెప్పెను.

అది విని శాస్త్రి వెండియు నిట్లు చెప్పఁదొడఁగెను.

"మహారాజా! ఆయనమహిమల నుగ్గడించుట నాపని గాదు. కన్నులారఁ జూచినవారే చెప్పఁగా వింటి; చెవులార విన్నవారే వాకొన నాలకించితి. కవులు నిరంకుశు లైనను దుర్జనులు గారు. వారు లోకోపకారపరాయణులు. చల్లనివానలోనుండి నడుమనడుమ పిడుగులు పడినట్లు నవరసపూరితమైన వారివాక్కులలోనుండి కఠినోక్తులు వెడలవచ్చును. అంతమాత్రమున వారిని దుష్టులనరాదు. కవులు ప్రావృట్కాలమేఘములు. మహాకవిమేఘములు కాలానుసారముగా నవరసవర్షంబులు కురిసి కావ్యప్రవాహంబులు ధరణీతలంబునఁ బ్రవహింపంజేసి జనులకు జీవనాధారములై ధర్మసస్యంబులు విరివిగాఁ బెరుగుటకు హేతువు లగుచున్నవి. కావ్యనదీనదంబులు సుడులులేని ప్రవాహములు. భంగంబులు లేనివాహినులు. తిప్పలులేని జలాశయములు.

గృహారామక్షేత్రంబుల నుండి పాడునేయునిరసపూరములు. కవి పరమేష్ఠికంటెవాఁడు. అపూర్వకల్పనాకుశలుఁడు. అస్ఖలితసృష్టికర్త. బ్రహ్మసృష్టియం దనేకలోపము లున్నవి గాని కవిసృష్టియందు లోపములు లేవు. బ్రహ్మయట్లె కవియుఁ జతురాననుఁడు అతనియట్లె జిహ్వాగ్రమందు శారదాప్రసన్నత గలవాఁడు. అతనియట్లె కవియు సత్యలోక మందుండును. అతఁడును బ్రహ్మయట్లె తన కావ్యప్రపంచమందుఁ బర్వతముల సృష్టించును. నదులఁ బ్రవహింపఁ జేయును. లోకములు నిర్మించును. తనసృష్టించిన నరులకు నుత్తమాధమగతుల నిర్ణయించును ఇంతియే గాదు. కవి గారడీవాఁడు. తనకలమును కుంచెత్రిప్పి గవీంద్రజాలకుఁడు శ్రోతలోకములు జూపును. అరచేత వైకుంఠముం గనఁబరచును అతఁడు శోకమున నవ్వింపఁగలఁడు. హాసమున నేడ్పింపఁగలఁడు. పరతత్త్వము గణించి సకలుర బరుగెత్తింపఁగలఁడు నృత్యము సేయింపఁగలఁడు. ఆనందమున నోలలాడింపఁగలఁడు. వేయేల? మనుష్యులఁ దనచేతి కీలుబొమ్మల ట్లాడింపఁగలఁడు."

"శాస్త్రిగారూ! ఈరసవర్షంబులు గురిపింపు మనియు నీగారడి విద్దెలఁ జూపి లోకముల భ్రమింపఁజేయు మనియు నీకవుల నెవ్వరడిగిరి?"

"మహారాజా! ఒకరు వేఁడనక్కఱలేదు. ఎవరు వేఁడుటవలన గారుమబ్బులు వానలు గురియుచున్నవి? ఎవ్వరి వేఁడుకోలు మన్నించి చందమామ వెన్నెల గాయుచున్నాఁడు. ఎవ్వరి ప్రార్థనమున భాస్కరుఁడు చండతేజముతో వెలుఁగుచున్నాఁడు. ఎవ్వని మెప్పుకొఱకు నదులు ప్రవహించుచున్నవి? ఎవ్వనికోరిక ననుసరించి వసంతకాలమున మ్రాఁకులు కనులపండువుగాఁ జిగురించుచున్నవి? ఎవ్వరికొఱకుఁ గ్రొమ్మావిచిగుళ్ళు మెక్కిమెక్కి గండుఁగోయిల శ్రవణానందముగాఁ గూయుచున్నది? దానియానందముకొఱకే యది కూయుచున్నది.

అమృతంపు సోన లొలుకునట్లు చిలుక యెవరికొఱకు మధురమధురముగఁ బలుకుచున్నది? దానికొఱకే యది పలుకుచున్నది. పలురంగులుగల పింఛము విప్పి నెమలి యెవరికొఱకు నృత్యముచేయుచున్నది దానికొఱకే యది నాట్యమాడుచున్నది. అట్లే కవి తనయానందము కొఱకే కవనము జెప్పును. ఒకఁడడిగినది వేఁడుకొన్న నక్కఱలేదు. నక్కవి వరులు ప్రార్థనము చేసినంతమాత్రమునఁ గవిత్వము జెప్పఁడు. తనకుఁ దోఁచినప్పుడే గానముచేయును. కవులచేతనే లోకము ధన్యమగుచున్నది. కవులవల్లనే ధర్మములు ప్రతిష్ఠింపఁబడుచున్నవి. కవులవల్లనే నీతులు నిలఁబడుచున్నవి. కవులవల్లనే లోకుల కానందము గలుగుచున్నది. కవిచేతనే జాతికి గౌరవము గలుగుచున్నది. కాళిదాసాదికవులకు జన్మస్థల మగుటచేతనే భరతఖండము పావనమైనది."

"భైరవశాస్త్రిగారూ! ప్రపంచమంతకుఁ గవి యొక్కఁడే యాధారమని మీయభిప్రాయమా? దేశమునకు గౌరవ మతనివల్లనే గలుగునా? అట్లయిన రామకృష్ణాద్యవతార పురుషులు, నలహరిశ్చంద్రాదిచక్రవర్తులు, రంతిదేవాంబరీషాది మహారాజులు, దేశమునకు లోకములకు గౌరవ మొసంగలేదా?"

"రాజేంద్రా! వారివలన దేశమునకు గౌరవమురాదని నేననఁగలుగుదునా? కాని, వారినామములు, వారియద్భుతచరిత్రలు, లోకులకుఁ దెలియుటకుఁ, లోకమున సుస్థిరముగానిల్చుటకు, వారికీర్తి యాచంద్రార్కము లోకమున వెలయుటకుఁ గారణ మెవ్వరో యెఱిఁగినారా? మహాకవులే కారణము. వాల్మీకివలననే రామచంద్రునికీర్తి యీలోకమున వెల్లడియైనది. నలహరిశ్చంద్రాదులయశస్సు, నంబరీషాదులయశస్సు వేదవ్యాసునివల్లనే విస్తరించినది. ఈప్రపంచమున

సృష్టిమొదలుగాని యొండఱురాజులు జనింపలేదు! ఎందఱు చక్రవర్తులు జగంబు నేకఛత్రముగాఁ బాలింపలేదు! ఎందఱు సత్యవాక్యపరిపాలకులు గాలేదు? ఎందఱుధర్మకార్యముల నిమిత్తము తమశరీరములు ధారవోయలేదు? ఎందఱు దండయాత్రలుసలిపి దిగ్విజయములు సేయలేదు. ఎందఱు సప్తసంతానములు గాంచలేదు? ఎందఱు కామధేనువులవలెఁ గల్పవృక్షములవలె దానంబులు సేయలేదు? వారందఱి పేరులు ధాత్రిలో నున్నవా? మహాకవి వాల్మీకి సంకీర్తించుటచేతనే శ్రీరామచంద్రుని పేరు ధరణీమండలమున శాశ్వతమై వెలసియున్నది. వేదవ్యాసుఁ డనుగ్రహించుటచేతనే నలహరిశ్చంద్రాది చక్రవర్తుల యొక్కయు, నంబరీషాదిషోడశమహారాజులయొక్కయు యశోలతలు దిగంతములనంటి వ్యాపించినవి. ఆమహాకవులు వ్రాయకపోయిన రామాయణభారతాదులచరిత్రలు నామరూపములు లేక కాలగర్భమున నడఁగియుండవలసినదే. కవిచిత్రకారులు వారి చరిత్రములు సువర్ణములతోఁ జిత్రించుటంజేసి యవి యక్షరములై యాకల్పాంతము జనులకు మార్గదర్శకములై పొగడొందుచున్నవి. ఆమహాకవులు లేనియెడల పూర్వమహాపురుషుల చరిత్రములనెడుజ్యోతులు లేక యజ్ఞానాంధకారమునఁ బొరలాడుచుందుము. కాఁబట్టి యోమహారాజా! కవులతో వైరము వలదు. ఈభీమకవి చళుక్యవంశప్రదీపకుఁడైన చోక్కరాజు తోఁటలో నొకనాఁడు గూరుచుండి యాతనితో సరససల్లాపము లాడుచుండి క్షణములో నొకపందిరిగుంజను జివుళ్లు కాయలు పూవులుగల వృక్షముగా మార్చి యుత్తరక్షణమున మరల నాసుందరవృక్షమును బందిరిగుంజగా మార్చెను. గుడికట్టిపోతరాజు తనగుఱ్ఱము నపహరించినందునఁ గోపించి యాకవి యీక్రిందిపద్యము జెప్పి యేడుదినములలో నా రాజును నాశనముజేసెను.

చ॥ హాయ మది సీత, పోతవసుధాధిపుఁ డారయ రావణుండు, ని
శ్చయముగ నేను రాఘవుఁడ, నహ్యజ వారిధి, మారుఁ డంజనీ
ప్రియతనయుండు, లచ్చన విభీషణుఁ డాగుడిమెట్టు లంక నా
జయమును బోతరక్కసునిచావును నేడవనాఁడు చూడుఁడీ."

"శాస్త్రిగారూ! ఆ రాజు కాకతాళీయముగా నేదో రోగము వచ్చి చచ్చియుండును. ఆమరణము కవిప్రభావమువల్లనే యని కవియం దభిమానముగల బుద్ధిమంతులెవ్వరో లోకమున వెల్లడిచేసియుందురు. కవిమహిమానువర్ణన మింతతోఁ గట్టిపెట్టుదము. నాదృఢసంకల్ప మిదివఱకే మీతో మనవిచేసియుంటిని. నేను భీమకవిని వేఁడుకొనువాఁడను గాను కానున్నది కాకమానదు. బ్రహ్మవ్రాత తప్పింప నెవరితరము? ఆతఁడు గీచినగీటు నీకవి చెరిపివేయఁగలఁడా! ఇంక మీరు సెలవు గైకొని పొండు."

ఎన్నివిధముల హితోపదేశము చేసినను రాజు తన మాటలఁ బెడచెవిం బెట్టి నిరాకరించుటచే భైరవశాస్త్రి రాజకులంబునకు నేదో గొప్పయపాయము వాటిల్లునని భయపడుచు ఖిన్నమనస్కుఁడై యావన్నివారణంబునకు నుపాయంబుల నరయుచు మెల్లమెల్లగా నడుగులిడుకొనుచు నిల్లుజేరెను. చేరెనేగాని యతనిమనసు మనసులో లేదు. కాలుగాలినపిల్లివలె నేమియుం దోఁచక యాయన గృహమం దిటు నటు బచారుచేయఁజొచ్చెను. వంగమహీపాలునిపై శత్రురాజు దాడివెడలినట్లు సేనలు కోట ముట్టడించినట్లు రాజు రాజ్యపదచ్యుతుఁడైనట్లు పడరానియిడుమలుబడినట్లు కన్నులు మూసికొని యాలోచింప నతనిమనోనేత్రమునకు దారుణదృశ్యములు పొడకట్టఁజొచ్చెను. కొంతసేపు గృహమందుఁ బలువిధములఁ దలపోసి యమాత్యునితో రాజునకుం దనకుం జరిగినయావద్వృత్తాంతముఁ జెప్పఁదలఁచి యాతని

గృహమున కరిగెను. మంత్రి భైరవశాస్త్రిని గౌరవించి సుఖాసీనుం జేసినపిదప భైరవశాస్త్రి యాతనితో నిట్లనియె.

"అయ్యా! మహారాజుగారివర్తనము జేసి భీమకవిని బ్రసన్నుం జేసికొన్నారని నయమున భయమున ననేకవిధంబులం జెప్పితిని. భీమకవి మాహాత్మ్యము విస్తరించి విన్నవించితిని. ఆమహిమములం దాయనకు విశ్వాసము లేదంట. లోకులు మూర్ఖులంట. ఏమైనను నతడే భీమకవి నాతడు బ్రతిమాలుకొనడంట. తనపట్టినకుందేటికి మూడేకాళ్లన్నట్లు రాజు వంతము విడుచుకున్నాడు. నానోట నేననంగూడదు గాని "వినాశకాలే విపరీతబుద్ధిః" అను లోకోక్తి నాకుజ్ఞప్తికి వచ్చుచున్నది. ఆవల శత్రురాజులు దండెత్తివచ్చుచున్నారు. శత్రుభూమీశ్వరునిచాపము, కవీశ్వరునిశాపము కలసి యీమహారాజునకు నెంతయో నపకారముచేయంగలవని నాభయము. ఇందుకు మీరేమి యుపాయ మాలోచింతురో నేనెఱుంగంజాలను. మేము శుద్ధవైదికులము, రాజ్యతంత్రముల కపరిచితులము. ఎంతెంతదుస్తరవిపత్సముద్రములనైన దాటించుతెప్ప సమర్థుండైన యమాత్యునిబుద్ధియె. మీతలలు మహోపాయములపుట్టలు గావున దీనికిం దగినప్రతిక్రియలు మీరే విచారింపం దగును."

అని యూరకుండుటయు మంత్రి శాస్త్రితో "అయ్యా! మహారాజుగారి జాతకము మీరు చూచినారా? గ్రహచార మెట్లున్నది?" యనిపలికెను.

"అయ్యా! జాతకము చూచితిని. ప్రస్తుతగ్రహస్థితి యెంతమాత్రము బాగులేదు. జాతకమునుబట్టి చూడంగా రాజ్యభ్రంశము కలుగునని తోంచుచున్నది. గ్రహస్థితికిం దగినట్లే యాయనబుద్ధులుం గూడ నున్నవి" యని భైరవశాస్త్రి బదులుచెప్పెను.

"అట్లైన మీరు గ్రహశాంతి జేయింపుఁడు. దానికి దగినవ్యయమంతయు నేనె భరించెదను. పరమపావనులు, నైష్ఠికులు, వేదాధ్యయనపరులు, సత్యవ్రతులు, నైన బ్రాహ్మణోత్తముల రావించి, జపములు చేయింపుఁడు. వారు రాజభక్తిప్రేరితులై జపములు చేయవలయును గాని కేవలధనాపేక్షకై జపించువారుగా నుండఁగూడదు. దీనిం బట్టి మనము ధనము వారి కిచ్చుట కిష్టము లేదని తలంపఁగూడదు. కావలసినంతధన మిచ్చెదను. ఈ విషయమై మీరు సందేహింపవలదు. శాంతులవలనఁ గార్యసిద్ధి యగునా ?" యని మంత్రి వచించె.

అనవుడు భైరవశాస్త్రి "శాస్త్రములలో గ్రహశాంతులు చెప్పబడియున్నవి. అవి ఫలించుటయుఁగలదు ; ఫలింపకపోవుటయుఁగలదు. "యత్నే కృతే యది న సిధ్యతి కోఽత్ర దోషః" అని పెద్దలు చెప్పినారు గనుక మనము ప్రయత్నము చేయుదము. సిద్ధింపకపోయినను దోష మేమియు లేదు. జపములు చేసిన మేలు జేయును. లేదా యూరకపోవును. అంతే గాని యాపదలు దెచ్చిపెట్టవుగదా !" యని బదులు చెప్పెను.

అంత నాయమాత్యుఁడు "శాస్త్రిగారూ ! మీ రింక గృహమున కరిగి గ్రహశాంతిప్రయత్నము చేయుఁడు. ప్రారంభవ్యయములకై యిదిగో పదివరాలు మీ కిచ్చుచున్నాను. కావలసినంతద్రవ్యము తరువాత నిచ్చెదను. మఱియొకమాట ! భీమకవిస్వస్థాన మేది ? మీ రెఱుఁగుదురా ? ద్రాక్షారామములో నుండునా ?" యని యడిగెను.

"అతనిస్వస్థానము ద్రాక్షారామమువద్దనున్న వేములవాడ. తఱుచుగా ద్రాక్షారామములోనే యుండును. ఆయూరికి వేములవాడ మిక్కిలి దగ్గఱ, ఎందుకు మీ రీప్రశ్న మడుగుచున్నారో తెలుపవచ్చునేని దెలుపవలయునని కోరుచున్నాను." అని భైరవశాస్త్రి ప్రత్యుత్తరమిచ్చెను.

గీ. అప్పు చేయుట తేలికైన పనియు
నైనఁ గావచ్చుఁ గాని యుద్ధారిఁ దీర్ప
నగును కృత్యావ్యవస్థ యెం తాతనికిఁ
మాటలా! పూలఁబెట్టిన మూడ్కి సియు ౫౯

గీ. చక్రవృద్ధి కట్టి జమలీయఁ గట్టక
యప్పుకొన్నవాని యాస్తి నర్వ
మపహరింప నెంచి యప్పిచ్చు వా రుంద్రు
కొనెడు వా రిదెంచుకొనఁగవలయు. ౬౦

గీ. అప్పు చేయును మొదట నత్యావసరమున
నంత నలవాటుపడి మరికొంత సేయుఁ
దల మునిఁగి తాడిలోతైన దాఁకఁదెలియఁ
డప్పు చేయుట వ్యసనంబుఁగాదె చేసు. ౬౧

సీ. షా మొక్కకొంత వసూలు పెట్టఁగ వచ్చు
నమ్మ యీయేఁటి ధాన్యమ్ము కొంత
విత్తంబు మొత్తంబు పెట్టవచ్చును జెల్లు
నెలజీతములలోన నిలువచేసి
పైకమ్ము కొంత తీర్పంగను వచ్చు బా
కీలు చేయించి వసూలు కొన్ని
న్యముకొంత తప్పక జమకట్ట వచ్చును
వర్తకమునను లాభంబు రాఁగ

గీ. నని నరుఁడు పత్రముల నోట్ల నప్పు చేసి
చిక్కులు తటస్థముగ నటు చేయలేక
కొంప గోడియు తుద కమ్ముకొనినఁ గాని
యప్పు దీఱనిదురవస్థయందుఁ జిక్కు. ౬౨

ఉ. శిస్తుల నీయవచ్చు నని [illegible] కంగా
నుస్తి రయొక్కి చె [illegible] దా [illegible] బై
నాస్తులు విక్రయించి [illegible]
వ్రస్తిలు వ్రాన [illegible] మొ [illegible] పాలింపన్ ౬౩

ఉ. తెచ్చు నిజంబుగాఁ దిరిగి [illegible] దలంచిరొ [illegible] దా
నిచ్చు వసూలు పాడుపాటులతో [illegible] వృద్ధి [illegible] జెందు [illegible]టన్
హెచ్చుసిరాశ [illegible] పీకిమోఁదకిన్
వచ్చిన [illegible] మూనవ్రుం డిలన్ ౬౪

క. అప్పడుగుటయే కష్టము
తప్పనిసరి వచ్చి యొక్క ధని నడిగినచోఁ
జప్పున నీ దలఁపఁడు గద
త్రిప్పక పదిసారులైన తేరకు వానిన్. ౬౫

మ. ధనమొక్కింత ఋణాంబుగాఁ గొనుటకై తా నొక్క వ్యాపారికిన్
దనఖాపెట్టిన మాన్యముల్ పొలములున్ దాకట్టుగా నిద్ధభూ
షణముల్ వస్తువులున్ ఋణంబు మరలన్ సర్వంబునున్ దీర్చి యే
జనుఁ డేనాఁడు వదల్చుకోఁగలిగె నీసర్వంసహామండలిన్. ౬౬

చ. సమయము కాదొ యంచును విచారము నల్పక పొట్టచిక్కులన్
గుములుచు నున్నవాఁడొ యనుకో కథమర్ణుని గౌరవంబుపై
తము గణియింప కాత్రమున దాత ఋణమ్మును దీర్పు మంచుని
త్యము చెవిపోటులాగున మహోత్తరయాతన పాలుచేసెనున్ ౬౭

సీ. ఇచ్చెదవా లేక చచ్చెదవా డబ్బు
కక్కుము నేఁ డంచు నొక్కనాఁడు
నీనాఁడె ఘరాకున్న నింటిలో సందలు
ముందుము పస్తని యొక్కనాఁడు

నిండువస్త్రముడ వీ వంటు కొబ్బెగ జే
నొసంగితి రక్తంబు నొసంగినాడు
కొ... సికెలతేని చుట్టంబులోని కలుపు
నొసంగెను ... బంధము నొక్కనాడు
గీ. ... రాజ్యములు మాపి
జీవము... బాయుటకై త...శ్రేయము నుం
..చున ల్లిభమ్మని పలుకు దాత
ఋణము ప్రణమునకంటె దారుణము సుమ్ము. ౧౮
గీ. బుగ్గిపాలు రాజ్యంబు చేసి నట్లు
పూర్వులు ... మంటకో బడబోసి నట్లు
తాను ... ... కితరుల కిం...
వడ్డి కాసింత ఫల మొసంగ్లనాలు నెవ్. ౧౯
ఉ. ...ము ...తోత తన ...టు ...చేసి పూ
పాయలు కొన్ని తీర్చెను సుపాయము తో... యూరకుండి య
న్యాయముగా ఋణంబొసగి...రున్ ...టి మొ
ట్టో యనునట్లు చేయు జన...కరుం డతి ప్రాపబుద్ధియై. ౨౦
ఉ. సాస్మ్య గణించి ... నొ... ...ద్ది ...చు గు
ప్తమ్ముగ నుంచి గోచి మొల ...తేను యొక య్యకన్ రహ
స్యమ్ముగ వడ్డి కిచ్చి చని యన్యులతో ...ది వెల్లడింప జి
త్తమ్మున సిగ్గు చెందు ఋణదాతలు పెక్కురు ధాత్రిలోపలన్. ౨౧
గీ. నూతనమున కిడ శంకించి ప్రాతవాని
కిడుచు నడుగంగ మొగమోటపడును దాత
కాలదోషంబు పట్టిన వేళ మేలు
కాంచి కాంచును శుద్ధమోతుంబు తలకు. ౨౨

గీ. కనవుకప్పిననూతులకరణి నప్పు
పుచ్చుకొనునాఁడె యొగఁబెట్టబుద్ధితోడ
నందు మహనీయు లోకకొందఱుంద్రు దాత
మొలకువను నట్టివారలఁ దెలియవలయు. ౨౩

క. ఇదె రే పిచ్చెద నిచ్చెద
నిదిగో నిపు డంచు దాత కిటు బాకీదార్
మదిరంజిల్లఁగఁ బల్కుచు
తుద కది వట్టించుఁ గాలదోషము నెటులో. ౨౪

చ. ఇతరులయొద్ద కొంత గ్రహియించి ఋణం బది తీర్ప నెంచఁబో
కితరుల కప్పు లిచ్చి తమకిచ్చినవా రడుగంగ సొంతసొ
త్తితరులయొద్ద నుంచుకొని యెప్పుడుముగంబునఁ గాళ్లు సాఁచుదు
ష్కృతులునుం జగంబున విశేషముగాఁ గనవత్తు రారయన్. ౨౫

గీ. నమ్మకమ్మునఁ బ్రజలకు సొమ్ము గుప్పి
గోముఖవ్యాఘ్రములఁబోలు కొందఱొకట
బిదప దరియాప్తుమీఁదఁ దద్విధము తెలిసి
దాత పడుమనోవ్యథ తెల్పఁ జాతపశమె. ౨౬

సీ. వర్తమానంబులు వంపించి కొన్నాళ్లు
కొన్నాళ్లు లాతనికొంప కరిగి
మధ్యవర్తులతోడ మాటాడి కొన్నాళ్లు
కొన్నాళ్లు లుత్తరా లెన్నొ వ్రాసి
కొన్నాళ్లు కఠినవాక్కులు పల్కి బెదరించి
కొనినాళ్లు బ్రతిమాలుకొనుచుఁ గడపి
కొనినాళ్లు లాతనిగుమ్మముకడ వేచి
కొనినాళ్లు వినువక కోర్టుఁ దిరిగి

గీ. జప్తువారంట్లు మొదలగు చర్యజరిపి
యప్పు టుండంగఁ దనకున్నయవియుఁ బోయి
దుఃఖములఁ బాలు సేసెడి దుష్టమైన
వడ్డివ్యాపారమును బూనవలదు పరుఁడు. ౨౭

కం. ఆశతవిత్తంబుండిన
యాతం డొసగంగఁజాలు నప్పులు ప్రజకుం
దాతలు దిగిరావలయును
జేతికి నది వచ్చునట్లు చేసికొనంగన్. ౨౮

గీ. ఇంతయాస్తి వాఁడ నిది తీర్పు టెం తని
బోలెడాస్తి సొమ్ము పోదటంచు
ఋణగ్రహీత దాత యొంతు రాది నవాంత
రములఁ దుదకు నవ్వురకును ముప్పు. ౨౯

గీ. కూడ దప్పివఁ గూడదు కొనను గూడ
యప్పునకు పోఁ యేగాక యందువలన
దాతకు గ్రహీతకును విరోధములు గూడఁ
బ్రాయకంబుగ నిజము సంప్రాప్తమగును. ౩౦

గీ. తమకుటుంబాన కపకీర్తి దాత కింత
నష్టమును రాకయుండంగఁ గష్టములకు
నోర్చి రాజయ్య ఋణ మంత దీర్చివైచె
జాతితో డను బనిలేదు నీతికెపుడు. ౩౧

గీ. తొడ లీడేతెఱ నని యొకనాఁడు ప్రీతి
వ్రాసె వియ్యంకు డొకజాబు రాజిరెడ్డి
కట్టిశుభవార్త తెలుపంగ నాప్తులకును
బయలుదేఱెను గౌరమ్మ ప్రమదమునను. ౩౨

గీ. వెడలి యిట్టు లాతఁడు సిద్ధిపేటఁ బోయి
యింటిపేరాలు మఱచి వంట మఱచి
చీకటైనవెనుక చేరె నిల్; కోడలు
పెద్దదాటు మఱుగుఁ బ్రియునిఁ గాంచె. ౧౩

సీ. బూరె లెక్కించు మామ గారమ్ముఁ బొమ్మవాఁడ
పాపాత్ముఁడను వాఁడు చెప్పి
కొడుకుచేతను నేమి కొంగునఁ గట్టింతు
వినుమత్తగార్లతో హాస్యమాడి
కార్యంబు వెంటనే కానిచ్చి వేయుఁ డన్
జానకీపతితో సంప్రతించి
పెట్టవా! తగఁబుర బొం బూర్ చీరను
కోడల్లతో వేళకోళ మాడి

గీ. పెద్దవారము రాలేము పిల్ల నిటకు
తీసికొనివచ్చి కార్యంబు చేసికొండి
యనుచుఁ బలికెడి ముదుసళ్ల నల్లె యనుచుఁ
గొంప చేరెదుసరి కిట్లు గుంకెఁ బొద్దు ౧౪

కం. పౌరోహిత్యపుఁ బాటుఁడు
మూరుతమును బెట్ట కార్యమును బ్రమోదముఁ దక్
దీక్షచి రెడ్డి పిదపఁ దమ
యూరికి నిల్లాలిఁ దెచ్చె నొక్కదినానన్. ౧౫

గీ. లక్కకుంకుమభరణియు లక్కవరవు
కంచుకంచము కానండి కంచుచెంబు
పసుపు కుంకుమ బొండ్లముల్ వస్త్రములును
సారె పెట్టిరి పుట్టింటివారు సుతకు. ౧౬

కం. పెట్టినసారెయుచీరయు
చుట్టాలకు సంతసమును జూపించుచుం గా
గుట్టంతైనది గాదను
యట్టులెగా మొట్టమొదట నత్తల కెంచున్. ౮౭

సీ. తాటాకు గుడిసెయే మేటిబంతిగా
బుట్టలు తట్టలు పెట్టెలుగ
మిణుకుమిణుకనుదివ్వె మెఱుపుదీపంబుగాఁ
దొంటిపొగయగరుధూపములుగను
భిత్తిపై మఱకలు చిత్తరువులు గాఁగ
సాలీనిపట్టులు చందువాగఁ
బొత్తపులకకుక్కి పట్టెమంచంబుఁ గా
ప్రాంతసంపదలు మాదిరియుపుగాఁగ

గీ. నాత్మఁ దలపోసి యుండు రయ్యాలువగలు
హద్దుమీఱినసుఖమున నలరుచుండి
రమరు తృప్తి యతృప్తి నొందమునఁ గాని
యనుభవించెడువస్తువునందు లేదు.

గీ. పట్టుపాన్పున తెరలలోఁ బండుకొనియుఁ
గన్నవారయిన రారాజు కటికిరాల
గుట్టమీఁదను బన్నుండి గుఱ్ఱు వెట్టి
కూరికెడు కూలివాఁడును గూడ లేరె!. ౮౮

చ. పడఁతుక కాపురంబునకువచ్చి సుఖంబుగ రెడ్డి కాలమున్
గడపుచునుండఁగా నొకదినంబున రేయిట వానియింట సం
దడి వినవచ్చి నల్వురునుఁ దత్తరమందుచుఁ బోయి చూడ నా
తఁడు విగతాసుడయ్యెను విధాతృనికృత్యము లెంత ఘోరముల్. ౮౯

కం. పా మనిరి కొందఱాకరిది
యేమో పాపమని రొక్క రిది వ్యాద్రోగం
బేమోయని కేమైనను
నేమి హఠాద్గతిని రెడ్డి యీలిగెఁ దృటిలో. ౯౦

ఉ. దూడలు బెంగఁ గొంట నిక దుగ్ధము లీయవు గేదెలావులున్
బాడియు తగ్గు బాలురను పాపలునుం జెడిపోదు రిట్టి వాఁ
డేడ లభించు మాకు నని నింతటినమ్మకమైనవా డిటన్
లేడని యట్టె నేత్రముల నీళులు వెట్టిరి రెడ్డియేలికల్. ౯౧

చ. కలకల నవ్వు వెన్నెలలు గాయుముఖేందుని భాసురప్రభా
వలి చిలికించి సంసరణబాధతమం బడగింపజాలు పు
త్రులఁ బడయంగ నోచకయె దోరెను పాపము, రెడ్డి భార్యతోఁ
గలసినకొన్నినాళులకె కాలుఁడు నిష్కరుణుండుగా కటా! ౯౨

చ. ఇలపయి మృత్యుదేవత యహీనుఁడు హీనుఁడు దాత లోభి దు
ర్బలుఁడు బలాధికుండు మరి బాలుఁడు వృద్ధుఁడు రోగి స్వస్థుఁడం
చు లవము భేద మారయదు సుమ్మది సన్నిహితంబు సర్వదా
తలఁపక యున్న నంశ మిది తథ్యము మానము ప్రాణికోటికిన్. ౯౩



([illegible]) [illegible] మీ పేరు వెంక ట్రావు కాదూ ?

శంక—ఎంతమా [illegible] కాను.

వాసు—అలాగా ? మీ [illegible] చేసేనా ? లేక అన్నదా ? మీ పేరేమి ?

శంక—నాకు సోదరులు లేరు. ఆ పేరుగలవారు మాలో లేరు. నా పేరు శంకరరావు.

వాసు—ఎవరిదో ఫోటో నాకు దొరికింది. మీ ముఖంతో దానికి కొంత సామ్యముంది. దయచేసి సరిచూడగలిస్తారా ?

శంక—వీడెక్కడ శనిలాగ దాపరించాడు. చూసుకోవయ్యా ? పోల్తి ఉందా ?

వాసు—కొంచెము... [illegible] దృష్టిని పెట్టి చూడండి...(పాడుతూ చూసుచు)

సీతా—అయ్యా ! మా కాలస్యమవుతూంది, నుమ్మ పోనీయండి. దేవాలయానికి పోవాలి. (నవ్వుతారు)

వాసు—(స్వ) వీళ్లు నన్ను చూసి నవ్వుతున్నారు. నవ్వండి, మీరే కాదు, ఊరంతా నవ్వుతున్నారు. అంత చులకనఅయింది నా బ్రతుకు. (పటము చూసి) ఇదే నా నగుబాటుకి కారణము. ఈ సంకటమెలాగైనా వదల్చుకొని నిశ్చింతతో బ్రతుకుతాను.

శంక—(స్వ) ఇది నీలకు నే నిచ్చిన పటములాగుందే, ఇతని కేలాగు దొరికింది ? అదిగాని ఇవ్వలేదుకదా ?

వాసు—(స్వ) నాచేతిలో పటం వీడికి గుండు దెబ్బలాగు తగిలింది. దీని మీదే ఉంది వీడికన్ను. ఇదేలాగైనా అంకించుకోవాలని చూస్తున్నాడు. జేబులో దాస్తాను. (అట్లు చేయును)

శంక—సీతావతీ, నేను పటము చూశానని ఎరిగి దాన్ని దాచావు, నీవు వెర్రివాడు కావు, సుమా...

సీతా—కొంచెం బుజ్జగిద్దాము. ఎలాగైనా పటం చిక్కుతుందేమో చూద్దాము.

వాసు—(స్వ) అబ్బో! వీళ్ళు గుసగుసలాడుతున్నారు, ఈ ఫోటో తీసుకోడానికి ఏదో కుయుక్తి పన్నుతున్నారు. ఇద్దరున్నారు, నన్ను తన్నినా దిక్కులేదు, కాబట్టి "శీఘ్రబుద్ధిః పలాయనం" (పరుగెత్తును)

శంక—అయ్యా! ఉండండి. ఏదీ దయచేసి పటం చూడనిస్తారా?

వాసు—నాకు తొందరపని ఉంది, నన్నాపకండి. (వెళ్లబోవును)

శంక—నా కివ్వనక్కరలేదు. మీచేతనుంచి ఒక్కసారి చూపండి, చాలు.

వాసు—పటమా? అబ్బే? ఇది చేతకానివాడు తీసినాడండి, ఏమీ బాగులేదు. మీవంటివాళ్లు చూడవలసింది కాదు. (దాచును)

శంక—ఒక్కసారి చూపరాదటయ్యా? తినేస్తాననుకొన్నావా? ఒక్కసారిచూపితే అరిగిపోతుందా? తరిగిపోతుందా?

వాసు—(స్వ) అబ్బో! సుతిమించుతూంది, కయ్యానికి కాలుదువ్వుతున్నాడు. ఇక్కడుంటే ప్రమాదంతప్పదు...... అయ్యా, ఇప్పుడు తెరిపిలేదు, ఇంకోసారి చూడవచ్చును. నాకు సెలవు.

(పరుగెత్తును)

శంక—సీతావతీ, ఈపటమే నేను దానికిచ్చింది సుమా.

సీతా—కుదిరింది. ఏమి నీయూహ! ఎలాగునిశ్చయించావు?

శంక—నేను చూస్తేనే? ఆ frame నేనిచ్చిందే.

సీతా—ఇది బాగుంది. అలాంటి frame ఇంకెక్కడా ఉండదా ?

శంకర్—నేను ప్రత్యేకంగా చేయించాను. అపురూపమే ఇది. తప్పకుండా అదే పిచ్చిగా నటించింది. నీకెంత జిత్తులమారులనుకొన్నావు ?

సీతా—పెనతో వద పడుతున్నాననుకున్నా, జాగ్రత్త !

శంకర్—నిజంతో వదలాదు. వెనాసంగతిరిగింది—నిన్నే నమ్మి దాని నడతే నమ్మితూంటేనే—నాకూ చెడిపెళ్ళయిం, నీవు అట్టు చెప్పినావసలే.

సీతా—ఆపటం నీదికానే కాదు. నీభాసుందరి ఇంతద్రోహం చెయ్యను.

శంకర్—అదినేనిచ్చిందే, పండొం; సానిది దానిజాతిబుద్ధిచూపింది నీకింకా పెరటిదారి కనన్నావు.....కావలెనంటే రా దానింటికి పోదాము, ఈసంగతి ఆక్షణంలో తేలిపోతుంది; నీతప్పేనీకే తెలుస్తుంది.

సీతా—అంతతొందరేమి ? భోజనంచేసి పోదాంలే.

శంకర్—కల్లకాదు. ఈసంగతేదో తేలిందే నేను భోజనంచేయను. రా, దానింటికే పోదాము. (వెళ్లిపోదురు)

వాసు—అదిగో పోతున్నారు. ఓరీ దొంగా ! ద్రోహీ ! నాసంసారము రుమూాడు చేశావు. నీసంగతంతా సంతనుపెట్టి నలుగురిలో నీ పరువుతీస్తానుండు. పండువంటి నాసంసారము పాడుచేస్తావా ! ఈ పాపము నిన్నుకట్టి కుడుపుతుందిలే. తినికూర్చోలేక అమాయికలైన అబలలను తికమకపెట్టి వంచించి వాళ్లసంసారాలు పాడుచేసే నీలాటోళ్లను నిలువునా చీరేసినా పాపంలేదు. నీమగతనముండిపోనూ తగినశాస్తిచేస్తానుండు.

(తెరవాలును)

మూడోరంగము—నీలాసుందరి ఇల్లు.

(నీలాసుందరీ వెంకహా ప్రవేశింతురు.)

వెంక—ఈమధ్య పదిదినాలనుంచి శంకరం తరుచు నీదగ్గరికి వస్తూ ఉండడం మీరేదో ముచ్చటలాడుకొని వృథాకాలక్షేపం చేస్తూ కూర్చోడం జరుగుతూన్నట్టుంది. ఈసంగతి నేను కనిపెట్టాను కాని నాతో చెప్పని విషయంలో ఎందుకు కలుగజేసుకోవడం అని ఊరకున్నాను.

నీలా—నీకిదియిష్టంలేదని నాకు తెలుసును కాబట్టి చెప్పలేదు.

వెంక—నాకు బొత్తిగా ఇష్టంలేదు. రోజురోజుకీ నీబుద్ధి సన్నగిల్లుతూంది. పుష్కలంగా ధనమార్జించవలసినకాలంలో ఒకవ్యర్థుణ్ని పట్టుకొని పాకులాడుతుంటే నీముందుగతి ఏమవుతుంది? వయసు మీరినతర్వాత నీవైపుచూసే వాళ్లెవరు? అందమున్నంతకాలమే ఆటవెలదిగొప్ప.

నీలా—ఏమిగొప్ప? చిన్నప్పటినుండి పాలుపెరుగు వెన్నలతో అత్యాప్యాయంగా పెంచి సంరక్షించుకొన్న ఈశరీరపు తుచ్ఛమైన ధనానికి ప్రతివాడికీ అమ్ముకోవడ మొకగొప్పా?... ఇదొక ఘోరపాతకము. లజ్జావినయాలనే కోమలభావాలు స్త్రీలకు భూషణాలు. ద్రవ్యమనే అగ్నిలో వాటినిదహించి మానమమ్ముకొన్న స్త్రీ మానవతి కాజాలదు.

వెంకు—ఈమెట్టవేదాంత మెవరుపదేశించారు నీకు? నీ పూర్వులందరూ ఈవృత్తినవలంబించారే, వాళ్లకి నీపాటి వివేకం లేకపోయిందా? వాళ్లుతనువులమ్మి ధనంచేకూర్చారు గనుకనే నీకిప్పుడు జరుగుబాటుకి లోపంలేకుండాఉంది. ఇదిలేకుంటే నీవు కూలినాలి చేసుకోవలసి వచ్చునాలేదా? ఎవరికీ ఘాతచేయకుండా కులవృత్తి సాగించుకోవడం తప్పా?

నీలా—వృత్తిఅనేది జనసమూహ క్షేమంకరమైన పద్ధతికాని స్వహి తపు కాజాలదు. వ్యభిచారం ఏసంఘానికీ ఎన్నడైనా శుభదాయకం కాదు. ఈసూత్రాన్ని అతిక్రమించి చేసేపనులంటే వ్యభిచారమంతే కోరికలకు లొంగిపోవడమే. సంఘం లేకపోతేను సాధ్యము కాని పనికాదిది. సత్ప్రవర్తన మన్నిసంఘానికీ మూలస్తంభము, కాదన్న నష్టం కానరాదు. వ్యభిచారమందే ఉండితే మంవృత్తి మానిపోవలసిందే. లోకానికి హానిచేసే వృత్తి నెవరూ అవలంబించరాదు. తక్కినకులవృత్తులు అలాంటివికావు. అవి లేకపోతే సంఘమే నిలవజాలదు, కావున అవి కులవృత్తులు, లేక కులధర్మాలయినవి.

వెంక—నీకు చదువబ్బినట్టున్నది పచ్చిదేముంది. ఐనా నీవుకూడా పెళ్లిచేసుకోరాదూ? గాంధర్వవివాహానికి? నీవూ సంసారివవుతావు.

నీలా—నేను చేసుకొన్నది పెళ్లికాదా? అర్థం తెలియని అవస్థ కారు అక్షింతలుజల్లి ఏవో కొన్నిమాటలంటేనే కాని పెళ్లికాదా. దైవ సాక్షిగా మేము చేసుకొన్న ప్రమాణాలు లేఖ్యములుకావా? మాటచాలదా? మంత్రాక్షతలుండాలేమి?

వెంకు—చదువుకొన్నదానివి, నీతోనేను చర్చచేయగలనా? నీకు నచ్చిన శంకర్రావుకి భార్యవై సుఖపడు, నాకంతేచాలు. నీమేలు కోరినదాన్నిగనుక హెచ్చరిస్తాను; అతడతి అనుమానంగల మనిషీ, చపలచిత్తుడనీ విన్నాను; అందుకోసం అతనియెడ అప్రమత్తవై వ్యవహరించు...అదుగో అతడు వస్తూవున్నట్లుంది. నేను పోయి వస్తాను. (ఆమెపోవును)

నీలా—ఈయన ఇలాటప్పుడు రావడం మామూల్లు కాదే. నేడే దైనావింత ఉందికాబోలు...ఏమోకాని శంకరరావుగారికి కోపం వచ్చినట్లుంది. నిన్నరాత్రి సత్యనారాయణవ్రతం నందడిలో సరిగా

కాని, ఒకొకనేనిలో [illegible] సగ—నీను—మాశాను [illegible]?

[illegible] ఉండా.

నీలా— వ్యక్తినే అపోహపడి నాపై నేరం మోపారండి. [illegible] కొన్నాళ్ళ [illegible] చెప్పాలని చూశాం.

శంక— [illegible] మనిషిని గుర్తించగలను.

నీలా— బాగుంది. సహించాలని అంటున్నారలాగు [illegible] కానీండి.

శంక— నీవు చాటుకన చేస్తున్నావు కాని దీనికి తగిన ప్రతిక్రియ చేయ చేయవలసి ఉంటుంది సుమా!

నీలా— మీకు కోపం వచ్చేటట్లయితే నేను నోరు విప్పను. మిమ్మల్ని అవమానించాలని ఇంకోరికి కావటం ఇచ్చానని కదా మీ ఊహ? అలాగే అనుకోండి...

శంక— నేను వేరే అనుకోనక్కర లేదు. నీ నిర్వాకం చూశాను. ఒకరు చెప్పినమాట కాదిది. నాకళ్లతో నేను చూసిందే.

నీలా— సీతాపతిగారూ, నేను చెప్పవలసింది ఇంక లేదు నాకు స్నేహమూ బాగులేదు. ఏపాప మెరుగను......పోయి స్నానంచేసి పూజ చేసు కొంటాను. అవిగో విడెములు...(పోవును)

శంక— చూశావా ఎంతనిర్లక్ష్యమో? అవిగో విడెములు ఇష్టముంటే పుచ్చుకోండి, లేకుంటే మానండి...అన్నమాటేనా? పద ఆమని మినే అడుగుదాం; సరేకాని, ఇప్పుడేనా నీకు నమ్మకం కుదిరిందా నే నపోహపడలేదని? ఏమంటావు?

సీతా— నీల మోసకత్తె అని నాకెంతమాత్రం నమ్మకం లేదు. దాని ముఖంలో కపటం రవ్వంతైనా లేదు. దాని మనస్సు నిష్కల్మష మని నాఅభిప్రాయము.

నంటే "నస్త్రము", "జీవము", అనే రెండు ధర్మములు కల ప్రతిప్రాణి ప్రకృతినియమబద్ధ (పరిస్థితులననుసరించి)మై, ఆత్మవికాస మొందేటప్పుడు వేర్వేరు అవస్థలను తరించి, ఉన్నతిమార్గమందు ముందుకి జరుగుతు న్నట్లే, జాతీయసాహిత్యముకూడా ఉన్నతి చెందుతూయుండును. కాబట్టి ఏ వాఙ్మయం మనం పఠించినప్పుడైనా ఐతిహాసిక (చారిత్రక) దృష్టితో రెండు విషయములు విమర్శించవలెను.—మొదటిది, దాని జాతీయభావము—అనగా పరంపరాగత జీవము—రెండోది, ఆజీవము యొక్క పరివర్తనము—అనగా జాతీయజీవికనూత్నభావాలను కాలా నుసరణంగా తనలో ఇముడ్చుకొని వ్యక్తపరిచే రీతి. ఒకదేశంయొక్క కాని ఒకజాతియొక్క కాని వాఙ్మయం పఠించడంవల్ల వాటి మానసిక జీవితము ఎట్టిదో, అది యేభాగున వికాసం చెందిందో తెలుసుకో వచ్చును.

జాతీయసాహిత్యము—జాతీయసాహిత్య మనగా నేమి? సంస్కృతసాహిత్య మంటే ఆభాషలోని కవు లెవ్వరు, వారె ప్పటివారు, వారు రచించిన గ్రంథము లేవి, ఆగ్రంథముల గుణదోషా లెట్టివి, వారి సాహిత్యకభావాలు ఎట్టి పరివర్తనాలు చెందినవి—ఈవిధమైన విషయము లే జాతీయసాహిత్య మనబడునని కొందరి అభిప్రాయము. ఇది నిజమే కాని దీన్నిమించిన విషయ మింకోటుంది. కేవల పుస్తక సమూహం జాతీయసాహిత్యం కాదు. ఒకజాతికిచెందిన మేధావంతుల రచన, ఆజాత్యున్నతిని క్రమానుసారంగా తెలియజేసే కవిత—ఈ రెండూ పైవిషయాలకు చేర్చవలెను. కొందరు గ్రంథకర్తలు జాతీయా దర్శములను అతిక్రమించవచ్చును; ఇది వాళ్ల విశిష్టప్రకృతిలక్షణము వల్ల సంభవిస్తుంది. ఐనా, వాళ్ల ప్రతిభయందుకూడా నైసర్గికజాతీయ భావాలు బొత్తిగా ఉండకపోవు. వాటిని వదలుకోవడం సాధ్యం

కాదు. అస్తిగతమవడంవల్ల అవి మరవురావు. కొందరు సుప్రసిద్ధకవివ రేణ్యుల రచనలో ఆయాకాలములయందలి జాతీయభావాలు చక్కగా పొడగట్టుతవి. వ్యక్తివిశిష్టములు కాక కవిజనసామాన్యమునందు పొడ గట్టు భావములే జాతీయద్యోతకములవును. ఇవి అందరి రచనయందూ కానరావు. ఇందులో కొన్ని మంచివి కావచ్చును, లేదా చెడ్డవి కావ చ్చును. ఇట్టి భావాలను, ఆదర్శాలను చక్కగా విమర్శించి, ఏయే జాతులయందు ఏయే కాలములలో ఎట్టి జాతీయభావా లుండెనో నిర్ణ యించవచ్చును. పిమ్మట జాతులయొక్క శక్తులు, గుణావగుణాలు, మానసిక నైతిక పరిస్థితులున్నూ తెలుసుకొని, వాటి తారతమ్యా లేర్పరచవచ్చును. క్రీస్తుశకమున పదిపద్నాలుగో శతాబ్దములమధ్య విద్యాభ్యాసం చేసిన పాశ్చాత్యయువకులు యూరపుఖండ మందలి ముఖ్యదేశములయందు తిరిగి తేనేతప్ప వాళ్ల చదువు సాంతమయ్యేది కాదు. ఆకాలమందు దేశాటనం విద్యాభ్యాసంలో అంతర్భాగమై ఉండేది. ఇతరదేశస్థుల భాషలు, భావాలు, ఆదర్శాలు, వారి వివిధ సంస్థలున్నూ తులనాత్మకప్రణాళిచేత పరామర్శించి, వాటి తారత మ్యాలు అవగాహన చేసుకొని, తమ జాతీయలక్షణాలను సంస్కరించు కొని అభివృద్ధినొందుటకు సువిధము సమకూరడమే దేశాటనంయొక్క ముఖ్యోద్దేశము. జాతీయాచారవ్యవహారాదర్శాల యందలి లోట్లు తుడిచి వేసుకోవడాని కిదే మంచిసూత్రము. ఇతరదేశస్థుల మానసిక ఆధ్యాత్మిక జీవనంతో సన్నిహితసంబంధ మేర్పరచుకొని, వాళ్లు సమ కూర్చిన జ్ఞానభాండార మందలి రసమాస్వాదించగల సామర్థ్యం అల వడడాని కింతకంటె మేలైనమార్గం లేదు.

ఈరీతిని ఇతరజాతుల సాహిత్యేతిహాసములు చదివి ఆయాజా తుల ప్రతిభ, ప్రవృత్తి, ఉన్నతి, క్రమవికాసమున్నూ తెలుసుకో

వచ్చును, కావున సాహిత్యపఠనమూ దేశాటన సదృశమే అనవచ్చును. సాహిత్యము దేశేతిహాసమునకు వ్యాఖ్యాన రూపకముగా తోడ్పడుతుంది. ఒకజాతి తననాగరికతను ఏప్రకారముగా అభివృద్ధి చెందించుకొన్నదో, తానేయే పనులు నిర్వహించగలదో దాని ఇతిహాసంవల్ల తెలుస్తుంది; ఆజాతియొక్క మానసిక వాసనలు, భావనలు, మనోవృత్తులు, కల్పనలున్నూ ఎట్టివో, అవిఎట్టి పరివర్తనము చెందెనో వాటి పరిస్థితులెట్టివో, అవి జాతీయ మానసిక, ఆధ్యాత్మిక జీవితములకు ఎట్టి సూతనాకృతులను సమకూర్చెనో దానిసాహిత్యంవల్ల తెలుస్తుంది. వస్తుతః జాతీయసాహిత్యంవల్లనే జాతియొక్క ఆధ్యాత్మిక, మానసికనైతికోన్నతియొక్క నిజవృత్తాంతము తెలియగలదు. ఈవృత్తాంతము నుబట్టి ఆజాతియొక్క వ్యక్తిత్వమేర్పడుతుంది.

సాహిత్యమూ, కాలప్రకృతి:—ఏదైనా ఒక కాలమందలి కవులుగాని ఇతర గ్రంథకర్తలుకాని రచించిన కృతులు చదివితే అందుభేదములెన్ని ఉన్నా సమానవిషయములు కొన్ని ఉండితీరును. ఒకకవి గ్రంథాలుచదివేటప్పుడు అతని సమకాలీనుల కృతులవైపుకాని అతని కృతులను పోలిన కృతులురచించినకవులవైపుకాని, మన దృష్టి పోవును. అప్పుడు ఆగ్రంథములను తులనాత్మక ప్రణాళిప్రకారం పోల్చి అందలి సామ్యవైషమ్యాలు గ్రహించగలమని లోగడ చెప్పినాము. ఏకవంశీయులలోగాని ఏకోదరులలో కాని కొంత సామ్యం కొంతవైషమ్యం కూడా కనబడడం అనుభవవేద్యమే. ఇలాగే ఒకకాలమందు రచించిన గ్రంథకర్తలలో సామాన్యవిషయాలుండితీరును. వీటినే ఆ కాలముయొక్క ప్రకృతి అనికాని ఆకాలముయొక్క భావాలనికాని తలచవచ్చును.

సాహిత్యేతిహాసము నదీప్రవాహామువంటిది. నది పుట్టినచోట సన్నని. రానురాను చిన్నమిట్టలు, కొండలున్నూ అడ్డు తగలడంచేత

చీలికలై, కొంతదూరం పోయిన పిమ్మట చుట్టుపట్లపుట్టిన చిన్న వాగులతో కూడి ఉపనదులై, మాతృకాప్రవాహమున కలిసి పెంపొందును. ఒకచోట గైరికాదిధాతుసంబంధం వల్లను, మహౌషధసంసర్గంచేతనన్నూ నదీప్రవాహం సుగుణభూయిష్ఠమై పుణ్యానది అనిపించుకొనును; ఇంకోచోట మరుభూమిపైని ప్రవహించుటంవల్ల నదీజలము రోగపూరితమై నిరుపయోగమవును. సమప్రదేశంపైని మందగతినిపారి, విషమప్రదేశాలయందు ద్రుతగతిని ప్రవహిస్తుంది. ఒక్కచోట పుట్టిననది పరిస్థితుల ననుసరించి భిన్నరూపములను స్వీకరించును. ఒకానొకప్పుడు నదినుండి ఒకశాఖ విడబడి తిరిగీ నదీప్రవాహమున కలియునే కలియును. ఈనదీ లక్షణములన్నీ సాహిత్యానికి కూడా వర్తించును.

ఆంధ్రసాహిత్యేతిహాసము:—ఈ విషయము ఆంధ్రసాహిత్యేతిహాసంనుండి కొద్దిగా వివరింతాము. నన్నయభట్టుకి పూర్వము ఆంధ్రకవిత చిన్నచిన్న వాగులరూపము వహించియుండి అతని భారతరచనాకాలమందు ప్రవాహము పెద్దదై రెండుమూడుశతాబ్దుల వరకూ అనువాద (ఆంధ్రీకరణ) రూపముపొంది విస్తరించెను. ఈ యుగమందు భావవ్యంజనం, విచారవివరణం అంతఃకరణప్రతిబింబీకరణమున్నూ సాహిత్యానికి ముఖ్యాంగములై కవిత్వమునకు స్వాభావికత సారళ్యమున్నూ ముఖ్యలక్షణములై యుండెను. పిమ్మట పదహారవశతాబ్దారంభమందు ప్రబంధరచన కవి సమ్మతమయ్యెను. ఇది రెండోరూపము. ఈ రచనయందు పైనుదహరించిన సాహిత్యాంగాలు కవిత్వలక్షణాలు కనిపించవు. భావముకు బదులు భాషకు ప్రాధాన్యంవచ్చింది; సారళ్యము జటిలతకి చోటిచ్చింది, స్వాభావికత చిక్కి కృత్రిమత బలిసింది. శబ్దాడంబరం అలంకారవిడంబనం, పాండిత్యప్రకర్ష మొదలైన లక్షణాలు కవులలో అహమహమికాభావమును రేపి కవితాకన్యకు కృతక

సౌందర్యములచవడజేసి సాహిత్యప్రవాహమందు సుడిగుండాలు, దొంగ ఊబులు, జలపాతాలు కల్పించి భావవ్యంజనను దురవగాహమొనర్చెను. ఈ రీతిని రెండుశతాబ్దాలవరకూ సాహిత్యం సాగిన పిదప పందొమ్మిదో శతాబ్దాంతమందు కొత్తదారులు వెలువడెను. ఆంగ్లసాహిత్య సంసర్గమే దీనికి హేతువు. వంగదేశీయు లిందు ముఖ్యనిరూపకులు. వీరు పద్యకవితయందు కొత్తపొంతలు త్రొక్కడమే కాకుండా, గద్యకవితను పెంపొందించి దేశభాషాభివృద్ధి విపులముగా చేసిరి. వీరిని చూసి భారతీయులందరూ మాతృభాషాసేవకుగడంగిరి. ఈ నవయుగమందు దేశచరిత్రలు, నవలలు, నాటకాలు అన్ని దేశభాషలలోనూ వెలువడినవి. వార్తాపత్రికలు అసంఖ్యాకంగా ఉత్పన్నములై విమర్శజ్ఞానం ప్రజలకు కలిగించెను. నవలల్లో చాలారకాలు బయలుదేరి కథారచనకు ప్రోత్సాహం కలిగించినవి. గ్రంథకర్తలు చాలామంది ఉన్నా ఊహజ్ఞ (originality) కలవారిసంఖ్య మిక్కిలి తక్కువ. రాశి అతిశయించింది కాని రకము రాణించలేదు. సాహిత్యప్రవాహం రూపుమారింది కాని నన్నగిల్లలేదు. అన్యసాహిత్యసన్నికర్షప్రభావమే ఈ రెండింటికీ ముఖ్యహేతువు.

యుగం మారగానే సాహిత్యం రూపుమారడానికి ఇంకో ముఖ్యకారణముంది. ఆంధ్రసాహిత్యమందలి పూర్వయుగము (పన్నెండో శతాబ్దము మొదలు పదహారో శతాబ్దమువరకు) లో కవులకు రాజుల ప్రాపుండేది. ఆశ్రయుల అభిరుచి ననుసరించి రచనప్రబలడం సహజము. ఈ యుగముకు ముందు గీర్వాణసాహిత్యమే ఉండెను కాని దేశభాషలందు ఎన్నికగన్న రచనలేకపోవడం వల్ల రాజులు ఆంధ్రరచనను ప్రోత్సహించారు, కావున మొదటికవులు సంస్కృతమందలి ఉద్గ్రంథములైన పురాణాలు ఆంధ్రంలోకి అనువదించారు, కనుక ఈ పూర్వయు

గమును అనువాదయుగమనవచ్చును. అనువాదమందు భావవ్యంజనకు ప్రాధాన్యముంటుంది కదా! పూర్వులవృత్తాంతము ప్రకటించేటప్పుడు చరిత్ర చిత్రణముండి తీరుతుంది. ఆంధ్రభాషఉత్పత్తికి, దాని సంస్కరణకు ఇదే సమయమగుటం చేత సారళ్యము, సౌందర్యము, సౌలభ్యము లాలిత్యము, పరిశుద్ధి, స్వాభావికతయుకలైన లక్షణాలు, సమకూర్చబడును. ఆడంబరం, విడంబన, క్లిష్టత భాషకుండవు.

మధ్యయుగం (పదహారవశతాబ్దమునుంచి పందొమ్మిదోశతాబ్ద మధ్యమువరకు) లో అనువాదమడుగంటి సంస్కృతసాహిత్యాధారమున స్వతంత్రరచనకు ప్రోత్సాహం కలిగింది. ఈ యుగప్రకృతికి కారణం రామరాజభూషణుడు చెప్పినాడు.

"కేవల కల్పనాకథలు కృత్రిమరత్నములార్య సత్కృతుల్
వావిరిపుట్టు రత్నముల వారికసత్కవికల్పనావిశే
షావహపూర్వవృత్తములు సానలదీరినజాతి రత్నముల్"

ఆర్యసత్కృతులకు ఆయుగమందు ఆదరము తగ్గింది, అనగా భావవ్యక్తీకరణం, చరిత్రచిత్రణం ఆంధ్రసాహిత్యపథమునుండి ఒత్తిగిల్లి అవారితకల్పన అంజవేసింది, భావసౌష్ఠవంకి బదులు భాషాసౌష్ఠవానికి మెప్పువచ్చింది రచనావస్తువు (matter) కు ప్రాధాన్యతపోయి రచనారూపానికి (form or Style) ప్రాముఖ్యతవచ్చింది. ఈ సందర్భంలో కవితాదర్శం పింగళిసూరనార్యుడిట్లు నిర్ణయించాడో చూడండి:— మొదట—

పౌనగము త్తెపు నరుల్ పోహళించినలీల
తమలోన దొరయు శబ్దములగూర్చి,
అర్థంబు వాచ్యలక్ష్యవ్యంగ్యభేదంబు
లెరిగి నిర్దోషత నెనగ జేసి.

రసభావములకు సహాయంబుగవైదర్భి
మొదలైన రీతులిమ్ముగనమర్చి,
రీతులకుచితంబులై తనరారెడు
ప్రాణంబు లిమ్ముగా పాదుగొల్పి,
ఆమరనుపమాదులును యమకాదులునగు
నట్టి యర్థశబ్దాలంకృతులు ఘటించి.........కళాపూర్ణో
దయము తరువాత—

శబ్దసంస్కారమెచ్చటను జారగనీక,
పదమైత్రి అర్థసంపదలపొదల,
తలపిల్లనక్లిష్టతనుప్రదీపితముగా
పునరుక్తిదోషంబు పొంత బోక,
ఆకాంక్షితస్ఫూర్తి యాచరించుచును శా
ఖాచంక్రమక్రియ గడపజనక,
ప్రకృతార్థభావంబు పాదుకోనదుకుచు
నుపపత్తియెందునతూర్జితముగ
నొకట పూర్వోత్తరవిరోధమొందకుండ
తత్తదవయవవాక్యతాత్పర్యభేద
ములు మహావాక్యతాత్పర్యమునకు నొనర
బలుకనేర్చుట బహుతపఃఫలముకాదె. ప్రభావతీప్రద్యుమ్నము.

ఈరెండునిర్ణయాలలోనూ తేడాఉంది. శబ్దార్థములు కావ్యా
నికి శరీరమని రెండూభావిస్తవి, కాని మొదటిదానిలో ఉన్న
అలంకారములు రెండోదానిలో లేవు. ఈవిషయంలో కవి తనఅభిప్రా
యము మార్చుకొన్నట్లు కనబడుతుంది; ఇలాగుచేసింది ఇతడొక్కడే.
తక్కిన ప్రబంధకవులందరూ భామనే కవితాకళకధీశ్వరిగా స్థాపించి,

పుష్కలంగా అలంకరించి ఉత్తమకవిలక్షణములెల్లు ఏర్పరచుకొన్నా రోచూడండి—

“ బాణవేగంబునన్, భవభూతినుకుమార
తయూ, మాఘునైర్మల్యంబు, దండిసమత,
అలమయూరు సువర్ణకలన, చోరునిముగ్ధ
సంగ్రహమ్మున్, మురారికయ్యనేర్పు,
సోము ప్రసాదంబు, సోమయాజులనియ
మంబు భాస్కరునిసన్మార్గమునన,
శ్రీనాథుని పదప్రసిద్ధధారాశుద్ధి,
యమరేశ్వరుని సహస్రముఖదృష్టి ” మూర్తికవి

ఇందుచెప్పినవన్నీ శబ్దలక్షణాలులే, పరీక్షించిచూసినా భావలక్షణాలులేవు. పైనివివరించిన ఉపపత్తులవల్ల మధ్యయుగసాహిత్యమందు భావాలకి లేనిప్రశస్తి భాషకు సంక్రమించిందని ఒప్పుకోకతీరదు.

ఆధునికయుగమం (1850 సం॥ మొదలు నేటివరకు) ను రాజులు సాహిత్యపోషకులుకాకపోవడంచేత కవులకు జనసామాన్యమే పోషించేదిక్కయింది; జానపదులరుచులు శ్రేష్ఠములు కావు; వీళ్ల మెప్పొందవలెనంటే శిష్టసాంప్రదాయాలు విడిచిపెట్టవలెను. హితబోధ వీరికి గిట్టదు, ఆదర్శములనలేసచ్చవు. యథానుభవనిరూపణమే (Realism) వీరు మెచ్చుతారు. అసభ్యమైన శృంగారము, స్త్రీనింద, పుణ్యరాహిత్యం, సుగుణోపార్జనవిముఖత, హాస్యం, ఆచారభ్యవహార సంస్కారములన్నా వివరించేరచన వీళ్లకు పరమసమ్మతము. కాబున కవులకు ధనార్జనమే పరమపురుషార్థమయింది. ఉత్తమకవులకేనా స్వేచ్ఛ లేదు, ఉత్తమగ్రంథాలకు చెల్లుబడిలేదు.

Regd. No. M. 3275 [illegible] రు. ౨-౧-౦

[illegible]

[illegible] పురుషుడు [illegible] బ్రాహ్మణుడు విడిచిన [illegible] పిమ్మట ఏమగును? [illegible] ఉన్నదా? లేదా? పాపము, పుణ్యము, అంటే యేమి? భూలోకవాసులు [illegible] లోకవాసులతో మాట్లాడుచుండుట యెట్లు" అనేక సంగతులు తెలుసుకోవాలంటే రాష్ట్ర [illegible] మంత్రి వెంకట నరసింహము పంతులుగారిచే రచియింపబడిన "మరణానంతర [illegible] లోకము" అను గ్రంథము [illegible]. వెల ప్రతి 1కి రు 0-4-0 మాత్రమే [illegible] ప్రతి [illegible] పోస్టుఖర్చులు వేరు. వర్తకులకు మంచి కమిషను ఇయ్యబడును.

కలయువారు :—

కొండేపూడి కృష్ణమూర్తిగారు;

ఉల్లితోటవీధి, రాజమండ్రి—అని వ్రాయవలెను.

జగన్నాథమహాపాత్ర [illegible]

రెండాశ్వాసముల కావ్యము, [illegible] రసభూయిష్టము.

తగ్గింపువెల రు 0—8—0

కలయువారు :—

భాషామణిగ్రంథాలయము

ఇన్నీసుపేట రాజమ అని వ్రాయవలెను.

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుఁడుగారిచే రాజమండ్రి [illegible] ప్రెస్సునందు ముద్రింపఁబడి, చెలికవాడ వేంకట్రామయ్యగారిచే ప్రకటింపఁబడెను. 9456—35.

ఝంకారిణి

సంపాదకులు :— చెలికువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంవత్సరము ౧. } రాజమండ్రి. మే 1935 { సంచిక 3.

విషయములు

రాజపోషకులు :

శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ జమీందారు వారు.

1. ముబ్బిమిల్లి నారాయణమూర్తిగారు, Advocate నర్సాపురం.
2. చావలి యజ్ఞేశ్వరసోమయాజులుగారు, Advocate నర్సాపురం.
3. భమిడిపాటి సత్యనారాయణగారు, వకీలు డిటో
4. సోమంచి వెంకటరామమూర్తిగారు, వకీలు డిటో
5. G. M. గుప్తాగారు, వకీలు డిటో
6. చోప్పెల్ల వేంకటేశ్వర్లుగారు, వకీలు డిటో
7. తమిరస వెంకటరామచంద్రఅప్పారావుగారు, వకీలు డిటో
8. కాళీపట్నపు సుబ్రహ్మణ్యంగారు, వకీలు డిటో
9. పెద్దాడ రాజలింగమూర్తిగారు, వకీలు డిటో
10. దాట్ల తిరుపతిరాజుగారు, వకీలు [redacted]
11. నేమాని సూర్యనారాయణగారు, B. N. R. Accountant కలకత్తా.
12. చామర్తి సూర్యనారాయణగారు, రాజమండ్రి.
13. కస్తూరి రామచంద్రమూర్తిగారు, అమలాపురం.
[redacted] రాజోలు.
[redacted] టిక లెక్చరరు, కడప.
[redacted] తాడేపల్లిగూడెం.
[redacted] ఏలూరు.
[redacted] మండ్రి.
[redacted] మండ్రి.
[redacted]

నా చిరకాలమిత్రులగు చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి శాపనము నవలయు నానందజనకంబులుగ నుండి పఠనార్హంబులుగ నున్నవి.

జన్మజన్మములకయినను, భోజరాజకృష్ణదేవరాయాది మహారాజుల యాచంద్రతారార్కంబగు ననమానమగు యశస్సునంతటి యశస్సును సంపాదించుకొనలేనిచో మామూలుగ నింతగా జెప్పవలసిన యీకాలపురాజులలో ననేకుల జీవయాత్ర సర్వసాధారణమైన సత్యమగు విధానముంగని, లక్ష్మీనరసింహకవిగారి సింహాసనమును గడుం గడు ప్రశంసించుచున్నాను.

'చెలికత్తెలకు' దానికి నేను దప్పంగలేని "చెలితోట" యని నామకరణము చేయుచు, సంపాదకులు నను గృహనామమును సార్థకముగ జేసికొనుచున్నందులకెంతయు సంతసించుచున్నాను.

ఆపోహవేశము నీతిబోధకముగనుండి, చదువందగినదిగానున్నది.

సాహిత్యదీపిక, యందలిచేతను, సుఖముగానుగాం బాఠశాలల యందలి బాలురును, బాలికలును జదువందగినటుగానుండి, బలేఖకాని చిరకాలబోధనానమానసామర్థ్యాతిశయమును బహువిధములం జక్కంగా వెల్లడించుచున్నది.

వేయేల ? నిరంతరభాషాభిమానులగు రాజపోషకులయొక్కయు, పోషకులయొక్కయుం, జందాదారులయొక్కయు ప్రోత్సాహంబున, మన "భాషాభిమణి" యాంధ్రదేశంబున నెల్లయెడల నింటింటం బరమానందకరమనోహరసుందరమందగమనములతో నిరంతరసంచారము గావించుచు, ననతికాలములోనే, పక్షపత్రికగా మారి, చిరకాలమాంధ్రదేశోపకారకరంబుగ వర్ధిల్లుచుండవలయునని, హృదయపూర్వకంబుగం గోరుచున్నాడను.

ఇట్లు తమమిత్రుడు
తోలేటి వెంకటసుబ్బారావు
కోడేకాపలం, 11—5—35

మ ణి

ఈ యేప్రిల్లో "భాషామణి,"..............."పిట్ట కొంచెం కూత ఘనం" అనే సామెతకు తార్కాణంగా ఉంది "భాషామణి." శ్రీపాద కామేశ్వరరావుగారి సాహిత్యదీపిక తేలిక పాకంలో ఉంటే పండితులకూ, పామరులకూ దేహళీదత్త దీపిక అవుతుంది.

చెలకువాడ వెంకటరామయ్యగారి యింటిపేరుకు తగినట్లుగా ఉన్నవి చెరకు తునకలు.

ప్రజామిత్ర 1935 మే 5 వ తేదీ.

వడ్డాది సుబ్బారాయుడుగారి భక్తచింతామణి పద్యములును, శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి "శాపము" అను నవలభాగమున్ను సంపాదకుని "చెఱకుతునకలు" అను పద్యములున్ను "అపోహాక్లేశము" అను నాటకము చదువుటకు చాల రమ్యములై ఆనందప్రదములై యొప్పుచున్నవి. "సాహిత్యదీపిక" అను వ్యాసమును "జ్యోతిషశాస్త్రము" యనునదియు విషయభరితములై యున్నవి.

గోలకొండ పత్రిక 1935 మే 27.

ఇదియొక మాసపత్రిక, దీనికి సంపాదకులు చెలకువాడ వెంకట్రామయ్యగారు గ్రాంథికభాషాభివృద్ధికి తోడ్పడే పత్రిక యిదొక్కటే అవడంచేత ఆంధ్రులకమితానందం కలగజేసి భాషాసేవ చేస్తూ ఆచంద్రార్కం అభివృద్ధిపొందుగాతమని మా యాశీస్సు.

హిందూసుందరి ఏప్రిలు 1935.

రాజమండ్రినుంచి వెలువడుతూన్న భాషావిషయమైన పత్రిక. భాషాసేవకోసం మాత్రం పాటుపడే పత్రిక. నశేమవు కావ్యాలూ విమర్శలూ వుంటాయి. పూర్వకాలపు చింతామణిని జ్ఞప్తికి తెచ్చే పత్రిక.

సరస్వతి 21-4-33.

భా షా

శ్రీపరమాత్మనే నమః

భగవన్మహిమాది వర్ణనము (అముద్రితములు)

మ. నిదురం గన్పర చేయు కుంచెలవ యేనిన్ రేలు పుష్పాంగ జా
లుదుపేం మేము దయాపయోధి! యెటులాలోచింపలే, యీశ్వరా!
సదుపాయంబులు ప్రాణికోటులు సదా సాంతంగ నీ వేమనా
లెది గన్నం బరమాద్భుతంబు గదా!; లక్ష్మీ! భక్తచింతామణీ. ౧౧

మ. జనముల్ వెల్గున, జీకటిం బగలు రే, స్వామ్య స్వత్వయుం పెట్టుచుం
బనులుం గూరుకు చూచి, జాలము సినీమా లేల వీక్షింప? నీ
కనుకట్టుం గలుగుం గనుంగొని చెలంగ రాదె? కోట్యంశ మై
న, నహా! యింతలివింత యుండుగ గన నానా? భక్తచింతామణీ.

మ. పస లెల్లం బనిచేసి బొగ్గులను జంబాలంబునం గూలికిం,
దివసాంతంబున శుభ్రతోయమున శుద్ధిం గాంచి నిద్రించుమా
నవులం గానమె? పాపి మోక్షసుఖముం బ్రాపించు గాంచింది లే,
కవసానంబున నిన్ స్మరించి; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౩

మ. నమకూరంగ ద్వదానుకూల్యము, మహాశత్రుండు మిత్రుం, డధ
ర్మము ధర్మంబు, విషంబు పథ్య, మగు; యుష్మత్ప్రాతికూల్యంబు ప్రా
ప్తము గానౌ నటె తద్విపర్యయము; దేవా! యీభవాబ్ధిన్ భవ
త్సుముఖత్వం బనిశంబు వేడుకొను చుందుర్; భక్తచింతామణీ.

మ. పొడమిం దప్పున నిప్పు, నిప్పున దదప్పున్; మంచినే చెడ్డగా
జెడుగుర్ మంచిగ మార్పనేరుతువు; త్వచ్చిత్తానుసారంబు గా
నడుచుర్ విశ్వము; దుర్ఘటార్థఘటనం దక్షుండ వీ వంచు, నీ
యడుగుల్ పట్టితిఁ; బాపిఁ, బ్రోవు మఘు; మీశా! భక్తచింతామణీ.

కర్కాటక లగ్నజాతకులు

కర్కాటక లగ్నజాతకులు * విశాలమైన నుదురును రొమ్ము భాగమును కలిగియుందురు. కొంచెము స్థూలముగ నుందురు. బొద్దుగ నుందురనిమొనను జెప్పవచ్చును. ఎత్తైన చెక్కిళ్లను గుండ్రనిముఖమును కలిగియుందురు. మనస్సు నవ్వునప్పటికి గడ్డముక్రింద ముడుతవర్పడును. సాధారణముగ శరీరము పైభాగము బరువుగను, బలముగను నుండును. హస్తములు పాదములు కుఱుచగనుండును. వీరికి, నడచునపుడు శరీరము, చేతులు ఊగుచుండును. నెమ్మదిగ నడచెదరు.

ఈ జాతకుల జీవితకాలము అనేకమార్పులతో, పడుట, లేచుటలతో నిండియుండును. ఇట్టి సంరంభములోననే, ఏదో ప్రఖ్యాతిని, అధికారమును పదవి సంపాదింపగల్గుదురు. వీరు ప్రశాంతమైనట్టియు, గంభీరమైనట్టియు స్వభావముగలవారు. కాని కోపము ముక్కుపైననే ఉండును. పిసువు హెచ్చు. ఒకప్పుడు, మిక్కిలి కఠినత్వమును వహించెదరు. ఎల్లవిషయములలోను తెలివిగాను స్వతంత్రముగను సంచరించుదురు. సందర్భము ననుసరించి వీరొకప్పుడు మిక్కిలి ధైర్యమును, మఱొకప్పుడు పిరికితనమును నగపఱ్చుదురు. అనగా శరీరసంబంధమైనపుడు పిరికితనమును, మానసికవిషయమైనప్పుడు ధైర్యమును గలవారుగ నుందురు. వీరు ప్రశస్తమైన యూహాశక్తిగలవారు. కవిత్వమందును, గ్రంథకర్తృత్వమందును అభిలాషమెండు. వీరయందీకళజన్మాదిగనున్నదే. మఱియును, ఇతరులభావములను గ్రహించి తమవిగా చేసికొనుటలోను, ఇతరులస్వభావములను జూచి ఆచరించుటలోను వీరు సమర్థులు. అందుచే, కొన్ని స్వకపోలకల్పితగ్రంథములు వీరిచే రచింపబడినను, ఎక్కు-

మిత్రులసలహా కారణముగ, యీ లగ్నజాతకుల స్వరూపలక్షణములను వీలు గలిగినంతవరకు వ్రాయదలంచితిని. ముగించిన ముందు లగ్నముల జాతకులను, వీలు దొరికిన వెనుక నిరూపించెదను.

వ, ప్రాతిగ్రంథములనుండి తీసికొని, వ్రాసియో [illegible] గ్రంథాంతరీకరణ మొనర్చియో గ్రంథము వ్రాయవచ్చునని. ([illegible] ప్రతి వ్రాయు శాస్త్ర (Copiest) పనికి [illegible] కష్ట మీ జాతకులకున్నను సుమారు [illegible] వచ్చునరికి ధనసంతులగుదురు [illegible] ఉండినను జ్ఞాతులనుభవించెదరు లేక ఈ జాతకులే [illegible] నష్టపోవుదురు—ఈ జాతకుల [illegible] మరణించుదు. వీరికిని మిగులబంధు [illegible] వీరు [illegible] రెండవ కుటుంబములోనికి దత్తపోవుటయును గలదు. ([illegible] అపాయములకు గురియైయున్న [illegible] అదృష్టమే కాపాడుచుండును.) వివాహామునకు ప్రతిబంధకము [illegible] వచ్చును. వివాహమైనను తత్సంబంధమైన సుఖము జాతకులకునుండు [illegible] కొంత ఆస్థి కలసివచ్చునుగాని, కోర్టులద్వారా [illegible] కాదు. ఇతర విధముగ స్త్రీలు, వీరికి ధనసహా [illegible] మును జేయుదురు. దగ్గరబంధువర్గములో వారివలన, ఈ జాతకులకైన అవమానము అప్రఖ్యాతిని దెచ్చుజాబులు [illegible] చుండును. వీరికి పుత్రులవలన బాధలు కల్గుచుండును.

వీరికి రొమ్ముసకు (Lungs) కడుపునకు సంబంధించినట్టి వ్యాధులును, మేహవాతనొప్పులును కల్గుచుండును. ఈ జాతకులు పూర్ణాయుర్దాయము గల్గినవారు—లగ్నమును మూడు సమభాగములుగ నొనర్చిన, వానిలో మూడవభాగమందు జన్మించినవారికి సముద్రయానము సంభవమగును. (ఎట్లనిన కర్కాటకలగ్నప్రమాణము సుమారు ఘ ౕ. వి. ౩0 అగునపుడు, మొదటిభాగము ఘ 1. వి. 50 వరకును, రెండవభాగము లగ్నాది ఘ ౩. వి. 40 ల వరకును, మూడవభాగము అచ్చటినుండి లగ్నాంతమువరకును అగును) లేనియెడల రాశియొక్కింటికి ౩0 డిగ్రీలు కాబట్టి, పదిడిగ్రీలు ఒక్కొక్కభాగము చొప్పుననైనను చూచుకొనవచ్చును.

సింహలగ్న జాతకులు

సింహలగ్న జాతకులు బలిష్ఠమైన, వెడల్పైన భుజములు గల్గి యుండెదరు. సింహమువలె వంగియుండగను నడతురు. వడిగనడతురు ఎప్పుడును ఉన్నతముగానుండు నిర్భయమైన దృష్టియు వీరి ముఖ్యలక్షణములు. నేత్రములు తేనెరంగున నుండును. మిక్కిలి నలుపుగా మాత్రముండవు వీరు మిగుల దృఢచిత్తులు. ధారాళమైనట్టియు ఉదారమైనట్టియు స్వభావముగలవారు. దయగలవారు. న్యాయదృష్టిగలవారు. తమయెడలనే విశ్వాసముగలవారు. మిక్కిలి తెలివితేటలుగలవారు. [illegible] వ్యవహారములలో అతిగర్విష్ఠులుగను, అతినిర్లక్ష్యముగను సంచరించెదరు. తాము తలచినట్లు, కార్యము లొనర్చుచుందురు. వీరికి చిన్నపనులన్నను, స్వల్పవిషయములన్నను నసహ్యము. ప్రతిదియు ఘనమైనవి, తూకమైనవి కావలె. వీరికికోపము త్వరగావచ్చినను వెంటనే తగ్గిపోవును కక్షసాధించు స్వభావము వీరియందులేదు. వీరిప్రేమయు నిశ్చితమైనది. సత్యమైనది, భిన్నముకానిది. వీరియుద్దేశ్యముల కెప్పుడును మార్పుండదు. కామక్రోధము లధికమైనను వీరు మిక్కిలి నిగ్రహశక్తిగలవారు.

వీరికిశక్తి సామర్థ్యములు, వివిధమార్గములలో నుండును. గవర్నమెంటు ఉద్యోగములను జేయుదురు. కవిత్వమన్నను, లలితకళలన్నను హితవుండును. కొంతడాంబికముగ గూడ ప్రవర్తింతురు. ఏ కార్యమును వీరు తలపెట్టి చేసినను చక్కగ చేయుదురు. అట్లుచేయునప్పుడు, వీరిపని, వారిపని యను వివక్షతయుండదు. అట్టివేళల, ఒకానొకసమయమందు సంభవించు నపాయములకు నయితము. వెఱువరు.

ఈ జాతకులు స్వసామర్థ్యచేతనే భాగ్యవంతులగుదురు. వీరికి మితధననష్టము, నౌకరులవల్లను, తక్కువజాతిగాని తరగతివారివల్లను కుటుంబబాహుళ్యముచేతను గల్గును. ప్రాణికోటికి ముఖ్యావసరమగు ఆహారపదార్థములయు వస్త్రము మొదలగు పదార్థములయు వ్యాపారములు వీరికి లాభదాయకము. తండ్రికిని, ఈజాతకులకును అభిప్రాయభేదములుండును. తండ్రిచనిపోయిన అచిరకాలములోనే వీరిఆస్థియు పోవుట సంభవించును. తండ్రియే అట్టిపరిస్థితులకు తెచ్చి చనిపోవును. లేదా, ఈ జాతకుల ప్రవర్తనయే అందులకు కారణమగును. కోర్టువ్యాపారములు, వీరికి నిత్యముకల్గును. అంతుకాలమునకైన నేమి, మరే కారణమైననేమి, నిత్యము, రైలు బండి ప్రయాణములకు వీరికి లోపముండదు. అట్టి ఉద్యోగములును వీరికనుకూలించును. జీవితకాలములో కొంతకాలము అన్నవస్త్రములకు సయితము ఇబ్బందిపడవలసి వచ్చును. పలుకష్టము లనుభవింపవలసి వచ్చును.

ఈ జాతకులలో భార్యాభర్తల కిరువురకు సౌఖ్యము తక్కువ, కొన్నిదినములు మాట్లాడికొనుట మాని మరల యథాప్రకారముగ సంచరించుచుందురు. భార్య నిత్యము అనారోగ్యముగ నుండును. వీరికి సంతానమధికము. కొంచెము, పెద్దవారగుటతోడనే ఈ పిల్లలొకరితో నొకరు తగవులాడుకొందురు. ఒకవేళ ద్వితీయవివాహమైనను, రెండవభార్యకున్నూ సంతానము కల్గును. వీరికి గుండెకు (Heart) న్నూ, వెన్నుపూసకున్నూ సంబంధించిన వ్యాధులు జనించును. నేనిదివరలో తెల్పిన లగ్నమునొక్క మూడుభాగములలోను మొదటిభాగములోను జన్మించినవారు ఎక్కువకష్టమును పొందుదురు. మిగిలిన రెండుభాగములును శుభమైనవి.

అని వస్త్ర[illegible] శాస్త్రి చిత్ర్ని "స్వామీ [illegible]థా! [illegible], ఒకగడియ
యైన [illegible] మాండవస్య[illegible] భైరవశాస్త్రి బలిమాలు
కొనుచున్న[illegible] శిష్యునమీతుండై!
యూ మహా[illegible] గ్రామమునకు
రాజున[illegible] భైరవశాస్త్రి [illegible]వడి కొయ్యవలె
నిలుచంబడి పోయెను.

నాలుగవ ప్రకరణము.

భైరవశాస్త్రి వైదిక బ్రాహ్మణులలో [illegible] నాది శాఖలోఁ జేరిన
[illegible] కావ్యనాటకా
లంకారాదులు [illegible] విశేషప్రజ్ఞ [illegible] వడలేదు.
జ్యోతిశ్శాస్త్రము [illegible] నాకాలమున
నా దేశ[illegible] సమానులు గాని యుండి యుండినవారు గాని లేర
నుట యతిశయోక్తి కాదు. ఆశాస్త్రమందు దనకుగల ప్రజ్ఞావిశేష
మును బట్టి సజ్జనగరములోని జను లన్నివర్ణములవారును జుట్టుప్రక్కల
పల్లియలవారును నూతనగృహనిర్మాణమునకు శంకుస్థాపన చేయు
నప్పుడు గృహప్రవేశము చేయునప్పుడు వివాహోపనయనములు జాత
కరణ నామకరణాద్యుత్సవములు చేసికొనునప్పుడు వెయ్యేల క్రొత్తగుడ్డ
గట్టుకొన్నప్పుడు క్రొత్తకుండ తడుపుకొన్నప్పుడు భైరవశాస్త్రిగారి
దర్శనము చేసి వారిచేత మహూర్తము పెట్టించుకొని సంతుష్టాంత
రంగులై వెళ్లుచుందురు జనులే యననేల? కళింగగంగమహారాజు
గారి యంతఃపురమున నేచిన్నపనివచ్చిన మహూర్తనిర్ణయమునకై
భైరవశాస్త్రిగారికే కోటలోనుండి వర్తమానము వచ్చును. రాజున

కియనమీఁద నత్యంతదృఢమైన యభిమానము. మహారాజు [illegible]
చున్నాఁడని చెప్ప కాదు. భైరవశాస్త్రి యొక్క [illegible] రాజు
యొక్కయు జనులయొక్కయు గౌరవమునకు [illegible] శాస్త్రి
ప్రవర్తన మూలమైన ప్రక్రియమువలెనే నిష్కళంకము. ఆయన
మాయన మనస్సువలెనే గంభీరము. ఆయన భావములు కన్నుల
వలెనే విశాలములు. ఆయన మేనిచాయ నోటి వెడలు మాటలవలెను
సువర్ణచ్ఛాయము. ప్రాతఃకాల మందు కాల్యకృత్యములు దీర్చికొని
స్నానసంధ్యాద్యనుష్ఠానములు నెఱపి యగ్నిహోత్రము చేసికొని పార్థి
వలింగ పూజనము సల్పి, మధ్యాహ్నము వైశ్వదేవ పూర్వకముగా
పంచమహాయజ్ఞములు చేసి యొక యతిథినో, లేక యొక బ్రాహ్మణునో
పంక్తిని బెట్టుకొని భుజించును. పార్థివము చేసికొనకుండ రాజు వర్త
మాన మంపినను వెళ్లఁడు. రాజకార్యమునకైనను [illegible]
తోనే పోవును. నప్రతిగ్రహీత యనన తనినే చెప్పవలయును. ముహూ
ర్తములు పెట్టినందుకు నెవ్వారే మిచ్చినను గ్రహింపఁడు. వరహాలు
సంభావన యిచ్చినను వైదికుఁడయ్యు జేయి చాపఁడు. పితృపితా
మహార్జితమైన భూమి కొంతగలదు. దానిమీఁద వచ్చిన పంటతోడనే
కాలక్షేపము చేయును. తనయింటికి వచ్చినయతిథులకు నభ్యాగతు
లకు లేదనకుండ దనతోడిపాటు నింతగంగామృతమిచ్చి యాదరించును.
ఏకార్యము వచ్చినను సాయముచేయుమని మహారాజునైన నడుగఁడు.
ఒకటిరెండుసార్లు భైరవశాస్త్రి వేడుకొనకయే మహారాజు ప్రీతితో
గొంతద్రవ్యము నంప నితఁడు నిరాకరించి యాద్రవ్యము తిరిగి రాజు
నకే పంపివైచెను. అప్పటినుండి మహారాజుకూడ నాతనికెన్నఁడు
ధనము పంపఁడు. ఇట్లగుటచే భైరవశాస్త్రి ధనవంతుఁడని [illegible]
లనకొనఁగూడదు. అతఁడు నిర్ధనుఁడు. అతనికి [illegible].

ఆయనకును రొక్కముతో నెక్కువ పనిలేదు. కోమటియింట సేనరకులు కొనునపుడు వానికి వినిమయముగా ధాన్యమే యిచ్చును. తెలిక వానికి నూనెనిమిత్తము ధాన్యమే యిచ్చును. తనకు భార్యకును గూడ బట్టలనిమిత్తము ధాన్యమే కొలుచును. పనిచేసిన కూలి వాండ్రకు గూడ నట్లే. జ్యోతిశ్శాస్త్రమే కాక శాస్త్రికి పాముమంత్రము తేలుమంత్రముకూడ వచ్చును. ఆమంత్రము లమోఘముగాఁ బని చేయుచుండునని లోకులు చెప్పుకొనుచుందురు. అందుచే నెల్లవారికి నీయనతోఁ బనిగలదు. శాస్త్రి పరోపకారపరాయణుఁడు. అపకార మను శబ్దముగాని దాని యర్థముగాని యీయన యెఱుఁగడు. విశే షించి మూర్తీభవించిన యుపకారమే యతఁడు. పదునొకండవ శ్లో కమునకు ప్రక్రియాంతర్గత ధర్మరాజు కజాతశత్రుఁడని, వేదవ్యాసుఁడు చెప్పినట్లు తనకెవ్వాఁడును శత్రువొకఁడుగాఁడని యను నజాతశత్రుఁడను పేరు భైరవశాస్త్రికి సార్థకమైయుండెను. నాకాలమునందలి ప్రజలందఱు భైరవశాస్త్రి ప్రసంగము వచ్చినప్పుడెల్ల చెప్పుకొనుచుందురు. ఎవరింట నేకష్టమువచ్చినను వారికి మందులిచ్చుటకో చేతనైనసాయము చేయు టకో భైరవశాస్త్రి యక్కడున్నాఁడన్నమాటే. 'అనాథప్రేత సంస్కా రము కోటియజ్ఞఫల' మను నార్యోక్తి యందాయనకు గాఢవిశ్వాసము గలదు. దిక్కులేనివారి శవములనన్నిటి నతఁడు స్వయముగా మోచు కొని పోవును. ఇట్టి గుణసంపన్నునియందు జనులకు జనపతులకు భక్తిగౌరవములుండుట యాశ్చర్యమా !

భీమకవి శాపమిచ్చినది మొదలు భైరవశాస్త్రి మనస్సుమహా క్షోభము పాలయ్యెను. కవులకు వాక్సిద్ధిగలదనియు వారిశాపములు ప్రాచీనమహర్షులశాపములవలెనే యమోఘము లనియు నాతని నమ్మ కము. ఆవిశ్వాసమునకు దోడుగా భీమకవిని గూర్చి తాను మున్ను

విన్న కథను [illegible] జేసెను [illegible]
సుఖయించు [illegible] ప్పను.
భీమకవి కడకరుగ [illegible] నిని
సాధువలె చూచి జనులకు [illegible]
అందుచే నా ప్రయత్నము వదలితిని.

శాపముమాట యటుండ [illegible] అనోట నదియే మాట. [illegible] స్త్రీలు పురుషులు రాజకుటుంబమున కేదో [illegible] శాస్త్రి నావిషయమై ప్రశ్నించఁజొచ్చిరి శాస్త్రిగారు [illegible] బల్లివలె వరితపించుచు నిద్దియుఁ జెప్పఁజాలక [illegible] నూరడించుచు నెట్టకేలకు ముఖ్యమంత్రియైన సింగన కీమాట జెప్పెయే దేని దగుప్రతిక్రియ చేయింపవలెనని సంకల్పించెను.

సింగనమంత్రి నియోగిబ్రాహ్మణుఁడు. రాజభక్తి గలవాఁడు. కళింగగంగురాజ్యము సేనాబలముమీఁద కంటెయతని బుద్ధిబలముమీఁదనే యెక్కువగా నాధారపడి యుండెను. బుద్ధికి బృహస్పతి యనియు రాజ్యతంత్రములయందు యుగంధరచాణక్యులకుద్ది యనియు నితఁడు పేరునంపాదించెను. రాజ్యమందెన్నిగ్రామములు గలవో ప్రతియేట నొక్కొకగ్రామముమీఁద దివాణమున కెంతపన్ను చెల్లింపఁబడుచున్నదో కవిలికట్టల సాయము లేకయే యీమంత్రి నోటఁ జెప్పఁగలఁడు. అతనియాన రాజ్యమున సుగ్రీవాజ్ఞ. అతని వైభవము దుర్యోధన సంపత్తి. "అష్టపుత్ర బహుధనమ’స్తు’ స్నట్లతనికి నెనమండుగురు బిడ్డలు దానికి దగిన సంపద యుండెను. యాచకులకు దానీయఁగలఁడు రాజుచే నిప్పింపఁ గలఁడు. [illegible] జక్కని సాహిత్యము [illegible] త్రైన

రాజకుటుంబశాస్త్రి [illegible] స్వయముగ జనుపు కొనెను. ఆమంత్రి [illegible] చతుష్ప్రబంధుడు. ఆయనకుగూడ భైరవశాస్త్రిమీద [illegible] కలదు. భీమకవి శపించి పోయిన మూడవనాటి రాత్రి భైరవశాస్త్రి సింగనమంత్రి గృహమునకుజని యతనిచేత సత్కృతుడై వచ్చినపని యేమి యని యతండు వినయముగా నడుగ నిట్లనియె.

"వినియుందురు కదా మీరు వేములవాడ భీమకవి మహారాజు దర్శన మపేక్షించుటయు రాజుగారు దర్శన మీయక పోవుటయు నతడు కోపించి శాపంబిచ్చి పోవుటయు లోనుగాగల వృత్తాంతము"

"ఆహా, విని యుంటిని. మహారాజుగారు కూడ వినియుందురని [illegible] మంపుదు రేమో యని [illegible] పిలుపు రాలేదు."

"[illegible] కర్తవ్య మేమి. మీరు స్వయముగా దివాణమునకు దయచేసి మహారాజుగారితో నీవిషయమై ప్రసంగించి భీమకవిని వారు రావించి గౌరవించి శాపవిముక్తులగునట్లు చేయదగునని నామనవి"

అనవుడు మంత్రి తలపైకెత్తి కొంచెమాలోచించి, "శాస్త్రిగారూ, మహారాజు గారికి మీయెడగల గౌరవము మెండు. మీరు పోయి స్వయముగా వారితో మనవి చేయుటమంచిది. వారు మీమాట నరకు జేయరని యెడల మనమిరువురము సమాలోచనముచేసి కర్తవ్యము నిశ్చయింతము." అనిబదులు చెప్పెను.

"ఈమహాభారము నామీదనే పెట్టితిరా. అపరయుగంధరులైన మీరు మీబుద్ధిశక్తిముచేత రాజు మెడకుజుట్టుకొనియున్న

యీశాపవర్ణమును ఛేదింపఁ గలరని నే ననుకొంటిని. అయినను మీసెలవు ననుసరించి నేనే పోయి ప్రయత్నించెద" అని శాస్త్రి సెలవుగైకొని పోయెను.

ఐదవ ప్రకరణము.



భీమకవియంతవానికి దుర్లభ మైన రాజదర్శనము, భైరవశాస్త్రికి సులభసాధ్య మయ్యెను. వేత్రహస్తుల వెల్లి పొమ్మన లేదు. అంతఃపుర సేవకు లడ్డగింప లేరు. ముసలిబంటులు మొగము త్రిప్పన లేదు. మహారాజునకు భైరవశాస్త్రి యెడగల గౌరవము సకలదాస పరివారజనంబులకు విదితమే గావున నతని కెట్టి నిరోధము గలుగలేదు. తనరాక మహారాజునకు దెలియ వచ్చిన తోడనే యా నృపాలుఁడు శాస్త్రిగారిని వేగఁ దోడ్కొని రమ్మని సెలవీయ సేవకుఁడు పెక్కు కవాటంబులు దాటించి మహారాజుగారు దర్శనమిచ్చు నాగారమునకుఁ దోడ్కొని పోయి యర్హాసనమున గూర్చుండ బెట్టెను. అంతట నొక్క ముహూర్తములోఁ జామనచాయగల దీర్ఘకాయము తోడను సన్నని యింద్రనీలశలాకలవంటి మీసములతోడను నాజానుబాహువులతోడను చెవులను వ్రేలుచున్న మకరకుండలముల తోడను, వజ్రపుంబొళ్లతో ధగధగ ననామికను మెఱయు బంగరుటుంగరము తోడను, జరీముద్దతో నిండిన కాశ్మీరపుసేలువ గప్పుకొని బంగారుసీలలు గల పావుకోళ్లు దొడిగికొని కళింగగంగమహారా జాగది లోనికి వచ్చెను. పావుకోళ్ల చప్పుడు వినఁబడిన తోడనే శాస్త్రి లేచి నిలువఁబడెను. రాజు గది బ్రవేశించిన తోడనే చేతులు జోడించి ఫాలతలమునఁ జేర్చి మహాత్మా! నమస్కార మని యభివాదము చేసెను "సుఖీభవ.

జయము, జయము, మహారాజ" యని శాస్త్రి దీవింప మీ రాయా
సనమున దయచేయుఁడని శాస్త్రిగారు నిజాసనమున, గూర్చొన్న
పిదపఁ దాను దనయాసనమున గూర్చుండి "స్వామీ, కుశలమా. ఈ
నడుమ తమ దర్శనము లేదు. వినఁదగిన విశేషము లేమైన నున్నవా"
యని కుశలప్రశ్నపూర్వకముగ బలుకరించెను. "ఏలినవారు బహు
కార్యధురంధరు లగుటఁ జేసి నిరర్థకమైన రాకచే నమూల్యమైన మీ
కాలమును వ్యర్థము చేయ నిచ్చలేక తఱచు వచ్చుటలేదు. కన్నుల
తోఁ జూడకపోయినను హృదయమం దెప్పుడు మీవిగ్రహమే యుం
డును. మనసునం దెప్పుడు మీ సేమమే యుండును." అని శాస్త్రి
బదులు చెప్పెను.

"ఔను. మాయం దెన్ని లోపము లున్నను మావలన మీ
కేవిధమైన ప్రత్యుపకారము లేకపోయినను మహానుభావులగు మీరు
మాయందు నిర్హేతుకజాయమానకటాక్షము నిలిపి, మా సేమమే యర
యుచు మామేలే గోరుచు మమ్ము దీవించుచుందు రన్న మాట నే
నెఱుఁగుదును. మీ యనుగ్రహముచేతనే నేను వర్ధిల్లుచున్నాడను"

"పరమేశ్వరుని యనుగ్రహము చేతనే మీరు వర్ధిల్లుచున్నారు.
ఈశ్వరానుగ్రహము లేనప్పుడు మాబోంట్ల యాశీర్వచనములు నిష్ప్ర
యోజనములు గదా. ఈశ్వరానుగ్రహ మున్నప్పుడు మాబోంట్ల యా
శీర్వచనములు నిరర్థకములు గదా. ఎటులైన నీశ్వరానుగ్రహమే యను
గ్రహము."

"ఈశ్వరానుగ్రహమునకుఁ దోడు మహనీయుల మంచితలం
పులు గూడ నుండవలయును. మీరు శ్రమపడి నాకు మీదర్శనమేల
యనుగ్రహించిరో తెలియఁ గోరుచున్నాను. ఊరక రారు మహాత్ము
లన్న మాట సత్యము. దేవరవారి యనుష్ఠానములు సరిగా జరుగు

చున్నవా ? అమ్మగారు సుఖముగ నున్నారా ? మహాకుమారుఁడు చిరంజీవి భైరవశాస్త్రి సకలశాస్త్రము లభ్యసించెనా ? వృత్తి గాంచినాఁడా చెప్పుము ?"

"మహారాజా పరమేశ్వరానుగ్రహమువలన నేను మా యందఱము సుఖముగా నున్నాము. చిరంజీవికి సకలశాస్త్రములు నభ్యసించి శాస్త్రజ్ఞత పట్టుపడినది. మా శారద సుఖముగా నత్తవారింట గాపురము చేయుచున్నట్లు వర్తమానము తెలిసినది. నేనొక్కమాట మీతో మనవి చేయఁదలఁచి వచ్చినాను. దేవరవా రాగ్రహింపక సావధానచిత్తముతో చిత్తగింపవలయును."

"ఆగ్రహమా ! అది దేవరవారి యెంచుటయా ? సెలవీయ దలఁచిన దేదో నిర్భయముగా సెలవిమ్ము. మీ నోట మాట మంచిమాటే గాని మఱియొకటి రాదుగదా."

అని రాజు వచియింప భైరవశాస్త్రి యిట్లు విన్నవింపఁదొడగను. "మహారాజా, రాజుల క్షేమమే ప్రజల క్షేమము. ప్రజలు బిడ్డలు. రాజు తండ్రి. మంచిరాజు లేని ప్రజలు రోగియైన తండ్రిగల బిడ్డలు. యోగ్యుఁడయిన రాజు లోకము నందవతరించిన పరమేశ్వరుఁడే ఈ విషయమై కాళిదాసు చెప్పిన మాట చిత్తగింపుఁడు.

స్వసుఖ నిరభిలాషఃఖిద్యసే లోకహేతోః
ప్రతిదిన మథవా తే వృత్తి రేవంవిధైవ
అనుభవతి హి మూర్ధ్నా పాదప స్తీవ్ర ముష్ణం
శమయతి పరితాపం ఛాయయా సంశ్రితానాం.

ఈ శ్లోకము దుష్యంతుని నొకరన్నట్లు కాళిదాసు చెప్పినాడు. దాని యర్థ మిది. ఓదుష్యంతుఁడా, నీసుఖము నభిలషింపక నీవు లోకము కొఱకు బాధపడు చున్నావు. ఒక్క నాటిది గాదిది. ప్రతిదిన

గీ. ఇరులు గ్రమ్మిన వనమునఁ దిరిగి తిరిగి
తుట్టతుద నొక్కగుడిసెలో వట్టిసేల
బోరగిలఁ బండి యున్న తమ్మునిఁ గనుంగొని
చూచె నొకపేదభిల్లుని చొప్పువాని. ౧౮

క. ఆకుటిల దీనత నొక్కఁడ
నేకాకిగఁ బండియున్న యేకానుజునిన్
బ్రాకటబంగిఁ గనుంగొని
భూకాంతుఁడు వృద్ధప్రేమఁ బులకితతనుఁడై. ౧౯

చ. మును తమచిన్ననాఁటఁ బ్రియమున్ సయమున్ దనరంగ నిర్వురున్
జనువున సంచరించుటలు జ్ఞప్తికి వచ్చి హృదంతరాళసం
జనితవిరోధభావమును సర్వము మూలముమట్టఁ ద్రుంపఁ దా
ఘనముగ నెమ్మనమ్మునను గాఢతరశ్రమము దాల్చెఁ దోడుతోఁ.

ఉ. క్రమ్మినభ్రాతృమోహమునఁ గత్తి నతం డటుఁ బాఱవైచి యో
తమ్ముఁడ లెమ్ము నాదయినతప్పు గణింపకు మిష్ట వచ్చి రా
జ్యమ్మున నర్ధభాగము విచారము దక్క వహింపు మన్న యం
చుమ్మలికన్ వచించి తనకుత్తరమీయనితమ్ము డాయుచున్. ౨౧

మ. నినుఁ జంపం దలపెట్టివచ్చినమహాపాపిష్ఠుఁడే నేఁట స
న్నిధినిన్ గన్గొను ఘోరకిల్బిషము నన్వేష్టించు నంచు స్మదిం
జనితం బయ్యెనొ భీతి! నే నిపుడు పశ్చాత్తాపతప్తుండనై
తిని దూరీకృతదుర్భ్రముండ నయి సద్దృష్టిన్ ననుం జూడుమా. ౨౨

ఉ. సంతతి పెట్టిపుట్టని విచారముఁ గల్గినయొక్కతమ్ముఁడున్
జెంతను లేకపోయె ననుచింతయు నగ్గలమై హిమాచల
ప్రాంతవసుంధరావిపులభారము నాతల మోయలేక వి
భ్రాంతుఁడనై మఱొక్కని కరమ్ములఁ బెట్టితి దీనదోషమే. ౨౩

మ. పరితాపంబుననిట్లనేకగతులన్ బ్రార్థించియున్ దాసికు
త్తరమున్ గానక నన్నుఁ జంపు మనుచున్ దచ్ఛత్రికన్ దెచ్చి సో
దరుహస్తంబునఁ బెట్ట నాసురియ చేతన్ జాతి నేలం బడెన్
ధరణీశుం డది గాంచి తోన తెలిసెన్ దత్ప్రాణముల్ వాయుటన్.

గీ. ఎల్లవిధముల నాతండె యొక్కఁదగిన
తనదుసింహాసనంబుమీఁదను వసించు
గుహుని మూలానఁ దమ్ముండు గుండె పగిలి
కూలె నని మదిఁ దలపోసికొని యతండు. ౨౦

ఉ. పెల్లగుశోకతాపమున బీఁటలు వాఱి సూనసంబునన్
దల్లడపాటుఁ జెందుచును దాలిమి మాఱఁగ లేచి బాకున
ల్లల్లనఁ జేతఁ బుచ్చికొని యాకటి వెల్వడి కాళు లట్టె దొ
ట్రిల్లఁగ నింటిదారి జనియెన్ మలయాచలపంక్తిమీఁదుగన్. ౨౧

గీ. అట్లు లింటికి వచ్చుచు నవనివిభుఁడు
గుహునిసద్గుణములఁ జెప్పికొనుచుఁ బోవు
పార్వతీయులప్రీతిసంభాషణములు
చెవుల బడనిట్లు వినియె నిశ్చేష్టుఁ డగుచు. ౨౨

గీ. అతివ ! చూచితి గాడెనాట్యంబునందు
నిన్న యువరాజు చూపిననేర్పితండు
మనకు తగినట్టిరాజు జగుట కింత
సందియం బుండ దనుట నిస్సంశయంబు. ౨౩

గీ. తెలివితేటలందుఁ గలిసికొట్టుతనాన
వినయగరిమయందు విద్యయందు
శాంతభావమందు సద్గుణసంపత్తి
వీని మీఱు వాని గాన మక్క ! ౨౪

గీ. అన్నయా! యువరాజు సింహాసనమున
రాజచిహ్నముల్ ధరియించి రమణమీఱఁ
గూరుచుండక పదపీఠిఁ జేరియుండు
నేమికతమున నో గాని యెఱుఁకపడదు. ౭౦

గీ. ముసలిమగలిక్కు మనరాజు పుడమిమీఁద
బ్రతికియున్నన్నినాళ్లును వానిపాద
పద్మములచెంత వసియింపఁ బ్రతిన పట్టి
గుహుఁ డటంచు నెఱుంగవో కఱ్ఱవాఁడ? ౭౧

గీ. అనుచుఁ జెప్పికొనెడి యతిపలబాలుర
సత్ప్రసంగవాక్యసరణి వినుచు
మనుజపతియు మిగులమదిని సంతోషించి
హర్షజనితపులకితాంగుఁ డగుచు. ౭౨

మ. అహహా యింతటిలోన భూప్రజల కల్యానందమున్ గూర్చునీ
మహిమం జేమనవచ్చు నీకతన సంప్రాప్తించు మద్ఘోరదు
స్సహసద్భ్రాతృ వియోగదుఃఖమున నిన్ జంపం దలం పూనితిన్
గుహ! నిర్వోచెను నీగుణంబు లనుచున్ గోపంబు చల్లాఱఁగన్.

గీ. సాగుచుండంగ దీర్ఘనిశ్వాసమొకటి
వినఁగవచ్చిన మగలిక్కు వెనుకఁ దిరిగి
తనసహోదరు పెంపుడుశునకమొకటి
వచ్చి తనదుర్మోలను నిలబడుట చూచె. ౭౪

ఉ. దారుణభంగి సోదరుఁడు ధాత్రికిఁ బోయుట తాను దానికిన్
గారణ మౌట యీమొదలుగాఁగలదుఃఖము లొక్కపెట్ట నా
భూరమణున్ గలంపఁగను జోణిమి దక్కి యతండు పెద్దని
ట్టూరుపు పుచ్చి యచ్చటనెయున్నని చూచుచునుండె శ్వానమున్.

చ. అనుజుని వార్త విన్నమహాసి ప్రాణము గోమ్మని ముందు ద్రోయ నా
తనినుగుణ్రప కాండ మిది తి వ్వని వెన్కకు లాగ నేదియున్
బొనకుపలేక సుయ్యాల ము బోలెను వెన్కకు ముందు కూఁగుచున్
మనుజవరేణ్యుఁ డామునలి ప్రాణ్పడి మూర్ఛిలి వ్రాలె నేలపై.

గీ. ఒడలు తెలియక పుడమిపై నొక్కపెట్ట
బోరగిలఁబడి నంత నే ప్రాణమిత్తేని
కరమునం దున్న నిశితాసి గాటముగను
హృదయమున దూసికొనిపోవ నీల్గె నతఁడు. ౮౭

గీ. వృద్ధమగలికి మరణంబు విని గుహుండు
ఖిన్నుఁ డయి వాని కంతిమక్రియలు జరిపి
యంకమునుండియు నతనిసింహాసనమునఁ
గూరుచుండెను భిల్లులకోర్కె పండ. ౮౮

గీ. ఆర్యసంతతిధరణీతలాధినాథ
భానువంశప్రభూతుండు ప్రకటయశుఁడు
శ్రీశిలాదిత్యపుత్రుండు శ్రీగుహుండు
కాన భిల్లులరా జైనగాథయిదియు. ౮౯



ఓం.

చెఱకుతునకలు

౨. రెడ్డి

ఉ. చెంది వసుంధరన్ పిసువు జీవములున్ భరియింపఁ గష్టమై
కుందెడు వృద్ధులన్ విడిచి కుఱ్ఱల యౌవనవంతులన్ ముదం
బందుచుఁ గాలమున్ గడువనాసవహించినవారిఁ బెక్కురన్
ముందుగ నేమిహేతువుననో కొనిపోయెదు కాలు డక్కటా! ౧

కం. మాయూర నుత్తరవుదెస
నాయతమగు నొక్కవీథి నందఱు రెడ్లే
చేయుదురు నివాసము వ్యవ
సాయమొకఁడెవృత్తి;యందుఁ జతురులు వారల్. ౨

ఉ. అం దొకయింటియాతనికి నల్లుఁడు తూరుపుపాటనుండి తా
నిందుల కేగుదెంచె మును పిల్లతికంబుగఁ గొన్నినాళ్లకున్,
నందను లిర్వు రాతనికి నందసిరొక్కతె గల్గి రంద ఱా
నందము నొంద నాతఁడును నాతియుఁ జుట్టములున్ హితోత్తముల్ ౩

గీ. తండ్రి రాజయ్య గౌరమ్మ తల్లి పెంప
ముద్దుముద్దుగ నెదిగిరి మువ్వు; రందు
నేడు నెనిమిదియేఁడుల యీడు గలిగి
చేతి కందెను వారికి జ్యేష్ఠసుతుఁడు. ౪

గీ. అంత సీయూర నొక్కబ్రాహ్మణుని యింట
నప్పఁజెప్పిరి చేతికినందుకొమరు
నేటఁ బుట్టెడు ధాన్యంబు నిచ్చునట్లు
చేసికొనియు నొప్పంద మాచిన్నవాఁడు. ౫

సీ. తెలవారకయమున్న నులకమంచము డిగ్గి
సత్వరంబుగఁ బసులశాలఁ జొచ్చుఁ
కట్రాళ్ల కడనున్నగడ్డి యావలఁ ద్రోయు
గోమయంబును వేఱ కుప్పవెట్టు
దొడ్డి శుభ్రముఁ జేయుఁ దోము పసులమేను
వెనుక గడ్డిని దెచ్చి వేయు ముందు
కుడితిగోలెము చెట్టుఁ గొన్నింటికిని ముందు
పెట్టుఁ గొన్నింటికిఁ జిట్టుఁదవుడు
గీ. పాలుపిండెను నాతఁడు వచ్చువఱకు
నుండి లేఁగల బట్టుచు నుండుఁ బిదప
గంజియన్నంబుఁ దిని వచ్చి గరువులకును
దోలుకొనిపోవుచుండును దొడ్డిపసుల. ౬

క. పే రెయ్యది యే నితనికి
వేఱుగ జననీజనకులు పెట్టిరొ! యదియే
పేరో నే నెఱుఁగను మా
యూరను రెడ్డియని పిలుచుచుందురువీనిన్. ౭

చ. గరువుల మందల న్నిలిపి గాడ్దెలపైని సవారిచేయుచున్
దరువులఁ గోఁతికొమ్మచులు దాఁగుడుమూఁతలు నిట్టియాటలన్
మరగెడుకుఱ్ఱకాఁపరులమాడ్కిని గాక యత్యంత పెద్దసం
బరమున గొడ్ల నేమఱక పచ్చికపట్టులఁ ద్రిప్పి మేపెడున్. ౮

గీ. కాల్వకట్టలమీఁదను గరువులందుఁ
బొలముగట్లను లంకలఁ బ్రొద్దు నెత్తి
మీఁదికిని వచ్చుదాఁకను మేపి పెట్టు
నీరు వానికిఁ బొలముకోనేరులందు. ౯

ఉ. దొడ్డికిఁ దోలి గోగణముఁ దోడన యింటికిఁ బోయి తల్లియుఁ
దెడ్డన కంచుకంచమునఁ దేవకుఁ దేవకు మాఱు పెట్టఁగా
జడ్డన వేఁడివోఁగిరము చక్క భుజించి బిరాన వచ్చి మా
రెడ్డి పెరళ్ళ గొడ్డులను ద్రిప్పును దా నపరాహ్ణవేళలన్. ౧౦

క. శిశువులతో జనకులుబలె
పశువులతో నాడుకొనుచు బలుప్రీతినతం
డశనము గూడను మానొక్కని
కుశలముగాఁ బొద్దుపుచ్చుకొనుచుండు సుమీ. ౧౧

శా. 'అమ్మా! దా'యని, 'బాబు రార'యని నిత్యం బావులన్ దూడలన్
సమ్మోదంబునఁ బిల్చి నవ్వియను జెంకం జేరు వాఁ డంతటన్
నెమ్మోనల్ నిముకున్ మొగమ్ములను నెంతేఁ గూర్మి ముద్దాడుఁ గం
ఠమ్ముల్ గౌఁగిటఁ జేర్చు దువ్వుకను గోటన్ గంగ డోళ్ళింపుమై.

సీ. తల్లియూధముఁ జేర్చి తర్ణకంబులఁ గుడ్చు
గతిక లేఁతది శకృత్కారికి మేవుఁ
దవుడు మిక్కిలి పెట్టి దమ్యంబులను బెంచుఁ
గట్టి చావడి జరద్గవముఁ బ్రోచు
షండంబుదరికిని సన్ధిని గొనిపోవు
నవతోకలకును వైద్యంబు సేయు
సర్వధురీణసంచయమున కిడుఁ జిట్టు
వంజలకును వేయు వట్టిగడ్డి

గీ. చూడనీడు కుడితి నవసూతికలను
శాకటంబుల మేవును శ్రద్ధతోడ
వీక్షణము సేయుఁ బ్రష్టౌహి వేయిగనులఁ
దరమె వర్ణింప రెడ్డి శాపరితనంబు. ౧౩

ఉ. బట్టలనైన గట్టిగను బాది యెఱుంగడు రెడ్డి చెప్పిన
ట్లుట్టులు వంచుకొంచు వసులన్నియు గొల్లడు నిన్నియేల చే
గట్టను జేకెఁ బట్టి యెఱుఁగం డటుకాసిన యన్నినాళులన్
వెట్టిగఁ దోఁచు నో తుదిది, వింటగ చాఁకఁగ నేల సత్యమున్. ౧౪

సీ. దృష్టితాఁకువసికి దిగదుడ్చు వెట్టించి
తలవెండ్రుకల తాళ్లు తలకుఁగట్టు
నాలుకచే త్రైనయాలనాలుకలపై
గట్టిగా రుద్దును గండ్రయుప్పు
గాళ్లజబ్బుబసుల మెల్లఁ దోలుకపోయి
బాడెబందలయందు బంధమిడును
దెవులుగొంటులకును దెలిసి యాయావట్లు
తగిలించు వాఁతలు తరుణమునను

గీ. తేఁదృణంబులు మొనపించి తేఁగలకును
మట్టి దినకుండ చిక్కాలు గట్టు ముట్టె
వేగనులఁ ద్రోఁచుఁ గదుపుల వేయు నేల
రెడ్డిబిడ్డకు ప్రాణమే గిడ్డిదొడ్డి. ౧౫

శా. తోలున్ సంజలఁ బ్రత్యహంబు మహిమస్తోమంబు గోనెళ్లకున్
వాలంబుల్ శ్రవణంబు లూరుచయమున్ గడ్పుల్ మెడల్ గిట్టలున్
వాలాయంబుగ వట్టిగడ్డిపిడికింటం దోమి శుభ్రంబుగా
సాలగ్రామగతిం బొనర్చి తుది గోష్ఠస్థంబు గావించెడున్. ౧౬

గీ. నంజతటికిఁ బసులఁ జావడికినిఁ దోలి
కట్టుగుంజలకును గట్టివేసి
తెలికపిండి చిట్టు నులువగుగ్గిళ్లను
దేని కేది వలయు దానిఁ బెట్టు. ౧౭

తాను. దాని దుశ్చరిత్ర దానినోటనే పేలించి అప్పుడు నా ప్రభావము చూపుతాను. (గంగయ్య వచ్చును.)

ఏమిచేస్తున్నదిరా ? మీ యజమానురాలు.

గంగ—మంచంమీద పడుకొన్నారు, గౌరి పక్కనే నిల్చున్నది— ఏమో మాటలాడుతున్నారు.

వాసు—సరే, నీవు పో—(గంగయ్య వెళ్లును)

ప్రవేశము—లక్ష్మీదేవి, గౌరి

లక్ష్మి—స్త్రీలకు ఉచితంగా మందు లివ్వడం, వాళ్ళకి పరిచారం చెయ్యడమన్నా మా వారికితల్లిగా రుపదేశించిన విధియట. స్త్రీలకు పురుషులు ఉపచారము చేయవచ్చునా ? నేనూ నీలాగే అజ్ఞానంలోపడి కొన్నాళ్లున్నాను. కానినేడు కళ్ళార చూశాను. వీరి వైఖరి ఈవైద్యమంతా ఒక వేషం ; ఉపచార మొకమిష; చికిత్సచేస్తామని చెప్పి వీరు స్త్రీగాత్రమంటడమేకాక, కూడనిపనులు నిర్భయముగా నెరవేరుస్తూఉంటే, తాడుకట్టించుకొన్న మనముతప్పు పట్టక తెల్లబోయిచూస్తూ ఉండవలసినదేనా ? ఏమి విపరీతకాలము వచ్చిందే ! తన పర భేదంలేక పడుచులతో వీరు పెనగి ఉన్నప్పుడు పెదవికదల్చక చూడవలసిన దౌర్భాగ్యం పట్టింది. పరస్త్రీలను వశపర్చుకొనడానికి పన్నిన ఈవల నీవు కనిపెట్టలేకపోయినావు, నేనూ నీలాగే యిన్నాళ్లూ కళ్లుమూసుకొంటిని కాని నేడు తెరచి, మోసము కనిపెట్టాను...వీరి కీ చిలిపిబుద్ధి పుట్టడానికి నేనేమి కురూపినా ! నా ప్రవర్తన మంచిదికాదా ? వయసుమీరినదానినా ? అపసంతినా ? నా కళ్ళఎదుట ఇట్టి వెఱ్రిచేష్టలు చేయడానికి హేతువేమి ?...తమబుద్ధి గడ్డితిన్నది చాలక నామీద తగనిఅనుమానమా ? నేను దేవాలయానికి పోవడము తప్పా ?

బంధువృందము చూచబోవడము అపరాధమా ? ఆడుది సిగ్గులజ్జలు విడిచి, కట్టుకథలు, గడపదాటి, ఏ పరాయి స్త్రీతో సరసాలాడితే తప్పు నా ? [illegible] పురుషుడు [illegible] అని [illegible] మైన మనపై అధికారము చెలాయిస్తారు మతిలేని మగవాళ్లు! ఈ దౌర్జన్య మెంతవరకూ సాగగలదు ?

గౌరి—మీరు కళ్లారచూసినప్పుడు నేనేమనగలను ? నాని నడివీధి లో ఆడదాని కంటినందుకు తగిన కారణముండి ఉంటుంది. సంగ తంతా తెలుసుకోకుండా మీరు నిందించరాదు. నచ్చిన తర్వాత భో[illegible]చేయండి.

లక్ష్మి—కాలకాలా ! ప్రపంచములో కల్పించగలిగేది చూశారు. ఆయ నతో వాదము పెట్టుకుంటే మనమూ గతేమి...,ఇం తెందుకు ? నిజ ము చెప్పుతున్నాను. ఈ గుక్కెడుప్రాణమూ పోదాయె కదా అని చింతిస్తున్నాను. నాది ఎంత మొండి ప్రాణియోకదా ! అది నుండీ ఇదేవరసైతే నేనలాగు ఇన్నాళ్లు జీవించియుండగలను ? వివాహమైన మొదటిరోజులలో నన్నెంతో గారాబంగా చూసే వారు ; మారుపెళ్లాము మామిడిపండని నన్నంతా హాస్యమాడే వారు. అందరూ నే నదృష్టవంతురాలనని నా ముందర అనేవారు కొందరు అసూయావేశులైనారు. నే నెంతో సుఖపడేదాన్ని, ఇప్పుడో మావారికి "పాతరోత, కొత్తవింత" అయింది. ఎప్పుడూ ధుమధుమలాడుతూ నన్నుచూస్తే మొగం చిట్లించుకొంటారు. ఒక్క మంచిమాట ఆడిన పాపానపోరుకదా ! నగలు పెట్టుకుంటే నానామాటలంటారు, చీరెకట్టుకుంటే చిరాకుపడతారు, ఊఁ అంటేతప్పు, ఆఁ అంటే అపరాధం—అన్ని విధాల [illegible] తింటున్నారు. ఈయనతో నిక ఎలాగు వేగడము ? అత్త, ఆడ

బొట్టి తేరన్న లోటులేకుండా నన్ను కాల్చుకొని తింటున్నారు— ఇదంతకంతకు దుర్భరమవుతూంది.

గౌరి—నోరున్న వాళ్లది రాజ్యమమ్మా.

లక్ష్మి—ఏ దేశములోనో మగవాళ్లాడవాళ్లకి బానిసలట ; ఇక్కడ కూడా అలాగైతే వీళ్ల పొగరూడుతుంది వీళ్లు సతులయెడ శూరులు కాని సభలలో భీరులే. ఆడవాళ్లకి వీళ్లు బానిసలైతేనే కాని వీళ్ల విశృంఖలత్వమడుగదు. అట్టి దినాలెప్పుడువస్తాయో ?

గౌరి—అలాగైతే ఆడోళ్లు చెలరేగుతారు. వాళ్లని పట్టుకోడానికి పగ్గాలుంటాయా ? అదిమాత్రం మంచిదా ?

లక్ష్మి—ఔనుకాని, ఆడది కొంతనయం...పోనీకాని ఇందాకా మన [illegible]? దానికా కొత్తచీరె ఎవరిచ్చారు ? నిజం [illegible]

గౌ—[illegible] చెప్పింది నిజమమ్మా. [illegible]తో అబద్ధమాడుతానా?

(వాసుదేవరావు ప్రవేశించి నిలుచును)

లక్ష్మి—నా చీటికి తప్పకుండా జవాబువస్తుంది. "మునలమ్మ కోడి పుంజును దాచితే తెల్లవారడము మానుతుందా ?" నేనే కనుక్కుంటాను, నీవు పో.

వాసు—(స్వ) చీటి ! జవాబు ! ఇదేమిటి ? ఓహో ! రహస్యముగా చీటీలుపోవడము ! వాటికి జవాబులు రావడమునా ? ఇది నే ననుకొన్నదే. .

లక్ష్మి—తల నొస్తున్నది, కొంచెము పన్నీరుతే పో (గౌరిపోగా) (ఫోటోతీసి) మా వారు కంటపడగానే నిన్ను విసరివేసిందా ?

వాసు—అదేమిటి ? ఫోటోలాగుంది. ఇది దేవాలయముకు పోతానని సాకుపెట్టి తనప్రియునింటికి పోయి ఫోటో తెచ్చుకొన్నది. అందుకే ఇంతాలస్యమయింది.

లక్ష్మి—ఆహా! ఏమి యానందము! ఇట్టి స్పర్శసౌఖ్యము విడిచి మావారితో మసలవలెనన్నది మహామూర్ఖురాలు.

వాసు—(స్వ) ఛీ, కులటా! నా నిజరూపమును మోహపడకొని స్పృశిస్తున్నావా? మూర్ఖురాలా!

లక్ష్మి—ఓహో! ఈపటానికి పూసిన అత్తరు వెంతసువాసన కొట్టుతూన్నది! (వాసనచూచును)

వాసు—(కోపముతో) పటములో వానిని ముద్దుపెట్టుకొంటున్నావా? ఎంత సిగ్గుమాలినదానవే! ఛడీమని తన్నుదునా? ఛీఛీ! అనాగరికులవలె అట్లు చేయరాదు.

లక్ష్మి—అదృష్టవశాన ఇట్టివాడు లభించినప్పుడు బిగియకౌగిలించి నిక్షేపములాగు కాపాడుకోక విడిచిపెట్టవచ్చునా? మొరటవాళ్లు మొగలిపువ్వు విలువ నెరుగగలరా?

వాసు—(స్వ) దీనివలపు పరమావధి చేరింది—ప్రియుని కౌగలిస్తున్నది ఇప్పుడే దీనిని విడిచిపెట్టుదునా? వద్దు, వద్దు, కొంచెమాగి వింటాను.

లక్ష్మి—ఇట్టి మోహనాకారుడు లభించవలెనంటే గొప్ప తపమాచరించవలెను. నాకోట్లకు మోరకులే గతి (వాసుదేవరావు వెనుకనుండివచ్చి పటము తీసుకొనును) అమ్మయ్యో! వీరెవరు?

వాసు—మోరకుడైన నీపతి నీ మనోహరుని నవమోహనాంగుని చూడవచ్చినాడు. దొరకినావా? ఏమంటావు?

లక్ష్మి—ఇంట్లో ఉన్నదాన్ని దొరకకెక్కడికి పోగలను? అనేటందుకేముంది?... ఇంతసేపటికి తెరిపి అయిందా ఇల్లు చేరడానికి?

వాసు—ముందు నీమాట చెప్పు, పిమ్మట నన్ను దెప్పవచ్చును.

లక్ష్మి—నామాటేముంది?

వాసు—(ఫోటోను చూపి) ఇదేమిటి?

లక్ష్మి—మీ లజ్జాహీనతకు నిదర్శనము.

వాసు—నా లజ్జావిహీనతకా? ఔనౌను. నీసిగ్గు చెప్పతరమా? మనోహరుని మనసారకౌగిలించి, ముద్దుపెట్టుకోవడము, కళ్లారా చూసికూడా, నాలుగుతన్ని ఇంటినుండి తరిమివేయవలెనని నాకు తట్టకపోవడము, లజ్జావిహీనతయే! ఒప్పుకొంటాను.

లక్ష్మి—సరేకాని, తాను తప్పతాగి ఎదుటివానినోరు వాసనచూసిన ట్లుంది మీచర్య!

వాసు—అధికప్రసంగము కట్టిపెట్టు—నీ ప్రియుని ఫోటో నీచేత నుండగా పట్టుకొన్నాను. నన్ను మరపించలేవు, జాగ్రత్త!

లక్ష్మి—మీ సదాచార సంపద ఎంతని కొనియాడగలను? పరస్త్రీలను మాతృభావముతో చూసే మహనీయులు! ఈమాట యిదివరకు వింటినేకాని నేడు స్పష్టంగా కళ్లారా చూశాను. ఆహా! ఏమి పరస్త్రీ పరాఙ్ముఖత, ఏమి ఇంద్రియ నిగ్రహము!

వాసు—ఏమిటి వాగుతున్నావు?

లక్ష్మి—ఉన్నమాట అన్నాను. అరగంట క్రిందట నడివీధిలో అందరి యెదుట మీరొక కాంతను తొడమీద పరుండబెట్టుకొని, దాని కురులుదువ్వి, చీరెనవరించి, నకలోపచారములు చేసినట్టు ఊరంతా మోగి, మీ భూతదయ ఖ్యాతిన్నీ అంతటా విస్తరించింది.

వాసు—ఏమి టేమిటీ?

లక్ష్మి—ఏకపత్నీ వ్రతస్థులు అపర శ్రీరాములవారని అంతా అనుకొంటున్నారు.

వాసు—(స్వ) ఓహో! ఇందాక చెట్టుక్రింద జరిగినదంతా ఈమెచూసిన ట్లుంది. నిజమెరుగని వాళ్లకి నాచర్య విపరీతంగా తోచడము వింత కాదు. నామనసెట్టిదో ఎవరు గ్రహించగలరు!

లక్ష్మి—ఇందుకు తగిన సమాధానము స్ఫురించలేదు కాబోలు! మీరు పరిశుద్ధులు, నిర్మల చేతస్కులు. మీ మనస్సుకు పాప వాసన అంటజాలదు... "వస్తావా మా యింటికి కన్నారే"—తీసుకొని రాలేదేమి? తమాషాగా ఉండి యుండును. క్షణంలో మీరిద్దరు మాయమైనారు, పాపము దాన్ని యింటికి అంపకం బెట్టినారు కాబోలు?

వాసు—పాప మాత్రీ అలిసి మూర్ఛిల్లి తోవలోపడి ఉంటే—

లక్ష్మి—మెత్తనిమనస్సు కలవారుగనుక మీరు దాన్ని లేవతీసి గుండెకి చేరవేసుకొన్నారు, కాబోలు! ఆమెను చూడగానే మీహృదయము కరిగిపోయినందున అదికూడా మిమ్ముచూసి నిలువున నీరయిపోవడంచేతనే మీబట్టతో దానిశరీరమంతా తుడిచి, చల్లని ఉపచారములుచేసి సేదదీర్చి, దానిమోము ముద్దులతోనింపి తెలివితెప్పించి, దాన్ని యింటికిచేర్చి కొంతవడికి తెరిపిచేసుకొని ఇంటికి చేరుకొన్నారు. దయార్ద్రహృదయుల తీరి దేకదా?

వాసు—(స్వ) ఈమె నా వేలుతో నాకన్నుపొడిచి నోరు కట్టివేసింది. (ప్ర) సాగనీ నీ వేలావన— ఈపటములోనున్న నీ ప్రియునఖుని వెదకి పిమ్మట నేను చెప్పవలసింది చెప్పుతాను. ఆలస్యం చేస్తే విరహానలంవల్ల బాధపడజాలవు. (పోవును)

లక్ష్మి—ఇది మామూలే. ఇట్లే ఏదో తంత్రమువన్ని ఇల్లువిడిచివెళ్లి స్వేచ్ఛగా విహారించడం వీరి నిత్యకృత్యమే...అయ్యో! స్త్రీజాతి ఎంత అధమస్థితిలోనుంది. ఎంతో పాపము చేసుకొంటేనే కాని స్త్రీజన్మ రాదంటారు—మాఅవస్థ బాగుపడేమార్గం కానరాదు

(పోవును)

అపోహావేశము

రెండవ అంకము

మొదటి రంగము—వాసుదేవరావిల్లు.

వాసు—రెండు రోజులనుండి వెతుకుతున్నా, ఈపోటోనుపోలిన మనిషి కంటపడలేదు. బజారులన్నీ చూశాను; ఈశ్వరుని కోవెలలో హారికథ జరిగితే అక్కడికివెళ్లాను, ఎన్నడూ ఎరుగని భోగముమేళం [illegible] ఇటువంటి విలాసపురుషులు తప్పకుండా [illegible] సంకేతిస్తారు, కాని నాకు కావలసినవాడు అగపడనే లేదు. గంగణ్ణి అడిగిచూస్తాను. గంగులూ, ఇలాగురా! (వాడు వచ్చును) ఈపటముచూడు, ఎలాగుంది?

గంగ—శేషుగాఉంది. చారడేసికన్నులు, జరీపాగా, మంచి మీసకట్టు, రాజులాగున్నారు బాబూ! నిబ్బరంగా చూస్తూ కూచున్నారు. ఎవరు బాబూ!

వాసు—అదే నిన్నడుగాలను కొంటున్నాను. ఎవరుచెప్పా...

గంగ—నేనెరగను వీరెవరో, ఎప్పుడూ చూడలేదు బాబు వీరిని.

వాసు—(స్వ) వీడు గజదొంగ; లేశమైనా అంతు చిక్కనివ్వడు.—(పైకి) వీరప్పుడప్పుడు మనయింటికి వస్తూ ఉంటారు, వీరితో నీకు పరిచయముండి తీరుతుంది. ఎందుకంటే మాఆవిడ కితడు పరిచితుడు, పుట్టింటివంక బంధుత్వముకూడా ఉందేమో!

గంగ—ఆసంగతి నే నెరుగను, వీరిని ఎప్పుడూ నేను చూడలేదు.

వాసు—చూడనే లేదా ? వీరితో మాటాడలేదూ ? దాని వద్దనుండి చీటీలు కొనిపోయి వీరికెప్పుడేనా ఇవ్వలేదూ ? వీరెప్పుడూ మా ఆవిడను చూడడాని కిక్కడికి రాలేదూ ? నా పాదములంటి ప్రమాణము చెయ్యి.

గంగ—ఇంతవరకూ నే నబద్ధమాడుతూన్నానని మీరనుకొంటు న్నారా ? ఇతనివద్దకు నేను చీటీలు కొనిపోలేదు. ఈయన్ని ఎప్పుడూ చూడనేలేదు. మీపాదాలు సాక్షి. అబద్ధమాడితే నాతల నూరుచెక్కలయి పోతుంది.

వాసు—ఓరీ ! ఇది కలికాలం, అబద్ధమాడినంతమాత్రాన బుర్ర బద్దలయ్యే టట్లయితే ఈలోకములో ఒకరూ బ్రతికియుండరు కోర్టులలో ప్రమాణంచేసే వారందరూ అబద్ధమాడే వారే, ఒకరితల ఐనా చెక్కలైనట్లు విన్నామా ?...నిజము చెప్పితే నీవడిగినంత సొమ్మిస్తాను—నీకు మంచి యిల్లు కట్టిస్తాను
డెవరో నిజము చెప్పు.

గంగ—మొర్రో నే నెరుగనంటే నామాట నమ్మరుకదా ? ఈయ నెవరో నేను బొత్తిగా నెరుగను. నన్నేమిచేసినా సరే.

వాసు—సరే, నీవుపో. నీవెంత దాచినా నిజము దాగదులే—పోయి నీపని చూసుకో. (గంగయ్య పోవును) నామేలు కోరినవాళ్లెవరూ కానరారు. నాకందరూ శత్రువులైనారు. భార్యవరపురుషానురక్త, సేవకులు వంచకులు, నాఅన్నవా డొక్కడు లేడు.

(ఒక సేవకుడు వచ్చును)

సేవ—వాసుదేవరావుగారిల్లు ఇదేనా ?

వాసు—ఇదే—వారితో నీకేమిపని ?

సేవ—వారి భార్యగారితో పనివుంది.

వారి హృదయములందెట్టి ఆవేగము ఉత్పన్నములాయెనో వీటినన్నిటిని కావ్యము వ్యక్తీకరిస్తుంది. ఈవ్యక్తీకరణము మనోహరమైతే మానవజీవితము సర్వమోహనమై అందరి చిత్తములను రంజింపజేస్తుంది. ఆ జీవితమర్మములను వ్యక్తీకరించి కళ్లకుకట్టినట్లు చిత్రించడమే కావ్యమున కుత్కృష్టలక్షణము ; ఇట్టి చిత్రణము కావ్యానికాత్మ. ఇతర సాహిత్యనియమాలు అలంకారము, భాష శరీరము. విగతప్రాణమైన శరీరము ఎంతసుందరమైనా మనస్సున రోతపుట్టించునట్లు, మానవజీవిత వ్యక్తీకరణమనే ప్రాణములేకుంటే తక్కిన బాహ్యశృంగారములు కవిత వెగటుపుట్టిస్తుంది—సాహిత్య శాస్త్రానుసారము కొన్ని గుణములు బాహ్యగుణాలంకృతములైనా, కావ్యమందు మర్మస్పర్శకములు [illegible] భావప్రోత్సాహకములైన రచనలు లేకుంటే అది కావ్యమే కాదు. మానవజీవితవ్యక్తీకరణమే కావ్యోత్పత్తికి ముఖ్యకారణము. కావ్యమూలతత్త్వము మానవజీవితమునకు [illegible]ములై యుండును, కావున కావ్యాంగములు ప్రకృతిపై ఆధారపడవలెను కాని నిరాధారములు కాగూడదు.

కావ్యము—మనోవృత్తి...... తనభావములు, ఉద్వేగము, ఆలోచనలూ ఇతరులకు ప్రకటించడము మానవునికి సహజము. సర్వసాధారణములయిన విషయములయితే తప్ప తదితర విషయములు ఇంకొకరికి తెలియజేయకపోతే వాటిని అనుభవించేవానికి ఉత్సాహభంగమవును, కావున "ఆత్మాభివ్యంజనము" మానవునికి నిసర్గధర్మమనవచ్చును. దీని ప్రేరేపణచేతనే కావ్యరచన ప్రారంభిస్తుంది. కవి తన మనోవృత్తులు కావ్యరూపమున ఇతరుల కెరిగించును, ఇది అతని ప్రకృతి ; తన్మూలమున ఆనందము ప్రసరిస్తుంది.

మానవుల కార్యకలాపము, వారి భావనలు, వారి రాగద్వేష ములు, సుఖదుఃఖములూ తెలుసుకొని లోకమందు ప్రకటించడము వల్ల కవికి పాఠకునికీకూడా ఆనందానుభవం కలుగుతుంది. మానవ వ్యాపారానురక్తి ఒకవిశిష్టమైన మనోవృత్తి. దీని ప్రేరణవల్ల రచించ బడిన కావ్యములయందు మానవచరిత్ర చిత్రణాగు స్ఫుటముగా నిరూ పించబడును.

తానుచూసిన దృశ్యాలు, చేసినకల్పనలు ఇతరులకు తెలియ జేయవలెనని ప్రతిమానవుడూ ఉత్సహించును. ఈచిత్తవృత్తి ప్రబల మైతే వర్ణనాత్మకమైన కావ్యరచనగా పరిణమిస్తుంది.

మానవుడు సౌందర్యోపాసకుడని యిదివరకే చెప్పినాము; ప్రతిపదార్థమందూ అతడు సౌందర్యమునే వెదకుతూ, అది లేనిచోటుల దానిని తన ప్రతిభవల్ల సమకూరుస్తూండును. తనభావములూ, విచా రములూ, కల్పనలూ, వర్ణనలూ సుందరతరములవునట్లు యత్నిస్తూం డును. ఈయత్నమే సాహిత్యానికి మూలాధారము. ఇందుకై సౌందర్య విధాయకములైన అలంకారములు సృజింపబడ్డవి.

మానవు డొంటరిగా నుండవలెనని అపేక్షించడు; తనసాటి వాళ్ళతో కలిసిమెలిసి యుండడమే అతని సహజలక్షణము. ఏకాంత వాసమున కిష్టపడడు, తోడిమానవులలో తనతోసమాన స్వభావము కలవారికలయికనే కోరుతూ తనచిత్తవృత్తులను వాళ్ళకెరిగించి వాళ్ళ చిత్తవృత్తులను తాను పరికిస్తూండును. ఈ విషయములో ఆదాన ప్రదానములు సాధారణముగా జరుగుతూండును.

పై చర్చవల్ల కొన్నివిషయములు తేటబడ్డవి. మానవవృత్తులు నాల్గురకములు; వాటిప్రేరేపణవల్ల నాల్గువిధముల కావ్యము లుత్ప న్నములవును. ఆవృత్తులీక్రింద వివరించబడును.

1. ఆత్మాభివ్యంజనేచ్ఛ.

2. మానవవ్యాపారానురాగము.

3. నిత్యము కల్పనాకృతమూ ఐన సంసారమందనురాగము.

4. సౌందర్యప్రియత. ఈప్రేమ అన్ని కావ్యములయందూ ఉండును. తక్కినమూడూ ఒకదానితోనొకటి కలిసిపోవుటవల్ల, వాటిని వేరుచేయుడ మతికఠినము. మన మొక ప్రసిద్ధమైన ప్రాసాదమును చూపి మనమిత్రులముందర దానిని వర్ణించబూనినప్పుడు మొదట దానినెవరు నిరూపించినారో, ఎవరు దానినికట్టినారో, అందలి శిల్ప చాతురిఎట్టిదో, మనకు తెలిసినరీతిని వర్ణిస్తాము.

ఈవర్ణనలో దానిసౌందర్యమందు మనకుకలిగిన ప్రీతి ఆనందము తప్ప తక్కిన మూడువిధముల మనోవృత్తులు అన్యోన్యసమ్మేళనము చెంది ధారావాహికగా ఉండడమువల్ల వాటినివేరుపర్చ వీలులేకుం డును. మానవజీవితమందిట్టి సంసర్గమే ద్యోతకమయినట్లు కావ్యమందు కూడా వాటికలయ్కి విశదమవుతూండును.

కావ్యమందలి విషయము:—

కావ్యమురొుక్క అంగములు, ఉపాంగాలున్నూ మనో వృత్తులపైనే ఆధారపడియుండవు. ఈవృత్తులు, నిర్ణయించడముకూడా కష్టమే. మానవజీవితమందు వర్ణించతగ్గిన విషయములు చాలాఉన్నవి; వాటినిలెక్కించడమూ, వివరించడమూకూడా అసాధ్యములే; కాని వీటిలోప్రధానములైన వాటినే ఎత్తుకొని కావ్యములలో జొన్పదగిన విషయములను ఐదుభాగములు చేయవచ్చును:— 1. ఒకవ్యక్తికి ఆత్మానుభవము—ఇందు భావ్యానుభవము ఆంతరంగికానుభవము కలిసి యుంటవి. 2. మానవకోటిరొుక్క అనుభవము అనగా జీవన్మరణములు పాపపుణ్యములు, ధర్మాధర్మములు, ఆశానిరాశలు, ప్రేమద్వేషములు,

ఇట్టివి వ్యక్తివిశిష్టభావములు కాక మానవసామాన్యానుభవములు, 3, మానవుల పరస్పరసంబంధము అనగా సాంఘికజీవితము. 4. బాహ్యప్రపంచమందలి నిగూఢవిషయములు, వానితో మానవునికి గల ప్రసక్తి. 5. కావ్యములయొక్కయు, తదితరకళలయొక్కయు ప్రాదుర్భావము.

కావ్యవిభాగము—మనోవృత్తులు విషయములనుబట్టి కావ్యసాహిత్యమును మూడు తరగతులుగా వచ్చును:—1. ఆత్మాభివ్యంజనమునకు సంబంధించినది. ఇందు కవియొక్క అనుభవము వర్ణించబడుటచేత ఆత్మచింతనోద్గారమో, ఆత్మనివేదనవిషయములో ప్రకటించబడును. విహగ్నలు, మేఘదూత, హంససందేశము మొదలైన గ్రంథము లీశ్రేణిలో చేరును. 2. మానవజీవితమునకు సంబంధించినవి. ఇందు కవి స్వానుభవనివేదనచేయక మానవజాతికి సంబంధించిన ఇతరవిషయములు వ్యక్తీకరించును. ఇతిహాసములు, కథలు, నవలలు, నాటకములూ ఈ శ్రేణిలోవి.

3. వర్ణనాత్మకములు—పరకీయము కావ్యములలో పైరెండింటికి సంబంధించిన విషయములున్నా ఇందు ప్రధానాంశము వర్ణన—ఈమూడు తరగతులూ పరస్పరనిషేధకములు (Mutually exclusive) కావని మాత్రము జ్ఞప్తియుందుంచుకోవలెను. ఈవిభజన పాశ్చాత్యసంప్రదాయము ననుసరించి Narrative, Expository, and Descriptive. అను తెగలతో సరిపోవును.

ఏగ్రంథమైనా కావ్యమనిపించుకోవలె నంటే అనురాగజనకముగా నుండవలెను. అందు వివరించబడ్డ విషయములు, కల్పనాసామగ్రిన్నీ, ఆకావ్యమును చదివినవాళ్లయొక్కయు, విన్నవాళ్లయొక్కయు, చూసినవాళ్లయొక్కయు హృదయములను ఆకర్షించ

వలెను. అనగా కావ్యమందలి భావములు భావయున్నా మానవుల హృదయములందు తగినరీతిని ప్రతిబింబించవలెను. అప్పుడు కవిహృదయముతో పాఠకుల హృదయములకు తాదాత్మ్యత సిద్ధించును. అట్టి కవిత్వమే మానవులకు ఆనందము చేకూర్చును. ఇట్టిదే రసవంతమైన కవిత, అట్లు చేయలేకపోతే కావ్యము నీరసమగును.

కావ్యమునకు ఉపాదానము (material Cause)—

కావ్యవిషయమును గురించి ముచ్చటించినప్పుడు అన్నిరకాల కావ్యాలయందును సౌందర్యప్రియత అనే మనోభావము ఇమిడి ఉంటుందని చెప్పినాము.

ప్రతికావ్యానికి ముఖ్యమైన ఉపాదానకారణములు రెండు:—
1. మానవజీవితమును జాగ్రత్తతో పరిశీలించి అందుండి సంగ్రహించిన భావములు. ఇవే నాటకములకు, నవలలకు ఇతర పద్యగద్యప్రబంధములకూ ముఖ్యాధారములు.

2. ఈభావసమితిని కావ్యరూపమున రచించేటప్పుడు కవి చూపించిన కౌశలము. ఈకౌశలము నాలుగుమూలతత్త్వములజ్ఞానముపైని ఆధారపడి ఉంటుంది:—ఇందు మొదటిది బుద్ధితత్త్వము. అనగా కవి తాను వివరించదలచిన విషయములను ప్రతిపాదించుటలోను నాటిని తనకావ్యమందు వ్యక్తపరచుటయందున్నూ కనపరిచిన వివేచనాశక్తి. రెండోది రాగతత్త్వము. కవి వ్యక్తీకరించవలసిన విషయములు తన హృదయమున ఎట్టి భావములను పుట్టించెనో, పాఠకుల హృదయమున తానెట్టి భావములు పుట్టించనెంచెనో ఎరిగియుండుట. మూడోది కల్పనాతత్త్వము...తన హృద్గత భావరాగములను పాఠకుల చిత్తములందేరీతిగా చిత్రిస్తే తన మనస్సునకు పాఠకుల మనస్సులకూ తాదా

త్మ్యాక సిద్ధిస్తుందో కవి ఎరిగియుండవలెను. ఇదే కావ్యమునకు ప్రాణము, జీవము.

కవియొక్క విషయసామగ్రి ఎంత ఉత్తమమైనా, అతని భావనలు, విచారములు, కల్పనలు ఎంత పరిపక్వములు, అద్భుతావహములైనా, కావ్యమందు రూపసౌందర్యము లేకుంటే కావ్యముత్తమము కాదని కొందరి అభిప్రాయము. రూపసౌందర్యమనగా కవి తన సామగ్రి నుపయోగించినతీరు, అనుక్రమము (order) సౌష్టవము (proportion propriaty) ప్రభావోత్పాదకత (precison, force and directness) మొదలైన కావ్యనియమాలకు అనుకూలముగా నుండుట. నాల్గోది అలంకారతత్వము. రచనా చమత్కారము అలంకార మనబడును, ఇట్టి అలంకారములు శాస్త్రనిరూపితములై యున్నవి, వాటిని కూడా కవి అభ్యసించి యుండవలెను. అలంకారములు ఉపయోగించక పోయినా కావ్యము హృదయాకర్షకము కావచ్చునని కొందరి మతము. కావ్యమందలి పదచయము సరసమున్నా భావవ్యంజకమున్నా అయితేచాలు, అలంకారముల ఆవశ్యకతలేదని వీరంటారు. నిసర్గ సుందరములైన వస్తువులకు భూషణము లావశ్యకములు కావన్న మాట నిజమే. కావ్యము, వ్యక్తిత్వము—మానవ జీవితముయొక్క అభివ్యంజనము కావ్యమున కాధారము; ఇట్టి అభివ్యంజనముచేతనే కావ్యమునకు సహృదయ రంజకత్వము ప్రభావోత్పాదకశక్తి సమకూరుతవి. ఈ అభివ్యంజన మెట్టిదో కొంచెము పరిశీలింతాము. Mathew Arnold అను అంగ్లసాహిత్య విమర్శకుడు "మనుష్య జీవిత విమర్శ" కావ్యమని నిర్వచించెను. కవియొక్క కల్పన కనుకూలమైన జీవితముయొక్క వ్యాఖ్యానము కావ్యమని అతని అభిప్రాయము. ఏదైనా వ్యక్తియొక్క ప్రకృతి నాశ్రయించి గడిపిన జీవితము, ప్రాంసు

యుండును. అదే "కవి ప్రవిచ్ఛవి" లేక ప్రతిబింబమగునట్లు, గ్రంథ విమర్శనమనగా కవియొక్క సాహిత్యజీవన [illegible]

మానవజీవితముయొక్క [illegible] వాస్తవికానుభవము లేకుండా, వాటియందలి [illegible] హృద్గతము చేసుకోకుండా, ఏవిషయమును గురించి [illegible] కవి కృతకృత్యుడు కానేరడు. అభీష్టవిషయము [illegible] జ్ఞానమార్జించిన కవి ఆయావిషయములను గురించి [illegible] ముగా, నిస్సంకోచముగా [illegible] స్పష్టముగా వ్రాయగలడు. ఇట్టిదైనా కృతియందుండు భావములు [illegible] లైనట్టయితే అతని గ్రంథములు సాహిత్యప్రపంచమందు [illegible] ముండజాలవు. ప్రతి గ్రంథకర్తయందును భావ[illegible] విచార గాంభీర్యము, అనుభవప్రాచుర్యమును ఉండవలెను. [illegible] ప్రతికవియు బాహ్యాంతర్జగత్తులయందలి ఉత్తమాంశములనే ప్రకటించ [illegible] వలెను. సుకవి లక్షణమిదే.

ఈప్రకారము రచించిన గ్రంథమొకటి [illegible] సావధానముగా పఠించిన యెడల దానిని రచించిన కవితో మనకు సన్నిహితమైన సంబంధమేర్పడును, అతడు మనకు సుపరిచితుడగును; అతని విచారములు, భావాలు, వాసనలు మొదలైనవాటితో మనకు దృఢమైన సంసర్గము స్థాపించబడును. ఇట్టి సంబంధమేర్పడినప్పుడు అతని గురించి మనకు సాకల్యమైన జ్ఞానముకలిగి, అతని అంతరంగవిచారములు[illegible] మనకు స్పష్టమగును. అతని చరిత్రము, విచారములు, ఆశానిరాశలు, గుణదోషములు, లోపములు, ఆదర్శాచరణములు మనకళ్లకు క[illegible]

అభినవాంధ్రగ్రంథమాల

ఆంధ్రనాటకములందు ఆర్యసనాతన ధర్మాదర్శములుగాని, నాటకశా[illegible] [illegible] ఆంధ్రసంఘసమస్యాచర్చకాని, నాగరకరుచిసంప్రతీకరణము [illegible] కానరావు. కనబడినను, ఇంపుగా ఉండవు.

సాహిత్యవిమర్శవిషయములు తెల్పు గ్రంథములు లేనేలేవు. కావుననే ఉత్తమ గ్రంథములు వ్రాయుటకు వీలుపడుటలేదు.

పాశ్చాత్యులు తొక్కిన క్రొత్తదారులు నిరూపించు రచన మనలో లేదు.

ఈలోటులను కొంతవరకు పూడ్చవలెనని ఈగ్రంథమాల స్థాపించినాము. మొదట మనదేశభాషలలో పైని వివరించిన లక్షణములుగల గ్రంథములను తెనిగించి తద్ద్వారా స్వతంత్రరచనకు దారి చూపవలెనని మా ఊహ. భాషాభిమానులు మాకు తగిన ప్రోత్సాహ మిత్తురుగాక అని వేడుచున్నాము.

ఇప్పటికి ప్రచురించిన గ్రంథములు

నాటకములు.

1. చంద్రగుప్త 1—4—0
2. భారతరమణి 1—0—0
3. రాణాప్రతాపసింహ 1—4—0
4. శివాజీకీలము 1—0—0
5. లీలావతీసులోచనలు 1—0—0
6. బిల్వమంగళ 1—0—0
7. శ్రీమాధవాచార్యవిద్యారణ్య 1—0—0
8. చిత్తవృత్తి 1—0—0
9. ఒక పెగ్ 1—0—0
0. పునర్వివాహము 1—0—0
1. తగినశాస్తి 1—0—0
12. సంభాజి నిర్యాణము 1—0—0
13. కళాపాహాడ్ 1—0—0

విమర్శ.

1. సాహిత్యమీమాంస 1—8—0
2. నాటకవిమర్శ 2—0—0

ప్రహసనములు.

1. కొత్తల్లుడు 0—4—0
2. పిసినిగొట్టు 0—4—0

ప్రబంధము.

శ్రీజగన్నాథమాహాత్మ్యము 0—12—0

[illegible] వెంకటరామయ్య,
[illegible] కార్యస్థానము.
[illegible]

లక్ష్మీ కవచము

శ్రీ లక్ష్మీ కటాక్షముతో కలసిన కార్యసాఫల్య మొనగూర్చుటలో

అత్యద్భుతము !!

ఇదెట్టి మహిమోపేతమనగా విద్యార్థులను పరీక్ష సరస్వతి, ఉద్యోగము లేక ఇబ్బందిపడువారికిఁ ఉద్యోగమిప్పించుచుండును, వ్యాపారవ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పించుచుండును, దారిద్ర్యమును నక్కరి దరిచేరక సుఖింపవారిని లక్ష్మీ ప్రసన్నులుగా జేయుచుండును. గొప్ప కల్పవృక్షమా. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి. వేయేల! ఏకోరికతో నీకవచమును ధరింతురో ఆకోరికతో సఫలులగుదురు. ఇది ఇలవేల్పు, శ్రీ విద్యోపాసకులచే బీజాక్షరసంయుతమై లక్ష్మీ ప్రతిమ నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలసిన సాఫల్యములు పొందినవారలొసగిన యోగ్యతాపత్రములను దీనిని ధరించవలసివచ్చినప్పుడు మీరు చేయవలసిన పూజావిధానము లక్ష్మీస్తోత్రముగల పొత్తము మీ ఆర్డరు కవచముతో బంపబడును.

నోటు:—లక్ష్మీ ప్రతిమతోగూడి బీజాక్షర సంయుతమైన యీ కవచము పంచలోహ నిర్మితమైన పైలగాలిసోకిన బలముచెడకుండా యుండునటుల తావీజాగా చుట్టి ధరించుటకు వీలుగానుండుటకు గొలుసుతోను చక్కని పట్టుదారముతోను సమర్పబడియున్నది.

వెల రూ 1—4—0 మాత్రమే. డిటో వెండిది రూ 1—12—0.

లక్ష్మీకవచనిలయం, రాజమండ్రి.

కడప శ్రీ పరమహంస సచ్చిదానందయోగీశ్వరులవారి, 'జీవబ్రహ్మైక్యవేదాంత రహస్యము' అను పుస్తకమును ఈ జూన్ నెల 1వ తేదీ మొదలు రెండు నెలలవరకు రూ 3—0—0 వెలగలదానిని రూ 2—8—0 లకు ఇవ్వగలము.

ఏ. రాజగోపాల్ అండు కో

No. 50. అష్టభుజన్ రోడ్డు, వేపేరీ, మదరాసు.

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రింపబడి, కొంకపాడ వెంకట్రామయ్యగారిచే ప్రకటింపబడియె 1930—35.

ఖాశాలిణి

సంపాదకులు :—చెలికువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧. } రాజమండ్రి. జూలై 1935 { సంచిక ౪.

విషయములు

రాజపోషకులు :

(1) శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వా|| దేవు విశ్వసుందరరావు బహదర్ జమీందారు వారు.

భాషా[illegible]

సంపాదకుడు :— [illegible] వేంకటరామయ్య

సంపుటము [illegible] [illegible] సంచిక ౪.

[illegible]

[illegible]

[illegible] [illegible] [illegible] చాలా నిమిత్తము [illegible] [illegible] చేసినచో [illegible] [illegible] తమచం [illegible] [illegible] [illegible]

సంపాదకుడు

[illegible] [illegible]

యువసంవత్సర జ్యేష్ఠమాసము

విమర్శ

సంపాదకుని భాషాభ్యుదయ కాంక్ష మెచ్చుకోదగినది.
'భాషాభిమానులు' [illegible] 'దోహదపడి'
సంపాదకుని పూనికను సఫలము [illegible]

భగవన్మహిమాది వర్ణనము. (అనుప్రాస [illegible])

శా. ఆకాశంబునఁ గాలచక్రము నఁ బ్రహ్మాండంబులన్ ద్రిప్ప, దే
వా! కల్పించితి సూర్యచంద్రగ్రహముల్; వింశాండంబులన్ నాది నా
ద్యాకారంబున నావ నిల్పి; నీవు ... కార్చినన్
నాకున్ నీదివ్యవిధానసజ్ఞ; సుఖసా! భక్తచింతామణీ

శా. కాలంబో, గ్రహచారమో, ప్రకృతియో, కర్మానుమో, నీమహా
జాలంబో, మతి యున్నమో, తెలిసికో శక్యంబు గా దేదియో,
మేలుం గీడు, సుఖంబు దుఃఖ, మను దిమ్మం గూర్చు చాకస్మిక,
మ్మాలోకాళిని ద్రిప్పు; గుహ్య మిది; స్వామీ భక్తచింతామణీ.

మ. ఘటనల్ నీవి నిగూఢభావము; తెలియంగన్ రావు, మన్మనో ప్రా
చుటకో, రేఁచుటకో! యొకండు కనుకోఁ, జోద్యంబిఁకెక్కడ నా
బటుమాయాబహుళాంధకారమున, దేవా! జీవులన్ ద్రిప్పి నే
మిటికిం జాలి యి? యేమి లీల యిది? స్వామీ! భక్తచింతామణీ.

మ. చదువుల్ నాల్గు సృజించి యిచ్చి తని, నీశక్తిన్ మహావాణి నా,
నదుపాయంబునఁ బ్రోతు లోకమని, నీశక్తిన్ మహాలక్ష్మి నా,
జడియం జేసి జగంబు లార్తు దని నీశక్తిన్ మహాకాళి నాఁ,
జదురుల్, గ్రాలెదు; బ్రహ్మవిష్ణుశివసంజ్ఞా! భక్తచింతామణీ.

శా॥ ఏయేకష్టము సంభవించినను నా కిబ్బంది దప్పించుటకో,
నీయంఘ్రిద్వయిసన్నిధిన్ నిలిచి, నే నిన్ వేఁడుకొన్నంత నే,
యాయిక్కట్టు తొలంగినట్టు మదికిన్ యానంద మౌచుండు నా;
రా! యుష్మచ్చరణప్రభావము; మహేశా! భక్తచింతామణీ.

[illegible] కష్టము [illegible] వేడిమి తన తలతో [illegible] జల్లని పిడ చేం బో [illegible]"

అని శాస్త్రి [illegible] మీదయచే శ్లోకము [illegible] వ్యాఖ్యానించి [illegible]న్నారు గాని యిది నాకు వర్తించదు. [illegible]

అప్పుడు శాస్త్రి [illegible] "రాజా! రాజ్యపరిపాలన [illegible] జను[illegible] రాజుయొక్క సౌభాగ్య[illegible] ప్రజలు. [illegible] మీకుం [illegible] లకు క్షమియింప వలెను. [illegible] తాభిలాషి నై [illegible] మనపట్టణము నకు [illegible] వచ్చి మీదర్శన మపేక్షించెను. అప్పుడు దేవరవారు [illegible]తొందరలో నుండుటచే నతఁడు పంపిన చీటి చదువుకొనక నేల వైచిరట. అది యాతనికి మిక్కిలి కష్టముగా నున్నది. అతఁడు మిక్కిలి కటకటంబడి నిష్ఠురోక్తులు పలికి పోయెను..."

"శాస్త్రిగారూ, ఆకవి యే మనియెను? ఆ నిష్ఠురోక్తు లేవి?"

"మహారాజా, అవి యసభ్యావహము లగుటచే నా మాటలు టయిగ నా నోట నుచ్చరింపం దలచుకొనలేదు."

"స్వామీ, అవి పరు లన్నమాటలు మీ రన్నవి గావు. అనువాదమే గనుక మీరు వచియింప వచ్చును. నన్ను క్షమియించి చెప్పుము. శపించెనా యేమి?"

"ఆగ్రహము మనుష్యుని చే నేమి చేయింపదు. నిశ్చయముగా నతఁడు శాపమే యిచ్చెను. కోపము శాపమునకుఁ దల్లి గదా."

"ఎట్టి ఘోరశాప మైనను సరే నేను వినగోరు చున్నాను. ప్రియములు విని యప్రియములు వినక తప్పునా? చల్లగాలి యెట్లు సేవ్యమో, వెచ్చని గాడ్పు గూడ నట్లే సేవ్యము."

"మహారాజా, అట్లయినఁ జిత్తగింపుఁడు అది పద్యరూపముగ నున్నది. ఈశ్వరానుగ్రహముచే నే నేకసంథగ్రాహి నగుటచే నా మహాకవి చదువగానే నాకు బట్టు పడినది.

ఉ॥ వేములవాడ భీమకవి వేగమె చూచి కళింగగంగు తా
సామముమాని కోపమున సందడి దీఱిన రమ్ము పొమ్మనెన్
మోమును జూడ దోష మిఁక ముప్పది రెండు దినంబు లావలన్
జామున కర్ధ మందు దశనిసంపద శత్రులఁ జేరు గావుతన్.

అని యాతఁడు మనస్సులో నున్న కోపము నీవిధముగా నక్షర రూపమున వెళ్ళఁబుచ్చి లేచి పురమువిడిచి వెళ్ళిపోయెను."

"శాస్త్రిగారూ! వేఁడినీళ్ళ కింద్లు కాలవు. సంగీతమునకు జింతకాయలు రాలవు. తాటియాకులచప్పుళ్లకు కుందేళ్ళు బెదరవు. శాపములచే నదృష్టములు మాఱవు. ఈశాపములంచి మీరు భయపడుచున్నారా యేమి?"

"మహారాజా! నా కిటువంటిశాపములయందు నమ్మిక గలదు. చిత్తగింపుఁడు.

చ॥ బిసరుహగర్భువ్రాతయును విష్ణునిచక్రము వజ్రివజ్రమున్
దశరథసూనుబాణమును ధర్మజుకోపము కాలదండముం
మనకపుఁ బాముకాటును గుమారునిశక్తియు మౌనిశాపమున్
బశుపతికంటిమంటయును బండితవాక్యము రిత్త వోవునే.

అనువద్యము గలదు. అందు, చెప్పఁబడినట్లు పండితవాక్యము రిత్తవోవని నానమ్మిక."

"శాస్త్రీగారూ! అట్లైన భీమకవి పెట్టిన మిశ్రోక్తిగా మన రాజ్యము వరుస నశించుచుండు నని మీ యభిప్రాయమా? శాపములకే రాజ్యములు పోయినచో భూపాలకులు వైరములు తమలోఁ దమకుఁ గలిగినప్పుడు చతురంగబలంబులతో దాడివెడలి యుద్ధసన్నద్ధులై పోవనేల? ఏనుఁగు లెందుకు? గుఱ్ఱము లెందుకు? విండ్లెందుకు? బాణము లెందుకు? యోధు లెందుకు? ఎవరిచేతనో శపింపఁజేయరాదా? ఏదో మంత్రము ప్రయోగించి చంపరాదా? ఈ శాపములలో నా కెంతమాత్రము విశ్వాసము లేదు. నా కేమియు భయము లేదు. నా జీవిత మెట్లుండవలయునో నా నొసటనే బ్రహ్మదేవుఁడు మూఁడు పంక్తుల వ్రాసియుంచినాఁడు. నేను రాజ్యభ్రష్టుఁడ నగుదునేని విధియోగమున నగుదును గాని భీమకవి శాపమునఁ గాదు. నన్నాశ్రయించి నాదయ సంపాదించి నాలుగువరా లడుగుకొని పోఁదలంచిన యాకవిభిక్షుకుఁడు కోపావేశమునఁ బలికినదంతయు సత్యమగునా? పెట్టినం బెండ్లి పెట్టకున్న శ్రాద్ధమా?"

"రాజేంద్రా! అట్లు శాపము తృణీకరింపకుఁడు. వాక్సిద్ధిగల మహనీయుని మాటలు విధియోగములట్లు జరిగితీరును. మీరు సకల పురాణములుఁ జదివినవారే గదా! ఇంద్రద్యుమ్న మహారాజు బ్రాహ్మణశాపమున నూసరవెల్లి యయ్యెను సప్తమహర్షుల శాపమున నహుషుండు కొండచిలువ యయ్యెను గౌతముని యాగ్రహమునకుం గుఱియై యింద్రుఁడు సహస్రాక్షుఁ డయ్యెను. శుక్రుని పేరలుకచే యయాతి యకాలవృద్ధుఁ డయ్యెను. ఇట్టి యుదాహరణములు మన

"ఆగ్రహము మహాత్ముని చే నేమి చేయింపదు. నిశ్చయముగా నతఁడు శాపమే యిచ్చెను. కోపము శాపమునకుఁ దల్లి గదా."

"ఎట్టి ఘోరశాప మైనను సరే నేను వినఁగోరుచున్నాను. ప్రియవచనములు విని యప్రియవచనములు వినక తప్పునా? చల్లగాలి యెట్లు సేవ్యమో, వెచ్చని గాడ్పు కూడ నట్లే సేవ్యము."

"మహారాజా, అటులైనఁ జిత్తగింపుఁడు. అది పద్యరూపమున నున్నది. ఈశ్వరానుగ్రహముచే నే నేకసంథగ్రాహి నగుటచే నా మహాకవి చదువగానే నాకు బట్టు పడినది.

ఉ॥ వేములవాడ భీమకవి వేగము చూచి కళింగగంగు తా
సామము మాని కోపమున సందడి దీఱిన రమ్ము పొమ్మనెన్
మోమును జూడ దోష మిఁక ముప్పది రెండు దినంబు లావలన్
జామున కర్ధమం దతని సంపద శత్రులఁ జేరు గావుతన్.

అని యాతఁడు మనస్సులో నున్న కోపము నీవిధముగా నక్షరరూపమున వెళ్ళఁబుచ్చి లేచి పురము విడిచి వెళ్ళిపోయెను."

"శాస్త్రిగారూ! వేఁడినీళ్ళ కిండ్లు కాలవు. సంగీతమునకు జంతకాయలు రాలవు. తాటియాకుల చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు. శాపములచే నదృష్టములు మాఱవు. ఈశాపము దలంచి మీరు భయపడుచున్నారా యేమి?"

"మహారాజా! నా కిటువంటి శాపములయందు నమ్మిక గలదు. చిత్తగింపుఁడు.

చ॥ బిసరుహగర్భు వ్రాతయును విష్ణుని చక్రము వజ్రివజ్రమున్
దశరథసూను బాణమును ధర్మజు కోపము కాలదండమున్
మనశవుఁ బాము కాటును గుమారుని శక్తియు మౌని శాపమున్
బశుపతి కంటి మంటయును బండితవాక్యము రిత్త వోవునే.

అనువద్యము గలదు. అందు, చెప్పఁబడినట్లు పండిత వాక్యము రిత్తవోవని నానమ్మిక."

"శాస్త్రిగారూ! అన్నైన భీమకవి పెట్టిన మిళితోప్పుగా మన రాజ్యము పరాధీనమగునని మీయాభిప్రాయమా? శాపములకే రాజ్యములు పోయినపక్షమున భూపాలకులు వైరములు తమలోఁ దమకుఁ గలిగినప్పుడు చతురంగబలంబులతో దోడ్కొని యుద్ధసన్నద్ధులై పోవనేల? ఏనుఁగు లెందుకు? గుఱ్ఱము లెందుకు? విల్లెందుకు? బాణము లెందుకు? యోధు లెందుకు? ఎవరిచేతనో శపింపఁజేయరాదా? ఏదో మంత్రము ప్రయోగించి చంపరాదా? ఈశాపములలో నా కెంతమాత్రము విశ్వాసము లేదు. నా కేమియు భయము లేదు. నా జీవిత మెట్లుండవలయునో నా నొసటనే బ్రహ్మదేవుఁడు మూడు పంక్తుల వ్రాసియుంచినాఁడు. నేను రాజ్యభ్రష్టుఁడనగుదునేని విధియోగమున నగుదును గాని భీమకవిశాపమునఁ గాదు. నన్నాశ్రయించి నాదయ సంపాదించి నాలుగువరా లడుగుకొని పోఁదలంచిన యాకవిభిక్షుకుఁడు కోపావేశమునఁ బలికినదంతయు సత్యమగునా? పెట్టినం బెండ్లి పెట్టకున్న శ్రాద్ధమా?"

"రాజేంద్రా! అట్లు శాపము తృణీకరింపకుఁడు. వాక్శుద్ధిగల మహనీయుని మాటలు విధియోగములట్లు జరిగితీరును. మీరు సకల పురాణములుఁ జదివినవారే కదా! ఇంద్రద్యుమ్న మహారాజు బ్రాహ్మణశాపమున నూసరవెల్లి యయ్యెను. సప్తమహర్షుల శాపమున నహుషుండు కొండచిలువ యయ్యెను. గౌతముని యాగ్రహమునకుం గుఱియై యింద్రుఁడు సహస్రాక్షుఁ డయ్యెను. శుక్రుని పేరలుకచే యయాతి యకాలవృద్ధుఁ డయ్యెను. ఇట్టి యుదాహరణములు మన

గ్రంథములలో వ్రాయబడియున్నది. అందుచేత నాకు భయ మతిశయిల్లుచున్నది."

"శాస్త్రిగారూ! అవి [illegible] కేలు. సత్యదేవ [illegible] పూ [illegible] న్నానో పొట్టకూటికై బొం [illegible] రు. [illegible] క్తి [illegible] త్రి [illegible] ఈ పృ లపూంటి [illegible] నొక్క గ్రామాధికారిని [illegible] ధీశ్వరుండని, [illegible] ధారణీ చక్రధరుండని స్తుతి [illegible] చూచి [illegible] త్రి కల్పవృ క్షమని [illegible] భూలోకపుష్ప బాణుండని [illegible] త్తి జూచిన బెదరి పిక్కబలము జూపునట్టి [illegible] సాహసవిక్రమార్కుండని సంగ్రామధనంజయుండని [illegible] పిల్లికి బిచ్చము బెట్టని పరమలోభిని దానకర్ణుండని వినుతింతురు. ఇదియెల్ల డబ్బుకొఱకై చేతనేగదా! [illegible] కున్న దానరాధేయుని లోభిని జేతురు. మహాశూరుని [illegible] జేతురు. భూపాలుని గోపాలుని జేతురు. గొప్ప [illegible] ని [illegible] హీనుని జేయుదురు. ఈకవుల మాటలు లెక్కసేయుచుంటిమి మన మింక బ్రదుకజాలము."

"మహారాజా! ఈకవి వివయమునలో నట్లనరాదు ఇతం డట్లు ప్రతిమనుష్యుని స్తవము జేయుండు. ఇతం డద్భుతచరిత్రుండు, మహా మహిమాఢ్యుండు. ఇతని ప్రభావము మున్నెవరు కనినది గాదు; వినినదిగాదు. క్షణమాత్ర మవధరింపుండు! చెప్పెద.

గోదావరీ మండలమున దాక్షారామ మను పుణ్యక్షేత్రము గలదు. దక్షప్రజాపతి మున్నచ్చట యజ్ఞముచేసెనని చెప్పుదురు. అయూరికివగ్గఱ వేములవాడ యనునొకపల్లె గలదు. ఆపల్లెలో సోమ

న్నయను బ్రాహ్మణుడు సంతానహీనుఁడై మృతినొందెను. ఒక శివరాత్రినాఁడు పేరమ్మ వానితోఁ గూడి కొండ అంగనలు జాతరగామము లోని శ్రీమహేశ్వరస్వామివారి దర్శనము చేయఁబోయిరి. వారితోఁ గలసి పోయి బాల్యవైధవ్యమును బొందినదియు స్వామిదర్శనము జేసి యొంటిగ తలకొక కోరిక కోరఁగా తానును బరిహాసార్థముగా “స్వామీ! నాకు కుమారుఁడు పుట్టిన మొదల నీ పేరుపెట్టి పుట్టువెండ్రుకల దీక్షాసాధనము జేసెద నని మ్రొక్కుకొనెను. ఆపెకు లోకులు పరిహాసార్థముగా నన్నను శ్రీమహేశ్వరస్వామివారి యనుగ్రహమువలన నామె గర్భవతియయ్యెను. బంధువులు పరిహాసించిరి. అమ్మలక్కలు లాక్షేపించిరి. కులమువారు కులట యనిరి. శేషన్నను నామె వారిమాట సరకుసేయక నవమానంబులు మోసి కొడుకుం గనెను. కుమారుని సంధ్యగింజవేసి చంపలేక. లోకులను సడిసి పెంచుకొన్నాని కులహీనను కిక్కిరిసె. శ్రీశుదేవుని యనుగ్రహంబువలం బుట్టినవాఁడని నమ్మి వానికి శ్రీపన్న యను పేరు పెట్టి కష్టపడి యాయాగిపడుతులకు పద్యములు చెప్పి పాటలు చెప్పి యెట్లో బిడ్డను పెంచుకొనెను. పదిసంవత్సరములయినాడు వచ్చినతరువాత నాబాలకుఁడు తోడిబాలకులతో నాడుకొనఁబోవ వారాతని ‘ముండకొడుకు ముండకొడుకు’ కని యాక్షేపించిరి. అపవాదుల కతఁడు రోసము కొంది తనజన్మవృత్తాంతము తల్లినడిగి తెలిసికొని తాను శ్రీమహేశ్వరస్వామివారి తనయుఁడనని నమ్మి తత్క్షణమే జాతరగామ కరిగి సప్తగోదావరమున స్నానము జేసి సాయంకాలముదాఁక నుపవాసముండి, ప్రదోషకాలమున గుడి జొచ్చి లింగమును గౌఁగలించుకొని కన్నులు మూసి మహాదేవుని ధ్యానించెను. శ్రీమహేశ్వరస్వామి ప్రత్యక్షమై ‘నీకోరికయేమి’ మని యాని నడిగెను. “స్వామీ! నీవంటి మహాదేవుని కొడుకునై కులటాపుత్రుఁడ నని కులహీనుఁడనని లోకనిందఁ

బడఁజెల్లునా ? ఇది నీకే యప్రతిష్ఠగాదా ? నాకీయపనింద బోఁగొట్టి కులములో నన్నుఁ జేర్పుము. ఇదె నాకోరిక" యని వేఁడుకొనెను. భక్తవత్సలుఁ డగుపరమేశ్వరుఁడు వానిం గని కరంబు కనికరంబు దోఁప 'వత్సా ! నీవాడినమాట, పాడినపాట యగును. నీవు నేఁటి నుండి యఘటనఘటనా సమర్థుఁడ వగుదువు. నీనోట వెడలినమాట వేదాక్షరమగు' నని సెలవిచ్చి యంతర్హితుఁ డయ్యెను. నాఁటనుండి యతనికి వాక్సిద్ధి గలిగెను. ఆమఱునాఁడే స్వగ్రామమున నొక సమారాధనము కాఁగా నచ్చటికి బోలుఁడు భోజనమున కరిగెను. వీఁడు ముండకొడుకు పంక్తిబాహ్యుఁడు వీనిని రానీయఁగూడదని బ్రాహ్మణోత్తము లనిరి. అప్పుడు భీమకవి తలుపుసందులలోనుండి వడ్డించిన విస్తళ్లు జూచి 'అన్నము సున్నము కావలె పప్పులు కప్పలు కావలె' నని శపించెను. వెంటనే యాకులలోనియన్నము సున్నమయ్యెను. పప్పులు కప్పలై బెకబెకలాడుచు విస్తళ్లలో గంతులిడ నారంభించెను. అంతట భూసురులు బుద్ధి తెచ్చుకొని యదియెల్ల భీమకవి మహాత్మ్యమని గ్రహించి వానిం దోడ్కొనివచ్చి పంక్తిని భోజనముబెట్టి తరువాత బ్రాహ్మణకల్ప ప్రకారము వాని కుపనయనముచేసి కులములోఁ గలిపికొనిరి. తరువాత నతఁడు మంచిగురువులయొద్దఁజేరి వారిశుశ్రూష జేసి సంస్కృతాంధ్రములయందు సాటిలేని పాండిత్యము సంపాదించి కవితాసామ్రాజ్య పట్టాభిషిక్తుఁడై రాఘవపాండవీయమను రెండర్థముల కావ్యమును రచియించి ప్రఖ్యాతపురుషుఁడై యనేక రాజుల యాస్థానములకరిగి యనేకపండితులతో వాదించి వారి నోడించి భూపాలకులచేత నెన్నో బహుమానములు బడసెను."

"శాస్త్రిగారూ ! ఇంతేనా యీతిట్టుబోతుకవి ప్రభావము ! ఇంకను జెప్పవలసిన దేమైన సున్నదా ? ఇతఁడు దాక్షారామభీమేశ్వ

[illegible]

[illegible] స్నేహితులు వీరి కుందురు. స్వల్పవిషయముల కధిక ప్రాముఖ్యత నొసంగులోపము వీరియందు గలదు. వీరి నడవడి పరిశుద్ధమైనది. ప్రపంచవిషయము లన్నిటియందును జాగ్రత్తగా నుందురు. ఎక్కువ కలసిమెలసి యుండగల స్వభావము వీరియందు లేకున్నను, మిత్రసమావేశసమయముల వీరుండదగినవారే. వీరినిగూర్చి యితరుల కేమియును దెలియదు, వారివలననే తెలిసికొన్న ఒకరిద్దరు మిత్రులకు తక్క. కోపము తరచు రాదు. వచ్చిన మగుడదు. తమ కపకారమొనర్చిన వారి సహియించుకొనుచునే యుందురు. వీరి యభిప్రాయములను బలవంతముమీదను గాని సాధారణముగా మార్చుకొనరు. అట్లైనను ఆబలవంత మొనర్చినవారిపై గల గౌరవముచేతనే.

ఈ జాతకులు, స్వప్రయోజకత్వముచేతనే పైకి వచ్చెదరు. వీరు శాస్త్రములు, సాహిత్యము, నాటకము, వేదాంతము, మొదలగు వానియందు సక్తి కలిగి కృషి చేయుచుండువారు అయ్యుండవచ్చును. ఆ విషయములను గురించి అధికముగా మాటలాడగలరు. శాస్త్ర విషయములు, తొందర లేకుండగను చిక్కు లేకుండగను మాట్లాడుదురు. వీరు వ్యవసాయము, ఉద్యానకృషి మొదలగువానియందు యభిరామముగలిగియుందురు. కాని అనుభవపూర్వకముగ చేయుటకన్న శాస్త్రపఠనమందును, గ్రహించుటయందునే, కాలము గడుపుదురు. అధికముగా ధనసంపాదన వీరికి వీలుపడదు. శాస్త్రముల (Science) అనుసరించిన వృత్తులే, వీరుకోరుకొందురు. మిక్కిలి కష్టపడి ధనార్జన చేయవలెను. ఆకష్టముతో నార్జించినదైనను స్థిరముగ నుండదు. బంధువర్గీయులు వీరికి సంపాదనకు తోడ్పడరు. ముఖ్యముగ పితృవర్గమువారు. వారికి, వీరికి రాకపోకలు, కూడనుండవు. పెద్దసోదరుని మరణము వీరి నాగ్యవయస్సులో తటస్థపడును. వృత్తులును ఈ జాతకు లప్పటప్పట మార్చుకొందురు. సామాన్యముగ నీజాతకులు చాలపనులు తెలిసియున్నవారై యుందురు. ధనార్జననిమిత్తమై స్వగ్రామములను, స్వదేశములను, విడిచి పోగలరు. తఱచు గృహములను, మార్చుచుందురు. కొనుచు, అమ్ముచునుందురు. తుదకు రెండుగృహములు కలిగియుండుటయైనను లేదా, రెండుగ్రామములలో ఆస్తిని కలిగియుండుటయైనను సంభవించును. కుటుంబబాహుళ్యము లేకున్నను, నవరించుకొనుటలో చిక్కుపడుచుందురు. స్నేహితులు గొప్పవా రుందురుగాని అట్టివారిలోనో స్వవృత్తిలో నున్నవారిలోనో క్రూరమైనస్వభావులునూ, జన్మాంతము మరవు రాని అపకారమును వీరికి చేయువారు నుందురు. కారణము స్త్రీసంబంధముగా నుండవచ్చును.

ఈ జాతకులకు పసితనమందు మిక్కిలి తీవ్రమైన జబ్బు చేసి యుండును. వీరికి అకస్మాత్తుగా మరణము సంభవింపవచ్చును. వీరికి ప్రేవులకు సంబంధించినట్టివియు, మూత్రసంబంధమైనట్టివియు, అజీర్ణ సంబంధమైనట్టిదియు వ్యాధులు బాధనుకలిగించును. లగ్నముయొక్క మూడుభాగములలో రెండు, మూడుభాగములే అధికశుభము నొసంగునవి. అనగా పైన చెప్పబడిన అంశములలో శుభకరమైనట్టివి. రెండు మూడుభాగములలో జన్మించిన వారికి కెక్కువగా పట్టును. అశుభకరములు మొదటిభాగములో జన్మించిన వారికి కల్గును.

తులాలగ్న జాతకులు

ఈ లగ్నజాతకులు పొడవై సమమైన లావుగల్గిన దేహమును, సుందరమైన అవయవసౌష్ఠవమును గలిగియుందురు. పరిశుభ్రమగు శరీరకాంతియు, నల్లనై, భావప్రకాశమగు నేత్రములును, చక్కనివండ్ల వరుసయు వీరియందమును వృద్ధిచేయును. బుగ్గలపైనను, గడ్డముక్రిందను సొట్టలుపడును. శిరోజములంత నల్లగానుండవు మధ్యపాపిడి తీసుకొనునలవాటీ జాతకులకు గలదు. మిగులస్ఫురద్రూపులు, ఈ లగ్న జాతకులలో (ముఖ్యముగ స్త్రీలైనయెడల) నుందురు. కుంభలగ్నములో పురుషులలో సౌందర్యవంతు లుందురు. తులాలగ్నజాతకుల నడకలోసైతము నొకవిధమగు అందము కన్పించును. ఈజాతకులు, సరళస్వభావులు, కోమలహృదయులు, దయాంతఃకరణులు. సత్ప్రవర్తన గలవారు. నిష్పక్షపాతులు. శాంతి, ఐకమత్యము, న్యాయము వీరికి

కావలసినవిషయములు, చక్కగ నొంటరిగ సాధించెదరు. మిత్ర సహాయమును కోరుచుండరు. ఏ పరిస్థితినైనను ... ఉత్తేజితులైదే కాలక్షేపము చేయలేరు. కొన్ని సమయములలో కుటుంబ ... త్సాహవంతులుగను ఉన్నప్పుడు వేళలందు త్యాగశీలురు విచారవంతులుగను కన్పట్టుదురు. తీవ్రమైన కామ క్రోధములు ... ను. సత్కార్యము ... ను కొన్నటప్పుడు ... వీరికి ... చక్కమైజనుగునో చూచి మనసి విడిచిపెట్టి చూచుచుందురు.

ఏ విద్యనైనను త్వరలో ఈ జాతకులు నేర్చుకొనగలరు. కాలక్షేపార్థమై యే దేని కళాశాస్త్రాభ్యసించుటయు, అట్టిదానియందు సంపూర్ణజ్ఞానము సంపాదించుటయు, ఒకప్పుడు దట్టిదానిని విడిచి నూతనముగ మరొక ఉద్యమమును ప్రారంభించుటయు వీరికి సహజము. అలంకరణవుపనులలోను నిర్మాణవుపనులలోను వీరు చాకచక్యము నగపర్చుదురు. సముద్రతీరములకు సంబంధించునట్టియు, నౌకాయానసంబంధమైనట్టియు ఉద్యోగములున్నా, ద్రవపదార్థములట్టివస్తువుల వ్యాపారములున్నా, వీరికి లాభదాయకములు. ఈ లగ్నజాతకులలో, సారావర్తకులు, ఔషధములమ్మువారు, వైద్యులు నావికులును ఉందురు. జలసాంగత్యము గల్గిన కార్యములు వీరి కనుకూలించును. వ్యాపారములో భాగస్వామి చనిపోవుటవలన అధికనష్టము వీరికి సంభవించును. వీరికి తోడబుట్టినవారిసంఖ్య హెచ్చు. ఈ జాతకులు సామాన్యముగ బాహుళ్యమైన కుటుంబములో నొకరై యుందురు. ఈ జాతకుల తండ్రి వీరి కన్నివిధముల అవరోధములను కల్గించును. మరియును తండ్రి ఉన్నతస్థితిలో నుండి పడినవాడై యుండును. ఈ జాతకులలో కొందరికి చిన్నతనమందే తండ్రిచనిపోవుటయు కూడ కూడును.

ఈ లగ్న జాతకులు స్వయముగానో తెలివిహీనుల అనుబంధము వలననో, స్త్రీ ద్వారా హానిని పొందుటచేతనో, లేక వీరే చెడ్డపనులు చేసినో, ఉద్యోగము లేక పోవుట మాత్రము కాదు. కాని జన్మించిన నాటి అతృప్తములు హెచ్చు. ఈ జాతకులు వృద్ధవయస్సులో సహాయకులుగా, ముఖ్యముగా ఈ జాతకులకునూ, భార్యకును ఎడబాటు అధికముగా కల్గుచుండును. భార్యాభర్తలిరువురిలో ఒకరు మిక్కిలి ధనవంతుల కుటుంబమునుండి వచ్చియుందురు. ఈ జాతకులకు స్త్రీ ధనము, వారసత్వపు సొత్తు లభ్యమగును. జీవితకాలములో మధ్య వీరి స్థితిగతులకు విపరీతావస్థ గల్గును. తల్లి యింటివారు ముఖ్యకారణము. అంత్యకాలమందే వీరు ప్రఖ్యాతిని, ధనమును సంపాదించగల్గుదురు. లోకములో గల వివిధ సాహసకార్యములలో వీరికి జోక్యముండును. ఉద్యోగమునందు విదేశ సంబంధములు గల ఉద్యోగములును దూరదేశములకు పోవుటయు. సముద్రములో ప్రయాణము చేయుటయు వీరికి కల్గును. కాని వీరికి స్వగ్రామ, స్వదేశ ములయందే అభివృద్ధి కల్గును. ఆకస్మికముగ మిత్రులు వీరికి కల్గుచుందురు. వారిలో కొందరికి వీరు అనుకొనకుండగనే అవకార మొనర్చెదరు. వీరు వివాహవిషయములో మిక్కిలిగా నాలోచింతురు. తన సంతతము భార్యసలహా ననుసరించియే పనులు చేయుచుందురు. వీరికి సామాన్యముగ, దుష్టరక్తనాళములకు, కార్జమునకు, మూత్రపిండములకు సంబంధించిన వ్యాధులు జనించును. పాదములకు చెమట పోయుట వీరి కుండును. (లగ్నమును మూడుసమ భాగములుగా చేయ నందు మూడవభాగములో జన్మించుట శుభము.)

వృశ్చికలగ్నజాతకులు

వృశ్చికలగ్నజాతకులు, దృఢమైన గట్టిదైన శరీరముగలవారు. వీరెక్కువపొడవుగ నుండరు. దేహమందంతటను రోమము లుండును. శిరోజములు మిక్కిలి నలుపుగ నుండి, ఉంగరముల జుట్టుకొనును. బాగుగ కణతలవరకు పెరుగును. కనుబొమలు చక్కనిఆకారముగలవై ముఖముపైన ఏర్పాటుగ గన్పించును. తీక్ష్ణమైన దృక్కులునూ ఇంద్రియముల తీరునూ వీరికిగల చురుకుదనమును సూచించుచుండును. పాదములయందుగాని, క్రిందికాళ్లదిగువభాగమందుగాని వీరికి కొంచె మవకర ముండును. ఈ జాతకులు మిక్కిలిధైర్యసాహసములు గలవారు. తరచు వాగ్వాదములకు, వివాదములకు సిద్ధపడుచుందురు. ఇతరుల నాక్షేపణము చేయుట దోషము లెంచుట, విమర్శించుట, ఎత్తిపొడుచుట పై వారికి నొప్పికల్గునట్లు సంభాషించుట వీరిస్వభావము. వీరు మిక్కిలిపట్టుదల గలవారు. తుదివరకు పోట్లాడుదురు. ఒకకార్యమొనర్చుటయు, తిరిగి తమరే దానిని పాడుచేయుటయు వీరికి సహజము. ఈ జాతకులకు ప్రకృతిరహస్యము నెఱుంగవలెననుకోరిక యుండు. అందుచే నేవిషయమునైనను నాంతర్యములో పరిశీలించి పరీక్షించెదరు. మంత్రతంత్రములు మొదలగు గూఢశాస్త్రములను పరిశోధించువారు, రసాయనశాస్త్రజ్ఞులు, సంశయాత్మకవేదాంతులు, పత్తేదారులు (Detectives) ఈ లగ్నజాతకులలో నుందురు.

ఈ జాతకులు అత్యధికమైన బుద్ధిసూక్ష్మత, మనోనిశ్చయముగల వారు. అనంతమైన కల్పనాశక్తి, సమయస్ఫూర్తి గలవారు. ప్రేమయైనను, క్రోధమయినను వీరి కతిగాఢము. వీరు సహజముగ ఇతరుల ముఖముమీదనే తోచినంత మాటలాడు స్వభావము గలవారు. మానసికమైన గర్వము వీరికి గలదు. నూతనవ్యక్తులకు, పరిచయములకు వీరు వెంటనేకలిసి మాట్లాడుటకు చనవు నీయరు. మరియు భయమును గొల్పుదురు. ఎదుటివారి అభిప్రాయములకు వ్యతిరేకభావమునే సూచింపుచుందురు. ఈ లగ్నజాతకులకు ఉన్నతస్థితికి రావలెనను ఆశయము విపరీతము. మధ్యవయస్సు వచ్చువరకు వీరే కార్యము తలపెట్టినను భంగములు, నష్టములు కలుగుచుండును. కౌమారావస్థయందే వీరి కదృష్టమువట్టును. అదియే మంచికాలము. ఇతరదేశములలోనే వీరు ధనము విరివిగా గడింపగల్గుదురు. వైవాహికబంధుజనము వల్లను వీరికి ధనలాభముగల్గును. మరియు నొకదానికొకటి సంబంధములేని రెండువృత్తులవలనగాని, వ్యాపారములవలనగాని వీరు ధనార్జన చేయుదురు. వీరికి చిన్నతనమందు కల్గెడుకష్టములు, ధననష్టములే క్రమముగా వీరికి మంచియనుభవమును కలుగజేసి తుదకు మంచిస్థితికి వీరిని దెచ్చును.

తోడబుట్టినవారు పెక్కుమంది ఉండరు. ఉన్నను, వీరిచిన్నతనమందును, పెద్దతనమందునుగూడ చనిపోవుట సంభవించును. ఈ జాతకులకు తండ్రికి అభిప్రాయభేద ముండదు. వీరికి సంతాన మధికముగ నుండును (వారికి వివాహములు చిన్నతనముననే జరగును.) ఈ జాతకులకు, భార్య చిరకాలము వ్యాధిగ్రస్థురాలై యుండుట తటస్థించును. వీరిప్రాణస్నేహితుడొకడు వీరి ముప్పదవసంవత్సరములో మర

ణించుటచే వీరు శోకము పొందుదురు. సుమారు వీరి [illegible] ఐదవ ఏట వీరు [illegible] స్త్రీ కాముకులై [illegible]. అనేక [illegible] మునకు అంతరాయము కల్గుట [illegible] వీరి [illegible] వీరికి తమనే [illegible] కొంతవిధ ముగు సమానముగా [illegible] వ్యాధులు, దమంటు కల్పించుకొన్న [illegible] వ్యాధి ఆ యాసము, [illegible] మరి యును, జ్వరములు, తలనొప్పి, అగ్ని [illegible] ప్రమాదములు, మూలవ్యాధి, అండ [illegible] గర్భ [illegible] వ్యాధులు, శిరస్సుపై దెబ్బలు తగులుట, ఈ లగ్నజాతకులకు సాధారణము. (లగ్న ముయొక్క మూడు భాగములలోను మధ్య భాగము శుభమైనది.)



గీ. పిదుకఁగా గొల్లవాఁడు గవెలలు దెచ్చి
స్తంభమునకుఁ గట్టిన యట్టుఁద్రాళ్లు విప్పి
వానిచే నిడ్కి కేవుల గరువనిచ్చుచుఁ
బిస్మృటను వానిఁగట్టుచు కేతుకేట ౧౮

కం. ఆవుల ముందటి శ్రాక్రికిఁ
ప్రోవులుగా వట్టిగడ్డి పొందుపుగ నిక్షెప్పిఁ
జావడి గొండ్లెంబడి తన
దేవర సెలవడిగి గృహము తిన్నగఁ జేరున్. ౧౯

ఉ. ముంతెడు వేఁడినీళ్లుపయిఁ బోసికొ సుద్దు కటిం ధరించి వి
శ్రాంతి రొయింత తీసికొని సావడ నెవ్వరొ యూసులాడుచున్
జెంతను గూరుచున్న తన చెల్లెలి ... నా
వంతయు వంతలేక ... చు ... ౨౦

గీ. పురుగు పుట్రయును బెదురులేక చీఁ...
నొక్క ప్రొద్దువేళఁ జక్కవచ్చి
దూడదుడికి చూచి దొడ్డిగడ్డిని జూచి
యింటికేగుచుండు నొంటినిశల. ౨౧

గీ. రెండు మూడేండ్లు గడచె నీరీతి రెడ్డి
వయసు హెచ్చుచునుండెను; వత్సరమున
కింక నొకరెండు బస్తాలు హెచ్చుజీత
మీయనొప్పిరి ఖామందు లిట్టులుండ. ౨౨

చ. అనుజుఁడుఁ గూడ నింకొకరియండను జేరెను బుత్రుఁ దీగతిన్
గొనకొని తెచ్చుజీతములఁ గూఁతురు పేరమకున్ వివాహమున్
బొనరిచి యత్తవారిగృహమున్ దగఁ జేరిచి తల్లిదండ్రియున్
దినములు పుచ్చుచుండి రతితృప్తిని వృద్ధుల కేమి కావలెన్. ౨౩

మ. పసులన్ గాసఁగ నేను వాసరమునం గాదంబు తాఁ బెట్టునో
పసికొట్టంబున గడ్డి నాఁడు మొకలన్ [illegible] కన్యమున్
బినజాబుల్ జంజాటంబు [illegible] [illegible]
పసులున్ వృద్ధిఁ జెందె [illegible] గూరిచెన్. ౨౪

కం. ఖామందు లెవ్వ రేనియుఁ
దామొందుల కేని సాలదరి కేగనో
నేమేమో పసివిషయమె
ప్రేమంబునఁ జెప్పుచుండు రెడ్డి సతంబున్. ౨౫

ఉ. తాఁవులు పోట్లు బున్నలును దిన్న లెఱుంగ దొకప్డు దేసయున్
బావము చాలసాను పసిబాలురు పిండిన నేమిసేయ దీ
బాపనబొల్లి యూ వెపుడు బందము లేకయె పాల నిచ్చుచున్
తేపును మాపు నిచ్చును కసీవము నాలుగునైదు శేర్లనన్. ౨౬

శా. పెల్లావుం గఱె దెవ్వ డీఁగలతో వేవిం దగం బెట్టునో
పుల్లా వెవ్వాడు వచ్చునో తలపికిన్ బొర్లాడియున్ బండి యె
న్నాళ్ళీనాఁటికి నయ్యెనో కలిపి యెన్నాళ్ళా [illegible]నో కాడికిన్
కొల్లేర్గోలినగిత్త నిన్న [illegible] గొంచంబునం దప్పకే. ౨౭

శా. ఉండీనంతకుఁ బోయి పెద్దదొర లోద్దోయియా యెదో యున్న దం
టూండంగానె దళారి రాజుకడ మీ రోనాడు యొంభై వయిన్
రెండో మూడో పడేసి తీసికొనినారే చప్పి నన్నయ్యగా
రండీ చాల పెశెస్తమైన దనచున్ ప్రస్తావమున్ జేసెనున్. ౨౮

కం. ఏగం జేతీర్థములకు
నేగఁడు పొరుగూళ్ళ కెవ్వ డెవ్వరితోఁ దా
నేగవ్వాటకు నేగఁడు
నాగా యొకటైన లేక నౌకరి నేయున్. ౨౯

కం. పుట్టీపుట్టకమున్నే
చుట్టల కలఁ బాటుపడెను సూద్రప్రజాలం
బుట్టియు నెప్పుడు నోరన్
బట్టి యెఱుంగం డితండు పాడుపోగాకన్. ౩౦

కం. కావరితనమున నే కా
దేవనియమం దైన చూపు సీతఁకు తెలివిన్
గోపము తే దోపిక కఁ
దేపుణ్యము జేసినారొ యీూశినిజనకుల్. ౩౧

ఉ. తెల్లనినామనుద్దనిను తిన్నఁ తిన్నగ బొట్టు గోడఁన్
వెల్లలు జేగురు ప్రలుపు వేయును గల్గులు పూడ్చు చాటిచే
దుల్లిపభిత్తి మొత్తును గ [illegible] నేర్పున పల్లు వపుఁ దా
[illegible] దుశౌన్. ౩౨

సీ. ఎట్టివంకరరేకి పుట్టగోడలు కట్టఁ
నా దిని పీని ర మ్మనగవలయు
గురియుకుండఁగఁ జూరుకుట్టుటయుందును
మునుమున్న పీనిఁ బేర్కొనఁగవలయు
నడ్డివంగకయుండ గడ్డిమేటులు వేయ
తొలుత సీతనిపేరు వలుకవలయు
గోరెచ్చకుండఁగా గోడపై మదురిడన్
మొదటను పీనిపే ర్పుడువవలయు

గీ. నెండకాలాన నీరంబు లింకినట్టి
చెరువులను నండ లూడని చెలమ త్రవ్వ
నితని పేరెత్తి యన్యుని నెన్నవలయు
నిదియ దనసేల సెటిఁ జేయు నెల్లపనులు. 33

ఉ. తమ్ము [illegible] నా [illegible] నాశని చేసిచేసి [illegible]
పిమ్మట పొంతసేద్య [illegible] బెట్టి [illegible] గొంటి యొక్కయెద్దు తే
త్రొక్క మెప్ప [illegible] గొ [illegible] కాలికిఁ దీసి రెడ్డిపా
యమున్నన మం [illegible] యుం [illegible] జని నేఁ వాకిటన్ ౩౪

గీ. గ్రామము [illegible] మగు [illegible] దూరంబు మిగులఁ
జేరువయ్యెఁ గాని [illegible] సికిలింప
చొచ్చు బాడవయ్యె [illegible]
మైనవా [illegible] తృప్తికి. ౩౫

సీ. మళ్లు బాగొనరించి [illegible]
విదజల్లు నేర్పున విత్తనములు
పోతునాగళ్లచేఁ బొలము బాగుగ దున్ని
యూరికి ముందుగా నూడ్చుఁ బొలము
కందులు మినుములు గట్లను బోడిపించుఁ [illegible]
పెంచు దిమ్మలమీఁద బెండ బీర
కడుశ్రద్ధ పైనుండి కలుపు దీయించును
నేటించు బొటుకు లేమేసి యున్న
గట్లు కంతలను జాగ్రత్తఁ బల్మఱుఁ జూచు
నీరొట్టు గొట్టును నిపుణమతిని ౩౬

గీ. కోతఁ గోయించుఁ బనగట్టుఁ గుప్పవెట్టు
ధారకు నెత్తిఁగించి నుఱుపిడి తూరఁగఁ జేయుఁ
గైలు చేయించు నంగోరు తోలునతని
కింటికిని దెచ్చు తనభాగ మితనిభ్రాత. ౩౭

కం. ఆతనివ్యవసాయంబును
నీతనిపాలేరుతనము నిమ్ముగ సాగన్
జేతికి నోటికిఁ గొఱ లే
కాతండ్రికి జరుగుచుండె హాయిగఁ బొద్దుల్. ౩౮

ఉ. పట్టెడ యాయుర్భావమున బంగరుపుస్తె గొలుచు బొట్టెకున్
పెట్టుఁ డటంచు ... జ్యోతిష విద్యులు ... విని గోరనా
మట్టున నంద ఱోర్చి రది ... టంచును బంత గడ్డినిన్
గట్టెను దాళి కన్నియకుఁ ... తమున్ సుముహూర్తమునగడన్.
గీ. పెండ్లి కాఁతుల డ పెద్దయ్యలవారును
నెలమి వెంటరాఁగ నిల్లు చేరి
పప్పుగూడు పెట్టి పదినాళ్లు రాజయ్య
బంధుగులను బిల్ల బంపివేసె. ౪౪
గీ. వడలె పెండ్లిబెంగ వండలుమూటితో
నుంత సొంతపొమ్ము కొంతయున్న
సోదరుండుఁ దాను జొచ్చి రెవ్వటియట్ల
యెవరిపనుల వార లేండ్లుగడచె. ౪౫
కం. మఱచితి మఱియొక డీతఁడు
వెఱికుక్కయుఁ జిచ్చినక్క విషధర మెలుకల్
కఱచినమనుజులకును నే
ర్పరియై పసరులను బోసి ప్రాణములనిల్పున్. ౪౬
ఉ. దూరపుటూళ్ల నుండియును దొందడిగా బ్రజ వచ్చుచుండు మా
యూరికి రెడ్డిచెంగటి కహో కడుదొడ్డది మందటంచు న
వ్వారికిఁ బోసి యేపసరొ వ్యాధిఁ దొలంచి యుతండు పైనయున్
గోరక పంపుచుండుఁ దనకున్ గలదానను దృప్తి నొందుచున్. ౪౭
మ. అపురూపంబుగ నర్ధరాత్రమును మధ్యాహ్నంబు సంతాపమూ
తపమంచున్ శీతబాధయనుచున్ దాళుండు మీ రంచుఁదా
నెపుడున్ జెప్పక మందుమాకు లిడగా నేగున్ సవేగంబు న
త్కృప నీతండు స్వకార్య సంఘటనమున్ గించిత్తు యోచింపకే !

ఉ. అచ్చుమ గంగిసెట్టికడ నప్పుడు రాజుకు రెడ్డిపెండ్లికై
తెచ్చినయట్టి [illegible] దీఅగలేను వస్త్రాలు [illegible]
నిచ్చి [illegible] దాచియు యా
బ [illegible] చౌషము [illegible]లెన్ ౪౯

గీ. గేద [illegible] ఘృతము [illegible]
మమ్మి [illegible]
యున్న [illegible] యున్న చేసి
యట్లు [illegible] దలంచు గారమ్మ పలికె. ౫౦

చ. కొడుకు [illegible] ముఖ్యులు [illegible] సంప్రతించి వెం
బడి [illegible] పట్టుక వచ్చి [illegible]ములే
[illegible] పోయి [illegible] మొ[illegible] యున్నవడ్డ న
వ్వడి [illegible] తెచ్చి [illegible] ౫౧

ఉ. వేసట జెంద కెల్లపుడు [illegible]డన లేని [illegible]
గ్రాసము సేకరించుటను రాజయు, గారమ నేతిపజ్జిగల్
తీసికపోయి యమ్ముటను దీవ్రముగాఁ బనిసల్పి యత్నముల్
జేసిరి యప్పు సర్వమును జెచ్చెరఁ జేయఁగఁ దీరుమానమున్ ౫౨

ఉ. ముద్దులచేతిరాట్నమున ముద్దియ లెంతయుఁ బాట పాడుచున్
దద్దయుశ్రద్ధతో వడుకు దారమునన్ మనసాలెవాండ్రు తా
మొద్దిక గోతిమగ్గముల నొయ్యన నేసి తయారు చేయు నా
ఖద్దరు కట్టు డంచు చవుకు గట్టిప్రచారము దేశమంతటన్. ౫౩

గీ. సాగుచుండుట ధనికులు చాలమంది
యేకులను దెచ్చి కూలికి నింటనింట
నిచ్చి వడికించి నూలు తీయించుచుండి
రవుడు గారమ్మ యది మంచి దంచు నెంచి. ౫౪

గీ. తెచ్చి కొన్ని దోసలు కాని తీసి కొట్టు
కరిగినప్పుడెల్ల వడకుచు కప్పికొంచు
నూలు తీసి సంపాదించి [illegible]
కూడఁబెట్టంగఁ గలిగిన [illegible]. ౫౫

గీ. అమ్మకమ్మున గడించు [illegible]
నూలు నమ్మకేగ వచ్చిన [illegible]
కలిపి మొట్టులో [illegible]
నప్పు తీరిచివైచి [illegible]. ౫౬

గీ. పెద్దపులినోటఁ బడియు తప్పించుకొనుచు
మేకవలె బ్రతుకుచునుంటి [illegible]
గడపుచుండిరి దినములు గట్టకడకు
నప్పులేనట్టిబ్రతు కెంతో హాయి గాదె. ౫౭

సీ. తేళులపుట్టలో వ్రేళులం బెట్టుట
యమ్ములపాన్పుపై నర్తమిలుట
యగ్నికుండంబులో నంఘ్రులఁ జాచుట
పాముఫణంబుపైఁ [illegible]
క్రూరమృగంబులగుహలోన దూరుట
చీమలపుట్టపైఁ జేయి వేత
సుడిగుండమునయందుఁ జూచుచు నుఱుకుట
కొఱవితో నెత్తిని గోకికొనుట

గీ. పెద్దపులినోటిలోఁ దల పెట్టుకొంట
కత్తిమొనమీద నిలుచుట గాదె తలఁప
నప్పు గొనితెచ్చుట యసంగ నవనిలోన
వైరి కే నక్కటా! తదవస్థ వలదు. ౫౮

వాసు—(స్వ) నిజమే. [illegible] జరుగును. ఇప్పట్లో స్త్రీలే [illegible] లూ చ[illegible] (పైకి) అలాగా? [illegible] దవచ్చావు?

సేవ—[illegible] చెప్పడానికి [illegible] తెచ్చానండి.

వాసు—(స్వ) [illegible] లో పేర్లుచెప్తా నా? (పైకి [illegible]) ఇదన్నమాటకో [illegible] ఎవరికీ తెలియనివ్వనులే. భయంలేదు.

సేవ—చిత్తము. భేతాళ భైరవమూర్తిగారు వాసుదేవరావుగారి భార్యకిమ్మని చీటియిచ్చారండి.

వాసు—(స్వ) భైరవమూర్తి ఉత్తరం వ్రాసేటంత చనువు చేసుకొన్నాడా! ఔరా! (పైకి) దానికోసమే చూస్తున్నాను. జరుగురుగా [illegible] జవాబుకోసం ఎదురు చూస్తున్నాము. నేనే వాసుదేవరావుని. ఏదీ చీటి? నాకిచ్చి, నీవుపో.

సేవ—మీభార్యగారికే ఇమ్మని మరీ మరీ చెప్పినారండీ, మీకెలా గివ్వనండి?

వాసు—(రెండురూపాయలిచ్చి) నీవు వట్టి వెర్రివాడిలాగున్నావు. మాలో ఎవరైతేనేమి? నా భార్యకిచ్చినాననే చెప్పు. నేనామె కివ్వనూ?

సేవ—(స్వ) ఈ మాటా నిజమే. మధ్య నాకిందొరికేది మానుకొంటానా? (పైకి) అయ్యగారూ! ఈ సంగతి రహస్యంగా మాత్రముంచండి, ఇదిగో చీటి—మరి నాకు సెలవా?

వాసు—మా ఆవిడరాగానే ఆమెకిచ్చేస్తానులే. ఆవిడకే ఇచ్చానని చెప్పు.

సీవ—చిత్తము. (పోవును)

నాను—భైరవమూర్తి నాభార్య [illegible] [illegible] [illegible] నికీ నాభార్యగుడా [illegible] [illegible] ? [illegible] నేదో [illegible] [illegible] తే కుంటే, పేరు చెప్పినప్పుడు [illegible] [illegible] నాభా ర్య కులట అయినది. [illegible] [illegible] [illegible] [illegible] లాంటి గొప్పమిప్పాలే వస్తవి ఉత్తరప్రత్యుత్తరాలు [illegible] [illegible] స్వేచ్ఛ గా జరుపుకొని [illegible] [illegible] (చీటి [illegible] [illegible]) "మీచీటి అందింది, [illegible] [illegible] [illegible] పంపించినాను, నెల రోజులవరకూ [illegible]; [illegible] [illegible] [illegible] [illegible] కెట్టి సంకోచము [illegible] [illegible]. కృష్ణవేణి అతివిశ్వాసనీయ దాసి, దానిమూలాన మీ దంపతులకు సనోయసికితము కలగడము అసంగతము. తక్కినవిషయములు మీరు సులభముగా గ్రహించ గలరు, కావున ఇంతకుమించి వివరించడము అనవసరము." [illegible]! అన్ని విషయములు స్పష్టముగా విడబడ్డాయి. భైరవ [illegible] మా ఆవిడకూ ఉత్తరప్రత్యుత్తరాలు [illegible] [illegible] [illegible] న్నవి. వీళ్లిద్దరికీ స్వేచ్ఛకలగడానికే ఆతడు [illegible] [illegible] పంపివేసినాడు, నెల్లాళ్ళూ యథేచ్ఛముగా ప్రవర్తించవచ్చును కృష్ణవేణి నమ్మకమైన దాసికదా ? అన్ని ఏర్పాటులూ చెయగలదు, గుట్టుగానే వ్యవహరిస్తారు. ఇక మా ఆవిడ ముస్తాబై ఈశ్వరాలయము పేరుచెప్పి భైరవాలయము చేరి తనయిష్టదైవమును అను దినమూ అర్చిస్తుంది...ఇప్పుడు నేను చేయవలసినదేమి ?...భైరవ మూర్తిని కలుసుకొందునా ?...ఏమిలాభము ?...నిదర్శనాలు రెండు చేత చిక్కినవికదా? 1. ఫోటో—2. చీటి—కొంచెమీనాపికి పట్టితే ఇంకా కొన్నిదొరకవచ్చును.. కృష్ణవేణిని లొంగదీసుకొం

తే నా కా[illegible] సిద్ధించినట్లు. [illegible] తక్షణమిచ్చి దాన్ని [illegible] తె[illegible]. గంగులూ! ఇలారా! ([illegible]) [illegible] మైన సేవకుడనని బడాయి [illegible] చ్చింది ఏమంటావు?

గంగ— [illegible] పరీక్షించి చూడండి.

వాసు— [illegible] వస్తూ [illegible], కృష్ణవేణి అనేదాసి, [illegible] ఎరుగుదువా?

గంగ—చిత్తం, ఎరుగుదును.

వాసు—నీవు రహస్యముగా దానింటికిపోయి నేటిసాయంత్రం చీకటి పడగానే ఎవరికీ తెలియకుండా మా బంగళాచుట్టూ ఉన్న మా మిద్దెతోట[illegible] ఒక [illegible] నన్ను కలుసుకోమని చెప్పు. అతిరహస్యం సుమా. పిట్టకైనా తెలియరాదు.

గంగ—చిత్తము. అలాగే చెప్తాను.

వాసు—మా ఆవిడ కీవిషయము తాత్రిగా తెలియకూడదు. కృష్ణవేణి ఇక్కడికి వచ్చినట్లు ఎవరికీ అనుమానమైనా కలుగరాదు. దానితో నేను జరుగురుగా ఒక ముఖ్యవిషయముగురించి మాట్లాడవలెను. ఆ గాలి నా భార్యనైనని సోకిందంటే ప్రమాదమువచ్చి [illegible] షమిస్తుంది. ఒంటినిండా ముసుగు వేసుకొని ఎవరి [illegible] పడకుండారమ్మను. ఈమాట మరచిపోకు, జాగ్రత్తసుమా!

గంగ—ముసుగంటే ఎవరైనా అనుమానిస్తారేమో?

వాసు—కాదు కాదు, ముసుగుండాలి. చీకటిలో దాన్నెవరు గుర్తుపట్టగలరు? నేనుచెప్పినట్లుచేద్దూ, తప్పకుండా నీకులాభం ఉంటుంది.

గంగ—మీ చిత్తముచొప్పునే చేస్తాను. (పోవును)

నాను— ఈ ఒక్కనా తక్కువ ... ఊరిలో తలెత్తుకొని తిరుగకపోయిండేలాగు ... అవమానించి ... నీకు ... చేసినావు ... ఇంకోసారి ఊరంతా తిరిగిస్తా, ... నాడా ... నమే లేకుంటే ఊసుపోతుంది. (పోవును)

రెండవ రంగము రస్తా

శంకరరావు, సీతాపతి ప్రవేశము.

సీతా—మిత్రమా, నీవనుకొన్నట్లే అంతా జరిగిందే, ఇంకా నీ ముఖ మెందుకు చిన్నబోయినట్లుంది ? సౌగసైన వల్లి లభించింది, ఇంకేమి కొరత ? నీ వెంతో ఉత్సాహముతో నుండవలసిన సమయము ! ఎంత భాగ్యం !

శంక—(స్వ) వల్లిలభించింది కాని అది విషవల్లి అయింది.

సీతా—మాటాడ వేం ? లోపలనంతసిన్నూ పైకి దైన్యము నటిస్తున్నావు. నీ ఆనందము నాకు కూడా కలిగిస్తే అది ద్విగుణిస్తుందని ఎరుగవు. నిజము చెప్పు.

శంక—నేను సంతసించినప్పుడు నీకెప్పుడైనా తెలుపకుండా ఉన్నానా?

సీతా—నిజమే కాని, ఇప్పుడు చింతించడానికి హేతువేమి ?

శంక—రాత్రి కన్నుమూత పడలేదు, అందుచేత మనసులో కలవరము కలిగిఉండవచ్చును. రాత్రి సత్యనారాయణ వ్రతము.

సీతా—అలాగు చెప్పు. సత్యనారాయణవ్రతమా ? ఎక్కడ ? ... టనేనా ? వ్రతమెందుకో తెలిసిందా ? ఇష్టార్థసిద్ధి అయింది కాబట్టి. ఇందుకు చింతిస్తున్నా వేమి ? సంతసించవలసిన సమయమే !

శంక—ఇష్టార్థసిద్ధి ఎవరికయిందని నీ ఊహ ?

సీతా—మీా యిద్దరికీ—నాటికీ కూడా—తెలిసిందా ?

శంక—[illegible], నా [illegible] నే [illegible].

సీతా—పరిహాసమునకేంగాని. ఏమిజరిగింది నిన్నట్రాత్రి నగరానికపోయిన దానికి ?

శంక—నన్ను గేలిచేయునంటే చెప్తాను.

సీతా— అలాగే, చెప్పు.

శంక—సత్యనారాయణ వ్రతానికి వెళ్లానా ? నాకు మామూల్గాలుగా జరిగే ఆదరణకూడా జరుగలేదు. నలుగురితోపాటు నాతో కూడా నుట్టీము టునట్లు అంటీఅంటునట్లు మెసలింది, తేడాఏమీా చూపలేదు అందరిలాగే వెళ్లి వాళ్లు లేచినప్పుడేలేచి, యింటికివచ్చాను. వాళ్ల పైకన్న నాపైని ఎక్కువగురి ఉన్నట్లు కనబడనేలేదు. ఒకతాంబూలమైనా మడిచియివ్వలేదు. అన్నిదినములకీ ఒకటేధర ! అందరికీ యిచ్చినట్లు ఖర్చురకం ఆకులుచేసి వక్కలుపోస్తే తీసుకో మ్మంది. ఇదేనా నాకు చేయవలసిన మర్యాద ?

సీత— అడావిడి రోజుగనుక అశ్రద్ధకలిగి యుండవచ్చును...అదో ప్రమాదముకాదు. వ్రతమైన తర్వాత పాటకచేరి జరిగిందా ?

శంక—దాని విషయమై నేం [illegible] సిఉంది. [illegible] త్రిగా [illegible] లేదని [illegible] పాటు నాకి [illegible] పాటకచే[illegible]బోతుంది, మీా[illegible] నాచెవిలో మెల్లగా ఊదింది. ఇం[illegible] ఒక[illegible] అనలేగ.

సీతా—బాగా[illegible], ఇం[illegible] ? దానితప్పులేదు. నీఉద్దేశము పది మందిలోనూ నిన్ను అది...

శంక—అదిగో, ఇందుకే మొట్టమొదట చెప్పినాను వేళాకోళము

వద్దని...ఇక్కడ కొంచెమాగా. ఉంగరము చేయుటకు కంసాలికి బంగారమిచ్చాను ఎంత బరువుందో చూసివస్తాను (పోవును)

సీతా—ఇతనికి అనుమానం ఎక్కువ, అది లేకుంటే అన్యాంత స్నేహపాత్రుడు, ఉత్కృష్టుడు. స్థిరమనస్కుడు కాడు. ఈగుణముచేత నే నితనికి మంచివాడనని తోచినా, మరికొంతసేపటికి నేను చెడ్డవాడ ననే అభిప్రాయమితనికి తోచదని నిశ్చయంలేదు.. లేనిపోని గాలి కాలు పెట్టుకొని ఎప్పుడూ ఏవో అపోహలతో చిక్కుపడ్తాడు. ఇతడో విచిత్రవ్యక్తి... ఈవచ్చేవాడెవడు ?

(పటముతో వాసుదేవరావు ప్రవేశించును.)

వాసు—హత్యచేసి పరారియైన మనిషినైనా పదినిమిషములలో పట్టుకోవచ్చును కాని ఈపటములోని మనిషిని గుర్తించలేకున్నాను. వీడెవడు నాబంగాళదగ్గిర నిలబడ్డాడు ? వీడికీ పటములోని వాడికీ సాపూప్యముందేమో చూస్తాను...ముందు వీనితో మాటలాడి మేలాగు ? ఆ. ఉంగరముందికదా ! (ముందుకువచ్చి) ఏమండీ, ఈఉంగర మెంతచేస్తుందో దయచేసి చెప్పగలరా (చూపును)

సీతా—నాకు రాళ్లనాడెమంతగా తెలియదు గాని... ఈరాయి...

(శోధించును)

వాసు—(పటముతో పోల్చుతూ) ముక్కుపోలిక సరిగానుంది. కళ్లు—

సీతా—దీనినిక్కడ కొన్నారా ? పట్నంనుంచి తెప్పించారా ?

వాసు—ఇక్కడే కొన్నాను. ఎంతివ్వవచ్చును చెప్పండి,

సీతా—(చూస్తూండును)

వాసు—కళ్లు సరిపోలేదు. (ప్రక్కలనుండి చూచును)

సీతా—రాయి బాగానేఉంది. నూరురూపాయిలు చేస్తుందనుకొంటాను. ఇరవై యిటో అటో కావచ్చును. ఏమిచ్చారు ?

వాసు—(స్వ) [illegible] పోలిక ఎంత [illegible] తోంది. ఈ దుఃఖము తీరే [illegible]

సీతా—[illegible] (ఇ[illegible] చేరుదురు)

శంక—[illegible] అయింది. ఈ బంగాళాపక్క నుండి [illegible] నీ [illegible]!

వాసు—(స్వ) [illegible] పోతావా? ఎందుకు? ఓహో! [illegible] రాభారిలా ఉంటావా? స్వేచ్ఛగా అంటూ పోతు[illegible]!

శంక—సీతాపతి, రా! ఒక గంట గుడికి అలాపోయి ఉంటే అక్కడే ఆమెను చూడవచ్చును.

సీతా—ఇలాగు రా, పోదాము.

వాసు—(స్వ) గుడిదగ్గర దానిని కలుసుకోవచ్చునట! ఇదికాబోలు ఏర్పాటు! ఇంతకన్న నాకెక్కువ పరాభవమేమైనా ఉన్నదా?... వీడెవడో కొంచెము పరికించి చూస్తాను.

శంక—(సీతాపతి దగ్గరకు వచ్చును) ఇంకో కారణముంది (చెవిలో చెప్పును)

వాసు—ఇది వీడి పటములాగుంది. అన్నిపక్కలా పరికించి చూస్తాను. "[illegible]—[illegible]" (అని పాడుతూ పటము [illegible] చూస్తూ) కళ్లుసరిగా పోలినవి. [illegible] (పాడుతూ ఇటూ అటూ తిరుగును)

సీతా—[illegible]బుద్ధికి [illegible]కడలేదు. ఇదే నీతో చిక్కు.

వాసు—ఆ పటము వీడిదే, సందేహంలేదు. వాడేవీడు, వీడేవాడు. (పాడును)

శంక—వీడెవడు? మనవైపు చూస్తూ కూనిరాగము తీస్తున్నాడు?

సీతా—ఎవడో పిచ్చివాళ్లల్లేవున్నాడు, వాడితో మనకెందుకు? పోదాము పద.

వాసు—(స్వ) నన్ను పిచ్చివాడనుకునే పిచ్చి మారింది (పాడుతూ తిరుగును)

శంక—వీడు మనవైపే చూస్తున్నాడు! అల్లరి చేయడు కదా పిచ్చి ముండాకొడుకు?

వాసు—ఈ పాటతో తప్పకుండా వీరికి పోల్తు సరిగ్గా సరిపోయింది. (పాడును)

శంక—వీడికేదో పరకాంత పిచ్చి పట్టినట్లుంది. మనలను వెంటాడు తున్నాడేమి?

వాసు—దూరమునుండి చూడడమయింది. ఇక నేదో మాట్లాడే మిష పెట్టి దగ్గర చేరుతాను. (ముందుకువచ్చి) అయ్యా! ఈయేడు స్వరాజ్యం వస్తుందంటారు, నిజమేనా?

శంక—ఏమో మాకు తెలియదు. (మెల్లగా) సీతాపతి! వీడెవడో స్వరాజిస్టు (Swarajist) లాగున్నాడు, [illegible] మనలను శ్రేయము, లేకుంటే ముండలో చేర్చేస్తారు

సీతా—వీడికి మతిస్థిమితము లేనట్లుంది. ఇందాకానన్ను ఊరికే [illegible] పలకట్టమన్నాడు. ఇప్పుడు స్వరాజ్యం గురించి అడుగుతున్నాడు.

వాసు—పటానికీ వీడికీ కొంచమైనా తేడాలేదు. (పాడును)

శంక—వీడిజోలి మనకెందుకు? పోదాముర.

సీతా—ఏదో వాడి ధోరణిలో వాడున్నాడు. అపాయము చేసేవాడు కాడు. (పోవుదురు)

వాసు—నెమ్మదిగా జారాలని చూస్తున్నాడు. నా భార్యను పటమిచ్చి నదిపీడే. వీడిపేరూ, ఊరూ అడక్కుండా వదలకూడదు...

గ్రంథ[illegible], [illegible] [illegible] [illegible]నిపిస్తుంటే అతడు రచించిన ఒక్క గ్రంథమును [illegible] [illegible] [illegible] చెందకూడదు. [illegible] [illegible]. సర[illegible] [illegible] [illegible] [illegible] [illegible] తో [illegible] [illegible] [illegible] విచార ములు, [illegible] [illegible] [illegible] [illegible] సినదే ఒక్క గ్రంథమైతే [illegible] [illegible] [illegible] [illegible] భట్టు రచించిన భారతము చదివి [illegible] [illegible] [illegible] భ [illegible] గ్రహించగలము. అతడు [illegible] గ్రంథములు రచించియుంటే వాటినికూడా చదివి అతనిప్రతిభ [illegible] [illegible] ధరించెనో, ఏయే అవస్థలయందు ఏయే భావములు [illegible] ప్రకటించియుండెనో, మనము [illegible] [illegible] [illegible] గ్రంథము లను ఒకదానితో నింకొకటి పోల్చిచూస్తే [illegible] [illegible], రచనాశైలి, విషయవివేచనరీతి మొదలైన అంశములు చక్కగా గ్రహించే వీలుంటుంది.

ఇందుకుతోడు ఒకవ్యక్తి తనజీవితములో వేర్వేరుసమయము లందు వేర్వేరుచిత్తవృత్తులచేత ప్రేరితుడై తనవ్యక్తిత్వము భిన్నరూపములు [illegible] స్వీకరించగలడని కూడా మనకు తెలియగలదు.

సమయానుక్రమరచనా ప్రణాళి...

ఒక కవి రచించిన గ్రంథములను సునిర్దిష్టప్రణాళి (పద్ధతి) ననుసరించి పఠించుటమేలు. అన్నిప్రణాళికలలోను సముచితము సుగమమైనరీతి రచనాక్రమానుసారి; అనగా, ఆ కవి తన గ్రంథములు ఏ వరుసను రచించెనో, మనముకూడా ఆ క్రమప్రకారమే వాని గ్రంథములు పఠించవలెను. అప్పుడా కవియొక్క క్రమవికసిత మానసికజీవితము,

కళాకౌశలమునన్న యథానుగతముగా స్పష్టమవును కవియొక్క . అను భవము కాలానుసరణముగా ఎట్టిమార్పులు గాంచెనో, అతని మానసిక స్థితికవితానము ఎట్టిపరిణామము పొందెనో, అతని కళాకౌశలము ఎట్లు ప్రవర్ధమానమయ్యెనో, అదే, అతని సాహితీసర్వస్వము కనుక వచ్చును, అతని ప్రతిభానిదానము తేటతెల్లమగును.

ఇప్పుడిప్పుడు కొందరు సాహిత్యపరిశోధకులు ప్రతిభాశాలురైన గ్రంథకర్తల ఉత్తరప్రత్యుత్తరములు అతిపూర్వకముగా సంగ్రహించ యత్నిస్తున్నారు. కొన్నిచోట్ల ఈ ప్రయాస పిచ్చియనికూడా సంశయించేటట్లు ప్రబలుతూంది, ఏమంటే కవిప్రతిభ అతనిప్రతి ఉత్తరములోనూ కన్పించగలదా ? ప్రతిభాద్యోతకములైన వాటిమాత్రము సేకరించడము యోగ్యమైనదని. అన్నిదేశభాషలందూ ప్రాచుర్యము లేని ప్రాచీనగ్రంథములెన్నో ఉన్నవి. చరిత్రకు సంబంధించిన శిలాశాసనములు, రాగిపట్టాలు ప్రకటించబడలేదు ; ఇట్టివి చక్కగా పరిశీలించి ప్రచురిస్తే ఇతిహాసమునకూ సాహిత్యానికి సజీవకాలకూ ఎంతో లాభకరముగా ఉంటుంది.

తులనాత్మక ప్రణాళి.

సమయానుక్రమ ప్రణాళి ననుసరించి గ్రంథములు పఠించేటప్పుడు వాటిపరస్పరసామ్యవైషమ్యములు (Similarity and difference) గమనించడము విధాయకము. తదనుసారము కవిమహత్త్వప్రతిభలు తులదూచ (Compare) వలెను. పిమ్మట ఆ విషయములను కాని తదనురూపవిషయములను గూర్చి కాని కావ్యరచనచేసిన ఇతరకవులతో మొదటికవిని తులనమొనర్చవలెను. దీనికితోడు సమానపరిస్థితులలో నుండిన కవులను కూడా తులనమొనర్చవలెను. ఇందు కుదాహరణము—ఆంధ్రమున కవిత్రయము భారతము తెనిగించినారు; అయా

భాగములను శ్రద్ధతో పఠించి వారిప్రతిభ, మహాత్త్వమును తులన మొనర్చి ఏయే విషయములందు వారొకరి నొకరు మించినారో, వారిరచనా చాతురి ఏ సందర్భములం దెట్లున్నదో తెలుసుకోవలెను. ఇట్లే వివిధ ప్రబంధకవుల తారతమ్యములు గుర్తింపవచ్చును.

ఒక కవి గ్రంథనిర్మాణ మొనర్చుటానికి అతని మనోవృత్తుల సంగతి తెన్ను, అతనిప్రవృత్తులను పరికించవలెను, అతనిఉద్దేశములన పరిగణించి తెలుసుకొనవలెను; ఈ మూలవిషయములు సమన్వయించి కవితాశక్తి నిర్ణయించవలెనని ఇదివరకే చెప్పినాము. ఇంతవరకు తేలిన సారాంశమేమనగా కవియొక్క అంతఃకరణమును పూర్ణముగా విశ్లేషణము చేసి అతనియాత్మ పరిచయము చేసుకోవలెను, ఇందు సఫలమగుటకు [illegible] తులనాత్మకప్రణాళికే (Comparative method) ముఖ్యసాధనము.

కవిజీవితము—ఒక కవిని గురించి విమర్శాత్మకమైన విచారము (Critical Estimate) చేయవలెనంటే అతని జీవితమెరిగియుండడము అత్యావశ్యకము. ఈ యెరుక లేకుంటే నిజమైన విమర్శ చేయజాలము. ఏదైన గ్రంథము మనకు బాగా నచ్చితే దానివిషయమై ఈ క్రింది వృత్తాంతము తెలుసుకోవలెననే కౌతూహలము జనించును :—దానిని రచించినకవి ఎవ్వరు? అతడు ఏ కాలమునాటివాడు? అతని బంధువులు మిత్రులెవరు? అతడెట్లు జీవించెను? ఆ జీవితము సఫలమా? నిష్ఫలమా? దానితో ఈ గ్రంథమున కెట్టిసంబంధముంది?—ఇట్టి విషయములు మనకు తెలిసిఉంటే ఆ గ్రంథము మనకు రుచించి దానినుత్సాహముతో పఠిస్తాము, అందలి విషయములు సుబోధములై ఆనందము చేకూర్పగలవు; కావున కవిజీవితములోని ముఖ్యవిషయములెరిగియుండడము అత్యావశ్యకము. ఈ విషయమై రెండుసంగతులు

ముఖ్యమైనవి [illegible] —1. జీవిత్వార్థాంశము పర్యవసానము ముగా [illegible]. 2. వ్యాఖ్యానపాటవము (Interpretation) వివేకము తో [illegible] ఉండినప్పుడే మన అభీష్టసిద్ధి కానేరదు. కవిజీవిత మందలి ఘట్టములు [illegible] సంస్కారములు అప్రాసంగికములైనట్టి వి మహాకావ్యములందైనను ఉపయోగించవలెను. అట్లుచేస్తేనే జీవితవివ రణ వివేకపూర్వకముగ నడిపించుకొంటూంటే, దానికి విలువఉంటుంది.

గ్రంథకర్త కవిగా నెంచవలెనన్నా ఆకవియందు మనకు శ్రద్ధా భక్తులుండడమేకాక అతనితో సానుభూతి ఉండితీరవలెను. శ్రద్ధలే కుంటే [illegible] అవగతముచేసుకొని అతని గుణదోష విచారము చేసే సామర్థ్యములుండవు. మనము చదివిన ప్రతిగ్రంథము యొక్క కర్తయందు మనకు సానుభూతి ఉండనక్కరలేదు. లోకులరుచులు వేరు కాబట్టి అందరికవులయెడ సమానాదరగౌరవములు ప్రతివారికీ ఉండడము అసంభవము. ఇదిగాక కొందరికి వీరరసము రుచించునట్లు శృంగారరసము రుచించదు, కొందరికి [illegible] అధికసానుభూతిన్నీ పెద్దన్నయెడ ఉపేక్షా ఉండవచ్చును; రుచిభేదమే ఇందుకు కారణము. మనకేకవియెడ ఆదరము, గౌరవము సానుభూతి ఉంటుందో అతనిగ్రంథములు శ్రద్ధతో పఠిస్తాము. కాని వాటినే కేవలము పఠించి ఇతరములను గర్హించకూడదు. భక్తి శ్రద్ధలతో కవులను వారిగ్రంథములను పరిశీలించవచ్చును, వాటిని అభినందించవచ్చును, కాని మూఢవిశ్వాసముంచుకోకూడదు. ఒకరుచెప్పినమాట సిద్ధాంతమనుకోకూడదు. మంచిచెడ్డలు బహుజాగ్రత్తతో మనమే పరిశీలించి అతిశయోక్తి పొందకుండా గుణదోషవిచారము నిష్పక్షపాతబుద్ధితో చేయవలెను. వివేకపూర్వకవిమర్శయిదే. పరప్రత్యయనేయ బుద్ధులు మూఢులని పెద్దలంటారు.

రచనాశైలి ... కావ్యగుణగ్రహణమందు కవి రచనాశైలి సహాకారి అగును. సాహిత్యశాస్త్రసిద్ధాంతములు కేవల పండితులే తెలుసుకోవలెనని కొందరి అభిప్రాయము. ఇది నిజమైనా అట్టి సిద్ధాంతము లెరుగనివాళ్లుకూడా కేవల రచనాశైలిని చూసికొందరు కవులను మెచ్చుకొంటారు; శైలినిబట్టి కవులను పోల్చుకోగలరు; ఇట్టియెడ కవి గుణదోషముల జోలికిపోక అతడు తనభావములూ విచారములున్నూ, వ్యక్తపరచే రీతిననుసరించే నిర్ధారణజరుగును. మాటకు మన మిత్రులలో కాని బంధువులలోగాని సుపరిచితులు మాట్లాడితే వాళ్లని చూడకపోయినా గొంతునుబట్టి ఆనవాలు పట్టుతున్నామా లేదా? ఆ ధ్వనిలో విశిష్టలక్షణమేదో మనము చెప్పలేక పోవచ్చును, ఆనవాలుపట్టడం మాత్రం నిశ్చయము. ఒకరి కంఠధ్వనిని పోలి రెండోవారిధ్వని ఉండదు. ఈలాగే పదములకూర్పు, వాక్యరచన, విచారవ్యంజనమొదలైన విషయములబట్టి కవులనుకూడా నిర్ణయించవచ్చును. ఇవే కవివ్యక్తిత్వమును ఏర్పరచును; దీనికే రచనాశైలి అనిపేరు.

రచనాశైలి భావవిచారములకు "కప్పుబట్ట" అని ఒకవిద్వాంసుడన్నాడు, కాని ఇదిసరియైన ఉపమానము కాదు; బట్టశరీరముకన్న వేరు, అది భిన్నపదార్థము; రెండింటికి వేర్వేరుస్థితులు (Existence) ఉన్నవి మనుష్యునినుండి అతని విచారము (Opinions) లను వేరు చేయజాలము, ఆవిధముగానే ఆవిచారములను వ్యక్తపరిచేరీతి (శైలి) అతనినుండి వేరుకాదు. కాబట్టి శైలిని "భావవిచార పరిచ్ఛదము" నడముకంటె వాటి "పైరూపు" అంటే బాగుంటుంది. భావవిచారములు మానసికములవుటచేత కంటికగపడవు, చెవికి వినబడవు, వడ

ములు హాస్యాస్పదములు కావడమువల్ల కంటితో చూడవచ్చును. చెవితో వినవచ్చును.

ప్రతి వాళ్లూ భాషను వాడుతారు. అందులో ప్రతిభావంతుల భాష ప్రత్యేకము; వారు భాషను వశ్యము చేసుకొని తమ విచారములను భావములనూ తమ సామర్థ్యమును బట్టి అనురూపమును రోచకము నైన భాషను వ్యక్తపరుస్తారు. "వాణీ నా రాణీ" అని ఒక కవి అన్నట్లు చతురులైన కవులకు భాష దాసి అగును. అట్టివాళ్ల భావములు, విచారములు, మనోవృత్తులు, కల్పనానంచనము, పదచయము, అలంకార ప్రయోగము, గాంభీర్యము, నిపుణత, ఇటువంటి చాతుర్య ద్యోతకములైన నిదర్శనములు భాషారూపమున వ్యక్తములై శైలికొక విశిష్టలక్షణము సమకూర్చును

ఇట్టి విశిష్టలక్షణము పలువురు కవులందు పలువిధములుగా వర్తించును, కాబట్టి కవుల గ్రంథములు విమర్శించేటప్పుడు వారి భావ వ్యంజకమైన రచనాశైలి కూడా విమర్శించవలసి ఉంటుంది. ఒక్క కవి కృతులలో కూడా సమయానుకూలముగా రచనాశైలి మారుతుంది. అతని మొదటికృతులలో శబ్దబాహుళ్యము భావన్యూనత కనిపించి, మధ్యరచించినవాటిలో భావశబ్దచయములు సమానములై, తుదిగ్రంథములలో శబ్దసంఖ్యతగ్గి భావములధికములవును. ప్రారంభ దశయందు కవి తన భాషను అతిజాగరూకతతో రచించును; భావము చిన్నదైనా భాష విపులముగా కూర్చును కావున శబ్దాడంబరము తరుచుగా కనబడుతుంది. అతనిప్రతిభ పరిణతి చెందినప్పుడు అనగా అంత్యదశయందు వాక్యసముదాయము కెరడుగట్టి పోవడమువల్ల పదములను ఏమాత్రము హెచ్చించినా తగ్గించినా భావము మారిపోతుంది. శబ్దాలు భావాలూ రెండూ మనస్సునపుట్టినా శబ్దప్రవాహ

ముసుమించి భావప్రవాహము తీవ్రగతితో ముందుకుపోవును. ఒక విశేషము—ఈదశలో భావయుందు శైథిల్యముంటుందని కాని, ఓజస్సు లేకపోవడంచేత భావవ్యంజక సామర్థ్యము తగ్గుతుందని కాని, తలచ కూడదు. సత్కవులు వశ్యవాక్కులు, కావుననే వారిశైలి పట్టి, వారి మనోవికాసము కళాకౌశలమున్నూ చక్కగా గ్రహించగలము.

సారాంశము...ఒక కవి గ్రంథములను వివేచనపూర్వకముగ నవలోకించి (యోగ్యతా మూల్య) నిర్ణయించవలెనంటే ఈక్రింది అంశములు తప్పకుండా గమనించవలెను:—

1. అతని గ్రంథములన్నీ జాగ్రత్తతో చదువవలెను.

2. గ్రంథనిర్మాణకాలము ననుసరించి అధ్యయనము చేయవలెను.

3. గ్రంథపఠనమందు తులనాత్మకప్రణాళి ననుసరించవలెను. అనగా గ్రంథములను ఒకదానితో నింకొకటి తులదూచవలెను. (Comparison)

4. ఆకవియొక్క యథార్థ జీవితాంశములలో సారవంతమైన వాటిని వివేకముతో ఉపయోగించవలెను.

5. కవియెడల శ్రద్ధాభక్తులుంచి సానుభూతి వహించవలెను.

6. అతనిశైలిని సావధానముగా పరీక్షించి విమర్శించవలెను.

ఈపూర్వ విషయములను అనుసరించి విమర్శిస్తే కవి మనోవికాసము గుణదోషములున్నూ చక్కగా ఎరుగవచ్చును.

మూడో అధ్యాయము



సాహిత్య వివేచనము.

సాహిత్యము—జాతీయత... కవియొక్క కృతులన్నీ అధ్యయనము చేసి ఆతని మనోవికాస మెలాగు గ్రహించగలమో రెండో అధ్యాయమున తెల్పబడింది. అట్టి అధ్యయనమువల్ల కవి దేశముయొక్కయు, దేశవాసులయొక్కయు చరిత్ర తెలుసుకోవచ్చునని ఈ అధ్యాయమున నిరూపించబడును. ఏ దేశ సాహిత్యము చదివినా, ఆ దేశచరిత్ర మనకు లబ్ధమైతే సాహిత్యపఠనము గాఢతరమవును కదా అని తోచును. దేశ చరిత్రకు సాహిత్యమునకూ అన్యోన్యాశ్రయ సంబంధముంది ఇందొకటి తెలుసుకోవాలెనంటే రెండోది తెలుసుకోవడ మావశ్యకము. ప్రతిభాశాలులైన గ్రంథకర్తలు తమ దేశకాల వ్యక్తిత్వములచేత సంకుచితులు కారు. వారు భూతభవిష్యత్తులతో కూడా సంబంధము కలుగజేసుకొంటారు. కాలమను హారమందు గ్రంథకర్త "నడిమిపూస" వంటివాడు; మధ్యనున్నపూస వెనుకటి పూసలను ముందుపూసలతో చేర్చి హారమను వస్తువుకు అస్తిత్వము ఎలాగు చేకూర్చునో, అలాగే ప్రజ్ఞావంతుడైన గ్రంథకర్త తన పూర్వుల కళావికాసమునకు ఫలరూపముగాను, తన వెనుకవారికి పుష్పరూపముగాను ఉపచరించును. భూతభవిష్యత్తులకు ఇట్టి సంబంధము ఉండడంచేతనే వర్తమాన గ్రంథకర్తల కృతులద్వారా సమకాలీనులయొక్కయు పూర్వులయొక్కయు గ్రంథములతో మనకు పరిచయము కల్గుతున్నది. తద్వారా జాతీయ వాఙ్మయమంతా మన కవగతమౌతున్నది. అట్లైనపిమ్మట ఆవాఙ్మయమునకు జీవము సత్త ఉన్నట్లు అనుభవగోచరమవును. ఎందుచేత

Regd. No. M. 3275 సంవత్సరచందా రు. ౨—౧—౦

పోషకులు

1. నిడమర్తి జలదుర్గప్రసాదరాయుడుగారు		రాజమండ్రి.
2. రొయ్యిమిల్లి నారాయణమూర్తిగారు,	Advocate	నర్సాపురం.
3. చావలి యజ్ఞేశ్వరసోమయాజులుగారు,	Advocate	నర్సాపురం.
4. భమిడిపాటి సత్యనారాయణగారు,	వకీలు	డిటో
5. సోమంచి వెంకటరామమూర్తిగారు,	వకీలు	డిటో
6. G. M. గుప్తాగారు,	వకీలు	డిటో
7. చొప్పెల్ల వేంకటేశ్వర్లుగారు,	వకీలు	డిటో
8. తమిరస వెంకటరామచంద్రఅప్పారావుగారు,	వకీలు	డిటో
9. కాళీపట్నపు సుబ్రహ్మణ్యంగారు,	వకీలు	డిటో
10. పెద్దాడ రాజలింగమూర్తిగారు,	వకీలు	డిటో
11. దాట్ల తిరుపతిరాజుగారు,	వకీలు	డిటో
12. నేమాని సూర్యనారాయణగారు,		కలకత్తా.
13. చామర్తి సూర్యనారాయణగారు,		రాజమండ్రి.
14. కస్తూరి రామచంద్రమూర్తిగారు,		అమలాపురం.
15. కస్తూరి నరసరాజుగారు,		రాజోలు.
16. పొరంకు నరసింహారావుగారు (ట్రెజరీ డిప్యూటీకలెక్టరు,		కడప.
17. దామోజీపురపు వెంకటనరసింహారావుగారు,		తాడేపల్లిగూడెం.
18. చాగంటి కైలాసరావుగారు, (జమీందారు)		ఏలూరు.
19. వెదురుమూడి నరసింహారావుగారు,	వకీలు,	రాజమండ్రి.
20. రబ్బాప్రగడ సుబ్బరామయ్యగారు,	డాక్టరు,	రాజమండ్రి.
21. చెలుకువాడ అయ్యపరాజుగారి కుమారుడు వెంకట్రామయ్యగారు,		చెరుకువాడ.
22. నిడమర్తి భావనారాయణగారు,		రాజమండ్రి.
23. N. V. G. ప్రతాపరావునాయుడుగారు,	సెక్షను ఓవర్సీర్	రామచంద్రపురం.
24. ఆమంచి శ్రీరామారావుగారు, M. B. B. S.	డాక్టర్	రాజోలు.

శ్రీ అడ్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు

భాషావాణి

సంపాదకులు :— చెలికువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧. } రాజమంద్రి. మే 1935 { సంచిక ౨.

విషయములు

రాజపోషకులు:

శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా

పోషకులు

1. యెఱ్ఱమిల్లి నారాయణమూర్తిగారు, Advocate నర్సాపురం.
2. చావలి యజ్ఞేశ్వరసోమయాజులుగారు, Advocate నర్సాపురం.
3. భమిడిపాటి సత్యనారాయణగారు, వకీలు డిటో
4. సోమంచి వెంకటరామమూర్తిగారు, వకీలు డిటో
5. G. M. గుప్తాగారు, వకీలు డిటో
6. చోప్పెల్ల వేంకటేశ్వర్లుగారు, వకీలు డిటో
7. తమిరస వెంకటరామచంద్రఅప్పారావుగారు, వకీలు డిటో
8. కాళీపట్నపు సుబ్రహ్మణ్యంగారు, వకీలు డిటో
9. పెద్దాడ రాజలింగమూర్తిగారు, వకీలు డిటో
10. దాట్ల తిరుపతిరాజుగారు, వకీలు డిటో
11. నేమాని సూర్యనారాయణగారు, B. N. R. Auditor కలకత్తా.
12. చామర్తి సూర్యనారాయణగారు, రాజమండ్రి.
13. కస్తూరి రామచంద్రమూర్తిగారు, అమలాపురం.
14. కస్తూరి నరసరాజుగారు, రాజోలు.
15. సారంగు నరసింహారావుగారు, ట్రెజరీ డిప్యూటీకలెక్టరు, కడప.
16. దామోజీపురపు వెంకటనరసింహారావుగారు, తాడేపల్లిగూడెం.
17. నాగంటి కైలాసరావుగారు, (జమీందారు) ఏలూరు.

[illegible] నరసింహారావుగారు, వకీలు, రాజమండ్రి.

శ్రీపరమాత్మనేనమః

భగవన్మహిమాది వర్ణనము. (అముద్రితములు)

మ. దివమున్ నీదుకిరీటకాంచు, నచటం దీపించు తారాళి త
న్నవరత్నప్రకరం బటంచుఁ దలఁతున్, బ్రహ్మాండబృందచ్రక్రవ
ర్తివి, సర్వోన్నతమూర్తి వౌటను; మహాదేవా! జగత్కోటులం
బవలున్ రేఁగొలు విచ్చి యేలెదవు ప్రేమన్; భక్తచింతామణీ. ౭

మ. అడవుల్ ఘోరమృగాకులంబులు మహోద్యానంబు, లాభీలముల్
గడలుల్ బాడబవహ్నిగర్భములు కేళాకూళు, లుత్తుంగముల్
బెడగొండల్ బహురత్నకాంచనఖనుల్ శే పెన్నిధుల్ నీకు, ను
ల్లడ తారాపథ, మీశ! నీకొలువుసాలన్; భక్తచింతామణీ ౮

మ. పిడుగుల్ బిట్టడరించు నభ్రము; మహావృక్షోరుసాధాదులం
బడఁ ద్రోయుం బెనుగాలి; కీలి నలుపున్ భస్మంబు వేశ్మాళి; ముం
చెడుఁ దీరస్థపురంబు లబ్ధి; ధర కుత్తుం దేశముల్ పూడ్చు; నీ
వడుమన్ మమ్మిడి ప్రోతు; వెంతరు! దనంతా! భక్తచింతామణీ.

శా. స్వాతత్ర్యం బిడ లేని కొక్కలవముం, బద్నాల్గు లోకంబు లీ
వే తేజఃకణము లూని యేలెదు గదా యేకాతపత్రంబు గా;
భూతంబుల్ దలఁ దాల్చి నీముజల సల్పున్ స్వస్వకృత్యంబులన్
భీతిన్, విశ్రమ మొంద కొక్కత్రుటి యేనిన్; భక్తచింతామణీ.

మ. బుడగల్ వోలె నుడుల్ దనర్చెడుతమోంభోరాశి నిర్మగ్నమై
జడతం జేష్టలు దక్కి స్రుక్కుజగముం జాగ్రత్తఁ గాపాడి, యు
య్యెడరుం బావను, గుంభసంభవనిభోత్కృష్ట ప్రభా రాశి రా
కడ గల్పించెడు దేవ! నిన్ దెలుతు వేగన్; భక్తచింతామణీ. ౧౦

పాంచభౌతికమైన ప్రతిఅణువునందును, భూతపంచక మిమిడి యుండినట్లు, ద్వాదశలగ్న స్వభావములును ప్రతిలగ్నమునందును ఇమిడి యుండక తప్పదు. అందుచే ఒకలగ్నములో చెప్పబడిన స్వభావములే మరికొన్ని లగ్నములందును చెప్పక తప్పదు. ఆ చెప్పబడిన సమానస్వభావములను, లగ్నాధిక్యముచే మాత్రమే గ్రహింపవలయును గాని, అనేకలగ్నములకు ఒకేస్వభావమా? యని సందేహింపకూడదు అట్టి సమాన స్వభావములలో లగ్న అధికాల్పభాగ నిర్ణయమును బాగుగా పరిశీలింపవలయును. ఈసందర్భముననే మరికొన్ని యంశములను సూచించెదను.

సమానస్వభావములు సర్వసామాన్యము. సర్వేసర్వత్ర సామాన్యమైన స్వభావములను ఉచ్చనీచములే గణనీయములు. వైరుధ్యము లసంభవములే. ప్రత్యేకత్వము, పుట్టుకపైనను; సామాన్యత్వము దేశకాలపరిస్థితులమీదను; ఆధారపడియుండును. ఈపుట్టువ, జన్మలగ్నముమీదను, సూర్యలగ్నముమీదను మాత్రమే ఆధారపడవలయును. సామాన్యత్వము—చంద్రలగ్నము మీదను తదితర గ్రహకారకత్వానుబంధ ప్రతిబంధకములమీదను ఆధారపడి యుండును. అట్లే, అంశలగ్నము, కారకలగ్నము, తదంశలగ్నము, ఆరూఢము, ఘటిక, భావ, ఇందు, హోర, ఇత్యాది లగ్నవ్యాప్తి ననుసరించి సూక్ష్మవిచారమున—వ్యక్తి స్వభావలక్షణ సహస్రమును ఒక్కజన్మలగ్నముతోడనే గ్రహించుట సాధ్యము, కావున లగ్నస్వభావములు స్థూలబుద్ధిచే మాత్రమే సూచింపబడవలయును సూక్ష్మబుద్ధిచే గ్రహింపబడవలయును.

వృషభలగ్న జాతకులు

వీరు మిక్కిలి స్థిరమైనచిత్తము గలవారు. పిడివాదము చేయుటలో గట్టివారు. పట్టినపట్టు విడువరు. తమ కితరు లెదురాడిన సహింపనేరరు. ఇతరుల నోడించునిమిత్తమే వాదము నపేక్షించుచుందురు. వీరి కొకవట్ల నాగ్రహము రాదు. వచ్చిన నొకవట్టున తగ్గదు. ఒకరిపై నయిష్టము విరోధము వీరిని చిరకాలము వీడవు. బాహ్యమునకు మిక్కిలి శాంతము నగపర్చుచుందురు కాని ఆంతర్యమున వీరి కెంతటియావేశమునకైనను తావు గలదు. పై కెంత సాధుత్వమో లోన నంతకఠినత. వీరికి స్వార్థపరత్వ మతిగాఢము. అన్ని విషయములు వీరికి స్వార్థముమీద నే, నాధారపడి యుండును. వీరు మహా లౌక్యులు. చల్లగా వెల్లడించుచుందురు. వీరి మనోభిప్రాయముల నొక్కసారిగ చెప్పరు. (వృషభలగ్నజాతకుల కియ్యవి ప్రధానలక్షణములు. కాని గ్రహసంయోగము ననుసరించి వ్యత్యస్థమగుచుండును.)

ఈలగ్నజాతకులు సర్వవిధములగు గౌరవపదవులకొఱకు నాశించుచుందురు. కొన్ని సంపాదింపను గల్గుదురు. ఏశాఖలో నైనను యజమానత్వమునకు తగియుందురు. వృక్షశాస్త్రమును తెలిసికొనుటయందును, ఉద్యానకృషి చేయుటయందును వీరికి ప్రీతి. వీరికి ఓరిమి ఎక్కుడు. ఏకార్యమునైనను అతిజాగ్రత్తగను, మంచి పద్ధతిలోను, సరిగను, స్వల్పవిషయములగూడ, గమనించి చేయుచుం

దురు. తమకుసంబంధించిన వస్తువులనిన జాగరూకత మెండు. ఈలగ్న జాతకులకు సాహసవ్యాపారములవలన (speculation) ద్రవ్యలాభము గల్గును. కొమరులును ధనార్జనచేయువారును తండ్రి కక్కఱకు వచ్చువారును నగుదురు. మఱియు నధికమైన ప్రేమగల్గిన, బంధుకోటిలోనో, స్నేహకోటిలోనో, ఒకమనుజుఁడు, ఈజాతకులకు ధనముగాని, ఆస్థిగాని యిచ్చును. సంతానమంతయు వృద్ధిలోనికి వచ్చును. పుత్రులున్నతవిద్యలయందు ఉత్తీర్ణు లగుదురు. వీరికి ప్రథమసంతానము నష్ట మగును. పురుషుఁడే అయినయెడల ముఖ్యముగా నట్లు జరుగును.

వృషభలగ్నజాతకులు కొంతవరకు భాగ్యవంతులే అయి యుందురు. కాని, వీరి కుద్యోగభంగములవలన, వివాహానంతరము సంభవించు కొన్నికారణములవలన, దావాలవలన ధననష్టము వచ్చును. మఱియు ననుకొనని ఖర్చు లాకస్మికముగా తటస్థపడుచుండును. వీరికి చిన్నతనమందు భోగభాగ్యము లస్థిరముగానున్నను క్రమక్రమముగా నానాటికి వృద్ధిజెంది, వృద్ధాప్యమువచ్చుసరికి జాతకుని స్వార్జితమువలన ననుకూలస్థితిగతు లేర్పడును. మొత్తముమీఁద జీవితకాలమంతయు శాంతముగను, సౌఖ్యముగను, గడచుననుటకు సందేహములేదు.

వీరిప్రేమకు నిలుకడ లేదు. కాక అనుమానము, అన్యాయ వీరిని పీడించును. వైవాహికముగ కొన్ని కలహములు సంభవించును. వీరి విరోధులు, భార్యాభర్తల కెడబాటు కల్గునట్లు చేయుదురు. కొంతభీతిని గొల్పుకలహము లీజాతకులకు తప్పవు. వీరికి మిత్రులును

పెక్కు లుండురు. వారలలో మిక్కిలి ఉన్నతస్థితిలో నున్నవా రుండురు. తోడబుట్టినవారివల్ల నైతము కొన్నికష్టములు కల్గును. వీరి మాతాపితృవర్గములు పేరుప్రఖ్యాతిగలవి. ముఖ్యముగా తండ్రి వర్గ మట్టిది. అందును తండ్రియే ఆతనికాలములో నొకలెఖవాడై యుండి యుండవలెను.

మూత్రపిండములకు (Kidneys) కాలిజమునకు (Liver) సంబంధించినరోగములు, నతిమూత్రవ్యాధియును, వీరికి బాధకల్గించును. గొంతుకునకుకల్గు స్వల్పవ్యాధులు తర్చు కల్గుచుండును. వీరు పూర్ణాయుర్దాయవంతులు నన్నిటను మిక్కిలి యశఃభవము గలవారును నయియుందురు. ఆరోగ్యకరమైనట్టిదియు ఇంపైనట్టిదియు నగు మితాహారమును భుజించుచుందురు. ఆహారశాస్త్రమును, (Dieteties) ఆరోగ్యశాస్త్రమును, పాటించుచుందురు. ఒకవేళ వీరికిమరణము పరగృహమందు సంభవించినను సంభవింపవచ్చును.

మిథునలగ్న జాతకులు

వీరు కరుణాస్వభావులు. దయాదాక్షిణ్యములు లున్నవారు. వీరిది జాలిగుండె ఎటుతోచిన నటులనువారు. ధర్మప్రవృత్తి న్యాయదృష్టి కలవారు. ఇట్టె చీకాకు పడుచుందురు, చిట్టు మనుచుందురు అట్టె సర్దుకొనుచుందురు. ఒక్కొక్కప్పు డధికాగ్రహము జెందియు వెంటనే పశ్చాత్తాప పడుచుందురు. వీరు లలితకళలయందును, సాహిత్యమందును, ప్రసిద్ధి గాంతురు. వీరికి నూతనమార్గములును నూతన భావములును, స్ఫురించుచుండును. వీరు రాయబారము సల్పుటయందును, కోర్టు వ్యవహారములయందును, నిపుణులు. విషయమంతయు సంపూర్ణముగా నెఱింగినవారు. ఏసంగతియైనను సూక్ష్మముగా గ్రహింపగలరు. ప్రత్యేకించి అభిమానముగల విషయములనుగుఱించి చక్కగా ముచ్చటింపగలరు. అకస్మాత్తుగ మాట్లాడవలసి వచ్చినను, ఏపనినైనను చేయవలసివచ్చినను తోడ్తో కొంత భయపడుదురు.

ఈ మిథునలగ్నజాతకు లితరులపై నధికారము చేయుట కభిలషించుచుందురు. కాని డాబుదర్పములు, కఠినత్వము, కల్గియుండరు. మఱియు వీరు ఏస్థితికి తగినట్టు లాస్థితికి తమస్వభావము మార్చుకొని సంచరింపగలరు. వీరి ద్రవ్యనష్టమునకు స్త్రీలు కారకులు. కలిమిలేములు రెండు నీజాతకులు, జీవితకాలములో ననుభవించెదరు. వీరికి కుటుంబసంబంధమైన కొన్నిరహస్యము లుండును. బంధువర్గమంతయు మంచిఉచ్చస్థితిలోనే యుండును ముఖ్యముగా సోదరులలో నొకరు పెద్దగవర్నమెంటు ఉద్యోగములో నుందురు. కుటుంబములో కల్గుకలహములకు పెక్కుకారణము లుండును. ముఖ్యముగా తండ్రితో నీజాతకులకు పడదు. ఎప్పుడైనను వీరి దురదృష్టమునకు వీరే కారకు

లాదురు. బంధుజనము కొలదియో కాని అందరును అన్యోన్యస్థితిగతులను కల్గియుందురు. ఈ జాతకులకు ప్రేమను బంధములు కొన్ని రహస్యములును కొన్ని అనుబంధములును గల్గును. ఈ జాతకులకు తఱచు నరములనీరసము, శిరోబాధలు, శ్వాసకోశవ్యాధులు, నాడీవ్యాధి సహజము. పరదేశములలోగాని విరోధము లుండును. వీరికి సౌఖ్యము లిచ్చునది కలుగ జేయుచుందురు.

ఈలగ్నజాతకుల కొకేసారి యిద్దరు, భార్యలుండవచ్చును. ఒకరు పోనూవచ్చును వీరికి స్త్రీమూలక కష్టములు కల్గుచుండును. వీరి కశ్వారోహణయుండును, మఱియు అకస్మాత్తుగాను ననేకప్రమాదములు సంభవించుచుండును. ఉద్యోగసంబంధమైన ప్రయాణములలో పడిశభారము చేయుచుండుటయు తుదకు మరణమునకును నట్టిదియే హేతు వగుటయు సంభవించును. ఈజాతకులు మిక్కిలిపెద్ద ఉద్యోగములలో నుందురు. ఒకేసారి రెండుమార్గముల ధనసంపాదన చేయుచుండుటయు కలదు. స్నేహితులు, అన్నిజాతులలోను, మతముల లోను, ననేకతరగతులవా రుందురు. కాని పెక్కువిషయములలో ఈజాతకులకు అవరోధములను, గూఢముగా కల్గించుచుందురు న్యాయవాదవృత్తిలో నున్నకొందరు వీరికి రాబోవు ఉన్నతపదవికి అడ్డము వచ్చుచుందురు.

వీరు తమఉద్యోగమునకు సంబంధించునట్టిగాని వ్యాపారమునకు సంబంధించునట్టిగాని పనులలో తరచు నిశ్చితాభిప్రాయమునకు రాలేక కుందుచుందురు. భార్య వీరికి సౌఖ్యము నిచ్చును. భూములు, గృహము సంపాదన వీరికి గలదు. వీరు మిక్కిలి బుద్ధిశాలురుగనుందురు తోడిఉద్యోగులందఱిలోను నధికమైన శక్తిసామర్థ్యములను గల్గియుందురు.

లకు నమస్కరించి యర్ఘ్యాసనములమీఁదఁ గూర్చుండఁబెట్టిరి. ఎంతో తగినవారితో పీఠము లిచ్చిరి. కవిరాజునకుఁ జేత మదపుటేనుఁగుపై నెక్కించి యూరేగించిన రాజులుకూడఁ గలరు. అనేకాస్థానములలో నింతింతయనరానిగౌరవము కూడ జరిగినది. కాని, యిక్కడ జరిగినంత పరాభవ మెక్కడను జరుగలేదు. రా! బసలోనికిఁ బోదము. తర్వాత నేమిచేయవలయునో విచారించుకొందము.'' అని విచారసూచకములైన పలుకులు పలికెను.

సోమనాథుఁడును దీనమనోవిచారమున విన్నబోయిన మొగమునను దెలుపుచు "మహాత్మా! మీరు విచారింపఁదగదు. మహాకవియైన భర్తృహరి తనసుభాషితరత్నావళిలో నీతిశతకమున నొకానొకచోట జెప్పినమాటలఁ జ్ఞప్తికిఁ దెచ్చుకొనుఁడు! మహావిద్వాంసులు, గొప్పకవులు, నేమహారాజుచేత నిరాకరింపఁబడి నిర్ధనులై యిడుములఁ బడుదురో యామహీపాలునిదే దోషముగాని పరాభవింపఁబడిన పండితులది గాదనియు, గ్రుడ్డివాఁడు చూడఁజాలనంతమాత్రమున మహాప్రభగలమాణిక్యము విలువచెడిపోవదనియుఁ జెప్పలేదా? తుమ్మెద సంపెంగపూవుమీఁదఁ వాలకపోవుటచే రమణీయమైన కస్తూరిసంపెంగికి వెలితి కల్గినదా? చంద్రుఁడు తామరపూవు జూడఁడనుచు నా తామర విచారించుచున్నదా; దానియందమునకు, సౌరభమునకు లోటు వచ్చినదా? కావున మనకిది పరాభవము గాదు ఆరాజునకే పరాభవము.'' అని సమయోచితముగా నుపచారవాక్యములఁ బలుకుచుఁ గురువువెంటఁ జనియెను.

ఇరువురును బసచేరిరి. తనయింట విడిసిన జగత్ప్రసిద్ధమహాకవికి భీమునకు రాజసన్మానము జరుగునని యాశుభవార్త వినుట కెంతో యువ్విళ్ళూరుచున్న గృహయజమానుఁడు భైరవశాస్త్రి యెదురుగా

వచ్చి "దర్శనమైనదా ? మనోరథసిద్ధి యైనదా ?" యని చిఱునగవు మోమునసంకరింపఁ గవిని బ్రశ్నించెను. కవి యుత్తరమీయక నిలువఁబడెను. వెనుకనున్న సోమనాథుఁడు దీనముఖుఁడై తనచేయి గుండ్రఁగాఁ ద్రిప్పి కార్యసిద్ధి కాలేదన్న వార్త దెలిపెను. "ఆఁ ఆఁ! ఎంత మాట!! ఏమిజరిగినదో చెప్పుఁ"డని భైరవశాస్త్రి యడుగఁగ నా చావడిలోనున్న బల్లమీఁదఁ గూర్చుండి కవి జరిగినవృత్తాంత మంతయుఁ బూసగ్రుచ్చినట్లు జెప్పి చేతితో మొగముమీఁదఁ దుడుచుకొని లలాటలిఖితమైన రేఖ యట్లున్నదని తెలియఁజేసెను. దాతృత్వమునకుఁ బేరువడినరాజు దశదిశల వ్యాపించినకీర్తిగల భీమకవి కట్లు దర్శనమైన నీయక తిరస్కరించినందుకుఁ మిక్కిలి యక్కజపడి తత్కాలోచితముగా మహాకవిని బరామర్శచేసి యిట్లనియె.

'మహాత్మా! విచారింపకుఁడు, రాజుగారికి మీయెడఁ దిరస్కారభావము లేదు. విలాసపురాధీశ్వరుఁడైన విజయేంద్రమహారాజు, మా రాజుమీఁద దండువెడలవలయు ననుసంకల్పముతో సేనలఁ జేర్చుచున్నాఁడని, సంభారము సమకూర్చుకొనుచున్నాఁడని, కింవదంతి లోకమునఁ బుట్టినది. ఎంతవఱకు నిజమో నాకుఁ దెలియదు. ప్రభువుగారా విషయ మాలోచించుచున్నారేమో! మంచికాలము వచ్చినప్పుడు మీకు దర్శనము గాఁగలదు. తగుగౌరవము జరుగఁగలదు." అనవుడు భీమకవి పరాభవంబు నసహించి రోషాగ్ని ప్రజ్వరిల్ల తీవ్రముగా భైరవశాస్త్రి కిట్లనియె.

మూడవ ప్రకరణము.

"భైరవశాస్త్రిగారూ, గంగభూపాలుఁడు మీ ప్రభు వగుటచే మీ కాయనమీఁద నెక్కుడుపక్షపాత ముండును. ఆ కారణమున రాజు యొక్క వికృతచేష్టలు మీరు సమర్థించుచున్నారు. మీ రాజభక్తికి నేను సంతసించితిని. కాని, నా హృదయ మెంత మండిపోవుచున్నదో మీ రెఱుఁగుదురా, ధన మీకు లేదని నాకు విచారము లేదు. ధన ముండవచ్చు, లేకపోవచ్చు. రమ్మని నమస్కరించి కూర్చుండఁబెట్టి యాదరింపకపోవ నేల. ఇది రాజ్యమదాంధత. ధనగర్వము. అధికార మత్తత. చెల్లుబడి యున్నదిగదా యని యీ రాజు లేమి తోఁచిన నదే చేయుదురు. వారు నిరంకుశులు. వారి కడ్డు చెప్పువా రెవ్వరును లేరు గదా. వారిమాట కెదురాడినవారిని వనగజము తనకడ్డువచ్చిన వృక్షములను నిర్మూలించినట్లు నాశనము చేయుదురు." అని యింక నేమో పలుకుచుండ భైరవశాస్త్రి మాటకడ్డము వచ్చి యిట్లనియె ;

"ఔను స్వామీ, మీరు చెప్పినది నిజమే, ఆదరించి మీరు చెప్పినపద్యములలో నొకటిరెండుపద్యము లైన వినఁగూడదా, తోఁచిన సత్కారము చేయఁగూడదా. భూకాంతులు తమ కెంత తోఁచిన నంత చేయుదురు కాని సాధకబాధకముల నాలోచింపరు." అనుచుండ భీమకవి యందుకొని వెండియు నిట్లనియె ;

"ఒకటిరెండుపద్యములు వినుటకు వారి కోపిక యేదీ, అందలి సారస్యము గ్రహింపఁగలశక్తి యేదీ, నిరంతరము చంపకమాలల నుత్పలమాలల మెడలో ధరించునట్టివారికి నారచించు చంపకోత్పలమాల లెందుకు ? ఆటవెలఁదుల తేటగీతముల విని యానందసముద్రములలో నోలలాడునట్టి భూపాలకులకు నా యాటవెలఁదులు నా తేటగీతములు రుచించునా ? శార్దూలవిక్రీడితములతో మత్తేభవిక్రీడితములతోఁ బ్రొద్దు

లుపుచ్చుకొట్టి యీనరశార్దూలములకు నరసింహములకు నా శార్దూల మత్తేభవిక్రీడితములు సంతస మొసంగఁజాలునా. ఉద్యానవనములలో నెన్నో మత్తకోకిలము లుండఁగా నామత్తకోకిలలెంపులకు వారికి మెచ్చుకొనునా. ఉత్సాహములు వారికెప్పుడు మనసులో నుండును. కాఁబట్టి నా యుత్సాహములతో వారికిఁ బనిలేదు. పంచవన్నెలు గల మించుబోఁడులు పంచచామరములు వీచుచుండ హాయిహాయి యని సుఖ ములమునఁ దేలువారలకు నా పంచచామరములు సుఖము కలిగించునా, వారి వనమయూరములవలె నా వనమయూరములు పింఛములు విప్పి నృత్యము సేయఁజాలవు గదా. అందుచేత నా పద్యములు వారి కెట్లు రుచించును? చిరకాలము శ్రమపడి నేను రచించిన రాఘవ పాండవీయములోని రెండర్థంబులపద్యము లీతనికి వినిపింపవలెనని నేను సంకల్పించితిని. కాని, క్షణకాలమైన నీతఁడవకాశ మీయక పోయెఁ గదా, ఎట్లు వినిపింతు. నందడిగా నున్నదఁట, పాపము. నే ననేకభూపాలురఁ జూచితిఁగాని యింతసందడి గలరాజు నెందుఁ జూడలేదు. ఇటువంటి రాజుల నుద్దేశించియే కాఁబోలు మహాకవి యైనమాఘుఁడు తననైషధములో నిట్లు చెప్పెను—

"యాచమాన జనమానసవృత్తేః,
పూరణాయ బత జన్మ న యస్య
తేన భూమి రతిభారవతీయం,
న ద్రుమైర్న గిరిభిర్న సముద్రైః."

భైరవశాస్త్రిగారూ! దీనియర్థముఁ జిత్తగింపుఁడు. యాచకుని మనోరథమును సిద్ధింపఁజేయుట కెవనిజన్మ ముపయోగింపదో వాఁడే భూమికి మిక్కిలి భార మగును. భూమికి సముద్రములు, కొండలు, చెట్లు భారములు గావు. ఇటువంటి రాజులే భూదేవికి మిక్కిలి భారమై

యుందురు. కవులకు ధనమిచ్చుటకు వీరికిఁ జేతులు రావు. కోడిపందెము లన్న సంచులు విప్పి విచ్చలవిడిగా వ్యయము చేయుదురు. గుఱ్ఱపుపందెములన్న గొఱ్ఱెపొట్టేళ్ల యుద్ధములన్న మఱి పికిలిపిట్టల పోరాటములన్న వారి ధనము ప్రవాహమువలె ప్రవహించును. కవుల చాతుర్యము గాని పేదలయిడుములు గాని ప్రజలయసౌఖ్యములు గాని వారిహృదయములను గరఁగింపఁ జాలవు. వారు ధరించువెలగల రాళ్ల వలెనే వారి మనస్సులును బహుకఠినములై యుండును వీరిరాజ్యములో నెందఱు ప్రజలు కూఁటికి గుడ్డకు దూరులై క్షోభపడుచున్నారో ఎన్ని గ్రామములలో జనులు విద్యావిహీనులై రెండుకాళ్లు చేతులు గల పశువులవలె యజ్ఞానపంకమునఁ బడి లేవలేక నశించుచున్నారో వీ రెఱుఁగుదురా, కడుపునిండ నొక్కపూఁటయైనఁ బట్టెడోగిరమైన లేక తల దాచుకొనుటకు నించుకతావు లేక నిలువ నీడలేక అన్నవస్త్రములకు మొగము వాచి యెందఱు నశించుచున్నారో వీరెఱుఁగుదురా. చెఱువులు లేక మంచినీళ్లబావులు లేక యెన్నిపల్లియలలో జనులు మండువేసవిలో మఱుగుచున్నారో భగవంతుఁడే యెఱుఁగును. అప్పుడు కాచిన కమ్మని యావునేతితో మంచిమంచి కూరలు వండించుకొని, పంచభక్ష్య పరమాన్నములతో గట్టిపెరుగు చిక్కనిపాలు పోసికొని కడుపార మెక్కి కాలానుసారముగ బండు సమస్తఫలములు దామే యనుభవించుచు దాసీవిలాసవతులతో సరసములాడుచు జేతులు నొవ్వనెత్తునట్లు సేవకులు వింజామరములు వీవఁ బరులకష్టములు సరకుగొనక మేడలలో మిద్దెలలో నంతిపురములలో వసించుచుఁ, గనులకు నాసికకు విందుసేయు బూలతోఁటలతోఁ బూవుబోండ్లతోఁ గలసి విహరించి ప్రొద్దులుపుచ్చుచు నుండు నీమహారాజులు ప్రజాపీడకులై జనియించినవారు కాని, ప్రజాక్షేమమునిమిత్తము

జనించినవారు గారు. ఈరాజులు వ్యయముచేయుధనము ఏమి కష్టపడి సంపాదించినదా? ప్రజలనెత్తి గొట్టి కాపుల భార్యలమెడలలోని పుస్తెపూస లమ్మించి, మంచము లమ్మించి కంచము లమ్మించి స్త్రీల మెడలలో కొయ్యపుస్తెలు గట్టించి ప్రోగుచేసినదే గదా యీవిత్తము. మండు వేసవిలో పగలు రెండుజాముల వేళ నిప్పులవలె సెగ విసిగాడు పాచెపిఁ గొట్టుచుండఁ దనపొలములో నిలిచి పంటకాపు పాటుపడి యిగునపము పుచ్చుకొని స్నానముచేసినట్లు చెమట మేనెల్లఁ గ్రమ్మికొన మిక్కిలి పాటుపడి పంటపండించి తివ్వనిసరిగా దివాణమునకు కిర్పించినదే గదా యీసొమ్ము. వర్షకాలములో కుంభవృష్టిగా వానలు గురియు చుండ నావర్షములలోఁ దడిసి చేమూడ్చి కలుపుదీసి పంటకాపు బాధ పడుటవలన వచ్చినదేగదా యీసొమ్ము. సీతకాలములో నందఱుఁ గుంపట్లు పెట్టుకొని గృహములఁ బవ్వళింప రాజులు హంసతూలికా తల్పముల విచ్చనిశాలువలు గప్పుకొని శయనింప, గజగజ వడఁకుచుఁ బంటకాపు తనపొలములో వట్టిగడ్డిపానుపుమీఁదఁ బండుకొని శ్రమ పడి యార్జించినదిగదా యీవిత్తము! అట్టి యీవిత్తము నోటిచిత్తము వచ్చినట్లు విద్యావంతులైన యుత్తములకుఁ గాక వేశ్యాంగనానృత్తములకు, నత్తములకు, పనికిమాలినవారి బత్తెములకు నీ ప్రభుసత్తములు వ్యయము చేయుచున్నారు. ఇది ధర్మమా, యుత్తమకర్మమా. పేరు చెప్పనుగాని నేనొకానొక రాజుయొక్క విచిత్రచారిత్రము జెప్పెద వినుఁడు! కోడిపందెములమీఁద ప్రీతిచే నాతఁ డెంతో వెలయిచ్చి కోడిని కొని దానినిమిత్తమై వెండిపల్లకి చేయించి యందు సల్లపట్టు పరుపులు గుట్టించివైచి దానిని గూర్చుండఁ బెట్టెను. దానికాలికి బంగారపుగొలుసులు కలవు. మెడలో రత్నాభరణములు గలవు. వేయేల! తన పట్టపుదేవి కెన్నినగలు గలవో దాని కన్నినగలు గల

వని చెప్పవచ్చును. ఆకోడి పందెములో మృతినొందఁగా రాజు బెంగ పెట్టుకొని మంచముపెక్కి నెలదినములు మంత్రులకైన దర్శనమీయక యంతఃపురములో బంధుకొనెను. ఈవిధముగా వారి కెన్నో ధనవ్యయ సాధనము లుండఁ బండితులకు సత్కవులకు నిచ్చుటకు ద్రవ్య మెచ్చట నుండి వచ్చును ! కవులకిచ్చినధనము గంగపాలైనధన మనియు బండితులకిచ్చినది భస్మములోఁ బోసిననేయి యనియు వారి యభిప్రాయ మైయుండెను.”

అంతలో భైరవశాస్త్రి, “మహాత్మా, అందఱురాజు లిట్లుందురా, మంచిరాజులు లేరా,” యని ప్రశ్నించెను.

అది విని భీమకవి మరల నిట్లు చెప్పఁ దొడఁగెను. “అయ్యా, మంచిరాజులు లేరని నే ననలేను. కవులపాలిటికల్పకము లై పండితుల పాలిటి పారిజాతము లై, మహీషులపాలిటిమందారము లై సజ్జనుల పాలిటి సంతానము లై, యార్తజనులపాలిటిహరిచందనము లై, శ్రిత జనంబులపాలిటి చింతామణు లై, దానకర్ణు లై, పేదలసాదల, గవుల పండితుల, నిరంతరదానధారలచేఁ బోషించునట్టిమహారాజు లెందఱో యున్నారు. విక్రమార్కహర్ష భోజభూపాలురకీర్తి పంచభూతము లున్నంతకాలము భూమండలమున ప్రజలున్నంతకాలము నాకసమున నక్షత్రము లున్నంతకాలము నిలిచి యుండును గదా, వారి నెవ్వరైన మఱతురా. మృతినొందినను వారు యశఃకాయముల తోడ శాశ్వతముగా నీలోకమున సంచరించు చున్నారు. అట్టిరాజులు లెక్కకు మిక్కిలి తక్కువ గదా. చుక్కలు లెక్కకు మిక్కిలి యుండును గాని చంద్రుఁ డొక్కఁడే యుండును గదా. సముద్రములో చేఁపలు నత్తలు పీతలు మెండుగ నుండును గాని ముత్తెములు తక్కువగ నుండును గదా. అట్లే సత్పురుషులగు రాజులసంఖ్య యల్పము.

ఈరాజు నాసంగతి యెఱుఁగడు అనుగ్రహించి దీవించితినా తిరిపెమెత్తు వానినైన దిక్పాలకుని జేయఁగలను. కోపించి శపించితినా పృథ్వీపతి నైన బిచ్చగానిని జేయఁగలను. చూడు నాదెబ్బ వేములవాడ భీమకవి యన్న వెంగలిబాసిన గాఁడు. నాశాపమును మూఁడుకనుల వాఁడు నాలుగుతలలవాఁడు వేయినాల్కలవాఁడు కూడ తప్పింపలేడు.

సీ. గడియలోపలఁ దాడికడఁగి తుత్తునియగాఁ
దిట్టిన మేధావిభట్టుకంటె
రెండుగడెల బ్రహ్మదండిముం ద్లన్నియు
దుల్లఁదిట్టిన కవిమల్లుకంటె
మూఁడుగడియలకు మొనసి యత్తినగండి
పగులఁ దిట్టినకవిభానుకంటె
నరజాములోపలఁ జెఱువునీ ళ్లింకంగఁ
దిట్టినబడబాగ్ని భట్టుకంటె
ఆ. నుగ్రకోపి నేను నోపుదు శపియింపఁ
గ్రమ్మఱింప శక్తి గలదు నాకు
వట్టిమ్రానఁ జిగురు పుట్టింపఁ గిట్టింప
బిరుద వేములాడ భీమకవిని."

ఆకఠినోక్తులు విని భైరవశాస్త్రి భయపడి "స్వామీ! మారాజును శపింపకుఁడు. శపింపకుఁ" డని కవిచేతులు పట్టుకొని బ్రతిమాలెను. భీముఁడు రోషావేశపరవశుఁడై వానిచేతులు ద్రోసిపుచ్చి,

ఉ. వేములవాడభీమకవి వేగమె చూచి కళింగగంగు తా
సామము మాని కోపమున సంగడి దీఱిన రమ్ము పొమ్మనన్
మోమును జూడ దోస మిక మున్నదిరెండుదినంబు లావలన్
జామున కర్ధమం దతనిసంపద శత్రులఁ జేరుఁగావుతన్.

గీ. అమితవైభవమున రమ్యహర్మ్యములను
బ్రభవమొందంగఁదగినట్టి రాచకొడుకు
గుహాను జనియించుటనుజేసి గుహుఁ డటంచుఁ
బిలుచుచుండెను వాని నాకలికిమిన్న. ౩౮

గీ. వీరనగరమునం దొకవిప్రసతియు
తనకుఁ జిన్నటనాఁటి మిత్రంబుఁ గాఁగ
మఱిఁ గలావతి పేరిటి మానవతియు
నటకు రప్పించి వేగమె యామె బోఁడ. ౩౯

సీ. నాకుమారుని నీని నాకు దూఱుగ నీవు
ప్రేమాతిశయమునఁ బెనుప నమ్మ
నే చన్నపిమ్మట నాచితాభస్మ మెన్ని
కిఁటి చేనొంచి కాశి కేగ నమ్మ
నిర్మలగంగాధునీనీరముల నద్ది
క్రమముచొప్పున నీవు కలుప వమ్మ
కలిపి యీవైభవ్యకర్కశదురవస్థ
మఱుపుట్టువున నైన మాన్ప వమ్మ

గీ. యనుచుఁ బలుమాఱు వేఁడి బాష్పావృతాక్షి
యైన చెలికత్తె కరముల కూన నుంచి
యవుడె వేగ రాజస్థానమందలి ధర
ణిపులఁబెక్కుర రప్పించి నీతి మెఱయ. ౪౦

మ. ఇతఁడే కాఁగలయట్టివల్లభపురాధీశుండు మీ రెల్ల న
మ్మతిఁ గాపాడుఁడు వీని నింక నని వేమాఱామె ప్రార్థించుచున్
సుతునిన్ నెత్తురుఁగందుఁ జూపి సెల వంచున్ జెప్పి రాజ్యసం
తతి యాశ్చర్యము నొంద వేల్చెఁ దనువున్ దా నగ్ని సోత్సాహయై.

గీ. గర్భధారిణి గాన నక్కాంత కొన్ని
నెలలు తనువున నసువులు నిలిపెఁ గాని
కాంతుతోడనె మరణంబు గాంచియుండుఁ
బతిగతించినసతులకు బ్రతుకు హితవె? ౪౦

గీ. పతివియోగంబు సైఁపక వహ్నిఁ జొచ్చి
తన్నుఁ బాసిన చెలికత్తెఁ దనయుఁ దలఁచి
సందడింపంగ దుఃఖమ్ము సంతసమ్ము
చెలికలావతి గుహ వీడి శీఘ్రమునను. ౪౧

చ. కొమరుని నొక్కహస్తమునఁ గూరిమినెచ్చెలివల్లకాటిభ
స్మము మరియొక్కహస్తమున జాలిఁ గలావతి యంతఁ దాల్చి సం
భ్రమమునఁ దాను వీరనగరంబునకున్ జనె రాజపుత్రులున్
దమి యువరాజరక్షణవిధానవినిష్ఠితబుద్ధి వెంట రాన్. ౪౨

ఉ. బాలుని నర్ధచంద్రనిభఫాలుని వల్లభనామరాజ్యభూ
పాలునికూర్మిబాలునిఁ గృపారసవత్సలతాదరంబులన్
జాలిమి నక్కలావతి సదా పెనుపంగను శుక్లపక్షపుం
బాలమృగాంకునాకృతిఁ బ్రవర్ధనమొందె దినక్రమంబునన్. ౪౩

చ. అనయము విప్రబాలకునియట్టులు బాలుని వేదవిద్యలన్
ఘనునిఁగఁ జేయ నయ్యువిదగట్టిగ యత్నము జేయు; శ్రద్ధమై
వినక గుహుండు ద్రిమ్మరును భిల్లకుమారులతోడఁ గూడి కా
ననములఁ బర్వతమ్ముల ననారతమున్ మృగయావినోదియై. ౪౪

గీ. అభ్రవీథిని బాఱు విహంగమముల
చెంగు చెంగున దాటుకురంగములను
నారసము విల్లుఁ బట్టిననాఁడె గుహుఁడు
గురి యొకింతయుఁ దప్పక కొట్టఁ గలిగె. ౪౫

గీ. శ్రవణముననొక్కటను దూఱి శరము వేఱొ
కంట దూసికపోయి మృగంబు లీల్గ
నటులు నేర్పుగ నమ్ము శేయుంగఁ జాలు
దేహమున దోఁపకుండ వత్రవ్రణంబు. ౪౬
కం. గడవింట నొక్కనాఁడును
పొడవగుసెలవింట నొక్కప్రొద్దును మఱియున్
దడవింట నొక్కదినమును
వడి నతఁడాఖేటమునకు వనముల కరుగున్. ౪౭
చ. కరుల మృగాదనమ్ములను కారెనుబోతుల గండకంబులన్
హరుల వృకంబులన్ బులుల నచ్ఛములన్ జమరీమృగంబులన్
గిరులను లేళ్ల దుప్పులను గేసరులన్ వృషదంశకంబులన్
సరిగొను వేఁట నాతఁడు నిజమ్ము దినమ్ము వనమ్ములోపలన్. ౪౮
సీ. మాటున డాఁగి దబ్బాటుగా వ్యాఘ్రంబు
నుద్ధతి వధియించు నొక్కనాఁడు
తెరసాచి యురులొగ్గి హరిణసమూహంబు
నొక్కుమ్మడిని బట్టు నొక్కనాఁడు
వలలు వాగురులును బన్ని శల్యంబుల
నురవడి భంజించు నొక్కనాఁడు
కుక్కగుంపుల నుసుకొల్పి సూకరముల
నులకన వేఁటాడు నొక్కనాఁడు
గీ. వేఁటలన్నిట నిట్లు ప్రవీణుఁ డగుచు
శబరులనుమించి కాననస్థలములందు
క్రూరమృగములప్రాణముల్ కోలువుచ్చి
లీల విహరించుచుండు నబ్బాలకుండు. ౪౯

గీ. భిల్లభూపతి 'మగలిక్కు' పేరివాఁడు
శిశువులకుఁబోలెఁ గపటంబు చేతఁగాని
సత్యవచనుల భిల్లుల సంతసమునఁ
బాలనముఁ జేయుచుండె నవ్వనములోన. ౫౨

సీ. వెదురుంబొదలలోన విరివిగా దొరకెడు
ముత్యాలచూర్ణంబు ముగ్గు గాఁగ
నామోదదాయకంబగు మంచిగంధంపుఁ
జెట్లకొమ్మలు వంటచెఱకు గాఁగ
సంకుమదమ్మును జింకపొక్కిలి వున్న
మార్జాలమదము గోమయము గాఁగ
భద్రదంతావళవక్త్రసముద్భూత
ఘనదంతచయము రోకళ్లు గాఁగ

గీ. స్తబ్ధరోమవిషాణసంజాతమణులు
హస్తికుంభస్థలస్థప్రశస్తమణులు
గచ్చకాయలు గురిజలు గాఁగ వేడ్క
విపినభూమిని వసియింత్రు భిల్లసతులు. ౫౩

ఉ. భిల్లకుమారులం గలిసి వేమఱు భూధరగహ్వరంబులన్
బెల్లుగ వేటలాడు పృథివీవరపుత్త్రికు రాజపుత్రు న
త్ఫుల్లపయోజనేత్రు గుహు ముద్దుగఁ గాంచి యపుత్రకుండు త
ద్భిల్లనరేంద్రుఁ డెంతయును వేడ్కపడున్ హృదయంబులోపలన్.

గీ. ఇతరరాజపుత్రు లీనల్లభిల్లులఁ
గనుట కిష్టపడరు కాని గుహుఁడు
వారిపేరు వినినఁ బ్రాణంబు లిచ్చును
స్నేహబల మదేమి చేయలేదు. ౫౫

సీ. ఒకనాఁడు గుహుఁడమిత్రోత్సాహియై భిల్ల
హితులఁ జూడఁగ వనస్థలికిఁ బోవ
వ్యాఘ్రాజినముల దేహమునిండ ధరియించి
భిల్లు లెందఱో వచ్చి వీనిఁ జుట్టి
మనశ్రోత్రియువరాజు మనశ్రోత్రియువరాజు
వచ్చె నిదేవచ్చె వచ్చె ననుచుఁ
పెద్ద కేకలు వెట్టి భేరీమృదంగాది
వాద్యస్వనంబు లంబరము నిండ
గీ. నాడుచును బాడుచును శ్రమ యనక గిరులు
విపినములు సరసులును వేవేగఁ గడచి
ప్రాణమిత్రుని గుహుఁ దమప్రభునికడకు
వెంట దోడ్కొనిపోయిరి వేడ్క వడుచు. ౫౬

గీ. వృద్ధు మగలిక్కు భిల్లవృద్ధ్వోశుఁ డప్పు
డేఁడి మాశ్రోత్రా జని యాడి నంత
భిల్లులందఱు నొకసారి వినతు లగుచుఁ
బలికి రితఁడని గుహుఁ దమచెలినిఁ జూపి. ౫౭

గీ. రాజపుత్రుని సువిశాలరమ్యఫాలు
నించుకవడి నతఁడు నిదానించి చూచి
యోనపుత్రకుఁడను గాన నితఁడె మాకు
సామి యగు నంచుఁ బల్కె విశ్వాన మొదవ. ౫౮

శా. అంతన్ భిల్లకుమారవీరు డొకరుం డాహ్లాదసంపూరిత
స్వాంతుండై తనయంగుటంబు మొదలన్ శస్త్రంబునన్ ద్రుంచి, ని
ప్క్రాంతవ్యాప్తకవోష్ణశోణితమునన్ రాజార్హచిహ్నంబుగాఁ
గుంతాగ్రంబునఁ దీరిచెన్ దిలకమున్ గూర్మిన్ గుహాస్యంబునన్. ౫౯

అపుడు గుహుఁడును నరనాథుఁ డాన తిడఁగ
నెన్ని యేఁడులనుండియొ చిన్నవోయి
యున్న యువరాజపీఠంబు నొయ్య నెక్కి
సంతసంపడఁ జేసె భూకాంతుఁ బ్రజల. ౬౦

సీ. కొన్ని యేండ్లకుమున్ను కోపించి తనమీఁద
నెచ్చటి కే నేగి యిన్నినాళ్ళు
తేజాడయును నింత తెలియఁగంగ రాకుండ
నణఁగుట విస్మృతుఁడైన యనుజుఁ
డొక్కఁడు మఱునాఁటియుదయ మాకస్మిక
మట వచ్చి మగలికు నన్నుఁ గాంచి
భిల్లరాజ్యంబున కెల్లవిధంబులఁ
వారసుఁడను నేను బ్రదికియుండ
గీ. నన్నుఁ గాదని రసపుత్రుఁ జిన్నవాని
నన్య నొక్కనిఁ గొనివచ్చి యవనిపతిగఁ
జేయఁ దగు నయ్య నీ కిది న్యాయ మయ్య
యనుచుఁ గనలుచుఁ బలికిన ననుజుతోడ. ౬౧

ఉ. నేరము లేదు నావలన నే నతివృద్ధుడ నైతి నీసమా
చార మెఱుంగరామి మనసంతతి యింతట నంతమొందు నం
చారసి యీకుమారునికి యర్పణఁ జేసితి నంతెగాని యే
వేరము లేదు నీయెడల వేంద్రము దక్కి శమింపు తమ్ముఁడా. ౬౨

గీ. అనుచు మెల్లన వచియించు నన్నతోడఁ
దగినప్రతికార మెన్నఁడు తగ నొనర్తు
నపుడె శాంతి వహించెద ననుచుఁ
తమ్ముఁ డంతేని యరిగె సత్వరము ౬౩

గీ. కోపదీపితారుణనేత్రకోణుఁ డగుచుఁ
దమ్ముఁ డాడినపల్కులు దాఁకి మదిని
గడు విచారించి మిక్కిలి కలఁతపడుచు
మునలిమగలిక్క భిల్లులపుడమిఱేఁడు ౬౪

సీ. రసపుత్రకొమరుని వెనఁ జూచి పంతనే
పుత్రవాత్సల్యంబు పూనినాఁడ
శుభ్రవర్తను వాని సుతునిగా భావించి
రాజుఁ జేసితి నాదు రాజ్యమునకు
భిల్లరక్తంబునఁ బెట్టినారము బొట్టు
ధాత్రికైనఁ దరంబె దాని దుడువ
గద్దెపై నిన్ను నెక్కంగను నే నాజ్ఞ
చేసినాఁడ నిఁ కేమి చేయువాఁడ

గీ. ననుచుఁ బలుమఱు చింతించి యాత్మ నతఁడు
సత్వరమ్ముగ బిలిపించి సరసమతుల
భిల్లవరులనుఁ బెక్కుర, భీతి వారి
కీయుదంతంబు సర్వంబు నెఱుకపఱిచె ౬౫

గీ. కష్టసుఖముల మేల్కీళ్ల గాటముగ గు
హుని నెడయక తోడునీడలై యుండ మనుచు
హస్తమస్తకసంయోగశస్త్రముగను
వారు శపథ మొనర్చిరి పార్థివాజ్ఞ. ౬౬

గీ. రాత్రి వడ నాఁడె మగలిక్క ప్రత్యపకృతి
యనిన సోదరుప్రాణంబు లపహరించి
గుహుని సుప్రతిష్ఠితుఁ జేయఁగోరి వాఁడి
బాకు చేఁగొని వేవేగ బయలువెడలె. ౬౭

నీల—మీ ఫోటో తెచ్చినారా? ఏదీ చూస్తాను.

శంక—ప్రత్యక్షముగా నే నుండగా అ దెందుకు?

నీల—వట్టిమాటలేనా? అబద్ధాలకి మొదలా? బాగుబాగు.

శంక—ఒయ్యార మంటే ఇదే కాబోలు...ఇదిగో ఫోటో.

నీల—ఇదా! సామ్య మింతైనా లేదే. నా వద్ద దీనికన్న మేలైన మీ ఫోటో ఉంది.

శంక—ఏదేది? ఎక్కడిది సంపాదించినావు.

నీల—మీ ఎదుటనే దొరికింది, కాని దానిని నే నివ్వలేను, మీరు పుచ్చుకోలేరు.

శంక—అ దెవరు తీసినారు? ఇలా గివ్వు, పోనీ చూపు.

నీల—అది నాహృదయమం దుంది. ఏలాగు చూపగలను?

శంక—సెబాసు—ఏమి నీబుద్ధికుశలత—ఇక గుడిలోని కేగి దేవతా సముఖమున కరదానప్రతిగ్రహణవిధుల కానిత్తాము.

నీల—తత్పూర్వము నే నొకటి మనవి చేసుకుంటాను.

శంక—ఒకటి కాదు నూరు చేసుకో, తప్పక పాలిస్తాను. ముందు గర్భాలయములోకి పద.

నీల—మీ కాత్రతాధికముగా నుంది—నేను వేశ్యను, మీరు నన్ను దైవసాక్షిగా వివాహము కానున్నారు. కులనైజము వల్ల నేను కొంచెము స్వేచ్ఛగా ప్రవర్తించక తప్పనప్పుడు మీరు నాశీలము శంకించి అపోహావేశమున నన్ను తూలనాడి పరిత్యజిస్తారేమో అని బెంగగా నుంది.

శంక—నీ కా సంశయము వద్దు. నీ శీలము చక్కగా గుర్తించియే కదా నిన్ను స్వీకరిస్తున్నాను. ఇం దపోహమునకు తా వేది?

నీల—పురుషులు సంశయావిష్టులు, చలచిత్తులు లగ్నమునాటి మా

టులు నాగవల్లితో మంకె వంటూ... ...కోసము మొదటే హెచ్చరించినాను. నావల్ల నేదైనా లోప ముంటే కోపగించకండి. మాత్సర్యము, స్వార్థపరత్వము, అసూయ, స్త్రీలకు సహజగుణములు.

శంకర—అది నే నెరుగుదును.

నీల—మాకు సంకేతాలు, వలపులు; నేను హీనకులజను. నాతో పొత్తు కలిపి మీరు కులభ్రష్టు లవుతున్నారు. మీ యందనురాగముచేతనో, నాయందనురాగముచేతనో ఎందరో జనులు మిమ్ము గేలి చేస్తారు, కొందరు దూషిస్తారు, మరికొందరు ఎన్నో వైషమ్యములు కల్గజేస్తారు. అప్పుడు మీరు నన్ను పరిత్యజించకూడదు. ఈవిషయములన్నీ గమనించి మీరు నన్ను పెండ్లాడవలెను.

శంకర—నీ కట్టి చింత వద్దు. నేను శ్రీరమాకాంతుని సన్నిధానమందు నీకరము గ్రహిస్తున్నాను. సుఖాంగనా! నాకు భార్యవై నాసంపత్సుఖదుఃఖముల ననుభవించు (చేయిచాపును)

నీల—శ్రీరమాకాంతునిసన్నిధి నిదే ప్రమాణము చేస్తున్నాను—త్రికరణశుద్ధిగా మిమ్ము నా భర్తగా గ్రహించి మీకష్టసుఖములను మీతోసమానముగా పంచుకొంటాను. ఇప్పటినుండి మీరే నా దైవము—నే నింక పశుపతీశ్వరునిదర్శనము చేసి నేటిరాత్రి శ్రీ సత్యనారాయణవ్రత మాచరిస్తాను. మీరు తప్పకుండా దయచేయండి—(పోవుదురు.)

మూడవ రంగము

[వాసుదేవరావు ఇంటిఎదుటి రస్తా—లక్ష్మీదేవి ప్రవేశించును.]

లక్ష్మి—మా వారికి తెలియకుండా నేను పశుపతీశ్వరుని దర్శనం చేసుకొని త్వరగా వచ్చానుకాని ఈ లోపున మావారు ఏ దేవతాదర్శ

నమో చేసియుండవలెను. ఏ స్త్రీ [illegible] చాలు [illegible]
ఎవర్తెతోనో ప్రసంగించుచు [illegible] అంటూ, పర
సతివారి తలపు [illegible] ప్రవేశించియుంటారేమో ?
ఓహో ! తలుపు లోపల వేసినట్లు [illegible] ఎవరో
ఇంట్లో చేరియుంటారు. [illegible] కూడా [illegible]
పొంచియుంటారు, [illegible] బైట [illegible] ? (పోవును
పోవును)

(ఒక ఆడది మేలిముసుగు వేసుకొని పోవును)

లక్ష్మి—నే నన్నట్టు ఎవరో. ఇది ఎవర్తె? ఏం పని వచ్చింది నాయింటికి? మంచిచీర కట్టుకొని ముసుగువేసుకొని పోయిందేమిటి? మాగారి నడుగుతాను.

గౌరీ! గౌరీ ! తలుపుతియ్యి (గౌరి తలుపు తెరచును) ఇప్పుడే మనయింట్లోనుండి వెళ్లిన దెవర్తె ?

గౌరి—అదా ? కృష్ణవేణి, భైరవమూర్తిగారి దాసి.

లక్ష్మి—మా యింట్లో దానిముల్లె ఏముంది ? దాని కక్కడేమిపని ?

గౌరి—ఏమి పనుందండి ? అది—

లక్ష్మి—తడువుకొంటున్నా వేమి ? అది నా యింటి కెందుకు వచ్చింది ? నీ కీ కలవర మెందుకు ? కడుపునొప్పికి మందా, వాతనొప్పులకి వాతా ? ఏమి కావలసి వచ్చింది నాయజమానిదగ్గిరకి ?

గౌరి—ఇదేవిఁ టం డమ్మగారూ ! మన అయ్యగారితో దాని కేం పని ఉంటుంది ? నన్ను చూడాలని ఒచ్చింది.

లక్ష్మి—మంచిచీరె కట్టుకొని మేలిముసుగు వేసుకొని పోయిందే. ఆ చీరె దాని కెక్కడిది నిజంచెప్పు. ఎవరిచ్చారు దాని కాచీరె ? మా వారేనా ?

కూడా నీకు తెలుసును...ఉంటు, గట్టూమట్టూ బైటపెట్టుతాను,
భద్రమ్మని కనుక్కొంటాను. గుంగు ల్మలాగు పమ్మా.. మావారి
సంగతే అనుకుంటాను, నాడేని పంపి కొత్తకన్నాను. సంగతి తేలిపోతుంది
(గారిపోవును)

నాకిర్లు నమ్మకూడదు. చెప్పేయరిస్తే వాళ్లుయీ టూడుతాయి.
(తిరవ బును)

నాలుగవ రంగము

[వాసుదేవరావు ఇంటియెదుట నీలాసుందరి ప్రవేశము.]

నీల—(కాళ్లు తడబడ తూగులాడుతూ) నేడుపవాసం, ఎండ అతితీక్ష ణముగా నుంది, పైత్యముచేసి మొగము తిరుగుతూంది. చెమట పోసింది, కళ్లు తిరుగుతూన్నవి. ఇంటికి కెలాగు చేరుకొందునో? ఈ చెట్టుచాటున కొంతసేపు నిలిచి తర్వాత పోతాను. నిలబడలేను (పడుండును)

(వాసుదేవరావు, ఎదుట కిటికీలో లక్ష్మి—ప్రవేశింతురు)

వాసు—ఊరంతా వెతికినా నా భార్య కనిపించలేదు; దేవాలయ ములో లేదు, తోటంతా వెతకినాను, కనబడలేదు. ఎవరింట్లో నో దూరి ఉంటుంది. ఇక నింటికి పోతాను. (చుట్టూ చూసి) ఈమె యెవతో ఎండదెబ్బకు తట్టుకోలేక చెట్టుక్రింద సొమ్మసిల్లింది. పోయికాస్త ఉపచారము చేసి తెలివివచ్చినతర్వాత ఇంటికి దిగ బెట్టుతాను. (దగ్గిరకి పోయి చేతిరుమాలుతో తుడుచును)

లక్ష్మి—ఎవరాయన?—మావారే, సందేహము లేదు. వెళ్లినపని నెరవేర్చుకొని ఇల్లు చేరుకున్నట్టుంది...అయ్యో! అయ్యో! అది వర్తో పడిఉంటే దాని చెమట తన రుమాలుతో తుడుస్తున్నారు.

పరస్త్రీ అని సంకోచమే లేదు (నోరునొక్కుకొని) అబ్బ! నడి వీధిలో —పట్టపగలు—ఎవర్తో తాగి పడిఉంటే ఉపచారము చేస్తున్నారు! సిగ్గులేదు, బిడియములేదు...మగవాళ్లెంతకేనా సాహసులు.

వాసు—నయమే, ఈ రాతిమీాద పడితే తల బద్దలైయుండును. (పడి ఉన్న స్త్రీతల తనతొడపై నుంచి) నీ వెవరి చిన్నదానవు? నీ పేరేమి? ఇక్కడి కేల వచ్చినావు?

నీల—అయ్యా, మేము కళావంతులము, నాతల్లిపేరు భాగీరథి, నాపేరు నీలాసుందరి—నేడుపవాసము, కార్తీక సోమవారము గనుక పశుపతీశ్వరుని దర్శనము చేసుకొని వస్తూ ఎండపొడచేత సొమ్మసిల్లాను. మహాత్ములెవరో మీారు సాయముచేసి పుణ్యము కట్టుకొన్నారు.

వాసు—నీ కింకా బలం చేకూరలేదు, కొంచెముసేపు మాయింట నాగి తర్వాత వెళ్లవచ్చును. కొంచెము పాలుపుచ్చుకొందువు కాని...

లక్ష్మి—ఇంటికి తీసుకొని వస్తారా? చీపురుకట్టతో కొట్టి పంపుతాను.

నీల—దేవునిపూజ చేసుకొని కాని నోట ఏమీా వేసుకోను. నాయిల్లు దగ్గరనే ఉంది, మెల్లగా పోగలను.

వాసు—సరే, నీ యిష్టమువచ్చినట్లు చేయవచ్చును, నేనుకూడా వెంటఉంటాను. (పోవుదురు వెంటనే లక్ష్మిదేవి వచ్చును)

లక్ష్మి—తొందరగా దిగుతూండగా కాలు సుడతపడి నొప్పిపెట్టుతున్నది. ఇక్కడెవరూ లేరు, ఎటు పోయినారో ఇద్దరూకలిసి దానింటికి వెళ్లిఉంటారు; మావారిట్టి అవసరం ఊరకే పోనిస్తారా? మాయింట్లో దూరలేదు మేలే.(నడుస్తూ)అమ్మయ్యో దెబ్బమీాదదెబ్బ! ఏమిబాధగా నుంది! (క్రిందజూచి)ఇదేమిటి?

ఫోటో! ఇ దెవరిదో? (తీసుకుని)దీనినిబట్టి వ్యూహాముపన్ని మా వారిభరతం పట్టుతాను. ఆమనిషి ఎవరో, మావారికీ దానికీ ఏమి సంబంధమో? అన్నీ బైటికి లాగి తలెత్తుకోలేకుండా చేస్తాను. నాప్రజ్ఞ చూపుతా నింకులో............(వెళ్లుతూండగా తెర)

ఐదవ రంగము.

(వాసుదేవరావింట్లో ఆతని కెదురుగా గంగయ్య నిలబడును)

వాసు—గంగులూ! నీబోటి సత్యవంతుడు విశ్వసనీయుడు ఐన సేవకుడు దొరకడము నాఅదృష్టము. దసరాపండుగ దగ్గరపడుతున్నది నీకు వెండికడియము బహుమతి చేయవలెనని ఉంది. అది కానలెనా, సరిగంచుపాగా కావాలా? లేకుంటే పట్టంచుపంచలచాపు కావలెనా? ఆలోచించుకొని చెప్పు...

గంగ—(స్వ)మాఅయ్యగారికి నేడేదో రహస్యపుపని ఉన్నట్టుంది, నన్ను బుజ్జగిస్తున్నారు. వీరి ఘామేదా ఛనంలో తగ్గిపోయింది. వెండికంటెనుండి సరిగంచుపాగా దానినుండి పట్టంచు పంచలకి దిగింది;

వాసు—ఏమి ఊరకున్నావు. పోనీ సంక్రాంతిపండుక్కి చూసుకొందాము అప్పుడు కంటే చేయిస్తానులే...చూడు. మా ఆవిడేమిచేస్తూందో సద్దులేకుండా చూసి రా పో!

గంగ—(స్వ)ఈయన కనుమానం పోలేదు.ఆమెను నమ్మిస్తారింక... బాబూ! అమ్మగారికి తలనొప్పిగా నుందట, పడుకొన్నారు.

వాసు—ఇప్పుడేమిచేస్తూన్నదో చూసి రా! నేను వస్తానని మాత్రము చెప్పకు. (గంగయ్యవెళ్లును)(పొద్దుట ఎక్కడికి వెళ్లిందో, ఎవరెవరిని చూసిందో, దానివెంట నెవరేనా ఉన్నారో, గబగబ అడుగుతాను. ఎక్కడైనా కాస్త జంకిందా ఇంక దానివని పట్టు

వారే సంగీతావేశు లైనప్పుడు సభ్యజాతుల వారిమాట చెప్ప నక్కరలేదు. మానవుల మాటకేమి, పశుపక్ష్యాదులకును గానమం దభిరుచి ఉంది. గానప్రభావమెంతని వర్ణించగలము? అది మానవులను ఏడ్పించగలదు, నవ్వించగలదు, ఆనందవీచికల నోలలాడించగలదు, శోకసాగరమున ముంచగలదు, క్రోధోద్వేగ పరవశులనుచేసి విచ్చిత్తించగలదు; శాంతిరసప్రవాహముల చేత చిత్తములకు శాంతి చేకూర్చగలదు; పలువిధములగు భావములను, దృశ్యములను, శ్రోత్రేంద్రియముద్వారా మనమనుభవించునట్లు చేయగలదు. శస్త్రముల ఝుంకారము, పత్రముల మర్మరధ్వని, పక్షుల కలరవము, మేఘగర్జనము, అశనిపాతము, సముద్రతరంగముల కోలాహలము మొదలైన వాటియందు ధ్వని ఉందిగాని అది గానకళకు చెందదు. మానవుల చిత్తములందు భావోదయము (ideas and sentiments) కలుగ జేయడమే గానకళయొక్క ముఖ్యోద్దేశము. ఈవిషయమున కావ్యకళ తప్ప తక్కిన లలితకళలు గానకళకు తీసిపోవును. ఇది వివిధభావముల నుత్పన్నముచేసి చిత్తవృత్తులను దాని చిత్తమువచ్చినట్లు మార్చగలదు.

కావ్యకళ...దీనికి కవిత, సాహిత్య, మని పేళ్లుకలవు. గానకళకు దీనికిన్నీ సాంద్రమైన సంబంధమున్నది; ఇవి రెండూ అన్యోన్యాశ్రయములు, విడబడ్డప్పుడు రెండింటి ప్రభావమూ తగ్గిపోవును. సాహిత్యము లలితకళలలో మేరువువంటిది; దీనికి మూర్త్యాధార మక్కర లేదు; శబ్దరూపమైన సంకేతములు అనగా పదములు వాక్యములు దీని కాధారములు. చక్షురింద్రియ కర్ణేంద్రియములద్వారా మానసమునకు సాహిత్యజ్ఞానము కలుగును. ఒకశబ్దము విన్నప్పుడూ, చూసినప్పుడు, చదివినప్పుడున్నూ సహజముగానే దాని జ్ఞానము కల్గగలదు.

ఒకప్రాణి జీవితమందలి ఘటనకాని, సృష్టియందలి ఒకదృశ్యముకాని, చూసినప్పుడూ విన్నప్పుడున్నూ మానవుల మనస్సులందు గొలతుణ భావములు ఉత్పన్నములగును; వాటిని వివరించగలిగిన కావ్యకళా విశారదులు శబ్దాత్మకమైన రూపము కల్పిస్తారు. ఈరూపము ఇంద్రియములద్వారా ఇతరుల మనస్సులందు ప్రతిఫలించి, వెంటనే భావరూపము గైకొనును. ఈభావములే కవి మనస్సునకు ఇతర మానవులకున్నూ సంబంధము స్థాపించును. దీనికంతకు ముఖ్యసాధనము సాహిత్యకళావిశారదులు కల్పించిన శబ్దాత్మకమైన రూపము అనగా భాష.

జాగ్రదవస్థయందున్న మానవుడు ప్రపంచములోని వస్తువులను రెండువిధములుగా తెలుసుకొనగలడు; అందొకటి జ్ఞానేంద్రియముల ద్వారా ప్రత్యక్షముగా తెలుసుకొనుట; రెండవది భావములద్వారా పరోక్షముగా తెలుసుకొనుట. మనమొక తోటలోనిలబడి చూట్టూ ఒకసారి చూసినప్పుడు అందుండు భిన్నప్రదేశములు, చెట్లు, పువ్వులు మొదలైనవాటిని ప్రత్యక్షముగా తెలుసుకొంటాము. ఆ సమయాన మన మదివరకెక్కడో చూసినదో, లేక ఒకరివల్లవిన్నదో, ఏపుస్తకమందో చదివినదో ఇంకొకతోట జ్ఞప్తికివచ్చిందను కొందాము. అందుండేచెట్లు, చేమలు మొదలైనవాటి జ్ఞానము భావముల (ideas) ద్వారా మనకు కలుగుతుంది. ఈ రెండురకాల జ్ఞానమునకు కొంచెము తేడా ఉంది; మొదటిదానికి వస్తువెదురుగానుండవలెను; అనగామూర్త్యాధారనియమముంటుంది, ఇది బాహ్యజ్ఞానము. రెండవదానికి ఎదుటివస్తువుతో ప్రయోజనములేదు; పూర్వానుభవము, అందువల్ల కలిగిన భావాలు ముఖ్యాధారమవుటచేత దీనికి ఆంతరికజ్ఞానమని పేరు. మొదటిజ్ఞానానికి పరిమితిఉన్నది; దేశకాలపాత్రములబట్టి అందలిఅనుభవము

సంకుచితము. ఆంతరంగికజ్ఞానమునకు పరిమితినిర్ధారణ చేయడమతి కష్టము. అందు మనపూర్వానుభవము, కల్పనాశక్తిమాత్రమే కాక ఇతరుల అనుభవకల్పనలు కూడా కలిసిఉంటుంది. పరులజ్ఞానము కార్య రూపమున—అనగా ఒక కట్టడమో, మూర్తియో, పటమో, పుస్తకమో, కాక ఇంకేదో ఆకృతి—దాల్చి మనజ్ఞానముతో సమ్మేళనము చెంది పరస్పరాభివృద్ధి నాపాదించును. మనపూర్వీకులు వారి అనుభవ కల్పనలను గ్రంథరూపమున రచించి నందువల్ల వాటినిచదివి మనము లాభము పొందుతూన్నాము. ఇట్టి జ్ఞానసముదాయమునకు సాహిత్య మని పేరు.

కావ్యకళలోని విశేషము—దీనికుండవలసిన మూర్త్యాధార మానసికాధారములు గురించి చర్చించినాము. ఇతరకళలకు బాహ్య జ్ఞానమెక్కువ ఉండవలెనన్నీ, కావ్యకళకు మానసికసంబంధ మెక్కువ, అనిన్నీ తేలింది. ఒకదృష్టాంతమిస్తే ఈ అంశము స్పష్టమవుతుంది. ఒక ఐతిహాసికయుద్ధచిత్రము తీసుకొందాము. ఆయుద్ధము జరిగేటప్పుడు మనమక్కడ ఉంటే ఏ ఘటనలు మనకు కనబడునో, అవే ఆ చిత్తరువు నందుండును: అనగా బారులుతీర్చిన సిపాయీలగుంపులు, గుఱ్ఱపు దళము, కత్తులకాంతులు, సేనానాయకుల ఆయుధశిరస్త్రాణములు, ఫిరంగుల అగ్నివృష్టి, నేలగూలిన భటవాహనచయము మొదలైనవి కళ్లకు కట్టినట్లు చిత్రించబడియుండును.

ఆ యుద్ధవర్ణన ఏ గ్రంథమునందైనా చదివితే అందు పలువిష యములు స్పష్టపడుతవి. చిత్తరువునకువలె వర్ణనకు దేశకాలపాత్ర సంకోచముండదు. చిత్తరువు యుద్ధమంతటిలో ఒకచోట, ఒకనాడు, ఒకసమయమున, కొందరుభటులకు సంబంధించిన ఒకఘటనమాత్రమే కన్పరచును; వర్ణనమట్లుకాదు. ఆయుద్ధము ఏయే చోట్ల ఏయే వేళ

లందు ఏలాగు జరిగినదో తెలుపగలడు. ఇంతేకాదు, ఆయుద్ధమందు పాల్గొన్నవాళ్లు ఏజాతివారో, ఎంతమందో, ఎందుచేత యుద్ధము సంభవించినదో, సేనానాయకులు తేయేయే పంథాల నుపయోగించినారో, ఎంతవరకు వారి యత్నము సఫలమైనదో, ఆయుద్ధమువల్ల రెండు వీడులవారికి లాభనష్టము లేలాగుండెనో, ఇతర రాష్ట్రములవారి కెగ్గులెగ్గు లేలాగుండెనో, యుద్ధములు పరిణమించెనో వర్ణించబడును. చిత్రకారునివలె ఇతిహాస లేఖకుడు ఆయుద్ధము హృదయ రంజకమునూ మనోముగ్ధకారి యైనట్లుగా సూచన చేయజాలడు. ఇంకో విషయము—కళ్లయెదుట నున్నంతకాలమే చిత్తరువు ప్రభావం, కన్నుమొరగిందా బాగా స్పష్టమైన వివరమున్నా తగ్గుతది—ఇతిహాసకృతి బాగా బోధపడవలెనంటే చాలా కాలము కావలెను, తిరిగి కావలసినప్పుడెల్లా దానిని జ్ఞప్తికి తెచ్చుకోవచ్చును. చిత్తరువు ప్రభావముకంటె కావ్య ప్రభావము పూర్ణమై, చిరస్థాయిగా నుండును; చిత్తరువునకు మూర్త్యాధార మావశ్యకము కావడమే దీనికి హేతువు; ఇది బాహ్యజ్ఞానావలంబియని స్పష్టమే కదా! సాహిత్యమునకు మూర్త్యాధార ముండదు, అది అంతర్జ్ఞానావలంబి. ఇందుచేతనే చిత్తరువును "చూసినాము"నీ వర్ణన "బోధపర్చుకొన్నా" మని అంటాము.


మహాత్ముల అనుభవము, భావాలు, కల్పనలు, ఆశయాలు మొదలైన వాటి లిఖిత భాండారమునకు సాహిత్యమని పేరు. ఇది మానవుని సృష్టిసమయమునుండి పెరుగుతూన్నది, ప్రళయమయ్యేదాకా అభివృద్ధి నొందుతూంటుంది. కాబట్టి మానవకోటికి సాహిత్యమత్యావశ్యకమని స్పష్టము.

కావ్యకృతి—గ్రంథములు.

కావ్యరూపమైన మానవుని జీవనమందు గ్రంథములు అత్యంతోపయోగకరములు, అవిలేకపోతే కావ్యములే ఉండవు; కావ్యములు లేకుంటే వాల్మీకి వ్యాసాది మహర్షులు, ప్రసిద్ధ నాటకకారులైన కాళిదాసు భవభూతి మొదలైన కవులతో పరిచయము కల్గుటకు వీలుండక పోవును; వారి గ్రంథములు చదివి మన జీవితములను మహత్వపూర్ణములుగా చేసుకొనుట సాధ్యము కాకపోవును. అనుభవమువల్ల శాస్త్ర పఠనమువల్ల జ్ఞానము సంపాదించి దాని నభివృద్ధి నొందించుకొని, వివిధకళాపరిశీలనవల్ల ఆనందించి, బాహ్యవస్తువులయొక్కయు ఆంతరంగిక ప్రవృత్తులయొక్కయు మర్మములను గ్రహిస్తున్నాము. బాహ్య మానసిక ప్రపంచములు సాపేక్షికములన్న విషయము లోగడ వివరించబడినది.

మానవ సాంఘిక జీవితముయొక్కయు అంతర ప్రవృత్తులయొక్కయు సమిష్టిని కావ్యమనిగాని సాహిత్యమనిగాని అనవచ్చును. ఒకవ్యక్తి అనుభవము, భావన, విచారములు, కల్పనలు—అనగా అతని జ్ఞానమంతా—అతని యంతఃకరణమందు నిక్షిప్తమై, తన్మూలాన పూర్వానుభవములను జ్ఞప్తికి తెచ్చుకోవడానికి, కొత్తకల్పనలు చేయడానికి సహాయకారి అవును. అట్లే ఒకజాతికి చెందిన అనుభవాలు, కల్పనలు మొదలైనవి ఆజాతి సాహిత్యమందు నిక్షిప్తములై దాని భూతవర్తమాన భవిష్యదనుభవములను సూచించును. జ్ఞానేంద్రియము సర్వాంగపూర్ణమైనా మస్తిష్కసహాయము లేకుంటే బాహ్యవస్తుజ్ఞానము నిరర్థకమైనట్లు, సాహిత్యరూపమైన పూర్వసంచిత జ్ఞానభాండారము లేకుంటే మానవజీవితము పశుజీవితముతో సమానమవుతుంది. సంచిత జ్ఞానప్రభావమువల్లనే మానవునికి మానవత్వము అనగా ఆలోచనాశక్తి సిద్ధిస్తుంది. మన అనుభవజ్ఞానములో ఒకపాలు ప్రస్తుతజ్ఞానము తక్కిన తొమ్మిదిపాళ్లు సంచితజ్ఞానము మిశ్రితములవును.

రెండో అధ్యాయము



కా వ్య వి వే చ న ము

మొదటి అధ్యాయమందు కళాస్వభావము, లలితకళలలో కావ్యకళ ఎట్లుత్కృష్టమో, దానికాధారమెట్టిదో చర్చింపబడినది. ఈ యధ్యాయమున కావ్యకళనుగూర్చి వివరముగా చర్చింతాము. తత్పూర్వము కావ్యమెట్టిదో తెలుసుకోవలసియున్నది.

కావ్యపరిభాష—"కావ్యము" "సాహిత్యము" అనేశబ్దములు ఒకప్పుడు పర్యాయపదములుగాను వేరొకప్పుడు భిన్నపదములుగాను వ్యవహరింపబడుతున్నవి. కావ్యమనగా సాధారణముగా పద్యకావ్యమనిన్నీ సాహిత్యమనగా గ్రంథసముదాయమనిన్నీ చాలామంది అభిప్రాయము. పశ్చాత్యశిక్షాసంసర్గ మున్నవారందరూ ఇంచు మార్గదర్శకులు, వారిమతమున సాహిత్యమనగా Literature; సంస్కృతమున సాహిత్యమంటే కావ్యసముదాయము; కవిత్వముకలది కావ్యము; పద్యగ్రంథాలు, నాటకాలు, చంపులు, గద్యగీతాత్మకములు, కథారూపకగ్రంథములు మొదలైనవన్నీ కావ్యాలు. కావ్యలక్షణములైన అభిధ, లక్షణ, వ్యంజన, రీతి, రస, భావ, అలంకారములు, కావ్యగుణదోషములు వివరించే గ్రంథములు సాహిత్యమనిపించుకొనును. ఈ యభిప్రాయముతోనే ఈ గ్రంథమునకు "సాహిత్యదీపిక" అని పేరు పెట్టబడినది.

సాహిత్యశాస్త్రమందు కావ్యమెట్టిది ? కొందరు "రమణీయార్థప్రతిపాదకమైనవాక్యము" కావ్యమన్నారు. "రసాత్మకవాక్యము" కావ్యమని కొందరన్నారు ; కావున స్థూలరూపమున మనమిట్లు నిర్వచించవచ్చును—ఏ వాక్యముగాని పద్యమునుగాని మాటగాని విన్న

వెంటనే చిత్తమునకు ఆశ్చర్యముకల్గునో అది కావ్యమనబడును. "రమణీయార్థమును ప్రతిపాదించేశబ్దము కావ్యమనబడును"—ఇది "రసగంగాధర"మను గ్రంథముయొక్క కర్త అభిప్రాయము. కొందరు అర్థరమణీయతలో శబ్దరమణీయతకూడా అంతర్గతమైన దంటారు. "సాహిత్యదర్పణ" గ్రంథకారుడు "రసాత్మకమైనవాక్యమే కావ్య"మని నిర్ణయించినాడు. ప్రబలమనోవేగమును సూచించేవాక్యము కావ్యమునకు ఆత్మవంటిది. ఈ రెండోలక్షణమును ఈ క్రిందిరీతిని విస్తరించవచ్చును. ఏవాక్యమువల్లనో వాక్యసముదాయమువల్లనో కలిగిన ప్రబలమనోవేగము (రసము) చేత చిత్తము చమత్కృతమవునో అదే కావ్యము. లేదా విశిష్టశబ్దములవల్ల చిత్తమందు చిత్రమైన కల్పనలు, ప్రబలమనోవేగమున్నూ పుట్టేటట్లు చేయగలనేర్పు కావ్యమనవచ్చును. మనదేశమందలి పురాతనకవులు తమసిద్ధాంతములను సంక్షిప్తరూపమున అనగా సూత్రములు, కారికలు—ప్రకటించడము ఆచారమై యుండెను. ఇట్టి కవిత జ్ఞాపకముంచుకోవడము సులభమైనా కవిహృదయము తెలుసుకోడానికి వ్యాఖ్యానమవసరము.

పాశ్చాత్యులలో కూడా పూర్వకవులలో సూత్రరచనాచారముండి, కాలక్రమమున తగ్గినది. ఇప్పటిపాశ్చాత్యులు విషయవివరణము విస్తృతరూపమున చేస్తారు. ఒక గ్రంథమందలి విషయములు (Conceptions) వాటిని ప్రతిపాదించే విశిష్టరీతిన్నీ (Expression) హృదయరంజకములై, వాటి రూపసౌష్టవమువల్ల ఆనందోద్రేకము పుష్కలముగా కలిగించగల్గినట్లయితే ఆ గ్రంథము కావ్యమనదగునని వీరి సిద్ధాంతము.

ఈ పరిభాషప్రకారము ఎట్టి గ్రంథములు కావ్యములనిపించుకొనును? సంస్కృతాలంకారికుల అభిప్రాయమును లక్ష్యముచేయ

కుంటే కావ్యములకు సాహిత్యములో [illegible]
సాహిత్యమునకు చెందిన గ్రంథ [illegible]
మేదో వివరించవలసి యున్నది [illegible]
ఇతిహాసము [illegible]
ములైన గ్రంథ [illegible]
కొన్ని శిష్టగ్రంథములే కావ్యము [illegible] గ్రంథ
ములన్నీ జ్ఞానబోధచేసే [illegible]
నని కావ్యపఠన [illegible] గ్రంథములు
నందరూ ఉత్సాహముతో పఠించవలెను [illegible] వ్యాసంగము
వల్ల కేవల జ్ఞానాభివృద్ధియే [illegible] తెలిసి
యుంచి రచించవచ్చును. కేవలజ్ఞానబోధ చేసే గ్రంథములు కొందరు
తత్వజిజ్ఞాసులనే ఆకర్షించును; మనోరంజకములైన [illegible]
మానవగుణసంపన్నములైన గ్రంథములు [illegible] విశి
ష్టజ్ఞానబోధచేయవలసిన ఆవశ్యకత కావ్యములకు లేదు. [illegible]
డించిన విషయములు, వర్ణనశైలిన్నీ [illegible]
భూతి, రసపరిపాకమున్నూ ప్రభవింపజేసే ఆసంకల్ప [illegible]
టట్లు చేయడము కావ్యముల కావశ్యకనియమము. చదువు [illegible] హృద
యములందూ వినేవారిచిత్తములందున్నూ కావ్యము [illegible] అనేకకా
నందము, చమత్కారమును పుట్టించవలెను.

కావ్యము—మానవ జీవితము.

కావ్యము మానవజీవితమును చిత్రించును కావున [illegible] తరమైన సంబంధముంది; అందుచేతనే అది మానవహృదయరంజక మవుతు. మానవులు తమ జీవితములందెట్టి అనుభవములు కలిగియుండిరో, ఎట్టి ఆలోచనలు చేసినారో, వారికెట్టి భావములు [illegible] నో,

అభినవాంధ్రగ్రంథమాల

ఆంధ్రనాటకములందు ఆర్యసనాతన ధర్మాదర్శములుకాని, నాటకకళా ప్రౌఢికాని, ఆధునికాంధ్రసంఘసమస్యాచర్చకాని, నాగరకరుచిసంప్రతీకరణము కాని తరుచుగా కానబడవు. కనబడినను, ఇంపుగా ఉండవు.

సాహిత్యవిమర్శనియమములు తెల్పే గ్రంథములు లేనేలేవు. కావుననే ఉత్తమ గ్రంథములు ఇప్పుడు వెలువడలేదు.

పాశ్చాత్యులు తొక్కిన క్రొత్తదారులు నిరూపించే రచన మనలో లేదు.

ఈమూడులోటులూ కొంతవరకు పూటుచేయవలెనని ఈగ్రంథమాల స్థాపించినాము. మొదట మనదేశభాషలలో పైని వివరించిన లక్షణములుగల గ్రంథములను తెనిగించి తద్ద్వారా స్వతంత్రరచనకు దారి చూపవలెనని మా ఊహ. భాషాభిమానులు మాకు తగిన ప్రోత్సాహ మిత్తురుగాక అని వేడుచున్నాము.

ఇప్పటికి ప్రచురించిన గ్రంథములు

నాటకములు.

1. చంద్రగుప్త 1—4—0
2. భారతరమణి 1—0—0
3. రాణాప్రతాపసింహ 1—4—0
4. శివాజీశీలము 1—0—0
5. లీలావతీసులోచనలు 1—0—0
6. బిల్వమంగళ 1—0—0
7. శ్రీమాధవాచార్యవిద్యారణ్య 1—0—0
8. చిత్తవృత్తి 1—0—0
9. ఒక పెగ్ 1—0—0
10. పునర్వివాహము 1—0—0
11. తగినశాస్తి 1—0—0
12. సంభాజి నిర్యాణము 1—0—0
13. కళాపాహాడ్ 1—0—0

విమర్శ.

1. సాహిత్యమీమాంస 1—[illegible]—0
2. నాటకవిమర్శ 2—0—0

ప్రహసనములు.

1. కొత్తల్లుడు 0—4—0
2. పిసినిగొట్టు 0—4—0

ప్రబంధము.

శ్రీజగన్నాథమాహాత్మ్యము 0—12—0

చిలుకపాటి వేంకటరామయ్య,

భాషామణి కార్యస్థానము,

Regd. No. M. 3275 [illegible]

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయఁడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రింపఁబడి, [illegible] వేంకట్రామయ్యగారిచే ప్రకటింపఁబడియె. [illegible]290—35

[illegible]

సంపాదకులు :— చెలికువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧ } రాజమంౘ్రడి. అక్టోబరు 1935 { సంచిక ౩

విషయములు

రాజపోషకులు :

1. శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాౘ్రదేవు విశ్వసుందరరావు బహద్దర్ జమీందారు వారు.
2. మ॥ రా॥ శ్రీ॥ మంత్రిప్రెగడ నరసింహాంపంతులుగారు, మదరాసు.
3. ,, మంత్రిప్రెగడ సాంబశివరావుగారు, గుంటూరు.

మ. వినుమప్పుం [illegible] సమస్త శాస్త్రములు, సంప్రీతిన్ [illegible]
రసనన్ [illegible] సంస్మృతిం [illegible]
మనుష్యుం [illegible] గల్గు [illegible] నీశ్వరా!
[illegible] కావకే [illegible] భక్తునన్; భక్తచింతామణీ.

శా. [illegible] ఖండపండితా! [illegible]
[illegible] జేయించితే, నీశ్వరా!
[illegible]
[illegible] భక్తచింతామణీ.

మ. [illegible]
[illegible]
[illegible]
[illegible] భక్తచింతామణీ.

శా. నీ నత్వంబును [illegible]
జ్ఞానంబుం గలిగించుచుండఁ, బరమేశా! పూర్వాపరంబు [illegible]
పై సిద్ధాంతము లేల? వాదములచే స్వాంతంబునం [illegible]
బా సంక్షోభము; నమ్మి కొల్తు నిను; దేవా! భక్తచింతామణీ.

శా. [illegible]
[illegible]
[illegible]
దూలింపంగదవయ్య [illegible] భక్తచింతామణీ.

మ. హృదయం [illegible]! [illegible] దెల్లమే
గద; [illegible]! నీ
[illegible]
[illegible]

శా. చిత్తక్షోభకరంబు లౌఘటనముల్ చేకూర్చు కీర్త్యర్థతన్
నత్తిం బెట్టిన మాయలేనిబయపున్, నేఁ గ్రుంగినా ? నిస్తేజా
బత్తిన్ నిప్పుడులా గ్రఘు ల్లోత్తువని నాపైఁ బెట్టి, నన్ సమ్మదా
యత్తాత్ముం బొనరింపవయ్యా; పరమాత్మా ! భక్తచింతామణీ.

మ. పరిహాసంబులపాలు సేయకు భవద్భక్తాళి; యుష్మత్పదాం
బురుహారాధన మెల్లసంకటములం జొక్కార్చునంచున్ నినున్
గురువిశ్వాసమునన్ భజించు ప్రజ కెగ్గుల్ వొల్ల కున్నం, బరా
త్పర! యేమందురు నాస్తికుల్ గని? మహాత్మా! భక్తచింతామణీ.

మ. అనఁగనంగల్లి యొకఁ డంఘ్రి బందుగు సువ్రాత్తాచార్యుఁడున్ వారు వీ
రన నే ? లెగ్గున కోవ, లగ్గొదవఁ జేయున్, నీవె నాకెల్లవా
రని సేవింతు నహర్నిశం బిటులు ని; న్నారాటమున్ మాన్చి, చ
య్యనఁ గల్గింపవె యూరటన్ మదికి; దేవా ! భక్తచింతామణీ.

మ. చలనం బొందఁగ నీకు నీయెడల విశ్వాసంబు, భక్తిప్రవ
త్తులఁ, నా కావడలఁ; బరాత్పర ! విపత్తుల్ వానికిన్ వన్నె దే
వలయున్, బైఁడికిఁ గావకార్ప్యులవలెన్; ఘోరంబులౌ కష్టములన్
దలఁపన్ ధైర్య మొసంగు నాకుఁ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. నీపాదద్వయి మోక్షసౌధమునకున్ నిశ్రేణిగాఁ, ద్వత్కృపాకృతిన్
జౌపారణ్యకుఠారధారగఁ భవస్నామంబు సంసారవుం
గూపారంబున కోడగాఁ దలఁచి, నేఁ గొల్తున్ సదా నిన్ను; దే
వా ! పాలింపు కృపాలవాల ! పరమాత్మా ! భక్తచింతామణీ.

మ. నిరతం బూనుదు నీపదాబ్జరజముల్ నే నాదలన్; మద్ధృదం
తరసంక్రాంతదురర్థచింతనరజోనాశంబు గావింపు; మీ
శ్వర! దూలింపు తమంబు; పూర్ణముగ సత్త్వంబుం బ్రసాదింపు; దు
ష్టరిపుధ్వంసము సల్పి సంతసిలుదున్; భక్తచింతామణీ.

అనుబంధము

ఈపుస్తకమున [illegible] తో ప్రత్యేక [illegible] యుండు ప్రస్తుతమునకు పరిసమాప్తి జేసెదను. [illegible] కనుబంధము తెలియజేయుదను. అతి [illegible] గావలెనను జేదగుదును. విద్యావల్ల ముఖ్యముగా [illegible] అవసర మగునెడల [illegible] దీపించెదను. ఆయాలగ్నములను గురించి వర్ణించునప్పుడే ఆయాజాతకుల యభిమాన వృత్తులు నుద్యోగములు గొంతవరకు జూచాయగ దెల్పుచు వచ్చితిని. కాని నంతకన్న నెక్కువగ [illegible] వ్రాయుటకు వీలును లేదు. అందు వలన [illegible] వృత్తాంతము [illegible] వ్రాయ [illegible] చితిని. ఈవిషయమును ముఖ్యముగ తెలియగోరువారు [illegible] యుందురు. ఇది నాయనుభవము.

సామాన్యమున, మన దేశస్థితిగతులనుబట్టి లగ్నములవలన, జాతకములవలన మనదేశీయుల యుద్యోగముల నిర్ణయించుట కష్టసాధ్యము ఆర్థికదుస్థితిచే, యధికవిద్యావంతులును యభిమానవంతుల య్యును, తమకభీష్టమైనశాఖయం దుద్యోగము దొరకునంతదనుక వేచియుండ నశక్తులైయుండి ధనార్జనకై, "ముందున్నవాడు పెండ్లి కొడుకన్నట్లు" ఏపాఠశాలలోపాధ్యాయత్వమునకో, ఏభీమాకంపెనీ యేజెంటుగిరీకో, సిద్ధపడుచున్నారు. అనగా త్వరలో నుద్యోగము సంభవపడుశాఖలలో జేరుచుందురు. అందుచే స్కూలుమాష్టరులంద రిది ఒకేలగ్నమా? లేక నన్నిలగ్నములకు స్కూలుమాష్టరువృత్తి నరిపడునా! యని సందేహింపరాదు. జ్యోతిషశాస్త్రమర్యాద ననున

రించి జరుగవలసినది జరుగక తీరదనికదా! మానవునిగాని కొన్ని యిటువంటిసందర్భములలో, కొన్నిఘటనలకు కాలవ్యత్యాసము గలుగును. గ్రీష్మఋతువునందైన నాకసము మేఘావృతమైనతరి, గ్రహరాజు కాంతి భూస్థలినిజూడదు. దేశకాలపరిస్థితుల ననుసరించి గ్రహచేష్టల నూహింపవలయునుగాని ప్రత్యేకించి గాదు. తెలివిగలిగినమానవుడే సృష్టిలోగలవాని యన్నిటికంటెను బలవంతుడనియు, మానవసంఘము బలవత్తరమైనదనియు నావిశ్వాసము. మహాత్ములును, మహానుభావులునునగు మానవోత్తములకు జాతకములబట్టి జీవయాత్రలు జరుగునా!

ఈవృత్తులనన్ని నిరూపించినను జెప్పబడనివి పెక్కులుండును. కొన్ని గ్రహములనుగురించి వ్రాయునపుడు తెలుపవలసియుండును. మరికొన్ని గ్రహసంయోగమువలన నేర్పడును. సున్నము, వసువుకలిపిన పారాణియను క్రొత్తవస్తువేర్పడినట్లు. అవిగాక లగ్నములు పంౘడెందు, గ్రహములుతొమ్మిది దని నిశ్చయింపబడినది. శాస్త్రమా ప్రాచీనమైనది. ప్రపంచవిధులు, రీతులు, విద్యలు, వృత్తులు, అభ్యాసములు, ఆచారములు, వేషభాషలు క్షణక్షణమునకు నూతనము లగుచున్నవి. భూమికిని యాకాశమునకును తాళము వేయుట యీవిద్య, అదియునెప్పటికప్పుడు తయారుచేసివేయుట మాటలోనిది కాదుగదా! అక్కడికిని పాశ్చాత్యులు. యురేనస్ (Uranus) నెప్ట్యూన్ (Neptune) గృహముల పరిశోధనమొనర్చి వానికారకత్వములను గ్రహించిరి. యురేనసువలన (Radio) రేడియో పనిజేయువారిని నెప్ట్యూన్‌వలన గ్యాస్ (Gas Company) కంపెనీలలో పనిజేయు వారిని తెలియనగును. (మాటవరుసకు జెప్పితిని) గ్రహములగురించి వ్రాయునపుడు ఈవిషయము విశదముగా జెప్పెదను.

ఈయుద్యోగములను వ్రాయుటలో సామాన్యముగ పేళ్లన్నియు నాంగ్లభాషలో వ్యవహరింపబడుచున్న వగుట వానికి తెనుగుపదములు వాడిన నసలు తెలియకపోవచ్చునుగావునను, ఒకవేళ పత్రికాసాంప్రదాయమగుతర్జుమాలను ప్రయోగించినచో "సోమలురిఫారమ్ అంటే సంఘసంస్కారము. అసలుకంటె తర్జుమా కష్టముగానున్నది" అని గిరీశము చెప్పినట్లు మొదలు చెడునని అట్టిశ్రమ వడదలచుకొనలేదు. ఇంగ్లీషుపదములను తెలుగులిపిలో వ్రాసెదను. వీలున్నయెడల తెలుగుపదములనే వాడెదను. ఎటు వీలైన నట్లు వ్రాసెదను. పాండిత్యముకొరకు కాదుగదా? శాస్త్రమును చదువరులకు తెలియునట్లు నాయోపినకొలది సౌలభ్యము చేయు ప్రయత్నము గాని.

మేషలగ్నము:—సర్వేపని చేయువారు. లోహముల ఖనిజముల గనుల యందు పనిచేయువారు. వానికై యన్వేషించువారు. యుద్ధభటులుగా పనిచేయువారు. కమ్మరము మొదలగుపనులు చేయువారు, లోహములతో పనిచేయువారు, అగ్నితో సంబంధమున్న పని చేయువారు, ఇంజనీయర్లు, డైరక్టర్లు, ఉద్యమములకు నాయకులు, వ్యాపారసంఘములకు అధికారులు, సాహసోద్యమములకు సిద్ధపడు వారు, ఉత్సాహవంతులు, కార్యములను ప్రారంభించి పూర్తిగావించుట ఇతరులకు విడిచివేయువారు.

వృషభము:—వ్యవసాయదారులు. పశువులు, మేకలు, గొఱ్ఱెలు, మొదలగువానిని పెంచువారు. బ్యాంకు గుమాస్తాలు. ష్టోరుకీపర్లు (store keepers)"మరాబు"పనిచేయువారు. డబ్బు ఇచ్చి పుచ్చుకొనెడివారు. బ్యాంకులో క్యాషియర్ (cashier) పనిచేయు

వారు. ఉపన్యాసకులు, గాయకులు మిక్కిలి మందముగ పనులు చేయువారు. కానికార్యమును ఎప్పటికైనను పూర్తిచేయువారు. మానసికమైన ఊతము హెచ్చుగాగలవారు.

మిథునము:—తెలివిపని చేయువారు. గుమాస్తాలు, చిత్రాలు నకళ్ళు చేయువారు. గ్రంథాలయగుమాస్తాలు. ఉపాధ్యాయులు. భాషా పాండిత్యముగలవారు. దూత్యము, రాయబారము నల్పువారు. తపాలా బంట్రోతులు, మోటారుడ్రైవర్లు. రైల్వేలో పనిచేయువారు. బుకింగ్ క్లర్కులు (Booking clercks) పత్రికలకు వ్యాసములు వ్రాయువారు. అచ్చొత్తువారు. సమాచారమును ప్రోవు చేయువారు. పత్రికాలయములలో నుండు రిపోర్టర్లు. (reporters)

కర్కాటకము:—హోటలు ప్రొప్రయిటర్లు. ఓడల సప్లయిగుమాస్తాలు. గృహోపకరణములను సప్లయిచేయువారు. ఇంటిపెత్తనదారులు. సున్నము, శిల్పము పనులు చేయువారు. రాజకీయమైన, ప్రజాహితమైన కార్యములలో పేరుగలవారు. ప్రజాప్రతినిధులు. కల్పనోద్రేకపూరితముగు గ్రంథరచన చేయువారు. సంగీత విద్వాంసులు.

సింహము:—మేనేజర్లు, డైరక్టర్లు, స్టేటు ఆఫీసర్లు, సినిమా, నాటక కంపినీల మేనేజర్లు. మ్యునిసిపల్ చైరుమనులు మేయర్లు. జమీందారులు. ప్రశిడెంటులు. ధనికులైన వర్తకులు. సైన్యాధిపతులు. సిపాయిలు.

కన్య:—వంటలవారు. కొట్టువనులు చేయువారు. కూరలు స్టేషనరీ సామానులు, పిప్పరిమెంటుబిళ్లలు అమ్మువారు. వ్యవసాయము చేయువారు. ధాన్యవ్యాపారము చేయువారు. ఏజెంట్లు. మందులు షాపులు పెట్టువారు. గణితశాస్త్రజ్ఞులు. న్యాయవాదిపరీక్షయందు తీర్ణులు. గడియారములు చేయుటవంటి సున్నితపువనులు జేయువారు. రసాయనశాస్త్రపరిశోధకులు.

తుల:—చిత్రలేఖకులు. నటకులు. ఇండ్లకు, యంత్రములకు డిజైనులు తయారుచేయువారు. అలంకరణపువనులు చేయువారు. సంగీతపాఠకులు. ప్లీడర్లు సెక్రటరీలు పూవుల నమ్మువారు. శాస్త్రజ్ఞులు. కవులు, తీర్పు తీర్చువారు. పంచాయితీదారులు. వర్తకులు. ఇతరుల దగ్గరకు వెళ్లి వారి యభిప్రాయములు తెలుసుకొని పత్రికలకు పంపువారు. (interviewers)

వృశ్చికము:—పోలీసుబంట్రోతులు. ఉద్యోగులు. అపరాధపరిశోధకులు. వైద్యులు. పశువుల వైద్యులు. దంతవైద్యులు (Dentists) నర్సులు. శానిటరీఉద్యోగులు. యంత్రసంబంధమైన పనులు జేయువారు. మోటారు ఇంజనీర్లు. ఇన్స్పెక్టర్లు. సంఘపునరోద్ధరణ జేయువారు. జైలుఉద్యోగులు. గనులలో పనిచేయువారు. ప్రేతకర్మలను జేయించువారు. రైల్వేఫోర్మన్. (Railway foreman) విచారము నభినయించు పాత్రధారులు. (Tragedians)

ధనుస్సు:—ఏరోప్లేనులు నడుపువారు. వివిధభాషాజ్ఞానులు భాషలను బోధించు ఉపాధ్యాయులు. వర్తకముకొఱకు దూరదేశములకు ప్రయాణము జేయువారు. గ్రంథప్రకటకులు. పత్రికాసంపాదకులు.

వార్తాపత్రికల నమ్మువారు. మతప్రచారకులు. వకీళ్లు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు (professors) భూములకు నివేశనస్థలములకు ఏజంట్లు. దేశపర్యటన మొనర్చువారు.

మకరము:—వర్తకులు, కచేరిలలోను, స్కూళ్లలోను గంటలుకొట్టువారు. రాజకీయోద్యమములలో పనిజేయువారు. గుమాస్తాలు, స్కూలుమాష్టర్లు. ఇంజన్ డ్రైవర్లు, ఫోర్ మన్, (foreman) సివిల్ కోర్టు ఉద్యోగులు. ప్లానులు వ్రాయువారు. ఏమార్పులు లేక నిత్యము పరిపాటిగానుండు వృత్తుల నవలంబించువారు.

కుంభము:—చిత్రలేఖకులు. సంగీతవిద్వాంసులు. క్లబ్బులకు, సభలకు, సంఘములకు ప్రెశిడెంటులు. సెక్రటరీలు. గవర్నమెంటు ఆఫీసర్లు. కమిటీమెంబర్లు. కాలేజీ లెక్చరర్లు. ఎలక్ట్రికల్ ఇంజనీర్లు. శాస్త్రజ్ఞులు. (Scientists) కంపినీల డైరక్టర్లు. ఏజంట్లు. ప్రతినిధులు. ఉపాధ్యాయులు. జ్యోతిషశాస్త్రము నెఱింగినవారు. గ్రంథకర్తలు.

మీనము:—ఆసుపత్రులలో పనిజేయువారు. నావికులు మత్స్యవ్యాపారము జేయువారు. సారా బ్రాంది అమ్మువారు. జోళ్లు కుట్టువారు. నౌకర్లు. హోటళ్లలో పనివాండ్రు. నవలలను వ్రాయువారు. సమాజములలో పనిజేయువారు.

శంక—ఈమణికోసమే వచ్చారనండి. నాకది ఇవ్వకపోయినా, పోనీ...

వాసు—ఎందుకూ? నా ఫోటో మీకేంపని?

శంక—నా ఫోటో మీవద్దనుందిగా.

వాసు—ఈసంగతి అది మీతో చెప్పిందా?

శంక—ఔనదే చెప్పింది

వాసు—ఇంకేమైనా చెప్పిందా?

శంక—ఏదో గొడవ చెప్పింది అదిప్పుడెందుకు!

వాసు—ఔను—నా సంశయం తీరిపోయింది—ఏ గొడవా నాకక్కరలేదు...
ఐతే మీరిప్పుడేంచేయదలచారు?

శంక—ఏటమా నే ఈవ్యవహారం విషయంగురించి మీతో కలహిస్తానా? అది
కోరి కొనితెచ్చుకున్నప్పుడు చేసేదేమిగలదు? మీ దోషమిందులో లేదు.

వాసు—అనిష్టమైనా ఖర్మం. నేనే తెచ్చుకొన్నాను.

శంక—అదిస్తేనేం? మీరు తీసుకొంటేం కేం? మీ వద్దనున్నదిగదా ఫోటో?

వాసు—ఉన్నమాట వాస్తవమే.

శంక—ఆ ఫోటో మీరేంచేసినా సరే— నాకు మాత్రం మీరు గొప్పకీడు
చేశారు.

వాసు—మీసుఖానికి అంతరాయం కలుగజేశాను కాబోలు?

శంక—నిస్సందేహంగా!

వాసు—నేను మీకు దుష్టుణ్ణి ద్రోహిని అయినాను. అంతేనా? పాపం,
మామెత్తనివాళ్లూ, బలహీనులూ, అయిన మీవివాహేచ్ఛలకు
విఘ్నం కలుగజేశాను—ఎంతక్రూరుణ్ణి!

శంక—మీరేమనుకొన్నా సరే. నా ప్రాణవసమైనదానికీనాకూ మీరు
వైమనస్యం కల్పించారు. ఇది శాశ్వతంగా ఉండేదిగాని పోయేది
కాదు.

వాసు——మీకదిప్రాణపదమా? వాహా! బిడియంలేకుండా నాముందర ఎలాగుచెప్తున్నావు? నీవుదాన్నలాగు భావించేటప్పుడు నాప్రాణం తపతపఎంతతల్లడిల్లిందో. కానైనాఊహించావా? నాపై నీకుజాలి ఉందా ?

శంక——గతజలసేతుబంధమెందుకు? ఇదిగోప్రమాణపూర్తిగా చెప్తున్నాను—ఇంతతోదానికీనాకూ నంబంధంసరి—మీరుదానికి కావలసినవారు, అదిమీకుకావలసింది—ఇప్పటినుంచీ, మీరుదానితో విచ్చలవిడిగా విహరింపవచ్చును.

వాసు——ఏమి ఉదారత! ఎంతసాహసం! మీరిలాగంటున్నారు కాబట్టి నేనూప్రమాణపూర్వకంగా చెప్తున్నాను. అది మీసొత్తు, మీకు దానికి కావలసినవాళ్లు—మధ్య పానకంలో పుడకలాగునేనెందుకు ! మీరుయథేచ్ఛంగాదానితో ప్రవర్తించండి. నాకుదానితో ఎట్టి నంబంధంలేదు—తంతువు తెగింది.

శంక——అలాగనకండి-ఇదివరకు జరిగిందేచాలు-నానుదానిజోక్యంవద్దు.

వాసు——ఏదీ, దానితో మీ సాంగత్యము ఎన్నాళ్లో అయివుండదు—ఇంతలోనే వెగటువుట్టిందా ?

శంక——మునుపుదానియందు నాకెంత అనురాగముండేదో ఇప్పుడు దాన్ని తల్చుకొంటే అంతరోతకల్గుతూంది—నీనుంచే కుటిలుడా!

వాసు——నేనుకుటిలున్నైతే నీవుద్రోహివి! యజమానికన్నముందే దొంగ మొరబెట్టాడన్నట్లుంది—నీతోవితండవాదంచే స్తేఫలంలేదు. దానివిషయమై నాయిష్టమువచ్చినట్లు నేనుచేస్తాను. నీకుతోచినట్లు నీవు చెయ్యి.

శంక—చేసింది కేముంది? ఈమోసమంతా జాన్నా త్తినిరుద్ధి తంటావద ల్చుకోవడమే. బతికి నన్నాళ్లూ దానిపేరైనా ఎత్తను—

(ఎవరిదారిని వాళ్లుపోతారు. తెరవాల్తుంది)

మూడోరంగము—రాదారి.

(సీలాసుందరి పోటో వెదకుతూ వచ్చును)

సీల—ఇదేంమాయో! ఈచెట్టుకింద నేకదా అతడునాకు పోటో ఇచ్చాడు. ఇదేమామిడిచెట్టు. ఆపోటో చీరకొంగులో చుట్టబెట్టి ఇక్కణ్ణుంచే ఈశ్వరాలయానికిపోయి ప్రదక్షిణాలుచేసి తులసికోట ఎద్దకొంతసేపు విశ్రమించాను. అక్కడజారిపోలేదు. ఆలయంనుండి బయలుదేరినప్పుడు దాన్ని గట్టిగాపట్టుకొన్నట్టు జ్ఞాపకం. తరువాత మొగంతిరిగింది, అప్పుడొకవేళ చేతిలోనుండి జారిందేమో? తెలివి వచ్చినతరువాత నేనింటికిపోతూన్నప్పుడు మనస్సునిలకడలేక పోవడంచేతనో, ఒళ్లంతాజలదరించడంచేతనో దానిమాటేమరచాను. నన్నింటికిసాగనంపిన మహానుభావునిచేతిలో అదిపడిఉంటుందా? అలాగైతే అతడునాకు పంపక...దాస్తాడా? ...పోటో ఏమైంది...ఒకగృహస్థుచేతిలోదాన్ని చూశానని శంకర్రావుగారన్నారు. అతడెవ్వడో?...ఎవరైతేనేమి? శంకర్రావుగారికనుమానం పుట్టడానికితగినంత అవకాశముంది, అదియోగ్యమే...ఇప్పుడు నేనేంచెయ్యవాలి? శంకర్రావుగారునామీద కోపగించడంవల్ల నామనస్సు కలవరపడుతూంది.

(శంకరరావు వచ్చును)

అదిగో! ఆయన వచ్చారు...ఆయన ముఖంలోకి, వైఖరీ చూస్తే చాలా ఆందోళన చెందినట్లుంది—కోపంచేతనా, దుఃఖంచేతో ప్రేమ చేతనా? ఏమో, మాట్లాడిస్తే అన్నిసంగతులూ తెల్తాయి...(శంకరునితో) నావైపు పరుగెత్తుతూన్న దృష్టిని బలవంతంగా మరలిస్తే ప్రయోజనమేమిటో ?

శంక—(తనలో) నిజం, దృష్టి దానివైపే పోతూంది. దీన్ని మరలించి తీరాలి.

నీల—నాతో మాట్లాడితే ప్రమాదమా ? ... ఈ చెట్టుమీద చిలకనంటూన్నాను. ఈమాటలింకోరికి సంబంధించవు—

శంక—(స్వ) వంచన మొదలైంది. (పైకి) ఆ చిలక సామాన్యమైంది కాదు—ఎందరినో వంచించింది—

నీల—రాజమార్గం, ఎవరైనా వినిపోగలరు ఆ భయమేనా ఉండాలా?

శంక—హైరోడ్డుమీద భయమెందుకు? ఎవరికితోచినచోట వాళ్లు ఇష్టమైనంతసేపు నిలవచ్చు, తమయిష్టంపొద్ది ఎక్కడికైనా పోవ వచ్చును. ప్రతివారికీ ఈహక్కుంది, అందరూ స్వతంత్రులే—ఎవ్వరూ ఎవర్నీ అడ్డకూడదు.

నీల—అల్లనాడు సాధువొకడు పాడిన పాటనాకు జ్ఞాపకమొస్తూంది—దాని అర్థం సరిగా తెలుసుకోవాలి. (పాడును)

శంక—పాట అర్థమేకాదు, పాడినవాళ్ల హృదయంకూడా తెల్సింది.

నీల—నాహృదయం తెలుసుకోడానికి ఎంతో శ్రమపడనక్కర్లేదు మీరు. ఇప్పుడైనా పూర్తిగా అవగాహనయిందా? అనుమానం పోయిందా ?

శంక—పూర్తిగా అపహాస్యమైంది—నీవు తేనెపూసినకత్తివి - బంగారు పూత (అవరంజి) పూసిన కీలుబొమ్మవు! రూపమతిలోభనీయం, కాని గుణమతిభయానకం!

నీలా—ఏరితలకెక్కిన అపోహాపిశాచం ఇంకా దిగలేదు! ఏం చేతును! (శంకరునితో) ఈ వినోదమింక చాలించండి, ఇది నాకు ప్రమాద జనకంగా ఉంది మీరు మాయింటికి వచ్చి చందనతాంబూలాదులు పుచ్చుకొని మీ చిత్తం వచ్చినట్లు చేయగోర్తాను... అదిగో మీరు ఎంత దాచినా సహజమైన మీ చిరునవ్వు దాగడం లేదు. మీ పంతం చెల్లిందా? మీకు సంతోషం అయిందా? మీరే గెల్చారు, నేనోడాను. రండి పోదాం మాయింటికి.

శంక—ఈ మంచిమాటలకేమి లే—ఇక నీయిల్లూ, చందనచర్చలూ కలలోని వార్తలు, ఆ ఋణమప్పుడే తీరిపోయింది.

నీలా—అంతకోపం కూడదు. నా తలప్రాణం తోకకి వచ్చింది. చింత నిర్భరమవుతూంది... ఇక నన్ను వేధించక నా మాట వినండి... వెన్నెలా చీకటీ ఎవరికైనా ఉంటుంది. ఇప్పటి నా అవస్థ రేపు మీకు పట్టవచ్చును. ఇంత నిర్దాక్షిణ్యంతో వ్యవహరిస్తూన్న మిమ్మల్ని చూసైనా నేనూ హృదయం కఠినం చేసుకొని మీరెంత ప్రాధేయపడినా మీ మాట వినిపించుకోకుంటే మీ మనస్సుకెలాగుంటుందో రవ్వంత ఆలోచించండి. అటు తర్వాత మీరేమన్నా సరే, నేనొప్పుకొంటాను.

శంక—నీవేమన్నా సరే—నీవిప్పుడు ఉటంకించిన అవస్థ నాకు వస్తే నేను నిన్ను బతిమాలను, నీలాగు హుళక్కి ప్రమాణాలు చెయ్యను. నీవు ఇన్నంత చులకన చేస్తున్నావు—నా హృదయమెంత గభీరమో నీవు కానలేదు. నా సరళత్వం అనువుగా జేసుకొని పెంపుడు పిట్టనువలె

నన్ను పంజరంలో బంధింపదలచావు. విషలిప్తమైన నీ క్రూర ఉపచారా వులనే బాణములు నాశరీరమందు గుచ్చుకొన్నా నాసల్లిక ఉవు చలవచేత నాకు మరణం సంభవించలేదు.

నీలా—అబ్బో! మీఉపమానాలు చాలా ఘాటుగా ఉన్నాయి నా నైజం త్వరలోనే తెల్సుకొని అపాయమేదీ రాకుండానే నా సాంగత్యంవదులుకొంటున్నారు...మంచిమాటే– ఇక మీరు నిరాఘాటంగా స్వేచ్ఛావిహారం సల్పవచ్చును.

శంక—నేను నాచిత్తంవచ్చినచోటికిపోతాను–నీకిష్టమైనవాణ్ణి–

నీలా—అదిగో, మర్యాదమీరినమాటలనవద్దు.

శంక—అబ్బో! నీవంటిదుడుకుదానివల్ల మర్యాదా గిర్యాదా పిడిచి పెట్టవలసిందే.

నీలా—నేనా దుడుకుదాన్ని?

శంక—నన్నెంతకాలం మోసగించగలవు? ఇప్పుడు నేననే మాటలుసావధానంగావిను. నిన్ను నాప్రాణంకన్న ఎక్కువగాప్రేమిస్తూంటిని. కొద్దిరోజులనుండి నీమెడల మిక్కుటమైన వెగటుపుట్టింది–ఇవే మన కట్టకడచూపులు; ఇంకెప్పుడూ నీకంటపడదలచుకోలేదు. ఈమాటచెప్పడానికి నామనస్సెంత తల్లడిల్లిందో చెప్పజాలను.

నీలా—నావల్ల మీకంత వెగటు పుట్టడానికి నేను చేసిన అపరాధమేమి?

శంక—నీకు తెలియదా? నానోటనే చెప్పుమన్నావా? ఐతే విను. నీకు నేనిచ్చిన నా ఫోటో ఒక పోకిరీకి నీవర్పించావు. అది యుక్తమేనా?

నీలా—(స్వ) ఇతడు అసత్యమైన మాటను సత్యమని నమ్మి నామీద నేరం మోపుతూన్నాడు. ఇప్పుడు నేనేమన్నా నమ్మడు. అతడు

చెప్పించే నిజమని నేను నమ్మినట్లు నటించి నెమ్మదిగా సరియైన త్రోవకు తీసుకొస్తాను. ఇంతకన్న వేరుపాయం తోచలేదు.

శంక—మాట్లాడవేం? ఇచ్చావా? లేదా?

నీలా—ఔను, ఇచ్చాను. ఇప్పుడేమంటారు?

శంక—ఎందు కిచ్చావు?

నీలా—నాయిష్టం—ఇచ్చాను.

శంక—అలాగైతే నిన్ననవలసిన పనిలేదు.

నీలా—ఈమాత్రపు దానికి మీకు విచారమెందుకు?

శంక—నాకు విచారమా? నేను గాజులు తొడుక్కోలేదు. పూర్వ వాసనచేత ఏదో క్షణిక దౌర్బల్య మావహించింది, ఎంతోసేపుండదు.

నీలా—ఆమాట నేనెరుగుదును. మిమ్మావేశించినది అపోహాపిశాచం, అదే మీచేత నానామాటలాడిస్తోంది; అది వదలడంతోనే మును పటివలెనే నాయింటికి వస్తారు; అప్పుడు నాగడప దాటనివ్వను, తెలిసిందా?

శంక—నామాటకేంగాని నీవు మాత్రం మొన్నటికి సిగ్గు బిడియం విడిచిపెట్టి నట్టనడివీధిలో సరసాలాడకు, భృగువు కాస్త పోగలదు.

నీలా—అన్నీ అబద్ధాలే—ఎక్కడ ఎప్పుడు నేను సిగ్గువిడిచి మసలాను?

శంక—ఎక్కడోనా? ఈ చెట్టుక్రిందనే— ఆపోకిరీతోనే—అతనింటికి రమ్మని నిన్ను ప్రార్థించాడు. జ్ఞాపకముందా?

నీలా—(స్వ)ఓహో! నేను దేహంపైని స్మారకంలేక పడిపోయిన్నాటి మాట ఇది. ఇందలి నిజంచెప్పినా ఇతడిప్పుడు నమ్మడు. అసత్య మాడి ఇతన్ని లొంగదీయడమే శ్రేయం.

శంక—జ్ఞప్తికి వచ్చిందా?

నీలా—ఎందుకని? వచ్చింది. అయితే ఇప్పుడేం చేయమంటారు?

శంక—ఇక ముందలా చేయవద్దు. గౌరవముండదని హెచ్చరిస్తున్నాను.

నీలా—నేను స్వతంత్రను—నన్నడ్డే వాళ్లెవ్వరు? నాయిష్టం వచ్చినట్లు వ్యవహరిస్తాను.

శంక—ఆమాట నా కాదిలోనే తెల్పిఉంటే నీ ఊసు పెట్టకపోదును.

నీలా—నేను వేశ్యనని ఎరుగరా? మాగుట్టురట్టు చేసుకొంటే మా వ్యాపార మెలాగు సాగుతుంది?

శంక—దైవసాక్షిగా ప్రమాణంచేసి నీతనువు నాకర్పించావే, అది బాలక్రీడా? త్రికరణశుద్ధిగా నన్ను వివాహమాడి నన్ను మాయ చేసినావేమి?

నీలా—ఆశపథాలూ, ఆప్రమాణాలూ నిజమనే నమ్ముకొన్నారా? మీరెంత చేలలు—అమాయికులైన యువకులను వశపర్చుకోవడానికి మాకనేకాయుధాలున్నాయి — అలాగు చెయ్యకపోతే మాకు గడవదు. వివేకు లీమాటలరుగుదురు, కనుకనే మావంక రారు.

శంక—జరిగిందానికి చింతనొంది లాభంలేదు...బుద్ధివచ్చింది, ఇక నేను పోతాను, ఇక నీజోలికి రాను.


నీలా—మహారాజులాగు పోవచ్చు. తిరిగీ ఇలాగు మోసపోకండి.

శంక—నాగతి ఏమటకానీ, నీ చెంతకిక రాను.(కొంచెంపోయితిరిగీవచ్చి.)

నీలా—ఇంకా చెప్పదలచిందేమైనా మిలిగిందా?

శంక—నిన్ను మనస్ఫూర్తిగా చెట్టబట్టి నాప్రాణం మానం నీ అధీనం చేశాను, నీవుకూడా కొంతకాలం నాయందు అనురాగంగలిగి ప్రవర్తించావు. నిన్ను హఠాత్తుగా విడిచిపోవడం ప్రాణసంకటంగానుంది. కాని నేను చక్కగా ఆలోచించి నిర్ధారణ చేసుకొన్న

[illegible] ఆశ్వాసము



కవిత

కవిత అనగా ఎట్టిది ?—కావ్యానికి విశిష్టలక్షణాలు రెండు:— అందు ప్రతిపాదించే విషయం, రీతిన్నీ మానవహృదయాల నాకర్షించడం మొదటిది; తన రూపసౌష్ఠవంచేత కావ్యం ఆనందోద్రేకం కలిగించడం రెండోది. ఈ రెండులక్షణాలూ సత్కావ్యరచనకి ఫలాలూ, గద్యపద్యగీతకవితలకివే ఆదర్శాలు. ఆంధ్రసాహిత్యోపాసనను మొదటి రెండు యుగాలలోనూ గద్యకవితకి ప్రాముఖ్యంలేదు; కవిత్వమనగా పద్యకవిత్వమనే అప్పటివాళ్ల అభిప్రాయం. సంస్కృతసాహిత్యమందున్నూ గద్యరచన పద్యరచనకన్నా తర్వాతనే ప్రబలింది. అందుచేతనే లాక్షణికులు "కావ్యం రసాత్మకం వాక్యం" అని నిర్వచించారు. వాక్యం రసవంతమైతేచాలు, కావ్యమనబడుతుంది, అది గద్యమైనాసరే పద్యమైనాసరే, తుదకి గీతికకూడా కావచ్చును. రసాత్మకమనగా పైని ఉదాహరించిన రెండులక్షణాలూ—అనగా మనోరంజనం, ఆనందోత్పాదనం—ఉంటేసరి. అట్టిరచన కవిత్వమనిపించుకొంటుంది, ఇవి లేకుండా గణయతిప్రాసబద్ధమైనా రచన కవిత్వము కాదు. కవితలేని పద్యం, పద్యంకాని కవిత్వమూ ఉండవచ్చును.

కవితాలక్షణం—ఐరోపీయ విద్వాంసులు కవితాలక్షణములను రకరకాలుగా నిర్ణయించారు. "పద్యమయ నిబంధం కవిత" అని జాన్సనన్నాడు. కవితాకళలో కల్పనాశక్తి వివేకమునకు సహాయకారియై సత్యానందములను సమ్మిశ్రణం చేస్తుందని మిల్టనన్నాడు. సంగీతమయ విచారము కవిత అని కార్లైలు వ్రాశాడు. సంగీతమయ భాషయందు

కాల్పనిక విచారములూ భావాలూ సరియైన రీతిని వ్యక్తపర్చి ఆనందో ద్రేకం కలుగకేసేది కవితాకళ అని ఇంకొందరన్నారు. సంస్కృతాలంకారికులు "రమణీయార్థ ప్రతిపాదకం" కవిత అని కొందరూ, "రసాత్మకవాక్యం కవిత్వ"మని కొందరూ నిర్వచించారు. వీటన్నిటికంటె మేలైన నిర్వచనమిది—మానవునకు సృష్టితోగల రాగాత్మకసంబంధం వివరించే సాధనం కవిత—రాగమనగా ప్రవృత్తి నివృత్తులకు మూలమైన అంతఃకరణ వృత్తి. ఇది రెండువిధములు—అనురాగం—ద్వేషం. ఏమైనా నిశ్చయమని తెలియజేయడానికి ప్రమాణం చేయడమెట్లు ఆవశ్యకమో, అలాగే ప్రవృత్తి నివృత్తులయందు కూడా కొన్నివిషయాలు మానసప్రత్యక్షము కావడ మావశ్యకం.

సజీవసృష్టి సంబంధంవల్ల సుఖదుఃఖానుభూతి కలిగి కవితారూపాన ప్రాచీనకాలంనుండి ప్రకటితమవుతూంది. వనం, పర్వతం, నది, వృక్షం, లత, పశువు, పక్షి మొదలైన చరాచరసృష్టి మనుష్యునికి చిరసహచరి; కాలక్రమాన పొలాలు, నాగలి, గుడిసె, తోటలు మొదలైనవి వెలువడి వీటిఅన్యోన్యసంపర్కంచేత మానవుల అంతఃకరణములందు రాగాత్మక సంస్కారపరంపర మొదటినుండి వేరుజన్ని, ఉత్కృష్టంగా పెరిగి, పరిపక్వమై విజృంభించింది.

మనోవేగరూపకములైన రాగములనే మనోవృత్తులకు సృష్టితో ఉచితమైన సామంజస్యం స్థాపించి కవిత మానవుల అనుభూతి పెంచింది. ఈవృత్తులన్నిటినీ మానవుడు తన అంతఃకరణమందలి రాగాత్మక అంశంనుండి వేరుపరచినట్లయితే అతడు జడసృష్టికి చెందిపోవడం నిశ్చయం. జీవప్రకృతి విశిష్టలక్షణం రాగాత్మకమనోవృత్తి సంచయమే, ఇది లేకుంటే జీవప్రకృతి జడప్రకృతితో సమానమవుతుంది. సస్యశ్యామలములైన క్షేత్రములు, నవదూర్వాంకురదళశోభితములైన

వాగులు, కర్కశములైన సూర్యకాంతశిలాప్రదేశములపై శరచ్చంద్ర చంద్రికనవహసించు స్వచ్ఛతోయవాహినులు, దరవికసితమంజరీసుగంధ వ్యాపకములైన గున్నమామిడిగుంపులు, నదీకూలములందు దట్టముగా పెరిగిన తరుగుల్మలతాదులు, కలరవంబులచే ప్రాంతప్రదేశములను ముఖరిత మొనర్చు పతంగసంఘములు మొదలైన సృష్టివైచిత్ర్యము లను చూచేటప్పుడు సానుభూతిపూర్ణులై ఆనందపరవశులు కాని వాళ్ళు, రూపసౌందర్యము చూసి పవిత్రమనోభావముగ్ధులు కాని వాళ్ళు, దీనులు, ఆర్తులు దుఃఖావేశమగ్నులైన వాళ్లను చూసి కన్నీ రోడ్చని వాళ్ళు అనాథలు, అబలలైన వారియెడ అత్యాచారం జరిగి నప్పుడు క్రోధావేశం చెందనివాళ్ళున్నా బ్రతికేం లాభం? మానవ జీవితం జటిలం ఘనం ఐనకొద్ది సృష్టితో మన రాగాత్మకసంబంధం విచ్ఛేద మవుతుందనే భయం పెరిగింది. అప్పుడు ప్రతిభావంతులైన కవులు ఆసంబంధం సాంద్రమయ్యేటట్లు గ్రంథరచన చేశారు.

నానారూపధారిణియైన సృష్టికి మానవాంతఃకరణమందలి రాగాత్మకమైన ప్రకృతితో గల సామంజస్యమే కవితయొక్క ఆదర్శం. మానవుడు ప్రేమ, క్రోధం, కరుణ, మొదలగు మనోవేగాలను చక్క గా పరిశోధించి పలురకాల రాగములకూ జగత్తునందుగల వివిధవ్యా పారాలకూ తగిన సంబంధాలు కల్పిస్తాడు. ఇంతతో సాహిత్యంవిషయ మైఉన్న మతభేదము లన్నీ నశిస్తాయి. ధ్వని సంప్రదాయవాదులు నైయాయికులతో కలహించరు, ఆలంకారికులు రసప్రతిపాదకులతో చర్చించరు. కావ్యలక్షణాలు అందున్ను విశేషించి రసభేదప్రతిబంధ కాలే ఈమతభేదాలకు కారణాలు. "వాక్యం రసాత్మకం కావ్యం" అనేనిర్వచనం కొందరొప్పుకో లేదు. రసములులోనెమ్మిదైనా శృంగారరసా నికే ప్రాముఖ్యతవచ్చి, ఆరసోద్దీపనికి విభావము (కారణం) గా సృష్టి

లో బహుస్వల్పభాగాన్నే ఉపయోగించారు. ప్రబంధకవుల్లో కొందరుకవులు ఋతువర్ణనమూలంగా నాయకానాయికల సుఖదుఃఖాలు వర్ణిస్తూండేవారు.

కవితా స్వరూపం—కవితాస్వరూపం సరిగా తెలుసుకోవాలంటే దాని తత్త్వం తెలుసుకోవాలి, లేకుంటే సరియైన జ్ఞానం కలుగదు. కావ్యం మానవజీవితానికి ఒకవిధమైన వ్యాఖ్య అని లోగడ చెప్పినాము. ఇది కవినిబట్టి భేదిస్తుంది. అతని జీవితమందు ఎట్టివిచారములు స్థిరపడ్డవో వాటి నతడు తనకావ్యంలో స్పష్టపరుస్తాడు. మానవజీవితమందు ఎట్టితత్త్వములు కవితామయములో మనం ముందు గ్రహించాలి. కవితామయములనగా రాగాత్మకాలు కల్పనాత్మకాలుఅన్న మాట—ఏ వాక్యాలలో కల్పనామనోభావాలూ హెచ్చుగా ఉంటాయో అది కవిత అనబడును. ఒకవ్యక్తియందుకాని, వస్తువునందుకాని విచారమందుకాని ఈ రెండు తత్త్వాలూ స్పష్టంగా కనబడితే వాటిని కవితామయాలనవచ్చును. జీవితంయొక్క కవితామయవ్యాఖ్య అంటే దానియందేయే ఘటనలు, ఏయే అనుభవాలు, ఏయే సమస్యలయందు రాగాత్మక కల్పనాత్మక తత్త్వములు ఎక్కువ ఉంటాయో అట్టి అనుభవాలు. మనోవేగ కలితమైన ప్రతిజీవితానుభవానికీ కవితతో సంబంధముంటుంది. కవితాశక్తి వాస్తవికతకు కల్పనా జనితమైన సత్తకున్నూ తాదాత్మ్యత కల్పిస్తుంది. Shakespear చెప్పినట్లు:

And as imagination bodies forth
The forms of things unknown, the poet's pen
Turns them to shape, and gives to airy nothing
A local habitation and a name.

“(ఆ)తడు (కవి) కల్పించు నవీనవస్తువుల కం
తన్నాని గంటమ్ము పై
ర్లిడి యాకారములున్కి వట్లానగు
నెందేమైన లేకుండనీ”...ఆ॥ నా॥ దాసు.

కవితా కళాప్రభావం వల్ల వాస్తవిక తత్త్వానికీ కల్పనాతత్త్వానికీ అభేద ప్రతిపత్తి ఘటిస్తుంది.

పైని వివరించిన రెండుగుణాలూ—మనోభావకల్పనలు—కవితకావశ్యకములైనా దాని స్వరూపాన్ని స్థిరపర్చలేవు.

కవిత, గద్య — గద్యమందున్నూ రాగాత్మక కల్పనాత్మకగుణాలుండవచ్చును, అట్టి గద్య కవితామయమవుతుంది కాని కవితకాదు; గద్యకీ కవితకీ కొంత తేడా ఉంది. గద్యరచన కవితామయం కావచ్చును, కవిత గద్యమయం కావచ్చును; గద్య పద్యరచనలకు ముఖ్యభేదం బాహ్యరూపం, భావవ్యంజన రీతి, భాషతీరునందూ ఉంది. పద్యమందు కవితకు బాహ్యరూపమైన వృత్తం అనగా లయసంయుక్తమైన భాష ఉండును. కవితకు అంతరాత్మ మనోభావకల్పనలని ఇదివరకే చెప్పినాము. లయమయమైన వృత్తరూపంకలదైనా కల్పనా మనోవేగాలు లేకుంటే రచన పద్యమనిపించుకొంటుంది కాని కవితకానేరదు. బాహ్యరూప అంతరాత్మలకు పూర్ణసంసర్గమావశ్యకం, అనివార్యం.

కవిత, వృత్తం—కవితకి వృత్తం ఆవశ్యకం కాదని కొందరివాదం; వృత్తం కవితకు పరిధానరూపకమైన అలంకారం కాని మూలతత్త్వం కాదనికొందరు వారి అభిప్రాయం. గద్యమందు కవితాలక్షణాలున్నమాటనిజం, కాని అది కవితామయగద్యమే కాని కవితకాదు. మానవజీవితమందు సంగీతానికి ఉత్కృష్టస్థానముంది. ప్రకృతి సంగీతమయం. మారుతముల మందప్రసారం, వాగుల కలరవం, పత్రముల మర్మరధ్వని,

మహానదీప్రవాహముల ధీరగతి, పక్షుల కలకలధ్వని, సముద్రతరంగము
లహోరు, మేఘగర్జనం మొదలైనవి విన్నప్పుడు మానవులకానందం,
సంతోషమూ కలిగి తీరుతవి. వీటి ననుభవిస్తూన్నప్పుడు కలిగే అలౌ
కికానందం కవిత చదివేటప్పుడు కలిగే ఆనందంవంటిదే, మహాత్వమం
దూ ప్రభావమందూ రెండూ సమానాలే. వృత్తరూపం కవిత్వానికి
ఒకవిధమైన ప్రతిబంధకమనీ, అది లేకుంటే కవిత నిరంకుశమై సాగు
తుందనీ కొందరి ఊహ. సంగీతామృత రసాస్వాదనపరులు దాని మా
ధుర్యం చవిజూసి ముక్తకంఠంతో సంగీతమయభాష కవితయొక్క గం
భీరాహ్లాదజనకమైన ప్రభావాన్ని మధురముగా మనోహరముగా చేసి
మానవహృదయమందు విలక్షణానందోద్రేకం కలుగజేస్తుందంటారు.
కాబట్టి సంగీతమయరూపాన్ని నశింపచేస్తే కవితాశక్తి నశిస్తుంది.

ఇంతే కాదు. సృష్ట్యాదినుంచి గంభీరములూ మర్మవ్యాప్తము
లైన భావాలను మానవులు సంగీతమయభాషయందే వ్యక్తపరిచారు.
ఆ గంభీరత మర్మస్పర్శకత అధికమైన కొద్ది సంగీతముయొక్క ఉన్నత
మూ మాధుర్యమూ ఎక్కువైనవి. అందుచేతనే కవితకు సంగీతాని
(వృత్తాల) కీ సంబంధం చిరంతనస్థాయి అయింది. ఈ సంబంధముచే
తనే మన మీ లోకాన్ని మరచి అలౌకికానందలోకము ప్రవేశించి
నట్లు భావిస్తాం. మన మనోభావా (రాగము) లు ఉత్తేజితములై పరి
వర్తనంచెంది, మనకల్పనలు కవుల కల్పనల ననుసరించి తమ సత్తపీడి
వాటియందు లీనమవుతాయి. కావున కవిత్వమును సంగీతం నుంచి ఎడ
చేయడం దాని ప్రధానగుణాన్ని విడిచిపెట్టినట్లే.

కవిత, విజ్ఞానం—మనోవేగరాగముల మూలాన మానవజీవితానికి
సమకూరే వ్యాఖ్య కవితఅనిచెప్పినాము. దీనిని కొంతవివరించా
లంటే కవితకీ విజ్ఞానానికీ గల భేదం తెలుసుకోవాలి. వస్తుమూలమైన

ప్రాకృతికతత్వానికి విజ్ఞానంతో సంబంధ ముంది. భౌతికవాస్తవికత (physical reality or materiality) కు సంబంధించిన వస్తువిచారమే విజ్ఞానము (Scientific knowledge) వస్తువుల రూపం, ఆకారం, రచన, గుణం, స్వభావం, సంబంధం మొదలైన విషయాలు విచారించి, వాటి నొకదానితో నింకొదాన్ని కలిపి, వర్గీకరణం (classification) చేసి, ఏకారణాలు, క్రియులమూలాన వాటికి ఇప్పటి రూపు వచ్చిందో నిర్ధారణచేసేవాడు వైజ్ఞానికుడు. సృష్టిలోని ప్రతివస్తువును ఈవిధంగా పరిశీలనచేసి ప్రాకృతికతత్వం (natural law) నిరూపించి, సాదృశ్యబలంచేత చిన్నచిన్న వర్గాలేర్పరచి, అవి పెద్దవర్గముల అంతర్భాగా లని నిర్ణయిస్తాడు. సృష్టియందు అనేకధా భిన్నముగా అస్తవ్యస్తమై నిలిచి ఉన్న వస్తువులకు ఏకత్వము క్రమశీలత స్థాపించ యత్నిస్తాడు. సృష్టిలోని పదార్థములను క్రమబద్ధంచేసి సహేతుకమైన వ్యాఖ్య చేయుటమే విజ్ఞానంయొక్క ఉద్దేశం. ఇట్టి వ్యాఖ్యానమందు వస్తువుల గుణం, పుట్టుక, వాటి చరిత్రమున్నూ కలిసి ఉంటాయి. కార్యకారణసంబంధం ప్రాకృతికనియమానుసారం ఏర్పర్చబడిఉంది. నియమబద్ధము కాని విషయములు నిష్ప్రయోజనములు కనుక విజ్ఞానంతో వాటికి సంబంధ ముండదు.

వైజ్ఞానికవ్యాఖ్యలో ఇమడని విషయములతో మనకు సాంద్రమైన సంబంధ ముంటుంది. మన నిత్యవ్యవహారములందు పదార్థముల యొక్క కాని ఘటనలయొక్క కాని వాస్తవికరూపం చిత్తాకర్షకం కాక, వాటి బాహ్యరూపమే మన కుపయోగకరముగా ఉంటుంది. మానవశరీరమంతా అస్థిత్వఙ్మాంసరక్తమయమే, కాని కొన్ని యంగములు కమనీయంగా ఉంటవి, కొన్ని రోత కల్గిస్తాయి. వైజ్ఞానిక (Scientific) దృష్టితో సమీక్షణం చేసేటప్పుడు సృష్టి అందులో

ఘటనలూ సమష్టిగాంశి (totality, aggregate) గా ఉంటే, వాన్ని పరిశీలించి, వర్గీకరణంచేసి, కార్యకారణ సంబంధా లెప్పకపోయినా, వ్యావహారదృష్టికి సృష్టివ్యష్టిరాశివలె తోచి తన అద్భుతసౌందర్యంచేత మన చిత్తముల నాకర్షిస్తుంది. శాస్త్రదృష్టి ఎంత విస్పష్టమైనా వ్యావహారికదృష్టి ప్రభావాన్ని పోగొట్టలేదుసరేకదా పైపెచ్చు బలవత్తరంగా చేసి తీరుతుంది. కవితాశక్తి కనువైన విషయ మిదే. సృష్టియందలి వింతలూ కాని సౌందర్యమున్నూ సాధారణంగా అస్పష్టముగాను కలంకితముగానూ ఉండి మన ఆసక్తి పెంచ్చినకొద్ది అనుభూతి స్పష్టతరమూ అధిక ప్రభావిత్మూ కావడంచేత మన ఆనందము, ఆశ్చర్యము, కృతజ్ఞత, ఆదరమున్నూ అతిశయించును. చిత్తవృత్తి ఈస్థితియందున్నప్పుడు కవిత్వ మావిర్భవించి సృష్టియందలి పదార్థములను రాగాత్మకములుగాను ఆధ్యాత్మికభావనారంజితములుగాను చేయును. కాబట్టి కవిత విజ్ఞానమునకు కొంతవరకు అనుకూలించి కొంతవరకు ప్రతికూలమవుతుంది.

వస్తువర్ణన వైజ్ఞానికుడూ కవీకూడా చేస్తారు, కాని వారి వర్ణనలు ఒక్కమాదిరి నుండవు. ఒకపూలతోటకు వెళ్లి పలురంగుల పువ్వులు చూసి వాటి పేర్లు తెలుసుకొంటాము. ఆ పైని వృక్షశాస్త్రజ్ఞుని అడిగితే ఆపూలచెట్లు ఏవర్గంలోనివో, ఏచెట్లు ఏరీతిని పెరుగునో, వాటికి వాసన లెలాగు వచ్చునో, వాటియందు కేసరాలు పుష్పాడితిత్తులూ ఏరీతి నుంటాయో, ప్రసవరీతు లెట్టివో, మొదలైన విషయా లాతడు వర్ణించి మన విజ్ఞాన మభివృద్ధి నొందించగలడు. ఈ వృత్తాంతం కొంత మనోరంజకంగాను, అద్భుతంగా నుంటుంది; కాని సామాన్యజనుల తుష్టి దీనివల్ల తీరదు. శాస్త్రజ్ఞుని దృష్టికంటె మన దృష్టి భిన్నము, మనల నానందింపజేసే తీరు శాస్త్రజ్ఞునికంటె కవికి

పిదప మంత్రి యిట్లనియె; "భీమకవిని ప్రసన్నుం జేయుటకు నా కొక యుపాయము తోఁడకట్టినది. మహారాజుగారికిఁ దెలియకుండ భీమకవికొక్క సేవకునైనఁ బంపుదము. మహారాజుగారితప్పు సైరింపుమని యాతనిముఖమున భీమకవిని వేడుదము. నూటపదియారు వరహాలు రాయబారిచేతికిచ్చి మన రాయనికిఁ బారితోషికముగాఁ బంపుదము. ఈయుపాయమును గుఱించి మీయభిప్రాయ మేమి? మీ కిది నచ్చినయెడల రాయబారిగా వెళ్లఁదగిన పురుషుఁ డెవఁడో దెలుపుఁడు!"

"ఇది మిక్కిలి తెన్నుగా నున్నది. దివాణములో బనిసేయుచున్న కృష్ణభట్టు దానికిం దగినపురుషుఁడు. అతఁడు గడుసువాఁడు మాటకారి. సమయజ్ఞుఁడు. రాజభక్తుఁడు. మీకుఁ గడుంగడు విధేయుఁడు. అతనికన్న సమర్థులు లేరు. కావున నతనినె బంపుఁడు." అని శాస్త్రి ప్రతివచన మిచ్చెను.

"తగినసమర్థునిపేరే మీరు చెప్పితిరి. ఇద్దఱుసేవకులను వెంట నిచ్చి కవీశ్వరునియొద్ద కతనినే బంపుదము. అతనివలనఁ గార్యసాధన మగునని తోఁచుచున్నది. పురుషప్రయత్న మంతయుఁ జేయుచున్నాము గదా! మీఁద దైవ మున్నాఁడు. మీ రింక దయచేయుఁడు." అని సచివుఁడు పీఠమునుండి లేచెను.

భైరవశాస్త్రి సెలవు గైకొని స్వగృహమున కరిగెను.

ఆఱవ ప్రకరణము.

భైరవశాస్త్రి తన్ను వీడ్కొనిపోయినదిమొదలు సింగనమంత్రి సజ్జపురరాజ్యముయొక్క భవిష్యద్గతినిగూర్చి యాలోచింపఁ దొడఁగెను. మాఱువేషముతోనున్న వేగులవాండ్రు కొందఱువచ్చి ప్రధానమంత్రికి జోహారు లొనర్చి తాము విన్నవియుఁ గన్నవియు నైన విదేశవార్తలను విన్నవించిరి. అమాత్యుఁ డవి యెల్ల విని వారిని వీడ్కొని సాయంకాల మగువఱకును దీర్ఘాలోచనము చేసి భోజనానంతరమున మంత్రులలోఁ దనతరువాతఁ దనయంత వాఁడైన సిద్ధయమంత్రిని బిలిపించి యాతనితో విజయేంద్రుని దండయాత్రాదికమును గుఱించి చర్చించి చారులు తనకు నివేదించిన వృత్తాంత మాతనియెదుటఁబెట్టి కార్యాలోచనము జేసెను. సిద్ధయ తనకుం దోఁచిన యాలోచనము జెప్పి మఱునాఁడుదయమున రాజునకు యావద్వృత్తాంతము విన్నవింపుమని తెలిపి సెలవుగైకొని పోయెను.

అప్పు డర్ధరాత్ర మయ్యెను. సింగనమంత్రి శయ్యాతలమున మేనుజేర్చి కోడికునుకుఁవలె నొక్కనిద్దుర తీయునప్పటికి "వైరులు సేనాసమేతులై వచ్చి మీఁదఁబడుచున్నవారు మేలుకొనుండు మేలుకొనుం" డని నగరవాసులను రాజకుటుంబమును హెచ్చరించుటకో యున్నట్లు కొక్కొరోకోయని కోడి కూసెను. కళింగగంగుయొక్క రాజ్యలక్ష్మి ముఖమువలెనే తూర్పుదెస తెల్లవాఱెను. ప్రాగ్దిశాంగన నెమ్మొగంబున దాల్చినసిందూరతిలకమువలె సూర్యబింబము పొడుపుకొండపైఁ దోఁచెను. సచివశిఖామణి యైనసింగన కాల్యకృత్యములు నిర్వర్తించుకొని యిష్టదేవతాప్రార్థనము జేసికొని సముచితవేషము ధరించి దండయాత్రనుగూర్చి మహారాజుగారితోఁ బ్రసంగింపవలెనని కోటకుం

జని తనరాక ప్రభువునకుఁ దెలియఁజేసెఁ. రాజు ప్రధానామాత్యుని దోడ్కొనిరమ్మని సేవకునంపి యాతఁడు వచ్చినతోడనే లేచి సమున్నరించి యుచితాసనంబునఁ గూర్చుండఁ బనిచి "విజయేంద్రునిదండయాత్రను గురించి మీకుఁ దెలిసినసమాచార మేమి?" యని యడిగెను. సింగనమంత్రి "ఇదే మనవిచేయుచున్నా"నని కట్టుకట్టియున్న కొన్ని తాటియాకులదీసి స్వామియెదుటఁ బెట్టి యిట్లనియె.

"మహాప్రభూ! మన వేగులవాండ్రు పెక్కండ్రు విలాసపురమునకుం బోయి యక్కడియథార్థస్థితిగతులఁ దెలిసికొనివచ్చిరి. మన చారులు కొందఱు చిల్లరవస్తువు లమ్మువర్తకులట్లు—కొందఱు శ్రోత్రియబ్రాహ్మణులట్లును—కొందఱు బిచ్చగాండ్రట్లును—కొందఱు మందులు విక్రయించువైద్యులట్లును—వేసములు వేసికొని విలాసపురముజేగాక విజయేంద్రుని దేశమం దంతట సంచరించి మిక్కిలి విలువగల సమాచారముం దెచ్చియిచ్చిరి."

"ఏదీ, ఆ సమాచార మేది? వేగము చెప్పుము. ఆ రాజుపరిపాలనము జనసమ్మతమా?"

"మహాప్రభూ! అంతయు విన్నవించెద. సావధానముగా నాకర్ణింపుఁడు. విజయేంద్రుఁడు గుణవంతుఁడు గాఁడు. అతని పరిపాలనము జనసమ్మతము గాదు. అతనికి నిరంతరము ధనమే కావలెను. ధనపిశాచావిష్టుఁడైనరాజు ధర్మమునకు దూరుడై యేదోవంకబెట్టి ప్రజలపై బరువైనపన్నులు విధించును. విజయేంద్రుఁడును నట్లే చేసెనట. ఇనుపదుడ్డు చేతఁబుచ్చుకొని యాతఁడు రాజ్యమేలుచున్నాఁడు, పంటకాపుల యిల్లాండ్రమెడలలో బంగరు, పుస్తెలకు మాఱు గాఁ బసపుకొమ్ములు కొయ్యముక్కలు నున్నవట. ఆ రాష్ట్రమున జనులకుఁ గడుపునిండఁ గూడు లేదట. ఈ దండయాత్ర పేరు చెప్పి భాగ్యవంతుల

యిండ్లు దోచుకొని కొంతధనము, శిరచ్ఛేదనములు చేయించెదనని భయ పెట్టి కొంతధనము వన్నెల వంకబెట్టి కొంతధనము సేకరించినాఁడట! కావలసినంత ద్రవ్య మాతనియొద్ద నున్నది. ఈ దండయాత్రలోఁ దమ రాజు పగతునిచేత నోడిపోయి దురవస్థలోఁ దిరిగి యింటికి రావలె నని ప్రజలందఱుఁ గోరుచున్నారట. నాగళ్లుపట్టి దున్ని బ్రతుకుచున్న పడుచుకాపులను, రాచకొడుకులను నింకను దక్కినవర్ణములవారిని దమతమ కులవృత్తులు మానిపించి యుద్ధమునకై బంటులుగాఁ జేయుచున్నాఁడట. విండ్లుపట్టుట వారి కిష్టములేకున్నను దలమీఁదికి వచ్చె నని వారాయుధపాణు లగుచున్నారు. బ్రాహ్మణోత్తములు పైకి రాజు నాశీర్వదించుచున్నారట; లోలోపల నాతనియపజయము కోరుచున్నారట. ఇవియన్ని యటుండఁగా నారాజునకుఁ బరస్త్రీవాంఛ యధికమట! చక్కనివడఁతి కంటఁబడినా యది యారాత్రి తనయంతఃపురమున నుండవలసినదే యట. చుట్టముల గొట్టియైన, ధనమిచ్చియైన, మగని ప్రమందించియైన యా నెలంతను దననగరునకుఁ దెప్పించునట. అతఁడు యమధర్మరాజు గాని రాజుగాఁ డని ప్రజాభిప్రాయము. నీతిలేనిరాజు, పాపభీతిలేనిరాజు వర్ధిల్లుట చాల దుష్కరము."

"ఆ ధర్మము కలియుగములో నున్నదా? ఇది దుర్మార్గులకే లాభకరమైనకాలము. అయ్యో! తరువాత, తరువాత?"

"మహాప్రభూ! ఇఁక నాతనిసైన్యమును గురించినవార్త విన్నవించెద వినుండు. మదపుటేనుఁగులు నూఱున్నవట. రెండువేలుగుఱ్ఱపుదళము. పదివేలమంది విలుకాండ్రుగల కాల్బలము గలదట. ఈసేనకుఁ గావలసిన తినుబండివస్తువులు సమస్తము చేకూర్చినాఁడట. వేయి గుడారము లున్నవట. శిబిరము ననుసరించివచ్చుసేవకులు వేయి మంది. అయిదుదినములక్రిందట దండయాత్రార్థమై బైలుదేఱినాఁడట.

దినమునకు నైదుక్రోసులు చొప్పున సైన్యము పయనముచేయుచున్న దట!”

“సింగనామాత్యా! ఇక్కడికి విలాసపుర మెంతదూరమున్నది?”

“దేవా! విలాసపురమిక్కడికి నిరువదియైదామడల దూరమున నున్నది. ఈ తీరుననే యారాజు దినమున కొక్క యామడచొప్పునఁ బైనముచేసెనేని నిరువదియైదుదినములలో నిక్కడికి వచ్చును. ఇంకను వేగముగాఁ దరుముకొనివచ్చినపక్షమున నిరువదిదినములలోనే యిక్కడికి చేరఁగలఁడు.”

“సింగనార్యా! మనసేనాసన్నాహ మెట్లున్నది?”

“స్వామీ! విన్నవించెద నాకర్ణింపుఁడు. మనకును బదివేలమంది విలుకాండ్రు గలరు. దాదాపుగ రెండువేలగుఱ్ఱపుదళము గలదు. దేశమంతయు గాలించి వెదకి తెప్పించినపక్షమున గుఱ్ఱపుదళ మింక నెక్కువగా నుండవచ్చును. ఏనుఁగుబలము వారికన్న మన కధికముగా నున్నది. మనకు రెండువందలయేనుఁగులు గలవు. మనసైన్యమునకుఁ గావలసినసంభారము లన్నియుఁ దెప్పించుచున్నాను. పదిదినములలో దేవరవారికోటలో నున్నకొట్లన్నియు సరకులతో నిండిపో గలవు. గుఱ్ఱపురౌతులు తమహాయములఁ గ్రమముగా శిక్షించి యుద్ధమునకు సిద్ధము చేయుచున్నారు. ఏనుంగు లట్లే యున్నవి. వేలకొలందివిండ్లు బాణములు తెప్పించి రాసులగాఁ బడవేయించుచున్నాను. అమ్ములకుం గట్టుటకు గ్రద్దఱెక్కలు శతసహస్రములు వచ్చిపడుచున్నవి. గుఱ్ఱముల కులవలు, పశువులకు గడ్డి సిద్ధము చేయించుచున్నాను. సరకులు మోయుటకు రెండెడ్లబండ్లను గాడిదెలను దెప్పించుచున్నాను. పదిదినములనాఁటికి నా ప్రయత్న మంతయు రూపము దాల్చగలదు. అప్పుడు దేవరవారు పరీక్షింపవచ్చును. రేపటినుండి

కోటగోడలు బురుజులు మరమ్మతు చేయించితిని. క్రొత్త నిచ్చెనలు వేసికొని కోటగోడల కెగఁబ్రాకునట్టి పరయోధులపై దొరలించుటకై పెద్దపెద్దయినవగుండ్లు రాతిగుండ్లు కోటలోఁ బెక్కువేయింపుమని యానతిచ్చితిని. అవియెల్ల మెల్లమెల్లగా కోటగోడమీఁది కెక్కఁగలవు. చాలలోతుగల మనకందకమునిండ నీరు పెట్టించితిని. సేనానాయకుడైన భాస్కరదండనాథుఁ డావిషయమంతయుఁ జూచుచున్నాఁడు సిద్ధయ్యమంత్రియు నతఁడు నాలోచించి యీపనులన్నియుఁ జేయింతురు. మనబొక్కసమునిండ ధనమున్నది. యుద్ధమునిమిత్తమై మనము ప్రజలను పీడింపనక్కఱలేదు. మనసైనికులు యుద్ధములలో ముక్కాకలు దేరినట్టివారు; మడమదిరుగరు, ప్రాణముమీఁదికి వచ్చినను రణమునఁ జచ్చెదరుగాని వెనుకంజయిడరు. పిఱికితనమన్న దెఱుఁగనే యెఱుఁగరు. విశేషించి వారు దేశాభిమానులు; రాజభక్తులు, దేశమునందలి ప్రజలో మీరాజ్యమును గోరుచున్నారు; మీ యభ్యుదయ మపేక్షించుచున్నారు. మీకుటుంబ క్షేమమును వాంఛించుచున్నారు. మీ విజయమంగళగీతములు పాడవలయునని పుణ్యాంగనలు బాలికలు కుతూహలపడుచున్నారు. దేశమంతయు సుభిక్షముగా నున్నది. దేవాలయములయం దెల్లెడ దేవతలకుసముచితపూజానమస్కారములు జరుగుచున్నవి. దేశమం దంతటసంతుష్టి నెలకొని యున్నది. దైవానుగ్రహము తోడుపడినయెడల మనవిజయమునకుఁ గొఱత యుండదు."

"ఆర్యా! ధర్మముతప్పకుండ పరిపాలనము చేయుటయే నా సంకల్పము. నేనెంతవఱకు నాధర్మము నెఱవేర్చితినో ప్రజలే చెప్పవలయును. పౌరుషమంతయు మనము చేసితిమి. దైవము తోడుపడవలయును. ప్రజలు బిడ్డలుగా పరస్త్రీలు తల్లులుగా పరధనము చిల్ల

సెంగోలుగా ధర్మము తల్లిగా భగవంతుఁడు తండ్రిగా నెంచుకొని నేను పరిపాలించితిని. మానవుఁ డైనతరువాత లోపములేవో కొన్ని యుండకపోవు. తప్పులేనివాఁడు దేవుఁ డొక్కఁడే. తప్పు చేయని నరుఁడు, వర్షమునకుం దడువని నరుఁడు లోకమున నుండఁడు. ఆతప్పులు క్షమింపదగినవే యని నేను తలంచెద. సింగనార్యా! నాకొఱంత లేవైనం నున్నపక్షమున మీరు మొగమోటలేక సెలవిండు. నానడత దిద్దుకొనవలసినపక్షమున దిద్దుకొని బాగుపడియెద."

అని రాజు వినయగర్భితముగాఁ గొంత పలుకుటచే సింగన మంత్రి తన హితోపదేశమునకుఁ గొంత యవకాశము గలిగినదని నమ్మి "స్వామీ! భీమకవి యనుగ్రహము—" అని మఱికొంత చెప్పబోవుచుండ నంతలో గంగభూపాలుఁ డందుకొని, "ఆర్యా! మీరు పితృసమానులు. మీయాజ్ఞ నుల్లంఘించుట తప్పుగాక! ఈవిషయమున మాత్రము నేను మీయుపదేశము నంగీకరింప నొల్ల. ఆయనను బ్రశాంతుని జేయుటకై నేను బ్రయత్నించువాఁడను గాను. ఆయనది కారణములేని యాగ్రహము. ధనమిచ్చినప్పుడు దీవించి ద్రవ్యమీయనప్పుడు శపించునట్టి భూసురులు మహాసురులుగాని పూజనీయులు గారు. ఆయనమాట నాకడ తలపెట్టవద్దు. ఆపలుకులు నా తల కెక్కవు. ఇందుకు నన్ను క్షమింపుఁడు. మీరు నన్ను విషము ద్రావుమన్నఁ ద్రావెద. చిచ్చుఱుకుమన్న నుఱికెద. భీమకవిని మాత్రము బ్రతిమాలఁజాల."

ఆపలుకులు పలుకుచుండ రాజు మొగము కొంచెము జేవురించెను. అది చూచి మంత్రి యావిషయ ముపసంహరించుటే సముచితమని తలంచి "దేవా! మీచిత్త మెట్లో యట్లే చేయుఁడు." అని యూరకుండెను. భూపాలుఁడును గొంత యుపశమించి, "సింగనార్యా! నా

పుత్రికయైన చంద్రమణికి వివాహయోగ్యమైన కాలము సమీపించినది గదా! చళుక్యవంశజాతుఁడైన చొక్కనృపాలుని కుమారుఁడు విజయకేతుఁడు మన మంపిన బాలిక చిత్తరువుఁజూచి యామెఁ జెట్టఁబట్టవలెనని కోరుచున్నాఁడని తెలిసినది. బాలికయు నాతని చిత్తరువుఁ జూచి, వాని రూపరేఖావిలాసములఁ జూచి తలయూఁచి వాని పాణిగ్రహణము చేయుటకు సమ్మతించినదని రాణి వసంతకుమారి నాతోఁ జెప్పినది. బిడ్డల గుట్టుమట్టు దాచుకొనఁబరిణలుగదా తల్లుల హృదయములు. వధూవరులకుఁ బరస్పరానురాగము గలిగినది. వయోరూపగుణంబులందు వారు తుల్యులు. కాని విజయేంద్రుని దండయాత్ర వివాహమునకు విఘ్నకారి యైనది. "శ్రేయాంసి బహువిఘ్నాని" యను సామెత యీపరిస్థితిలో నిజమైనది. ఈయుద్ధ మెంతకాలము జరుగునో? జయాపజయములు దైవికములు. వివాహమై కుమారిక పతిగృహంబున కరిగినపక్షమున నేను మృతి నొందినను భయములేదు. కుటుంబవ్యవహారము లసంపూర్ణముగా నున్నకాలమున జనకుఁడు గతించెనా యాకుటుంబావస్థనుగూర్చి చెప్పవలసిన దేముండును? ఆతనిబిడ్డలు సకలదురవస్థలపాలగుదురు. పాపము! చంద్రమణియవస్థ యెట్లుండునో? నాకుమారుఁడైన సుధాకరదేవుఁడు యుక్తవయస్కుఁడే గాని యాతనివివాహవిషయమై నాకు విచారము లేదు. అతఁడు శస్త్రాదిప్రయోగములందు నిపుణుఁడు. గజతురగాద్యారోహణములందు మిక్కిలి కుశలుఁడు. రాజనీతివిదుఁడు; విద్యావంతుఁడు. రూపముచేతనేగాక గుణములచేతను విక్రమవిహారములచేతను, మిన్నలగు రాచకన్నెలను వలపించి వారి కేలువట్టఁగలఁడు. నేను రణమున మ్రందితినా యాడుబిడ్డది యధోగతి యగును." అని విచారించుచుండ మంత్రి యిట్లనియె.

హాస్యము.

వితంతువు.

(నందూరి బంగారయ్యగారు, వకీలు, రాజమండ్రి.)

రత్నగర్భయని పేరువడసిన హిందూదేశమునందలి యమూల్య పదార్థములకెల్ల వితంతువగ్రస్థానము వహింపఁదగినది మనదేశమున చరిత్రరచన మంతగా వృద్ధిపొందని హేతువుచేత ఈపదార్థముయొక్క యుత్పత్తిని గూర్చికాని వ్యాప్తినిగూర్చిగాని యిదమిద్ధమని యిప్పుడు నిశ్చయించి పలుకుట కష్టసాధ్యము. వితంతుభక్తాగ్రేసర మ॥ శ్రీ॥ యన్. గిరీశము పంతులుగారు రచించిన (ది విడో) అను పద్యమాలిక తక్క మనలో వితంతువాఙ్మయము మృగ్యము, ఆపద్యమాలిక యైనను ఆంగ్లేయభాషలో నుండుటచే "టెన్నిసను" వంటి యాంగ్లేయ కవిసింహులని సైతము "గుండెబాదుకొను"నట్లొనర్చిన గిరీశముగారి కవితాప్రభావమునకు ఆంధ్రలోకమున తగినంతవ్యాప్తి లేకపోయినది. వితంతుగతజీవులగు కొందఱు న్యాయవాదు లోకవితంతుభక్తసమాజముక్రింద నేర్పడి వితంతువాఙ్మయమభివృద్ధిపరుప జూచుచున్నారు. ఆంధ్రవితంతువుల యుత్పత్తి వ్యాప్తి అనునామముగల యొక యుద్గ్రంథమును వెలువరింపవలెనని యీసంఘమువారు ముగ్గురు మహా మహోపాధ్యాయులకు గతించిన రెండువత్సరములనుండియు నెల జీతములిచ్చి పోషించుచున్నారు. కాని యీవిషయమున నింతవఱ కొక్కయక్షరమైన నాంధ్రులకంటఁబడలేదు. తాము వ్రాసిన గ్రంథము కల్పాంతమువఱకు చిరస్థాయిగా నుండవలెనని యీమహామహోపాధ్యాయుల యాశయమట. అందువలన వారిగ్రంథ మీవలకు వచ్చునరికి యుగాంతమైనఁ గాకుండునా?

ఆంధ్రభాషకు సమున్నతపు ప్రయోగములు సిడ్నీ హాడ్ సన్ గారు సంస్కృతభాషాంతర్భవనిర్ణయమునకు సంకల్పించిన బ్రౌన్ హాడ్ దొరవారితో సంప్రదించి వైటుకాంట వైటాంట—విటంటు—వితంతు అని రెండుపదములును ఏకీభవించి సంస్కృతమున వితంతుశబ్దముగా రూపాంతరించిన దని సిద్ధాంతీకరించుచున్నారు. ఆస్ట్రేలియను భాషాపరిషన్మండలివారు దొరవారి సిద్ధాంతము నిర్దుష్టమని మెచ్చుకొని వారికి సాహిత్యచక్రవర్తి బిరుదము నిచ్చియున్నారు. దొరవారి సిద్ధాంతము యొక్క సత్యాసత్యనిర్ణయమునకు పూనుకొనుట ఆర్డినెన్సుల అనులంలోనున్న ఈకాలమున మనకంత క్షేమకరముగాదు గాని మొత్తముమీద సంసారములు చల్లగా చప్పరించుటలో వితంతువు వైటువంటు (చెదపురుగు)ను మించిపోయినదని యంగీకరింపక తప్పదు.

వితంతువులలోని శాఖలు

బౌద్ధులు బౌద్ధాయనమహాయనశాఖలుగా చీలియున్నట్లు మన దేశమున వితంతువులు బ్రహ్మవితంతువులు బాలవితంతువులు అను రెండుశాఖలుగా చీలియున్నారు. బ్రహ్మవితంతువులనగా వృద్ధవితంతు వులని యర్థమేకాని బ్రాహ్మణవితంతువులని మాయాంధ్రబ్రాహ్మణ సోదరు లపోహపడకుందురుగాక! వీరేశలింగము పంతులవారికి పూర్వము బాలవితంతుసంఘమున కొకప్రత్యేకత్వముగాని రాజపోష ణముగాని యున్నట్లు కానరాదు. మఱియు వితంతుజాతి నిశ్శేషముగా నశింపకుండ నుదయించిన వంశాంకురములని సంతోషముతో బాల వితంతువులను వృద్ధవితంతువు లాశీర్వదించుటయు తమజాతికి భీష్మాచా ర్యులని వృద్ధవితంతువులను బాలవితంతువులు గౌరవించుటయు జరు గుచు వచ్చినట్లు నిదర్శనములు గానవచ్చుచున్నవి. కాని వీరేశలిం గముగారు వచ్చి వివాహపుటాశను గల్పింపగనే వీరిరువురకు 'యాచ

కోయాచార్యశ్రేష్ఠ’ అను నార్యోక్తి ననుసరించి మనస్పర్థలు బయలుదేరి నవి. ఇవి చివరకు ఘోరయుద్ధములక్రింద పరిణమింపనేమో యని దేశము గజగజలాడిపోవునది కాని ఎన్నియుక్తులు పన్నినను బాల వితంతువులకున్న ప్రాయమునుబట్టియు సహజసౌందర్యమునుబట్టియు సంపూర్ణవిజయము వారిదేయగుటచే వృద్ధవితంతువులు వెనుక కొత్తి గిలి వేదాంతగోష్ఠిలోఁ బడిరి. అందువలన తాత్కాలికములగు నంత స్తాపములు తప్ప వితంతుసంఘమున నిప్పుడెల్లెడ శాంతి నెలకొని యున్నదని మనవిచేయుటకు సంతోషమగుచున్నది.

బ్రహ్మశబ్దవిచారము.

సర్వజనసుబోధమైన వృద్ధశబ్దమును వీడి వృద్ధవితంతువులు బ్రహ్మ శబ్దము నేల స్వీకరింపవలయునో నా కంతగ బోధపడకుండ నున్నది. ఒక్కవేళ యిట్లుండవచ్చును. బాలవితంతువులకు వృద్ధవితంతువులకు నడచిన వాదోపవాదములను పురస్కరించుకొని వృద్ధశబ్దమును స్వీకరించినచో దమకు వివాహార్హత పూర్ణముగా నశించునేమోయని గౌరవార్థము పల్లెలు అగ్నికుల క్షత్రియులనియు వేశ్యలు కళావంతులమనియు అస్పృశ్యులు హరిజనులమనియు నామధేయములు ధరించినట్లు వృద్ధవితంతువులు బ్రహ్మశబ్దమును స్వీకరించి యుండవచ్చును. ఈ బ్రహ్మశబ్దమున కర్థమునుగూర్చి యభిప్రాయభేదములు ప్రబలముగనున్నవి "బ్రహ్మ చెవుడు" అనగా తలబ్రద్దలు కొట్టుకొన్నను వినిపింపని ఒకటవ తరగతి చెవుడు కావున బ్రహ్మవితంతువు అనగా నికరమైన-కల్తీలేని-ఒకటవతరగతి వితంతువు అని కొందఱు వచించుచున్నారు. నిత్యము బ్రహ్మవిచారమునందే యుండువారు కావున బ్రహ్మశబ్దము ప్రయోగింపఁ బడినదని యింకొక రనుచున్నారు. బ్రహ్మ అనగా చతుర్ముఖబ్రహ్మ—అదే. పితామహుడు—ముసలివాడు కావున ముసలి

వితంతువులు బ్రహ్మవితంతువులనుకొనుట పొసగియున్నదని మఱికొందరు సమర్థించుచున్నారు. ఈ మూడర్థములు సమీచీనములుగానే దోచుచున్నవి.

వితంతువల యాచారము

భూతగణము మహాదేవు నాశ్రయించుకొనియున్నట్లు మన దేశమునందలి యాచారకాండ మెల్ల బ్రహ్మవితంతువుల నాశ్రయించుకొని యున్నది. ప్రభుత్వమువారి చట్టముల నుల్లంఘించుటకు వెనుదీయని యన హాయశూరులు సహితము వితంతువులు విధించిన యాచారములను మంచి చెడ్డలతో నిమిత్తములేకుండ "తుచ"లు తప్పకుండ గమనించుచున్నారు. వేదములవలె నీ యాచారకాండ మభేద్యము. వీనిని గురుముఖమున బఠింపవలసినదే కాని స్మృతిపురాణాదులలోఁ గూడ నివి లభింపవు. అట్లని యీ వాఙ్మయము సంశయచ్ఛన్నమని కాని యనిర్దిష్టమని కాని తలంపరాదు. ఏ యంశమున కాయంశము బావతువారీగా సూత్రీకరింపఁబడి సువర్ణాక్షరములతో లిఖింపఁబడినంత కంటెను స్పష్టతరమై యలరారుచున్నది. దేవతార్చనమడి వేరు వంటమడి వేరు ఊరగాయమడి వేరు. ఊరగాయమడిలోనే ఆవకాయమడి వేరు. మాగాయమడి వేరు. ఒక పదార్థమును విభూతితో శుద్ధిచేయవలెను. ఇంకొక పదార్థమును గోమయతో శుద్ధిచేయవలెను పాషాణశుద్ధిలో ప్రమాదము తటస్థించినను భయములేదు కాని యీ శుద్ధులలో పొరపాటు వచ్చినచో బ్రదుక శక్యముకాదు. ఈ యాచారవిషయములలో నొక్కొక్కప్పుడు వితంతువులకే సందేహము రావచ్చును. అప్పుడు ధర్మగ్లాని కాకుండ—వితంతువులందరు సమావేశమయి పరిషన్మధ్యమున విషయనిర్ధారణ మొనర్తురు. ఎన్ని సంవత్సరములనుండి తడుపకపోయినను, బూజుగట్టి చూచుట కసహ్యాకరముగా నున్నను 'ధావ

ళీ" సర్వదా మడికి పనికివచ్చునవి వితంతుమార్తాండ వీరమ్మగారి యభిప్రాయము. ఆ ధావళిపై నొక దర్భకఱ్ఱవైచి యుంచిననేగాని దానికట్టి పవిత్రత నిలువదని ముండితశిరోజ సమాజమండనాయమాన యగు శ్రీమతి సీతమ్మగారి యభిప్రాయము వీరిరువురికి గల యభిప్రాయభేదమును ఆంధ్రవితంతు విశ్వకళాపరిషదుపాధ్యక్షురాలగు శ్రీమతి శుద్ధమోక్షము అమ్మాళ్ గారికి నివేదింపగా అమ్మాళుగారు స్వతంత్రించి యేమియుఁ జేయనిచ్ఛగింపక ఈ విషయమును పరిషత్తు వారియెదుట బెట్టిరి. పరిషన్మండలికి బత్తెములఁ గైకొనుటలోనున్న యుత్సాహసామర్థ్యములు విషయనిర్ధారణమునందు లేకుండుటచే దీని కయియొక "అవసరసంఘమును" ఏర్పరచిరి. ఈ యవసరసంఘము నందు పదుగురు సభ్యురాండ్రున్నారు సమావేశమైనపుడెల్ల రానుపోను ఫస్టుక్లాసురైలుఖర్చులు సమావేశదినములలో దినమునకిరువది రూపాయలు భోజనార్థము ముప్పదిరూపాయలు కాఫీఉప్మాల నిమిత్తము అలవెన్సు ఈ కమిటీవారు ఇప్పటికి పదిసంవత్సరములనుండి పనిచేయుచున్నను (సంవత్సరము 1కి నలువది సమావేశములు) పనితెమలకుండుటచే వీరికి సహాయభూతముగ నుండుటకై ఇంకొక యేనుగురు వితంతువులను సహాయసంఘముగా నేర్పరిచిరి. మొత్తముమీాద నీరెండు భూతములు విశ్వకళాపరిషత్తును పీల్చిపిప్పిచేయుచున్నవి. కాని పని సంతృప్తికరముగానే జరుగుచున్నదని ఉపాధ్యక్షురాలు సాంవత్సరిక నివేదికలో వ్రాయుచున్నది, కావున మనమావిషయమున చింతపడ వలసిన యగత్యము లేదు.

బాలవితంతువులు పూర్వాచారములను బుద్ధిపూర్వకముగ నుల్లంఘించుచున్నారట! ఇది కిట్టకపోవుటచే పుట్టించిన పుట్టగింతకాని ఇందుసత్యమణుమాత్రమైనఁ గానరాదు. ఉదయమున దంతధావనము

చేయుచుండగనే కాఫీ యుపాహారములను సేవించుట మసాళాలు ఉల్లిపాయచేసిన పకోడీలను ఫలహారముగా గ్రహించుట అప్పుడప్పుడు పెద్దయుద్యోగస్థుల గౌరవార్థము జరిగిన విందులలో సాంఘికమర్యాద నతిక్రమింపకుండుటకై యొకటి రెండుసిగరెట్లను యథావిధిగ హాంతముచేయుటతప్ప బాలవితంతువులవల్ల నాచారాతిక్రమణము నాకంత గానవచ్చుటలేదే! వీనినొక పెద్ద యాచారాతిక్రమణములుగా భావించుటకు వీలులేదని నిరుడు జరిగిన అఖిలభారతవితంతు పరిషన్మండలి వారి తీర్మానములను తిలకించినచో తెల్లమగుటలేదా!

వితంతువుల యాహారము.

ఏకాదశినాడు తప్ప తక్కినదినములందు మినుపరొట్టె ఉప్పుపిండి యను నీ రెండుపదార్థములుతక్క తక్కిన పదార్థములను వేనిని వితంతువులు భుజింపరాదని 'వితంతుచింతామణి''లో శాసింపఁబడియున్నది. కాని "వితంతుచంద్రోదయ" కారుడీ రెండింటికితోడు అటుకులను కూడ నుపయోగింపవచ్చునని యంగీకరించినాడు. అటుకులనగా పులిహారఅటుకులుమాత్రము కాదని వితంతుచంద్రోదయమునకు వ్యాఖ్యానము రచించిన యహోబలపండితుని యభిప్రాయము. విషూత్కించెను స్వచ్ఛతరమగు వెల్లుల్లిపాయను విసర్జించుట వితంతువులకు తగదని "నిర్ణయసింధువు" ఘోషించుచున్నది. వెల్లుల్లిపాయ నంగీకరించినపుడు నీరుల్లిపాయమాత్ర మెందులకు బహిష్కరింపఁబడవలెనని బాలవితంతుసమాజమువారు ప్రశ్నించుచున్నారు. ఆహారనియమముల వలన నంతర్జాతీయసమస్యలు పెరిగిపోవుచున్నవనియు నందువలన నెవరియిష్టమువచ్చిన పదార్థమును వారు భుజింపవచ్చుననియు వితంతుపరిషన్మండలి తీర్మానించినది.

వితంతువుల వినోదములు.

హరికథలు, వీధిపురాణములు తీర్థయాత్రలు ఇత్యాదులు వితంతువుల కుచితవినోదములని "వితంతుసంహిత" లోనున్నది. ఇత్యాది శబ్దమునుబట్టి సినిమాలు నాటకప్రదర్శనములు టెన్నిసుపందెములు సూచింపఁబడినవని నవీనవిమర్శకులనుచున్నారు. మొదటి మూడును బ్రహ్మవితంతువుల కభిమానాస్పదములు. కడపటి మూడింటియందును బాలవితంతువులకు పక్షపాతము. వృద్ధవితంతువు లేని హరికథ పలాండులేని పకోడీవలె నశాస్త్రీయము. హరికథలకు పురాణములకు పోవు వరకేగాని వానిని సాకల్యకముగ వినవలెనన్న బాధ్యత వితంతువులకు లేదు. తరువాత కూనికిపాట్లు పడినను ప్రత్యవాయము లేదనియు పరిపూర్ణ ఫలము దక్కుననియు బ్రహ్మాండపురాణములో నున్నదట!

పిత్రార్జితవిత్తమంతయు వేశ్యలపాలుచేసి త్రాగుటకు గంజైన లేక అవలంబించుటకు వృత్తియైన లేక యుల్లాసము దైవప్రేరణచే హరికథాకాలక్షేపము లారంభించిన భాగవతోత్తములకు వితంతువులు కామధేనువులు. కోడలు పుట్టింటికి కొడుకు కచ్చేరికి వరిగిన సమయములు కనిపెట్టి ఇంటనున్న బియ్యము నెయ్యి మున్నగు పదార్థములను తగుమాత్రముగ విక్రయించి సంగ్రహించిన విత్తమును పౌరాణికులకు పంచిపెట్టి ధనము నొక్కచో నిలువనీయక ప్రపంచమంతయు వెదజల్లుచు వితంతువులు చేయు దేశసేవ నిరుపమానము. ఈ విషయమును బట్టి చూచినచో హిందూదేశమున "బోల్షివిజము"కు దారితీయుచున్నవారు వితంతువులేయని చెప్పనొప్పును.

వితంతువుల వేషములు

"వితంతురత్నాకర" మను గ్రంథమున వితంతువుల వేషములను గూర్చి విపులముగా చర్చింపఁబడియున్నది. కలియుగమున వృద్ధవితంతువులు సహితము క్రాపింగులు పెంచి ముసుగులను వెనుకకు

ద్రోసెకరని యందు వ్రాయబడియుండుట చూడగా నాగ్రంథకర్తకు గల త్రికాలజ్ఞత వ్యక్తముకాఁగలదు. రాత్రులందు వృద్ధవితంతువులు సహితము శృంగార రసానుకూలముగా దుస్తులను మార్చుచున్నారని కొందరు బాలవితంతువు లనుచున్నారు కాని యస్ఖలిత బ్రహ్మచర్య దీక్షకు ప్రసిద్ధి వహించిన వితంతులోకమున కిట్టి మచ్చను గల్పింపఁ బూనుట న్యాయముకాదు. దీనికి మా యసమ్మతిని దెలుపుచు ఖండించుచున్నారము. నిత్యము బ్రహ్మవిచారమున మునిగిన వితంతువులు కాషాయవస్త్రములను ధరింపవలెనని వితంతురత్నాకరమే విధించుచున్నది. కాని రత్నాకరమునకు వ్యాఖ్యానమగు "చంద్రాలోకము"న కాన్వొకేషను సంవర్భమున పట్టభద్రులు గౌనుమీద హుడ్డును ధరించినట్లు భుజమున కడ్డముగ జేగురురంగులో నుంచిన యంగవస్త్రము ధరింపనిదే బ్రహ్మవిచారము నిర్విఘ్నముగ కొనసాగ నేరదని శాసింపఁబడియున్నది. బహుశః ఈ యంగవస్త్రము కొంగున నదుకలు కాని యనవవప్పుకాని ఇంకను నాగరికత హెచ్చినచో వేడివేడి పకోడీలుగాని మూటగట్టుకొని బ్రహ్మవిచార సందర్భమున ఫలాహారప్రాయముగా నుపయోగించుట కనువుగా నుండునని వ్యాఖ్యాత యభిప్రాయమై యుండవచ్చును.

వితంతువులలో విద్యాప్రచారము

వైద్యము వంట వక్తృత్వము అనువకారమాది యందుగల ఈ మూడువిద్యలయందును వృద్ధవితంతువులు ప్రవీణలు. కర్పూరముతోడను నల్లమందుతోడను వారు శిశువైద్య మామూలాగ్రముగ నడపగలరు. ఈ వృద్ధవితంతువులు నశించువఱకు తమకు శిశుసంబంధమైన కేసు లేమియు రావని నిస్పృహ చేసికొని ఇంగ్లీషువైద్యులు తెనుగు వైద్యులు నీయాపత్సమయమున నేకీభవించి వితంతుమారక మహాజనసభ

నొకదాని లేవదీయుచున్నట్లు తెలియుచున్నది. ఇక వంటవిషయములో నస్ఖలిత బ్రహ్మచర్యమువలన లభించిన దేహదార్ఢ్యముచే నొక్కొక్క వితంతువు పదిమంది వంటబ్రాహ్మణులకు సమాధానము చెప్పజాలిన పాకశాస్త్ర పాండిత్యముతో నలరారుచున్నది. ఇది కనిపెట్టియే వెనక నొక భాగస్వామి తన యన్నదమ్ములతో వంచుకొనుచు వేయివరహాలకు బదులుగ నొక్క వితంతువును స్వీకరించెను. అనమాన బుద్ధి వైశిష్ట్యమున కాతఁ డిప్పటికిని మనదేశమున మంగళహారతు లందుకొనుచున్నాడు.

వైద్యము నందుకంటెను వంటయందుకంటెను వక్తృత్వము నందు వితంతువులు సహజపండితురాండ్రు. వక్తృత్వమున గ్లాడ్‌స్టన్‌లుకాదు బర్కులుకాదు డెమాస్థనీసులుకాదు ఎవ్వరైన వృద్ధవితంతువులలో కనిష్ఠులగువారికి గూడ క్రిందిచేయియే. వితంతువక్తలలో స్థూలవక్తలని సూక్ష్మవక్తలని యిరుదెఱంగులు. రసానుకూలముగ చేతులుత్రిప్పుట బుగ్గలు నొక్కుకొనుట ముఖవికాసము మార్చుట కంఠధ్వనిని మంద్రమధ్యమ తారకస్థాయిలలోని కెత్తుచు దింపుచుండుట మున్నగు బాహ్యాభినయములు యిరుదెఱంగులకు సామాన్యలక్షణములే. కాని స్థూలవక్తల వాక్యములలో నతిధోరణియే కాని పొగడికొనినట్లులేకుండ తమ్ము తాము పొగడుకొనుట తిట్టునట్లులేకుండ ఇతరులను తిట్టుట స్నేహితులవలె నటించి చల్లగా నిరుగుపొరుగు కుటుంబములలో కలహబీజములు నాటుట మున్నగు లలితకళావిశేషములు గానరావు. ముఖ్యముగా వృద్ధవితంతువులప్రజ్ఞ కోడలితో తగవులాడునప్పుడు కనిపెట్టవలెను. ఆ సొనాయి నొక్కులు, 'ఆ' కారములు స్వరభేదములు పరికించినచో సంగీతమునందును అభినయమునందును కూడ ఎంతెంత పాండిత్యము సంపాదించి వారు వక్తృత్వమునకు జతపఱచుచున్నారో తెల్లమగును.

బాలవితంతువులు నవలలు నాటకములు ఎన్నో చదువుచున్నారు కాని మొత్తముమీద వీరికంత వాచాప్రౌఢిమ మున్నట్లుగానము. లలితకళలలో ప్రజ్ఞ సహజముగా నుండవలసినదే కాని తెచ్చుకొందమనిన వచ్చెడిది కాదుకదా. తీరికయున్నప్పుడు గాత్రమున రవంత నూలు వడుకుట, వార్తాపత్రికలు బఠించుట, చేతనైనంతవఱకు దేశసేవ సేయనెంచుట మున్నగు సమాయిక లక్షణములు లెక్క యొక్క లించినచో ప్రేవులు లెక్కపెట్టజాలిన ప్రజ్ఞావిశేషముచే సృష్టికి ప్రతిసృష్టిచేయగల విదుషీమణులు వీరిలో నరుదు. ఆలోచించినకొలది వీరికి వితంత్వాశ్రమమున నభిమానము నానాటికి పలచబడుచున్నట్లు ద్యోతమాన మగుచున్నది. త్వరగా నాశ్రమాంతరమును స్వీకరింపవలెనను నాత్రతలో వీరు వితంతుకీర్తిని నిలువబెట్టుకొనలేక పోవుచున్నారు.

వితంతులోకము భావిగతి.

భారతజాతికి వెన్నముక యనందగిన యీవితంతుజాతి క్రమముగా క్షీణించిపోవుచున్నది. వృద్ధవితంతువులు వయసు ముదిరి మరణించుచున్నారు. బాలవితంతువులు వివాహాపేక్ష ముదిరి యాశ్రమాంతరమును స్వీకరించుచున్నారు. ఇక వితంతువులు లేనిచో సంఘసంస్కరణ మేమిరాయని నాకు ప్రబలమైన యాందోళన బయలుదేరుచున్నది. సంఘసంస్కర్తల నువవాసముంచవలసినదేనా? ఈయుపద్రవమునుండి దేశము నుద్ధరించు మార్గమేమైన నున్నదేమో చూడవలెను. దొరతనమువారు అడవులను పెంచుచున్నట్లుగా "వితంతుసంరక్షకసమాజ" మొకటి బయలుదేరి వితంతుజాతిని పునరుద్ధరించుటకు కంకణము గట్టుకొనవలసినదని మన దేశోద్ధారకులకు వినయపూర్వకముగా మనవిచేయుచున్నాను.

Regd. No. M. 3275 సంవత్సరచందా రు. ౨—౦—౦

మరణము—భువర్లోకము

"జీవుడు కళేబరమును విడిచినతరువాత ఏమగును? జీవము నశించునా లేదా? పాపము, పుణ్యము, అంటే నేమి? భూలోకవాసు లూర్ధ్వలోకవాసులతో మాట్లాడుట యెట్లు" అనేసంగతులు తెలుసుకోవాలంటే రావుబహద్దర్ మంత్రిప్రెగడ నరసింహముపంతులుగారిచే రచియింపబడిన "మరణము—భువర్లోకము" అనే గ్రంథము చదవండి. వెల ప్రతి 1కి రు 0—8—0 మాత్రమే. పజనుప్రతుల కొకప్రతి యుచితము. పోస్టుఖర్చులు వేరు. వర్తకులకు మంచికమీషను యీయబడును.

వలయువారు:—

కొండేపూడి కృష్ణమూర్తిగారు;
ఉల్లితోటవీధి, రాజమండ్రి:—అని వ్రాయవలెను.

జగన్నాథమాహాత్మ్యము

రెండాశ్వాసముల కావ్యము, సూరయామాత్య ప్రణీతము, భక్తిరసభూయిష్ఠము.
తగ్గింపు. వెల రు 0—8—0

వలయువారు:—

భాషామణికార్యాలయము
ఇన్నీసుపేట రాజమండ్రి, అని వ్రాయవలెను.

శ్రీఆద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రింపబడి, చెలికువాడ వేంకట్రామయ్యగారిచే ప్రకటింపబడియె 1931—35.

భారతి

సంపాదకులు :— చెఱుకువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧౨ } [illegible] 1935 { సంచిక ౩

విషయములు

పేజి

రాజపోషకులు :

1. శ్రీ వేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీరాజా వత్సవాయి విశ్వసుందరరావు బహద్దర్ జమీందారువారు.
2. దీ॥ బ॥ శ్రీ॥ [illegible] నరసింహులు[illegible]గారు, మదరాసు.

రవ్యాదిగ్రహగుణాః.

జన్మలగ్నమును బట్టి మానవుని గుణస్వరూప స్వభావాదుల సాముదాయకముగ దెలియవచ్చినట్లే ప్రత్యేక గ్రహముల వలన గూడ గొంత దెలియనగును. అదియే నేనిక వ్రాయదలచిన సమాచారము. ముందు బాహుళ్యముమీద తెలుసుకొనదగిన మార్గము లన్నిటిని గ్రహించిన పిదపనే సూక్ష్మాంశములకు గడంగవలయును. అట్టి వానిని దెల్పుపద్ధతులకు బోవలయును. ఏది యెట్లున్నను యీ శాస్త్రమునకట్టి యాచారమే సమంజసము.

జాతకచక్రమందుగల నవగ్రహములలో నొక్కొక్క గ్రహము మిక్కిలి బలమైనదై యా జాతకునిపై సర్వాధికారముగా దనశక్తిని బ్రసరించి యా ప్రత్యేకరీతి నా మానవుని బ్రవర్తింప జేయుచుండును. గ్రహబల మన నెట్టిదో, నట్టిగ్రహమును జాతకచక్రమున గుర్తించుటెట్లో శాస్త్రజ్ఞానానుభవము లభివృద్ధినొందినగాని దెలిసికో నసాధ్యము. అది ఒక్క నాట జరుగునది కాదుగదా? ఐనను ప్రస్తుతమున మన కనుకూలించు నంతవఱకు నట్టిదాని నెఱుంగు మార్గము జూపెదను. జాతకచక్రములో గల పండ్రెండు స్థానములలోను మొదటిదైన లగ్నము మిక్కిలి ప్రాముఖ్యమైనదని ఇంతకుమున్నె దెల్పియుంటిని. ఆలగ్నమందున్న గ్రహముగాని, ఆలగ్నాధిపతియైన గ్రహముగాని బలవంతుడై యుండును. లగ్నాధిపతుల విషయమీ వ్యాసమునందే ముందు వివరించెదను. మఱియును, నాలుగు పది స్థానములలో నున్న గ్రహములుగాని యా స్థానముల యధిపతులుగాని యా వెనక బలమైన గ్రహములు.

ఒక్కొక్క సమయమున రెండుమూడు గ్రహముల యొక్క మిశ్రమ కారకత్వములును మానవునియం దగపడుట కలదు. రెండో మూడు గ్రహము లొకేవిధమున బలవంతులైనపుడిట్లు సంభవించును. నేనిప్పుడు యేగ్రహప్రకోపమువలన నేలక్షణము లెక్కువ మానవుని యెడల జూడనగునో వివరింపబోవుచున్నాను కాబట్టి బట్టికూడ జాతకచక్రమం దేగ్రహము బలమైనట్టిదో పోల్పనగును. రెండుమూడు లారైనపుడు మూడురెంట్లును యాజ్ఞేగదా ?

తోలుదొల్త గ్రహములనుగూర్చి ముఖ్యముగా గమనించి జ్ఞప్తియందుంచుకొనక తీరని యంశముల వ్రాయుదును. ప్రస్తుతమున నవియంతగా నక్కరలేనివే యైనను, మధ్యమధ్య బోనుబోను వాని యవసరము రాకతప్పదు. సామాన్యముగ నట్టి విషయములు చాల వఱకు జాలమందెఱింగినవియును, "జ్యౌతిషశాస్త్రము"ను పేరుబెట్టిన నెట్టిగ్రంథమునందైన గానవచ్చునవియును. ఐనను వృద్ధానుచారంబుగ నాకును విధ్యుక్తమై యున్నదిగాన వ్రాయుచున్నాను.

సౌమ్యగ్రహములు :—గురు, బుధ, శుక్ర, పూర్ణచంద్రులు (శుక్లపక్షపు ఏకాదశి మొదలు కృష్ణపక్షపు పంచమివఱకు పూర్ణచంద్రుడు).

క్రూరగ్రహములు :—శని, కుజ, రవి, రాహు, కేతు క్షీణచంద్రులు (కృష్ణపక్షపు ఏకాదశి మొదలు శుక్లపక్షపుపంచమివఱకును క్షీణ చంద్రుడు.)

గ్రహాలింగములు :—రవి, కుజ, గురులు—పురుషగ్రహములు. చంద్ర, శుక్ర, రాహువులు—స్త్రీ గ్రహములు. శని, బుధ, కేతువులు—నపుంసకగ్రహములు.

గ్రహాగుణములు :—రవి, చంద్ర, గురులు.—సత్వగుణులు. బుధ, శుక్రులు—రజోగుణులు. కుజ, శని, రాహు, కేతువులు—తమోగుణులు.

గ్రహముల చరస్థిరములు:—చంద్రుడు, కుజుడు, రాహువు, కేతువు—చరగ్రహములు. రవి, శుక్రుడు—స్థిరగ్రహములు. బుధుడు, గురుడు, శని—ఉభయగ్రహములు.

గ్రహధాతువులు :—రవి...ఎముకలు ; చంద్రుడు...నెత్తురు ; కుజుడు...మజ్జ ; బుధుడు...చర్మము ; గురుడు...మెదడు ; శుక్రుడు...రేతస్సు ; శని—నరములు.

గ్రహవర్ణములు :—శుక్ర, చంద్రులు...తెలుపు ; బృహస్పతి...పసుపు ; కుజ, రవులు...ఎఱుపు ; బుధుడు...ఆకుపచ్చన ; శని...నీలము ; రాహు కేతువులు—ధూమ్రవర్ణము.

గ్రహవీక్షణములు :—రవి, చంద్రుడు, బుధుడు, శుక్రుడు తామున్న రాసికి, 7 వ రాసిని యా రాసిలోనున్న గ్రహములను జూతురు.

కుజుడు— 4, 7, 8 రాసులను అందున్న గ్రహమును.

గురుడు—5, 7, 9 ,,

శని— 3, 7, 10 ,,

గ్రహములకు శత్రుత్వమిత్రత్వ సమత్వములు:—రవికిమిత్రులు—చంద్ర, కుజ, గురులు ; శత్రులు—శని, శుక్రులు ; సముడు—బుధుడు.

చంద్రునికి—మిత్రులు :—రవి, బుధులు ; శత్రులు లేరు ; సములు—కుజ, గురు, శుక్ర, శనులు.

కుజునికి:—మిత్రులు, గురు, చంద్ర, రవులు ; శత్రువు—బుధుడు; సములు—శుక్ర, శనులు.

బుధునికి :—మిత్రులు—శుక్ర, రవులు ; శత్రువు—చంద్రుడు ; సములు—కుజ, గురు, శనులు.

గురునికి :—మిత్రులు—రవి, కుజ, చంద్రులు ; శత్రులు—బుధ, శుక్రులు ; సముడు—శని.

శుక్రునికి :—మిత్రులు—శని, బుధులు; శత్రులు—రవి, చంద్రులు ; సములు—కుజ, గురులు.

శనికి:—మిత్రులు—శుక్ర, బుధులు ; శత్రులు—రవి, చంద్ర, కుజులు ; సముడు—గురుడు.

రాహువు—మిత్రులు—శుక్ర, శనులు ; శత్రులు—రవి, చంద్ర, కుజులు; సములు—బుధ, గురులు.

కేతువు :—మిత్రులు—రవి, చంద్ర, కుజులు ; శత్రులు—శని, శుక్రులు ; సములు బుధ, శనులు.

గ్రహములకుచ్చ, నీచ, స్వక్షేత్రములు :—రవికి, మేషముచ్చ, మేషములో 10 వ భాగము. పరమోచ్చ, తుల నీచ, తులలో 10 వ భాగము. పరమనీచ, సింహము స్వక్షేత్రము (సింహమునకు రవి యధిపతియన్న మాట.)

చంద్రునికి :—వృషముచ్చ, వృషభములో 3 వ భాగము, పరమోచ్చ, వృశ్చికము నీచ వృశ్చికములో 3 వ భాగము పరమనీచ, కర్కాటకము, స్వక్షేత్రము.

కుజునికి :—మకరముచ్చ, అందు 28 వ భాగము. పరమోచ్చ, కర్కాటకము నీచ. అందు 28 వ భాగము. పరమనీచ, మేషము, వృశ్చికము స్వక్షేత్రములు.

గురునికి :—కర్కాటకముచ్చ. అందు 5 వ భాగము. పరమోచ్చ, మకరము నీచ. అందు 5 వ భాగము. పరమనీచ. ధనస్సు మీనములు స్వక్షేత్రములు.

శనికి :—తుల ఉచ్చ. అందు 20 వ భాగము. పరమోచ్చ. మేషము నీచ. అందు 20 వ భాగము. పరమనీచ, మకర, కుంభములు స్వక్షేత్రములు.

బుధునికి:—కన్య ఉచ్ఛ. అందు 15 వ భాగము పరమోచ్ఛ. మీనము నీచ. అందు 15 వ భా. పరమనీచ మిథున, కన్యలు స్వక్షేత్రములు.

శుక్రుడు:—మీనము ఉచ్ఛ. అందు 27 వ భాగము పరమోచ్ఛ. కన్యనీచ. కన్యలో 27 వ భాగము పరమనీచ. వృషభము, తుల, స్వక్షేత్రములు.

రాహు కేతువులు—చాయాగ్రహములు. ఈగ్రహముల విషయ మనేకాభిప్రాయములు గలవు. నాయుద్దేశ్యమున వీరలకుచ్ఛ, నీచ, స్వక్షేత్రములతో పనిలేదని. పాశ్చాత్య శాస్త్రజ్ఞు లీగ్రహముల యుపయోగమునే శాస్త్రమందు గమనించుటంతగాలేదు.

గ్రహములకు పంచభూతాధ్యధికారము:—పృథ్వికి—బుధుడు; జలమునకు—చంద్ర, శుక్రులు; అగ్నికి = రవి, కుజులు; ఆకాశమునకు = గురుడు; వాయువునకు—శని;

గ్రహములకారకత్వములు:—రవి—ఆత్మ, పితృ, జ్ఞానము, రాజ్యము. ధైర్యము, ప్రభావము. దుర్వ్యయము. శిరోవ్యాధి

చంద్రుడు:—మనస్సు. స్త్రీ, మాతృ. రజతము. భోజనము. క్షయ. బాహువులు.

కుజుడు:—(భాతృ, యుద్ధము, భూమి ఆరామము, ఋణము, బంగారము. విదేశగమనము. యంత్రము. గణితము.

గురుడు:—ధనము, పుత్రులు. జ్యోతిషము. హృదయము. నిక్షేపము, జ్యేష్ఠభ్రాత, సద్వ్యయము. మంత్రిత్వము. వాచాలత. బుద్ధి. కావ్యము. సింహాసనము.

శని:—దాస్యము. నపుంసకత్వము. హూణవిద్య ఆయువు. బంధనము. దుఃఖము. విక్రమము.

బుధుడు:—జ్ఞానము. వాణిజ్యము. మాతులుడు. వేదాంతము. విష్ణో పాసన. గణితము, శబ్దశాస్త్రము. వామకర్ణము.

శుక్రుడు:—వివాహము, కళత్రము, క్రయవిక్రయములు, కవిత్వము. సంగీతము. ప్రభుత్వము. మేహము. నేత్రము. గాంభీర్యము.

రాహువు:—మాతామహుడు. రాష్ట్రము. సర్పాణవిద్య, అన్యదేశ గమనము, కర్మ, నీచాశ్రయము. ఆరామము.

కేతువు:—ఐశ్వర్యము. లోభము. స్నేహము. వ్రణము. చపలత్వము. వేదాంతజ్ఞానము. మూఢభక్తి. అన్యభాష.

ఈపైన పేర్కొనబడినట్టి విషయముల నాయాగ్రహములు తమ బలాబల శుభాశుభములంబట్టి మనుజులకు గలిగించుటయో, నశింప జేయుటయో జేయుచుండును. ఉచ్చ, స్వక్షేత్ర మిత్రక్షేత్రముల యం దున్న గ్రహములు బలమైనవి. నీచ, శత్రు క్షేత్రములను బొందిన, శత్రుగ్రహసంబంధమున్న గ్రహములు దుర్బలములైనవి.

తర్వాత ఇకమార్చను. అందుచేత నీ సంబంధతంతువు తెంచుకొని పోతున్నాను. నీవేరీతినైనా సుఖపడడమే నాకు కావలసింది. నీ కెట్టి దుఃఖమూ సోకకుండును గాక అని దైవమును ప్రార్థిస్తాను. నీ విషయమై అవతవకమాటలు నా చెవిని బడకుండేలాగు ప్రవర్తించు.

నీలా——చిత్తం పోయిరండి. ఇంక నా కంట పడకపోవడం నిజమేనా ?

శంక——నిస్సందేహంగా. ధనస్సునుండి బాణం లాగు నానోటినుండి మాటవెడలింది, ఇక దానికి తిరుగులేదు. ఆప్రశ్న ఎందుకు వేశావు?

నీలా——ఏమీలేదు. ఆ మాట తెలుస్తే సాయంత్రం ఇంట్లో ఉండడమో మానడమో స్థిరపర్చుకోడానికి. మీరు వచ్చేసరికి నే నింట్లో లేకపోతే ఏలాగు ?

శంక——అసలు నేను రానంటూంటే ఎన్నిసార్లడుగుతావు ?

నీలా——నేడు మా యింట చిన్నఉత్సవం చెయ్యాలనుంది, మీరు లేని వెల్తి కనబడుతుం దని మనవి చేసుకొంటున్నాను.

శంక——అదో గొప్పలోటు కాదులే, నన్ను మర్చిపో—ఇవే కడచూపులు మనకు—(మెల్లగా పోవును)

నీలా——ఇతడు నన్ను మనసార ప్రేమించిన మాటసత్యం. ఆ ఫోటో వల్ల చాలా మనోమనికితం సంభవించింది. ఇంటికి పోయి దాని సంగతి విచారించుకోవాలి. ఇతని మనస్సులో మొదట నా పట్ల ఉద్భవించిన ప్రేమ అవిచ్ఛిన్నంగా ఇప్పటికీ నిల్చిఉంది ; ఎంతతరచి చూసినా లేశమైనా చలించలేదు ; ఇతని నావరించియున్న అపోహామేఘపటలం తొలగించగానే యది యథాపూర్వం ప్రకాశిస్తుంది. తద్విషయికప్రయత్నానకి నే నవశ్యం పూనుకొంటాను.

(వెళ్లగా తెర)

అ పో హ వే శ ము

నా ల్గో అం క ము

(మొదటి రగం—శంకరరావిల్లు)

శంక—మనస్సెంత అందోళనం చెందినా ధీరుణ్ణి కాబట్టి దాన్ని ఉపశమించగల్గాను; మరొకడై తే మాటదక్కుతుందా! ప్రాణం తీసే నీలక్రీగంటి చూపుల్లో జారిపడకుండా కడునేర్పుతో గట్టెక్కాను, ఎంతమహానుభావుడైనా పప్పులో కాలు వేసి ఉండును...ఇప్పుడా ప్రశంశకట్టిపెడ్తాను. గతానికి నా వంటివాడు వగవకూడదు. అది నా యెడ ద్రోహం తలబెట్టకుంటే నా సౌఖ్యాని కంతముండక పోవును...దాని యందము అనన్యసామాన్యం...ఆ విషయ మిప్పుడెందుకు?...సౌందర్యం వట్టి పైమెరుగు...ఇక సద్గుణాలు—దాని సంబంధం వదలుకొన్నప్పుడు దాని మంచిచెడ్డలతో నాకేం పని?...ఎంత మోసంచేశింది! మరచిపోదామనుకొన్నా మరపు రాకుంది. భళిరే!...దాన్ని నేను వదలుకొందామన్నా అది నన్ను వదలకుంది (హనుమయ్య వచ్చును)

హను—బాబూ!...బాబూ!

శంక—(వినిపించుకోక) అదీ నేనూ బతికుండగా ఈ ఆరాటం తప్పేటట్టులేదు. ఇందుచేతనే వేశ్యాసంపర్కం వద్దన్నారు పెద్దలు. జీడిమచ్చలాగది వదలదు.

హను—ఏదో గొప్పాలోసనలో ఉన్నారు. (పైకి) బాబుగారూ!

శంక—(స్వ) మనస్సు దిట్టపర్చుకొని తెగతెంపుచేసుకో కుంటే మాట దక్కదు. (పైకి) ఎవరు? హనుమా!

హను—మీా కుత్తరం వొచ్చిందండి.

శంక—ఇలాగది చేస్తుందని కలలోనైనా ఎంచలేదు !...(పైకి) ఏమన్నావు ?

హను—మీా పేర ఉత్తరం వొచ్చిందండి.

శంక—ఇప్పుడుకాదు, ఇంకెప్పుడైనా తీసుకో రా, (స్వ) దాని కర్మఫలమదే అనుభవిస్తుంది, నాకు బెంగెందుకు ? నిరాశచేసుకొన్నాను.

హను—పోస్టుత్తరం కాదండి, ఎవరో మనిషి తెచ్చాడు, కాస్తచూడండి. మీాకు కావలసినవాళ్లు రాశారట.

శంక—ఓహో ! నీలవద్దనుండి కాబోలు ! నేను చూడను, దాన్నితీసుకొ పో—దానితో నాకు పనిలేదు, దానిమాట నా ముందెత్తకు—ఆ కాగితం ముక్కలకింద చించి అగ్గిలోపడే. పో పో ! నేను చూడను.

హను—(స్వ) అయ్యగారి మతం మారింది. ఆ బోగం దయ్యగారికేదో శాస్తిచేశింది, అందుకే కామోసు ఈయన కావేశమెత్తింది (పైకి) నిజంగానే చూడరా ? పోనా ?

శంక—ఆ జాబుసంగతి నా ముందెత్తకు. దానితోనూ దానిజాబులతోనూ నా కెట్టి సంబంధమూ లేదు.

హను—ఏదో ఆ యమ్మ...

శంక—ఆ యమ్మలేదు, అశిరమ్మలేదు—దాని పేరెత్తకు. (స్వ) పోనీ, దాని నెందుకు నిందించాలి నేను ? దాన్నిచూడక దానితో మాటాడక, దాని ఉత్తరం చదవకపోతే సరి. అప్పుడేం చేస్తుంది నన్ను ? (పైకి) హనుమా, నే నూరికి వెళ్లవాలి, అందుకు తగిన ఏర్పాటు చెయ్యమని గుమస్తాతో చెప్పు. పెద్దగుఱ్ఱం కట్టి బండితీసుకో రా ! పో.

హాను—ఇప్పుడే వెళ్తారా ? పొద్దుపైతే ఎదురెండ ఉండదు. చల్లబడ్డ తర్వాతైతే అంతకంటే నయం ; చూశారా ?

శంక—కాదు. ఇప్పుడే పోవాలి. బండికట్టించిరా !

హాను—రాత్రి వెన్నెల్లో ప్రయాణం చేసేటప్పుడు మీ మనస్సు మారితే మధ్యత్రోవలో మర్లవలసి వస్తుందేమో ? ఆలోచించండి.

శంక—నా మనస్సు మర్లడం అసంభవం—భోగందానికే ఇంత అతిశయముంటే సంసార్లకూ అందులో సామంతులకీ ఎంతుండాలి ! తీసుకోరా బండి, నామనస్సు దిట్టతనం కొంత రుచి చూపాలి దానికి.

హాను—అయ్యా ! ఈమాత్రానికి మీకు ప్రయాణప్రయాసెందుకు ? మీకు నిజంగా కోపం వొచ్చిందని తెలుస్తే మీకాళ్లకి మొక్కడానికదే వస్తుంది. దానికి మీపై నెంతగురి, ఎంతవిశ్వాసం, ఎంత భయం !...

శంక—అలాగువస్తే ఇలాగు ఫడీమని తంతాను...ఆగోలంతా నీకెందుకు ? చెప్పినపని చప్పున చెయ్యి—పో !

హాను—మీరు వేగం తెమలాలికాని నాదేమాలస్యం ? ఎన్నాళ్లకి సరిపోయేబట్టలు వగైరా కట్టుమన్నారు ?

శంక—ముందు నెల్లాళ్లకి సరిపడ్డట్టు పట్టుకో, తర్వాత చూద్దాం.

హాను—నెల్లాళ్లే ! అంతకాలముండాలీ ?

శంక—ఉండాలి—నీకు కష్టంగా ఉందా ? అలాగు నేను నిశ్చయించుకొన్నాను. దీనికి తిరుగులేదు. (స్వ) దాని పొగరిలాగడచి వేస్తాను. నెలరోజులు నాకంట పడకుంటే దాన్ని పూర్తిగా మర్చిపోతాను. ఇక్కడుంటే అదేమో కాని నామనస్సు నెన్నివిధాల కట్టిపెట్టినా చిరపరిచిత వ్యసనబలంచేత దానివైపే పరుగెత్తుతూంది...ఈమనో శైథిల్యం కూడదు. దానిపేరు తల్చుకొంటే ఒళ్లు భగ్గున మండు

తుంది. (పైకి) హనుమా! ఇంకా పోలేదేమిరా నీవు?...ఉత్తరం కాల్చివేయలేదూ? ఇలాతె నేనే దానిపని పట్టాను. నీకెందుకా కష్టం?

హను—ఇమ్మంటారని నే నెరుగుదున—ఇదిగో! చదివి చూడండి ఏమంటుందో—తర్వాత కాల్చివేయవచ్చును. (ఇచ్చును) నేను పోయి బండి తేనా?

శంక—నీకు బుద్ధిలేదూ? ఎన్నిమార్లు చెప్పమన్నావు? తీసుకోరా, పో.

హను—అలాగేగాని ఉత్తరం మాత్రం చదవకుండా కాల్చకండి—అదే మంటుందో కాస్త వినండి. (పోవును)

శంక—ఔను. హనుమడిమాట నిజమే. ఆడదిబొంకితే గోడపెట్టినట్లుం దంటారు. పోటోవిషయమై అదేం కల్పన చేస్తూందో చూస్తాను. వంచన దాని కులధర్మం; చేసినతప్పు ఒప్పుకొంటుందో, మసిబూసి మారేడుచేసిందో చూడాలి. అంతమాత్రాన తిరిగేది కాదు నామనస్సు. (ఉత్తరం చదువును) "మత్ప్రియవల్లభుల చరణారవిం దములకు నీలాసుందరి అనేకవందనములు సమర్పించి విన్నవించు కొన్న దేమన—కొలదికాలముక్రిందట తమ దర్శనభాగ్యము నాకబ్బి నపుడు నేను తమతో నొసర్చిన వినోదప్రసంగమున కిప్పుడు పశ్చా త్తప్తురాల నగుచున్నాను. అది మొదలుకొని నామనస్సు విచార వహ్నిచే దహించుకొని పోవుచున్నది. కావున నీపేదదాసిపై కటా క్షించి యపరాధమును మన్నించి ఒక్కసారి దర్శనమీయ ప్రార్థిం చుచున్నది. పిమ్మట ముఖాముఖిని మీకు కల్గిన యనుమానము బాపద్రోయగలనని నానమ్మకము. మూఢదాసి ఇంతకు మిక్కిలి యేమి వ్రాయగలదు. దయచేసి నామనవి నాలకింపుడు. ఇదే విన్న పము...నీలాసుందరి" "అనుమానం పారద్రోలు"తుందట—వట్టి

అనుమానమైతే కదా ? అది దృఢవిశ్వాసంగా మారిందే! కల్ల బొల్లిమాటలవల్ల ఏంప్రయోజనం ? దాని మధురభాషణం నామనస్సుకు విషమైందిగా!...“వినోదప్రసంగ”మట! అందితే జుట్టు, అందకుంటే కాళ్లు అన్నట్టుంది. “మనస్సు విచారంచేత దహించబడుతున్న”దట! ఎంతసుకుమారి! “అపరాధం మన్నించవలె” నట—కానీ, అపరాధమని ఒప్పుకొన్నది! మన్నించతగిన అపరాధమైతే కదా! “మూఢదాసి”—మూఢురాలు కాకపోతే ఉత్తరం వ్రాస్తుందా? “దర్శనమివ్వవలె”నట—ఇక రానని చెప్పాను, మాట తప్పానని వేళాకోళం చెయ్యడానికి కాబోలు. “ప్రియవల్లభులకు” గౌరవార్థం వ్రాసిందేమో కాని బహువచనమే యుక్తం దాని విషయంలో—ప్రియవల్లభులెందరో దానికి—నాఎరికని ఇద్దరున్నారు స్పష్టమైందికదా ? ఇంకెందరో నాకేం తెలుసును? ఎంతటక్కరి! ఏమి కృతఘ్నత! విశ్వాతఘాతకి! (ఉత్తరం చించి) త్వరలోనే తెలివి తెచ్చుకొన్నాను, అదృష్టవంతుణ్ణే—సీతాపతి ఆనాడే చెప్పాడు “వేశ్యాసంగం వ్యసనంసుమా, మాను; అందువల్ల చాలా నష్టం కలుగుతుంద”ని. అప్పుడు నాకు మైకం కప్పడంచేత ఆమాట రుచించలేదు. “వినాశకాలే విపరీతబుద్ధిః” “బుద్ధిః కర్మానుసారిణీ” అంటారు ఇదంతా స్వయంకృతాపరాధమే. హితునిమాట పెడచెవిని పెట్టాను, అందుకు తగినశాస్తి అయింది. ఇక నాస్మరంతియే విడిచిపెట్టాను.

(సీతాపతి వచ్చును)

శంక—సీతాపతీ! నీమాటే తల్చుకొన్నాను, ఇంతలోనే వచ్చావు, నీకు నూరేళ్లాయుష్షు.

సీతా—ఏమి సమాచారం? వింతలేమైనా ఉన్నాయా ?

శంక—ఒకటే వింత. నేను గ్రామాంతరం పో నిశ్చయించాను, నెల దినాలదాకా రాను పీడ వదలుతుంది.

సీతా—ఇదెప్పుడు తలపెట్టా ? ఎప్పుడు ప్రయాణం ?

శంక—ఇప్పుడే బయలుదేరడానికి సరంజాం చేస్తున్నాను.

సీతా—ఒక్కడవేనా లేక వెంట తీసుకుపోతావా ?

శంక—ఇంకా రాత్రిబేరంలోనే ఉన్నావూ ? పెళ్లికివెళ్తూ పిల్లిని చంక బెట్టుకోమంటున్నావు—దాని ఊసెత్తకు. దాన్ని నేను తీసుకోపోవడం కూడానా ?

సీతా—శంకరం! నీకు కోపంవస్తే రానీ కాని నీవు బహుఅన్యాయంగా ప్రవర్తిస్తున్నావు దానియెడల—నేను దానింటికి వెళ్లాను, అంతా విన్నాను. దానివద్దనుండి నీకు జాబు వచ్చిందా ?

శంక—నీవు దగ్గిరుండి రాయించావా ఏమిటి? ఉత్తరం జాలలాగే ఉంది. నేను దానికి తగిన సత్కారమే చేశానులే—అదిగో ఉత్తరం ఆమూల.

సీతా—నీవు సర్పభ్రాంతిచేత రజ్జువును మోత్తున్నావు...ఈవిషయం లో దానినేరం లేదని నేను కచ్చితంగా చెప్పగలను.

శంక—మోసకత్తె! తుందుడుకు! దానిపక్షం వహించడం నీకు భావ్యమా ? ఆడదని కాబోలు ఈజాలి !—నిన్నేమనవాలి ? మొదటినుండీ దానికి ప్రతికూలంగా ఉండి ఇప్పుడు నాకెదురు తిరుగుతున్నావా ?

సీత—నిజమాడితే నిష్ఠూరం తప్పదు...ఈప్రమేయంలో పొరపాటు నీదే. దాన్ని నిందించవలసిన పనిలేదు.

శంక—ఈమాట నిజమని రుజువుచేస్తివా, నేను దానింటికివెళ్లి క్షమార్పణ వేడుకొంటాను. దానినైజం నీవెరుగవు—గొప్ప వేషధారి, బలేటక్కరి ! అదలాగుంచు, నీవిప్పుడేం చెప్పదలచుకొన్నావు ?

సీతా—నేను చెప్పడమెందుకు ? దానింటికిపోదాం, అదేనీకు తగిన సమాధాన మిస్తుంది.

శంక—దానింటికి రమ్మంటావా ? వేళాకోళం కాదుగదా ? దాని వద్దకునన్ను పొమ్మని నీవు నిరోధిస్తున్నావు. నీకిది తగదుసుమా. నీవు వెళ్ళివచ్చావుగా ఇంట్లోనే ఉందా ?

సీతా—ఎక్కడికిపోతుంది—ఆనదిన్న పసరంలాగుంది — బుద్ధికుదరు లేదు.

శంక—పోనీ కాని—దానికి మనస్తాపముందా ? లేక ఎప్పటిలాగు సరసులతో కులుకుతూందా ?

సీతా—నామాట నమ్ముతావో, నమ్మవో, దాని సౌజన్యత ఇతరుల యందుండదని నాదృఢ విశ్వాసం.

శంక—సానిదానికి సౌజన్యత జీలుగకు చేవఉంటాయంటే ఎవరు నమ్మువారు ?

సీతా—సానిదేకాని, ఈవిషయంలో మాత్రం సంసార్లుకూడా దానికి సాటిరారు. ఒక్కటి కనిపెట్టావా ? నీవుదాన్ని ఎన్నోమాటలాడి నిందించావుకదా, దాన్నోట పరుషమైనమాట ఒక్కటి వెలువడిందా ? పైపెచ్చునీవు దాన్ని తూలనాడినకొద్దీ అదినిన్ను కొనియాడుతూంది.

శంక—తప్పు తనదైనప్పుడు తనుకోళ్లు కూడానా ?

సీతా—నిలువునా అపోహ విషలిప్తుడవైనందువల్ల నీవేమైనా అంటావు.

శంక—నిన్నది వలలో పడేశింది, నీవు దాని మాటాడక నాపక్షం చేర్తావా ?

చక్కగా తెలుస్తుంది. ఏమంటే సృష్టియందలి సౌందర్యం మాధుర్యమున్నూ అతడు మనలాగే అనుభవిస్తాడు. అందువల్లనే అతనివర్ణన మన కత్యంతసంతోషదాయకము. (Mathew Arnold) అన్నట్లు— "వస్తుఘటనల-వర్ణనవల్ల అద్భుతం, సంపూర్ణం, నూతనం, గభీరమైన భావానుభూతి ఉద్రేకించడమందే కవితామహిమ కనబడుతుంది. అట్టి భావన వాస్తవికమో భ్రాంతో, అదెంతవరకూ సత్యమో, ఎంత అసత్యమో మన మాలోచించం, కవితామహత్వం వల్ల మనలో ఆనందం మాత్రం ఉద్రేకిస్తుంది ; అట్టి ఆనందం వైజ్ఞానికవర్ణన వల్ల కలుగనే కలుగదు."

ఈ విషయం దృష్టాంతపర్చడానికి కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం. వైజ్ఞానికుడు వసంతఋతువును వర్ణిస్తే ఆ ఋతువులో ఏయే చెట్లు చిగురుస్తవో, ఏవిపూచి కాయలుకాచి పండుతవో, వాతావరణస్థితి ఎలాగుందో, ఏయే ప్రదేశాలలో వాయుభారం ఎంతఉందో నిరూపిస్తాడు, చూడండి.

1. మలయసమీరణాభిహతి మ్రాకుల నాకులుడుల్లిడుల్లి క్రొ
మ్మొలకలు సాగిసాగి విరిమోసుల కెందలిరొత్తి యొత్తి కు
ట్మలములు క్రమ్మిక్రమ్మి కుసుమంబులు వాసనకెక్కి యెక్కి గు
త్తులుగొని పండిపండి వినుతుల్ తగనారములొప్పె నామనిన్.

కుమారసంభవం.

2. మునుసుమనోరాగమున వసంతము సూప
కానసేందిర యశోకంపుగొమ్మ
కొమ్మనగుచు నెయ్యమున క్రొన్ననతేనె
మెలగెడు సరసాళిమీద జల్లె

నాసరసాళి సోయగపుబాటలతోడ
జని మాధవి ప్రవాళశాటి దుడిచె
నామాధవి పరాగమక్షిరాగము మించ
బఱతెంచు కలకంఠిపై విదిర్చె.
నిట్లు లతికలు హితకోటినెనసి యఘ్రుషు
మదనదేవోత్సవక్రీడబొదలు ననిన
వరులు తరుణులు విరులయోవరుల వరలు
సిరుల వలరాచజాతరల్సేయుటరుదె?

వసుచరిత్ర

మొదటి పద్యములో వసంతఋతువునందు చెట్లలో గలిగే మార్పులు సక్రమంగా వివరించబడినవి, ఇది వైజ్ఞానికుని వర్ణనరీతి; రెండో పద్యమందుకూడా కొన్ని చెట్లు పేర్కొనబడ్డవి, కాని వాటితీరు మానవస్త్రీ వ్యాపారమైన మన్మథోత్సవమువలె ఉన్నట్టు కవి వర్ణించడంచేత ఆకల్పన చదివినవాళ్లకీ విన్నవాళ్లకీ ఆనందం చేకూరుస్తుంది; మొదటిపద్యంలో ఛందోనియమాలున్నవే కాని కవిత లేదు. రెండో దానిలో కవితాకళ ఇంపుకొల్పుతూన్నది. ఇంతకన్న రుచ్యమైన ఆకవి పద్యమే పరిశీలింతాము—

3. కరఘాతంబుల కోర్వలేక హిమసంఘాతంబు శీతక్షమా
ధరదుర్గంబు భజింపగా నలజగత్కంపప్రదాస్తోకశీ
కరదోషాయతిశాలి జుట్టుకొని లగ్గల్వట్టి ధట్టింతునం
చరవిందాప్తుడుదీచికేగె ప్రబలుండై మాని దాక్షిణ్యముక్.

వసుచరిత్ర

ఈపద్యమందు ముఖ్యభావాలు మూడు. శిశిరఋతువు పోయి వసంతఋతువు ప్రారంభించింది, చలిపోయి ఎండ వేడెక్కుతూన్నది,

దక్షిణాయనం పోయి ఉత్తరాయనం ప్రవేశించింది. ప్రకృతియందలి ఈమూడు ఘటనలను మానవవ్యాపారమైన వైరనిర్యాతనంతో కడు సమంజసంగాను మనోహరంగాను కవి మేళవించినందున మనకు ఆనందోద్రేకం కలిగి తీరుతుంది.

ఇట్లే వర్షవర్ణనకు సంబంధించిన ఈక్రింది పద్యాలు చూడండి—

1. ఘుమఘుమారావసంకుల ఘోరజీమూత
        పటల సంఛన్నాభ్రభాగమగుచు
చండదిగ్వేదండతుండనిభాఖండ
        వారిధారా పూర్ణవసుధమగుచు
విద్యోతమానోగ్రఖద్యోతకిరణజి
        ద్విద్యుద్ద్యుతిచ్ఛటావిభవమగుచు
చటులఝంఝానిలోత్కట సముద్ధూత నా
        నావిధజంతుసంతానమగుచు
సడర జడిగురియ నినుండు నస్తమింప
భూరినీరంధ్ర నిబిడాంధకారమేచి
సూచికాభేద్యమై వస్తుగోచరంబు
కాని యట్లుండె మనమునవ్వాన దడిసి.

భాగవతం

ఇందు వర్షము కురిసేటప్పుడు ఉండే పరిస్థితులు చెప్పబడినవి.

2. స్థిరమైత్రిందనవారిలోకలయికగ్ క్షీరంబులుండం బర
స్వరభేదంబొనరించునంచు కలహంసశ్రేణులం జండ భీ
కరఘోషంబున ధిక్కరించి కడు కిన్కంబోలె వర్షోపలో
త్కరపాతంబున బిట్టుపారనడచు న్కాలాభ్రసందర్భముల్.

రామాభ్యుదయం

ఇందు మేఘములకూ హంసలకూ కలహం కల్పించి సృష్టికి మానవవ్యాపారమైన కలహసంబంధం కవి కల్పించాడు.

3. మెఱుగు తత్తిత్రాడు పెనకువమించు మొగులు
చాలు కవ్వపుమల మరుచ్ఛయముచేత
భ్రమణమొందించి నూత్నమా నమృతమూర
విను కడలి గల్లజేసె ప్రావృణ్ముురారి.

రామాభ్యుదయం

ఇందు పంచభూతములకు మానవవ్యాపారం కల్పించాడు, అందుచేత మనకు సృష్టితో సానుభూతి కలిగి తత్కర్తయైన పరమేశ్వరునియందనురాగం భక్తి కల్గుతవి. కవితాకళకు ఉత్తమాదర్శమిదే.

సూర్యచంద్రుల ఉదయాస్తమయాలు సృష్టిలో వన్నెకెక్కిన ఘటనలు కావున కవుల వర్ణనకు ముఖ్యపాత్రములైనవి. గ్రంథవిస్తరభీతిచేత చెరి ఒక దృష్టాంతమిచ్చి విరమిస్తాము.

1. కాలకళాదుడింతయును కాంచనరేణువు ప్రత్యగాశనా
గాలెడుక్రోవి గూర్చి కరగంగ ప్రవర్ధనమొందు జాళువా
మేలిమిపూదెనా బొలుపుమీఱె నినుండుదిగాక యూర్పుగీ
లాలనిమజ్జితంబయినలాగున గ్రుంకెను పశ్చిమాంబుధిన్.

కళాపూర్ణోదయము.

2. ఉదయగ్రావము పానవట్ట మభిషేకోదప్రవాహంబు వా
ర్ధిధరధ్వాంతము ధూపధూమము జ్వలద్దీపప్రభారాజికా
ముదితారానివహంబు లర్పితసుమంబుల్ గా తమోదూర సౌ
ఖ్యదమై శీతగభస్తిబింబ శివలింగం బొప్పె ప్రాచీదిశన్.

కాళహస్తి మహాత్మ్యము.

సారాంశం—సృష్టిని మూడుభాగములుగా విభజించవచ్చును, ఈ మూడింటియందు ఘటనలుండును:—1. పంచభూతములు, 2. మానవేతరజీవములు, 3. మానవులు, సూర్యచంద్రాదులు అగ్ని, వాయువు మేఘాలు మొదటితరగతికిన్నీ, వృక్షములు, పతంగములు, చతుష్పాదులు రెండోదానికిన్నీ మానవులు మూడవదానికిన్నీ చెందుతారు. ఈ మూడుభాగాలకీ సామంజస్యం, పరస్పరసంబంధం ఉన్నది. మానవజాతికి సంబంధించిన ఘటనలందు మానవులకు ఎక్కువప్రీతి ఉండడం సహజం; కవి తన రచనయందు మానవవ్యాపారాలను తగినరీతిని గుప్పినట్టయితే అది మానవహృదయాన్ని ఆకర్షించి ఆనందం కలిగిస్తుంది. వైజ్ఞానికు రచనయందు సత్యనిరూపణమే ముఖ్యాదర్శం కాని హృదయానురంజనం కానేకాదు. అందుచేతనే కావ్యానికి శాస్త్రగ్రంథానికీ విపర్యయం సిద్ధిస్తుంది.

కవికల్పన యందలి సత్యత—కవికల్పనయందు సత్యముండదనడం ఉచితంకాదు. సాధారణంగా మనం సత్యమని భావించే ప్రక్రియ కవితయందు కనిపించదు, అది వైజ్ఞానిక కల్పనలో ఉంటుంది. మన భావాలను వ్యక్తీకరించడంలోను ఆ భావాలధనరు మనకు తగిలినవిధం కళ్లకికట్టినట్లు చేయడంలోను, అందువల్ల మనకు కలిగిన సుఖదుఃఖాలూ ఆశానిరాశలూ, ఆశ్చర్యచమత్కారాలూ, శ్రద్ధాభక్తులూ మొదలైనవాటిని వివరించడములోనూ నిష్కటభావం ఉండడమే కవితయందలి సత్యత: వస్తువులయొక్క కాని ఘటనలయొక్క కాని రూపాన్ని వెలిబుచ్చడంలో కవి ఉన్నదున్నట్టు చూపనక్కరలేదు; వాటిసౌందర్యం, రహస్యం, కమనీయత మొదలైన లక్షణాలు మనయందెట్టిభావోద్రేకం కలిగిస్తాయో దాన్నిస్పష్టంగా ప్రకటించవలెను. ఇదే; మానవజీవితానికి ప్రాకృతికజీవితానికి కవియొనర్చిన కల్పనామనోవేగరూప

మైన వ్యాఖ్య. పైని ఉదాహరించిన వస్తుగుణత్రయం మాత్రమే కవికి సంబంధించడం చేత అతనికి తోచినట్లు అతడు రచనచేయవచ్చును; అందుచేతనే కవి నిరంకుశుడంటారు. ఘటనలయొక్క కాని వస్తువుల యొక్క కాని నిజస్థితి అతనికి ప్రతిబంధకం కానేరదు. ఏ రచనచేసినా అందు కవి తన కల్పనామనోభావాలతో మేళవించి తీరుతాడు. అలా గని వస్తుఘటనల నిగూఢతత్వం మనకు తెలుపడంలో కాని వాటికీ మనకూ కల (పరస్పర) సంబంధం చూపడంలో కాని మనలను వంచించి గోతిలో తోయకూడదు, వికృతరచన చేయరాదు. ఈ రెండు చేష్టలూ అసహ్యములే. కవియొక్క లోకజ్ఞానం అనుభవమున్నూ నిర్వ్యాజములు, స్పష్టములు స్థిరములై ఉండవలెను; అతడొసర్చిన రచనలోని సిద్ధాంతములు నిష్కపటములు యథార్థములుగా ఉండవలెను. ఈ నియమాలు లేకుంటే కవితయందు మహత్తుండదు. ప్రకృతివిరుద్ధమైన కవిత నెవ్వరూ హర్షించరు. కవిసమయాలని కొన్నికల్పనలు పురాతనకాలం నుండి కావ్యాలలో ఉపయోగపడుతూన్నవి. చకోరాలు అగ్నిమింగుతవట, చంద్రకాంతశిలలు కరుగుతవట, ఆకాశమందు గంగ ప్రవహిస్తూందట, నదిలో పద్మాలు పెరుగుతవట—ఇవన్నీ ప్రకృతివిరుద్ధఘటనలు కావున కొందరు విజ్ఞులు వీటిని అసలే ఉపయోగించకూడదని హెచ్చరిస్తారు. కవికల్పనలు ప్రకృతి ప్రతికూలములు కావడమసమంజసం; అవి కేవల ప్రకృత్యనుకూలము లైనంత మాత్రాన చాలదు, అవిమనోమోహకాలుకూడా కావాలి. ఈరెండులక్షణాలున్న గద్యపద్యాల్నే కవిత అనవచ్చును. ఉత్తమ (రసవంతమైన) కవిత అని మాకుతోచిన కొన్ని పద్యాలిట పొందుపరచి వాటిలోని రామణీయకతత్త్వంగా వివరిస్తాము.

1. సుడిఁగొని రాముపాదములు సోఁకినధూళి వహించిరాయి యే
ర్పడ నొకకాంతయయ్యెనట పన్నుగనీతని పాదరేణువి
య్యెడవడి నోడసోఁక నిదియెట్లగునో యని సంశయాత్ముఁడై
కడిగెగుహుండు రాముపదకంజయుగంబు రయంబుపెంపునన్.

రామాయణం.

సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లేటప్పుడు నది దాటవలసివచ్చింది ; పడవ నడిపేవాడు (గుహుడు) శ్రీరామునికి మిత్రుడు. వారు నదీతటానికివచ్చేసరికి అర్ఘ్యపాద్యాలిచ్చి ఏరుదాటించడం గుహునివిధి కావున అతడా ప్రకారం చేసెను. ఈ విషయమును మొల్ల ఒక రసవంతమైన కల్పనచేసింది. గుహునకు శ్రీరాముని పాదాలు కడుగుటకు చిత్రమైన హేతువుకల్పించింది. లోగడ శ్రీరాముని పాదధూళి రాతిని నాతిగా (అహల్యాశాపవిమోచనం) చేసింది సుప్రసిద్ధమే. ఆ పాదధూళి తన ఓడను సోకితే అదేమాతుందో అనే బెంగతో దూరప్రయాణం చేసి వచ్చినరాముని పాదధూళి త్వరగాపోయేటట్టు నీళ్లతో కడిగినాడన్నది. ఈ కల్పన కమనీయమవుటచేత చదువరులు వినేవాళ్లు కూడా సంతసిస్తారు, కవిత రసవంతమనిపించు కొంటుంది.

2. అల్లనవిచ్చుచో దళదళాంతరజాలగ భానుహస్తముల్
మెల్లనొడళ్లు సోఁకనెకిమీఁదను బోలెడు సాంద్రతోడరా
గిల్లుచు మేలుకాంచి వలపించుకమై కలపంబుదెల్పును
త్ఫుల్లసరోజగర్భమృదుమోహన శయ్యలవీడు తుమ్మెదల్.

వేణీసంహారం.

ఈపద్యములో సూర్యోదయంకాగానే పద్మాలనుండి బైటకు తుమ్మెదలు పోతున్నవని చెప్పబడినది. పగలంతా తామరపూదేనె త్రాగిత్రాగి తుమ్మెదలు సాయంత్రమయ్యేసరికి పద్మాలు మూసికొని

పోగా ఆడతుమ్మెదలతో సహా మత్తెక్కి బద్ధకంచేత వాటిలోపల రాత్రి అంతా నిద్రించినవి. తుమ్మెదలను రాజదంపతులతో కవి పోల్చి నాడు. పువ్వులో నున్నప్పుడు పుష్పాడి ఒంటినంటి తీరుతుంది, దీనిని గంధపుపూతతో పోల్చినాడు. (రెండూ సువాసనకలవి, పచ్చనిరంగు కలవి) భ్రమరదంపతులు పద్మగర్భంలో తనివీర రేయెల్ల మృదుమో హన శయ్యలందువలెనే హాయిగా నిద్రించి ఉండగా సూర్యోదయ మైంది, వేడికిరణాలు ప్రసరించడంచేత తామరపువ్వులు విడ్డాయి; రేకులసందుల (కిటికీల) గుండా సూర్యకిరణాలు తుమ్మెదలపై బడగా ఆవేడిచేత మెలకువవచ్చి తలుపులు తెరచి ఉండడంవల్ల అవి బైట కెగిరిపోయినవని కల్పనచేసినాడు కవి. రచన ప్రకృత్యనుగుణమవడం చేతనూ రాజభోగవివరణము కలదాటచేతనూ చిత్తాకర్షముగా ఉంది.

3\. ఎలదేటుల్తమవాలుకన్గవలపై సిందీవరభ్రాంతిచే
మెలగం జేరల కప్పుకోనలవిగామిం జీదరంజెంది యి
చ్చలకాంక్షించిరి నిర్నిమేషజలజాస్యల్మానుషత్వంబు ల
య్యళిభీతిన్ముకుళీకృతాక్షియగు సత్యాకాంత నీక్షించుచున్.

పారిజాతాపహరణం

శ్రీకృష్ణుడు దేవతలను జయించి పారిజాతవృక్షాన్ని ద్వారకకి తీసుకొని పోయేటప్పుడు సత్యభామాసహితుడైన ఆతనిని వీడ్కోల్ప డానికి దేవతాస్త్రీలు వచ్చినారు. వాళ్లందరూ సౌందర్యవతులవుటచేత వారికళ్లు సోగలై, పెద్దలై, నల్లకలువలనపోలి ఉండడంచేత అదివరకు పారిజాతకుసుమములపై వాలినతుమ్మెదలు స్త్రీల కళ్లమీద వాల బోయినవి. వాటిబాధ తప్పించుకోవలెనని సత్యభామ చప్పున రెప్పలు మూసింది. దేవతాస్త్రీలకు రెప్పపాటులేదని కవుల ప్రసిద్ధకల్పన కాబట్టి వాళ్లు కళ్లను చేతులతో కప్పజూచారు, కాని అవి చేరలకన్న

"దేవా! చంద్రమణీ దేవినిగురించి మీరు విచారింపనక్కఱ లేదు. ఆమె యభీష్టప్రకారము విజయకీర్తినే యామె వివాహమాడఁ గలదు. దేవతలు, మీ యిష్టదేవతలు మీసంకల్పము నెఱవేర్పగలరు. దైవ మనుకూలమైన పక్షమున నరమాత్రుఁడు దానికి విఘ్నము ఘటింపఁగలఁడా? వర్షము నెవఁడాపఁగలఁడు. ఈశ్వరుఁడు తన్ను నమ్మిన వారిపై దయారసము గురియునేని కీచకపిట్టలవంటి నరమాత్రులు దాని నాపఁగలరా! అందుచే భయమువలదు. భగవంతుఁడు సజ్జనులను చెఱుపఁడు. ఒకవేళ కష్టము లేవేని గలిగినను మంచికాలమువచ్చునప్పు డవి సూర్యోదయంబున నదృశ్యములగు మంచుబిందువులువలె నవి పటాపంచలై పోవును."

అనవుడు రాజు "సింగనార్యా! మీరు బ్రాహ్మణోత్తములు. మా శ్రేయోభిలాషులు. మీవాక్కు లమోఘములు. ఇవి యాశీర్వచనములుగాని నట్టియుపదేశములుగావు, నాకు సెలవిండు. అంతఃపురమున కరిగెద"నని పీఠమునుండి లేచి వెళ్ళెను.

సింగనామాత్యుఁడు నరపాలునివీడ్కొని గృహంబునకరిగి భైరవశాస్త్రిని బిలిపించి గ్రహశాంతులు సరిగా జరుగుచున్నవని యాతనివల్ల విని సంతుష్టుఁడై కృష్ణభట్టును బిలిపించి యిట్లనియె:—"వత్సా! నీవు వేములవాడభీముని కడకుఁబోయి యాతని బ్రశాంతునిజేసి రాజున కాతఁడిచ్చినశాపము మరలింపుమని నా పక్షమునను రాజపక్షమునను నీ వాతని వేఁడుకొనవలయును. ఆయుధపాణులైన యిరువురుసేవకులతో నూఱువరాలు వారికి బహుమానమిచ్చుటకుఁ దీసికొని రేపుదయమున బైలుదేరి దాక్షారామ వెళ్ళవలెను. భైరవశాస్త్రిగారే రేపుదయము మంచిదని ముహూర్తముబెట్టిరి. దక్షవాటిక పుణ్యక్షేత్రము.

రాజకార్యసిద్ధియే గాక నీక్షేత్రయాణముం జేసి తీర్థయాత్రాఫలముగూడ దక్కును. నీవు ధన్యుఁడ వయ్యెదవు; రాజమాన్యుఁడ వయ్యెదవు."

"మహాప్రసాదము స్వామీ!" యని కృష్ణభట్టు నూఱువరహా లు దీసుకొని మఱునాఁడు తెల్లవాఱుజామున సేవకసమేతుఁడై బైలు దేఱ నిశ్చయించుకొని యమాత్యుని సెలవుగైకొని గృహమున కరి గెను.

ఏడవ ప్రకరణము

దాక్షారామము తెనుఁగుదేశమునం గలపుణ్యక్షేత్రములలో నొక్కటి ఇది తూర్పుగోదావరిమండలమం దున్నది. దీనికి దక్షవాటి యను పేరుగూడ కలదు. దక్షప్రజాపతి పూర్వ మీ ప్రదేశమున యజ్ఞ ముచేసె ననియు, నా కారణమున దీనికి దక్షవాటి యను నామము కలి గె ననియు స్థలపురాణవేత్తలు చెప్పుదురు. దక్షుఁడు క్రతువుచేసిన యా రామ మిచ్చట నుండుటచేతనే యిది దాక్షారామ మైనది. ఇది గొప్ప పుణ్యక్షేత్రము. దీనికి దక్షిణకాశి యను నామధేయముకూడ గలదు. ఇక్కడి దేవునిపేరు భీమేశ్వరుడు. స్కాందపురాణమందలి భీమఖండ మున నీ దాక్షారామమాహాత్మ్యమే వర్ణింపబడినది. అది శ్రీనాథ మహాకవి తెనిఁగించి రాజమహేంద్రవరము నా కాలమునఁ బాలించు చున్న రెడ్డిరాజులమంత్రియైన బెండపూడి యన్నయామాత్యున కంకి తముచేసెను.

దాక్షారామములోని భీమేశ్వరాలయము మిక్కిలి పురాతన మైనది. దాని నెప్పు డెవ్వరు కట్టించిరో సరిగాఁ దెలియకపోవుటచే మన వారు సాధారణముగా నది దేవతలు కట్టిరని చెప్పుదురు. అద్భుత శిల్పము, నిర్మాణకౌశల్యము గలిగినకట్టడము లన్నియు మనవారు దేవ

తానిర్మితములే యగుచుందురు. ఇక్కడి దేవునకు చళుక్యభీముం డను పేరు గలదు. అందుచే నీ దేవళము తూర్పుచాళుక్యరాజులలోఁ బ్రసిద్ధుండైనభీమరాజు నిర్మించియుండునని చరిత్రకారు లూహింపవచ్చును. ఏ దేవాలయ మేరాజు కట్టించునో యాదేవున కారాజుపేరుపెట్టుట పూర్వకాలమున మనదేశమున నాచార మైయున్నది. అందుచేతనే రాజమహేంద్రవరములో మార్కండేయప్రతిష్ఠితుం డైనయీశ్వరునకు మార్కండేయేశ్వరుం డని పేరుగలదు. ఇట్లే రామునిచేతఁ బ్రతిష్ఠింపఁబడిన యీశ్వరునకు రామేశ్వరుం డనియు, విజయభూపతిచేఁ బ్రతిష్ఠింపఁబడినయీశ్వరునకు విజయేశ్వరుం డనియుఁ, కపిలునిచేఁ బ్రతిష్ఠింపఁబడిన యీశ్వరునకుఁ గపిలేశ్వరుం డనియు నామములు గలిగినవి. ఆ కారణమున భీమేశ్వరప్రతిష్ఠ చాళుక్యభీమరాజు చేసియుండునని యూహించుట సత్యమునకు దూరమై యుండదు.

ఈ యాలయమందు శిల్ప మద్భుతావహమైనది. భీమలింగము చాల పొడుగైనది, ఆలయము రెండంతస్తులుగా నుండును. కొంతలింగము మొదటియంతస్తునను దక్షిణభాగము రెండవయంతస్తునను నుండును. ఆలయముచుట్టు బ్రదక్షిణము చేయుటకు సన్ననిమార్గము గలదు. అది గాఢాంధకారమయము. సర్వకాలములందును నటకు దీర్ఘవాసు లరుదెంచి స్వామిసేవ చేసి పోవుచుందురు. ఈ భీమదేవుని పేరు పెట్టుకొనినవా రనేకు లీ మండలమునఁ గలరు. ఈయాలయమున కెదుట సప్తగోదావరమను పేర నొకసరస్సు గలదు. ఇందు స్నానము చేసి భీమేశ్వరదర్శనము చేసినపక్షమునఁ బంచమహాపాతకములు నశించు నని మనవారినమ్మకము. గోదావరీనదియొక్క యేడుపాయల నీరు నేకస్థమై యీసరస్సున నుండుటచేత దీనికి సప్తగోదావర మని పేరుగలిగినట్లు పెద్దలు చెప్పుదురు.

ఆ కాలమునఁ బట్టణస్థితి యెట్లున్నదో మనము చెప్పఁజాలము గాని యీ కాలమున దాక్షారామమున సంపన్నులయినవర్తకులు సత్రములు చావడులు గట్టించి వేదశాస్త్రపాఠశాల లందులో నెలకొల్పి విద్యార్థులభోజనములకు వసతులకు నేర్పాట్లు చేసి ధన్యు లయిరి. కొందఱు మహనీయులు కోనేటికి మెట్లు కట్టించిరి. అందుచే దాక్షారామ మిప్పుడు దర్శనీయమై తీర్థవాసులకు సుఖప్రదముగా నున్నది.

సింగనామాత్యునియాజ్ఞ శిరసావహించి కృష్ణభట్టు నూఱువరాలసంచి పుచ్చుకొని విచ్చుకత్తులు బట్టినసేవకు లిరువురు వెంట రా కష్టప్రయాణము చేసి దాక్షారామము జేరి ముందుగా సప్తగోదావరంబున స్నానమాడి భీమేశ్వరస్వామిదర్శనము చేసి మహాన్యాసపూర్వకముగా స్వామి కభిషేకము చేయించి పిమ్మట నొకబ్రాహ్మణునియింటి కరిగి తానును సేవకులును భుజించి వేములవాడకుఁ బోవలె నని పయనమయ్యెను.

అంతలో భీమకవి దాక్షారములోనే కాపుర మున్నట్లు తెలిసినందున వేములవాడ బోనక్కఱ లేక కృష్ణభట్టు భీమకవి నివసించుచున్నయింటికిఁ బోయి యాయన గృహమం దున్నాఁడా" యని యడిగెను. శరీరముతో నీడ బోలె నెల్లప్పుడు మహాకవిని గనిపెట్టుకొని యుండునట్టి ప్రియశిష్యుఁడు సోమనాథుఁడు వెలుపలికి వచ్చి "కవిగా రున్నా" రనిచెప్పి కృష్ణభట్టును లోనికిఁ దోడ్కొనిపోయెను. భీమకవి బూదిపిండికట్లు మొగమున తళతళ మెఱయ, మెడను రుద్రాక్షతావళము వ్రేలుచుండ నప్పుడే జపము చాలించి దర్భాసనముపైఁ గూర్చుండెను. కృష్ణభట్టు వినయభయసంభ్రమములతో లోని కరిగి "మహాత్మా! నమస్కార" మని నేలఁ జాగిలఁబడి సాష్టాంగదండప్రణామము జేసెను. "సుఖీభవ" యని యాతనిదీవించి మహాకవి లేచి కూర్చుండు మని యొకచదర

జూపెను. కృష్ణభట్టును లేచి ప్రక్కనున్న చదరపైఁ గూర్చుండియుండ, కవిరాక్షసుఁడు వానిం జూచి "మీ దేయూరు? నామధేయ మేమి? నాకడ కేల వచ్చిరి?" అని యడిగెను. "నాపేరు కృష్ణభట్టు. మాది సజ్జనగరము. కళింగభూపాలుని ప్రధానమంత్రి యైన సింగనామాత్యుఁడు దేవరవారి దర్శనమునిమిత్తము నన్ను బంపె" నని యతఁడు బదులు చెప్పెను.

ఆపలుకులు విన్నతోడనే భీమకవి కోపము నాశ్చర్యము దోఁప "ఏమేమీ! కళింగభూపాలునిమంత్రి సింగనామాత్యుఁడు—మిమ్ము—నాయొద్దకు—బంపెనా? అయ్యయ్యో! ఎంతకష్టపుబని. ఆమహారాజు గారి మంత్రిగా రెక్కడ—నేనెక్కడ? వారికి నాకు హస్తిమశకాంత రము గలదే? సింగనామాత్యుడు కేవలము మంత్రిసింహులు. వారి ముందఱ నే నొకనక్కనో కుక్కనో — వారినామ ముచ్చరించుటకైన నే నర్హుఁడను గానే. నిజముగా వారు నాయొద్దకు మిమ్ము బంపినారా? ఆమహారాజుగారి దర్శనము చేయఁగూడని ఛండాలుఁడను గదా నేను? అటువంటి ఛండాలుని నివేశనమునకు పవిత్రుఁడైన గంగమహీపాలుని మంత్రి—శ్రోత్రియబ్రాహ్మణుఁడు — మీవంటి పవిత్రులను బంప వచ్చునా? ఆయన యెంతయపరాధము చేసిరి! నాయింటికి వచ్చి నన్ను చూచినందున మీరును మీయజమానులును నేదేని ప్రాయశ్చి త్తము చేసికొనవలసియుండునేమో యాలోచించుకొనుఁడు! పాపము! త్వరగా వెళ్లుఁడు. వెళ్లుఁడు." అని యుల్లసోక్తుల నిష్టమువచ్చిన ట్లాడఁజొచ్చెను. కృష్ణభట్టు మూర్తీభవించిన శాంతరసమట్లు చిత్త క్షోభ మిసుమంతయు లేక యాపలుకులు విని చేతులు జోడించి కవితో నిట్లనియె—"స్వామీ! ఆగ్రహింపవలదు. దేవరవారియెడల మహా రాజుగా రపరాధము జేసిరి గాని, మంత్రిగారు చేసిన దేమియు లేదు.

గంగభూపాలుఁడు మీకు దర్శనమీయకపోవుట గొప్పయపచార మని సింగనమంత్రి తెలిసికొని చాల విచారించెను మీ రాగ్రామమున నుండఁగా మీకు రాజుగారు దర్శనము నిరాకరించినమాట యాయనకుఁ దెలిసినపక్షమున నీవిషయ మింతవఱకు పాకము ముదరకపోయి యుండును. అది పాకముదప్పిన తరువాతనే మంత్రిగారిచెవిని బడెను. సింగనామాత్యుఁడు దేవబ్రాహ్మణభక్తుఁడు. విద్యావినోది. కవిపండితపక్షపాతి. ఆర్తజనరక్షణపరాయణుఁడు. అందు ముఖ్యముగా దేవరవారివంటి మహనీయులను దేవతలుగా భావించి పూజించువాఁడు. రాజకార్య పరతంత్రులగు మంత్రులు లోకమునం దనేకులు గలరు. అందఱు మంత్రులవంటివాఁడు కాఁడు సింగనప్రధాని. అతఁడు లోకోత్తరపురుషుఁడు. అతనిమనస్సు దుర్జనుల విషయమున వజ్రమునకన్నఁ గఠినము; సజ్జనులవిషయమునఁ బూవులకన్న మృదువు. ఆయన మీతో మనవిసేయుమన్నసందేశము సావధానముగ వినుఁడు.''

అనవుడు భీమకవి "అయితే మీరాజుగారి యిష్టప్రకారము మిమ్మ్ము నాయొద్దకు మీమంత్రిగారు పంపినారా? లేక తాము స్వతంత్రించి రాజహితాభిలాషులై పంపినారా?" యని యడిగెను. ఆప్రశ్నమునకు కృష్ణభట్టు కొంతసందేహించినట్లు కనబడి పిమ్మట మనోనిశ్చయము చేసికొని యిట్లు పలికెను.

"మహాత్మా! అవి పరమగోప్యము లైనవిషయములు. రాజ్యతంత్రములు. మావంటివారి కవి తెలియు టెట్లు? రాజుగారియాజ్ఞ ననుసరించి మంత్రిగారు నన్ను పంపిరో లేక వారే స్వయముగాఁ బంపిరో నావంటివాఁ డెఱుఁగు టెట్లు? నేను సేవకుఁడను గదా! సేవకావృత్తిలోనున్న వాసియవస్థ మహాకవులగుమీకు విన్నవింపవలెనా? అధికారులయాజ్ఞ శిరమునఁ దాల్చి మెలఁగవలయునే గాని ప్రశ్నము

లడుగరాదు గదా! వారు స్వయముగా నాతో నేమియుఁ జెప్పలేదు. మీయొద్దకు మంత్రిగారు వెళ్లుమని సెలవిచ్చినారు. నేను వచ్చినాను. ఇంతే నేనెఱిఁగినవిషయము. ఇంతకంటె దేవరవారితో నే నేమియు మనవి సేయఁజాలను, కాని నాసందేశము చిత్తగింపుఁడు! నేను సేవ కుఁడ నగుటచే వారు చెప్పుకొన్నమాటలనే చెప్పెదను. మామంత్రి గారి వాక్యము లివి—

భీమకవీంద్రా! నేను దేవరవారి ప్రతిభావిశేషము, ప్రభావాతి శయము, పాండిత్యప్రకర్ష మొదలైనవి వీనులవిందుగా వింటయే గాని కనులవిందుగా దర్శనముచేయలేదు. సజ్జనగరము మీరు దయచేయు టయు, వెడలిపోవుటయు నే నెఱుఁగను. తెలిసినయెడల నేను దేవర వారిదర్శనము చేసి ధన్యుఁడనై యుందును. ఆంధ్రకళింగదేశముల యందు మీవంటిప్రజ్ఞావంతులు వేలుమడచి చెప్పుటకు మఱియొకరు లేరు. దేవతానుగ్రహప్రసాదమున జన్మించుటచే మీప్రతిభ యసాధార ణము. ఆంధ్రదేశముయొక్క యదృష్టముచేత మీ రీభూలోకమున నవతరించినారు. మీ మాహాత్మ్యమును నావంటికించిజ్ఞుఁ డెట్లు పొగ డఁగలఁడు? మావంటిపాపకర్ములకు మీ వంటివారిదర్శనము దొర కునా? అయిన నచిరకాలమున నేను దాక్షారామయాత్రరాఁ దలఁచు కొన్నాను. అప్పుడు భీమేశ్వరస్వామిదర్శనముతోఁ బాటు భీమకవీశ్వర దర్శనముగూడ జేసి జన్మము చరితార్థము చేసికొందును. మూర్తీభ వించిన భీమేశ్వరస్వామి యనఁదగుమిమ్ము నే నొక్కవరము గోరుచు న్నాను. మహారాజుగారిని మీరు చూడవచ్చినప్పు డాతఁడు కార్య మగ్నుఁడై తనభాగ్యదోషముచేత మీకు దర్శనమీయకపోయెను. అం దుచే నతఁడు మీయెడ మహాపచారము చేసెను. అట్టియెడ మీకాయ నపై నాగ్రహము పొడముట న్యాయమే అందు మీదోసము లేసము

లేదు. దోషమంతయు రాజుదే. సకలరాజాధిరాజాస్థానపూజితులు, నభినవకాళిదాసులు, మహామహిమాన్వితులు నైన మిమ్మేమి? రాజు దర్శనమీయక నిరాకరించుటయేమి? ఇంతకంటె నపరాధ ముండునా? ఈరాజెంత? ఈయన దర్శన మెంత మీవంటివారికి? రాజునకు దర్శనమిచ్చి యాయనను ధన్యుని జేయుటకు మీరు దయచేసిరి. ఆభాగ్య మాయనకు లేకపోయె. అందుకుం దగినశిక్ష మీరు చేయదలంచిరి; చేసిరి. కాని నామనవి చిత్తగించి శాపము గ్రమ్మరింపవలయు నని మిమ్ము నేను శిరమునఁ గరయుగము జేర్చి వేఁడుకొనుచున్నాను. రాజును క్షమియింపుమని ప్రార్థించుచున్నాఁడను. క్షమియింపు మనుట రాజుమేలు కోరి కాదు—ప్రజలక్షేమము గోరి. అప్పుడప్పు డిట్టి కొన్ని తెలివి తక్కువ పనులు చేసినను మారాజు మొత్తముమీఁదఁ బ్రజలను జక్కఁగాఁ బాలించుచున్నవాఁడు. రాజు శాపోపహతుఁడై పోయిన ప్రజలు చెఱువులో చేఁపలువలె బైటఁబడుదురు; దేశ మరాజక మగును. కానిచో పరరాజుల పాలఁబడును. పరరాజపాలనమున జనులు సకల కష్టములపాలఁబడుదురు. స్వాతంత్ర్యము గోల్పోయిన జనుల బ్రతుకు బ్రతుకా? దేశమున దారిద్ర్యదేవత తల విరియఁబోసికొని తాండవమాడును. ఈదేశప్రజలు, మేమును మీబిడ్డలము. కావున ప్రజలమొగములు చూచి పౌర్వాపర్యములు విచారించి ధర్మము విచారించి గంగభూపాలున కిచ్చినశాపము మరలింపుఁడు. మీరన్ననో యఘటనఘటనాసమర్థులు, అప్రతిహత వాక్యసంపన్నులు, కావున రక్షింపుఁడు. రక్షింపుఁడు మీయనుగ్రహము సంపత్కరము. మీయాగ్రహము నాశనహేతువు. కావున నెల్లవిధముల మేము రక్షణీయులము"

అని మంత్రిమాటలు విన్నవించి కృష్ణభట్టు వరాలసంచిదీసి "స్వామీ మామంత్రిగారు మీపాదారవిందములను సువర్ణపుష్పము

హాస్యము

శ్రీమూర్తుల [illegible]

పోరంకి వెంకట సుబ్బారావు, రాజమండ్రి.

ఆంధ్రనాటకకళాభిమానులు నాయీ చిన్న విమర్శనాకథయందు నాటకములతోపాటు సినిమాల ఆధిక్యతకూడ యెట్లంతరించుచున్నదో కొంత గ్రహింతురని నమ్ముచున్నాను.

(శ్రీ జగన్మోహినీ సినిమాహాలులో మధ్యాహ్నము గం 3 లకు కొందరు పేకాడుకొనుచుండగా ఒక బట్కాబండినుండి వెంకోబా అను ముకంట్రాక్టరు దిగి లోనికివచ్చి.)

వెం—అయ్యా! ఈ సినిమాలు ప్రొప్రయిటరుగారెవరండీ? ఇక్కడున్నారా?

జగన్నాథం—(పేకాడుతున్నారని విని ఏ పోలీసు సి. ఐ. డి. ఇనస్పెక్టరు వచ్చేడో అని ఆదుర్దాగా) ఏమండీ—ఎందుకోసం?

వెం—నేను బొంబాయిలో ఉన్న "ఇండియన్ ఫిలిమ్సు కంపెనీకి" తెలుగుటాకీల కంట్రాక్టరునండీ.

జ—(చిన్న మందహాసంతో) రండి—దయచెయ్యండి—దీని ప్రొప్రయిటరు నేనేనండి.

వెం—నేను రెండుమూడు తెలుగుఫిలిములకు ఏక్టర్లకోసం వెతుకుతున్నాను. ఇక్కడి మీ రెవరినైనా నాకు చెప్పగలరా?

జ—అలాగే—తమ పేరు?

వెం—అసలు "వెంకోబారావు" ఇప్పుడు "వెంకోబా" అంటారు. తమ పేరు?

కుటుంబం—ఆయనదీ తత్సంబంధమైనవ్యాపారమేగనక పేరు నగంలోకి దిగించండి. ఈ మధ్య ఆయనసంతకాలన్నీ "జగ్గర్" అనేచేస్తూంట.

ప్రకాశరావు—సినీమాలకీ, మనుష్యులపేర్లకీ సంబంధమేమిటోయ్.

కు—నీ కింకా తెలియదేమో. చిన్నవిగాను, ముద్దుగాను, నాజూకుగాను ఉండాలని సినీమాకంపెనీలు వారిసంబంధీకు లందరికీ క్రొత్త నామకరణాలిస్తున్నారు. రేపు నీకుకూడా ఏమైనా సినీమాగాలి తగిలిందంటే "ప్రకాష్" అయిపోతావు ఎదుగుబొదుగులు లేని భీమారావేజంటు వర్యేవుకాని. అలాగే కాంగ్రెసు స్త్రీలుకూడా సుబ్బమ్మలంతా—సుశీలలు, వెంకమ్మలంతా—వెంకుబాయిలు, పుల్లమ్మలంతా పుష్పావతులు, కామమ్మలంతా—కమలాంబలుగానూ మార్చుకున్నారు. వారికి స్వరాజ్యం ప్రస్తుతం అంతవరకూ వచ్చింది.

ప్ర—ఓహో—అదాకథ ! అందుకే కాబోలు మా కంపెనీలేచిన 20 ఏళ్ళనుంచీ లేనిది యేడాదిక్రితం ఒక చిన్నమార్పు చేసేరు.

కు—మొత్తంమీద మీకూ అలాటిదేదో ఉందేమిటి వాళ్ళలాగ ?

ప్ర—నువ్వన్నట్టు మా కంత ముద్దుముచ్చటలుకూడానా. మా ప్రోపోజలుఫారంలో "పూర్తిసేరు" అన్నకాలంలో "అసలు పూర్తిపేరు" అనిమార్చేరు. అసలేమిటి వడ్డీఏమిటిరా అని సందేహపడుతున్నాను.

కు—చూసేవామరి, మీ భీమాదార్లలో ఎవరైనానటకులు, కాంగ్రెసువారు ఉంటారేమో అని ఊహించి చేసినమార్పుఅది.

ప్ర—ఆ కాస్తమార్పు చెయ్యడంమట్టికేగాని, నటకులు—విస్కీలు త్రాగి సుఖరోగబద్ధులౌతారనిన్నీ ; కాంగ్రెసువారు—లాటీదెబ్బలుతిని జైలుతిండితో రోగపీడితులౌతారనిన్నీ భీమాదార్లగా తీసకోవద్దన్నారు మీ కంపెనీవారు.

వెం—(నవ్వుచు) బాగా సాటి తెచ్చేరండీ—సినీమాకంపెనీలకి నటకుల కీని. నిజంగా నాటకసినీమాసంబంధీకులకు పేర్లుమారిపోతున్నాయి. వారిరువురికి కూడా బిరుదుతోకలు హెచ్చిపోతున్నాయి. వేషాలు క్రొత్తవౌతున్నాయి.

కు—అంచేత నామరూపాలు మారిపోయి, బిరుదుతోకలు తగిలించుకోవడం మూలాన్ని "వీడు ఫలానా అసలుమనిషి అవునాకాదా, ఉద్యమానుసారంగా వీటితోపాటు వీడియందు నమ్మకానికికూడా ఏమైనా మార్పువచ్చిందా, వీడి నవీనమార్పులు వీడిపూర్వగుణాదులను సన్మార్గంలోనికి వృద్ధిచేసేయా లేక వంకరనడతలకు లొంగింపచేసేయా" అన్న సంశయాదుల నెన్నో పుట్టిస్తున్నాయి.

వెం—నాకు కాంగ్రెసువారి సంగతి తెలియదుగానండీ—నటకుడైన వాడిమాటలో నమ్మకముండదు, చర్య నమ్మతమైనదికాదు, నిముషనిముషానికి వాడిలోమార్పే. సామాన్యులకంటె వీరువెల్లప్పుడూ పురాణగాధలతో సంబంధించి నీతిమార్గాదర్శకులుగా ఉంటారన్న ఆశ యెంతమాత్రము లేదండి. పేరువచ్చినకొద్దీ కుళ్లుబుద్ధులు, దురాలోచనలు, దుర్నడతలు ఎక్కువైపోతున్నాయి.

జ—వెంకోబాగారూ, మా కుటుంబం పెద్దవిమర్శకుడు, రండి మనం ఏక్టర్లదగ్గిరికెడదాము.

(అభినవ ఆంధ్ర గంధర్వ పంచాగ్నుల నారాయణరావుయిల్లు)

జ—(అరుగుమీదున్న రావునుచూచి) ఏమండోయ్ రావుగారూ, మళ్ళీ మీకు బేరంతగిలింది.

రా—దయచెయ్యండి.

జ—వీరు బొంబాయి "ఇండియన్ ఫిలిమ్సు కంపెనీ"లో తెలుగుఫిలిములకంట్రాక్టరుగారు, ఏక్టర్లకోసం వచ్చేరు. (వెంకోబాతో) అయ్యా!

వీ రే పి. యస్. రావుగారంటె. ఆంధ్రనాటకరంగోద్ధారకులు, సువర్ణపత్రికసంపాదకులు, అభినవకృష్ణగంధర్వాది బిరుదాంకితులూను. వీరి సమాజం చాలాప్రసిద్ధి కెక్కినది. ఆడపక్టర్లుకూడా ఉన్నారు. మీారిద్దరు మాట్లాడుకోండి.

వెం——మీారుఆడే పౌరాణికి నాటకాలేవండీ ?

రా——సావిత్రి, శకుంతల, హరిశ్చంద్ర, లవకుశ, కుచేల, తులాభారం, కృష్ణలీలలు, రామదాసు, తుకారాం వగైరాలన్నీని ఒక టేమిటి.

జ——ఆమధ్య ఒకటిరెండు సాంఘికాలుకూడా ఆడేరండి. వాటిలోనూ వీరివే హీరోపాత్రలు.

వెం——కుర్రాళ్ళు, ఆడాళ్ళు ఎంతమందున్నారండీ ?

రా——కుర్రాళ్ళు నాకొడుకుతో ముగ్గురు, నామరదలుతో ముగ్గురాడాళ్లు.

వెం——వాళ్ళంతా చదువుకున్న వాళ్ళేనాండి ?

రా——పెద్దచదువులు రాకపోయినా రానిలోటుండదు. అంటె పుస్తకం చదవగలరు.

జ——ఇప్పుడు ఏక్టర్ల కెవరికి చదువొచ్చునండీ. అందులో ఆడాళ్ళకసలే లేదు. చదువుకున్నవాళ్ళు చలామణి కావడంలేదు. ఫిలిముకంట్రాక్టరు అభిమానాన్నిబట్టి వాడిస్వలాభాన్నిబట్టి తీసుకువెడుతున్న నటకు లేకాదూ ఈయన తరిఫీజులో ఉంటె వేరే చదువక్కరలేదు. ఎంతో నూరిపోస్తేనేకాని ఆయనకే సంతృప్తిఉండదు.

వెం——అయితేఆడాళ్ళశరీర సౌష్టవాలూ, రూపాలూ బాగుంటాయాండి?

జ——చాలాబాగుంటాయండి. ఈ వూళ్ళో చాలాదుకాణాలలోను, కాఫీహోటళ్ళలోను వాళ్ళఫొటోలున్నాయి.

రా——ఇంకా ఏ ముసలి కేరక్టర్ల కేనైనా ముదరముఖాలుకావలిస్తే ఏర్పాటు చేస్తాను. మీాకే నాటకాలు కావాలో చెప్పండి.

వెం—ప్రస్తుతం ఏవి బాగాకిడతాయి ?

రా—సావిత్రి, హరిశ్చంద్ర, లవకుశ లాభించవచ్చు. ఆడాళ్ళకీ, పామ రజనానికీ నచ్చేవివే. ఈ మూడింటికి మా సమాజానికున్న పేరు యీ సర్కారులలో దేనికీలేదు.

వెం—మేము రెండుపౌరాణికకథలు, ఒకసాంఘికకథను తీయదలచు కున్నాము.

జ—నాసలహాఅడిగితే సాంఘికంమాత్రంవద్దు, పురాణగాథకు వంకపె ట్టేవాడుండడుగాని సాంఘికకథను రొష్టుచెయ్యడానికంతా విమర్శ కులే. ఇప్పటివరకూ తెలుగులో సాంఘికఫిలిము లేకపోవుటకు కారణం అందరికీ రుచించదనే. అలాటివి సిటీలలోనేగాని మనవైపు కింకా పాకలేదు. పైగా సాంఘికనాటక రచియితలకు ఆశకంతు లేదు, దగాలకిలెఖ్ఖలేదు. ఏవృద్ధకవులోఅయితే కొంత లొంగు బాటులో ఉంటారుగాని ప్రస్తుతభావకవులభావాలకి డిమాండు హెచ్చు. పత్రికలవారిచ్చే బహుమతులన్నీ వాళ్ళ వేగనక.

వెం—మేమలాటివాళ్ళ ముక్కూమొఖమూకూడా చూడము. వాళ్ళ భావాలన్నీ పురాణస్త్రీలకు రంకులుకట్టడం, పామరజనానికి ప్రణ యగాథలు చెప్పడమేగాదూ. ఇంకాఏమీతోచకపోతే ఏ రైలు స్టేషనులోనో, ఏబహిరంగసభలోనో, ఏనాటకసినీమాలలోనో ఏపాటకచ్చేరీలోనో కనబడిన నవీనవేషాలంకారములతో వన్నెల విసనకర్రలాగున్న ఒకస్త్రీని తలచితలచి వచనరూపంగానో, గద్య రూపంగానో, పాటరూపంగానోసంతాపము వెలిబుచ్చడమేగాదండీ!

జ—పోనీ అలా వెలిబుచ్చడ మొకటేనా, "నీచూపు ప్రాప్తించకపో యెనే, నీపలుకు దక్కకపోయెనే, నీస్పర్శకు నోచుకోనైతినే, నీస్నే హము కుదరకపోయెనే"అని పరిపరివిధాల వెక్కివెక్కిఏడ్చినటులు

పరితపించిపోతున్నారు. వారికి అగ్నిసాక్షిగా పెండ్లాడిన భార్యల మీదకన్న తాత్కాలికాదృశ్యలగు పరస్త్రీలయం దభిమాన మెచ్చు. వారివ్రాతలన్నీ స్త్రీనిగూర్చిన శోకావేశగీతములు, గాథ లేగాని మరొకహాంశములేదు. చెప్పితేనచ్చదు.

రా—మొన్నమేమాడిన సాంఘికనాటకకర్తకు ఆయనడిగినడబ్బిచ్చినా మమ్మల్ని ముప్పతిప్పలూపెట్టేడు. ఆయనషరతులజాబితా చాకలి పద్దులాగ వేసున్నరుంది. తీరాకష్టపడిచదివిననాటకమని మేమూ వదల్లేక వాటన్నింటికీ వొడబడవలసి వచ్చింది.

జ—ఆనాటకంపడేదాకామాత్రం ప్రతినాటకపుమనిషిని నువ్వా, నువ్వా అని కాళ్ళూ, కడుపులూ పట్టుకున్నాడు ఆకవి. తరవాత బిర్ర బిగిసేడు. ఆయన గొంతెమ్మకోరికలకుతగ్గట్టే ఆనాటకం ఎవరికీ రుచించక మూడుప్రదర్శనాలతోనే ములిగిపోయింది.

రా—అందుకే మేమూవదులుకున్నాము, ఇంకాదానికి పెట్టుబళ్లెట్టి పాకులాడకుండాను.

వెం—అయితే ప్రస్తుతం సావిత్రి, లవకుశ, హరిశ్చంద్రే తీయిస్తాను. మూడింటికి ఏక్టర్లుఎంతమందికావాలి ?

రా—తబలాహార్మోనియములతో ఒకడజనండి.

వెం—వాళ్ళిద్దరూ మాకంపెనీలో నెలజీతగాళ్ళే ఉన్నారు.

రా—మాపాటలు, మాపద్యాలు ఆగుజరాతీవాళ్ళకి తెలుస్తాయండీ, మాకు అలవాటుపడిన వాళ్ళుండాలిగానీ.

వెం—రిహార్సలులో అలవాటవుతాయి. అవెంతసేపండి.

రా—వాళ్ళిద్దరికోసం వేరేఉండాలేమోగాని మాకేమీ రిహార్సలు లుండక్కరలేదు. అవిమాకు 20 ఏళ్ళనుంచి పిండికొట్టిన నాటకాలే.

జ—నాటకాలకీమధ్య రిహార్సలనేదిలేదండి. అవుంటే కంట్రాక్టులుకుదర వని. కంట్రాక్టరు అష్టదిశలనుంచీ తీసుకువచ్చిన ఏక్టర్లంతా కట్ట

కట్టుకుని ఆడవలసిందే. వాళ్ళైనా నాటకప్పురోజునరాత్రి 9 గంటల రైలులోవచ్చి మళ్ళీతిరుగు రైలులో పోవడమే. పెద్దనటకుడైతే రైలులోనే వాడిపోర్షను ఒకసారిచూడ్డం.

వెం—మాదగ్గిర ఆఆటలుసాగవులెండి. మాయిష్టంమీద నడవవలసిందే.

జ—అయితేఅవవచ్చు. సర్కసుజంతువుల్లాగ తిండిసరిగ్గాపెట్టక మాడ్చి, వాళ్ళసదుపాయాలు, కష్టసుఖాలూ చూడకుండా రోజంతా యెండలో కాళ్ళూచేతులూకట్టి పారేస్తారుగనక మీకు లొంగుతున్నారేమోగాని ఇక్కడమాత్రం వాళ్ళకేమీ అనుపాజ్ఞలు లేవండిబాబూ. ఫిలిముకంట్రాక్టరు ఫిలిముపూర్తయ్యేవరకూ నటకులతో తంటాలుపడుతూఉంటాడుగాని, నాటకకంట్రాక్టరుమాత్రం టిక్కెట్లుఅమ్మేక ఇకకనిపించడు. నాటకంబాగుండకపోతే తంతారనిభయం.

వెం—ఎప్పటికథ అప్పుడు రిహార్సలుఅయితేనేకాని నేనువాళ్ళని స్టుడియోలోకి తీసుకునేవెళ్ళను.

ఒ—మీరు రావుగారిట్రూప్పుయావత్తు తీసికెడితే మీకాబాధుండదు. వీళ్ళలోనూ కలవడి (Combination) ఉంటుంది.

వెం—సరేవీటిరిహార్సలులు ముందునేనుచూసేక మాట్లాడుకుందాము.

రా—రేపుసాయంత్రం తమరుదయచేస్తే నేను అందర్నీ సిద్ధపరుస్తాను. మూడూ మూడురోజుల్లో రిహార్సలులుచేద్దాము.

వెం—అలాగే. సరిగ్గా 4 గం॥లకు వస్తాము మేమిద్దరం రేపు.

రా—చిత్తము. శెలవుతీసుకుంటాను.

(రిహార్సలైన 4 రోజులకు వెంకోబా, జగ్గర్—రావు యింటిదగ్గిర)

వెం—రావుగారూ మీరువచ్చే పదిమందికి మూకునాటకాలకి ఫిలి ములు తియ్యడానికి ఏదో శెలవియ్యండి.

రా—ఇన్నిఫిలుములు తీయుస్తున్న మీకు నేను వేరేచెప్పాలా. అందు లోఉన్న కష్టనిష్టూరాలు తమరే ఆలోచించి శెలవియ్యండి.

జ—రావుగారూ మీయిద్దరికి మొఖమాటంవల్ల తెమలదు. ఆయన ఉద్దేశం నాతోచెప్పేరు. మూడింటికి రు 4000/- లైతే మీకే మైనా కిడుతుందా.

రా—మాసమాజంసంగతి యెరుగున్న మీకు తెలియదూ కిట్టేదీ లేనిదీ.

జ—సరే వారభిప్రాయం తేల్చేరు. మీరుకూడా చెప్పండి!

వెం—ఇప్పటి పరిస్థితులనుబట్టి నేను చెప్పేనుకాని మీఒక్కరికీ తగ్గిద్దా మని తగ్గించలేదు.

రా—మూకుకథలకూ ఏక్టర్లకు నేనిచ్చేదే రు 5000/- లు లిస్టు అయింది. ఒక్కొక్కనాటకానికి మాసమాజానికి కంట్రాక్టు—రాక పోకఖర్చులు, తిళ్లుగాక రు 300/- లు. అంతపేరున్నమాకు మూడిం టికి రు 4000/- లు సెలవియ్యడం బాగా తగ్గించెయ్యడమేనండి. మీరూ వినేఉంటారు మాసంగతి.

వెం—మీకుకావలిస్తే ఉత్తరాలుకూడా చూపిస్తాను. పెద్దపెద్ద నాటక సంఘాలవారు ఖర్చులెట్టుకుని కథకు రు 1000 లిస్తే వస్తామని వ్రాసేరు. మీకున్న పేరునుబట్టే ఇంకొకవెయ్యి పైనివేస్త.

రా—ఇంకొకటి వేయించండి మీకిదో ఖర్చులోదిగాదు.

వెం—ఇది నాసొమ్మనటండి. తెలుగుపిల్మలకు ఎంతమంది ఏక్టర్లున్నా సరే కథకు వెయ్యిరూపాయిలకంటె ఎక్కువ యివ్వమని మొన్న

మాడైరెక్టరు అంటే ఎలాగేనా యీపై వేసిన వెయ్యికి వాళ్ళని వొప్పిద్దామని అనుకుంటున్నాను.

జ—అయ్యా వెంకోబాగారూ మీయిద్దరికి మధ్యస్తుణ్ణి నామాటమీద పోనియ్యండి. ఇంకో రు 500/- లు వేసి సెటిల్ చేయించండి. రేపు వుదయం అగ్రిమెంటువగైరాలు కానిచ్చి, ఆమూడునాటకాలు రచించినకర్తగారినికూడా యీవూరేగనుక ఆయనతోకూడా మాట్లాడండి.

వెం—కవిశో ఎంతసేపండి మాట్లాడ్డం. అదీ ఒకయత్నమే. ఈకరువు రోజుల్లో వాళ్ళెంతకైనా లొంగుతారు పాపం.

రా—మూడు ఫిలిములకు మేమక్కడ మూడునెల్లేనా ఉండాలనుకుంటానేమండీ.

వెం—మూడునెలలే. అబ్బే. వెళ్ళిన మూడువారాలలో పంపించెయ్యముటండీ. అక్కడ ఫొటోగ్రాఫరు, రికార్డిస్టు చాలా చురుకైన వాళ్ళు, హాలివుడ్డు వెళ్ళొచ్చిన వాళ్ళూను. పూర్వం ఫిలిముల వ్యవహారం క్రొత్తవడంవల్ల ఆలస్యమయ్యేదిగాని ఇప్పుడు ఏక్ట్రర్లంతా సరియైనవాళ్ళయి సిద్ధంగాఉంటే అంతసులువైనది మరొకటిలేదండీ. వారానికొక ఫిలిము తీసిపారెయ్యవచ్చును. మరి నేనిలా పైకెళ్ళి నాస్నేహితుడొకణ్ణి చూసి బసకువెడతా . ఉదయంవస్తాను.

రా, జ—చిత్తము వెళ్ళండి. (వెంకోబా వెళ్ళును)

రా—జగన్నాధంగారూ, బాగాతగ్గించేసేడండి ముండావాడు. అధమం అయిదువేలేనా యిస్తాడనుకున్నాను సుమండీ.

జ—ఈమాటికిలా పోనియ్యవయ్యా. మీఅదృష్టం బాగుండి ఈమూడూకాస్త పలికేయంటే ఈసారిబిగించి ఎక్కువ లాగుదుగానిలే. రాకరాక ఇన్నాళ్ళకి నీకు ఫిలుముకు బేరంతగిలింది. కాళ్ళదగ్గిరకొచ్చినబేరం కాశీకిబోయినా రాదన్నారు. నీపేరు శాశ్వతంగా

పడుంటుంది. నానరహరికి నీరత్నావళికీకూడా పేరు తెచ్చినవాళ్ళ మవుతాము. నామాటకూడా నువ్వుచెప్పి నాపేరుకూడా ఫిలిములో పడేటట్టు చూద్దూ. సరదాగాపోదాము బొంబాయి అందరంకలిసి.

రా—ఆహా, తప్పకుండా చెప్తా . మీరురానిదే నరహరిమాత్రం వస్తుందా.

జ—నే పోతా . సినీమా వేళవుతూంది.

(ఆదారినే తిరిగి వెడుతున్న వెంకోబాజట్కాను రావుఆపి)

రా—అయ్యా మీకోసంగతి చెప్తుదామని ఆపేను. ఆజగన్నాథంగారికి ఆయన పేరుకూడా ఫిలిములో పడాలని ఎంతో సరదాఉండీ మిమ్మల్ని అడగడానికి సిగ్గుపడుతున్నాడండీ.

వెం—ఏక్టరుగానా ?

రా—కాదు కాదు. మరేదేనా రూపకంగా. ఇప్పుడు మాట్రూఫులో ఉన్న నరహరి పేరుప్రక్కను తనపేరుకూడా ఉండాలని ఏదో వెర్రి సరదా బ్రాహ్మడికి.

వెం—వారిబాంధవ్య మలాటిదా.

రా—ఆ, అదే. ఇంకానాచేత ఏమనిపిస్తారు ప్రత్యేకించి.

వెం—సరే, సినోరియోరైటరుగా వేయిస్తాను. ఆయన చదువుకున్న వాడే కాదూ.

రా—అయ్యో, మూడోఫారంగాబోలు చదివేడు. ఇంకేమి. అలా వేయిస్తే చాలా సంతోషిస్తాను. చిత్తం వెళ్ళండి. ఇందుకే ఆపుత.

వెం—(వెళ్ళుచూజట్కాలో) బాగానేకుదిరింది. వెంటనే రేపుఅబ్బాయి నుయిచ్చి అగ్రిమెంటు వ్రాయించెయ్యాలి. ఈమూడుఫిలిములలో మనకి అథమం ఏడువేలేనా మిగలాలి. బయలుదేరినవేళ మంచిదే.

Regd. No. M. 3275   సంవత్సరచందా రు. ౨-౦-౦

మరణము—భువర్లోకము

“జీవుడు కళేబరమును విడిచినతరువాత ఏమగును! స్వర్గనరకము లున్నవా లేదా? పాపము, పుణ్యము, అనగా నేమి? భూలోకవాసు లూర్ధ్వలోకవాసులతో మాట్లాడుటయెట్లు” అనేకసంగతులు తెలుసుకోవాలంటే రావుబహద్దర్ మం|| శ్రీ పెగడ నరసింహాపంతులుగారిచే రచియింపబడిన “మరణము—భువర్లోకము” అనే గ్రంథము చదవండి. వెల ప్రతి 1కి రు 0-8-0 మాత్రమే. పది పుస్తకముల కొకప్రతి యుచితము. పోస్టుఖర్చులు వేరు. వర్తకులకు మంచి కమీషను ఇయ్యబడును.

వలయువారు:—

కొండేపూడి కృష్ణమూర్తిగారు;

పుల్లితోటవీధి, రాజమండ్రి—అని వ్రాయవలెను

జగన్నాథమాహాత్మ్యము

రెండాశ్వాసముల పద్యకావ్యము, సూరయామాత్య ప్రణీతము, భక్తులకు సగము తగ్గింపు, వెల రు 0-8-0

వలయువారు:—

భాషామణికార్యాలయము

ఇన్నీసుపేట రాజమండ్రి, అని వ్రాయవలెను

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు

భాశారణి

సంపాదకులు :—చెఱకువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧ } రాజమండ్రి. డిశంబరు 1935 { సంచిక ౯

విషయములు

మనవి

ఈ పత్రిక ప్రారంభించి నాలుగు సంవత్సరాలు [illegible] వి.పి.పి. ద్వారా [illegible] చేయుటవలన [illegible] మనియార్డరు చేసినప్పటికంటె [illegible] అధికముగా [illegible] కావున [illegible]

మ. నిను లక్షింపఁగ నేర్చు బుద్ధిఁ దొలఁగన్ నీవంగకంబు ప్రాప్త శ్రీ
పున్ సర్వం గెడఁ బట్టఁ జెట్టుట సనింగా, కేశ్వరా! నీవె ద
క్కన యొక్కాలము నీదుపాలఁ బడీ, సన్ధ్యానించి సేవించు వా
నిని భక్తున్ నెత నెట్లఁగాఁ దగునె? తండ్రీ! భక్తచింతామణీ.

మ. మనుజుఁ గాపాడు కొనన్, సుఖం బనుభవింపన్, నల్పమాత్రప్రత్యపా
యమునఁ దోఁచును లెక్క-పాయములు; దేవా! వానిఁ దప్పించి మ
ర్త్యమహాఘోరభవార్ణవం బెట్లు నను దాఁటింతువో; నీదు పా
దములే గట్టిగఁ బట్టినాఁడఁ; బరమాత్మా! భక్తచింతామణీ.

మ. అలనా మాట నిజంబు, దేవ! భవదర్థప్రార్థనాసంస్తవా
దులు, తత్సారసిమోషముల్ మదికి సంతోషంబు లేశంబు నేఁ
గలుగం జేయవు; కేవలమాత్రను మహాకష్టంబుతో నల్పు భ
క్తులకుం బానసిగోష్ఠ లాత్మహిత బంధుల్; భక్తచింతామణీ.

మ. సుఖింపఁ దనిసుల్, దివౌకసులు, దైన్యం బొందుచుం బిచ్చగాం
డ్రవలెన్ వేసిపదారవిందముల చెంతన్ వ్రాల్చి మస్తం, బుప
ద్రవముల్ వాపికొనంగి వేఁడి, సఫలత్వం బొందుచుం, ద్రాస్వయం
భువు సేవింతు నినున్ సుఖాప్తి కనిశంబున్; భక్తచింతామణీ.

మ. కల వెన్నో ఫలదానశీలములు వృక్షంబుల్ రసాలాదికం
బులు; దైన్యం పడియేల వానిదరికిం బోఁ, గల్ప మున్నం గడన్?
వలయున్ నాకిది యన్న దీయఁగలదేవా! యెల్లచో నున్న నిన్
గొలుతుం, సేవకసర్వవాంఛితవదాన్యున్; భక్తచింతామణీ.

శా. అంగం బాత్మయుఁ గల్గియుండుటను నేనారెంటి సంరక్షణం
బుంగాంక్షించుచు నిందు సం, దిరుజగంబుల్ ప్రేమఁ బాలించు ని
న్నుం గొండాడుచుఁగొల్తు సేయుపవలుం, దోసంబులం దూల్చు దే
వుం; గారుణ్యనిధీ! యొసంగు మభయంబుం; భక్తచింతామణీ.

శా. ఈలోకంబునకుం బరంబునకు నీవేకా మహారాజవీ
శా! లేశంబుం గొఱంతలేక యుభయంబుం దొంగ నాసించినం
బాలింపం దగవా భజించుదృఢవిశ్వాసప్రయుక్తిస్వభ
క్తాళిన్ ; నేనొకఁడం దదాళిఁ ; బరమాత్మా! భక్తచింతామణీ.

మ. భయమో భక్తియొ ప్రాయికంబుగ నగుం ద్వైతేనమౌ మూఢు
వ్యయ! యాద్యంబున నజ్ఞుఁడన్, నిను, ద్వితీయం బ్రాజ్ఞుఁడనుం గా
దయనైతే ; నాస్తికుకంటె మే ; లభయహస్తంబిచ్చి కాపాడు, పె
ట్లయినన్ నిన్ను భజించుదీను ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. పాపాపద్భయరోగ శోకములు హృద్బాధాకరాసహ్యముల్
పాపంజాలు, మహాప్రభావములు త్వత్పాదాంబుజంబుల్ ; ఘనా
కూపారంబు దరింపఁ జేయఁగల యోగుల్ గా సదా నమ్మి, నే
మాపున్ రేపు భజింతు వానిఁ ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. ఆనందామృతవార్ధివీచికల నోలాడించుయుష్మత్పద
ధ్యానాదిక్రియ కంతరాయముల నుత్పాదించునిష్పందులన్
వేనిన్ సంఘటిలంగనీకు; మభవా! ప్రీతిన్ నినుం గాంచి నీ
లోనన్ నేఁ దుది నైక్య మొందెద; దయాబ్ధీ! భక్తచింతామణీ.

మ. తలఁగం జేయుదు నమ్మి కొల్వ నిను భక్తవ్రాతకష్టంబులం;
గలుగంజేయుదు వే సుఖంబు; లనుచుం, గట్టాస యుష్మత్పదం
బులు సేవింతును, రేపుమాపు నిను సంబోధించుచుం బల్విధం
బులఁబద్యంబుల; సల్పు కోర్కి సఫలంబున్, భక్తచింతామణీ.

శా. నీకున్ నే ననుకూలసేవనమునన్ బ్రేమంబు గల్గించుకో
లే, కుల్లంఘితశాసనుండనగుటం, గ్లేశాస్పదం బైనయీ
లోకానం జెఱఁ బెట్టితీ; వభవ! చాలుం; దప్తచిత్తున్ ననున్
నీకౌఁగింట గదించి కం దుముపు; తండ్రీ! భక్తచింతామణీ.

* రవివ్యక్తులు

గీ. నాతి విను గ్రహచారంబు హేతువులుగ
నశుభములు శుభములు నరుఁడాచరించు
గ్రహము సేయించునే తానకాక చేత
కొడయఁ డటుగాన ఫలములు గుడువవలయు.

వీరి మూర్తిమత్త్వమెల్లర నాకర్షించును. పూర్ణమైన మగసిరి వీరియందు గాన్పించుచుండును. వీరలది సరిసమానమైన పొడవులావులు గల్గిన దేహము. ఒక్కరవ్వ పొడవేయనికూడ యనిపించుచుండును. వీరి నేత్రములెట్టైన సదా తెఱచుకొనియుండును. చూపరులకు భీతినిగొల్పుచుండును. కనుగొప్పుల కనుబొమ్మల వెంట్రుకలు తఱచుగా నుండును. గొప్పదై గుండ్రనైన శిరస్సును విశాలమైన ముఖమును వీరు కల్గియుందురు. శిరోజములు కొంచెమెఱుపురంగుగను పలుచగను ఉండును. వీరి కాళులు చేతులు బలమైనవై భారముగ నుండును. మంచిశరీరారోగ్యము గలవారు. శరీరచ్ఛాయ బాగుండును. మిక్కిలి ప్రాణగల వారు. వీరి కార్యనిర్వహణశక్తి యెండకొండలకు లక్ష్యమొనర్పదు.

వీరు అధికమైన పట్టుదల, ధైర్యస్థైర్యములు గలవారు. పరువు ప్రతిష్ఠలను సంపాదింపగల్గుదురు. వీరికి రాజసము హెచ్చు, అతిశయ మధికము. వీరి గుణయోగ్యతలు మంచివి. గర్వము, డాంబికము వీరికి సహజలక్షణములు. అధికారపదవికై యత్యాశ వీరికిమెండు. స్వతః

* ఏగ్రహతత్త్వము వ్యక్తియందధికముగా గల్గియుండునో ఆవ్యక్తికి అట్టి గ్రహవ్యక్తులను నర్థమున నట్టి నామమిడితిని.

మిక్కిలి యుత్సాహవంతులు. ఇతరులకునయిత మట్టియుత్సాహము పురికొల్పగలరు. ప్రావీణ్యత, నిపుణత గల్గినవారు. ఏకార్యమునైనను చక్కగా నమర్థింపగలరు. యజమానత్వమును వహింప శక్తిగలవారు. అధికమైన యాడంబరమును వీరియందు గాన్పించును.

వీరి ఔదార్యమున కంతము లేదు. అందువలన నధికముగా ధనవ్యయము గావించుచుందురు. ముందుసంగతి నాలోచింపరు. వీరి కపారమైనసహవాసేచ్ఛ గలదు. పట్టినస్నేహమును జన్మలో సామాన్యముగ వీడరు. మిత్రులయందు ప్రేమగౌరవములును వీరికి హెచ్చు. చెలికాండ్రనమావేశము లప్పుడు వీరత్యంతమనోహరముగను, కలుపుగోలుతనముగను మసలుదురు. శీఘ్రకాలములో స్నేహములు జేయుచుందురు. రైలుప్రయాణకాలము చాలును. వీరికి కోపము వేగముగనే వచ్చునుగాని యంతలో నడగిపోవును. దీర్ఘకాలము కక్ష వహింపరు. వీరు ధారాళమైనబుద్ధి గలవారు. దయాసముద్రులు. ఎల్లరను ప్రేమింపదగినవారుగ నుందురు. కాని వీరికి కొంచెము "గీర్వాణ" మధికము. పొగరుబోతుతనముగ గూడ నుందురు. లోనగల రాజసగుణలక్షణ మది. అహంకారము జాస్తి. తమయూహ ననుసరించి, అన్యాయముగ ప్రవర్తించినవారిని యొరులపై నన్యాయముగ నిందారోపణ జేసినవారిని సహింపరు. జ్ఞానహీనులను, సోమరితనముగలవారిని, దేనినైన త్వరలో గ్రహింపలేనివారిని వీరు భరింపనేరరు. తాము మిక్కిలి గౌరవనీయులుగ నుందురు. "దర్జా" గానుండ జూచుచుందురు.

వీరేకార్యమునందైనను న్యాయముగ వ్యవహరించుచుందురు. తాము తలపెట్టినకార్యములన్నిటిని సర్వసామాన్యముగ నిగ్రహించ కొనుచుందురు. ఇతరులొసంగు బహుమానముల నంతకునాలుగింతలు

తిరిగి యీయగల్గినపుడుగాని యట్టివానిని స్వీకరింప నిచ్ఛగింపరు. ఏవిధ ములైనమూఢ, పిచ్చినమ్మకములును వీరికుండవు. కాని స్వమతమందు సరియైన గౌరవము వీరికిగలదు.

వీరిది సున్నితమైన మనస్సగుటచే ప్రతిస్వల్పయంశమునకు ఘన మైన యర్థమును కల్పించి, దానిని తమ కారోపించుకొని తఱచు బాధ పడుచుందు. కొన్ని మానసికముగా కలిగించుకొన్న యసంగతములగు యనుబంధములు వీరలకుగల్గుటయు, నట్టివానికి విఘాతములు సంభవిం చుటయు వీరికి తప్పదు. ఇట్టి ప్రమాదములు వీరికి దైవికములుగాని, నైజములుగావు. ఎప్పుడును నీచపుబనులకు వీరు సమకట్టరు. అందఱి కన్న గొప్పగానుండవలెనని యందఱిచేత శ్లాఘింపబడవలెనని కోరు చుందురు. కాని యితరులొనర్చునది ముఖస్తుతియనిమాత్ర మిట్టె గ్రహింపగలరు. వీరికి కొన్ని అతిహితవులును, గొన్ని అహితవులును జీవనిర్జీవపదార్థములందు గలవు. అందవికారముగా నున్నవారితోకంటె నందముగా నున్నవారితో జెలిమిజేయుచుందురు. అందమనునది చర్మ గతమని వీ రెఱుంగరు. వీరి కహంభావము స్వాభిమానము హెచ్చు. వీరి యాశయములన్నియు ఘనమైనవై యుండును. కొలదివానిపైకి వీరి దృష్టిబోదు. జీవితకాలములో మిగుల నుత్కృష్టమైనదశ వీరికొకటి యుండును. ఒక గ్రామమునకో, సంఘమునకో యెక్కడనో యొక చోట తమరు పెద్దయని యనిపించుకొందురు. వీరికి గుండె, వెన్ను, కండ్లు సంబంధమైన వ్యాధులు సామాన్యముగా గల్గుచుండును. ప్రపం చమంతయు తమనిమిత్తమే సృష్టింపబడిన దన్నట్లుగా మిక్కిలి "సరదా"గా జీవితకాలమంతయు గడపగల్గుదురు.

ఈ వ్యక్తులు సర్వసామాన్యముగా చేయునుద్యోగములు, వ్యవహారములు :—మేనేజర్లు, ఉన్నతోద్యోగులు, ఉపాధ్యాయులు, పరిపాలనాధికారులు, ఫోర్మన్, హెడ్ కానిస్టేబులు, మేజిస్ట్రేటులు, ప్రెసిడెంట్లు, మ్యునిసిపల్, యూనియన్ చెయిర్మన్లు, ప్రధానమంత్రులు. మహారాజులు, రాజబంధువులు, సివిలుద్యోగులు, పార్లమెంటు మెంబర్లు. ఖగోళమందు సూర్యునివలెనే వీరును ప్రతింటిమధ్యనుండి ఉన్నతస్థానము నాక్రమించుకొందురు. గ్రహబలమతిశయించినప్పు డొక్కొక్కప్పుడు వీరుమిక్కిలి క్రూరులుగను, కఠినులుగను, తమదే రాజ్యమనునట్లు నిరంకుశత్వముగను ప్రవర్తింపుచు నితరులకు భరింప, సహింపనలవిగాకుండునట్లు మెలగుదురు. అతిసాహసకార్యము లాచరించుచుందురు. (శని సంబంధమున్నచో కొంతభాగమిట్టిదగును.)

వీరు సర్వసామాన్యముగ నుండు తావులు:—గొప్ప గొప్ప సౌధములు. కోర్టులు, నాటకసినిమా హాలులు, పురమందిరములు, వస్తుప్రదర్శనశాలలు, టీ, డిన్నరు, (Tea & Dinner) పార్టీభవనములు, శుభకార్యగృహములు, శృంగారమైన రమ్యమైన ప్రదేశములు, మిత్రసమాజములు, సభలు.

చంద్రవ్యక్తులు

వీరియొక్క దేహము చల్లగాను చెమర్చునట్లుండునది గాను ఉండును. రవివ్యక్తులది యుష్ణముగాను, పొడిగాను ఉండును. మఱియు వారలకువలె పురుషాకారత ప్రబలముగా నుండక వీరుకొంత సుకుమారముగనుందురు. వీరిముఖము వెల్లబాఱిన వర్ణముగలదై గుండ్రముగా పొంగరించినట్లుండును. వీరి శరీరచ్ఛాయయు తెలతెల్లగగాని, కొంచెము పాలిన చామనచాయగ గాని యుండును. వీరిలోకొంతమంది మిగుల పొడవైన వారుందురుగాని సర్వసామాన్యముగ కుఱుచగ బొద్దుగా నున్నవారే గలరు. వీరిచేతులు గుఱుచగనుండును. కీళ్లయొద్ద పట్టు లేనట్లు అవయవములు పదలుగా గదలుచుండును. ఎప్పుడును యౌవనవంతులవలె నగపడుచుందురు. వీరినయనములు తెలుపుగా గాని, నీల వర్ణముగా గాని యుండును. మిక్కిలి శరీరారోగ్యము గలవారుకారు. కొంచెము ద్వంద్వతత్వము.

వీరు తమ తల్లిని బోలిన యాకృతి ప్రకృతులం గల్గియుండుట సామాన్యము. వీరికి గ్రహణశక్తి యత్యధికము. కరుణాస్వభావులు. దయగలవారు. అందఱయెడలను తల్లివంటి ప్రేమ నగపర్చుదురు. "అమ్మ; బాబు" అనుచుందురు. కాని యప్పటప్పట కొన్ని కళాకళలు వీరికి గలవు. మిక్కిలి యుద్రేకస్వభావులుగ నుందురు. మరొకప్పుడు అధికవ్యాకులచిత్తు లగుచుందురు. మిక్కిలి కదలికగాను చుఱుకుగా

కొకప్పుడు నతిమందముగా మరొకప్పుడు నుందురు. అధికమైన చంచలత్వము వీరియందు గలదు. కాని యెచ్చటనైనను, తాము సరిపెట్టుకొనగలరు. మిక్కిలి శాంతస్వభావులు. ఇంటిపట్టున నుండుట, సంసారపక్షమైన జీవితము వీరి కిష్టముగాని, అధికభోగములు, నలుగురిలోనికి వచ్చుట వీరి కంత హితవైనవి కావు. డాబు దర్పములు, "షోకులు" వీరి కక్కరలేదు. అతిజాగ్రత్తగా నేమివచ్చిపోవునో యనుభయముతో కాలక్షేపము చేయుచుందురు. జగడములన్నను, వివాదములన్నను నా దరికి బోరు. మిక్కిలి పిఱికివారు. ప్రతిదానికి భయమును పెట్టుకొందురు. ఒకరి హెచ్చేమి, యొకరి తగ్గేమి యను బుద్ధి. అందరు సమానమే యను తత్త్వముగలవారు. ఏవిషయమునకు నంతగా పట్టు జేయరు. తేలికగా పోనిచ్చుచుందురు. అన్నిటికి "పోనీలే" అను రకముగా నుందురు.

వీరి కద్భుతమైన యాలోచనము తట్టుచుండును. స్వతః వీరి కసామాన్యమైన యూహాలు కల్గు శక్తి గలదు. అవి సత్యమును దెల్పుచుండును. సర్వదా యాలోచించుచుందురు. ఎల్లప్పుడును సౌమ్యమైన మనసుతో నుందురు. పదిమందికి నిష్టులుగా నుందురు. వీరి కద్భుతాశ్చర్యములతో గూడిన కథలన్న బహుయిష్టము. వీరికి గానమన్నను, చిత్రలేఖనమన్నను, కవనమన్నను అభిలాష గలదు. వీరిలో గొందరు దివ్యదృష్టి అధికమైన వేదాంతజ్ఞానమున్నూ నాత్మాభిమానమున్నూ గలవారుందురు. వీరికి, పొట్ట, రొమ్ము, మెదడు సంబంధమైన వ్యాధులు జనించును.

సీతా—జరిగినవృత్తాంత మంతా చెప్పాను. దానిమొత్తం వినిపించుకో కుండానే నీవు అపోహాప్రాసాదాలు కట్టుతున్నావు. వినిపించుకొంటే తప్పెవరిదో తక్షణం తేలిపోతుంది.

శంక—పిల్లలకిమల్లే ఆడవాళ్లకికూడా ఏడ్పే బలం, దానిమూలాన వాళ్లు సాధించలేని కార్యముండదు. తక్కిన ఎత్తులన్నీ తప్పిన తర్వాత ఈ ఎత్తువేస్తారు. అంతటితో మగవాళ్లఆట కట్టవుతుంది. కడుపులో దుఃఖముండదు, కళ్లలో నీటిబొట్టుండదు; ఉత్తగోలే. పులగాల బుచ్చిలాగ పురాతనగాథలన్నీ ఎత్తి "మొదటినుండి మమ్మల్ని బాధిస్తూనేవున్నారు, రవ్వంతైనా సుఖం లేనేలేదం"టారు. ఆదెబ్బతో మగవాళ్లు ఆడవాళ్లకి లొంగిపోతారు. నీల అమోఘమైన ఆసమ్మోహనాస్త్రం నీమీద ప్రయోగించి ఉంటుంది, "జాతోస్మి" అని నీవు నాకు బోధించవచ్చావు! పర్యవసానం తేల్చు. ఉత్తగోలేనా? నాన్నా ప్రేమైనా ఎత్తిందా నీతో? ఇది నట్టిబూటకమేనా?

సీతా—రామరామ—బూటకంకాదు, నీతోడు. అది చెప్పినమాట విని దానియథార్థస్థితి చూస్తే నా కడుపు చెరువైపోయింది—ఒక మాటచెప్పు. దాన్నేడ్పించడమే పరమపురుషార్థమని ఎంచావా?

శంక—బుద్ధిపూర్వకంగా సర్దాకి దాన్నేడ్పిస్తున్నా ననుకొన్నావా? నేను నిజమాడితే దాని కథ నిష్ఠూరమనిపించింది. వాసుదేవరావు భార్యచెప్పిన మాటలు వింటే నీకూ బోధపడుతుంది యథార్థం.

సీతా—అవి నేను వినకపోలేదు. సందర్భం తెలియక నీవు సందేహిస్తున్నావు. నాప్రశ్నలకి నీవు ప్రమాణపూర్తిగా సమాధానమిస్తే నీసంశయం నశిస్తుంది. శ్రద్ధగా విను. మీరుభయులూ సంప్రతించుకొని ఏర్పాటుచేసుకొన్న ప్రకారం నిన్న రమాకాంతాలయంలో కలుసుకొన్నది, దైవసాక్షిగా మీరు ప్రమాణాలు చేసుకొన్నారు,

నీఫోటో దానికిచ్చావు. ఇంతవరకూ సక్రమంగానే ఉంది. తర్వాత అది యింటికి బయలుదేరింది—ఎంత అతిశీఘ్రంగా ఉంది. అసలే అది సుకుమారి అని ఎరుగుదువుకదా? [illegible] ఉపవాసాలు చేసింది, పైత్యపెంకలో తిరిగి తట్టుకోలేక ఒళ్లుతిరిగి పడిపోయింది. ఇది స్వాభావికమే. ఇందు తప్పేమిటి? వశం తప్పినదానిదా?

శంక—మతిపోయినవాళ్లనుకోవాలలాగు.

సీతా—నీల నేలకూలేవేళకి వాసుదేవరావు దానిని చూస్తూ అది పడి పోకుండా పట్టుకొని శైత్యోపచారం కొంతసేపు చేసేసరికి కొంచెం తెలివివచ్చింది—ఇందు దానిదోషమేమి? న్యాయంగాచెప్పు, వింటాను.

శంక—దానితప్పు లేశమైనా లేదు.

సీతా—మతితప్పి ఉన్నసమయంలో ఒళ్లోదాచుకొన్న ఫోటో పడిపోయింది; పరాయిమనిషి పట్టుకొన్నాడన్న సంరంభంలో [illegible] ఇంటికి పయనమై అడావుడిలో అక్కడున్న ఫోటోసంగతి మరచి పోయింది. వాసుదేవరావు దాన్ని తీయమని చెప్పలేదు, తాను తీయలేదు, ఆప్రశంసే ఎత్తలేదు. ఫోటో నీలవద్ద లేకపోవడానికి హేతు విప్పుడు తెలిసిందా? అదేమయిందో నీలకి తెలియదు.

శంక—ఆవిషయంలో నా కంతపట్టు లేనేలేదు. వాసుదేవరావు భార్య చూసిన దురాచారప్రవర్తనమాటేం చెప్పావు?

సీతా—ఆసంగతీచెప్తాను ఆగు. వాసుదేవరావు భార్య అసలే పరస్త్రీ శంకిని—పెనిమిటిపైని ఆమెకు తగని అనుమానం! అతడు పడుచు దాన్ని పట్టుకోవడం చూడగానే అసూయా పిశాచగ్రస్తయై ఉన్న దానికి వన్నెచిన్నెలు కల్పించి గోరంతదాన్ని కొండంతచేసి, నిశ్చేష్టఅయిన నీలకీ పరదుఃఖకాతరుడైన తనపతికీ ప్రణయచేష్టలు సరససల్లాపాలూ కల్పించింది. అపోహావేశుడవైన నీకు ఆమెమా

టలు వేదాక్షరాలైనాయి. బుద్ధిపూర్వకంగా నీల యేమీ చెయ్య నప్పుడు దానిదేంతప్పు ?

శంక—నీవుచెప్పిందే నిజమైతే నీలవల్ల దోషంలేదు—కాని ఈవృత్తాంతం యథార్థమా ? నామీదొట్టుపెట్టి చెప్పు.

సీతా—అన్ని విషయాలూ క్రోడీకరించి ఇది యథార్థమని నేను రూఢి చేసుకొన్న తర్వాతనే నీవద్ద ఈ ప్రశంస తెచ్చాను. నిజం నిలకడ మీద తెల్తుందంటారు పెద్దలు, తెల్సిందా ? కావాలంటే నా వెంటరా, నీకు రుజు విప్పిస్తాను.

శంక—నీవుచెప్పిన తర్వాత ఇంకా రుజువెందుకు ?—పద, నీలవద్దకు పోయి, క్షమాపణకోరి, దానినాశ్వాసించి, సంతసం కల్గజేసి వత్తాం.

(హనుమయ్య వచ్చును.)

హను—బండిలో సామానువేసి సిద్ధంగా ఉంచాను, మీరు ప్రయాణం కావచ్చును ; త్వరగా పోదాం, బయలుదేరండి.

శంక—బండీలేదు గిండీలేదు—నాసంకల్పం మారిపోయింది.

హను—(నవ్వుతూ) అదినే అనుకొన్నాను ప్రయాణం అబద్ధమని.

శంక—భేష్—సీతాపతీ, నీవురావడం మంచిదయింది—లేకుంటే ఏది ఎలాగు జరుగునో చెప్పలేక పోదును.

సీతా—అలాగు జరికిరా. "సహసా విదధీత న క్రియామ్" మన్నారు.

శంక—నేనెంత అవివేకిని ! నిష్కారణంగా దాన్నెంత కలతపెట్టాను ! త్వరగాపోయి దానిమనస్సు కుదుటపడేలాగు చేస్తాను—హనుమా ! బండి ! వద్దు వద్దు—ఆలస్యమవుతుంది, కాలినడకనే వేగంవెళ్లి దానిల్లు చేర్తాను. భళిరే ! లక్ష్మీదేవి ఎంతపనిచేసింది ! ఎంతఅవివేకం ! క్రోధం సు బ్రహ్మరాక్షసి అయినది ! కారణమూ అతిస్వల్పం, దానిపైని బడిన సందేహసౌధం అత్యద్భుతం, అతిఘోరం—సీతాపతీ,

వాసుదేవరావు వద్దఉన్న పోటోఫుచ్చుకొని నీలకి తిరిగీ బహుమతిగా యివ్వవలసిఉంది, అందువల్ల దానికి సంతోసం ద్విగుణంగా కలుగుతుంది. నీవు ముందుపద, నేను వాసుదేవరావువద్దకు పోయి వస్తాను. (తెరవాలును)

రెండోరంగం—నీలగది

నీల—తలాలేదు, తోకాలేదు—సందేహం మాత్రం ఘట్టి పెరిగింది—నిజానికి ఇక నతని ఊసే తలపెట్టకూడదు—కాని ఇందతని దోషమేమీ లేదు. ఆ లక్ష్మీదేవి మాయలమారి; అతని చెవిలో విషతుల్యమైన ప్రసంగం ఊదింది. అది తలకెక్కి బ్రుని తిప్పి ఆతని కాగ్రిహం తెప్పించింది. ఆవిషిం దిపోవాలి, ఆకోపం అణగాలి—అంతవరకూ నే నేమన్నా, ఏంచేసినా అతడు ప్రసన్నుడు కాడు... వెంకూ! వెంకూ! (అది వచ్చును.) ఏమే ఉత్తరం తీసుకొని వెళ్లిన మనిషి ఇంకా రాలేదు! శంకర్రావుగారికి కలిగిన సంశయం నివారించవలెనని చాలా ఆత్రంగా ఉంది. నిష్కారణంగా ఆయన్ను ద్వేషించి అవమానించాను—ఆయన కోప ముపశమింపచేయుటకు తూలనాడి ఎకసక్కెము లాడాను. వాసుదేవరావువద్దకు పంపిన వాడేమైనాడు?

వెంకు—ఆయన స్వయంగా వస్తూన్నారట—ఈపాటి కొస్తారుంటారు.

నీల—(స్వ) మంచిమాటే. అలాగైతే ఆయన మనస్సులోని కల్మషం పోగొట్టవచ్చును. అది పోయినా పోకపోయినా నాదుద్ధ తీర్చుకొంటాను. ఇంకమీద లెంపలు వాయించుకొని బుద్ధి తెచ్చుకొని మగవారి మొగ్గు కనిపెట్టి ప్రసంగిస్తూంటాను. (వాసుదేవరావు వచ్చును) అదిగో వారు వచ్చినట్లుంది, వెంకూ, నీవు లోపలికి పో. (అది

వెళ్లును)...దయచెయ్యండి. నా విన్నపం మన్నించి ఖుద్దున దయ చేసినందుకు చాలా సంతసించాను. మీకు ప్రయాసం గలిగించి నందుకు క్షమించండి. కూర్చోండి.

వాసు—శ్రమ కేమిలే. స్వయంగా వస్తే చాలా నయంకాదా ?

నీల—తమర్ని రప్పించడానికి తగినంత కారణముంది. కొద్దిరోజులకిందట మీయింటియెదుట ఒకపని జరిగింది; ఆవిషయంలో మీతో నేను ప్రసంగించడం అసంగతమే కాని, దాని ధనరు నాకు అంటింది గనుక మీకు శ్రమ కలిగించవలసివచ్చింది.

వాసు—సరిసరి—కోలుపోయి మద్దెలతో మొరపెట్టుకొన్నట్లుంది. నీ కా ధన రంటిందన్నావు కాని నన్నహర్నిశమూ దహించి వేధి స్తూంది—నామొర్ర వినేవా రేరీ ? నే నెవరితో చెప్పుకోను ?

నీల—మీ కేం మగవాళ్లు...నాయందు దయజూపి నాపక్షాన కొంచెం శ్రమతీసుకొంటె నా బాధ నివారిస్తుంది. అందువల్ల మీబాధకూడా కొంతవరకు ఉపశమించవచ్చునని నాఊహ.

వాసు—అదెట్లో చెప్పు. శక్తివంచనలేకుండా నీ కొరకు పాటుపడ్తానని మనస్పూర్తిగా చెప్పుతున్నాను నమ్ము.

నీల—నాకుసంభవించిన సంకటం మీ గృహిణిగారివల్ల...

వాసు—చాల్చాలు!...దానిమూలకంగానే నాకు ఘటిల్లిన ఘోర దుస్థితినీకు విశదపరిచినా నీ వూహించలేవు...కానీ, అది నీ కేం చేసింది ?

నీల—మా వారికీ నాకూ వైరంపుట్టించి నా బ్రతుకు బండలుచేసింది. నేనామె కేంద్రోహం చేశానుచెప్పండి.

వాసు—(స్వ) ఇదేదో కొత్తవిషయం లాగుంది. (పైకి) ఎలాంటికల హం పెట్టిందో చెప్పు, వింటాను.

నీల—మీ భార్యమూలాన మా వారికి నా మీద అసూయ కల్గింది.

వాసు—నీ యజమానిని మా ఆవిడ మచ్చికచేసుకొన్నదనా నీయభి ప్రాయం?

నీలా—అంతమాట నే ననగలనా? ఆమెకు నాపట్ల సాపత్న్న భావం పుట్టిందనిమాత్రం రూఢిగాచెప్పగలను.

వాసు—ఎందుచేత?

నీలా—ఆ వివరము ఆ రమాకాంతునకే తెలుసును. నిన్న నేను దేహం పైని స్మృతితప్పి నేలగూలినప్పుడు మీరు నాకు ప్రాపయినారా? దానికామె ఏదో అపార్థంచేసుకొని మా వారితో ఏమేమో చెప్పిందట. మనకిద్దరికీకూడను సంబంధం కల్పించింది. ఇదెంత సత్యమో మీరేచెప్పండి.

వాసు—అబ్బా! అదెంత గడసరి! తన కపటవర్తనం కప్పిపుచ్చుకోడానికి పన్నుగడ పన్ని ఉంటుంది. దానిచాతుర్యం చట్టబండలుకానూ!

నీల—అప్పట్లో మనఉద్దేశాలెట్టివో దైవమెరుగును. ఈయపదూరు ఎంతఅన్యాయమో, ఎంతఅబద్ధమో మీకు తెలుసును... నేను జాతి నివేశ్యనే, కాని నాకునీతిలేదా? పరువులేదా? నన్నిలాగు పది మందినోట్లో పడవేయడం భావ్యమేనా? ఆమెకేం లాభం?

వాసు—నీవుచింతిల్లకు—నేను స్వయంగా నీ యజమాన్ని కలుసుకొని అతనిఅపోహం అంతరించేటట్లుచేస్తాను. అతనిపేరేమి?

నీల—బహుశా ఆయన ఇక్కడికే రావచ్చును. ఆయన పేరు శంకర రావుగారు.

వాసు—(ఉలికిపడి) ఆఁ ఆఁ! శంకరరావా?

నీల—ఏమలాగు ఉలికిపడ్డారు? వారితో మీకు పరిచయముందా?

వాసు—పరిచయమా? వట్టిపరిచయమే కాదు... రానీరానీ—వాడి

కొకసారి నా బాహుశక్తి చవిచూపిస్తాను. వాడెంతద్రోహి !

నీల—మీ కంతద్వేషమేం ఆయనపైని ?

వాసు—అతడూ నా భార్యా వీరిద్దరూ కూడబలుకుకొని పన్నినకుట్ర యిది. వాళ్లిద్దరికీ చాలాకాలంనుంచి సంబంధముంది ; అందుచేతనే నీ మీదవలెనే నా మీదకూడా అపనిందమోపారు నీకూనాకూ గాఢమైనమైత్రి ఉందని. ఇదెంతనిజమో – నీవే నిర్ణయించు.

నీల—ఇది కేవలం అసత్యమని ప్రమాణపూర్తిగా చెప్పగలను.—శంకరరావుగా రిట్టిపని చేస్తారని మీరు నమ్ముతారా ?

వాసు—నాకు దృఢమైన నమ్మకముంది—అతనిస్వభావం ఎరిగినవాణ్ణి కనుకనే అతనంటే నాకసహ్యం.

నీల—ఏమో, నేనుమాత్రం నమ్మను. మీమాట నిజమేనా ?

వాసు—నిస్సంశయంగా. నాభార్యతో గాఢమైన పరిచయం లేకుంటే దానికి ఫోటో ఇస్తాడా ? (చూపును) దీన్నెంతో రహస్యంగా అది దాచుకొని ఎంతోగారాబంతో ముద్దుపెట్టుకొని కళ్లకద్దుకోవడం నాకళ్లతో చూశాను. ఇప్పుడేనా నీసందేహం పోయిందా ?

నీల—ఆయన మీ భార్యకీ ఫోటోయిచ్చినారా ? అతని కౌటిల్యం దీనీతో పరమావధి చెందింది—అతడే ఫోటో అన్యులకిచ్చి నాతో కలహించి నన్ను కలతపెట్టినాడు. ఎంత మాయాశీలుడు !—ఆతడామెకు దీన్నివ్వడం నిజమేనా ? మీ రెలా గెరుగుదురు ?

వాసు—ఏమి నీ అమాయికత్వం ! ఆమాట స్థిరంకాకపోతే మా ఆవిడ గుణం బైటపెట్టుతానా ? ఇదిచ్చినవెంటనే దొంగలాగు నాయింటి నుండి అతడు చల్లగాజారాడు. వానికీనాకూ కొంతవాదం జరిగింది, బాగా తలవాచేటట్లు చీవాట్లు పెట్టాను. ఇప్పుడేనా నామాట నమ్ముతావా ?

నీల——వట్టి పోకిరిలాగున్నాడే ఆయన! ఏం శ్రీరంగనీతు లాడా డండీ! ఎన్ని ఒట్లు వేసుకొన్నాడు! ఎన్ని ప్రమాణాలు చేశాడు! ఎంత ప్రేమ విడంబించాడు! అంతా మోసమే కదా! ఏమాయెనాపీ అతనికి చాలడు——వెర్రిబాగులదాన్ని గనుక వేషాలుచూసి భ్రమసిపో యాను. ఇంకాతన్ని నమ్మచాలను. ఈవిపత్సాగరంనుంచి నన్నుద్ధ రించే భారం మీది.

వాసు——నీకేమీ ఫర్వాలేదు, నేనున్నానుగా. వాడికున్న కూశంగివేళ్ల తో పెల్లగించి నీవు నిరపరాధినివని నిర్ధారణచేస్తాను. నేనుచెప్పిన విషయ మతిగుప్తంగాఉంచు; గలభాచేస్తే కార్యంలేదు. శంకర్రా వునీ అతనిప్రేయసినీ గట్టిగాదంచి మెత్తపరచవాలి. అప్పటికి నాకసి తీర్తుంది.

నీల——తిరిగీ తల ఎత్తుకోలేకుండా పరాభవం చెయ్యాలి, అప్పుడనాలి.

వాసు——చేతనైనంత శాస్తి చేసితీరుతాను, ఏమనుకొన్నావ్? (వెళ్లును)

నీల——శంకర్రావుగారి కుత్తరం రాయడం తెలివితక్కువ. అతని మాయమాటలు నమ్మి ఇల్లువిడిచి పోలేదు, ఇది నయమే. ఇట్టి మగవాళ్లు పెద్దమనుష్యులట! చేసేవి కార్తీకస్నానాలు, దూరేవి దొమ్మరగుడిసె లన్నట్లుంది వీరిప్రవర్తన. మనస్సులో నొకతీరు, మాట లింకోతీరు—వేశ్యలమని మమ్మల్ని ఈసడించిన ఈమహా త్ములకన్న మేమే మేలు...ఇచటికి రానక్కరలేదని తిరిగీ జాబు వ్రాస్తాను—ఇంతవరకూ నెరపినమైత్రే చాలును.

(తెరవాలును.)

లతోఁ బూజింపుమని నా కానతిచ్చిరి" యనుచు సంచి విప్పి నూఱు వరాలు భీమకవిపాదములపైఁ బోసెను. తనపాదంబులకు జరిగిన కనకాభిషేకమునకు భీమకవి సంతసింపక కనకంబు స్పృశియించునప్పు డేవగించుకొన్నట్లు మిక్కిలి యసహ్యపడి యాకనకంబును గాళ్లతోఁ ద్రోసి వెనుకకుం జరిగి కూర్చుండి కృష్ణభట్టుం జూచి యిట్లనియె:—

"భట్టుగారూ! మీసింగనామాత్యుఁడు గొప్పలోకజ్ఞుఁడు. కావుననే కన్నులమిఱుమిట్లు గొలుపు సువర్ణంబుఁ జూచినతోడనే యెంతవాఁడైన విధేయుఁ డగునని సింగప్రగడ యభిప్రాయము. భీమకవి యింతమాత్రమునకు లొంగువాఁడు గాఁడు. మీనూఱువరాలు నూఱుచిల్లపెంకులతో సమానము నాకు. ఇది మీరాజుపంపిన కానుక గాదు. నన్నుఁ బ్రసన్నుం జేసుకొని శాపమోక్షణము గావించుకోవలెనని మీమంత్రియే యీధన మంపియుండును. రాజు నిజముగాఁ బశ్చాత్తాపము నొందిన పక్షమున నతఁడు నన్ను రమ్మని యాహ్వానముజేసి సభామంటపము నందుఁ గూర్చుండఁబెట్టి తనకావించిన యపరాధమునకు క్షమార్పణ ముజేసి విద్వాంసుల రావించి సభలో నీనూఱువరాలు నా కాతఁడు సమర్పించియుండును. అందుచే నీరాయబారములో రాజునకు జోక్యములేదని నాయభిప్రాయము. ఇది నిశ్చయమనికూడ నాకుఁ దోఁచుచున్నది. మిమ్ము దూతగాఁ బంపుట, మీచేత నీపారితోషిక మంపుట, సచివుని పన్నుగడ గాని వేఱొకటి గాదు. ఈధనము నాకక్కఱలేదు. వేములవాడలోనినాయిల్లు పరశురామప్రీతియయినను దాక్షారామ పురవాసులు నాయందలి గౌరవముచేత నాకుగృహముఁగట్టించి యిచ్చినారు. మీరాజు గృహనిర్మాణమునకు సాయముజేయకున్నఁ బ్రపంచమున నేఁ దల దాఁచుకొనుటకు రవంతకొంప దొరుకదా? లోకములో నున్నవారికందఱకు మీరాజే గృహము లిచ్చెనా? ఆకాశంబున నెగురు

పత్నులకు, సన్నెఁ జరియుండు నవేఁపులకు, [illegible] సున్నిపొమ్ములకు, నేలఁ బ్రాఁకుసరీసృపములకు నివాసంబులు గల్పించుచున్న [illegible] నా కొక్క కుటీరము దయసేయకుందువా? మేడలు కూలిపోవుఁగాక! మిద్దెలు ఒరిగిపోవుఁగాక! సుందరంబగు మందిరంబులు కూలిపోవుఁగాక! ఇప్పుడున్న గుడిసెగనే నాకుఁ జాలును. ఈధనము నీవే యుంచుకొనుము. ఇది యున్నంతమాత్రమున నేను కుబేరుఁడను గాను. [illegible] త్రమును మలమల మాడిచావను. నాయిష్టదైవతము భీమేశ్వరస్వామి. భీమేశ్వరుఁ డనఁగా శివుఁడే గదా! శివునియిల్లు వల్లకాడు. బట్టలు గొడ్డుతోళ్లు. కంచము పుర్రె. నగలు నాగాభరణములు. [illegible] బూడిదె. 'యథా రాజా తథా ప్రజా' యన్నట్లు 'యథా దేవ స్తథా భక్తః' అన్నట్లుగూడ నాసమ్మతము. దేవుఁ డెట్లుండునో భక్తుఁ డట్లుండును. నేఁగొలిచెడు దేవుఁ డిల్లువాఁకిలి లేనివాఁడు గనుక నేను నట్లు యుండుట యుక్తము. నీవు చాల శ్రమపడి వచ్చితివి, నేను ని[illegible]వముగా మాటాడితి నని భావింపకుము. నామనోగతమైన భావములను దాఁచక త్రికరణశుద్ధిగాఁ జెప్పితిని. నీ వీమాట లన్నియు నీయజమానితోఁ జెప్పవచ్చును. వాని కాగ్రహము వచ్చినను నాకు భయము లేదు. "నిరంకుశాః కవయః" అన్నారు పెద్దలు. కవికి బంధముల నిర్బంధంబులు లేవు. వారు తృణీకృతపురందరులు, సర్వతంత్రస్వతంత్రులు. స్వేచ్ఛానువర్తులు. మహామహిమాన్వితులు. అందుచేత [illegible]రాక మీయిచ్చవచ్చినట్లు మీ రుండుఁడు. బాణము ప్రయోగించిన తరువాత నది వెనుకకు రాదు. ఇచ్చిన శాపము మరల మరల్చుటకు వీలులేదు. మనస్సు మారినప్పుడు గాని శాప ముపసంహరించుటకు వీలు లేదు. అగౌరవపూర్వకముగా గంగభూపాలుఁడు నాహృదయమునఁ జేసినవ్రణ మింకను బచ్చిపచ్చిగా నున్నది. మీమంత్రిమాట లాపుం[illegible]

మీఁద నుప్పువెట్టిన స్తోత్రమ్నవి." అనుచుండఁ గృష్ణభట్టు మెల్లగా "మహాత్మా! మామంత్రిగారు మిమ్మును నొప్పింపవలెనని యీకానుక పంపలేదు. మిమ్ముం బ్రసన్నుం జేసికొనుటకే పంపినారు. మహారాజుగారి సమ్మతి లేక యీకానుక పంపినారని మీరు భావింపఁ దగదు. అమాత్యుఁ డేమి చేసిన నది రాజునకు సమ్మతమే యని మనము నమ్మవలయు"నని బదులు చెప్పెను.

ఆ మాటమీఁద శీమకవి చెండియు నధిక్షేపపూర్వకముగా నిట్లనియె—"అమాత్యుఁ డేమి చేసిన నది రాజున కిష్టమే యని యెఱుఁగుదు. రాజులతత్త్వము తెఱుఁగుదు; మంత్రులస్వభావము తెఱుఁగుదు, రాజులు గంగిరెద్దులు. గంగిరెద్దునకు విద్యలన్నియును నేర్పి యలంకారము జేసి యజమానుఁడు తనయిష్టమువచ్చిన ట్లాడించును. గంగిరెద్దు వానిమాట కెదురుసేయదు. తలయూఁపించుమన్న నాడించును. కాలు వంచుమన్న వంచును. నడువుమన్న నడుచును. మంత్రి యను గంగిరెద్దువాఁడు గీచినగీఁటు దాఁటక రాచగంగిరెద్దులు సేయుమన్న చేఁతలు చేయును. అంతఃపురంబు లనునాలయంబులలో రాజదేవతలను బ్రతిష్ఠించి, మంత్రు లనునర్చకులు కైవారంబులను మంత్రంబులం బఠించి, నామమాత్రంబునకుఁ గార్యనివేదనంబులఁ జేసి ఫలంబు లన్నియుఁ దామే యనుభవించుచుందురు. శిలారూపమైన దేవతావిగ్రహమువలెనే రాజు కన్ను లుండియు లోకముం జూడఁడు. చెవు లుండియు మొఱలు వినఁడు. నో రుండియు రాజనీతి పేరుబెట్టి యెవరితోడం బలుకఁడు. పాదము లుండియుఁ గదలఁడు. హస్తము లుండియు వానిని వినియోగింపఁడు. అట్టిరాజులకడ మంత్రులపన్నుగడ లన్నియు నిరాఘాటముగా సాగుచుండును. మంత్రులవంటిదుర్జనులు లోకమున లేరు. రాజులమనస్సులు విఱిచి మంత్రులు లేనిపోనియుద్ధములు గల్పించి లక్ష

లకొలఁదిమానవులను జంపింతురు. మంత్రిరాక్షసులు తాము హాయిగా మందిరంబులయందు సుఖించుచు, మాయామర్మము లెఱుఁగని పౌరజానపదులను బురికొల్పి యుద్ధమున కంపి, ప్రాణంబులకు నాలుబిడ్డలకుఁ దలిదండ్రులకుఁ బాపుదురు. రాజుపేరుబెట్టి భరింపలేనిపన్నులు ప్రజలపైఁ గట్టుదురు. పరదేశంబులనాక్రమింతురు. గృహారామక్షేత్రంబుల నాశము సేయుదురు. గ్రామంబులు పరశురామప్రీతి జేయింతురు. స్త్రీలం బురుషుల బానిసీలుగాఁ జేయుదురు. దేశంబులు కొల్లగొందురు. కోటానుకోట్లుధనము పాడుసేయుదురు. ఈమంత్రులు రాజుపేరుబెట్టి, దేశాభిమానముపేరు బెట్టి చేయనిదోసము లేదు; చేయనిమోసము లేదు. జగద్వంచకు లన్న మంత్రులే. లోకద్రోహులన్న మంత్రులే, వృషభము నాశ్రయించియుండు గోమారులవలె వీరును రాజు నాశ్రయించియుండి పీడించుచుందురు. వేయేల? పరమపాపాత్ములగు నీమంత్రులనిమిత్తము భగవంతుఁడు పూర్వమున్ననరకములు గాక క్రొత్తనరకములు కొన్ని సృజింపవలయు. అప్పుడు గాని యీ సచివులయకార్యములకుఁ దగినశిక్ష జరుగదు. కావున మీరాజు మంత్రియుక్తిమతముప్రకారము నడచునని వేఱే చెప్పనక్కఱలేదు. నీ వింక బోవచ్చును. ఇవి యినుపగుగ్గిళ్లు గాని మినుపగుగ్గిళ్లు గావు. "శామ్యే త్ప్రత్యపకారేణ నోపకారేణ దుర్జనః" అని కాళిదాసు చెప్పినట్లు దుష్టుండు ప్రత్యపకారముచేతనే లొంగును గాని యుపకారముచేత లొంగఁడు. శాపఫల మొక్కమా అనుభవించినతరువాత మీరాజు పుటముబెట్టిన బంగారమువలెఁ గళంకరహితుఁడై వన్నెకెక్కునులే. ఇది నాని మేలుకొఱకే వచ్చినదని నమ్ముము. నీ విక్కడ నుండిన ఫలములేదు వెంటనే యరుగుము" అని భీమకవి దర్బాసనమునుండి లేచెను.

ఆయనతో వాదించుటయు నక్కడ నిలుచుటయు నిష్ప్రయోజనము లని కృష్ణభట్టు తెలిసికొని తానును లేచి మొదటఁ జేసినయట్లే భీమకవిపాదములకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి సెల విమ్మని వేఁడి చిన్నవోయిన మొగముతో విషాదపూరితమైన హృదయముతో గవీశ్వరునియిల్లు విడిచి, దాక్షారామము విడిచి సేవకసమేతుఁడై పోయెను.

కృష్ణభట్టుయొక్క సందేశ మేమగునో యని సింగనమంత్రి విచారించుచు దూతరాక కెదురుచూచుచుండెను. కృష్ణభట్టు చిన్నవోయిన తనమొగమే కార్యఫలముం దెలుప నమాత్యుని సందర్శించి కవికిం దనకుం జరిగిన యావద్వృత్తాంతము బూసగ్రుచ్చినట్లు వాని కెఱిఁగించెను. అమాత్యుఁ డాకథ విని "కళింగసామ్రాజ్యమునకు దైవము విముఖుఁడై యున్నాఁడు. హతవిధీ! నీ సంకల్పము నాకు వేఱుచున్నట్లు గనఁబడుచున్నది. మానవమాత్రులము మే మేమి సేయఁగలము" అని నిట్టూర్పు విడిచి మాటలాడక యూరకుండెను. కృష్ణభట్టు సెలవుపుచ్చుకొని గృహంబున కరిగెను.

ఎనిమిదవ ప్రకరణము

ఆహాహా! రోహిణీ! యీపండువెన్నెల యెంతమనోహరముగా నున్న దే. ఎంత చల్లగానున్న దే! చంద్రుఁ డనఁగా లోకములను దపింపఁ జేయనిసూర్యుఁ డనఁగదా! ఈనిశాలక్ష్మి సౌందర్యము వర్ణింపవే! యని కళింగరాజపుత్రికయైన చంద్రమణి దాసియైనరోహిణింబిలిచి పలికెను.

"అమ్మా! దాసీపుత్రికను నేనేమి వర్ణింపఁగలను? మీవలె నేను చదువుకొన్నానా? కవిత్వములు చెప్పఁగలనా? ఏదో మీ సేవ జేసి

బ్రతుకుచున్న దానికి వర్ణింపఁగలశక్తి యెట్లువచ్చును? మా తల్లిదండ్రులు చిన్నప్పుడు నాకుఁ జదువుచెప్పించలేదు" అని రోహిణి బదులు చెప్పెను.

"అట్లైన నేనే నాశక్తికొలఁది వర్ణించెద, సావధానురాలవై వినుము" అని చంద్రమణి యతిమనోహరముగా నున్న యా వెన్నెలరేయి నిట్లు వర్ణించెను.

"రోహిణీ! భగవానుఁడైన చంద్రుఁడు మన రోహిణీకాంతుఁడు రాయఁడు. అయాచితముగా నే పేదలకు, భాగ్యవంతులకు, సమానందము గలిగించుచున్నాఁడు. తనకడ సహాయముగాఁ గాంతి లేకపోయినను మిత్రుఁడైన సూర్యునివద్దనుండి తెచ్చిన్న కాంతి నాకాశదేశంబులోనుండి ప్రజాబాధాకరముగానున్న వేఁడిలేని వెలుఁగుఁ జల్లదనంబు నట్లైడ వెదఁజల్లుచున్నాఁడు. పరోపకారపరాయణులైన యుదారచరితులు తమకడ ధనంబు లేకున్న ఋణముచేసనైనా ధనము నితరులకడఁ దెచ్చియైన లోకులయక్కఱలఁ గడుపుచుందురుగదా! పగలెల్ల దివాకరుని చండకిరణములచేత సంతాపము నొందిన జనంబులకుఁ దాప మడఁగునట్లు కిరణంబు లనియెడి చిన్నచిన్న క్రొవ్వులచ్చాపములు శీతకరుఁడు చల్లఁదనంబును బన్నీరువలెఁ జల్లుచున్నాఁడు. ఈ నిశాలక్ష్మి సౌందర్యము కన్నులపండువై యెంతయానందకరముగా నున్నదో చూడుము! ఆనిశాలక్ష్మికి జందమామ మొగము. చందమామలోనున్న నల్లనిమచ్చ మొగముమీఁది కస్తురిబొట్టు. ఆకాశ మామెకొప్పు. చుక్కలు కొప్పులో ముడిచినమల్లెపూలు. ఈ పండువెన్నెల యామె చిఱునవ్వు."

"ఇటువంటి యూహలు మాకుఁ దోఁచవు. పసుపుఁ దాఁచవు. వివాహము కావలసినదానవు. చదువుకొన్న దానవు గనుక నీకిట్టి వంటి

తలంపులు కలుగుచుండెను. ఈరాత్రి యాకాశములో నీవెన్నెల నీకు హాయిగా నున్నదని నాకు, నాకంటుచు చలిగలిగించుచున్నది. విరహతాపముగలవారికిది మనోహరముగా నుండునేమో గాని నాకుం గాదు."

"ఛీ! నోరు మూయుము విరహతాప మెవరికే?"

"విరహతాపము నీకుఁగలదని యనలేదమ్మ! సామాన్యముగా మదనతాపము విరహతాపముగలవారి కిది సహ్యముగానుండు నని నేను వింటినిగనుక యట్లంటిని."

"చాలుచాలు! అతిప్రసంగము కట్టిపెట్టుము. ఈమహానంద సమయమున గురువుగారిదగ్గఱ నేర్చుకొన్న యొకానొక శ్లోకము నాకు జ్ఞప్తికివచ్చుచున్నది. ఆశ్లోకమును దాని యర్థము జెప్పెద వినుము.

శ్లో. జటా నేయం వేణీ కృతకచకలాపో న గరళం
గళే కస్తూరీయం శిరసి శశిలేఖా న కుసుమం
ఇయం భూతి ర్నాంగే ప్రియవిరహజన్మా ధవళిమా
పురారాతిభ్రాంత్యా కుసుమశర! కిం మాం ప్రహరసి?

అర్థము తాత్పర్యము వినుము! మగనికొఱకై నిరీక్షించుచున్న యొకానొక కాంత మన్మథు నుద్దేశించి యిట్లన్నది—ఓయి, మన్మథుఁడా! నన్నుఁ శివుఁడని భ్రమించి నీ బాణములతో నన్ను గొట్టుచున్నావేమి? నేను శివుఁడను గాను నాతలవెండ్రుకలు జడగా నల్లుకొన్నాను గాని, యిది జటాజూటము గాదు. కంఠమున నేను బూసికొన్న కస్తూరి గాని, గరళము గాదు. నేను తలలోఁ బెట్టుకొన్నపూవుగాని యిది చంద్రరేఖ గాదు. నా శరీరమున నున్నది బూడిద గాదు. భర్తృవియోగముచేత జెంగగొనుటచే శరీరము తెల్లవడినది. నా జడజూచి, నల్లనికంఠముజూచి, తలమీఁది పూవు జూచి, పాండించిన నా శరీరముఁ జూచి శివుఁడని నన్ను భ్రమించుచున్నావు కాఁబోలు!

అనవుడు నవ్వుచు రోహిణి యామెతో నిట్లనియెను. "అమ్మా! విరహతాప మనఁగానే కోపపడి యతిప్రసంగముచేయవద్దు. నోరుమూయుము అని నన్ను మందలించితివి గదా యిప్పు డీశ్లోక మేల చదివితివి? ఎన్నో శ్లోకములు కంఠపాఠముగా నీకు వచ్చియుండఁగా నెవ్వతెయో యీ శ్లోకరూపముగాఁ జేసినశోకము జ్ఞప్తికిఁ దెచ్చుకొననేల? ఆమెను గొట్టినట్లే మన్మథుఁడు శివుఁడను భ్రాంతిచేత నిన్నుఁగూడఁ గొట్టుచున్నాఁ డని నే నర్థచేసికొనవలెనా యేమి దీనింబట్టి?"

"ఛీ! ఊరలేనిది పేరఁబిలిచెదవు. అని గాదు నా యభిప్రాయము. రసవంతమైన శ్లోక మగుటచే నిప్పుడది జ్ఞప్తికి వచ్చినది చదువుకొన్నాను లేనిపోనియసందర్భకల్పనలు చేయకు." అని చిఱునవ్వునవ్వి చంద్రమణి వెండియు నిట్లనియె:—

"ఓసీ! రోహిణీ! చాళుక్యు లేవంశపువారే."

"చాళుక్యులు చాళుక్యవంశమువారే"

"నీది వట్టినుట్టితల రోహిణీ! చాళుక్యవంశము సూర్యవంశములోఁ జేరినదా? చంద్రవంశములోఁ జేరినదా యని నేనడిగినప్రశ్న."

"చంద్రమణీ! సూర్యవంశమో చంద్రవంశమో నే నేనెఱుఁగుదునమ్మా. ఈవంశవృక్షములు నా కెందుకు? వారితో సంబంధబాంధవ్యములు చేసికొనువారికిఁ గావలెను. మఱచిపోయినాను. చొక్కరాజుగారు చాళుక్యులే గాదూ! అందుచేత వారివంశచరిత్రము నీ కవసరమైనది."

"రోహిణీ! చాల గడుసుదనము నేర్చికొన్నావే. మునుపు వెఱ్ఱిదానివలె నుండెడుదానవు."

"అమ్మా, చంద్రమణీ! రాజాంతఃపురములలోనున్న వెఱ్ఱిముండయైనను నాలుగైదు మాసములలోఁ గడుసుబుఱ్ఱ యగును. భ్రమర

పెద్దవికావడంచేత మూసుకోలేకపోయి పీడరించుకొన్నారు; తమమ్మ దలబాధ తప్పించుకొన్నగ మనుష్య కాంత అయిన ఒక్క—సత్యభామే. ఆమెనుచూసి సురభామినులందరూ మనసారా మానుషత్వం కోరుకొన్నారట ఈ యల్లిబాధ తప్పించుకోడానికి! ఈ కల్పన మనోహరంగా ఉంది. మనుష్యులకంటె దేవతలు గొప్పవారే! హీనపదవి కోరుకొనే వాళ్లుంటారా? అట్టి ఘటనాసందర్భం నిర్మించిన కవి చాతుర్యం మెచ్చ తగినది.

4. ప్రోడవుగాన నీపలుకు పోలదు కాదనరాదుగాక యీ
 పీడని తాపవేదనల వేగెడు చెన్నటిమేన ప్రాణముల్
 కూడి వసింపనోర్వ వివిగో చనుచున్నవి యేల ప్రీడయుం
 గ్రీడయు నాకు హారమును గీరము జూతము గీతముం జెలీ?

(కవికర్ణరసాయనము)

ఇందు విరహిణి వర్ణించబడ్డది. ప్రియవియోగానలజ్వాలలచేత ఒక ముగ్ధ తపించబడి సిగ్గుచేత మనస్సులోనిమాట చెప్పలేక అమితబాధ పడుతూంటే ఒక ప్రౌడస్త్రీ ఆమెదుఃఖము సహనయించడానికి ఆటలాడుదామనీ, చల్లని ముత్యాలహారములు మెడలో వేసుకొమ్మనీ, మామిడి తోపునకు పోయి తిరుగుదామనీ నిర్బంధించగా ఆ ముగ్ధ "నా ప్రాణాలు పోతున్నవి, నా కేదీవద్దం"టూ జుగుప్సచేత ఇచ్చిన జవాబు ఈ పద్యం. ఇందు విరహవ్యథావర్ణన ఎన్నికైనది—ఇంతకన్న దీనతరంగా వర్ణించడం కష్టం—"ప్రాణాలు ఇవిగో పోతున్నవంది"—దీనితో కరుణారసం తుదముట్టింది. విసుగుమాట లాడేటప్పుడు నైరస్యపదాలు వాడుతాం—"సందార్థమందు గిగ్గీలగు" అని వ్యాకరణసూత్రం:—ఉదా. "చెప్పరాదు, గిప్పరాదు; విరహం గిరహం. వీటిలో గిప్పరాదు," "గిరహం" అనేమాటలకి అర్థంలేదు. పైని ఉల్లేఖించిన పద్యంలో

నిందార్థకంగా వ్రాసినమాటలు ప్రకృతిసమంజసములే—ఇందు ఇంకో చిత్రముంది. ఈపద్యములోని పదాలుఅన్నీ సార్థకములు! కీరం అనగా చిలక, గీతం అంటే పాట, క్రీడ అంటే ఆట; ఈ మూడున్నూ నాయికాపరిస్థితులలోనివే! ఇట్టి రసవంతములు, యోగ్యములైన, సార్థక పదములు వాడటం ప్రశంసనీయం; కవినేర్పు మెచ్చదగినది. అందరూ చేసేకల్పన తానుచేస్తూ దానికి మెరుగుపెట్టినాడు. ఇట్టి కల్పన ఆంధ్ర వాఙ్మయమందు తరుచుగా కాన్పించదు.

5. పెనిమిటిచేయు పుణ్యజనపీడనవృత్తియు తండ్రిభంగముం
తనయు ననంగభావమును తమ్మునికార్శ్యము జూచి రోసి స
జ్జన పరిరక్షు శౌర్యనిధి చారుశరీరు కళాప్రపూర్ణు స
వ్యసనధికస్య చేరె జితవైరినికాయుని కృష్ణరాయనిన్.

ఈ పద్యమందు కృష్ణదేవరాయప్రశస్తి ఉంది, ముఖ్యాంశం అతన్ని (జయ) లక్ష్మి చేరిందట—ఇందుకు కారణం—ఆమెకు విష్ణుమూర్తి కుటుంబస్థితి రోతకల్గించిందట. ఎట్లంటే పెనిమిటి ఎప్పుడూ పుణ్యజనులను పీడిస్తాడట, ఇది మంచిపనికాదు. ఇచ్చట పుణ్యజనులు అనే పదమును కవి శ్లేషించాడు—దానికి పుణ్యాత్ములనీ రాక్షసులనీ రెండర్థాలున్నవి—పుణ్యజనులను బాధించడం ఒక అర్థంలో మంచి పని, ఇంకోఅర్థంలో చెడుపని; తండ్రి భంగం పొందాడు. ఇక్కడ భంగానికి రెండర్థాలు—గర్వభంగం, మానభంగం మొదలైనవని ఒక అర్థం, కెరటాలు కలదని (సముద్రం) ఇంకోఅర్థం—కుమారునికి (మన్మథునికి,) శరీరమేలేదు, అట్టివాడున్న నిండులేదు; ఇక తమ్ముడు (చంద్రుడు) దినదినం క్షీణిస్తూంటాడు. ఇందుకు రెండు గొప్పకారణాలున్నవి. అతనికి పాండురోగం, క్షయరోగం ఉన్నవని కవి ప్రసిద్ధి. రెండోది కృష్ణపక్షమందు చంద్రకాంతి క్షీణించడం అనుభవసిద్ధం. తన

కాప్తులూ ప్రసిద్ధులూ కుటుంబయశస్సు నిల్పవలసిన నలుగురికీ శాశ్వతమైన సుగుణాలున్నవని గ్రహించి రోసి లక్ష్మి పెనిమిటికి (విష్ణుమూర్తికి) విడాకులిచ్చి పూర్ణసద్గుణుడైన కృష్ణదేవరాయని చేపట్టిందని కవి కల్పించాడు—ఇది మానవప్రకృతిసిద్ధకార్యం, అందరినీ సంతసింపచేస్తుంది. ఈ పద్యం చాటువు కావడం చేత కవినెరుగ వీలులేదు.

6. ఇంతుల నేచుపాతక మదింతటనంతటబోదు సాంద్రతన్
కాంతక నిన్ను ఘోరతమమై ఘనమై అపహత్కళంకమై
వంతలబెట్టి ఆరుపదివక్కలు సేయక పూర్వపక్షమం
గంతుల కేమి చూచెదవుగా తుది నీ బహుళార్తిఖేదముల్.

వసుచరిత్రం.

వియోగులకు చంద్రుడంటే కిట్టదు; చల్లనివైనా అతనికిరణాలు వాళ్ళని బాధపెడ్తాయి, అందుచేత వాళ్ళు తన్ని నిందిస్తారు—దీనికే "చంద్రోపాలంభన" అని పేరు. ఈపద్యంలో నాయిక చంద్రుని బాధ కోర్వలేక అతనికి శాపంపెట్టుతూంది. చంద్రుడా! ఓ విరహులపాలిటి యముడా! నిరపరాధిని అబలనైన నన్నిలాగు బాధించడం పాపం సుమా, ఇది సాధారణంగా ఊరకపోయేది కాదు. నాలాగే నిన్ను కూడా వంతలపెట్టుతుంది కొద్దిరోజులలోనే. ఇప్పుడు శుక్లపక్షం కనుక నీ ఆటలుసాగి దినదినప్రవర్ధమానాలవుతున్నవి. పున్నమదాటి బహుళ పక్షంరానీ, నీవు పొందేశిక్ష విను. ఈపాపం ఘోరమైన చీకటిగా (రాహువుగా) నూరి నిన్ను మింగుతుంది. ముక్క ముక్కలుగాచేసి (కళలు బహుళపక్షంలో క్రమంగా తగ్గిపోవును), దినదిన ప్రవర్ధమాన (ఘన)మై (మేఘమై) నీ ప్రభతగ్గించి ఎన్నటికీ పోనిమచ్చఅయి నిన్ను పలువిధముల బాధిస్తుంది. బాధించినవాళ్ళని తిట్టడం, వాళ్ళు ఎక్కువబాధల పాలుకావాలని కోరడం, వాళ్ళు వంతలపాలైతే సంతసించడం

మానవధర్మాలు. ఈ బాధలను చంద్రునికి సంభవించే సహజఘటనల (Phenomena) తో పోల్చడం చాలాబాగుంది. దుష్టశిక్షణ ఆనంద దాయకం. అందులోనూ బలహీనలైన ఆడవాళ్లని బాధించినవాళ్లకి కఠినశిక్ష కావలసిందే.

7. ఐందవకురంగి నిదురించు హాయి చరమ
నగహరిణశృంగకండూయనమున పరిణ
తరవిగర్భ భరాకులత నుదయదిశ
క్రందు ఘనకపోతీరవకైతవమున....చాటువు.

ఇందు చంద్రాస్తమయం, వేకువ కలకలం వర్ణించబడినవి. పశ్చి మాద్రి అనే మగలేడి చంద్రునిలోని ఆడలేడిని తన (శృంగముల) కొమ్ములతో గోకుతూండగా ఆడలేడి హాయిగా నిద్రపోయిందట— తూర్పుదిశ అనేకాంత సూర్యుడనే కుమారుని కనేముందు నొప్పులు సహించలేక మూల్గుతూ ఏడుస్తూన్నదట. ఇదే కపోతీరవంవలె మనకు వినబడుతూన్నది. ఈకల్పన మదికెంతో ఇంపుగానుంది, ప్రకృత్యనుసారి.

8. రత్నకూటవిహారగౌరవమె కాని
యెందు కుస్పృష్టియెఱుగని యింద్రుపదము
లపుడు నిజమౌళిరత్నకూటాగ్రసరణి
గూర్చె నుచితంబుగా వసుక్షోణిభర్త.
వసుచరిత్ర

వసురాజింటికి దేవేంద్రు డతిథియైరాగా చేసినసత్కారమిందు వర్ణింపబడ్డది. సత్కారము అతిథినిబట్టి మారుతుంది. అతడు తన యింట్లో ఏప్రకారం వర్తిస్తాడో అదేరీతిని అతన్ని గౌరవించడం ఉచి తం. ఇప్పుడువచ్చిన ఇంద్రుడు మేరువుపై సంచరించేవాడు, మేరువు రత్న స్థగితమైన చప్పరములు కలదికావున అతనిపాదములకు రత్నకూట

విహారం సహాజం—వాటికి కుస్పృష్టి (భూస్పర్శ) లేదు కాబట్టి వాటి కర్హమైన గౌరవం చేయడానికి వసురాజు తనకిరీటమందుకల రత్న సంచయముపై నుంచేటట్లు పాదాక్రాంతుడై మొక్కినాడట—వసురా జేవిషయమందూ కుస్పృష్టి (కకీర్తి) చూపలేదు. కవి మంచి కల్పనచేసి శ్లేషవల్ల కార్యం సాధించాడు.

9. తారాసస్యము పండినన్ గగనకేదారంబునం చంద్రికా
నీరంబారగ కోసి తద్రుచిఫలానీకంబు ప్రాతర్మహా
సీరిగ్రామణి తూరుపెత్తెనన తోచెం తూర్పునం తెల్పు త
ద్దూరన్యస్త పలాలరాశిక్రియ నిందుండేగె నిస్సారుడై.

వసు చరిత్ర.

ఇది చంద్రాస్తమయవర్ణన—ఇందు ప్రతివస్తువుకీ ఉపమానం కల్పించి పరికోతకి గౌరవం తెచ్చాడు కవి—ఆకాశం, పొలం—నక్షత్రాలు, పరిగింజలు—వెన్నెల, సీరు—తూర్పుదిక్కు, పెద్దకాపు—తెల్లవారు వెలుగు, తూర్పారిన ధాన్యరాశి—నిస్సారమైన చంద్రబింబం, దూరంగా పోసిన పొల్లుపోగు. ఈకల్పన సర్వజనవేద్యం, ప్రకృతిసిద్ధం, ఆనందదాయకం—కవితశ్లేషతో, కూడి రసవంతము.

10. సమయమహర్షి బోధగుణశాలి మహోదయభూమిభృద్వ్రతం
సమునకు ప్రాగ్వధూటియెడ చక్రహితుండు నశేషదేవతాం
శమునగు సూనునిందలచి సాంధ్యమహోమయహోమవహ్ని దీ
ప్తముగనొసగ్చె తారచరుభక్తశతాహుతి పూర్వకంబుగాన్.

వసు॥

కొడుకు కలుగవాలని కోరినవాళ్లు పుత్రకామేష్టి చేయవాలని వేదానుశాసనం—మంచి ప్రాజ్ఞుడైన ఒకఋషి ఉదయాద్రి అనేరాజుకి ప్రాగ్దిశ అనేభార్యయందు సూనుడు కల్గవాలని సంకల్పించి పుత్రకా

మేష్టి చేసినాడని కవి కల్పన—సూర్యోదయం వర్ణనాంశం; సూర్యోదయాన్ని పుత్రకామేష్టితో పోల్చి శ్లేషవల్ల అతిచిత్రంగా కవి కృతకృత్యుడైనాడు. ఈపద్యంలోని ఉపమానోపమేయాలు వివరిస్తాం—సమయం (కాలం), ఇష్టిచేసేఋషి—ఉదయాద్రి, రాజు—ప్రాగ్దిశాకాంత, రాణి—కుమారుడు, సూర్యుడు—సాంధ్యరాగం, హోమాగ్ని నక్షత్రాలు, ఆహుతి (అగ్నిలో వేల్చే పదార్థం, అన్నంమెతుకులు) ఇందు చిత్రమైన శ్లేషగలపదాలు—మహోదయభూమిభృద్వరము (చక్రహిత) సూనుడు. మొదటిదానికి—గొప్పదైన ఉదయాద్రి అనిన్నీ, సంపన్నుడైన రాజని; రెండోదానికి, కొడుకు, సూర్యుడని అర్థద్వయముంది.

ఇంకోరకం చిత్రకవిత చూపి ఈవిషయం సంక్షేపిస్తాం—

అళిఘటమీన కేసరి శరాసనగోమకరంబులం కచం
బుల కుచనేత్రమధ్యమున భ్రూకటిజంఘికలన్ జయించి ని
స్తులత సజాంగనాధిక యశోనిధియైన యవక్రవృత్తికిం
కలికికి నివ్వెడ న్మిథున కల్పన యోగ్యమటంచు బల్కిరన్.

వసుచరిత్ర

ఈపద్యమందు గిరికాదేవి వివాహానికి మిథునలగ్నం యుక్తముహూర్తమని చెప్పి అందుకు కారణం ఆమె తన తనుర్లావణ్యంచేత ఇతరరాసు లన్నిటినీ ధిక్కరించిందన్నాడు. ఇట్టి కల్పన చిత్రంగా ఉంటుందేకాని మనోరంజకం కాదు.

కవి ప్రత్యక్షజ్ఞానంపైని తన కల్పనాచాతుర్యమూ బుద్ధివైశద్యమూ ఆరోపించి రచన చేస్తాడు. ఆకవిత మన చిత్తములలో ప్రసరించి పలురకముల రసములు పుట్టించి రంజింపజేస్తుంది. ఇట్టి అనుభవజ్ఞానమూ దాన్ని ప్రకటించే నేర్పునకున్నూ (కవితా) కళాసత్యత (artistic truth) అని పేరు. తనకు ఇంద్రియగోచరమై తన మనోవేగములను

ఉత్తేజన మొనర్చిన విషయములు గూఢార్థమైన మాత్రము ప్రకాశించక కవి వాటిని తన కల్పనలో కొన్ని, శాస్త్రానికి ప్రతికూలం కాకుండా, దాన్ని కేవలం అనుసరించకుండా, రచన చేస్తాడు. ప్రతివిషయంలోనూ అతని మనోభావవేగాలు హత్తి ఉంటాయి—కొన్ని వేళలందు వైజ్ఞానికవిషయములను కూడా ఉపయోగిస్తాడు. "ప్రకృతి పరివర్తనశీల" అనే విషయం భవభూతి జనస్థానవర్ణనలో ఎలాగు నిర్దేశించాడో చూడండి—

పురా యత్ర స్రోతః పులిన మధునా తత్ర సరితాం
విపర్యాసం యాతో ఘనవిరళభావః క్షితిరుహామ్
బహోర్దృష్టం కాలా దపరమివ మన్యే వనమిదం
నివేశః శైలానాం తదిదమితి బుద్ధిం ద్రఢయతి॥

ఉత్తరరామచరిత్ర అం II శ్లో 27.

పాయలు తిన్నగా మారె నేరులందు
విరళతయు సాంద్రతయు మారె విటపులందు
తడవులకుగన్న వని దోచె తదపరముగ
అచలముల గుర్తు నమ్మించె నదె యిదంచు.

అంతర్బాహ్యప్రకృతిఘటనలలో ఏవి తన కల్పనామనోవేగాలను ఉత్తేజనం చేయడాని కనుకూలములో వాటిపైకే కవిదృష్టి పారుతుంది. మహాకవుల విచారములూ కల్పనలూ గంభీరములు ; వాళ్లు కొన్ని వేళలందు తత్వజ్ఞులు దార్శనికులు కూడా అవుతారు. విజ్ఞానమందు (Science) కాని దర్శనము (Philosophy) లందు కాని క్రొత్తవిచారములు (Views) ఉత్పన్నము లైనప్పుడు వాళ్లు వాటిని తెలుసుకొని సంతసిస్తారు. వాటిని తమ కవితయందు వాళ్లు ప్రత్యేకంగా ఉల్లేఖించకున్నా, ఆభావాలు కొద్దిగానో గొప్పగానో స్ఫురిస్తూంటాయి; కాబట్టి కవికి

విజ్ఞానంతో సంబంధం ఉండవనరాదు. దినదినాభివృద్ధి నొందిన నూతనావిష్కారాలూ నవానుసంధానాలూ ప్రబలుతూండటం దానికీ కవితకూ వైరుధ్యం కనబడడం వింతకాదు. విచారములు వృద్ధిపొందేటప్పుడు మనోవేగాలు వాటితో సమంగా పరుగెత్తలేక వెనకపడుతాయి. అందువల్ల కవి సాధారణంగా పూర్వవిచారములనే కాని కొత్తవాటిని అవలంబించడు. వస్తుతః ఈ కొత్తతత్త్వాలు (truths) మనస్సుకి పట్టి మనోవేగాలుగా మూరడానికి చాలాకాలం పట్టుంది. ప్రతిభాశాలులు వాటిని కొద్దికాలంలోనే గ్రహించి, ప్రకృతి పరివర్తనా లనుభవించి, శాస్త్రజ్ఞానానికి ఆధ్యాత్మికార్థం త్వరలో తెలుసుకోగలరు. వైజ్ఞానికులు కాని కవులూ, కవులుకాని వైజ్ఞానికులూ తమ సిద్ధాంతాలు దేశకాలానుసారములైన పరివర్తనాల తాకకునిల్చేటట్లు దృఢమైన రీతిని స్థాపించవలెను. కల్పనాశక్తి ఉపయోగించడంలో కవి నిరంకుశుడే, కాని అతడు చేసే రచన కేవల భావనామనోవేగాల నాకర్షించడమే కాకుండా హేతువాదానికి (Reason) కూడా సరిపోవలెను.

కొందరు కవులు ప్రకృతిని వర్ణించేటప్పుడు సన్నిహిత సంబంధం లేని విషయాలూ ఉపదేశాలూ జోడిస్తూంటారు. వర్ణనకీ ఉపదేశాలకీ చాలా తేడా ఉంది; ఉపదేశించడం మంచిపనేకాని వర్ణనతో దాన్ని కలిపినప్పుడు వర్ణనోద్దేశం చెడిపోతుంది. మందుకి తగిన అనుపానం వాడాలి కాని అనుపానం హెచ్చిస్తే మందు గుణమివ్వదు. ఒకకవి సాయంకాలాన్నిలాగు వర్ణించాడు :—

వ్యసనిన ఇవ విద్యా క్షీయతే పంకజశ్రీః
గుణిన ఇవ విదేశే దైన్యమాయాంతి భృంగాః
కునృపతిరివ లోకం పీడయ త్యంధకారో
ధనమివ కృపణస్య వ్యర్థతామేతి చక్షుః ॥

(వెంకోబా—కవి)

వెం—అయ్యా! పంతులుగారూ నమస్కారమండి. నేను ప్రత్యేకం బొంబాయినుంచి తమకోసమై వచ్చేను. తమరురచించిన సావిత్రి, లవకుశ, హరిశ్చంద్రనాటకాలను గురించి మా కంపెనీవాళ్ళతో వేనోళ్ళపొగిడేను. వాటిని ఫిలిములుతీయిద్దామని తమఅనుమతి కొరకు వచ్చేను.

కవి—చాలాసంతోషమండి. నేటికి నా వ్రాతఫలించింది. పెద్దవాణ్ణి నేనుపోయినా అవిశాశ్వతంగా వుంటాయి.

వెం—చంద్రుని కో నూలుపోగులన్నట్లు ఏదో తమర్ని సంతోషపెట్టదల చుకున్నాము. ఆ మూడుకథలకీ ఏదో తమరు శెలవియ్యాలి.

క—నా యందభిమానము తమవంటివారికికలిగి ఇంతపనిచేస్తానంటే నేనువద్దంటానా ఏమనుకునుచెప్పండి. మీరేకనిపెట్టాలిగాని. అంద ర్నీ ఎలాసత్కరిస్తున్నారో అలాగే నా పుస్తకాలపేరునుబట్టి మీరే ఆలోచించాలి, పెద్దవాణ్ణి నా అవసరంచూసి.

వెం—మేమునిచ్చేది తమబోటివారికి ఒకనెలఖర్చుకైనా చాలదు. కాని తమరన్నట్లు తమ పేరు తరతరాలగా ఫిలిములో ఉండిపోతుంది. ఇదివరకు మేమునాటకానికి రు 50/ లు చొ॥న ఇచ్చితీసుకున్నాము ఇతరులదగ్గిరనుంచి. నాకుమీయందున్న అభిమానంమూలాన్ని, తమప్రఖ్యాతినిబట్టి, రచనామాధుర్యాన్ని బట్టి నాటకానికి ఒకశత మానం ఇచ్చుకుంటాము. తెలుగుఫిలిములకు రాబడిలేదని మా కంపెనీవారు మానేస్తామంటే వాళ్ళతో నేనుదెబ్బలాడి తమగ్రంథా లనుగూర్చి ఎంతో చెప్పివచ్చేను, మళ్ళీవాళ్ళకి తెలుగుఫిలుముల్లో రుచికలిగిద్దామని.

క—నాకు ఒక్కొక్కపుస్తకానికి మూడేసిమాసాలు పట్టిందండి వ్రాసే సరికి. మీరుకష్టంచూసేనా ఆలోచించాలి.

వెం—ఇప్పటికవులనిపించుకొనేవారు మూడురోజుల కొకనాటకంవ్రాసి బాలకవులు, పిల్లకవులు, మధురకవులు అనిపేర్లుపెట్టుకుని ఎన్నో పుస్తకాలు మా కంపెనీకి పంపించేరు. అవన్నీవొదిలిపెట్టి మా కంపెనీవారితో మిమ్మల్నిగురించే చెప్పి ప్రత్యేకం ఇక్కడికొచ్చింది ఎందుకు ? ఈ మాటికిలాచూడాలి తమరు. వీటిమంచిచెడ్డలు చూసి ఇంకారెండుమూడునాటకాలు తమవి నేనేతీసుకొంటాను.

క—బొమ్మతీసేటప్పుడు ఏమైనాసవరణలు కావలిస్తే నేనుదగ్గిరుండ వలసి ఉంటుందాండి ?

వెం—అక్కరలేదండి. మీ బోటిముసలులను బాధపెట్టవలసివస్తుందనీ, కాస్తదారుఢ్యమైన కవులైతే మా మాటవినరనీ వాటిల్లోకావలసిన కుదింపులువగైరాలన్నీ మేమే చూచుకొంటాము.

క—నేనే రంగానుకూలముగా బాగాతగ్గించివ్రాసేను కథలు. ఇంకా కుదిస్తే భావాలుపోవండీ ?

వెం—కవివ్రాసిందల్లా మేముఫిలిముతీస్తే మూడింటడబ్బు ఒక్కటే మింగుతుంది. కొన్నిచోట్ల ప్రేక్షకులకురుచించేటట్లు నూతనహాంశాలుకుక్కాలి, కొన్నిచోట్ల కథకుసంబంధించినవైనా పోర్షనులు తగ్గించాలి, మీరువ్రాయనిచోట్ల చదవగలిగే పెద్దనటకులకు క్రొత్తపద్యాలు తగిలించాలి, ఆడపాత్రలకు ముఖ్యంగా ఎక్కువపాటలు అతకాలి, ఎన్నున్నాయండీ. కవి వ్రాసినందుకు పడినకష్టంకంటె రెట్టింపుకష్టం మేమీసవరణలకుపడాలి. మీ కవేంతెలుస్తాయి ?

క—అయితే తెలియకఅడుగుతాను—కథపెద్దదని తగ్గించి, చిన్నదని పెంచి, అక్కరలేనిచోట్ల పాటలుకుక్కి, కావలసినచోట్ల పద్యాలు

పీకేసి, మనుష్యులనుబట్టి కథసవరణచేస్తే ఇహాకవనేదీ, వాడిపుస్తకమనేదీ ఎందుకండీ—

వెం—కవిపేరునకుగాని మేముఇచ్చేది, పుస్తకానికికాదు. కవివ్రాసిన కథ ఫిలిముకుసిద్ధమయ్యేసరికి సీతాకోకచిలుకంతగా మారిపోతుంది. ఫలానాప్రసిద్ధికెక్కిన కవిపుస్తకమంటే కాస్తడబ్బొస్తుందని ఆశ మాకు. నటనఎలాగున్నా పేరుపడ్డనటకులంటేచూడండి ఎలాడబ్బొస్తూందో.

క—కవికి నటుడికి ఉన్న బాంధవ్యమేదో బాగాచెప్పేరు.

వెం—మనమంతా ఒకకూటంలోవాళ్ళమే కాదూ. ముందుమీరు, తరువాతనటకులు, మీయిద్దరిమధ్య పాకులాడేవాళ్ళము మేము, గ్రామఫోనుకంపెనీలవాళ్ళూను.

క—కవివ్రాసిన భావస్ఫూర్తి కథలను సినిమాలవారు 'తారుమారు' చెయ్యడంబాగుండడంలేదని అనేకపత్రికలలో పెద్దలంతా వ్యాసాలు-

వెం—ఆ—వారిఉపన్యాసాలకేమి! అరగంటకూర్చుని అరటావుకాగితం గాలికేడని మారాబడులుమాన్తామా. డబ్బుకోసమేనా ఎవడే వ్యాపారంచేసినాను. దానికోసం మేము ఎన్నిమార్పులు, మార్గాలు అవలంభించాలో అన్నీచేస్తాము. వ్యాసాలువ్రాసే వ్యక్తులున్నారనీ, ప్రబలంగాప్రచురించే పత్రికలున్నాయనీ—మాపద్ధతులు వదుల్తామండీ. వ్యాసబోధలామాకుకూడెట్టేవి ప్రజలసంతోషమా చెప్పండీ. వేళవుతూందినాకు. సాయంత్రంవచ్చి తమకిసొమ్మిస్తాను. శెలవు తీసుకుంటాను.

క—చిత్తము. అలాగే. (వెంకోబా వెళ్ళును.)

క—(తనలో) సద్భావాలు, లోకానుభవము, అక్షరజ్ఞానములేని శుంఠ కవులంతా బయల్దేరి మాబోటిపెద్దకవుల్ని ఒకమూలకిజేర్చేశారు.

మూడునాటకాలకీ కాపీరైటు మూడువందలా! రామరామా! నాటకపాళ్ళిచ్చేరునాకు నాటకానికి రు 150/-లు ఆడుకుందుకు. అంతకంటె తగ్గించేసేరు సినీమావాళ్ళు. అయితే వాళ్లతప్పేమీ లేదు. మాకథకృతులూ అలాగేపడిశేయి. పోనీ—యీడెబ్బుతో నామనుమడికి అక్షరాభ్యాసము, మాఅమ్మాయి పురుడూ గడుస్తాయిగదా. ఎలాగాఅని బెంగెట్టుకున్నాను. మంచిసమయంలో వచ్చేడుపాపముపీడు.

(తరువాత పదిరోజులకు రావుగారిట్రూపు బొంబాయి వెళ్ళుచూ రైలులో)

భూషణం—ఏమండి రమణయ్యగారూ! మనరావుగారూ, ఆడాళ్లేగాని, మనంనోచుకోలేదూ ఇంటరుక్లాసులోకూర్చోడానికి.

రమ—(హేళనగా) అబలల్ని ఆందోళనలేకుండా కూర్చోపెడదామని. మనబండిచూడు ఎంతలొడిట్రొక్కిడిగాఉందో ఇసంతోను.

భూ—పోనీవాళ్లని ఆడాళ్లబండిలోకూర్చోపెట్టి తనుమనతోపాటు ఇక్కడకూర్చుంటే మీరన్నమాటే. తనతోవస్తున్నవాళ్లను మన్నిపమూలోపారేసి తనుసుఖపడ్డమేనా. మనవేనా మోటశరీరాలు!

ర—దారిలో పాపము వాళ్లకి దాహాలు, టిఫినులు వగైరా అవసరాలుంటే ఆయన దగ్గిరుండాలని. [నతో

భూ—ఈయనతత్వమేయిదండి. ఇంకాముందుచూడండి మనవస్తఈయు

(రెండుపూటలు భోజనాలులేక ఉదయం 6 గం॥కు బొంబాయిలో దాదరుస్టేషను జేరేరు.)

స్టేషనులో భాష తెలియనికూలీలతో బాధపడిపడి చివరకు ఇవతలపడ్డారు. ఇక్కడ బళ్లవాళ్లమాటకూడా తెలియదు. కొంత

నేపటికి ఎవరో ఇంగ్లీషునచ్చిన సాహేబుకు ఎడ్రసుకాగితం చూపించగా అతను "మొహాతాంగాగన్నుకి" తీసుకువెళ్లమని బళ్లవాళ్లతో హిందూస్తానీని చెప్పేడు. కొంతసేపటికి అక్కడచేరేరు.

రావు—(తక్కినవాళ్లతో) వెంకోబా మనకిచ్చిన ఎడ్రసు ఇదేనా! ఇక్కడఎవరూలేరే. గేటు తాళంవేసేరు.

భూ—మనమువచ్చేసరికి స్టేషను కేవస్తానన్నవాడు బంగాళాదగ్గిరకూడా లేడే! ముందు బళ్లవాళ్లని పంపించెయ్యండి.

అక్కడ జంక్షనులోఉన్న బీటుకనిస్టీబువచ్చి సామాను దారికడ్డంగాపెట్టేరని వాడిభాషలో గట్టిగాదబాయించి, గోడవారకు పొడుగునాసర్దించి, ఒకరూపాయి లంచంపుచ్చుకుపోయేడు. ఎండలో నెత్తినిగుడ్డలేసుకుని గోడపొడుగునా పెట్టెలమీదకూర్చున్నవీళ్లని వచ్చేపోయే జనమంతా పరకాయించి చూసిపోతున్నారు. ముఖ్యంగా అందులోఉన్న ముగ్గురాడాళ్లనీ అనుకోండి. ఆదారినివెళ్లే ఒక పెద్దమనిషికి రావు కంపెనీఅడ్రసు చూపించేడు. అతను రావునుతీసుకెళ్లి అక్కడ ఒకషాపులోఉన్న టెలిఫోనులో ఆకంపెనీ మేనేజరును పిలిచి వీళ్లువచ్చినసంగతి చెప్పేడు. కాని ఆమేనేజరు వెంకోబా ఎక్కడికో వెళ్లేడనిన్నీ, వచ్చేక పంపిస్తాననిన్నీ చెప్పి ఇంకేమడిగినా జవాబివ్వలేదు. ఆసంగతి రావువచ్చి అందరితోనూచెప్పేడు. పదకొండుగంటలయింది. పాపము వీళ్లెప్పుడూ అలాంటిపట్టణములు వెళ్లినవాళ్లు కారుగనుక వెర్రిముఖాలేసుకుని కూర్చున్నారు.

భూ—పోనీ ఆమేనేజరు తనెవరినైనాపంపి తలుపుతీయించకూడదూ మన్నిలాగ రోడ్డుమీద నిలెయ్యకపోతే.

రా—వాడికేమి సంబంధమూ అంతా కంట్రాక్టరుదేగాని. ప్రేక్షకులు మన్ని ఏప్రశ్నఅడిగినా కంట్రాక్టరునే అడగమని మనమనడంలేదూ.

(రత్నావళికి నీరసంయెక్కువై సోమవస్తూంది.)

రా—భూషణం! పాపము రత్నావళికి ఇక్కడ ఏహోటలునుంచేనా కాస్తకాఫీ తెచ్చిపెడుదూ, నీరసంగాఉందిట. ఇవిగోడబ్బులు.

భూ—నేను దారితప్పిపోతానేమోఅని భయమండీ! యీబళ్లు, కార్లు, జనాన్నిచూస్తే భయంగా ఉందినాకు. ఎక్కడచూసినా కంగారే.

రా—అయితే నేనేవెడతాను. (వెళ్లును)

భూ—(తనలో) ఈయనకు రత్నావళిఒక్కత్తే కనిపించింది నీరసంగా ఉన్నమనిషి, మేమంతా మాటరాక ఏడుస్తూంటే. రైలులోనే కాని ఇవతల వాళ్ళకి సేవచెయ్యలేకుకాబోలీయన. అక్కడ సుఖం మరిగినమనిషి ఇక్కడదానికి కాఫీనీళ్ళైనా తేలేడూ.

(రావు కొంతసేపటికి ఎక్కడాకాఫీదొరక్క 'టీ' తీసుకువచ్చి ఇచ్చేడు. పన్నెండయింది. ఒకకారులో వెంకోబా బంట్రోతుతో దిగేడు.)

వెం—(రావునుచూసి) అయ్యా! క్షమించాలి. అర్జంటుపనిమీదెళ్ళేను. స్టేషనుకేవద్దామని ఆయత్తపడ్డానుకాని, అక్కడ పనిఅయిందికాదు. (గేటుతాళంతీయించి సామాను లోపలపెట్టించేడు.) అందరూ ఆ కుళాయిదగ్గిర స్నానాలుచెయ్యండి. నేనుహోటలునుంచి భోజనాలు తీసుకొస్తాను. రాత్రినుంచి వంటమనిషిని కుదురుస్తాను. (వెళ్ళును)

శర్మ—ఒరేభూషణం,—ఈబంగాళా పేరుగొప్పేగాని ఇంతపాడఔపోయిందేమిరా! క్రిందదుమ్ము, పైనిబూజు, గచ్చుపోయింది, పెంకజారింది. ఏమరేంజిమెంటురా వెంకోబాది!

భూ—నామరూపాలులేని తెలుగుముఖాలకింతకంటే యేంకావాలి. ఇప్పటికేనాలోపలపడ్డాము రైలుదిగిన రెండుజాములకి నయం. స్నానంచేసి ముందు మెతుకులకేడుద్దాం రా. అవెప్పుడుకళ్ళబడతాయో.

శ—మంచిముక్కున్నావుగాదూ. ఇదే ఏఅరవపాళ్ళోఅయితే వాళ్ళకి స్టేషనుకే కాళ్లొచ్చును, ఏశుభ్రమైనమేడో యిద్దురు.

భూ—వాళ్ళకిపటిందుకేడివడెయ్యు మసిచావ యిలావుందని అఘోరించక.

(అందరూస్నానాలుచేసి సొమ్మసిల్లి చెట్లక్రిందపడుక్కున్నారు, ఒంటిగంటయింది.)

శ—రావుగారూ, వెంకోబా మనకింకా అన్నదర్శనం చేయించలేదు. వీడిదంతా మొగగొట్టువ్యాపారం లాగుంది. ముఖంచూపించి మళ్ళీ పోయేడెక్కడికో. అన్నమూలేదు, అర్థాన్నమూలేదు. అందుకే దూరప్రయాణాల్లో ఏ మినపరొట్లో, ఏ ఉప్పుడుపిండి వూరగాయో పట్టుకెళ్ళమని ఊరికే అన్నారా మనముసిలాళ్ళు. వీడేదో వచ్చేసరికి వెలిగిస్తాడనుకున్నాము. రోజూ టిఫినువేళకి మనకన్నమేనాదొరకలేదివ్వాళ.

భూ—ఎవళ్ళనీలక్ష్యపెట్టని నాటకజనం ఫిలిమువాళ్ళకి లొంగిపోవడమంటే ఇదే. పాపము నాటకకంట్రాక్టరు ముందుడబ్బిచ్చినా, సదుపాయాలుచేసి మంచిబసకుదిర్చి క్రొత్తల్లుళ్ళలాగ మేపినా మనం నాటకం నాటికి రాకపోవడమో, వచ్చి వెళ్లిపోతానని బెదిరించడమో, పోర్షనురాక ఏక్షనుతగలెయ్యడమో, ఎన్ని అవకతొకపనులేనా చేస్తాము. దోవతెరగని ఊళ్లో, భాష తెలియని జనంమధ్య, యీపాడడిపోయిన బందిలుదొడ్డిలో మనవస్తచూడండి ఎలావుందో. ఇదిచూస్తేనా మనకిక నాటకకంట్రాక్టరంటే కాస్తజాలి పుడుతుందేమో. ఈ వరసచూస్తే మళ్ళీమనూరు ఎలాచేరుకుంటామో అని భయవేస్తూంది. మా వాళ్లంతా వద్దంటూంటే బావుకుందామని వచ్చేము సినిమాలో పడ్డమేచాలన్నట్టుగా.

(వెంకోబా భోజనాలుతీసుకొచ్చేసరి. మాటతెలియని సరి రాత్రి వాడు పెట్టించిందితిని ప్రాణాలుసలుపుతున్నసరికి పరామర్శింపవలసియుంది.)

రా—అయ్యా, వెంకోబాగారూ, మంచితీర్థపువాళ్ళనెవ్వరినైనా తెప్పించగలరా మాకు. చాలమంది ఇలవాంతులున్న వాళ్ళున్నారు.

వెం—ఇక్కడ తుస, ద్రాక్షారసపు సపటాకులు దొరుకుతాయనుకున్నారేమిటి. ఇక్కడవన్నీ అరిచేతిదళసరిని ముదరపింతలపాకుల్లా గుంటాయి. అవి నాలుకను మొద్దుచేసి మాటలుపలుకనియ్యవని మేము పక్కర్లకెవరికీ సప్లయిచెయ్యమండి. నేను ఒకగంటలో వంటమనిషిని, సామాను పంపిస్తాను. నాకు వేరేపనుంది పోవాలి.

భూ—(తనలో) లౌక్యసమాధానాలకి ఫిలిముకంట్రాక్టరు ననిపించుకున్నావురా బాబు.

రా—అయ్యా, మీరుమమ్మల్ని ఒకకంటితో చూస్తేనేగాని మేము అనాథులమై చచ్చిపోతాము ఇక్కడ. చుట్టముక్కలుకొనుక్కుందుకేనా మాకు వీళ్ళభాషరాదు.

వెం—ఇక్కడ చుట్టలుమాత్రం దొరకవండి, అంతా బీడీలేగాని. రేపటినుంచి నేనుఎక్కడికీవెళ్ళక మీతో నేనుంటాను రిహార్సలులుచేయిస్తూ. అందుకే ఇతరపనులన్నీ తెరిపిచేసుకుంటున్నాను. శెలవు. (వెళ్లును)

భూ—(రావుతో) చూసేరాండి, తమలపాకులకిచ్చిన ఉపన్యాసమూ, చుట్టలకిచ్చిన సమాధానమూను. మరి రెండురోజులుపోనేక వీడు తిన్నగా అన్నమేనాపెట్టేట్టు లేదు ఈ ధోరణిచూస్తే. మనసులో మనవూళ్లో ఎన్నిసదుపాయాలనుగూర్చి చెప్పేడండీ! ఇక్కడికొచ్చేక బోడిమల్లయ్యల్ని చేస్తున్నాడుమన్ని. క్రమేపీ ఇంకా నిజమవుతాయి ఫిలింకంపెనీలనుగురించి విన్నకథలన్నీని.

Regd. No. M. 3275 సంవత్సరచందా రు. ౨—౦—౦

రాజపోషకులు :

1. శ్రీవేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ జమీందారువారు.
2. మ॥ రా॥ శ్రీ॥ మంత్రిప్రెగడ నరసింహపంతులుగారు, మదరాసు.
3. ,, మంత్రిప్రెగడ సాంబశివరావుగారు, గుంటూరు.

శ్రీఅడ్డేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రింపబడి, చెలికానాడ వేంకట్రామయ్యగారిచే ప్రకటింపబడియె 9640–35.

[illegible]

సంపాదకులు :—చెలికువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము ౧ } రాజమహేంద్రి. జనేవరి 1936 { సంచిక ౧౦

విషయములు

మనవి

ఈపత్రిక ప్రారంభించి దాదాపు సంవత్సరం కావచ్చింది. వి. పి. పి. ద్వారా [illegible]దా వసూలు చేయునెడ చందాదారులు మనియార్డరు చేసినప్పటికంటె మా [illegible] అధికముగా ఖర్చులగును. దయచేసి చందా (రెండురూపాయిలు) త్వరలో

మ. నిరయంబున్ యమబాధలుం బుధులు వర్ణింపంగ గ్రంథంబులం,
గురుసాజన్ మెయి, యంగకింబులు నడంకన్, భీతినై నాలకిం
తురు ; తల్లక్షణముల్ జనుల్ గనుచు నిందున్ నిచ్చ సంసారమం,
దెపసం బొందుదు ; రేమి మాయయిది? దేవా ! భక్తచింతామణీ.

ఉ. సనభిప్రాయము నీకు గల్గిన మహేశా ! నాయెడన్, వేఱుగా
హ్యాసి నేత్రప్రాణికిఁ దోఁప దెన్నఁడును ; నిన్నే నేఁ ద్రిశుద్ధిం బ్రభూ !
ప్రణిమిన నిచ్చలు గొల్తు ; విశ్వమయ ! త్వత్పాదార్చనాతత్పరున్
సగయాంతః కరణంబునం గను ననున్ ; సద్భక్తచింతామణీ.

శా. సౌభాగ్యము గల్గ, వచ్చి పదసాన్నిధ్యంబునన్ నిల్చు, దే
వా ! కల్యాణధురాధరం ; బది యభావం బైన, గవ్వైన ద
క్కవ్వ కలంగు బడకుండు ; ద్వత్కృపను గల్యాణప్రదంబున్, సతం
బొకాత్రించి భజింతు నిన్నుఁ ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. ఆలింపంగదనయ్య నామొఱలు ; విశ్వాధీశ ! జాలం బిఁకన్
పాలింపం గదనయ్య ; జంకుడిపి, నన్ సంతోషనార్థిం గృపం
దేలింపంగదనయ్య ; లేరెవ రొరుల్ దిక్కెవె ; భద్రంబుగాఁ
బాలింపంగదనయ్య నేనకని దేవా ! భక్తచింతామణీ.

మ. శ్రవణర్క్షాన్విత పౌర్ణమాసిశుభమాసంబందుఁ దోల్బంచమిన్,
యుగసర్గంబున భానువారమున, నాయుస్సింకఁ గొంతుంటచే
సుఖంగాంకించితి నేను బుట్టినదినం, బారోగ్యవంతుండనై
భసదవ్యాజకృపం ; బ్రణామమిదె ; దేవా ! భక్తచింతామణీ.

మ. గిరిగెన్ నేఁటికి నెన్నదొక్కటనయోఁ డానంద కానంద వో,
వానః షష్టి నీయునఃప్రణామంబును గసం బాటిల్లె విశ్వేశ ! నా ;
కుదుకారుణ్యముచేత నీ విడిసయాయుష్కాలమున్ వ్యర్థతన్
బొందయుం జేయక, కైత నిన్ బొగడుకొందున్ ; భక్తచింతామణీ.

బుధవ్యక్తులు

ఈ వ్యక్తులు పొడవై, తిన్ననై, సన్ననైన దేహముగలవారు. ఒడలు వీరిది శీతలముగ, పొడిగనుండును. శరీరచ్ఛాయ చామనచాయ. ముఖము కోలగనుండును. ముఖావయవములన్నియు సొగసుగనుండును. వీరు క్షణక్షణమునకును ముఖవైఖరిని మార్చుచుందురు. వీరిది సన్ననైన నాసిక. పెదవులు పలుచగ రెండును దగ్గరగ కలిసికొని యుండును. కనుబొమ్మలు, తఱుచుగలేకున్నను, పొడుగ నున్నట్లుండును. ఎత్తైననుదురు. శిరోజముల చివరలుంగరములుగ చుట్టుకొను చుండును. గడ్డము త్వరలో మారుచుండును. చేతులు, పాదములు, వ్రేళ్ళు, మిక్కిలి పొడవుగా నుండును. మఱియు నతిచుఱుకుదనము గలవిగా గాన్పించును. వీరు స్వతస్సిద్ధముగ చుఱుకుదనము కదలిక గలవారు.

వీరికి ప్రపంచజ్ఞాన మధికము. వీరద్భుతమైన గ్రహణశక్తి గలవారు. విషయముల భిన్నభిన్నములుగ విభజించి పరిశీలన జేయుచుందురు. అందు ముఖ్యాంశములను నేర్చుకొందురు. సర్వవిషయములను జాగ్రత్తతో పరిశీలించుదురు. వానిని స్వానుభవములోనికి తెచ్చుకొని పరీక్షించి నిదర్శనముగ జూతురు. హేతుపూర్వకముగ మాటలాడుచుందురు. ఎక్కువగ, పర్యవసానముల నెఱింగినపిమ్మట కారణముల గల్పించుచుందురు. వాద ప్రతివాదములయందును చర్చలయందును వీరిని మించగలవా రుండరు. ఏలన వీరికిగల శబ్ద చాతుర్యవాక్పటుత్వ, ధోరణు లప్రతిమానములు. వీరలకు జ్ఞాపకశక్తియు నమితము. జ్ఞాన సంపాదనకై సదా ప్రయత్నింతురు. తమకు దెలిసిన యంశముల నితరుల కెఱింగించుట వీరికి బహుయిష్టము. అధిక

సంభాషణాభిలాషులు. భోజనముసయితము మఱచిపోవుదురు. చదువుటయం దాసక్తిమెండు. ఎప్పుడును చదువుచుందురు. కాని కల్పిత సంబంధమైన కట్టుగ్రంథము గాక, ప్రకృతిని మానవుని గుఱించిన యదార్థవిషయములు గలట్టివే చదువుచుందురు. ఏసంగతినైనను, స్పష్టముగా విపులముగ జెప్పుట, అట్లే వ్రాయుట వీరి కలవాటు. బుద్ధి నుపయోగించి చేయవలసిన కార్యములనే జేయుచుందురు. మఱియును, వ్రేళులయొక్క నైపుణ్యము వలన నగు పనులయందు సైతము వీరు సమర్థులు. శరీరదారుఢ్యము కావలసిన కార్యములవైపునకు బోరు. ఎప్పుడును విశ్రాంతి లేకనే యుందురు. పైన నెప్పటికప్పుడు తొందరపనిలో నున్నట్లు గూడ నగపడుదురు.

ఏ రతివినోదముగను, హాస్యముగను నవ్వుపుట్టించునటుల మాటలాడుదురు. మిగుల చతురత్వమును వీరికి గలదు. ఎట్టిపనులయందైన వీరు నేర్పరితనమును జూపుదురు. సభలయం దుపన్యాసము లిచ్చుట వీరికి మహాప్రీతి. మానవస్వభావములను బాగుగ గుర్తెరుంగగలరు. కాన నెట్టిమిత్రులతో నెట్లు మాట్లాడవలయునో కనిపట్టి సమయస్ఫూర్తిగ మాట్లాడుదురు. ఇట్లుండ వీరు చాల ప్రమాదకరమైనట్టి మనుష్యులుకూడ. కపటప్రవర్తన, "మంత్రాంగముచేయుట" చమత్కృతి వీరికి బాగ జేతనగు. పై కతిపెద్దమనుష్యునివలే కనబడుచు నెంతద్రోహమునైనను జేయగలవారు. జన్మతః గణితశాస్త్రము వీరికి తెలిసియుండును. అదియునుగాక నితరశాస్త్రములయందును విమర్శనాపరిశోధనలను జేయుదురు. ధనసంపాదనయందును యధికవాంఛగలవారు. వర్తకముజేయుటయందు వీరికి సమర్థతగలదు. లాభముతీయగల చాకచక్యము, జనుల నాకర్షింపగల పలుకుబడి వ్యవహారమును నవరించుకొనగల్గు కౌశలము వీరికి గలవు. వీరలు ప్రయాణముచేయుట

కిచ్ఛగించుచుందురు. పిల్లలన్న వీరికి బహుప్రేమ. పెండ్లియందుమిక్కిలి అనురాగము హెచ్చు. వీరు భోగాసక్తులుగారు. మానసికమగు సౌఖ్యమునే కోరుచుందురు. చిన్నతనమందే వీరికి వివాహమగును. భార్య రూపవంతురాలై యుండును. వీరికి ఊపిరితిత్తులకు, నరములకు, చేతులకు సంబంధించిన వ్యాధులు జనించును. అనిత్యమైన [illegible] సక్కఅలేని యలజడికి పాలగుచుందురు.

వీరిలో భాషాపాండిత్యముగలవారు వ్యాఖ్యాతలు, ఉపాధ్యాయులు, వార్తాపత్రికలకు వ్యాసములు వ్రాయువారు, నూతన గ్రంథముల పుస్తకములమ్మెడువారు, అచ్చాఫీసువారు, గుమాస్తాలు (గ్రంథాలయపు గుమాస్తాలు, ఉత్తరప్రత్యుత్తరముల వ్రాయు గుమాస్తాలు) మొదలు పనిచేయువారు. బస్సుడ్రైవర్లు, కండక్టర్లు, వ్యాఖ్యానకర్తలు గణితశాస్త్రజ్ఞులు, ప్లాన్లుగీయువారు, ప్రకటనలుచేయువారు (advertisers) మొదలగు సామర్థ్యముగలవారు సెక్రటరీలు, రెజిస్ట్రార్లు, ఉపన్యాసకులు ప్రచారకు వాండ్రు, మతాచార్యులులోనగువారు నుందురు. వీరియందు వీరు కచేరీల లోను, పాఠశాలలలోను, గ్రంథాలయములలోను, పోస్టాఫీసులలోను రైలుస్టేషనులలోను, బుక్కుడిపోలలోను స్టేషనరీ దుకాణములలోను నగపడుచుందురు.

కుజవ్యక్తులు



ఈజాతివా రెక్కువ పొడవుగ నుండరు. సరిసమానముగ నుందురు. శరీరబల మమితముగ గలవారు. వ్యాయామముచేయువారి శరీరాకారమును బోలియుండును వీరి దేహము. కండరములతో గూడి గట్టిదై మంచికట్టుగా నుండును. వంగరు. నిలబాటుగ నుందురు. భుజములు వెనుక కొఱగియుండును. వీరు మిగుల నారోగ్యవంతులు. వీరి శరీరఛాయ యెఱుపురంగుగ నుండును. దేహ ముష్ణముగ నుండును. శిరస్సు కొంచెము చిన్నది. శిరోజము లంత సలుపుగా నుండవు గాని యెక్కువగ నుంగరములు జుట్టుకొనును. ముఖము గుండ్రముగ నుండును. నేత్రములు పెద్దవి. నిర్భయమైన చూపు. కనుబొమ్మ లొత్తుగ నుండును. నోరు విశాలమైనదై పైపెదవి క్రిందిపెదవికన్న దళసరిగ నుండును. ముక్కు పెద్దది. చెవులు చిన్నవై శిరస్సు నంటియుండును. కాళ్ళు పొట్టిగ లావుగ నుండును. ఎముకపుష్టియుగలవారు. వీరి కంఠధ్వని గంభీరమైనది. పాదముల వెడల్పధికము పొడవుకన్న.

వీరు గొప్ప పరాక్రమశాలురు. బలమైనవారు. శరీరదారుఢ్యమునకు గోను మనోదారుఢ్యమును గలవారు. అపాయమును లక్ష్యపెట్టని సాహసవంతులు. జీవనోపాధికి పడు కఠినప్రయాసలందు సైతముత్సాహమును జూపుదురు. కలహములకు వెనుదీయరు. కారకులు గూడ నగుదురు. మంచిచొఱవ, దురుసుతనము, తొందరపాటు వీరి కున్నవి. తమ యాశయములు ప్రాప్తించువరకు పట్టినపట్టు విడవరు. జయమును గాంచుచునే యుందురు. తప్పక తమకార్యమును నిర్వహించుకొన

గలుగుదుమను నమ్మకమును వీరికి గలదు. పనిజరుగదని యెవ్వరైన ననిన ధిక్కరించెదరు. కష్టముల నిశ్చింతతో నెదుర్కొందురు. వీరిక జీవిత కాలమంతయు నొకవిధమగు పోరాటమే. పనిజేయ సమర్థులు. కాని తగవులాటకు సిద్ధపడుదురు. ఎప్పుడును ప్రవాహమున కెదురీతయే. కాని జంకరు. కడుపులో నొకటియు పైనొకటియు వీరలకు లేవు. ముఖముమీాద ననెదరు. మిక్కిలి పెడసరపు మనుష్యులు, ఒకరుచెప్పిన వినరు అతి సాహసులు, ధృఢచిత్తులు. గర్వము గలవారు. పట్టుదల హెచ్చు. అవరోధములను భరింపరు. శూరత్వ, వీరత్వములు తొందరపాటు ఉద్రేకములు వీరి లక్షణములు ఎడతెరపి లేక కార్యనిమగ్నులై యుందురు. డబ్బు కర్చుచేయుటలో వీరలకు సంకోచములేదు. స్నేహితులన్న నాప్యాయము గలవారు. వారలకై నెంతైన ధనము వెచ్చింతురు. భోజనప్రియులు. వేదాంతులను, మిక్కిలిగా చదువు వారి నాక్షేపించుదురు. వీరి కాటలనాడుట బాగా యిష్టము. వీరికి తరుచు జ్వరములు, రక్తదోషములు, వ్రణములు అగ్నిభయములు, ఆయుధములకు దెబ్బలుతగులుట, శస్త్రచికిత్సలు మొదలగు బాధలు వీరికి కల్గుచుండును. వీరు ముఖ్యముగ శరీరదారుఢ్య మవసరమగు వృత్తులనే స్వీకరింతురు. శస్త్రవైద్యులు, దంతవైద్యులు, యుద్ధభటులు, గోట్లు తయారుచేయువారు, పహిల్వానులు. మందులమ్మువారు. మరియు వడ్రము జేయువారు కమ్మరము, కంచరము చేయువారు తాపీపనిచేయువారు, ఎంజనీర్లు యంత్రముల మరమ్మతుచేయువారు (mechanics) వీరలలో నుందురు.

మూడోరంగం — వాసుదేవరావింటితోట.

వాసు—చీకటి పడుతూంది—కళ్లు మూతపడ్డలాగు గాఢాంధకారం కమ్మింది, కృష్ణవేణింకా రాలేదు. ఇంకో చోటికి రమ్మన్లేదుకదా గంగయ్యా? నేనిక్కడికి రమ్మన్నానే, వాడు తప్పు చెప్పిఉంటాడా? (దూరమందుచూసి) ఆ కనబడేదేమిటి? ఆఁ, మనిషే! అదుగో, ముసుగు కనబడుతూంది, ఆడదే వస్తూన్నట్లుంది. నలుపక్కలా చూస్తూ నడుస్తూంది. (మెల్లగా చిటికవేసి) శ్ శ్! కృష్ణవేణీ! ఇలారా! ఇటువైపు.—ఇదిగో! వేళకే వచ్చావు.

స్త్రీ—(ప్రవేశించి) అమ్మయ్యా! ఎలాగో గట్టెక్కాను. అయ్యా! నాకు చాలాదడగా ఉందండి. బాబో! ఎన్నడెరుగను ఇటువంటి భీతి. ఆడదాని కింత తెగువ కూడదు.

వాసు—భయపడ్డావా? ఏమైంది? వణికిపోతూన్నావేం! ఎంత పిరికిదానవే!

స్త్రీ—ఈ చిమ్మచీకట్లో బైటతిరగడం పగవారికైనా వద్దు! హా! పరమేశ్వరా!

వాసు—అయిందేదో చెప్పక అడావుడి చేస్తున్నావే! పదిలపడు.

స్త్రీ—ఏం చెప్పను బాబూ! అదుటింకా అణగలేదు. ఇలా వస్తూంటే దోనలో ఆమూల పెనుభూతంలా గెవడో మనిషి కనబడి—అబ్బా! భయం వేస్తూంది. ఒకక్షణం నే నాగలే నిక్కడ—ఇంట్లోకిపోదాం, పదండి. ఇక్కడుండొద్దు.

వాసు—మాయింటికే? ఊహు! ఒద్దొద్దు. ఇంకోరింటికి పోదామా?

స్త్రీ—నన్ను చంపేశినా నే నింకో చోటికి పోను. మీకు శానాపున్నెముంటుంది తొరగా నడవండి—నే నిక్కడుండలేను.

వాసు—(ఆలోచించి) నాభార్య ఇంట్లోలేదు. ఆమెగారే మంచిదాను. ఇంకెక్కడికైనా పోతే దానిభయం బొత్తిగా లేకపోయియుండును. ఇప్పుడైనా యిబ్బంది లేదులే.

స్త్రీ—ఇకనేం—వేగం పోదాం నడవండి మీయింటికి.

వాసు—రా, పోదాం. గంగయ్యా! గంగయ్యా! (వాడువచ్చును.) అదింట్లో లేదుకదా?

గంగ—లేరండి.

వాసు—నీవు ముందుపోయి తలుపు తీయుంచు. లోపల పెద్దదీపమార్పి మేము లోనికి పోయేటప్పు డెవరికంటా పడనట్లు జాగ్రత్త పెట్టు; త్వరగా పో.

గంగ—చిత్తం (పోవును)

వాసు—నాచాటున మెల్లగా దారి చూసుకొంటు రా. భయము పోయిందా?

స్త్రీ—మీ ఆవిడ ఇంట్లోలేరుకదా? అసలే అడలిపోతున్నాను. ఆమాట ముందు చెప్పండి.

వాసు—లేదు. నీవువచ్చినట్లు పిట్టకేనా తెలియదు. రా (తెరపడును)

నాల్గోరంగం—వాసుదేవరావిల్లు.

(శంకరరావూ—గౌరీ ప్రవేశిస్తారు.)

గౌరి—అబ్బో! ఎంతగో లనుకొన్నారు? అలుమగళ్లకు ఓర్పెప్పుడైనా తగని అనుమానం, కొంప తగలేసుకొంటున్నారు; ఇదంతా మీర న్నట్టు ఆపటంమూలానే. ఇంకోకారణం కనబడదు.

శంక—ఆగోల అణచడానికే నేనిక్కడికి వచ్చాను. నేనిప్పుడు వాసు దేవరావుని చూసితీరాలి, వేరుపాయంలేదు. అతనువచ్చేదాకా ఆగుతాను. (కూర్చుండును)

గౌరి—మీరిక్కడుండడం మండుతూన్న అగ్గిలో నెయ్యిపోసినట్లుం
శంక—ఎందుచేత ? (టుంది.
గౌరి—ఏమనిచెప్పను ? కాస్తసేపుపోయి రండి కావలిస్తే. ఇప్పుడు వెళ్లండి బాబూ! నాప్రాణం మీదికొస్తుంది. లేవండి, మీకు శానాపున్నె ముంటుంది. (గౌరీ అని కేక వినబడును) అమ్మమ్మో! అది వారికేకే. త్వరగాపొండి బాబూ! మీకు పదివేలదండాలు, నాకొంపతీయకండి. పెరటితోవపొండి—కదలరేం? మీరయ్యగారి కంటపడితే అమ్మగారిపరువు పోతుంది, ఆమెకు తగనిపాట్లు వస్తాయి. మిమ్మల్ని చూడ్డంతోనే మీ రామెకోసం వొచ్చారనుకొంటా రాయన—ఇక బ్రహ్మదేవుడు వచ్చి లేదన్నా నమ్మరు.
శంక—నేను చెప్పనూ...
గౌరి—మీరు నిజమే చెప్తారనుకోండి, ఆయన నమ్మొద్దూ ?— అదిగో—ఇటే వస్తూన్నట్లుంది—నేనుపోయి చూసివస్తాను.
(పోవును)
శంక—ఇది వట్టి తెర్రి. ఊరికే అడలిపోయింది—ఇదేమన్నా సరే, నేను వాసుదేవరావుని చూసిందాకా ఇక్కడినుండి కదలను. (గౌరి తొందరగా వచ్చును)
గౌరి—ఆయనేనండి, అదుగో వస్తున్నారు. వారివెంట ముసుగువేసు కొన్నావి డెవరో వస్తూంది. మీరు వేగం పొండి.
శంక—(స్వ) ఆ ముసుగువేసుకొన్నది నీల కాదుకదా! అదే సందే హంగాఉంది. గౌరీ, దాని మొగం చూశావా ?
గౌరి—ముసుగుందని చెప్పానుగా! మొగమెలాగు కనిపిస్తుంది ? ఇదిగో మీరు నామాటవిని నేనుచెప్పినచోట నక్కిఉండండి, మీకు పున్నెముంటుంది. నాపీకమీదికి తేకండి, బాబూ!

శంక—అలాగే దాగుంటాను కాని ముసుగు వేసుకొన్న మనిషిని నాతో చెప్పు. చూడు—నన్నెక్కడ నక్కి ఉండమనావు? ప్రత్యేకంగా గదేదైనా ఉందా?

గౌరి—ఉంది. (చేతితో చూపి) వాసుదేవరావుగారు వస్తే నాకు మీ రీగదిలో కూర్చోండి—ఎంతోసేపక్కర్లేదు, ఒక్కక్షణం—తొందరగా రండి.

శంక—(చెప్పులూ చేరుమాలూ చేతపట్టుకొని) ఏదు. పరిగదిలో నక్కినా సరే, పెట్టిలో నొక్కినా సరే; చాపలో చుట్టినా సరే, గాదెలో పెట్టినా సరే; నీచిత్తం, నాభాగ్యం. (స్వ) ఆ ముసుగులో ని స్త్రీ నీల కాదుగదా!

గౌరి—(గదిలోకి నెట్టి) ఊఁ. ఇక్కడ కూర్చోండి, బయట తాళం వేస్తాను; ఇంక భయముండదు. ఏమంటారు?

శంక—ఒకటి కాదు, పది తాళాలు వెయ్యి, నీదయ.

(వాసుదేవరావూ ముసుగు వేసుకొన్న స్త్రీ ప్రవేశిస్తారు)

వాసు—ఇదిగో—మా ఆవిడకూ నాకూ ఒక విషయమై చాలా రాద్ధాంతం జరిగింది, అందులో నీసాయం కొంచం నాకు కావలసి వచ్చింది. నేను చెప్పింది నిజమని నీవు సాక్ష్యమిస్తే నీకేం కోరితే అదిస్తాను. మరి ముసుగుతీసి నేను చెప్పే మూడుమాటలూ విను.

స్త్రీ—బాబో! ముసుగుతీస్తే నా ఆబోరుండదు—అదిగో, ఎవరో మాట్లాడుతూన్నారు. మీ ఆవిడ కాబోలు!

వాసు—మా ఆవిడ ఇంట్లో లేదు. ఉన్నా నీవు వచ్చిన జ్జరుగదు. ముసుగుతీయి—నీకువచ్చిన భయంలేదు. నాకు దానిలెక్క లేదు.

స్త్రీ—ఎవరైనా చూస్తారు—మీ దాసి గారి మాత్రం సామాన్య మయిందా? ఆమెతో చెప్పుంతుది—ఆవిడ నన్ను చంపుతుంది.

వాసు—ఇదిగో తలుపు వేస్తాను. ఇంక జంకెందుకు ? నీవు వట్టి పిరికి పందలా గున్నావు.

స్త్రీ—అయ్యో ! మీ కేం మగవాళ్లు. మన యిద్దరినీ మీ ఆవిడ చూస్తే,—మీరిద్దరూ పోట్లాడుకొన్నా రేపే కలుసుకొంటారు— మధ్య నాకొంప ములుగుతుంది— మీ ఆవిడనోట్లో నూగింజ నానదు ; రేపే నాలిక బుజాన వేసుకొని బైలుదేర్తుంది ఊరంతా చాటడానికి. మీ ఆలుమగళ్ళు గువ్వపిట్టల్లాగ కూడిపోతారు.

వాసు—మాయిద్దరి దాంపత్యంయొక్క ఇప్పటి యథార్థస్థితి నీతో చెప్తాను విను. ఆ ప్రైవాసిముండమీద నాకు రోతపుట్టింది. మా పరస్పర ప్రేమతంతు తెగింది. తెగిపడ్డకొమ్మ తిరిగీ అతుక్కోదు. ఈ జన్మాన దానిమొగ మిక చూడను. నేను ప్రస్తుతం పూనిన పని నెరవేరనీ—ఇక ముసుగు తియ్యి.

స్త్రీ—మీ మాటలు నిజమేనా ?

వాసు—దైవసాక్షిగా నామీద ఒట్టుపెట్టుకొని చెప్తున్నాను. నేను చెప్పింది యథార్థం, సత్యం. ఇప్పటికేనా నమ్మకం కుదిరిందా ? ముసుగు తీస్తావా ?

స్త్రీ—చిత్తం. ఇదిగో తీసివేస్తున్నాను. (అట్లుచేయగా వాసుదేవరావు నిశ్చేష్టుడవును.)

లక్ష్మి—ఉలికిపడుతున్నారేం ? నాలెక్క లేదన్నారుగా ? ఎందుకీ తడబాటు ?

వాసు—(స్వ) ఎంతమోసం జరిగింది ! ఇంక నాపాట్లున్నాయి.

లక్ష్మి—కృష్ణవేణితో ప్రమాణపురస్సరంగా చెప్పారే నన్ను చూస్తే రోత అని, అంనుచేతనా మాటాడరు ? మీగుణం బైట పడ్డదనా మీసమేపాలు లెక్కస్తున్నారు—చెప్పరేం !

శంక—అలాగే దాగుంటాను కాని ముసుగువేసుకొన్న దెవరో నాతో చెప్పు. చూడు—నన్నెక్కడ నక్కి ఉండమన్నావు? ప్రత్యేకంగా గదేదైనా ఉందా?

గౌరి—ఉంది. (చేతితో చూపి) వాసుదేవరావుగారు వెళ్లేదాకా మీరీగదిలో కూర్చోండి—ఎంతోసేపక్కర్లేదు, ఒక్క నిమిషం—త్వరగా రండి.

శంక—(చెప్పులూ చేరుమాలూ చేతపట్టుకొని) ఇదో. సందిలో నక్కినా సరే, పెట్టెలో నొక్కినా సరే; చాపలో చుట్టినా సరే, గాదెలో పెట్టినా సరే; నీచిత్తం, నాభాగ్యం. (స్వ) ఆముసుగులో స్త్రీ నీల కాదుగదా!

గౌరి—(గదిలోకినెట్టి) ఊఁ. ఇక్కడ కూర్చోండి, బైట తాళంవేస్తాను; ఇంక భయముండదు. ఏమంటారు?

శంక—ఒకటికాదు, పదితాళాలువెయ్యి, నీదయ.

(వాసుదేవరావూ ముసుగువేసుకొన్న స్త్రీ ప్రవేశిస్తారు)

వాసు—ఇదిగో—మా ఆవిడకూ నాకూ ఒకవిషయమ్లో చాలా రాద్ధాంతం జరిగింది, అందులో నీసాయం కొంచెం నాకు కావలసి వచ్చింది. నేను చెప్పింది నిజమని నీవు సాక్ష్యమిస్తే నీవేం కోరితే అదిస్తాను. మరి ముసుగుతీసి నేను చెప్పే మూడుమాటలూ విను.

స్త్రీ—బాబో! ముసుగుతీస్తే నా ఆబోరుండదు—అదిగో, ఎవరో మాట్లాడుతూన్నారు. మీ ఆవిడ కాబోలు!

వాసు—మా ఆవిడ ఇంట్లోలేదు. ఉన్నా నీవు వచ్చిన కల్లరుగదు. ముసుగుతీయి— నీకువచ్చిన భయంలేదు. నాకు దానితెక్క లేదు.

స్త్రీ—ఎవరైనా చూస్తారు—మీదాసి గౌరి మాత్రం సామాన్య మయిందా? ఆమెతో చెప్పుంతుది—ఆవిడ నన్ను చంపుతుంది.

వాసు—ఇదిగో తలుపు వేస్తాను. ఇంక జంకెందుకు ? నీవు పట్టి పిరికి పందలా గున్నావు.

స్త్రీ—అయ్యా ! మీకేం మగవాళ్లు. మన యిద్దరినీ మీ ఆవిడ చూస్తే,—మీరిద్దరూ పోట్లాడుకొన్నా రేపే కలుసుకొంటారు—మధ్య నాకొంప మునుగుతుంది— మీ ఆవిడనోట్లో నూగింజ నానదు ; రేపే నాలిక బుజానవేసుకొని బైలుదేర్తుంది ఊరంతా చాటడానికి. మీ ఆలుమగళ్ళు గువ్వపిట్టల్లాగ కూడిపోతారు.

వాసు—మాయిద్దరి దాంపత్యంయొక్క ఇప్పటి యథార్థస్థితి నీతో చెప్తాను విను. ఆ ప్రవాసిముండమీద నాకు రోతపుట్టింది. మా పరస్పర ప్రేమతంతు తెగింది. తెగిపడ్డకొమ్మ తిరిగీ అతుక్కోదు. ఈ జన్మాన దానిమొగ మిక చూడను. నేను ప్రస్తుతం పూనిన పని నెరవేరనీ—ఇక ముసుగు తియ్యి.

స్త్రీ—మీ మాటలు నిజమేనా ?

వాసు—దైవసాక్షిగా నామీద ఒట్టుపెట్టుకొని చెప్తున్నాను. నేను చెప్పింది యథార్థం, సత్యం. ఇప్పటికేనా నమ్మకం కుదిరిందా ? ముసుగు తీస్తావా ?

స్త్రీ—చిత్తం. ఇదిగో తీసివేస్తున్నాను. (అట్లుచేయగా వాసుదేవరావు నిశ్చేష్టుడవును.)

లక్ష్మి—ఉలికిపడుతున్నారేం ? నాలెక్క లేదన్నారుగా ? ఎందుకీ తడబాటు ?

వాసు—(స్వ) ఎంతమోసం జరిగింది ! ఇంక నాపాట్లున్నాయి.

లక్ష్మి—కృష్ణవేణితో ప్రమాణపురస్సరంగా చెప్పారే నన్ను చూస్తే రోత అని, అందుచేతనా మూగాడరు ? మీగుణం బైట పడ్డదనా మీసమేషాలు లెక్కిస్తున్నారు—చెప్పరేం !

వాసు—నీవేమన్నా ఒప్పుకోవలసిన వాడనే. ఇదంతా గడుసుగంగియ్య కొంటెతనం, సావకాశంగా చెప్తాను.

లక్ష్మి—పాపం మీరేమీ ఎరుగరు కాబోలు? గంగియ్య మిమ్మల్ని మోసపుచ్చాడా ?

వాసు—ప్రేయసీ (చేతులుపట్టుకోపోవును—)

లక్ష్మి—నేనెక్కడ ప్రేయసిని ? ఏ బ్రాసినన్నాగుగా. ఇంతలోనే ప్రేయసి నైనానా ? నన్నుచూస్తే రోత అన్నారే, అదంతా పోయిందా ?—దానికేంగాని నాముఖమే చూడనన్నారే ?— నన్నెందుకు బతిమాల్తారు మీరు ?

వాసు—నాఅనుమానం తీర్చుకోడానికి ఈయుక్తి కల్పించాను.

లక్ష్మి—ఆడదాన్ని ఒంటరిగా చీకటిలో తోటలోకి రమ్మని దానితో ఏకాంతమాడితేనే కాని మీసంశయం తీరేదికాదేం ? ఏమిటా సంశయం ?

వాసు—కృష్ణవేణిని నేను పిలువనంపానన్నమాట నీ చెవిని పడ్తుందనీ, దానికి బదులు నీవు నన్ను కలుసుకొంటావనీ నాకు తెలుసును. కారణంలేందే అనుమానపడకూడదని దృష్టాంతపర్చడానికి గంగన్ను గడచేశాను. లోకు లెవరికి తోచినట్లు వాళ్లంటారు, అవన్నీ నమ్మ కూడదని నీకు బోధించనెంచి ఈవ్యూహం పన్నాను.

లక్ష్మి—మంచి ఘనకార్యం చేశారు. ఇక మాఅన్న కుత్తరం రాసి రప్పిస్తాను.

వాసు—రప్పించు—నాకేం ? నీకే మాటొస్తుంది.

లక్ష్మి—ఎవరికొస్తుందో చూతాం—(గదిదగ్గరపోయి) దీనికి తాళ మెందుకు వేశారు ? ఎవరిపని యిది ?... తెల్సింది—మందుకోస మెవరో వచ్చుంటారు, వాళ్లని పరీక్షించడానికి ఇందులో ప్రవేశ పెట్టి ఉంటారు మీరు.

వాసు—అదిగో, మునుపటిపాటే పాడుతున్నావు. అట్టి అనుమానమే నేను వద్దన్నాను. నీవే ఎవరినో మిత్రు సందులో దాచుంటావని నేనంటే నీమన స్సెంత నొ స్తుందో ఆలోచించుకో.

లక్ష్మి—నేను నిజంగా అలా చేశుంటే నన్ను మీ రేమన్నా పడ తాను. తాళం తీయండి తెల్విపోతుంది ఆమనిషి ఎవరికోసం నచ్చిందీ...ఇస్తారా చెవి, లేకుంటే తాళం బద్దలుకొట్టిస్తాను.

వాసు—ఆగాగు, అంతదాన వాదువు. తలుపుతీసిన తర్వాత తెల్ల మొగం వేయవలసివస్తుందేమో ఆలోచించుకో.

లక్ష్మి—నాకేముంది ఆలోచించడానికి? గౌరీ, గౌరీ! ఈతాళం తియ్యి, ఇందులో ఎవరున్నారో చూడాలి. అయ్యగారి గుట్టు రట్టు చెయ్యాలి.

గౌరి—తాళంచెవా ? (రహస్యంగా ఆమె చెవిలో) తలుపు తీయకండి తప్పుపడ్డారు సుమండీ, తగని చిక్కొస్తుంది. ఆవెనక ఏమనుకొంటే ఏమి లాభం ?

లక్ష్మి—తలుపుతీస్తావా తన్ననా ?...(స్వ) ఇం దెవర్తో ఉంది, లేకుంటే గౌరికి జంకెందుకు ?

గౌరి—(సంకోచిస్తుంది)

వాసు—పోనీ దాని కిష్టంకపోతే—నాకియ్యి (స్వ) ఇం దెవణ్ణో దాచారు వీళ్లిద్దరూ !

గౌరి—ఇదిగో నమ్మా! మీరే తీయండి. (త్వరగా పోవును) నాకెందు కీగోల ?

లక్ష్మి—మీరహస్యం బైట పెట్తానుండండి.

వాసు—రహస్యం ఎవరిదో చూడాలని నాకూ కుతూహలంగానే ఉంది—కానీ, తియ్యి.

లక్ష్మి—ఎవర్రానే ఇందులో? బైటికి రా! పట్టించుకొట్టాను.

శంక—(వచ్చి) నేను శంకరరావుని.

లక్ష్మి—అమ్మయ్యో! ఇతనెట్లు వచ్చాడు నాగదిలోకి! గారీ! గారీ!

వాసు—దాన్నడగడ మెందుకు? మీ రుభయులూ ఏర్పర్చుకొన్న సంకేతం ప్రకారం ఈయన దయచేసి ఉంటాడు. నీకు సంశయ మెందుకూ?

శంక—నారాక విపరీతంగా తోచవలసిందే మీ కిద్దరికీ, కాని...

వాసు—మీ రేంబొంకినాసరే, దానికి తలూస్తుంది మాఆవిడ. మంచి జోడు.

లక్ష్మి—ఆయనే చెప్పనివ్వండి ఎవరికోసం వచ్చారో, ముందుగా మీ వ్యాఖ్యాన మెందుకు?

శంక—నామాట విన్న తర్వాత మీచిత్తంవచ్చినట్లు వాదించుకోండి. వాసుదేవరావుగారూ, మీచెంతనున్న నాపటంతో నా కిప్పుడు అత్యావశ్యకమైన పనుంది, దాన్నడిగి కొనిపోవడానికి మీ దగ్గరకు వచ్చాను.

వాసు—అయ్యా! దాని ఆవశ్యకత మీ కుండకపోతుందా?—అందు లోనూ మాయింటికి వచ్చినప్పుడు; మీ ఉభయుల అనుకూల్యాని కిదేగా నిదర్శనం!

లక్ష్మి—ఇదిగో, నోటికి వచ్చినట్లనడంతో సరిపోదు. మాటసబబుండాలి. అయ్యా! మీ రెందు కిక్కడికి వచ్చారో, ఈగదిలో ఎందుకు ప్రవేశించారో అంతా వివరంగా తెలుపండి.

వాసు—ఆవిడే చెప్పుమన్నప్పుడు మీకు సంకోచ మెందుకు? యథార్థం చెప్పండి.

కీటన్యాయముచేత రాచనగరులో నున్న దాసదాసీజనముతో నల్పకాలము మెలఁగిన మొద్దైన నిపుణురా లగును.”

“రోహిణీ! సరే వీటికేమిగాని చాళుక్యులు చంద్రవంశపువారనే నానమ్మకము.”

“ఎందుచేత వారు చంద్రవంశజులని నీకుఁదోఁచినదమ్మా?”

“ఓసీ! రోహిణీ! తెనుఁగుభారత మెప్పుడు నీవు వినలేదా? ఆగ్రంథము చాళుక్యవంశజుఁడైనరాజరాజు కృతిబొందెను. ఆకావ్యము రచియించిన నన్నయభట్టమహాకవి రాజరాజును గుఱించి చాళుక్య మన్మథుఁ డనియు నుత్తమచాళుక్యుఁడనియు వచించెను. అదిగాక రాజరాజు నన్నయభట్టుతో భారతము రచియింపు మనిచెప్పినసమయమున నీవిధముగాఁ బలికినట్లు గ్రంథములో నున్నది.

“చ. హిమకరుఁ దొట్టి పూరు భరతేశ కురుప్రభు పాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పినయస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణశోభితులైనపాండవో
త్తములచరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెంతయున్.”

ఈపద్యములో రాజరాజు తాను చంద్రవంశమందుఁ బుట్టిన భరతపాండురాజులవంశమునఁ బుట్టినట్లు చెప్పినాఁడు. దీనినిబట్టి చాళుక్యులు చంద్రవంశీయులని తేలుట లేదా?”

“అమ్మా, చంద్రమణీ! నీయుక్తిచేతఁ జక్కఁగా సాధించినావు. నీకడుపులోనున్న భావము నేను దెలిసికొనకపోలేదు. చొక్కరాజుకొడుకైన విజయకేతునిపై నీవు వలపు నిలిపితివి. అందుచేత వారివంశపు మాట నీకుఁ గావలసివచ్చినది. నీవు కప్పిపుచ్చినను దాఁగదు. ఇంత మాత్రము నే నెఱుఁగననుకొంటివా? చల్లకువచ్చి ముంత దాఁచనేల?”

"రోహిణీ! నీదగ్గఱ రహస్యమెందుకు? ఆమాట నిజమే. ఆయనపటము జూచినదిమొదలు నామనస్సాయనయందు లగ్నమై యున్నది. నారహస్యములు నీదగ్గఱ దాఁగవు. ప్రొద్దుపోయినది. ఇఁక మాటలు చాలించి పండుకొందము." అని సంభాషణచాలించి వారిద్దఱు కన్నులు మూసికొని పండుకొనిరి.

పగలెల్ల నంతఃపురమున మేనువంచి పనులు సేయుటచేఁగన్నులు మూసినతోడతో రోహిణికి గాఢనిద్రపట్టెను. కాని చంద్రమణికి కట్లు తోడనే నిద్ర పట్టలేదు. విజయకేతువు తన్ను వలచెనో లేదో, యతనిచిత్తమేరాజకన్యమీఁద నున్నదో, తనకన్న విద్యావతులు, సుందరాంగులు నైనరాచకన్నియ లాతని వలచి,తమసోయగంబుచేత, సుగుణసంపదచేత వలపించుచున్నారో యని యాలోచించుకొనుచు నేత్రములు మూసియు నామె చాలసేపు మేలుకొనియుండెను. అట్లు చింతించుచుండఁగానే కొంత నిద్రపట్టెను. ఆగాఢసుషుప్తిలోఁ దానొక యుద్యానవనమున విహరించుచున్నట్లు, తన్ను దర్శింప నచ్చోటికి మెల్లమెల్లగాఁ జళుక్యమన్మథుఁడైన విజయకేతువు వచ్చినట్లు, వాని దివ్యసుందరవిగ్రహముం జూచి తాను పరవశ యైనట్లు, నారాజకుమారుఁడును మోహపారవశ్యమునఁ దన్ను గాఢాలింగనము జేసికొన్నట్లు, కలగని యాస్వప్నములో "రాకుమారా! నన్నుఁ గౌఁగిలింపకు. గౌఁగిలింపకు. నేను కన్యను. కన్యను. సౌశీల్యముఁ జెఱుపకుము. చెఱుపకుము. పెద్దలు పెద్దలు. తప్పు తప్పు." అని పలువరించెను. పలువరించి లేచికూర్చుండెను.

ఆమాటలు వినఁబడి రోహిణి మేల్కాంచి దయ్యములో భూతములో దొంగలో వచ్చిపడినారని కళవళపాటుతో లేచి "అయ్యయ్యో! అయ్యో" అని పెద్ద కేకలు వేసెను. కేకలు విని రాచనగరులోనున్న

దాసదాసీజనము దీపములు పుచ్చుకొని కఱ్ఱలుపుచ్చుకొని కత్తులు పుచ్చుకొని గబాలుగబాలునఁ దలుపులు దీసి భయభ్రాంతులై వచ్చి పడి యేమియేమి యని యడిగిరి.

"అమ్మాయి చంద్రమణి కేకలువేయుచు లేచి కూర్చున్నది. దయ్యములు వచ్చినవో దొంగలువచ్చిరో యని భయపడి నేనఱచి నాను" అని రోహిణి యుత్తరము చెప్పెను.

"కలలో భయపడి నేనేదో పలవరించితిని. ఈమట్టితలలమంద కలసంగతి యెఱుఁగక యల్లరిచేసినది. ఇంతకన్న నేమియు లేదు మీరు వెళ్లి పండుకొనుఁ"డని సమాధానము చెప్పి వారినంపి రోహిణిం జూచి యిట్లనియె :—

"ఓసీ! స్వప్నములో మనుష్యులు పలవరింపరంటే! నీకు నామాత్రము పలవరింతలు రావా? లేక నన్ను సన్నిపాతరోగిగాఁ జూచితివా? దీని కింత యల్లరి చేసితివేమి? నీ తెలివితేటలు మండినట్లున్నవి. ఇఁకముం దట్టి తెలివితక్కువపనులు చేయకుము!"

అనవుడు రోహిణి "చాలుచాలు లేవమ్మా! పలవరింత లున్నవి గాని యింతగోల నే నెఱుఁగను. ఏదైన గాలి సోకినదేమో? రేపుద యము భైరవశాస్త్రిగారియొద్ద కేగి యింతవిభూతి తెచ్చిపెట్టెదనులే. పండుకో" యని బదులు చెప్పి, వెంటనే కన్నులు మూసి గుఱ్ఱుపట్టి నిద్రబోయెను.

తరువాతఁ జంద్రమణికి నిద్రపట్టనేలేదు. ఇష్టదైవతమును హృద యమున నిలిపి నేత్రములు మూసి ధ్యానించుయోగినివలె నామెమనోనా థుఁడైన విజయకేతుని హృదయమధ్యమున నిలిపి మొదట జిత్తరువునం దాను బిమ్మట స్వప్నమందును జూచిన యాతనిమూర్తిని దలఁచుకొని ధ్యానించుచుఁ గలలోఁ గాక నిజముగా నాతని సమావేశ మెప్పుడు

తనకు సంభవించు నని యనుకొనుచు శయ్యమీఁద మేనువాల్చి పండుకొని మరల నొకసారి కలలో నాతఁడు కనఁబడిన బాగుండు ననియొన్ని సారులో కోరెనుగాని నిదురపట్టలేదు. కునుకు పట్టినను స్వప్నము రాలేదు.

తొమ్మిదవ ప్రకరణము

శాపము ద్రిప్పవలసినదని భీమకవికడకు సందేశము పంపెగాని మహారాజున కిష్టములేదు గావున సత్ప్రయత్నము జేసినట్లు రాజునకుఁ దెలియఁగూడ దని మొట్టమొదటనే సింగనమంత్రి కృష్ణభట్టునకుఁ జెప్పి యీ రహస్యమును వెల్లడింపకుండునట్లు వానిచేత ఘోరశపథము ప్రమాణములు జేయించెను. యాత్రార్థమే ద్వారకానగరమునకుఁ గృష్ణభట్టు పోయినట్లు వారిమిత్రులు తలంచిరి. ఆయుధపాణులై వానితోఁగూడ పోయినభటులుసైతము వానియుద్దేశ మెఱుఁగరైరి. శాపమోక్షణప్రయత్నము విఫల మగుటచే సింగనమంత్రి రాత్రి చాలసేపు విచారించి మఱునాఁడు ప్రాతఃకాలమున లేచి కాల్యకృత్యములు, నిత్యానుష్ఠానములు నిర్వర్తించి సముచితమైన వేషముతో రాజనిలయమున కరిగెను. మహారాజు సముచిత సత్కారములతో వాని నాదరించి విజయేంద్రుని దండయాత్రా విషయమును గూర్చి వానితోఁ బ్రసంగించెను.

ఆసందర్భమున మంత్రి యిట్లు విన్నవించెను. "విజయేంద్రుని సేనలు మనమీఁది కింక పదియేను దినములలో రాఁగలవు. వారు మార్గములోని చెఱువులగట్లు తెగఁగొట్టించితిని. సైనికులు వారు మిక్కిలి యిబ్బందిపడుదురు. కొన్నిగ్రామములలోనుండి జనులు లేచి

పోవునట్లు జేసితిని. ఇందుచే శత్రుసైనికుల కాహారమునిమిత్తము సరకులు దొరకవు. త్రోవలో గడ్డిగాదము లేకుండఁజేసితిని. ఈ కార్యముచే వారి పశువులు మేఁతలేకుండ స్రుక్కును."

అనవుడు రాజు "సింగనామాత్యా! సేనలకుఁ గావలసిన తినుబండిపస్తువులు వారు వెంటఁ దెచ్చుకొనరా" యనెను.

అది విని యమాత్యుఁ డిట్లనియె: "మహాప్రభూ! అది సాధ్యము గాదు. కొంతకాలమునకు సరిపోవునట్టిసరకులు వారు తెచ్చుకొందురు. తక్కినవస్తువులు మార్గమధ్యమున నున్నపల్లియలలోఁ బట్టణములలో వెల యిచ్చియో బలాత్కారముగానో, పంటకాపులయొద్ద, వర్తకులయొద్ద గ్రహించుట దండయాత్రికుల కలవాటు. వీరు నట్లే చేయుదు రని నేను తలంచెదను.

"అమాత్యా! అందుకు నీవు చాల ప్రతిబంధకములు గలిగించితివి గదా!"

"మహాప్రభూ! నాకుం దోచినపోలిక సకలప్రయత్నములు జేసితిని. నామనోరథ మెంతవఱకు సిద్ధించునో చెప్పఁజాలను. పౌరుషమంతయు నైనది. దైవసంకల్ప మెట్లున్నదో చూడవలెను. మీరు ధర్మస్వరూపులు. పరుల కెన్నఁడు నపకారము సేయలేదు. ఇట్టి మిమ్ము భగనంతుఁడు బాగు సేయక చెఱుపునా? నీయిలువేల్పైన శంకరుఁడు సార్థకనామధేయుఁడు, భక్తవత్సలుఁడు."

"మేము ధర్మస్వరూపులము గాము. ఆ విషయము ప్రజలే నిర్ణయింపవలయును. ధర్మాత్ములే యెక్కువకష్టము లనుభవింతు రని మనపురాణేతిహాసములు చెప్పుచున్నవి. రఘురామునికంటె మహోదారుఁ డెవఁడు? హరిశ్చంద్రునికంటె యోగ్యుఁ డెవఁడు? ధర్మరాజుకంటె ధర్మనిరతుఁ డెవఁడు? ఈ మహాత్ము లందఱు బహుకష్టము

లనుభవింపలేదా ? వారికంటె నే ఘనుఁడనా ? [illegible] [illegible]
బెట్టుకొని పుట్టినాఁడనా ? ఇడుముల గుడుచుట వారికే [illegible]
నావంటి యధమునిమాట జెప్పనేల ? వారిపాదరజమైన నేను [illegible]
దాల్చుటకుఁ దగనివాఁడనే. విధినిర్ణయ మెట్లున్నదో యట్లు [illegible]
గాక ! కర్తవ్య మేదైన నున్నపక్షమున నిప్పుడే యుపదేశింపుఁడు."

"మహాప్రభూ ! చిత్తము. నేను జెప్పవలసిన దొక్కటి [illegible]
యున్నది. చొక్కరాజు మనకు మిక్కిలి యాప్తుఁడు. [illegible]
జరకాలమిత్రుఁడు. చంద్రవంశస్థుఁడు. చళుక్యవంశభూషణుఁడు. [illegible]
తప్పనివాఁడు ; విశేషించి పరాక్రమవంతుఁడు. ఈ [illegible]
మారుఁడు వానిపై కెత్తివచ్చి యాసరపాలునిచే [illegible]
వేగులవాండ్రవలన వింటిని. విశేషించి యాతఁడు [illegible]
మందఁ గుతూహలపడుచున్నాఁడు. ఈ మాట దేవర [illegible]
సెలవిచ్చిరి గదా ?"

"అమాత్యా ! అట్లయిన నేమి చేయుమనెదవు ?

"మహాప్రభూ ! విజయేంద్రుని దండయాత్రానిమిత్తము [illegible]
సేనలతో వచ్చి మనకు సాయముజేయు మనికోరుచు నొకసందేశము
తనియొద్దకుఁ బంపుదము."

"మంత్రివరా ! కూలికి విసము ద్రావువారుందురా ? అతఁడు
మన కేల సాయముజేయును ?"

"మహాప్రభూ ! కష్టము వచ్చినప్పుడు రాజు [illegible]
సాయము జేసికొనరా ? మహాభారతయుద్ధమునఁ గౌరవపాండవుల కెం
దఱురాజులు తోడుపడలేదు ? ఇది యొకక్రొత్తవిషయము గాదు.
మనము సందేహింపఁ బనిలేదు. సందేశ మంపినచో [illegible]
మనకు సైన్యమంపును."

"అమాత్యా! నీయుపదేశము నాకు నచ్చినది. ఈ సందేశము నెఱవేర్చుట కెవరిని మన మిప్పుడు దూతగాఁ బంపుదము? వాక్చాతుర్యము, కార్యదీక్ష, బుద్ధివిశేషము మొదలైన సద్గుణములు గలయోగ్యునిఁ బంపవలయునుగదా. అట్టివా రెవ్వరో పేర్కొనుము!"

"దేవా! చిత్తగింపుఁడు. లౌక్యులలో సిద్ధయమంత్రియున్నాఁడు. వైదికులలో భైరవశాస్త్రి యున్నాఁడు. మీరు చెప్పినలక్షణము లన్నియు వారియందున్నవి. కృష్ణభట్టుగూడ విశ్వాసపాత్రుఁడే గాని లోకానుభవము వీరికన్నఁ దక్కువ. అందుచే సిద్ధయామాత్యునో, భైరవశాస్త్రినో పంపుదము."

"అయ్యా! వీరిరువురు సమానులు. నీయిచ్చవచ్చువానిని నీవే పంపుము. చొక్కనృపాలునకు నేను వ్రాయవలసినజాబు మీరు వ్రాసి నాకడ కంపుఁడు. అవసరమున్నపక్షమున నేను దానిని సవరించి వ్రాలు చేసి పంపెదను."

"చిత్తము దేవా! సిద్ధయామాత్యునే పంపెదను. లేఖ వ్రాసి యాతనిచేతనే దేవరవారికడకుఁ బంపెద. కావలసిన సవరణచేసి దేవరవారు సంతకముజేసి పంపవచ్చును. ఇంక నేను సెలవు గైకొని పోయి వచ్చెద."

"మంచిది. అన్నివ్యవహారములు వేయి కనులతో నీవే కని పెట్టవలయును. రాజ్యలక్ష్మి పేరునకు నాభుజబలము నాశ్రయించి యున్నది గాని నిజము చెప్పవలసినప్పుడు మీబుద్ధిబలమునే నమ్మి యున్నది. మీబుద్ధిబలము మీయాశీర్వచనబలము గలసి మమ్ముఁ గాపాడుచున్నవి. మీదే భారము. ఇంక దయచేయుఁడు." అని మహారాజు పీఠమునుండి లేచి యాతనికి నమస్కరించి పంపెను.

సింగనామాత్యుఁడు నరపాలుని వీడ్కొని గృహంబున కరిగి సిద్ధయమంత్రిని రావించి రాజునకుం దనకుం జరిగిన ప్రసంగ మంతయు

నాతనితోఁ జెప్పి చోక్కనృపాలునియొద్దకు దూతగా నెళ్ళవలసియుండు ననియు, నది రాజాజ్ఞ యనియు వక్కాణించి యాతని సంగాతకాఁ బఱచి యిట్లనియె: "నీతోఁగూడ ముప్పదిమంది సైనికులం దోడ్కొని పొమ్ము. ఇదిగో మహారాజుగారు వ్రాసినట్లు నేను జాబు వ్రాయుచున్నాను. దీనిం దీసికొని మహారాజుకడకుఁ బోయి యాయనచేత సంతకము జేయించి చోక్కరాజుకడ కరుగుము. ఇదిగో జాబు వ్రాసినాను వినుము—

స్వస్తిశ్రీ మహారాజాధిరాజ చాళుక్యవంశాలంకార చోక్కమహీపాలవరేణ్యునకు—మిత్రుఁడు రాయకళింగగంగు కృతానేకనమస్కారపురస్సరముగా వ్రాయు విజ్ఞాపనము.

దైవానుగ్రహమునను మీసహాయబలమునను నేమీగడియవఱకు క్షేమముగా నున్నాము. ముందుకథ దైవాధీనము. విలాసపురాధీశ్వరుఁడైన విజయేంద్రమహీపాలుఁడు మామీఁద దండయాత్ర వెడలుచున్నాఁడు. నేమాయన కెన్నఁ డపకారము చేయలేదు. వా రెట్టివారో యెఱుఁగము. పరరాజ్యాక్రమణమే ముఖ్యసంకల్పముగాఁ జేసికొని యాయన వచ్చుచున్నట్లు కనఁబడుచున్నది. ఇది కేవల మధర్మము. కాఁబట్టి యీవిపత్సమయమున మీరు ససైన్యముగా వచ్చి మాకుం దోడుపడి మనచిరమైత్రి దృఢమైనదని వ్యక్తముసేయఁ బ్రార్థించుచున్నాఁడను. ఏకారణమున నైన మీరు దయచేయుటకు వీలులేనిపక్షమున సార్థకనామధేయుఁడైన మీకుమారుని విజయకేతువును సైన్యసమేతముగాఁ బంపఁ గోరుచున్నాఁడను.

.... }
.... }

ఇట్లు, మీమిత్రుఁడు,

....

స్వనను విగ్రియనాలె మూసె వారిజ గుచి,
అందె గుణములట్లు తేంట్లు దైన్యము పెంపెసె,
ఇరులు చెడురాజునాలె లోకమీద దొడగె,
కృపణుధనమట్లు వ్యర్థత దృష్టి వొందె.

ఈపద్యమందు కవిచెప్పదలచుకొన్న విషయాలు నాలుగింటికి ఉపమానాలు కల్పించాడు; ఉపమానోపమేయాలలో ముఖ్యమైనది ఉపమేయం, కాబట్టి ఉపమానం దాన్ని దిగతొక్కరాదు. ఇచ్చటి ఉపమానాలన్నీ యింపులై మనస్సు నాకర్షించి ఉపమేయాలను అణచి వేసినవి. లోకజ్ఞానమును బోధించే ఉపమానాలే ఈపద్యానికి రమణీయత తెచ్చినవి. సర్గసన్నివేశం మనస్సు పోనేపోదు, కాబట్టి అది వెనకపడ్డది.

శాస్త్రాంశాలు, కవిత:—దార్శనికసిద్ధాంతాలూ వైజ్ఞానికాంశాలూ సర్గనలోచేర్చితే కవికల్పన తనపని సాగించుకోలేదు. దాని చిత్తం వచ్చినట్టు ధార ప్రవహించదు, ఇలాగు జరగకుంటే కవిత ఇంపు కొల్పదు. ఆసిద్ధాంతాలకూ అంశాలకూ అనుకూలమైనరచన చేయవలసి వచ్చినప్పుడు కల్పనకు స్వేచ్ఛ ఉండదు; కల్పనకు స్వేచ్ఛ ఉండాలంటే ఆనుకూల్యం సిద్ధించదు. ఇవి రెండూ విపర్యస్తధర్మాలు.

ఇట్టి విషయాలు కవితలో చేర్చనేకూడదందామా? అనరాదు; విజ్ఞానం కవితకి సహాయకారి కాని విరోధికాదు. సత్యేతరములుకాని విషయాలకు సుందరమైన రూపం జతపర్చగల్గితే వాటిని కవితతో మేళవించవచ్చును. ఇలాగే ప్రకృతియందలి చిత్రవ్యాపారాలు, విభావనలు, మానవవ్యాపారఘటనలు, చిత్తవృత్తులు, నైతికభావనలు, ఆధ్యాత్మికతత్వాలు మొదలైనవాటిలో ఇంద్రియగోచరములు కానివీ పురాణప్రత్యయజనక విషయాలు (Superstitions) కానివివన్నీ కవితతో మేళవించవచ్చును. ఇలాగు చేసేటప్పుడు ఆవిషయములను

వాటివాటి పరిస్థితులనుండి విడదీసి తన కల్పనాప్రభావంచేత కవి వాటికి జీవముపోసి, మూర్తిమంతములైన రూపములు నిర్మించి ప్రత్యక్షములైనట్లు చేయవలెను. అప్పుడవి కమనీయరాగభావాలనుత్తేజితమొనర్చడమే కాకుండా, విలక్షణమై అద్భుతమైన ఉత్సాహం మనలో పుట్టించును. కేవలదార్శనికవైజ్ఞానికతత్వాలకట్టి శక్తియుండదు. సాధారణంగా ప్రబంధాలలో ఇతరశాస్త్రవిషయాలు చేర్చనే చేర్చరు, కాని సందర్భవశాన అట్లు చేయడం తప్పనిసరైనప్పుడు కవి మంచి నేర్పరి కావాలి కాని, లేకుంటే అట్టిరచన రసవంతంగా ఉండదు---ఈక్రింది ఉదాహరణాలు పరిశీలించండి—

1. అలంకార శాస్త్రం—

అనుపమ శాంతివైభవ సమన్వితు నావసురాజు గాంచు ప
ద్మిని సరసాంతరంగమున మించె వినూతన రాగసంపదల్,
బొనరె నఖండవాసనలు, నుత్కలికల్వెలసిల్లె, నుల్లస
ల్లన నిగిడెంబ్రమోద తరళస్థితులై, తనిమి జూపు తమ్మొదల్.

వసుచరిత్ర.

ఇందు గిరికాదేవి వసురాజుని చూడగానే ఆమెయందు సాత్విక భావోదయమైనట్లు కవి వర్ణించెను. ఈ సందర్భమందు గిరికను పద్మినితో పోల్చడంవల్ల ఆమె ఉత్తమజాతిస్త్రీ అని తెలుస్తుంది. ప్రథమ సమాగమందే ఇట్టి లక్షణాలు పుట్టినందుకు వసురాజును సూర్యునితో పోల్చినాడు. కవి శ్లేషరచనయందు సిద్ధహస్తుడౌటచేత కల్పన రసవంతంగా ఉంది. ఇదే సందర్భాన ఇంకోకవి రచన చూతాం—

2. జంతుశాస్త్రం—

అనిమేషస్థితి మాన్పె బిత్తరువు చూపు, పస్వేద గాత్రస్థితి మా
న్పె నవస్వేదసమృద్ధి, బోధకళ మాన్పెన్ మోహసంభ్రాంతి,

దాని గీర్వాణ మహిళకన్ భ్రమరకీటన్యాయమొప్పన్ మను
ష్యుని భావించుట మానుషత్వము మొయిం జేపట్టెనా నర్తకిన్.

మనుచరిత్ర.

ఈ పద్యమందు వరూధిని ప్రవరునిచూడగానే ఆమెయందుగల మూడు దేవతాలక్షణములూ మానుషలక్షణములుగా మారి ఆమెను మానవస్త్రీగా మార్చివేసినని వర్ణించటంలో కవి జంతుశాస్త్రవిషయమైన భ్రమరకీటన్యాయాన్ని పద్యంలో చొప్పించాడు. ఇదికూడా రస [illegible] ఒప్పుకోక తప్పదు. అలంకారశాస్త్రమందు అంత [illegible] మాట విశదమే.

3. తర్కశాస్త్రం—శ్రీనాథుడు తర్కశాస్త్రాంశాన్ని పద్యంలో ఉదహరించాడు.

.... [illegible] ....
(మ) [illegible] ఘర్మాంశునందుండి ప్ర
ధ్వంసాభావము ప్రాగభావమునుచు దర్శించుతు రాత్రికమున్.

వీథినాటకం.

4. నీతిశాస్త్రం—

1. నీతిం దాన తలంచిచేయ బని గానీ కాకపోనీ బల
ప్రాతార్థాశ్యతనెమ్మినుండకోరు బ్రోవన్మంత్రియంచుం గుణా
తీతుం గుమ్మడికాయయంతయగు ముత్తెంబై మనం బేర్పన
శ్లేతానాతనిచేతితో బ్రతుకువాడేయగా జూమీ మీదటన్.

2. ధనముఖ్యము కేవలమే
[illegible]యుంగాదాస్థగలిగి పలువురు ప్రభువుల్
[illegible] తద్వ్యర్థం
[illegible]

ఆముక్తమాల్యద.

3. నియమవిచిత్రభంగి మహనీయుడు భూమివిభుండు మిత్రజే
తయును నమిత్రజేతయు ప్రతాపగుణంబున, నీతిచారదృ
ష్టియును విచారదృష్టియు నటే! పరిపంథిమహీశులట్లు నా
ద్భయమున భేత్తృతాగుణమువాసెనొ కాక విరుద్ధధర్మములుల్.

5. మంత్రశాస్త్రం,— [శృం॥ నై॥

ఉపనిషత్తులకంటెను నూర్ధ్వపదవి
మంత్రరాజంబు గాయత్రి మహిమగాంచు
ప్రణవమను క్రేపుతో గూడి పాడి బిదుకు
నవనిసురులకు గాయత్రి యనెడి సురభి. కౌ॥ శ్రీ॥ గంగా.

ఈసందర్భమందు మూలమున ద్వితీయ తృతీయాశ్వాసాలు చదువుకోవలెను.

6. శాస్త్రచర్చాసంప్రదాయం—

అందులో నొకమేటి కభిముఖుండై యాత
డనిన వన్నియును ము న్ననువదించి,
తొడగి యన్నిటికన్ని దూషణంబులు వేగ
వడక తత్సభ యొడబడగ బల్కి,
ప్రక్కమాటలనెన్న కొక్కొక్కమాటనె
నిగ్రహస్థాన మనుగ్రహించి,
క్రందుగా రేగినంగలఁ గండలు దీర్చి,
నిలిపి యమ్మొదలివానికిని మగిడి;
మఱి శ్రుతిస్మృతిసూత్రసమాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి యాత్మమతము
జగ మెఱుంగఁగ రాద్ధాంతముగ నొనర్చి
విజితుఁ గావించి దయవాసి నిలిచిన పెద్ద...

ఆముక్తమాల్యద.

7. వేదాంతదర్శనం—

"జగదుద్గతికిని బీజము ప్రధాన" మను నీ
క్షిత్యాదిపీశు నశబ్దవాది,
బోరి "నిశుడేక" నాభోగమాత్రేత్యాద్య
ద్వాహృతిస్ఫూర్తి మాయావివాది,
"ఫలియించు క్రియయ" నాఫలమత యిత్యాది
సత్యోక్తి గొనని యపూర్వవాది,
"శాస్త్రయోనిత్వా"త్తని పల్కి "యీశ్వరుని దె
ల్పెడు ననుమాన" మన్పిలువాది,
సత్యాలయం బెల్ల నిత్యాడ నృత్యతమోక్తి
క్షణిక సర్వజ్ఞు దెపి సౌగతవివాది,
"ననుపలబ్ధేర్న" యను సూత్ర మాదిగాగ
వాణి నృపతీశు ప్రత్యక్షవాది గెలిచె.

ఆముక్త.

8. సాంఖ్యయోగ దర్శనాలు—

ప్రకృతి సాక్షిణియైన పాపపూబోడికి
మహదాది వికృతులు మలక లేదు,
మొగమువిచ్చి సుషుమ్న మూలరంధ్రము గప్పి
వంశాస్థి సంబంధ వలనలీల,
నది మీదుప్రాకి మధ్యమ నాడితో గూడి
ద్రుహిణరంధ్రము గప్ప, దోకచివర
కి, వాయు [illegible] సముదీర కుంభసుట
సడి బింగళను గాలి యెక్కుడిగ్గు,

కెలని వాకిళ్లు రెండు వేగిరము చూపి
నడిమి వాకిలి దెఱవ నెన్నండు నేర్చు
సాధకుడు, నాడుగాని వశ్యంబుగాదు
పవనవిజయంబు వానికి పద్మనయన.

(ప్రాణాయామప్రక్రియ) కౌశీభాగవతం.

9. భూగోళ, ఖగోళ, జ్యోతిషాలు—

1. పడమరవెట్టు నయ్యుడుకు ప్రాశనమొల్లక కూటమెడల్చె
బడలికనూడు నచ్చిలువ ప్రగ్గములన్ రవియాన్ష మూకకన్
ముడియిడ, బిచ్చుగుంటు రథమున్నిలుప, న్నయనంబు సాగినన్,
జడను వహించె నాగ దివసంబులు దీర్ఘములయ్యె నుత్తరన.

2. వనతతి వరాహ వాహారి వాయుభుగ్వి
రోధి వారణ వర్షాభులాది దొఱగె
నెండ్రి రవిచేర మూడవ మెడకుజేరు
తరణి ధరణి ప్రమోదసంధాయి గాడె ॥

ఆముక్తమాల్యద.

సూర్యుడు కర్కటరాశిని ప్రవేశించగా (ప్రాలకరించగా) వనాలు, వరాహాలు మొదలైనవి సంతసించినవట—వీటికి కన్నింటికి జన్మరాశి వృషభం—(ఓవాఏవో రోహిణీ) కర్కాటకం వానికి మూడోయిల్లు—జన్మరాశికి మూడో ఇంట సూర్యుడుంటే అతడు మేలు చేస్తాడు; అనగా వర్షం కురిపించి సుఖపెట్తాడని భావం—

3. వనధిగమన జగర్భార్కజనిత ఘృణులు
మఱి ప్రసూతికి నతని ధామంబు జేర;
ఘనతజొచ్చిన యిండ్లను దనుజలుండి
కాన్పునకు పుట్టినట్లేరు క్రమము గనుము ?

ఆముక్తమాల్యద.

సూర్యకిరణాలు సముద్రమంతటిని సెగను ఆవిరిగాపోతూండగా సూర్యుడుంటాడు, ప్రొద్దుటూ చేసుకోగా మిగిలిన సప్తంచూస్తున్న భూగోళశాస్త్రీయ శాస్త్రవిషయమును కవి చక్కగా వర్ణించెను. పుట్టినదానికి పుట్టింటికి ఆనవాలు మిగలకపోవడం లోకసహజము.

10. సంగీత శాస్త్రం—

ఆరోహ పంచమ మేదగించి నవతాళాలన్వేళ హిందోళమై
ఖరనూనం బికజాత మాత్మరవభంగవ్యాకులంబై వనీ
గిరి నాలంబిత పల్లవప్రసత విద్భంగాల్పం బదీయధ్వనిన్
సరాగాగ్ర కొనియెన్ వసంతము మహాసంపూర్ణ భావోన్నతిన్

వసుచరిత్ర.

హిందోళరాగమందు 'రి' 'ప' అనే స్వరములులేవు—ఆ రాగాన్ని స్త్రీలు శిశిరఋతువు పోతూన్నప్పుడు ఆలాపనచేసినారట. కోకిల యొక్క స్వరాలు 'రి' 'ప' కూడియున్నది. హిందోళం దానికి శత్రువు. అందువల్ల ఆ శిశిరమున ప్రతికూలంగా స్త్రీలు స్వరపరించిన దానివల్ల కోకిలలు పిచ్చారంచేత బెడవులబట్టి పర్ణాశనులై (మామిడిచిగురుతిని) తపస్సుచేసినవట. వాటికోర్కె తీర్చడానికి వసంతఋతువు రాగానే స్త్రీలు 'రి,ప' అనే రెండు స్వరములూకలిగి సంపూర్ణమైన వసంతరాగాలాపన చేసినారట, అంతలో కోకిలలు సంతసించాయట! ఈ కల్పన చిత్రంగాను మనోహరంగానూ ఉందేకాని ఇందు చిన్నలోపముంది; హిందోళ రాగమందు రి, ప లులేవు సరే, కాని వసంతరాగము సంపూర్ణముకాదు దానియందు 'ప' అసలేలేదు, 'రి' అవరోహణంలో మాత్రముంది. ఇది ప్రస్తుత సాంప్రదాయం. ఏ సంప్రదాయాన్ననుసరించాడో కవి?

ప్రకృతిశాస్త్రం కవితలో సమ్మేళనంచేసిన ఉదాహరణలిచ్చి ఈ విషయం సమాప్తిస్తాను.

అక్షరశాస్త్రం—

1. అత్తీనంచ తిగ దుగయు
సత్తాదచ్చొక వంచచౌవం చీర్రై
ది త్తిగ యిద్దుగ బద్రలు ·
చిత్తంబున దలచినట్లు చేతికిదెచ్చున్.

2. దుగుణంబు నేసిన తోడనే మూడనివారించి ఏదని వలుము సేసి
ఊరకెత్తకు దాయముగ్గడించినకాని పట్టివేయకుమని పరితళించి
వెడలిన సారెలు వెనుకముందఱచేసి యెత్తినసారె పోనీకయార్చి
సమమాయెరమ్మని సరసవారికినిచ్చి గెలుపు నుమాళంబు గెరలు జేయు
బడిసి యిూరైదు పూజించి పలకమీద
బలుపమునవ్రాసి వెలివ్రాయి దొలగవైచి
పన్నిపంచియెక్కటి నాడబంచి వ్రాలు
దప్పనో పత్రనయమున దానగెలిచె. హరివంశము.

ఈ రెండు పద్యాలలోని అచ్చతెలుగు సారిభాషికపదాలు వ్యాఖ్యానం లేకపోతే తెలియవు.

కవిత—ప్రకృతి. కవులు ప్రకృతి నెట్లనుసరించవలెనో, తమ భావాలను ప్రకటించేటప్పుడు దానికి ప్రతికూలంగా పోక ఎట్లు సహాయకారిణిగా చేసుకోవలెనో చెప్పినాము. ఇక కవిమనోభావవేగాలతో దాని కెట్టి సంబంధముందో కవితలో దాన్నెట్లుపయోగించుకోవలెనో వివరింతాము. ప్రకృతిని పరిశీలించేటప్పుడు ఉత్పన్నములయ్యే భావాలు దేశకాలవ్యక్తులను బట్టి భేదిస్తాయి. వర్ణన మనోభావవేగాల ననుసరించి ఉంటుందన్నమాట అందరికీ తెలిసిందే. ప్రకృతివర్ణనలను కొన్ని రకాలుగా విభజించవచ్చును :—మొదటిది—ఇందుప్రకృతి నిర్మలంగాను సహజంగాను స్వచ్ఛంగాను కనబడుతుంది. ఇది [illegible] తోచినరీతి :—ఈ సూర్యాస్తమయ వర్ణన చూడండి.

(మరునాడు సాయంత్రం వెంకోబా పక్క బసలో)

వెం—రావుగారూ, ముందుమనం 'సావిత్రి' ఫిలిముకు తయారవాలి.

రా—మీ మేనేజరుగారు ముందదే తీస్తామన్నారా?

వెం—అవును. సీనులు, దుస్తులు ప్రస్తుతంతీస్తున్న అరవటాకీకి ఉపయోగిస్తూండడంవల్ల అలాగేవేమీ అక్కరలేని 'సావిత్రే' ముందు తీయించమన్నారు.

రా—మహారాష్ట్రభాషనుగురించేమన్నారండీ? ప్రొద్దున్న అంతసేపూ మనిషిమనిషినీ మీకుచూపిస్తూ ఏదో ఇంగ్లీషులో మాట్లాడేరు! ఏమిటాముగ్గురూను?

వెం—ఆరావుగారున్న పెద్దకళ్ళాయనే 'జహంగీర్' అని మామేనేజరు. [illegible] లావుచుట్టకాలుస్తున్నతను 'మిత్రా' అని ఫోటోగ్రాఫరు. బిళ్ళపంచికట్టు, పొడుగులాల్చీతోను పెద్దకళ్ళజోడు పెట్టుకున్నవాడు 'గోష్' అని డైరెక్టరు. పక్కన స్వరూపాలు, గొంతుకలు చూడ్డానికి ముందు వాళ్ళుముగ్గురూవచ్చి ఏమైనా సలహాలిస్తూంటారు.

రా—మావిషయంలో ఏమిచ్చేరు?

వెం—మిమ్మల్ని కొంచెముహారముతగ్గించి, (Body reducer) 'శరీర శుష్కవటి' అను అమెరికామాత్రలను ఉపయోగించమన్నాడు, శరీరం కాస్త నాజూకవడానికి.

గా—ఆమాత్రలేమీవికటించి క్రొత్తరోగాలు పుట్టించవుగదా?

పూ—(తనలో) మీకున్న పాతరోగాలమీద అసలవిపనిచెయ్యవేమో.

వెం—[illegible] ఉండండి. మొన్ననే ఒకప్యారిస్ యువతి [illegible] 'పంచు' పత్రికలో మంచిఅభి

ప్రాయమిచ్చింది. ఈమందునాడినమీాద గేం ... 'అంద సూ... క్షలో' (Beauty contest) పెద్దబహుమానం...

రా—ఇంకెవరినిగురించి చెప్పేరు ?

వెం—'సావిత్రి' పాత్రవేసే మనిషికి రేపు డెంటిస్టుచేత మునిపళ్ళు కాస్త అరగదీయించమన్నారు. లేకపోతే ఇంతవిచారపూరితమైన కథలో ఆవిడ ఎంతదుఃఖము ముఖమునచూపింపబోయిననూ నవ్వుతున్న ట్లే ఉంటుందిట.

రత్నావళి—బాబోయ్, ఇంటికేనాపోతానుగాని నాకీపళ్ళనునమ్మాగను వద్దు. పళ్ళెత్తని నాకు అరగదీస్తామన్నారు, బూరిబుగ్గలకు ... నరహరికి చెక్కుతామంటారు. ఈమనిషిమరమ్మతులంట రాకనే పోదుమే !

వెం—అదేమిటమ్మా—అంతకంగారుపడతావు! మాకుమాత్రం తెలియదూ. నీకేమైనా బాధకలుగజేస్తే అందుమూలంగా ... ఆగిపోదూ. ఇంతడబ్బిచ్చితీసుకువచ్చి నిన్ను ... దండగగాదూ నయమే. గొప్పగొప్పస్త్రీపురుషులు ... డబ్బు ఖర్చుపెట్టి ఇలాటిపెద్దపట్నాలొచ్చి మంచిపళ్ళే పీకించుకుంటు..., అంతఅందవికారంగాఉన్ననీపళ్ళు కొంచెం అరగదీస్తామని మా అంతటమేమంటూంటే అలానద్దంటావేమిటి ! భగవంతుడు పెట్టిన అవకరాన్ని తీసేస్తామంటే దెబ్బలాడినదాన్ని నిన్నొక్కర్తినే చూసేను. అలాచేస్తే మాఫిలిమూ బాగుంటుంది, నీకా అంద మొస్తుంది. లేకపోతే రేపుఫిలిముచూసి "పళ్ళసావిత్రంటారు" ఆలోచించుకో.

భూ—నువ్వు "రంగనక్షత్రానివి" (stage star) "సినిమా ..." (film fan) అవుతావేమోఅని భవిష్యత్తులాలోచించి ...

గనెత్తుపళ్లతో అందవికారంగా సృష్టించినందుకు బ్రహ్మను దూషించుగాని, అందమిస్తున్న ఫిలిమువాళ్లతో దెబ్బలాడుతున్నారు. వీరి సలహావింటే నీకింకా ముందు డిమాండుఎక్కువౌతుంది.

(అందరు నవ్వుదురు. రత్నావళికి ఉడుకుమోత్తనంవచ్చి చిన్నపుచ్చుకొనును)

రా—అందానా, లేకింకాయెవరినిగురించేనా చెప్పేరాండీ ?

నేం—యముపాత్రవేసే రమణయ్యగారికున్న లోతైనస్ఫోటకనుచ్చలను ముందు (Plaster of Paris పొడుముతో) పూడ్చి తరువాత రంగు వెయ్యనున్నారు.

[illegible]—[illegible] ప్లాస్టర్ తెల్ల కేకులన్ని మాబోటిగాళ్లకే ఖర్చవుతు న్నాయండీ.

[illegible]—ఆ [illegible]. [illegible], నాటకము మంచిచెడ్డలాలోచించా [illegible] [illegible] సలహాలన్నీని. చూడండీ [illegible] అదెంత [illegible] ఆవిడెంతభయపడిం దోనూ. కాని మీరు బాగానాదారుమనిషవడంవల్ల యముని స్థూలకాయానికిలోటొస్తుందని మిమ్మల్ని తయారుతిండిలో బలవ పెట్టమన్నాడు. అక్కడికీ నేను ఇంతకంటె ఎక్కువశరీరంకావలసిన భీముడిపాత్రకే పేరుపడ్డ ఒక్కనరంలాటివాళ్లు నాటకాల్లో దూది కోట్లతో వాళ్లుచూపిస్తున్నారని ఎంతోచేప్పేను. కాని కోటులే కుండా యముడు చీంబోతులాగ లావుగాఉండాలని మీకుతయారు తిండపెట్టక తప్పదన్నాడు.

[illegible]—[illegible] ఫిలిము వాళ్లకనూ [illegible]! మహాపతి [illegible], [illegible] మాసత్యా [illegible] [illegible], [illegible] ప్రతియు, కలిస

మనస్సూగలిగి అట్టిపతివ్రతను అరణ్యాదులసుఃఖపెట్టిన నయనా
క్షీణ్యాశూన్యుడగు యముణ్ణి తయారుతిండితో మేపుతున్నారా
ఏమన్యాయమండీ!

(అందరూ పకాపకనవ్వేరు)

వెం—(రమణయ్యతో) ఫిలిము యముడిపాత్రకూవచ్చేలోపుగానుపుష్టిగా
తయారవలేకపోతాడా!

రమ—నేనడిగిన తిండిపదార్థములు సప్లయిచేస్తే ఒక్కవారంచాలునండి.

రా—అలాంటివాటిల్లో ఆయనబాగా ఆరితేరినవాడేలెండి.

వెం—అయితే ఇంకేమిా, మరీమంచిదీ.

రమ—(వెంకోబాతో) ఆయననాకు నాటకంలో భావమరిదిగా దొ
తారులెండి (నేను భీముడు—ఆయన కృష్ణుడు) అంచేతలాఅంటారు.

వెం—(రావుతో) మనమునాలుగురోజుల్లో ఫిలిము మొదలెడదాము.
అందాకా రిహార్సలులు కానిస్తూఉండాము. ఈలోపుగా మీారు
ఆ'శరీరశుష్కవటి' మాత్రలు వేసుకుంటూ రెండురోజులు ఉత్త
కాఫీయేత్రాగివుండండి. కొంచెముమాట నీరసించినప్పటికీ అరణ్య
వాసుడగు సత్యవంతునికది అనుకూలవిషయమే. రత్నానళినివిష
యంలో ఎల్లుండి మాపళ్లవైద్యుణ్ణి తీసుకొస్తాను. నేను వెడతాను.
రేపునాసామాను తెప్పించి నేనూ ఇక్కడే ఉంటాను మీాతోకలిసి.

రా—ముమ్మాటికి. మేమూ అదే కోరేది.

(వెంకోబా వెళ్ళును)

భూ—(అందరితోనూ హేళనగా) మంత్రసానతనాని కొప్పుకున్నాక
పళ్ళుపీకించుకోమన్నా పీకించుకోవాలి, బుగ్గలు చెక్కించుకోమన్నా
చెక్కించుకోవాలి, వొళ్ళు చిక్కించుకోవాలి బలవాపెట్టాలి.
ఆ మేనేజరు ధర్మమా అని ఏహిందుస్తానీ మిలిటరీతిండో పట్టి

నున్నాయనుగాని, మా ముసలమ్మన్నట్టు నల్లజీడిగింజలు పొగెయ్య మనలేదు నయం. పాపం అరిపేద రమణయ్యగారు అక్కడే ప్రాణం వదిలేస్తారు ఉక్కిరిబిక్కిరై. సత్యనంతుడిచావు అబద్ధం, యముడిచావు నిబద్ధి అవుతుంది. నన్నుకూడా నానెత్తిమీద పిల కొంతపొడుగునా చాలాబొచ్చు పెరిగే వరకూ ఇక్కడమేపుతూ ఉంటే భాగుండును. ఊరమ్మట బలాదూరు తిరుగుతూ ఉందును సరిగ్గాగా.

(అందరూ పకాపకనవ్వుదురు)

సరిహారి—(సహాయకుల చిరునవ్వుతో) బూామణంగారు ఎప్పుడు సెప్పినా యిలాటిసొయ్య మాటలు—

నన్నేం—మురే నవ్వలేక నచ్చిపోతన్నాము.

భూ—నాటకంలో ఆకాస్నపేకాక ఇవతలకూడా నాకిలాటిమాటలే అలవాటయ్యాయి. ఏంచెయ్యమన్నారమ్మామరి.

సర—నాబూరిబుగ్గల వూసేమీ యెత్తలేదు నయిమేసండోయ్!

భూ—నాదారుసావిత్రికి మంచి ఉదారయినచెలికత్తె వుండాలని.

సర—సాల్లేనయ్యా, అంటికీ యేలాకోలమే.

రావు—పోనీ భూషణం! వాడిప్పుడు చెప్పినసంగతులు మనకినచ్చిం పుగా ఉన్నాయాలేదా చెప్పు.

భూ—నిజమేలెండి. కాని యిన్నేళ్ళబట్టి ఆడుతున్న మనకివ్వేళ వాడు చెప్పవలసివచ్చిందే అని విచారం నాకు.

రా—మనకిదివరకు తెలియదూ, ఇలాటివిలక్ష్యపెట్టని ప్రేక్షకులొస్తు న్నాగనని అశ్రద్ధగానీ. మనవైపు మొగాడు గట్టిగా ఆరుస్తేనేచా లను, ఆడవాళ్ళ స్వరం ఎక్కువచేస్తేనేచాలని చెలామణీ అవుతున్నాయి నాటకాలు. అందువల్ల మనకీ నిర్లక్ష్యము.

యేమో, అవిలేనిచోట తీస్తేనయమనుండీ.

ఫొటోగ్రాఫరు—(కెమేరాను కదిపడానికి బద్ధకించి) ని [illegible]
నేను బొమ్మతియ్యడం. నేనుచెప్పినచోట ఆడమను.

వెం—(ఫొటోగ్రాఫరుతో) ఇది సావిత్రి ఫాప్పులబకాయను [illegible]
గనుక అందులో ఈతమొక్కలుంటే బాగుండేది, [illegible]
నాశ్రమాలుండు అడవిగనుక అందులో [illegible]
ఆసీను ఇక్కడతీసి, ఈ సీను మరొకచోటతీస్తే బాగుం[illegible]
న్నారాయన.

ఫొ—ఇన్ని సర్దుబాటులుచేసిన ఈ వోటబాటు [illegible]
మోసుకుపోనా కెమేరా. అలాంటివన్నీ [illegible]
త్వరగా.

(సావిత్రి చెలికత్తెతో ఫొటోగ్రాఫరుగారి ఉద్యానవనం [illegible])

మే—(వెంకోబాతో) సావిత్రివేషం బాగాలేదు. [illegible]
మంచి అందమైన బట్టలుకట్టుకుని [illegible]
పావుగంటలో తయారయిరమ్మను. [illegible]
బాగుండవు.

రత్నావళికి కొంచెము కోపమువచ్చి 'స్త్రీ [illegible]
పోయి సావిత్రి పురాణస్త్రీ అన్నమాట మరచిపోయి [illegible]
మంతా వేసుకొచ్చింది—తలకి తెల్లతురాయి చిన్నకిరీటము; [illegible]
చామంతిదండ చివరసిల్కురిబ్బనుతోను వ్రేలాడు పొడుగుజడ; చెవు
లకు ముక్కోణపు పెద్దలోలకులు, ముక్కుకి రంగురేకుబిళ్ల [illegible]ంచు
లక్ష్మిలాగ మెళ్ళో గిల్టుగుళ్ళహారాలు, ప్రథమచూలింతలాగ [illegible]
పదిజతలపూసలగాజులు; చేతివ్రేళ్ళకు రాళ్ళవుంగరాలు, కాలివ్రే[illegible]
రింగులగొలుసులు; సీలమండలకు తెల్లపట్టీలు, ముంజేతులకు ముత్యపు

రత్నావళి ఇలాగ వాళ్ళముగ్గురిమధ్య ఎండలో నిలిచిపోతూ మధ్యాహ్నము 2 గం॥ వరకూ కథనడిపింది. వెంకోబా రావుగారిని భోజనానికివెళ్ళమని మేనేజరుచెప్పేడు. సావిత్రిచాలిస్ స్టేలకు ప్రొప్రయిటర్లైన యెక్కువై ఆకళ్ళులేవని తినమన్నారు.

రత్నా—(వెంకోబాతో) బొమ్మయెలాగుందో సూపించమని పోటోగ్రాపరుగారితో మీరుసెప్పియెల్లండీ.

వెంకోబా అలాగేచెప్పి రావును కారులో తీసుకుపోయేడు, ఫొటోగ్రాఫరు రత్నావళికి ఫిలిం చూపించడానికి తన చీకటిగదిలోకి (Laboratory) రమ్మన్నాడు, మేనేజరు నరహరిని తీసుకు వచ్చేడు. రెండుగంటలు మొదలు అయిదుగంటల వరకూ ఫిలిము చూపించుటలోనే సరిపోయింది—ప్రథమపరిచయాలు బాగున్నాయాండీ? తనకు కారు లైటు చాలదని రత్నావళిని, నరహరిని కారులో బసకు పంపించేసేడు.

(ఏక్ట్రర్లబసలో)

రత్నా—(రావుతో) భోజనమయ్యేక మళ్లీరాలేకపోయేరు యేం?

రా—ఇప్పుడే వస్తానని వెంకోబా కారులో ఎక్కడికో పోయి ఆరు గంటలకు వచ్చేడు. అంచేత రాలేకపోయెను. మొదట్నుంచి మీరు ఫిలిము ఎంతవరకూ తీసేరు? మీరేమీ పొరపాటుచెయ్యలేదు కదా? మేనేజరేమీ కస్సుబుస్సుమని కేకలెయ్యలేదుగదా మిమ్మల్ని?

నర—ఫిలిము తియ్యందే మీరెళ్లేక. ఆరికార్డ్రాయిను [illegible] న్నారోగాని అక్కడ లేడు.

రత్నా—బొమ్మచాలాబాగుందండి. నాఅరాలన్నీ ఇంచక్కా వున్నాయి.

రా—ఇంకా దాన్ని ఏమీ తయారుచెయ్యందీ ఫిలిము ఇనసలు కనిపిస్తుందా?

రత్నా—అందుకే చీకటిగదిలోసూపించేరు. బాగాకనిపించిందండి.

Regd. No. M. 3275 సంవత్సర చందా రూ. ...

రాజపోషకులు:

1. శ్రీవేగాయమ్మపేట సంస్థానాధీశ్వరులు, మహారాజశ్రీ శ్రీ రాజా వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ జమీందారుగారు.
2. మ॥ రా॥ శ్రీ॥ మంత్రిప్రెగడ నరసింహాంపంతులుగారు, ... గారు.
3. „ మంత్రిప్రెగడ సాంబశివరావుగారు, ...

శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్సునందు

భారతి

సంపాదకులు :— చెఱుకువాడ వేంకటరామయ్య

మాసపత్రిక

సంపుటము [illegible] } [illegible] 1936 { సంచిక [illegible]

విషయములు

వీ. పీ. లు చేయుచున్నాము

[illegible]

మ. అనుకో జాగ్రదవస్థయందగు, నవి ప్రత్యక్షంబగున్ స్వప్నమం ;
[illegible] ; [illegible],
[illegible] ; దేవా ! [illegible] ?
[illegible] ; [illegible] భక్తచింతామణీ.

మ. అనిశం బేకటిఁ గాంచు చాకనము చాయన్ నే భవద్దివ్యద
ర్శనలాభంబున, కంబుహాహచయముం జంద్రార్కులం జుక్కలం
గనుచుం [illegible] ; గాసన్ నినున్ ; దాసఁ దోఁ
చు నెదం, దేవ ! చిదత్ చిదంగ [illegible] ; భక్తచింతామణీ.

మ. [illegible] నన్నను నీవు, లోకమును నీకార్యంబు నేఁ గాచు వా
రమను దేవా ! [illegible] ద
న్చు నెం ; [illegible] ; గన్గొ నిక్, గృపం దివ్యాలో
చనముల్ నాకు ననుగ్రహింపు ; హరి మురా ! భక్తచింతామణీ.

మ. [illegible] చేతోగ్నులు, [illegible] ! నీమాయ సృ
ష్టినె చూపింతువు గాని, యెన్నిగతులం జేమోడ్చి నే వేఁడుకొ
న్నను లోఁగన్నను కంపించెమిఁ దెలిచి నిన్ గాన్పింప ; వీ వట్టొన
గ్చస, నీకేమి కొఱంత చూప ? భవహారీ ! భక్తచింతామణీ.

మ. జనితాత్మ్వసత్యత, దేవ ! గేకనలు యుష్మద్దర్శనార్థంబు ప్రా
ర్థన సేయం, గరుణింప వీవది, మహాత్మా ! యెన్నఁడున్ నిన్నుఁ గో
రనిలోఁ దల్పసి, బీతుగాల్పనదురర్థంబుల్ ప్రదర్శింతె ను
స్సిని, [illegible] సుకాంతునాఫలుఫురీతిన్ ? భక్తచింతామణీ.

మ. కలలం దల్ప మహాద్భుతం ; బెచటఁ జక్కం దాఁగునో యింద్రియం
బుల జాగ్రద్ద్వివిధార్థముల్ ? ముఱచినన్ మోసెత్తెడున్ విత్తనం
బులు నేలం గలె, సిద్రఁ జిత్రముగరూపుల్ దాల్చి ; యీమాయ చ
ర్యల కీవేగద జాలికాగ్రణివి ; దేవా ! భక్తచింతామణీ.

మ. పరమానందము చేకూఱుం, జదివినన్ భావించినన్ [illegible]
[illegible] పరమానందము స [illegible] డను [illegible]! నీవు: [illegible]
వ్యరజం బీసచరాచరంబయినబ్రహ్మాండంబులు ; [illegible]
బ్బురముల్ గాంచుచు దీని సంతోసిలు [illegible] ; భక్తచింతామణీ.

మ. నిదురన్ మానసమెందొ లీనమగుటన్, నే [illegible]
గ్రదవస్థన్ నినుఁ దల్చుకోనిక్షణ మొక్కండైన లేదే [illegible] ;
హృదిఁ జూడం గలదేవ! నీయెడగుఱ వేఱే నేల [illegible] ? [illegible]
ద్ధదశన్ సంతసపెట్టు నన్నుఁ ; [illegible]! భక్తచింతామణీ.


మ. హృదయాంభోజవికాససౌరభమొ నా, సంప్రాప్త [illegible]
భ్యుదయోద్భూతిఁ, ప్రబోధయుక్తి సభ నా! యుష్మ[illegible] నా
కొదవన్, దోన తమోఘనాశకము [illegible] భవ
త్పదయుగ్మంబు సతిన్ నుతింతుఁ ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. పాప, మ్మెమ్ముల్ దోలు నెత్రుఁ బోలన్నై, బాధించు [illegible]
పాపత్తుల్ ఘటియించి; దేవ! యని పాయం జేయు [illegible]
తీ పౌత్వత్పదచింతనం; బనుప్రసాదించి [illegible], నా [illegible]
లోపం బేమిటఁ గల్గనీయక ; దయాంభో! భక్తచింతామణీ.

మ. బెడఁదల్ నా కెవి దెచ్చిపెట్టకు, [illegible]
నడవన్ దిన్నగఁ జూడ లేనిదెస నున్నా ; [illegible]
గడపం గాల మనుగ్రహింపు మిఁక ; లోకవ్యాప్త[illegible]
సుడిగుండంబులు, దేవ! హృద్భయదవీచుల్ ; భక్తచింతామణీ.

శా. ఇం దీ వన్నిటి కన్ని యేర్పఱుప, సర్వేశా! మనోవ్యా[illegible]
మందుల్ లేవనిపల్కులోకు లకటా! మందుల్ గదా ; [illegible]
ల్పం బెందంబున నీదుచింతన మమూల్యం బౌ[illegible]
బందుర్ తన్మహిమజ్ఞు ; లద్ది గొనరాదా? భక్తచింతామణీ.

శుక్రవ్యక్తులు



వీరు సరిసమానమైన పొడ వుందురు. వీరి శరీరఛాయ తెలుపు. ముఖము కొంచెము కోలగ నుండును. గాని బుగ్గలెత్తుగ గుండ్రముగ నుండును. నవ్వినప్పుడు వీరలకు బుగ్గలపై చిఱుగుంట లేర్పడును. ఫాలము స్నిగ్ధముగ రేఖలు లేకుండును. ముక్కుమీద కనుబొమల నడుమ కొందఱకు నిలువుగ మూడు ముడుతలుండును. వీరల శిరోజము లొత్తుగ బొడవుగ నుండును. కనుబొమ్మలు నీటుగా నందమైన వట్రువులు గల్గియుండును. కనుబొమలు రెండును కలియవు. వీర నేత్రములు గుండ్రముగ నల్లగ నుండును. నాసికతీరు చక్కగ నుండును. రంధ్రములు విశాలములయి యుద్రేకసమయముల బెద్దవి చిన్నవి యగుచుండును. పెదవులు రక్తవర్ణముగల్గి ధనస్సాకారముగ నుండును. క్రిందిపెదవి కొంచెము దళసరిగ నుండును. పల్వరుస సమముగ ధవళముగ నుండును. గడ్డము గుండ్రముగ మధ్యను గుంటగల్గియుండును. మెడ పొడవుగ బలిష్ఠముగ నుండును. కాళ్లు చక్కనాకారముగల్గి తొడలభాగ మెక్కువ పొడవుగ నుండును. పాదములు చిన్నవి. పాదములక్రింద పల్లమధికము. వీర లెప్పుడు మంచిదుస్తులను ధరింతురు. పరిశుభ్రముగ నుందురు. రవి, గురువ్యక్త్యులలో పురుషాకారత సందమైనవారును, సిశుక్రవ్యక్తులలో సౌకుమారముగల్గి స్త్రీయాకారమున సందమైనవారును గలరు. వీరలకు మూత్రపిండమునకు వ్యాధి జనించుటయు, సుఖవ్యాధులచే బాధపడుటయు సంభవించును. ఈశుక్ర వ్యక్తులు మిగుల నారోగ్యవంతులు సౌఖ్యవంతులు, సౌందర్యవంతులు. సర్వదా యానందనిమగ్నులై యుందురు. వినోదమార్గములనే గన

ములు వెళ్లబుచ్చుదురు. మఱియు విచారమును చెందుదురు. వీరి ప్రేమకంతము లేదు. కలిసి మాట్లాడుటకు, స్నేహము చేయుటకు మిక్కిలి సరసతగల్గినవారు. ఎప్పుడును కులాసగ నుందురు. [illegible] ముగ మనోహరముగ కలిసి మెలిసి యుండు స్వభావము గలవారు. కోపమురాదు వీరికి. ఐకమత్యము, సంఘీభావము గలవారు. బాంధవ్యముల నెడము జేసికొనరు. వీరులయెడ సహనవినయమున [illegible] ముల జూపుదురు. మిగుల భద్రముగ నితరులకు నొప్పికలుగకుండ ప్రవర్తింతురు. చక్కని రూపురేఖలుగల్గి చూచుటకు ముచ్చటగ నుందురు. సౌజన్యత, నాగరికత యనుగుణములైన నడవడి గల్గియుందురు. వీరి [illegible] మంచిది. గాఢముగ ప్రేమింపగలరు. మెత్తనిహృదయము [illegible] స్వభావములుగలవారు. ఎప్పుడును నగవు మొగముతో నుందురు. అధిక భోగాసక్తులు. స్నేహము, ప్రేమ యనురాగము వీరి ముఖ్యలక్షణములు. జీవితకాలమునంతను సౌఖ్యదాయకముగ జేసికొను [illegible] తురు. ప్రశాంతమనస్కులు. "సాక్షీ"గ కాలము గడుపుదురు. [illegible] జతగాండ్రు లేనిదే జరుగదు. వ్యాపారాదులైనను [illegible] జేయరు. అందరిని సమానముగ జూచు స్వభావముగలవారు. [illegible] దృశ్యములతోడను దృష్టాంతరములతోడను వాదము [illegible]

ఈవ్యక్తులు కష్టసమయములయందున్న స్నేహితులను బంధువులను విడనాడరు. మిక్కిలి ప్రేమతో వారిల బాధలను తొలగింప జూతురు. వీరిల మంచితనమును మెత్తనిదనమునుబట్టి వీరిలకు నష్టము గల్గించువారు కొందరుందురు. వీరు చంచలస్వభావులు గారు. ఎల్లప్పుడును సంతోషముగ నానందముగ నుందురు. [illegible] నైతము నెత్తి సహించి [illegible] లధిక ధనవంతులు గానేరరు. కాని వీరికి సౌఖ్యము [illegible] ముల

డదు. వీరలకు స్వార్థమన్నది లేదు. మఱియు మిక్కిలి నిజాయితీమనుష్యులు. అనృతమాడరు. ధనసంపాదనవిషయములో నెక్కువ యాలోచన జేయరు. తమ శక్తిసామర్థ్యములను వినోదవిషయములకే వినియోగపరుచుదురు. వీరు గ్రంథరచనయందు ప్రవీణులు. వీరెప్పుడును సంతోషముగ నుండునట్టి స్వభావముగలవారే యైనను వీరి రచనలకు దుఃఖసంపర్కము తగులుచుండును. వీరు నటకులైనను విచారమునే యభినయింపగలరు. హాస్యపాత్రాభినయమున నధికప్రఖ్యాతి వహించువారు శనివ్యక్తులలో నుందురు. ఈశుక్రవ్యక్తులకు చిన్నతనమందే వివాహమగును. వీరికి చిత్రలేఖనము, నృత్యము సంగీతము మొదలైన వానియం దభిరుచి గలదు.

ఈవ్యక్తులలో గాయకులు, నటకులు అందమైన స్త్రీలు, నలంకరణపుపనులు జేయువారు; శిల్పపనులు జేయువారు; కుట్టుపని జేయువారు; నగలు తయారుజేయువారు నస్యమ్మువారు; పుష్పముల విక్రయించువారు; ఫొటోగ్రాఫులు దీయువారు; గ్రంథములయం దవసరమగు పటముల వ్రాయువారు ప్రకటనల జేయువారు; డిజైన్లు వ్రాయువారు నుందురు. మఱియు వీరు సినిమాహాలులలో, నాటకశాలలలో, గానసభలలో, ప్రదర్శనశాలలలో, మిఠాయిదుకాణములలో, ఫాన్సీషాపులలో, మంచిమంచి బట్టలదుకాణములలో కాన్పించుచుందురు.

శనివ్యక్తులు



మానవులలో నెక్కువ పొడవైనవారు [illegible] యుందురు. వీరు బక్కపలుచగ [illegible] దేహచ్ఛాయ [illegible]. [illegible] క్రొవ్వులేక త్వక్కు ఎముకల నంటియుండును. [illegible], [illegible] ముణుసులు పెద్దవిగ నుండును. [illegible] పెద్ద యంగలువైచి నడతురు. [illegible] మిగుల పొడవుగ నుండును. గడ్డము [illegible] కలు బాగ యెత్తుగ నుండును. [illegible] యుండును. బొమ వెంట్రుకలు [illegible] లును కలిసికొని పోవును. చెవులు పెద్దవి. [illegible] నుండును. పొడవైన [illegible], [illegible] నోరు విశాలమైనది. పెదవులు [illegible] పెదవి కొంచెము వ్రేలాడుచుండును. [illegible] నలుపురంగును గల్గియుండును. వీరల [illegible] చిన్న వయస్సులోనే పాడయిపోవును. [illegible] నలుపుగ నుండును. నుదుటి రేఖలు విస్పష్టముగ [illegible] సన్నముగనుండి కంఠముముడి కనబడుచుండును. [illegible] మందముగ జేయుదురు. సావధానముగ [illegible].

జీవితములో వీరలకు సంతోషకరముగు [illegible]. దుఃఖమే వీరికి గోచరించుచుండును. ఎప్పుడును [illegible] దురు. నలుగురిలో నుండుటకు [illegible] గుటకు నిచ్చగింతురు. పట్నవాసములకన్న [illegible]

వీరికి హితవు. వీరొక నికృష్టమైన సుగదృష్ట వంశులు. వీరు మానవ ద్వేషము గలవారు. నిరీక్షణాపరులై యుందురు. ఈ స్వగ్రహస్వామివారు నిస్వార్థు లలో గలరు, ఆత్మహాత్యాగ పొందుచున్నను కీర్తిస్ఫూర్తులు వెనుదీయరు. ఇత రులను మర్యాదచేయుట నెఱుంగరు. కాని వీరలనత్యధికమైన స్వాతంత్ర బుద్ధి. ఇతరులకు విధేయులై యుండజాలరు.

వీరు వ్యవసాయ రసాయన వృక్ష శాస్త్రములయందు పరిశ్రమ జేయుదురు. మఱియు నేలబొగ్గు, ఖనిజములగనులును, నూనెల నూతులనూ గని పెట్టగల్గుదురు. వీరు సంగీతమును పాడగల్గుదురు. కీర్తనలు జేయుదురు, కాని వానికి శాస్త్రసాంప్రదాయ మధికము. చరిత్రలు శాస్త్రగ్రంథములు వ్రాయసమర్థులు. మిక్కిలి జాగ్రతతో సంచరించుచుందురు. మంచి సహనముగలవారు. తొందరపడరు. మిక్కిలి సోమరులుగలవారు. జీవితమును వీరు తప్పనిసరిగ భరింపవల సిన దానినిగ భావింపుదురు. కాలపరిస్థితుల ననుసరించి, సందర్భము లను బట్టి, సమముగ కాలము గడుపుకొందురు. మఱియు తదనుగుణ ముగ కష్టపడిపనిజేసి నిలువ జేసికొందురు. వీరలతిలుబ్ధులు. వీరు ముఖ్య ముగ నవసరమగు విషయము లెట్టివో, కానివెట్టివో విభేధము జేయ గలరు. గొప్పవారని కొద్దివారని వ్యత్యాసము జేయుదురు. వీరు నిస్సం దేహమైన, నిశ్చితమైన యుద్దేశ్యములు గల్గియుందురు. వీరు పరి పాలనావిధానమును బాగుగ నెఱుంగుదురు. కార్యముల నాలస్యముగ జేయుచుందురు. ఏసంగతిని చిట్టచివరకుగాని బైటపెట్టరు. అధికమైన నిగ్రహశక్తి వీరియందుగలదు. కష్టసమయములయందు ధైర్యమును వహింతురు.

వీ రెప్పుడును విచారముగ నుందురు. నగవన్నది వీరిముఖమున నగపడదు. సంతోషము నెఱుంగరు. భయము, సందేహము బిడియము

అసూయ దురాశ, లోభము వీరికిగల దుర్లక్షణములు. [illegible] వీరు మంచి పూర్వాచార పరాయణులు. [illegible] చుందురు. విపరీతమైన యో[illegible]. [illegible], విధ్యుక్తధర్మమును చక్కగ గుర్తెరుగుదురు. న్యాయశాస్త్రములను వ్యతిరేకింపరు. హద్దుమీరి ప్రవర్తింపరు. ఇతరులను [illegible] పెట్టరు. కఠినముగ జూతురు. నౌకరులను, తనక్రింది [illegible] చుందురు. అదుపాజ్ఞలలో తమరుందురు. [illegible]. ప్రపంచములో జరుగబోవు పెక్కువిషయముల [illegible], ప్రతిబంధకములు దెచ్చిపెట్టువారీజాతిలో నుందురు. [illegible] ములు, దంతరోగములు, గల్గును. పక్షవాతము, [illegible] దెబ్బలు తగులుట సంభవించును. ఎడతెగని వ్యాకులతచే [illegible] యొక్కొక్కప్పుడు మతిలేనివారుగ [illegible] తటస్థించును.

వీరలలో మంచి యనుభవజ్ఞులు వృద్ధులు, బుద్ధికౌశలము[illegible], స్వానుభవముతో గూడిన సలహా నిచ్చువారు; ఆలోచన[illegible] నుందురు. మఱియు వ్యవసాయదారులు, వనకృషి జేయువారు, [illegible] జేయువారు, సివిలుద్యోగులు, రాజకీయవేత్తలు, [illegible], [illegible] ములు కట్టువారు, వేదాంతులు, నీతిశాస్త్రజ్ఞులు [illegible], ఓవరుసీరులు, ఇన్సపెక్టర్లు ఈ వ్యక్తులలో నుందురు. గనులలోను [illegible] బొగ్గు, కలప, ఇటుక, రాయి, వంతెనలకు సంబంధించిన పనులలోను పనిజేయుచుందురు.

———

శంక—ఇక్కడికెందుకు వచ్చానో ఇదివరకే చెప్పాను. ఇక గదిలో ప్రవే
శించిన విషయం... మీగారే నన్నిందులో దాచింది.

వాసు—అందులో ప్రమాదమేముంది ? ఇది పురాలోచితమై ఉండ
వచ్చును, యజమానిసలహాలేకుండా దాసి స్వతంత్రిస్తుందా ?

శంక—లేదులేదు, ఇందు పూర్వాలోచన ఏమీలేదు.

లక్ష్మి—ఈయన ఇక్కడికి వస్తారని నాకు తెలియనే తెలియదు.

వాసు—అందుకు వ్యవధిచాలలేదు కాబోలు ? పంపిన కబురుకి ప్రత్యు
త్తరంరాలేదా ?

శంక—ముందునాఫోటో నాకిచ్చి తర్వాత మీరువాదించుకోండి.

వాసు—నాకు బుద్ధిలేదనుకొన్నావయ్యా ? ఆఫోటో నీకివ్వను.

శంక—దాన్నిస్తేనేకాని నేనువెళ్లదలచుకోలేదు. నాసామవాక్యాలు
సరకు చేయకపోతే ప్ర...మా...దం...రావచ్చును.

వాసు—ఈబెదిరింపులు కట్టిపెట్టండి. తాగివాగిచచ్చేవాళ్లకు కుందేళ్లు బెద
రవు, తెల్సిందా ?

శంక—ఇట్టిబెదిరింపుకాదు, ఫోటోయివ్వకపోతే ఇదిగోచూడండి.
(కటారిచూపును)

వాసు—(ఉలికిపడితనలో) ఓహో ! ఏదోమిషకల్పించి నన్నంతమొం
దించ దలచారు పిల్లిద్దరున్నూ, లేకుంటే ఈపాటిదానికి కటా
రెందుకు ?

శంక—ఇప్పుడేమంటారు ? ఫోటో ఇస్తారా ?

వాసు—అనడానికేముంది ? నీదార్ఢ్యానికిమారుగా నాదార్ఢ్యంచూపు
దును, కాని అదినాకిష్టంలేదు. ఎందుకంటే, నామీదప్రేమలేని
దాన్ని మెడకుకట్టుకుంటే నాకేంలాభం ? ఇదిగోమీఫోటో. (పార
వేసును దీనితోపాటు మీప్రేయసినికూడా కొనిపోండి. ఎందుకూ

కొరగాని కాగితంముక్క కోసం కూనీచేయనున్న మిమ్ము ప్రోత్సహించిన ఈఢాకినీ నాయింట నుండతగిందికాదు. ఇంతమట్టుకు సాగించిన ఈ కులట నన్నేరీతినైనా అంత మొందించగలదు. అట్టి ఆపదనాకు మూడనేల, అకాలమృత్యువువాత నేనుపడనేల? ఈ కాలసర్పాన్ని నేనుకాచుకోలేను, ఎంతత్వరలో దీన్ని వదల్చుకొంటే నాకంత మేలు, దీన్ని మీరు వెంటబెట్టుకొనిపోతే నేను హాయిగా బ్రతుకుతాను.

లక్ష్మి—ఇటువంటి పెనిమిటితో కాపురం చేసినే నేంసుఖం అనుభవిస్తాను, పుట్టింటికిపోయి పోరులేనిగంజితాగి పడుంటాను.

వాసు—ఇదా నీఊహ? ఉండుండు- నీవృత్తాంతమంతా తెలియజే రుస్తూ నీఅన్నకు త్తరంవ్రాసి నిన్నింటికి రానీకుండా చేస్తాను నువు.

(వెళ్లును)

లక్ష్మి—రాయండి, నేనూరాస్తాను. తుదకేమౌతుందో చూదాం.

(వెళ్లును)

శంక—వహ్వా! ఏమనుకూలదాంపత్యం! ...(చీటీతీసి) నేను వచ్చినపనైంది. ఇక పశ్చాత్తాపమనే నవితెనెలిగించి దాని మీద ప్రేమఅనేచమురుపోసి, నీలాసుందరీస్తోత్రంచదివిస్తూ, నాఅప రాధములు మన్నించుమని ఆమెను ప్రార్థిస్తూ, ఈపటమును కానుకగా దానికర్పిస్తాను. ఆపైని దానిచిత్తం, నాభాగ్యం. నాను న్నది కాకమానదు. (అతడుపోగా తెరవాలును)

అపోహావేశము

ఐదో అంకము

మొదటిరంగం...నీలాసుందరియింట్లో నీల, వెంకు ప్రవేశిస్తారు.

నీల——మొగమాటంవల్ల ముప్పువూడింది, ఇకనదేదీకూడదు.దుష్టులకి దూరాన్నుండమన్నారు...శంకర్రావుగారెంత పనిచేశారోచూశావా? వెంకూ!

వెంకు——విన్నాను.

నీల——శ్రీరమాకాంతుని సన్నిధిని ప్రమాణపూర్వకంగా నన్నుచేపట్టి ఇంతలోనేమోసగించారు. ఇక చాలతని స్నేహం. నీవిప్పుడే ఆయన వద్దకుపోయి "అయ్యా మీ పరస్పరస్నేహం అంతరించింది, ఇటుపైనిమీరు నీలయింటికిరావద్దు, వస్తేమీకునష్టైన ఆదరణకిల్లదు, మీరుత్తరంరాస్తే అదిచదవను, జవాబివ్వదు, మనిషినిపంపితే వాడితో మాట్లాడదు; మీతో ఎట్టి సంబంధం కలుగజేసుకోదు. అలాగునిర్ధారణచేసుకుంది, మీతో చెప్పమన్నది" అని నిక్కచ్చిగా చెప్పివేయి——తెలిసిందా?

వెంకు——తెల్సిందికాని. అంతఉపద్రవం ఏంవచ్చింది?

నీల——ఇంకేంరావాలి? ఇప్పటైందిచాలు సంబంధం తెంచివేయడానికి——చాలునీవింకపో. ఆతనిక్కడికి రాకుండానే ఇదికాస్త చెప్పివేస్తే మంచిది.

వెంకు——సరేకాని...

నీల——కానీలేదు, ఏగానీలేదు. అలాచేస్తేనేకాని అతనిరోగంకుదరదు. ...చూడు—ఎవరో వస్తున్నట్లు అలికిడవుతూంది

వెంకు—(వెళ్లివచ్చి) అదిగో, శంకర్రావుగారే వస్తున్నారు.

నీల—నేనుపోతాను; చెప్పవలసినదంతా చెప్పు. ఆయనపోగానే వస్తాను.

(నీలపోగా శంకర్రావువచ్చును)

శంక—నీలయింట్లో ఉందా ? వెంకూ !

వెంకు—ఉందికానిలేనట్టే.

శంక—అదేం ?

వెంకు—మీతో మాటాడనని శపథంచేసుకొంది.

శంక—ఎంచేత ?

వెంకు—నిన్న పొద్దుగుంకినాక వాసుదేవరావుగారొచ్చి దానితో ఏమన్నారో ?

శంక—ఏమిటీ ! వాసుదేవరా విక్కడికి వచ్చాడా ?... నీల... నీలకెందు కింతకోపం వచ్చిందో తెలుసుకోడానికి దాన్ని నేను చూడాలి.

వెంకు—నీలుంటుందని తోచదు... మీతో సంబంధం వదులుకొందట నీల. మిమ్మల్ని చూడదట, మీతో మాటాడదట. మీ ప్రేమ యమే వదలుకొంది. దాని తిక్క తిరిగేటట్టు లేదు... మీరు ప్రయత్నిస్తే లాభంలేదు. దాని కోసు తెలుసుకోవాలంటే వాసుదేవరావుగార్నే అడిగితే సంగతంతా తెలుస్తుంది. అలాగు చెయ్యాడమ్మంచిదని తోస్తుంది.

శంక—నీసలహా బాగుంది, తప్పకుండా అలాగు చేస్తాను; కాని, నాకో మేలు చేసిపెట్టావా ఈలోపుగా ?

వెంకు—నాచేతనైతే తప్పకుండా చేస్తాను.

శంక—నీలయెడల నాకు పుట్టిన అనుమానం సమూలం నశించిందని, దాన్ని నిష్కారణంగా అపదూరు పాలుచేసినందుకు చాలా

పశ్చాత్తాపపడి, ఇప్పుడు దాన్ని క్షమాపణ కోరడానికి వచ్చాననీ చెప్పు...ఇంతేకాదు...దానికి నాపైని కల్గిన అనుమానం పోగొట్ట గలనని పూరా విశ్వాసం నాకు కలిగిందనికూడా చెప్పు...అంతటి కోమలమనస్క, దయార్ద్రహృదయ అయిన నీల నిర్హేతుకంగా నాయెడ ఇంత నిష్ఠురత వహించడం న్యాయంకాదనీ, ఎవరో చెప్పిన పుల్లింగాలూ, కొండాలూ నమ్మి నాపై నిలాగు కోపించడం పాడి కాదని నిశ్శక్తవంచనలేకుండా నొక్కి చెప్పు.

వెంక—అదంతా నేనవశ్యం చేస్తాను, కాని దాని మనస్సు మారుతుం దనే నమ్మకం నాకు లేదు.

శంక—చెప్పిచూడు, లాభం ఉండకపోదు. ఆపైని దానిచిత్తం.

వెంక—సరే మీరు వెళ్లండి. (అతడు పోవును) ఇతని మాటలలో మాయ ఉన్నట్టులేదు. పాపం సత్యమే చెప్పాడు. నీల తలతిక్క మనిషి; నేను చెప్పితే వింటుందో వినదో ? (నీల వచ్చును)

నీల—వెంకూ, అత నెందుకు వచ్చినట్లు ? వెళ్ళేటప్పు డేమైనా చెప్పారా ?

వెంక—అతను రాగానే నీవు చెప్పుమన్నదంతా చెప్పాను. ఎంతో నొచ్చుకొని వెళ్ళలేక వెళ్లలేక అతికష్టంమీద వెళ్ళాడు. ఆశా భంగం అయిందని గోలపెట్టి నీతో రెండుమాటలు చెప్పు మన్నాడు...నీమీద లేనిపోని అనుమానం పడినందుకు ఎంతో పశ్చాత్తాపంతో క్షమాపణ కోరుకుందామని వస్తే, నిన్ను చూడ్డానికే వీలులేకపోయింది ; అందుచేత ఎలాగైనా అతనికి నీతో ముఖాముఖి కల్గేటట్టు చేయుమని ప్రాధేయపడ్డాడు. నాకతన్ని చూస్తే చాలా జాలివేసింది. కాని ఏంలాభం ? నువ్వు నామాట వింటావా ?

నీల—ఇతని సంగతిలాగుంది. వాసుదేవరావుగారు చెప్పిన మాటలు వేరుతీరుగా ఉన్నాయి. ఇందేది నిజమో తెలియందే ఏంచెయ్యడానికీ నాకు తోచలేదు.

వెంకు—చెప్పుడుమాటలు చేటుకమూలనుంచాలి. [illegible] నిజం తేలదు. వాసుదేవరావు భార్య [illegible] సంగతి తెలుస్తుందేమో? శంకర్రావుగారు వారింటికే వెళ్ళారు, నువ్వు ఇప్పుడు వెళ్ళి అందరిముందరా అడిగితే ఆమెకు చెప్పక తీరదు. ముఖాముఖిగా మాట్లాడుకొంటే అందరి అపోహలూ తొలగిపోతాయి.

నీల—నీమాట నిజం, పైగా [illegible]—[illegible] బాయిగారిని పోట్లాడుతాను. (వెంకు నవ్వు) నేను మానంమీదనే ఆధారపడి [illegible] కాపురం [illegible] యావజ్జీవం విచారించవలసి వస్తుంది. (వెంకు నవ్వును)

వెంకు—నేను మొదటే చెప్పాను—మనసు తెలుసుకొని మంచీ మచ్చిక చేసుకోవాలని. ఒకనెల్లాళ్ళనాడు రాత్రివేళ శంకర్రావు శంకర్రావని చిందులు తొక్కి ఇంతలోనే మొగం ముడుచుకొన్నావు. వాసుదేవరావుని చేరనిచ్చినందువల్ల ఫుట్టె ముప్పేమి. [illegible] కానకుండా మమతపడ్డావు. నీకు కోపం ముక్కుకొన నుంటుంది, అందరిముందరా అవకతవక మాటలాడకుమా.

నీల—నీవుకూడా నాతో రావాలి, ఎందుకేనా మంచిది. [illegible] నాలుగంటే నాకు రోషం రాకమానదు, [illegible] తెలి యదు. అందుచేత నువ్వు వెంటా ఉండడం మంచిది, రా పోదాం.

వెంకు—నువ్వు ముందుపద, నేనొస్తానని చెప్పకు. మీరంతా [illegible] మట్లాడుతూంటే నేను నీకోసం వస్తాను. (తెరవాలును)

(రెండోరంగం—వాసుదేవరావింట్లో గంగయ్యుంటాడు.)

గంగ—నిన్నటిన్నుంచి ఒక్క కిటికైనా తెరిపిలేదు. అటుపో, ఇటురా, అక్కడికి పరుగెత్తు, ఈ చీటి తీసుకోపో, జవాబు తీసుకోరా— ఒకటే సందడి, ఇదేగోల. యజమానుల్నెందర్నో చూశాను, కాని వీరి తీరే వేరు. (ముందుచూసి) అదిగో, ఎవరో దాపరించారు... ఎవరో కాదు, మాయజమానురాలే. ఇక నాకు నూరేళ్లూ నిండా యన్నమాటే...యజమానిగారు నీలనిగదిలో పెట్టుకొని ముచ్చట్లాడుతూన్నారు. ఆసంగతి వీరికి తెలిస్తే గాలివానా, ఉరుములూ పిడుగులూ, తప్పవు...(మెల్లగా) అయ్యగారూ! అయ్యగారు.

వాసు—(గదిలోంచి తొంగిచూసి) ఏమిరా, అది వస్తూందా ? ఏం మాటాడవు ?

గంగ—వస్తున్నారండోయి. దగ్గిరబడ్డారు. దాక్కోండి.

వాసు—రానీకాని, గదిలో నీల ఉందని చెప్పకుమా.

గం—నన్నడిగితే చెప్పను. అడక్కుండా వచ్చేస్తే ?...మీరు తలుపు మూసేండి.

లక్ష్మి—(వచ్చి) గంగులూ, గదిలో ఉన్నార్రా ? [చును

గంగ—(గొణుక్కొంటూ) ఉన్నారండి. (గది గుమ్మానికడ్డంగా నిలు

లక్ష్మి—ఒక్కరేనా ? ఇంకెవరైనా ఉన్నారా ?

గంగ—ఆఁ! లేరండి. ఒంటిగానే ఉత్తరాలు రాసుకుంటున్నారు. ఎవరినీ గదిలోకి రానీయవద్దన్నారు.

లక్ష్మి—నేనటు పోనులే. ఒక్కరుంటే నేం, పదిమందిని పెట్టుకొనుంటే నేమి ?

గంగ—ఎవరూ లేరండి. ఏదో జరుగురుపని ఉందంట—ఉత్తరాలు రాస్తున్నారు.

లక్ష్మి—వారేం చేస్తున్నారనే, నాకేమీ చింతలేదు. నా [illegible] తీరింది, మా సంబంధం తెగింది—ఇల్లు వదిలిపెడ[illegible] కెందుకు వారి ప్రశంస? నేను వెళ్లుతున్నాననీ, నా [illegible] ఉంది కనుక వారియిష్టం వచ్చినవాళ్ళని తెచ్చుకోవచ్చు[illegible] వచ్చుననీ చెప్పు. మేడమీదికి పోయి నా పెట్లో [illegible] కొంటాను. (వెళ్లును)

(వాసుదేవరావు నీల వస్తారు)

నీల—నాకు లక్ష్మీదేవిగార్ని చూడవలసినదనుంది, వారు [illegible].

వాసు—అదిమాత్రం వద్దు, నీ పుణ్యముంటుంది. [illegible],

నీల—రెండుమూడు ప్రశ్నలడగాలి. అత్యవసరం. నా [illegible] తీర్చుకోవాలి

వాసు—ఇప్పుడు కాదు. వేయికారణాలున్నాయి. [illegible] అగ్నిలో నెయ్యిపోయ్యకు. ఇప్పుడు నీవు [illegible] మూడుతుంది. ఇది ఆధారంగా ఎన్నో [illegible] చేస్తారు. నీకింతపట్టుదల ఎందుకు? ఇప్పుడు నా [illegible] ఉన్నాను.

నీల—శంకర్రావుగార్పైని మోపబడిన [illegible] నిశ్చయించాలి. ఆగోడనంతా [illegible] విడాలి.

వాసు—అందు దాని ప్రమేయమెందుకూ? నేనున్నానుగా, [illegible] తావో అడుగు, నేనంతా ఎరుగుదును, [illegible] చూపగలను. మీ యింటినుంచి నేను వచ్చేసరికి—నాయింటు—[illegible] ఆవిడ గదిలో—శంకర్రావునక్క— ఉండడం నేను చూశాను.

నీల—(ఆశ్చర్యంతో) గదిలోనే!

వాసు—ఆహా, దాని గదిలోనే, అంత అవమానజనకమైన పని ఆబద్ధమైతే నిజమని చాటుతానా? నా కళ్లతో నేను చూశాను. ఒకరు చెప్తేవిన్నది కాదు.

నీల—అదేనిజమైతే ఇంక ఏమనడానికీ అవకాశంకనబడదు ; మీామాటనమ్మకతీరదు.

వాసు—వాణ్ణిచూడ్డమేకాదు, తలవాచేటట్టు చీవాట్లుపెట్టి మొగం ఎత్తుకోలేకుండా అవమానించాను...ఇప్పుడేనా నామాటనమ్ముతావా ?

నీల—సరేకాని, ఇంటికిరావడమేకాకుండా గదిలోఎలాగుప్రవేశించారు?

వాసు—మాఆవిడదాసిలేదూ, గౌరి. ఆముండ అతన్నందులోదాచింది. ఆపని మాఆవిడసమ్మతిపైనే జరిగుంటుందంటావా, సమ్మతిలేకే జరిగిఉంటుందంటావా ? ఇంతకన్న ఎక్కువనిదర్శనాలేమి కావాలి ?

నీల—మీాకు తెలిసిందంతా చెప్పండి.

వాసు—ఇప్పుడుకాదు, మరెప్పుడైనా చెప్తానులే. గంగయ్యని తీసుకొని నీవింటికిపో. మనం ఉభయులంకలిసి ఉండడం అది చూసిందంటే లేనిపోని...అదిగోవస్తూన్నట్టుంది. నీవుపో- గంగయ్యేడీ ?

(గంగయ్య వెంకుచెరివైపునుండి వస్తారు)

వెంకు—ఏమయ్యా, మానీలఉందా ఇక్కడ ? నీలా ! నీలా ! (వెళ్లును)

నీల—అమ్మయ్యో ! మాఅమ్మ వెంకునిపంపినట్టుంది; నేనిక్కడున్నానని చెప్పకండి...మరినన్నెక్కడైనాదాచండి. ఆగదిలోకి పోదునా ?

వాసు—బాగుందినీఆలోచన. దొంగపోయి పోలీస్‌స్టేషనులో దాగున్నట్లుంటుంది.

నీల—మేడమీాదికిపోనా ?

వాసు—సరిసరి. ఇదిమరీబాగుంది. నాభార్యచేతిలో నన్ను పట్టించి నీవు—తాపుపిను, చస్తానని తెమాస్నట్టున్నావు, ... ఓహో ఓహో. ...
వెనకదూరు! త్వరగాపో.

నీల—అబ్బే! చెత్తలో కూర్చోమన్నారా?

వాసు—నీపుణ్యం ఉంటుంది కూర్చో త్వరగా; నేను యింత సేపుకు రా వచ్చును. (అది పోవును)

అమ్మయ్యా! ఇక బ్రతికాను. (లక్ష్మమ్మ చేసి వచ్చును)

లక్ష్మమ్మ—మావాళ్లిచ్చిన ముత్యాలహారం మీదగ్గరుందట, ఇవ్వండి.

వాసు—దాని ఊసెందు కిప్పుడు? (వెంకు వచ్చును)

వెంకు—అయ్యా! తమరు మాన్యులైన సామంతులు; నేను పేదను, మీ అనుమతి లేకుండా మీయింట చొచ్చినందుకు నాకు శిక్ష రావచ్చును. కాని తప్పనిసరి కావడంచేత రావలసి వచ్చింది. నారా నీలాసుందరి ఇక్కడుందని విని దానికోరకు వచ్చాను. నా పేరు వెంకటరత్నం. సీతాపతిగారు ఏదో జరుగుతున్నదిలో ఉండి నన్ని క్కడికి పనిమీద పంపారు.

లక్ష్మమ్మ—పిల్లి కళ్లుమూసుకొని పాలుతాగుతూ జగత్తంతా చీకటను కుంటుందట. మీరైతే దాన్ని దాచారు కాని అందరికీ తెలిసింది మీనైజం.

వెంకు—అదిక్కడి కెందుకు వచ్చిందో నాకు తెలియదు—పసిదాన్ని మీరు వలలో వేసుకొని మీయింట దాచిపెట్టుకోవడం కేవల మన్యాయం, ఏమంటారు.

వాసు—నేనలాగు చేసినానని ఎవ్వరు చెప్పారో కాని హేయమైన అట్టిపని నేను చేస్తానని నీవు నమ్మావా?

లక్ష్మి—ఛాఛా! అట్టిపని మీచేతకాదు... వెంకటరత్నం, ఈయన ఎంత సత్పురుషులనుకొన్నావు—కాని ఇందులో వీరి ప్రేరేపణ ఉండవచ్చునని తోస్తుంది.

వెంకు—ఏమండీ—ఈమాట ఎంతవరకూ నిజం?

వాసు—ఇది కేవల మసత్యం. దీనిమాట నమ్మతగింది కాదు.

లక్ష్మి—ఇక నాకు జంకెందుకూ?—వెంకటరత్నం, నామాట నిజం, మీనీలను చేరదీసి నన్నింటినుండి తరిమివేయవాలని వీరి సంకల్పం.

వాసు—దీనిమాట నమ్మకు. ఇటీవల దీనిమతి చెదిరిపోయింది. తిక్క రేగినప్పుడల్లా ఇలాటిమాటలంటూ ఉంటుంది.

లక్ష్మి—మీకే కామినీభూతం పట్టి నీలపిచ్చి రేగింది. నాకలాంటి పిచ్చిలేదు.

(శంకరరావు వచ్చును)

వాసు—ముంజేతి కంకణానికి అద్దమెందుకు? ఇదిగో నీకు ఋజువిచ్చి పట్టింది.

వెంకు—ఇది దైవానుగ్రహం, మంచి తరుణానికి దయచేశారు వీరు.

వాసు—చూశావా, నీపైనికూడా దైవానుగ్రహం ఎలాగు ప్రసరించిందో—ఇదిగో నీమిత్రుడు శంకరరావు నీకొరకు వచ్చాడు. రహస్యంగా ప్రవేశించాలని అనుకొన్నాడు, కాని గుట్టు బట్టబయలైంది.

లక్ష్మి—ఇది కలికాలం కాబట్టి మీనోటిక వచ్చినట్లు వదరుతున్నారు. లేకుంటే ఇట్టి పాపపుమాతలు పలికినందుకు మీనాలికి చీలికలు కావలసింది.

శంక—అయ్యా! వాసుదేవరావుగారూ, నేను రహస్యంగా రాలేదు. బాహాటంగా మీకోసం వచ్చాను. మీరు లోగడ చేసిన నీచ

కృత్యములకు పదిమంది ఎదుటా మీరు చెప్పే సమాధానం విన వాలని నా ఉద్దేశం.

వాసు—మీకింత తొందరెందుకు? ఆగదిలోకి దయచెయ్యండి—మీ సఖి గారి ఉంది బైట తాళం వెయ్యడానికి—మాఆవిడ నురో దారిని వచ్చి మీతో ముచ్చటిస్తుంది—పిమ్మట నాసమాధానం వినవచ్చును.

లక్ష్మి—చమురుకాళ్ళపెద్దమ్మ గారి, ఆమూర్ఖప్రాముండ చేసిన పని తవకపనివల్ల ఇంతచేటుమూడి నేను నిందపాలైనాను—

వాసు—నీసలహా పుచ్చుకొని చేసిన పనిలో గారిదేం తప్పు? యజ మానురాలి ఆజ్ఞకి దాసి బద్ధురాలు. దాన్ని నిందించు పనిలేదు—

వెంకు—ఆలుమగళ్ల కయ్యంతో నాకు సంబంధంలేదు—మానీల ఇక్కడుందో లేదో ముందు చెప్పండి. నేను వెళ్లిన తర్వాత మీ తగవు తీర్చుకోండి.

వాసు—నాయింటికి వేశ్య రావడం అసంగతం, నీల ఎట్టిదో నే నెరుగను.

లక్ష్మి—అబ్బా! ఎంతముద్దరాలుసిద్దెలు. నీల నెరుగరేం! తొడ పైని కూర్చోపెట్టుకొని ఒళ్లంతా నిమిరారు. ఇప్పుడు పరిచయమే లేదని బొంకుతున్నారా? మగవాళ్లెంతకేనా సాహసులు. రవ్వం తైనా బిడియం ఉండాలి.

వెంకు—తొడపైనే! ఎప్పుడు? ఎక్కడ?

లక్ష్మి—ఎక్కడోకాదు. అదిగో ఆచెట్టుకింద. ఎప్పుడోకాదు. నాగి నడుగు—చేసినవాళ్లు చెప్తే యెక్కువ నమ్మకంకలుగుతుంది. నేను చెప్పడ మెందుకు?

వాసు—కొంపకి నిప్పంటించి తమాషాచూస్తున్నావా?

వెంకు—అయ్యో, తొడమీద కూర్చోపెట్టుకోవడం నిజమేనా? ఎక్కడ జరిగిందిది?

లక్ష్మి—అదిగో ఆచెట్టుకింద, నిన్నమధ్యాహ్నం.

శంక—ఓహో! అదా మీ అనుమానానికి కారణం?...ఏమండోయి, మీరన్నది సర్వాబద్ధం సుమండీ. నేను ప్రమాణపూర్తిగా చెప్ప గలను. మీరు సరిగా చూడలేదు.

వాసు—నేసలాగంటే నామాట నమ్మలేదు. (శంకర్రావుతో గుసగుస)

లక్ష్మి—తోడిదొంగలు, ఉభయులూ కూడబలుక్కొని చెప్తున్నారు.

వాసు—దానిమాట నమ్మకు. అది సర్వాబద్ధం.

లక్ష్మి—వాళ్లిద్దరన్నదీ అసత్యమే. బుకాయిస్తున్నారు మాట చెల్లు తుంది కదా అని.

శంక—ఆవిడనుమానపడుతూందికాని, దానికి తగినంత కారణం లేదు. అసలు జరిగిం దీవిడెరుగదు—నేను యథార్థం చెప్తానువినండి. రామాకాంతాలయంనుంచి ఇంటికిపోతూ నీల ఎండదెబ్బకి తాళలేక మొగంతిరిగి పడుతూంటే దారినిపోతూ వాసుదేవరావుగా రామెను పట్టుకొని శైత్యోపచారంచేసి తెలివితెప్పించారు. అది చూచి ఈవిడె అనుమానపడ్డది—ఇది వట్టి భ్రమ.

వెంకు—మేలుచేయబోతే కీడెదురైంది. మా నీలకి నిన్న పైత్యప్రకో పంచేసినమాట నిజం. ఇల్లుచేరిన తర్వాతకూడా తెలివితప్పి పడి పోయింది. ఒకసారి.

వాసు—ఈవిడెమాట లెంతనిజమో ఇప్పుడు తెలుసుకోవచ్చును. ఈవిడె అనుమానం ఎంత సహేతుకమో కొంచెం యోచించు. తనకలత" తెలుసుకని తగనిగర్వం దీనికి—మీరు తగినట్లు బుద్ధి చెప్పండి, నా మాటంటే బొత్తిగా లక్ష్యంలేదు.

శంక—వాసుదేవరావుగారు చేసిన మహోపకారం గురించి వారిపై అనుమానపడడం పరమపాతకం, సందేహంలేదు. ఈ సందర్భంలో వాసుదేవరావూ నీలాకూడా పరిశుద్ధాంతఃకరణాలో ప్రవర్తించారనక తీరదు. ఇందు వాళ్ళ నాక్షేపించరాదు.

వాసు—శంకరరావుచెప్పిందే సత్యం, అందు నా దేమైనా లోపమున్న దేమో చెప్పండి.

లక్ష్మి—ఇదే నిజమైతే మీకు ఫోటో ఎలా వచ్చింది నీలా?

వాసు—అది నా కివ్వలేదు—శంకరరావుగారు నీకిచ్చారు.

లక్ష్మి—అయ్యా! ఇదెంత నిజమో మీరే చెప్పి అందరినీ ఒప్పించండి.

శంక—వాసుదేవరావుగారూ మీరన్నది సత్యదూరం. ఫోటో నేను వీరి కివ్వనేలేదు.

వాసు—మరి దీనికెవరిచ్చారట? దాన్ని దొంగతనంగా దాచుకొని అందం మెచ్చుకుంటూంటేనే కదా నేను బలవంతంగా తీసుకొన్నాను.

శంక—ఆ ఫోటో నేను నీల కిచ్చాను; అది ప్రాణప్రదంగా దాన్ని చూసుకొంటూ దేవాలయానికి తెచ్చింది. ఆ సందర్భంలో నీల కలవరపడి నప్పుడది కూడా జారి కిందపడుండవచ్చును... ఈమె కది ఎలాగు లభించిందో నాకు తెలియదు.

లక్ష్మి—ఆ చెట్టుకింద నా కది దొరికింది. యథార్థంగా జరిగింది ఇంతే. నా కెవరూ ఇవ్వలేదు. [తీరిందా?

శంక—విన్నారా వాసుదేవరావుగారూ, మీ సంశయ మిప్పుడు

వాసు—ఫోటో మాట పోనియ్యండయ్యా! మీమాటే నిజమనుకొందాం, ...మీరు దీని పడకగదిలో దాగున్నారే, దానికేం సమాధానం ఇస్తారు?

లక్ష్మి—[illegible] నేను [illegible] చెప్పిందే. అది గాదితప్పు. నాకా [illegible]... [illegible] చేసిన [illegible] మంగమ్మకి నెత్తిళ్లా?

వెంకు—[illegible], మీ అనుగానమే మిమ్మల్ని పీడిస్తూంది. మీ [illegible] సంగతి అంతే... మీ గృహచ్ఛిద్రం విషయం నాకెందుకు? మీ [illegible] మానీల నిందులో నిహేతుకంగా దూర్చింది.

లక్ష్మి—[illegible]. నేనా [illegible] మార్చాను? సహవాసాన్ని బట్టి గుణాలు [illegible] కాకి [illegible] చేరిన కోయిలకి కాకిగుణ మబ్బుతుంది. మా [illegible] వాళ్లందరూ ఆయనమాటే ఆడుతున్నారు. [illegible] నాకిక్కడ [illegible] లేదు. మావాళ్లింటికి పోతాను.

వాసు—మొన్ననాడు [illegible] లేచిపోవడానికి సిద్ధంగానే ఉన్నావు కాని, నేను వెళ్లనిస్తానన్నానా? ఏదీ వెళ్లు చూస్తాను.

లక్ష్మి—నా [illegible] సంకెళ్లూ చేతులకి బేడీలూ వేసి ఒకమూల కూర్చోపెట్టాలనుకొన్నారా?

వాసు—నూతిలో పడిపోతే మరోమార్గం కనుపించదు. ఇంటిగుట్టు రట్టుకానిస్తానా?

లక్ష్మి—ఏమిదయ! కందటికి ఒకయిల్లాలు—"మావారికి నామీద ఎంత అభిమానమో, మంచి పలుపు వెతకుతున్నారు! (కొట్టడానికి) అందట! అలాగే ఉంది నాఅవస్థ. బాధభరించలేక పారిపోడానికైనా స్వతంత్రతలేదా నాకు!

వాసు—"నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అని శాస్త్రానురోధం—ఎరగవూ?

లక్ష్మి—జన్మమున్నన్నాళ్ళూ బాధపడవలసిందేనా?

వాసు—ఆహా! కట్టుకొన్న భార్య కొట్టినన్ని దెబ్బలు పడవలసిందే.

వెంకు——ఏమంటోయి, నానాటికీ ఏనాటియ్యానేం? నీల యిక్కడికి రానేలేదా?

వాసు——వస్తే మాయమయిందా? నేను దాన్ని చూడలేదిక్కడ. (చప్పుడు)

శం——అమూల చప్పుడైంది. ఏమిటది?

వాసు——(స్వ) కొంపమునిగింది. (పైకి) ఎక్కడ? గంగ యిల్లు గూడు స్తూంది కాబోలు.

లక్ష్మి——గౌరి యింట్లో లేదు. దాన్ని బైటికి పంపాను.

వాసు——అది కాకుంటే గంగయ్యా కాబోలు.

లక్ష్మి——గంగయ్యకి అమూల ఏంపని? ఏదీ చూస్తాను (వెళ్ళబోవును)

వాసు——ఆఁఆఁ! గంగయ్యా కాకుంటే ఇంకేమిటి? అక్కడికి వెళ్ళబోకు. (అడ్డగించును)

లక్ష్మి——(మూలకివెళ్లి నీలచేతిని పట్టుకొనితెచ్చి) ఏమండోయి సత్య హరిశ్చంద్రుడుగారు, ఇదుగో మీరు చెప్పిన గంగయ్యా. నీల మా యింటికి రాలేదన్నారే, ఇదెవరో సెలవివ్వండి. ఈను ఎలాగు వచ్చిందిక్కడికి? మీరు పిలిపించారా?

వాసు——నేనేమీ ఎరుగను. ఇదేమో మాయలాగుంది.

లక్ష్మి——మీరు చేసినమాయే! ఏమి నీలా, నీకు వీరు కబురంపలేదా?

నీల——నాకెవరూ కబురుపెట్టలేదు, నాఅంతట నేనే వచ్చాను.

లక్ష్మి——ఇక్కడికెందుకు వచ్చావు?

నీల——మీ ఆలుమగళ్లకయ్యం నన్ను కూడా ఆవరించింది.

లక్ష్మి——ఈ కయ్యానికి మూలం వారేకాని, నేనుకాను. శంకర్రావు గారిమీద లేనిపోనినింద మోపినవారువీరే.

శంక——తప్పకుండా అది ఇతని ఆగడమే. వెంకూ, నీల ఇక్కడికివచ్చి ఈమూలఎందుకు దాగుందో అడుగు.

కవిత, ప్రకృతి—కవులు ప్రకృతి నెలాగు అనుసరించుకోవలెనో తమ భావాలు ప్రకటించేటప్పుడు దానికి ప్రతికూలంగా పోక ఎలాగు దాన్ని సహాకారిగా చేసుకోవలెనో తెల్పాం; ఇక కవి మనోభావ వేగాలకూ దానికీ ఉండవలసిన సంబంధం ఉండవాలో, కవితలో ప్రకృతి నెలాగు ఉపయోగించవలెనో వివరింతాం. ప్రకృతిని పరిశీలించేటప్పుడు ఉత్పన్నములయ్యే భావాలు దేశకాలవ్యక్తులను పట్టి భేదిస్తాయి; కవి చేసేవర్ణన అతని మనోభావ వేగాలను అనుసరించి ఉంటుంది కదా? ప్రకృతివర్ణనలలో అనేక రకాలున్నాయి:—

మొదటిది—ఇందు ప్రకృతి నిర్మలంగాను, సహజంగాను, స్వచ్ఛంగాను కనపడుతుంది—ఇది జనసామాన్యానికి తోచేరీతి; ఈసూర్యాస్తమయవర్ణన చూడండి—

తరువులయందును పల్లవస్థితి యద్రులయందు ధాతుజం
పురిగతి యంగనాజనస్మృథు స్తనమండల కుంకుమంబునై
పరగుచు సాంధ్యశోణిమ విభాసురమై జలనాధదిక్తట
స్ఫురదమృదు కుంభసంభవ నవీనగళద్రుధిరంబు నాదగున్.

భాస్కరరామాయణం.

ఇందు తనకంటికి కనబడిన సాంధ్యరాగాన్ని ఉన్నదున్నట్లు కవి వర్ణించాడు. తనకల్పన జొన్పలేదు, సిద్ధాంతాలుగాని ఉపదేశాలుగాని వ్యక్తీకరించలేదు. ఇట్టి వర్ణనవల్ల ఆనందం కల్గదుగనుక ఇది చాలా అరుదు—

ఈక్రింది రెండుపద్యాలూ అలాంటివే—

1. సముదంచన్మృదు పంచచూడుడగు నోజశ్శాలి యీ బాలు, డీ
సమరక్షోణి నుపాత్తరోమలవరజ్యద్వక్త్రలక్ష్మీకుడై,

సమితోద్దామ శరాసనాగ్రములు సాంతత్యంబునన్ ద్రెంచియు, న్సై
స్న్యముపై బాణతుషారసంపద గని మున్నెన్నడేనిన్ ఘనుల్?

ఉ. రా. గ.

2. శ్రేణుల్గట్టె నభోంతరాళమున బక్షిశ్రేణు, లుష్ణాంశుపా
షాణవ్రాతము కోష్ణమయ్యె, మృగతృష్ణావార్ధులింకెం, జపా
శోణంబయ్యె పతంగబింబము, దిశాస్తోమంబు శోభాదరి
ద్రాణంబయ్యె, సరోజషండములు నిద్రాణంబులయ్యెం గడున్.

మనుచరిత్ర.

రెండోది—ఈవర్ణనలో ప్రకృతిని వీక్షించేవాళ్ళు పంచేంద్రియాలద్వారా పొందే ఆనందమే కనబడుతుంది, కవికల్పన ఉండదు.

కనదలివేణి, కోకకుచ, కంబుశిరోధర, హంసయాన, ప
ద్మనయన, చారుసైకతనితంబ, మృణాలభుజాఢ్య, సారస
స్వనమృదునాద, సన్మకరజంఘిక యై, కడురక్తిదాల్చె న
య్యినకరసంగతిం గనులకింపుగ పద్మిని కాననంబునన్.

గో॥ రామాయణం.

వస్తువులు చూసి వాటియందు అంతర్హితమైన భావసమితి విషయమైన చింతన ఈవర్ణనలో కనబడదు. కేవలబాహ్యసౌందర్యంతో సంతసించి, దాన్ని వ్యక్తీకరించడమే తనకర్తవ్యమని ఈనకాంది కవి భావిస్తాడు; ప్రకృతిని ఆధ్యాత్మికదృష్టితో చూడనే చూడడు. ఈపద్యం చూడండి—

కలువలసాలిమేలు, శితికంఠుని యౌదలపువ్వు, మేలి త
మ్ములపగవాడు, పాల్కడలి ముద్దులపాపడు, జింకదాల్పు, చ
క్కలదొర, రేవెలుంగు, విరికైదువుదాలుపుమేనమామ, క్రొము
క్కలదొరయుద్ది, చీకటులగొంగ, విధుండలరెన్ నభంబునన్.

గో॥ రామాయణం.

మూడో రకం వర్ణనలో ప్రకృతియందలి వస్తువులూ, అందలి ఘటనలున్నూ ఉపమానోపమేయాలగానో ఉదాహరణలు గానో కవులు ఉపయోగిస్తారు. ఇట్టి వర్ణనలో కవి తనకల్పనా చాతురి చూపుతాడు. ఆ నేర్పు ఎంతసుందరంగా, యోగ్యంగా, సులభగ్రాహ్యంగా ఉంటే, కవికి అంత మెప్పు వస్తుంది. అర్థాంతరన్యాస, ఉత్ప్రేక్ష, ఉపమ, రూపక, నిదర్శనాలంకారాలీవర్ణనలో వాడ్తారు.

1. బింబఫలోష్ఠి కన్నులను బేడిసమీూ, లిరువంకలన్ సమా
నంబుగ నొప్పుచున్న శ్రుతినామసరోయుగశోభ, లిట్టున
ట్లుం బిరుపీకు సేయగ, గమందమి నెందుకుగాక, రెంటి
మధ్యంబున బొత్తెడిం బరువు, లారయచాపల మట్టిదే కదా!

ప్రభావతీ ప్రద్యుమ్నం.

భానుడు బాలభానుడు పశ్చిమున కేగె, సంతలో
దోషాకరుడు కాంతితో వెలింగె,
చక్రవాకంబులు జతబాసె, సంతలో
సారిది చకోరము జోడుగూడె,...గో.రామా.

2. నాళీకముఖికి నెన్నడుము గానగనయ్యె,
దసరు నెత్తురుల బిత్తరము దనరె,
శఫరాక్షికున్నత స్థలులగమ్యములయ్యె,
బడిబడి నడలెల్ల జడను పడియె,
చారువేణికి వింతచవుల నింపులుమీూరె,
కనుపట్టె విశదమై గండరేఖ,
కంబు కంఠికి సాంద్ర కంకణంబులు జారె,
నాదంబు మంద మందత వహించె,

హంసయానకు నలిమేచకాంచలముల,
గుబ్బ పొందమ్మిమొగ్గలు కొమరుమీరె,
ప్రకటితావర్తనాభి కేర్పడియెనంత,
రుచిరతరశైవలశ్యామ రోమరాజి.

ఈపద్యం గర్భిణీస్త్రీపరంగాను శరత్కాలవర్ణనపరంగాను వర్తిస్తుంది.

3. మందేహాభిధ రాక్షసక్షతజ రమ్యం..... నీచును, నా
కుంద్రుప్తారిగదా ప్రహారజనిత క్రూరాహతిన్ రక్తను
య్యేందేహంబు, విపత్సముద్రమున ముందే మున్గి..., ము
న్గందాపై తివిసీవు, తుల్యులము కానన్, దేవ ! నీవా....

4. ఏమియు లేనివారె మహి నెక్కుడు నిక్కుచునుంద్రు, పూర్ణులు
ద్దామత నుండజాలరు ... దద్దయుబూని ... భా..., సురా
రామమునందు మ్రోడుపడు మ్రాకులు నాకమునంటి ....;
భూమికి వంగు బత్రఫలపుష్పయుతావనిజాళి మిత్రమా.

శ్రీసూక్తి ...

5. రవిబింబం బుపమింప బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై,
శ్రవణాలంకృతియై, గళాభరణమై, సౌవర్ణకేయూరమై,
ఛవిమత్కంకణమై, కటిస్థలినుదంచద్ఘంటయై, నూపుర
ప్రవరంబై, పదపీఠమై వటుడుదా బ్రహ్మాండమున్నిండుచోన్.

భాగవతం.

6. ఆవిప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావం, బంగనసాహచర్యగుణ సంసర్గంబునన్, లోహమై,
గ్రావంబై, దృఢదారువై, తరుణశాఖాకృతియై, ...,
పూవై, తన్మకరందమై, ...

...

7. పరిఘాంతర్విలసద్భుజంగయువతుల్, ప్రాకారశృంగాగ్రని
స్ఫురదస్వప్ననఘామణీజనులకున్, శుభ్రారవిందంబులం
పిరస, నీమ్రదిక నేగుసంచ, లమరీబింబోష్ఠు లింద్రోపలో
త్కరముల్గ్రమ్మజ వారికింపిరన, డిగ్గంబాఱు దేటుల్పురిన్.

రసికజన మనోభిరామం.

8. కనన్నా సేయునికొంఱ హీరఖచితక్రీడాగ్రి, మున్నీరు చ
ల్వారపహంబాయనిచీర, మేరుగిరి జాళ్వాపీట, మిన్నేరు బి
త్తరపున్ హారముగా, జెలంగుఫర, సితారత్నముంగాంచ దా
బుసుళ్ళత్తైన పురీమతల్లి మిథిలంబోలంగ బ్రోలున్నదే?

చంపూరామాయణం.

8. లసన్నా! మగ్గినరనిలమావిరి యొక్కట బేరుకొన్న ను
ల్పన్నాడె? ప్రాణచే బటుతరేంద్రియుచే బనిపించువార్త దా
నెన్నాడె? సంచునుత్సుకిత నెంచక, యక్షుడుకోరె మేఘునిన్;
గన్నాలు కాముకుల్ ప్రకృతిదీనుల చేతనచేతనంబులన్.

మేఘసందేశం.

10. సంతసిగ కాలనక్రితప్రాకారము దానవముఖ్యులార! నా
యింటికక ద్రోహముం దలచి, యిష్టసుఖాప్తికి మృచ్ఛలిట్లు నూ
లొక్కలట దలంప, శేషఫణికోరల వ్రేలిడి గోకుకోగ ము
క్కంటికనెలుంగుకింట చణకంబులు వేచుకొనంగ బూనుటే?

ప్రభావతీ ప్రద్యుమ్నం.

నాల్గోరకం వర్ణనలో ప్రకృతి మానవుల మనోభావవేగాలకు గాని వాళ్ళ కార్యసంచయానికి గాని క్రీడాస్థలిగా ఉపయోగపడుతుంది. ప్రతికార్యానికీ కొన్ని పరిస్థితులావశ్యకములు; వీటిని సాధనంగా చేసుకొని మానవచిత్తాలు వర్తిస్తాంటాయి; అవి మారితే చిత్తవృత్తులూ మారుతాయి. జీవనిర్జీవప్రకృతులు రెండూ మానవలీలానటీనృత్తరంగ

స్థలాలు. ఈక్రింది పద్యాలలో స్వాత్త్వైక్యమైన సాహాయ్య ప్రియుని సన్నిధి చూడ
గానే దాని మనోవేగభావాలెట్టి కార్యరూపంగా పరిణమించాయో,
కవి తెల్పాడు చూడండి ;—

1. అబ్బురపాటుతోడ నయనాంబుజముల్ వికసించె, గాత్రముప్పొ
ల్లుబ్బె, కనీనికల్ వికసితోత్పలకాంతుల గ్రుమ్మరింపగా,
గుబ్బమెఱుంగు జన్గవ గగుర్పొడువన్, స్మరలోని కోరికల్
గుబ్బటిలంగ, జూచె నలకూబర సన్నిభు నద్ధరామణిన్.

మనుచరిత్ర.

2. చూచి, ఝళంఝళత్కటకసూచితవేగపదారవిందయై,
లేచి, కుచంబులుం దుఱుము లేనడుమల్లలనాడ, నయ్యెడన్,
బూచినయొక్కపోకనునుబోదియ జేరి, విలోకనప్రభా
వీచికలం దదీయ పదవీకలశాంబుధి వెల్లిగొల్పుచున్.

3. మునుమున్ బుట్టెడు కొంకుతాల్మిమునిడన్, మోదంబు విస్తీర్ణతం
జూనుపం, గోర్కులు క్రేళ్లుద్రొక్క, మది మెచ్చుల్ పెచ్చుపెల్లార్చ, న
త్యనుషంగస్థితి బిచ్చపాటొసగ, నొయ్యారంబునన్, సాంద్రికల్
దనుకం జూచె, లతాంగి భూమీశు ప్రఫుల్లన్నేత్ర పద్మంబులన్.

ఇందలి కవితను కష్టముగా ఎన్నికచేశాం—గానరసాస్వాదన
పరురాలై తన్మయత చెందిన వరూధిని (ప్రవేశ) ఏకాంతమందు తనకు
చక్కగా వచ్చిన మోహనాకారుని హఠాత్తుగా కంటపడగానే ఆశ్చ
ర్యంతోనూ విశేషానందంతోనూ కళ్లుమూయక చూసింది. వెంటనే
ఆమెశరీరం పులకించి కోరికలు కుమ్ములాడినవి—అంతట వయ్యారపు
నడకతో తన వలపుచూపుతూ అతన్ని తన దివ్యదృష్టులతో తనివితీరునట్లు
చూడడానికి పోకచెట్టుపక్క నిలిచింది. కోరిక తీరని లతనుపి, చూపు
లలో మోహం ప్రతిబింబిస్తూంది. తన మనోగతాభిప్రాయం వెలిబుచ్చ

డంబోనీ అతను తన్ను మోహిస్తాడో నిరసిస్తాడో అనే కొంకుపుట్టింది, కాని తనను ఆతడు స్వీకరించాడు అనే సంతోషము తప్పకుండా అభిలషిస్తాడనే ప్రత్యేకంగా చేత సంకేతం కల్గింది. ఆతనియం దభిలాష అనుక్షణం వృద్ధిచెందుతున్నది. ఆమె తలపులాడే ఆమె చిత్తమంగా భావసమరం ప్రారంభించింది. మొదట బాహ్యేంద్రియాలద్వారా అంతరింద్రియమైన మనస్సునందు అభిలాష చంచలత్వమూకలిగి, అవి ఆమెదృష్టి, నడక, సంభాషణ మొదలైన చేష్టలందు ప్రతిబింబించడం సహజం. ఈ మనోవేగభావాలకు తగిన పరిస్థితులు కవి కల్పించాడు. రసవంతములైన కావ్యాలలో ముఖ్యసందర్భాలలో ఈ రకం కవిత్వం తరుచుగా ఉపయోగిస్తుంది; వసురాజును చూడగానే గిరికాదేవియందు ఫుట్టిన ఆవేగం దీనితో పోల్చిచూడండి. గిరిక ముగ్ధకావడంచేత ఆమెవర్తన సంయమనంతో స్వల్పాల్పంగా ఉంటుంది. కథలూ నవలలూ, నాటకాలూ మొదలైన వాటిలో ఇట్టిరచన సమృద్ధిగా ఉంటుంది. ఇందు మనోవ్యాపారవివరణ ముఖ్యవిషయం, ప్రకృతివర్ణన గౌణం గనుక వర్ణనపాలు తక్కువగా ఉండవలెను. వర్ణనావేశం చేత కవి మనోవేగభావవివరణ మరచిపోరాదు.

ఇదొకరకం వర్ణనలో ప్రకృతివర్ణన ముఖ్యవిషయమై మనోవేగ భావవర్ణన గౌణంగా ఉంటుంది. ఈక్రిందిపద్యాలు పరీక్షించండి—

1. ఎదురను దారసిల్లిన సుమ్మాత్తునోహహోయని పెద్దనవ్వుతో
నెదగదియుంచు మానవులయిష్టజనాదరచేష్ట దోచెడున్
మది; దరిద్రాకి వెన్కకును మళ్లు కరళ్లను గూడుపట్లు బె
ల్లొదవెడు ఘోషఫేనముల నూర్ములు రా జలరాశి వేలకున్.

వసురాయచాటు.

2. అట్టపుశీతబాధ, నుదయాచలభిల్లుడు తేచి, నేడు సన్
జెట్టులక్రిందిరాలిన యాకులవన్, కట్టెచెదారము ప్రోఘుచేసి, యా
మట్టున నిప్పుపెట్టి, చలిమంటను గాచుచు నుండె నా
పట్టెడు కీలినోలె, రవి ప్రాచిని దోచె హిమానిలోపలన్. [illegible]

3. తమిరెల్లదీర్చి, తమప్రియ
తముడగు రాజన్యమింక, తఱిగనివచ్చెం
దిముగున జండప్రభు, డని
కుముదంబులు మోము మోడ్చి గమికముల దివ్యన్.

[illegible]

4. ఇనుదెసజూడనోడి తలలెత్తక నీట తదీయబింబము
గని వగజక్కవల్ మొగమొగంబులు సూచుచుమగుంటి సూర్య[illegible]
దినదెస జూడలేక జలదేవతహాయను కన్ను మోడ్చె నా
ననరుహముల్ముడింగె సహవాసుల [illegible] నెయ్యుగో[illegible]

5. ఒక భృగంబు [illegible] రాళినీ మదన తంత్రోన్మాద [illegible],
మకరందాసవమత్త, సజ్జగృహసీమం బెట్టి, [illegible], స
జకడస్వచ్ఛి, తదాసమున్ముకుళ నీ జాడం [illegible], య
మికడోనాదిరిగెం, గొలంకురముక్కున్మొలెంత [illegible].

పారిజాతాపహరణము.

6. అమరులమృతాంబునిధిలోని అమృతరసము,
వెండిచేరుల, పటికంబు కుండగట్టి,
చేదుకొనియెదరో, నాగశీతరోచి
మెఱుగు మెయితోడ నల్లన మిన్నుప్రాకె.

నగ——అసలు డిబోన్ముమూ తే ... గారండి నాకుమాత్రం మేనేజరుటైపిను గా గుంది. ఎంతవారు గోడ్డు డీ మేనేజరు! మొదట నుంచియెల్లగానే [illegible] అనుకున్నాను.

[illegible] చీకటి[illegible]తోనూ, నరహరిటైఫినుతోనూ పాపము గాపుగా[illegible] స్వహస్తప్రశ్నలన్నీ అనుగంటి అనుమానపిశాచం [illegible]. నరహరి రత్నావళులకు అపరిచితులగు అన్యులమీద [illegible] ——వాడి పురుషస్వభావం, స్త్రీల వృత్తిలక్షణా [illegible]ను. స్త్రీల్లో క్రొత్తేముంది!

2 వ సీను

సత్యవంతుని వనప్రాంతమున రాజ్యభ్రష్టత్వమునకు విచారించు చున్నను. కొంచెము దూరమున సగము పాతసీనా రేకులతోనూ, సగము [illegible] ఆకులతోనూ వేసిన కప్పుతో ఉన్న అక్కడి కాపలా వాడిపాక గా సత్యవంతుని కుటీరము.

[illegible]——[illegible]లో సత్యవంతునికుటీరము పూర్తిగ్గయిఉండాలండీ!

ఘో——దానికి పెద్దఆలోచనా. కొంచెముపట్టిగడ్డిపరవండి చూరుపొడుగు నాను. [illegible]కే బొమ్మపడేటట్లు నేనుచేస్తాను.

నా——(ఘోనులో) సత్యవంతుడి విచారపుమాటలు (Soliloquy) ఒక్కముక్కైనా వినిపించడంలేదు.

వెం——(గాపుతో) ఆవచనమంతా మానేసి పాడుగురాగంతో ఒక విచారపుపద్యం చదవండి.

రా——అంతా వచనమేగాని ఇక్కడ పద్యంవ్రాయలేదండి కవిగారు.

వెం——ఇంకేనాటకంలోదైనా చదవండి మీకొచ్చింది.

రా——"కడచునేయెన్నడైన చిరకాలము..." చదివేడు చివరచిన్న మార్పుతో.

మే—విచారాలకీ వర్ణనలకూ కూడా ... ముఖుస్ను ... ! ...
...ండి. సత్యవంతుణ్ణి ... స్త్రీ ... నుని సావిత్రి ... తెలుసుకున్నాను.

సావిత్రి ... ప్ర ... సావిత్రి ... గూర్చి చెప్పుచుండెను. సత్యవంతుడు ... కేగి అస్వస్థ గతపురుషలక్షణములన్నియు ... పాపము తనకుపోటీగా ఫోటోగ్రాఫరుకూడా ఉన్నాడని ... బాగా తెలియదు—అంతటితో అరణ్యములు సావిత్రీసత్యవంతులు ...

4 వ సీను

వెం—సత్యవంతుడు కందమూలములు త్రవ్వుతున్నట్టుండాలండీ.

ఫో—అయితే ఆగడ్డిదుబ్బులు, ... దగ్గిర ఆకులతో ఉన్న కొండుకే ... ఉల్లిపాయలు ... .

వెం—సకలశాస్త్రసంపన్నుడు, ... సత్యవంతునికి ఉల్లిపాయ లేమిటండీ ?

ఫో—అంతమాత్రం నాకూ తెలుసునయ్యా. ... కనిపించేటట్టు కెమేరానుసర్దేగిరేను. ... నువ్వు ... మాత్రం చెప్పుదూ చాలును.

రావు—మధ్య సావిత్రి శయ్యాగృహసీను (?) ... .

రత్నా—ఆసీను ఎక్కడో పెద్ద మేడలోకి తీసికెళ్లి మద్రాసు ... .

ఫో—ఇక్కడికిమూడుమైళ్ళలోఉన్న మేనేజరుగారి మేడలో సావిత్రి శయ్యాగృహము అలంకరించమని అక్కడిమనుష్యులకి బుగుచేసేను. భోజనాలయ్యేక అక్కడికెడదాము. హంగులేమీలేని అడివిలో శయ్యాగృహ మేమిటి—చదువరులు ఈశయ్యాగృహములో దంపతి తాంబూలములకు ఆశపడరాదు.

ఈమె నేఁడు మేడసంగతివిన్నాక రావుగారిమనోవస్థ మీరే ఊహించాలి.

ఉన్నగిడ్డలు, కేకేభూదుంపలు, తాటాకుబుట్ట, త్రవ్వేబాణకత్తోను విరహాగ్నిపీడితుడగు సత్యవంతుడు సావిత్రిని తదేకధ్యానముతో నాలోచించుచుండెను. వీరిస్నేహితుడను మునిబాలకుడు భయకంపితుడై వచ్చి "సత్యవంతా, సత్యవంతా, మాట్లాడవేమయ్యా! వేళాపాళాలేకుండా వనవాసిగ విరహాతాపమెందుకయ్యా అడుక్కుతిన్న. పోషించగలిగితే ఆసావిత్రిలాంటివాళ్ళని పదిమందినికట్టుకో. ముందీవిపత్తుచూడు. ఎవడో రాజు రథగజతురగపదాతులచే ఋషిమున్యాశ్రమము పాడుచేయవచ్చేడు. అదిగో భేరీనాదములు, శంఖసందడులు, పదధ్వనులూను. విన్నావా?"

స.వం—ఆఁను, ఆఁను, (విడిదంతా ఏదో గత్తబిత్తరగొంతుకలాగున్నదని దగ్గిరకొచ్చి మళ్ళీఅనమన్నాడు.)

నాగాయణ—అయ్యా నేను హెచ్చుస్థాయిలోఅంటే ఒకేకంఠము పలుకుతుంటుగాని, నెమ్మదిగాఅంటే ఇలాగే పిల్లులుకయ్యంలాగ జోడుగొంతుకలు పలుకుతాయి.

మే—ఇంతభయమైనవిషయం ఎంతోగట్టిగానేచెప్పాలి. (రికార్డిస్టుతో) ఇప్పుడన్నమాటలు రెండుసార్లురికార్డుచెయ్యి, ఇలాటిహాస్యంతోనే ప్రజలుసంతోషించేది. తెలుగువాళ్లుమరీని.

ఆవచ్చేసేనాసమూహముడగురాజు ఉగ్రసేనుడనితలచి సత్యవంతుడు విల్లునెక్కుపెట్టగా అశ్వపతియు అతనిపౌరోహితుడునువచ్చి అతనికి సావిత్రినిచ్చి వివాహమొనరింతుమని చెప్పేరు. సత్యవంతుడు "నాకేం తెలియదు, లోపల మాంనాన్న, అమ్మఉన్నారు మాట్లాడండి" అన్నాడు. ఇలాఅనడంవల్ల తనరాచబెట్టుసరిదర్జా నిలబెట్టుకోడమూను, తల్లిదండ్రులయందు వినయము, గౌరవము చూపించడమూనని వెంకో

బాసలహా. ఇప్పటికివొంటిగంటయింది. నుబ్బేసింది. [illegible] చడానికి సావిత్రీచెలికత్తెల స్పెషల్ ఫొటోలుతీయుటకు అప్పటికిసుబ్బే చాలాఅనుకూలంగాఉన్నదని వాళ్లనిఆగమని [illegible] కుపొమ్మన్నారు. నరహరిరత్నాలుల భోజనాల[illegible], కాని ఫొటో లుమాత్రంలేవు—ఎంచేతో మీకే తెలుసును.

3 వ సీను

శయ్యాగృహమున సత్యవంతునిపటము[illegible] సావిత్రిని అశ్వపతినారదులులేపి అతని పేదత్వము, [illegible] చెప్పి ఆతనికోరవలదనిబోధించేరు.

మే—చాలు, చాలు, ఇక వాదన [illegible] మానసనడమే కాదు. కథనడనండి.

నారదుడు సత్యవంతుని అల్పాయుర్దాయమును [illegible] ఆమెవిననందున ఆమెకు తాను ఏదోమంత్రోప దేశము [illegible] అశ్వపతిని తీసుకుపోయేడు. (పన్నెండయింది.)

భూషణం (నారదుడు)—(నరహరి, రత్నవళులతో) త్వరగా రండి అన్నాలకిపోదాం, ఆకలేస్తూంది. మధ్యాహ్నము [illegible].

రత్నా—మా ఫొటోలుతియ్యటానికి [illegible] న్నారు.

భూ— పేపర్లకిపంపడానికి నిన్న నేతే నేరన్నారు రావుగారు!

రత్నా—రాత్రి ఆయనతో లేదనిచెప్పనే. నిన్నమబ్బుతోపాటు నను కులుకూడా [illegible].

నరహరి— [illegible] !

పాను [illegible], మేనేజరు [illegible]

ఎంతో కష్టపడి అన్నీ అమర్చుకుని సిద్ధంగా ఉంటే సమయానికొచ్చింది పాయిదుమారం. లేపోతే ఫొటోలీపాటికే పేపర్లకెళ్లిపోను!

భూ—(నెమ్మదిగా) వేసంకాలపు మబ్బులూ, దుమారాలూను మరి. మనం ఇంటికిపోయేదాకా ఇలాగే ఉంటాయిటిక్కడ.

సిరహరి దీనర్థం గ్రహించినా వినిపించుకోనట్లు ఊరుకుంది. రత్నావళి ఉత్తవెర్రిమొద్దు.

(భూషణం, శర్మ (అశ్వపతి) బసకు వెడుతూ కారులో)

శర్మ—ఫిలిము మొదలెట్టేక ఆడాళ్లిద్దరూ ఇక్కడే ఉంటున్నారేమిట్రా? ఇంతవరకటి భయమూ, సిగ్గూ యేమయ్యేయి?

భూ—సిరహరి చెప్పిన నిన్నటిగాలిదుమారంతో ఎగిరిపోయేయి. ఈ రెండురోజులబట్టీ రావుగారి ముఖం చూసేవా ఎలా మాడిపోయిందో పాపము.

శర్మ—ఇదే కారణమా?

భూ—"అందుకు సందేహమా అందిట రామచిలుక." కానీ భాష తెలియకపోయినా వాళ్లతో విందులారగించి విహారాలకిపోతున్నారోయ్ వీళ్లు!

శర్మ—"గృడ్డిధృతరాష్ట్రుడు నూర్గురు కొడుకుల్ని ఎలా కన్నాడో" అన్నట్టుంది నువ్వు చెప్పే కబురు. ఎంత సందేహము కలిగిందినీకు! భాషే తెలియాలిట్రా వెర్రివాడా!

భూ—మొగుడు బ్రతికుండగానే సావిత్రి ఇలాబరితెగించిందీ, అతను చచ్చేక ఇంకా ఎలాగుంటుందో!

శర్మ—అతను బ్రతికున్నా లేనట్టుగా నేచేస్తేసేరు మేనేజరు ఫొటోగ్రాఫర్లు. ఇదంతా మరిచిపోడానికి మందనికాబోలు రెండురోజులబట్టి

అన్నంమానేసి బుడ్డిమీదేఉంటున్నాడసు రావు. ఇలా సావిత్రి నేమిట్రా ఎవరో వ్రాసిన 'రంకుసావిత్రి' అన్నారు?

భూ—అయ్యేవుండాలి, అస్కుడయము, ఇక్కడ కథ గ్రాన్థము కాదు గాని, ఫిలిముతీసినంతసేపూ ఇంటావాళ్లు మేనేజరు గ్రాన్థకర్త వాళ్లిద్దరికీ త్వరగా తెమల్చమని చేసిన సౌగ్యాలూ, పుణ్యవ్రతాలూ నువ్వొకనిపెట్టేవా?

5. వ సీను.

ఫిలిమువారు అసలుకథకింకా ఎంతో కష్టపడి తబిళీలుగా తీసిన భాగము విష్ణుశర్మ, మల్లికల ఉపకథ. ఈమల్లికే రావుగారి మనసలు 'పద్మాక్షి' అను పూర్వపు 'పద్మక్షి.' కొల్హాపురం వారి హరిశ్చంద్రలో కలహకంఠికంటె ఈమల్లికపాత్ర ఎన్నో రెట్లు బాగుండాలని వెంకోబా ఉత్సాహము. కొంచెము అస్వస్థతగాఉండి ఈ రోజున మేనేజరుస్టూడియోకి రానందువల్ల పద్మాక్షియందుగల అభిమానముచే ఆమెపాత్ర తబిళీలుగాతీయుటకు వెంకోబాకు వీలిచ్చింది. తనకథభాగమంతా తన కాపురమునకు నీళ్లువదిలించిన స్వానుభవమేగనుక ఎవరినికష్టపెట్టకుండా సానుకూలంగా కథనడిపినది ఈవిడొక్కర్తే. ఇట్టిభూతస్వామినియగు ముద్దులభార్యకును, వినయవిధేయతలతో కాలముగడుపుచున్న విష్ణుశర్మకునుగల దాంపత్యవిషయంలో సినీమాలవారు కల్పించేకారణాలు, వినిపించే వికారాలు మీకుక్రొత్తగాదు.

(మరునాడు)

రావు—అశ్వపతీమాంళవులువచ్చి సావిత్రికి అత్తింటికాపురమునుగూర్చి బోధచెయ్యాలండీ.

మే నే—అదిఅవసరంలేదు—తరువాతేమిటికథ?

నేం—సావిత్రి సత్యవంతునితో అడిగినకిన స్వాగసడమగా, అతను వారించ
లేనూను.

నే—అగ్రాపుం పాటు సినిమానటిశాగుం దేమిటి? అదంతా కెయ్యి.
'క్రిస్టాటాకీలవాని' 'సాగరలో' సీతారాములకు వనవాససందర్భం
లో జరిగినసంభాషణ క్రిలకు వినుగ్గాగాఉందంటే 2000 అడుగుల
ఫిలిము కత్తిరించేసేరు ఎరుగుదువా? సావిత్రీ సత్యవంతులని తీసు
కొచ్చి అడివిలోపారేద్దూచాలు. ఇక రెండురోజులకంటె ఎక్కువుండ
కూడదు ఈ ఫిలిము.

6. వ సీను.

తను ఎప్పుడో ఉచ్ఛదశలోచేయించుకుని బహుమతీఅని చెప్పు
కుంటున్న వెండిగొడ్డలితో సత్యవంతుడుప్రవేశించేడు.

ఫొటో—లైటుపడి పొరపెక్కునై వెండిగొడ్డలిబొమ్మలో సరిగ్గాపడదు
అక్కడపనిచేస్తున్న వడ్రంగినిపి బాడితపుచ్చుకోమను.

రావునిరుత్సాహుడై ఇనపబాడితతో కొమ్మనునరుకుటకిష్టము
లేక కొంచెముచెయ్యెత్తి 'బాధ, బాధ, దాహము, దాహము' అంటూ
సావిత్రిని అనరాచేసుకుని క్రిందపడ్డాడు. పడీపడ్డంలో అక్కడరంగుల
వాడు పెదవులకు, గెడ్డానికి, బుగ్గలకు, తెల్లరంగుపామేడు. నురగలు
కక్కుకుని చచ్చినట్టు తెలియడానికిది వెంకోబాగారి అత్యద్భుతమైన
తెలివితేటలు. మనమెరుగున్న పాతసత్యవంతుని 'బొరాక్సు' సబ్బు
ముక్క ఇందులో తెల్లనుద్దరంగయింది. తయారుటింకెక్కువై పరస్త్రీ
వ్యామోహుడగు రమణయ్యనువెతికేసరికి ఒకరోజుపట్టింది. ఈ ఆలస్యంతో
సుద్దపొక్కి సత్యవంతుడిమూతంతా ఫుండయింది. తరువాతకథకు—
అరణ్యాదులకు, అడవిమృగాలకు—విక్టోరియాగార్డెన్సుకును; కొండ

ప్రదేశములకు, పర్వతాగ్రములకు—[illegible] ను; [illegible]లకు, [illegible]—[illegible] సముద్రమును [illegible]మైన సావిత్రిని యముని[illegible] [illegible]. [illegible]కు అవసరం లేకపోయినా కష్టదశలో ఉన్న సావిత్రిని [illegible] హరికూడా మేనేజరుగారి మీద [illegible], [illegible] ఎక్కడెక్కడి ధాటీపద్యాలో ఊరంతా [illegible]. [illegible] చెట్ల కొమ్మలు, ముళ్ళడొంకలు గుచ్చుకొని [illegible]ను; [illegible]మున గాలివిసురుసకి [illegible] ఎగిరిపోవుచున్నట్లును; [illegible] వాంటినంటి పెట్టుకొనునట్లును యీ [illegible] సావిత్రిని ఫొటోగ్రాఫరే స్వయంగా చేసుకున్నాడు. [illegible]. ఇట్టి స్వతస్సిద్ధలక్షణములు (Natural ideas) [illegible]లో [illegible] మిత్రాగారికి సాటియైన [illegible]—[illegible]లో [illegible]. [illegible]లో కమున మల్లికతప్ప తక్కిన పాపాలు, [illegible] [illegible]రాతీవాళ్ళే—'కుచేల' ఫిలిములో కుచేలుని ముద్దుగూతప్ప తక్కిన వాళ్ళంతా క్రాసింగులున్న బెంగాలీ[illegible]. [illegible] సావిత్రి [illegible] చూడలేక ఫొటోగ్రాఫరు సావిత్రీదేవిని [illegible] యముని చే ప్రాణదానమిప్పించేడు..

ఏడవసీను మొదలెట్టబోగా సత్యవంతుడు [illegible]. [illegible] మానేసేరు. సత్యవంతుడు వాళ్ళు తెలియనిమత్తులో [illegible] అంటూ అనరానివిట్లు అందర్నీ తిడుతున్నాడని [illegible] [illegible] మేనేజరుతో చెప్పేడు. కోపముతో పళ్ళు బిగించుకుని మేనేజరు ఫొటోగ్రాఫర్లు నరహరిరత్నావళులతో ఎక్కడికో పోయేరు కారులో. వీళ్ళకి రావంటే భయమా!

స్వవిషయము

[illegible] 'భాషాసే[illegible]' కే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నను [illegible] యున్న [illegible]నన్నుగాను, భాషాసేవకులగు గ్రం[illegible] యొక్కయు వ్యాస[illegible]ల యొక్కయు వాత్సల్య సాహాయ్యములచేతను, మిత్రుల సహకారముచేతను సన్నిర్వహణమంత [illegible] కాని [illegible] యుత్సాహముగా నుండి నున్న [illegible] సంతసించుచున్నాను.

ప్రథమసంవత్సరమునఁ బ్రారంభించిన గ్రంథములైనట్టిలో 'జ్యోతిషశాస్త్రము' 'శాపము మొదటిభాగము' 'బ్రహ్మావేశము' పూర్తి యయినవి. 'చెంగల్వపూదండలు' ఖండకావ్యముల సంపుటియగుటచే నింత [illegible] ప్రకటింపఁగ[illegible]ను, కొందఱు పాఠకులు కొంత హాస్య[illegible] సంభాషణాదికమును జేర్చుట మంచి [illegible], [illegible] వ, సంచికనుండి ప్రారంభించిన 'హాస్యము' కూడ [illegible]వే. 'సాహిత్యదీపిక' మాత్రము ద్వితీయసంవత్సరమునఁ గూడఁ బ్రచురింపఁబడును.

ద్వితీయసంవత్సరము[illegible] సంచికకు మునుపటికంటె కొంతమార్పు చేయఁదలంచితిమి. [illegible]లో సంచిక కైదుఫారములు మాత్రము వేయు[illegible]. ముందునుంచి సంచికకొక ఫారము హెచ్చింపఁబడును. [illegible], నాటకము, కావ్యము, విమర్శ, నవల, గ్రంథములకు నాలుగు ఫారములును దక్కిన రెండు ఫారములును ప్రకీర్ణవిషయములకును వినియోగింపఁబడును. ప్రకీర్ణమునందు, భక్తచింతామణి, కవితావిమర్శ, హాస్యము, చిన్నకథలు, పద్యగద్యాత్మకములగు నుత్తమవ్యాసములు సమయోచితముగాఁ బ్రకటింపఁబడుచుండును.

గురువ్యక్తులు

ఈవ్యక్తులు పొడవైన బలమైన దేహము గల్గినవారు అధికముగ నొడ్డుపొడవుగలవారు. భారీగ నుండు మనుజులని జెప్పవచ్చును. కాని మిక్కిలి పొడవైనవారు మాత్రము గారు. ఆయంశ శనివ్యక్తులది. మిగుల గుజ్జుచైనవారు బుధవ్యక్తులలో నుందురు. గురువ్యక్తుల శిరస్సు గొప్పది. శిరోజములు పలుచగ నుండును. కొలదిమాత్రము నల్లగ నుండును. వెడదనుదురు విశాలమైన ముఖము గల్గియుందురు. వీరి నోరు పెద్దది. పెదవులు పెళుసరిగ నుండును. కనుబొమలు విస్పష్టముగ గనుపించుచుండును. నయనములు విశాలములు. నాసిక పొడవుగ, తిన్నగ బెద్దదిగ నుండును. గుండ్రనైన బుగ్గలు. దౌడయెముక కొంత మాత్రే నగపడును. చెవులు చక్కని యాకారముగల్గి శిరస్సు నంటి యుండును. మెడ లావుగ కొలది పొడవుగ నుండును. వీరలకు శరీరము నందు రోమకళ హెచ్చు. వీరు చిన్నవయస్సునందే లావుగ నగుదురు. మంచియెముకపుష్టి, రక్తపుష్టి గల్గినవా రగుదురు. తఱచు వీరికి మాడ పట్టున నెక్కువ చెమటబోయుచుండును. అదియే కారణముగ బట్టతల యగుట గూడ సంభవింపవచ్చును. వీరికి రొమ్ముభాగము చాల బలముగ నుండును. వీరికి రక్తసంబంధమైన, పిత్తసంబంధమైన వ్యాధులు జనించును. మఱియు వీరికి నమితముగ భుజించు నలవాటు గలదు. అదియే వీరి యనారోగ్యమునకు మూలకారణమై యుండును. వీరు చుట్టలు, మొదలైనవి కాల్చుటయందు మధుపానము జేయుటయందు నాసక్తిగలవారు. అజీర్ణము, పైత్యోద్రేకము, అపస్మారము, అమవాతము, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు జనించును.

జముగ బిడాయిగిల్లిన వారగుటచే వైక నెల్లశిజేసికొందురు. ఎన్నైనను పెక్కుధర్మములు జేయుదురు, పేరుసకుకొంత. నిజమైనదానికన్న నెల్లవిషయములయందు వీరికి పైకికనుపించుటధికముగా కావలె. కాని కృపాగుణమును వీరియందధికము. వీరు బాల్యమందే వివాహము గావించుకొందురు. గుణరూప విద్యాలావణ్యాతిశయములు గలట్టి గృహిణికావలెనని వీరి మనోభిప్రాయము. నూటికి, కోటికిగాని నట్లు సంభవమగుట దుర్లభమగుటచే సామాన్యముగ వీరలకు వైవాహిక సంతృప్తి తక్కువ.

వీరలలో జడ్జీలు, సివిలుద్యోగులు, పెద్దడాక్టర్లు, మ్యునిసిపల్ కౌన్సిలర్లు, డబ్బుపెట్టుబడిపెట్టువారు, అప్పిచ్చువారు, న్యాయవాదులు, బిరుదులుగలవారు, డిగ్రీలుపొందిన విద్యాధికులు, సైనికోద్యోగులు, ఓడల ఏజెంట్లు, మఱియు, బట్టలవర్తకులు, (ముఖ్యముగా ఉన్ని బట్టలు) తినుబండారముల నమ్మువారు, ఇతరదేశములతో వర్తక వ్యాపారము సాగించువారు, మతవేదాంతప్రచారకులు ప్రపంచ యాత్రలు చేయువారు నుందురు.

రాహుకేతువులు ఛాయాగ్రహము లగుటచే నాగ్రహములకు ప్రత్యేక వ్యక్తిత్వము నిరూపించుట కవకాశము లేదు.

మొదటి పుస్తకము.

స మా ప్త ము—

జ్యోతిషశాస్త్రము

——:o:——

(జాతక భాగము)

మొదటి పుస్తకము.

కర్త

చెఱకువాడ సుబ్రహ్మణ్యముగారు



ప్రకాశకుఁడు

చెఱకువాడ వేంకటరామయ్య

అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుఁడుగారిచే
సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి యందు ముద్రింపఁబడి
భాషామణిలో చెఱకువాడ వేంకటరామయ్యగారిచే
ప్రచురింపఁబడినది.

[వెల 0—8—0

ఆజాబు చేతఁబట్టుకొని సిద్ధయమంత్రి మహారాజును సందర్శించి యాతని కాలేఖ జదివి వినిపించెను. రాజు విని "మిక్కిలి చక్కఁగా నున్నది. సింగనమంత్రి వ్రాసినదానిలో దిద్దుపాటు సేయుట కవకాశ ముండునా" యని ప్రశంసించి సంతకము జేసి మరల సిద్ధయమంత్రికిచ్చి, 'అయ్యా, కార్యసిద్ధి మీనామధేయములోనే యున్నది. మీరు వెళ్లిన తరువాత కార్యములు సఫలములుగాకపోవు. భగవంతుఁడే మీకుఁ దోడ్పడుఁగాక! విజయేంద్రుఁడు సేనలతో సమీపించుచున్నాఁడు. సాధ్యమైనంతత్వరగా దయసేయుఁ" డనిపలికెను. సిద్ధయమంత్రియు వినయపూర్వకముగా మహారాజునొద్ద సెలవు గైకొని ముప్పదిమందిభటులు వెంటరా పయనమైపోయెను.

పదియవ ప్రకరణము.

"శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులన్
జారుతరంబు లయ్యె వికసన్నవకైరవగంధబంధురో
దారసమీరసౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచిపూరము లంబరచుంబితంబులై"

అనుపద్యముం జదువుచు విజయకేతుఁడు తన మేడపైనున్న మిద్దె మీఁద నారుబైట నిటునటు బచారుసేయుచుఁ దనకుఁ జెలికాఁడైన వామనశర్మను జూచి యిట్లనియె—

"శర్మా! చూడు. నన్నయభట్టు మహాభారతమున స్వాభావిక సిద్ధముగా వర్ణించినట్లు యీశరత్కాలనిశ యెంతరమణీయముగా

నన్ను గూర్చినాయన పరులకెంతటికిఁ గనఁబడరు. దానిచాటుననేగదా నలుఁడు దనయంగుళీయకముసాయమున నెవ్వరికిం గనఁబడకుండఁ బోయెను. ఆ విద్య నాకు లభించిన నేనిప్పుడే పోయి యాతని సందర్శింపనా, గాంధర్వంబున నాతని వివాహమాడనా. ఎందు కీవట్టికోరికలు? 'దరిద్రాణాం మనోరథాః' అన్నట్లుండును నాతలంపులు, ఇంతకు నాతఁడేరాజకన్యపై వలపు నిలిపెనో? కాళిదాసు చెప్పినట్లు—పొట్టివాఁడు తన కందనిపండ్లకుఁ జేతులుచాచిన ట్లుండు నేమో నాపని—రోహిణీ! ఈ యవస్థచూడఁగా మున్నొకకవయిత్రి చెప్పినపద్యము స్మరణకువచ్చుచున్నదే!

"వనజాతాస్త్రుకుఁ డేయుసాయకములన్ వారింపఁగారాదు నూ
తనబాల్యాధికయౌవనంబు మదికిం ధైర్యంబు రానీయ ది
ట్లనుర_క్తిన్ మిముబోంట్లకుం దెలుప నాహా! సిగ్గుమైఁబోదు పా
వనవంశంబు స్వతంత్రమీయదు చెలీ! వాంఛల్ తుది న్ముట్టునే."

"అమ్మాయీ! యీపద్యమున కర్థమేమిటమ్మా! చదువురానిబండముండకు నాకర్థ మెట్లు దెలియఁగలదు?"

"ఓసీ! చెప్పెద విను. మన్మథుఁడు బాణములు వేసి కొట్టక మానఁడు. ఈనిండుజవ్వనము ధైర్యము రానీదు. మీవంటివాండ్రతో మనోవేదనము జెప్పుకొందమన్న సిగ్గు వెంటనే యడ్డమువచ్చును. స్వతంత్రించి వలపుకానిఁ జేపట్టుదమన్న పావనవంశమందు బుట్టుటచే స్వేచ్ఛలేదు. ఇట్టియవస్థలోఁ గోరిక లెట్లు తుదముట్టును?"

"ఏమోనమ్మా! పడుచుదనము మాకూ వచ్చినది కాని మమ్మెప్పుడు మన్మథుఁడు బాణమువేసి కొట్టలేదు. పనిలేక కవులమని పేరుపెట్టుకొని కొంద ఱుబుసుపోక కయిత్రాలగట్టి మన్మథబాణాలని

పత్నియు, గారాబుఁగూఁతురైన యిందులేఖయు నాతని వెంట వచ్చిరి. జనకునివిజయంబు గన్నులారఁ గాంచవలయు నని యిందులేఖయు, మగనివిక్రమాటోపంబుల సందర్శింప రాజపత్నియు నుబలాటపడుచుండిరి.

విజయేంద్రునకుఁ బుత్రసంతానము లేదు. కొడుకైనఁ గూఁతురైన నిందులేఖ యొక్కర్తయే. ఆమె యప్పటికిఁ బదునెనిమిదేండ్ల ప్రాయముగలది. అసమానమైనజవ్వనంబు జవ్వనంబునకుఁదోడు నిరుపమానరూపలావణ్యము—యౌవనలావణ్యములకుఁదోడు సంగీతసాహిత్యప్రవేశము వీనియన్నిటికిందోడు వినయసంపద యామె నాశ్రయించి యాకాలపుఁగన్నియలలోనామె యగ్రగణ్య యని పేరు దెచ్చెను. వీణ చేఁబట్టివాయించెనా యామె యపరశారద యని జనులు చెప్పుచుందురు.

కళింగభూపాలుని కోటబురుజులమీఁద నిలిచిన నిశ్శబ్దమగు రాత్రివేళ విజయేంద్రుని సేనాకలకలము వినవచ్చుచుండును. సైనికులు చలినిమిత్తము వెలుఁగునిమిత్తము వేసికొనుచున్న పెద్దపెద్ద నెగళ్ళమంటల వెలుతురున శిబిరమునందలి యున్నతస్థలములు బురుజులపై నెక్కిన వారికిఁ గనఁబడుచుండును. విజయేంద్రుఁడు సమీపమున విడిసినాఁడనివినినతోడనే గంగభూపాలుండు మంత్రులను దండనాథులను విజయకేతునిఁ గుమారుఁడైనసుధాకరుని దనకుం బరమాప్తుఁడైనభైరవశాస్త్రిని రావించి కార్యాలోచనము జేసి, కర్తవ్య ముపదేశింపుమని యడిగెను.

విజయేంద్రుఁడు సజ్జనగరముఁ బ్రవేశింపకుండ వెంటనే కళింగసైన్యములఁ బురికొలిపి యాతఁడు విడిసినచోటనే యుద్ధమారంభించుట మంచిదని భాస్కరదండనాథుఁడు చెప్పెను. సామదానభేదదండో

చేయించెను మహామంత్రి సమర్పింపఁబడెను. రాజకుమారుఁడు మహా వేషములు ధరించుచుండునప్పుడు దాల్చి యొరలో ఖడ్గము వైచికొని రత నాలంకృతమైన శిరంబున మెఱయుచుండ నుత్తమతురంగ మెక్కి బైలు దేఱెను. భైరవశాస్త్రి తెల్లనిమడుగుధోవతి గట్టి పసుపుపచ్చని శాలువ తలకుఁగట్టి యెత్తుశాలువ మీఁదఁ గప్పుకొని పల్లకిలోఁ గూర్చుండి వెళ్లెను. వారివెంట నూర్గురాశ్వికు లాయుధపాణులై వెళ్లిరి. శిబిరముఖ ద్వారమును జేరినతోడనే “గంగభూపాలునివద్దనుండి తాము రాయ బారులుగా వచ్చితి మనియు, దర్శనము దయసేయవలయు” ననియు నొకకమ్మ వ్రాసి లోపలకుఁ బంపెను. అది చూచుకొని విజయేంద్రుఁడు వారిం దోడ్కొనిరమ్మని తనమంత్రులలో నొకనిం బంపెను. అతఁడు రాయబారులవెంటవచ్చినయాశ్వికుల నచ్చటనే యుండుమని భైరవ సుధాకరుల లోనికిం దోడ్కొనిపోయెను. సువర్ణకలశతో మెఱయు చున్న యెత్తుపట్టుగుడారమును జేరి వారిరువురు రాజసన్నిధిం బ్రవేశిం చిరి.

విజయేంద్రుఁడు పీఠముమీఁదఁ గూర్చుండి లేవలేదు. భైరవశా స్త్రికి నమస్కరింపలేదు. “వారి నాపీఠములమీఁదఁ గూర్చుండుమని చెప్పు”మని మంత్రితో ననియె.

ఈయనాదరముతోనే భైరవశాస్త్రికి, సుధాకరునకు విజయేం ద్రునితత్త్వము కొంత తెలిసెను. చల్లకువచ్చి ముంత దాచనేల యను కొని భైరవశాస్త్రి లేచి రాజున కెదురుగా నిలువఁబడి యిట్లు విన్న వించెను: “మహారాజా! దేవరవారిదర్శనముచేత నేను ధన్యుఁడనై తిని. నేను కళింగభూపాలునియాప్తవర్గములోని బ్రాహ్మణుఁడను. నా పేరు భైరవశాస్త్రి. ఈతఁడు మామహారాజుగారికుమారుఁడు సుధా కరదేవుఁడు. గంగమహీపాలుఁడు కొన్నివిషయములు మీతో మనవి

అంత సుధాకరదేవుఁడు విజయేంద్రునితో నిట్లనియెను. "ప్రపంచము ధర్మముపై నాధారపడియున్నది. ధర్మము దప్పుట యెవ్వరికిం బాడిగాదు. అందు రాజులకు ముఖ్యముగా యుక్తముగాదు. మేము మీకడకు వచ్చినది పరాజయభయమునఁ గాదు, పిరికితనంబునం గాదు. జయాపజయములు దైవికములు. మీరు గెలువవచ్చు లేక మేము గెలువవచ్చు. గెలుపోటములతో మన కిప్పుడు పనిలేదు. మహాసంగ్రామంబులు దేశారిష్టకరంబులు సుఖముగ జీవించుచున్న ప్రజలను క్షోభపెట్టుట సర్వధర్మములకు విరుద్ధము. ఈవిషయము మీకు దెలుపుటకే మేము వచ్చితిమి."

అప్పలుకులు విని రాజు రోషాయత్తచిత్తుఁడై "చాలు! మీ ధర్మపన్నములు గట్టిపెట్టుఁడు. మాకుపదేశించుటకు మీరెంతవారలు. మాకుఁ గావలసినది మీరాజ్యము. అది యిచ్చినచో మీరు మీప్రాణములు దక్కించుకొని కోటవిడిచి పోవచ్చును. అందుకు మేము మీ కభయమిచ్చెదము. మీకును మాకును సంధికుదురదు పొండు! ఇంతకు మించి మాటలాడితిరా మీయిరువుర బంధించెద. జాగ్రత" యని కఠినముగాఁ బలికెను.

ఆమూర్ఖునితో మాటలాడుట నిరర్థకమని భైరవసుధాకరులు రాజునొద్ద సెలవుగైకొనకయే చివాలున లేచి వెళ్లిరి.

ఇందులేఖ ప్రక్కగదినుండి సుధాకరునిఁ జూచి "రాకుమారుఁడెంత చక్కనివాడే! ఏమిమేనిచాయయే!" యని తనచెలికత్తె యైన మంజువాణితో నని కనఁబడినంతవఱ కతనినే చూచుచుండెను.

[illegible] సరిగా సిద్ధపోక [illegible] రాత్రియైన నరుడు [illegible] దేవతల నారాధించి శ్రీమద్రామాయణ మండలి [illegible] కోటలోనున్న వేణుగోపాలస్వామివారి యాలయమునకు మువ్మారు ప్రదక్షిణముచేసి లోపలికి బోయి స్వామికి సాష్టాంగదండప్రణామ మాచరించి "స్వామీ! నీ యనుగ్రహముచేతనే పాండవమధ్యముఁడైన యర్జునుఁడు విజయుఁడై ధనంజయుఁడై కిరీటియై పేరుగాంచెను. మీయనుగ్రహమే మా కింకయు కావలెను. భక్తులకు సేవకుఁడవై వారి కభ్యుదయము నొసగుచున్నవాఁడవు నీవు భారతరణమున పార్థునకు సారథివై జయము నొసగుటచేతనే స్పష్టమైనది. నేను నీకింకరుఁడను; దాసుఁడను. నీయనుగ్రహపాత్రుఁడను. దేవా! పాహిమాం పాహిమాం పాహిమామ్. నీపాదములు సంసారసముద్రమునున్నల నావలకు దాటించునావలు. తాపత్రయముగ [illegible] దివ్యౌషధము. దుఃఖాంధకారమునున్నవారికి నీకటాక్షవీక్షణము దివ్యజ్యోతి. ఇదే నాకడపటి నమస్కారము. [illegible] రక్షింపుము" అని ప్రార్థించెను.

[illegible] కోటలోనున్న గౌరీదేవతాలయమున కరిగి [illegible] సింహములకు మ్రొక్కి యిట్లు ప్రార్థించెను— "ఓజగజ్జననీ! దుర్జనులకు నీనామము భయంకరము. మహిషాసుర [illegible] చండప్రతాపము చతుర్దశభువనవిఖ్యాతము. నీసంకల్పమే లోకముల కభ్యుదయము. నీకటాక్షవీక్షణము విపన్నులకు శ్రీ[illegible]. శిష్టరక్షణమునకు, దుష్టశిక్షణమునకు నీవు కంకణము గట్టుకొన్న పెద్దముత్తైదువవు. నీవు సర్వమంగళవు. జగద్భద్రానుసంధాయినివి. నీమంగళసూత్ర ప్రభావముచేతనే విషముద్రావియు నీమగండు చెక్కుచెదరక యున్నవాఁడు. నీవు దాసులపాలిటి కల్పభూజమవు.

బైలుదేరిరి. రణభేరులు మొరసి వారికుత్సాహము గలిగించెను. గంగ భూపాలుండు పట్టపుటేనుంగునెక్కి సేనకు వెనుక వచ్చుచుండెను.

సన్నద్ధమై సేన బైలుదేఱునప్పటికిఁ దూర్పునఁ దెల్లరేఖలు పొడకట్టెను. సర్వేశ్వరా! యీ సేనను దప్పక కావుకావు మని వేఁడుకొన్నట్లు కాకులు 'కావుకావు' మని కూసెను. జనక్షయకరములైన రాజులపోరాటము దలంచి ప్రకృతి వలవల నేఁడ్చుచున్నదో యన్నట్లు పక్షులకూతలు చెలరేఁగెను. అది కార్తికమాస మగుటచేఁ జలిగాడ్పులు వీచెను.

అచ్చట విజయేంద్రుఁడును గళింగసేన బైలుదేఱెనని చారుల వలన విని సకలసన్నాహము జేసికొని వ్యూహములను బన్ని సేనానాయకులను యథాస్థానముల నిలిపి శత్రులకొఱకు నిరీక్షించుచుండెను. కళింగసేనలు విజయేంద్రసేనల కభిముఖముగా నిలిచెను. ఉభయపక్షములఁ జెవులు చిల్లులువడునట్లు రణభేరులు మ్రోయఁదొడఁగెను. విజయేంద్రమహారాజా! జయవిజయీభవయను కేకలును, గంగభూపాలా! జయవిజయీభవయను కేకలును మిన్నుముట్టెను. అంతట విజయేంద్రుఁడు చేయివీవ నుభయ సేనలును దలపడెను.

ఈయుద్ధము జూచుటకో యన్నట్లు సూర్యుఁడుదయించి నభోమండల మలంకరించెను. గగనలక్ష్మి మొగమున దాల్చినసిందూరపుం దిలకమువలె భానుమండల మప్పు డొప్పెను. ఇరుదెసలనుండి గ్రద్దఱెక్కలుగట్టినవాఁడియమ్ములు జివ్వుజివ్వున వర్షధారలవలెఁ బడియెను. రణరంగము పీనుఁగులపెంట గాఁజొచ్చెను. ఆనాఁడు భోజనములేకయే యుభయసైన్యములలోనియోధులు హాహాకారములు హాహాకారిగఁ బోరిరి. ఆనాఁడు జయ మెవ్వరికిని దొరకకపోయెను. సూర్యాస్తమయము కాఁగానే యుభయులసైన్యములు శిబిరములకుం జనెను.

విద్రోహసేనలు నగరముపైఁ బడునని శంకించి సింగనమంత్రి గాయపడిన మహారాజు కేతనసింహుని పల్లకి నెక్కించి యొక్కయూరికిఁ గొంపొమ్మని యానతిచ్చి కొందఱు నౌకరుల నిచ్చి దూరముగ పంపివేసెను. మహారాజునకుం బ్రమాదము పరిణమించునని శంకించి యాతఁడు జాయేనుఁగును మఱియొక మార్గము వేశమునకు గొంపొమ్మని యానతిచ్చి రాజసంరక్షణార్థమై యొకబ్రాహ్మణుని భైరవశాస్త్రిని నేనుఁగుమీఁద నెక్కించి పంపెను.

అంతఃపురాధికారి యాయమహామాత్యుఁడు కోటకుం జని కళింగసేనా పరాజయమును మహారాజు నవస్థయు సుధాకరునిబంధనంబును విజయకేతనుని మూర్ఛయు నంతఃపురాంగనల కెఱిఁగించెను. వసంతకుమారియు చంద్రమణియు నవ్వార్తవిని మూర్ఛిల్లిరి. సమయోచితశైత్యోపచారములు చేయించి సింగన వారికిఁ దెలివివచ్చినపిదప "అమ్మలారా! పెక్కుమాటలు చెప్పి మిమ్మూరడించుట కవకాశములేదు. శత్రుసేన కోటచుట్టునవచ్చి ముట్టడించుచున్నది. మీ పల్లకులను మోచుటకు బోయీలను సిద్ధముచేసినాను. మీయిద్దరు చెఱియొక పల్లకిలో నెక్కుఁడు. భైరవశాస్త్రిగారిభార్య యొకపల్లకిలో నెక్కును. ఆమె మహాపతివ్రతనారి చోదకపరము. ఆమెపేరు శారదాదేవి. భైరవశాస్త్రిగారు కొందఱుబంటులమందిబలముతో మీవెంట నశ్వారూఢులై వచ్చి మిమ్మలయూరను సురక్షితముగాఁ జేర్చును. రాజుగారు సురక్షితముగా నుందురు. సుధాకరదేవుని బందెనుండి విడిపించుభారము నాది, మరల సంపదలు వచ్చును. కలిమిలేములు కావడికడవలు. ఎల్లకాలము చీకటిగనే యుండదు. అమావాస్యవెనుక పున్నమ వచ్చును ఆకురాలుకాలమున మ్రోడులైనచెట్లు మరలఁ జిగిరించును. ఎల్లప్పుడు మబ్బులేయుండవు. పిమ్మట యెండలు వచ్చును. ఇంతకన్న వేఱు చెప్పఁగూడదు. ఎక్కుఁడు, పల్లకు లెక్కుఁడు" అనిబిందుమాధవుని

నీల—ఎవరూ కాదుగక్కర్లేదు, నేనే చెప్తాను. ఫోటో మీరు లక్ష్మీదేవి గారి దగ్గర్నించి వాసుదేవరావుగారు నా చేత చెప్పారు, కాని నేన్న న్మలేను. లక్ష్మీదేవిగారినే స్వయంగా అడిగి సంశయచ్ఛేదం చేసుకోవాలని వచ్చేసరికి ఆమె ఇంట్లో లేను పోదామనుకొనే సరికి వెంకు వచ్చింది, దానికి కనబడకుండా ఉండాలని దాగున్నాను.

శంక—సందేహాస్పదమేమీ లేదు. నిజమే కావచ్చును.

వెంకు—ఇప్పటితో అందరి అనుమానాలు తీరిపోయినాయా?

శంక—నా అనుమానం తీరింది.

నీల—నాకనుమానమే లేదు. మీ అనుమానం నిదర్శనపూర్వకంగా పోగొట్టాలని నేనొక వేషం వేశాను.

వెంకు—వాసుదేవరావుగారూ, మీ మాటో? అనుమానం అంతరించిందా?

వాసు—నా అనుమానం తీరలేదు, నీతో రహస్యంగా కొంత చెప్పవలసి ఉంది. నీవిలాగురా! (పోతూండగా)

లక్ష్మి—ఓహో! నాకు తెలియరాని రహస్యం మీకుంటే, మీకు తెలియకూడనిది నాకూ ఉంది. మీ వెంటనే నేనూ వస్తాను (పోవును, నీలా శంకరరావూ వెడమొగాలు పెట్టుతారు)

నీల—ఇట్టి పొరపాటిం కెప్పుడూ చెయ్యను.

శంక—తేలిపోని అపోహలు పడకూడదు. చక్కగా విషయవిమర్శన చేసుకోవాలి.

నీల—నేను చేసింది తెలివితక్కువపనే.

శంక—నేను అనాలోచితంగానే ప్రవర్తించాను.

నీల—అయినదేమో అయిపోయింది—ఆ ప్రసంగమింక విడిచిపెట్టవలసిందే.

రావుగారూ! ఎంతచిత్రమో చూడండి. మనసంభాషణలో "అది" అన్న చిన్నమాట ఎంతగందరగోళం తెచ్చిపెట్టిందో.

శంక—నీల నుద్దేశించి నేనుపయోగించిన "అది" అనేపదం మీరు లక్ష్మీదేవి పరంగా అన్వయించుకొన్నారు. అదే పొరపాటు, అందువల్లనే ఇంతరగడ వచ్చింది.

వాసు—మీరూ నాలాగే పొరబడ్డారు. నాభార్య నుద్దేశించి నేను వాడినపదం మీరు నీలపరంగా అర్థం చేసుకొన్నారు. అది మీపొరపాటు—మనమిద్దరం సమానులమే ఈవిషయంలో.

లక్ష్మి—నీలా, నీవన్నట్లు వీరిద్దరూ అపోహంలోపడి అక్కరకుమాలిన అలజడి పొందారు. మగవాళ్లు కావున వివేకవంతులమని గర్వం! ముందువెనక చూడరు—దున్న ఈనిందంటే దూడని కట్టుమంటారు. వాళ్లకి తోచదు, ఇంకొకరిమాట వినరు. అంతా జులుమూ, జబర్దస్తి!

వాసు—మొదలైంది అంతఃపురోపన్యాసం. నేరమంతా మనదేనట—తమయందలితప్పు తామెరుగరు. స్త్రీ స్వభావమది.

శంక—వాసుదేవరావుగారూ, నేను మీయింటికి వచ్చింది నిన్ననే—అంతకుముందెప్పుడూ మీగడప తొక్కనేలేదు. లక్ష్మీదేవిగారి నెన్నడూ చూడలేదు, వారితో ప్రసంగించలేదు.

వాసు—నాకిప్పుడంతా విశదమైంది.

సీతా—ఒకసారి అనుమానమనే దొంగఊబిలో మనిషి...కాలుజారి పడ్డే తప్పించుకోలేడు—కాళ్లు చేతులాడించినకొద్దీ లోపలికి కూరుకోపోతూంటాడు—కామిల రోగగ్రస్తునికి ప్రపంచమంతా పచ్చగా కన్పించినట్లు అపోహావేశమున మనస్సుకి సత్య మసత్యంలాగు తట్టుతుంది. ఎవరేంచెప్పినా నచ్చదు. లక్ష్మీదేవిగారూ, అనుమానా

సంతోషాన్నిణాం ఉండజూసుకొని నిర్ధారణచేసుకోకపోతే ఇలాంటి వ్యర్థస్పర్థలు ఘట్టకమానవు. మిత్రులారా, సరే, జరిగిందేదో జరిగింది. ముందైనా ఎవరిమట్టుకువాళ్లు జాగరూకతతో మసలుకోవడం మంచిది. తొందరపడి ఎవరినీ నిందించకూడదు. అట్టియెడ ఆత్మ గౌరవం దక్కదు. వ్యర్థప్రలాపిత్వం సిద్ధిస్తుంది.

శంకి—సంసారనిర్వహణమందు దంపతులు స్వల్పవిషయాల్లో పట్టు పట్టి అసంగతములైన వ్యవహారాలలోకి దిగరాదు. అందువల్ల గార్హస్థ్యసుఖానికి భంగం కలుగుతుంది. యజమానులూ తాబేదార్లూ ఈవిషయంలో అప్రమత్తులై ప్రవర్తించవలెను; లేకుంటే చివరకందరూ ఖేదపడవలసి వస్తుంది.

(తెరవాలును)

సమాప్తము—

అ పో హా వే శ ము

(మహారాష్ట్ర భాషనుండి తెనిగించినది)

అనువాదకుఁడు

మాచిరాజు దుర్గాశంకరామాత్యుఁడు

పరిష్కర్త

శ్రీపాద కామేశ్వరరావుగారు



ప్రకాశకుఁడు

చెఱుకువాడ వేంకటరామయ్య

రాజమంద్రి

[వెల 0—12—0